శ్రీరామ శ్శరణమ్ మమ

శ్రీ

# రామాయణ సారోద్ధారము

## ఉత్తరకాండము - ద్వితీయభాగము

(ఆంధ్ర తాత్పర్యసహితము)

(కవిత పు[illegible]కృతము)


ఈ గ్రంథ గ్రంథకర్తలు :

పౌరాణిక విశారద రామాయణ సుధాసాగర, అభినవ వాల్మీకి, విమర్శకాగ్రేసర, బాలసరస్వతి, కాళీపండిత యిత్యాది బిరుదాంకితులు

బ్రహ్మశ్రీ ముళుకుట్ల నరసింహావధానీ పంతులుగారు



దేవీ పబ్లికేషన్స్

గవర్నరుపేట [illegible] విజయవాడ-2.



సర్వహక్కులు పబ్లిషర్స్‌వి]



వెల రు. 15-00

"రామాయణ ప్రవచన విరించి"
గ్రా (ఆ.) టి.వి. నారాయణ రావుగారికి,
నమస్సులతో,
మైలవరపు రామకుమార్తి
c/o రామలక్ష్మి
209. గ్రా విరించి
రాజమహేంద్రవరం-5
31-12-2016

శ్రీ రామశ్శరణం మమ

చతుర్వింశత్యార్ష రామాయణ గుణోఽపసంహారాత్మకమగు

# శ్రీ రామాయణ సారోద్ధారము

## ఉత్తరకాండము

ఆంధ్ర తాత్పర్యసహితమగు - ద్వితీయ భాగము

ఈ గ్రంధకర్తలు

పౌరాణిక విశారద 2) రామాయణ సుధాసాగర 3) అభినవవాల్మీకి
విమర్శకాగ్రేసర 5) బాల సరస్వతీ ఇత్యాది బిరుదాంకితులును,
శ్రీ కాశీ పండితులునగు

ప్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహావధానీ పాకయాజీగారు
వీరికి (రామాయణశాస్త్రులు గారని ప్రసిద్ధి)
ప్లేయ 1971 సంవత్సరమునాటికి 80 సంవత్సరముల వయోవృద్ధులు
చిత్రకూటాశ్రమం - కృష్ణలంక - విజయవాడ-2
(ఈ గ్రంధ సర్వస్వాములును గ్రంధకర్త గారివే)

రైటు - రిజిష్టర్డు] [వెల రు 15—00

శ్రీ రామశ్శరణం మమ

ఈ శ్రీరామాయణ సారోద్ధార ఉత్తరకాండ ద్వితీయ భాగ - ఆంధ్రతాత్పర్య గ్రంథ ముద్రణమునకు ధనసాహాయ్యమొసరించిన శ్రీరామభక్తులు

1, గ్రంథకర్తగారు బి॥ మలుకుట్ల నరశింహావధాని పాకయాజీగారు శ్రీరామార్పణమనిచ్చినది. 116-00

2, చి॥ వేమూరి దుర్గాప్రసాదరావుగారును వారిభార్య శ్రీమతి సీతారామమ్మగారును, బెజవాడ. 558-00

3 శ్రీయుత మద్దాల నాగరాజన్‌గారును వారిభార్య శ్రీమతి వరలక్ష్మమ్మగారును. నరసారావుపేట. 585-00

4 మహారాజశ్రీ కసవరాజు నరసింహంగారు అయన భార్య శ్రీమతి వరలక్ష్మమ్మగారును. నెల్లూరు. 116-00

5. చి॥ వేమూరి రామమూర్తిగారును వారిభార్య శ్రీమతి ఆకిలక్ష్మమ్మగారును - బెజవాడ. 116-00

6. చి॥ వేమూరి పూర్ణచంద్రరావుగారు వారిభార్య శ్రీమతి సుభద్రాదేవిగారు - 116-00

7 చి॥ చివుకుల రాధాకృష్ణమూర్తిగారును వారిభార్య శ్రీమతి ఆకిలక్ష్మమ్మగారును - 116-00

8, చి॥ పాలేటి జ్వాలాపతిగారును ఆయన భార్య శ్రీమతి సుబ్బమ్మగారును. నెల్లూరు 58-00

9 గు॥ రాచకొండ దుర్గమ్మగారు 53-00

ఇట్లు
గ్రంథకర్త
మలుకుట్ల నరశింహావధానేశర్మ పాకయాజీ,

శ్రీరామశ్శరణం మమ

ఆంధ్ర తాత్పర్యసహిత శ్రీ రామాయణ సారోద్ధార
ఉత్తరకాండమందు ద్వితీయభాగమందుగల

# విషయసూచికా


| | పేజీనుండి | పేజీవరకు |
|---|---|---|
| 1. ముఖ్యదేవతా ప్రార్థన శ్లోకములు | 1 | 1 |
| 2. ఉత్తరకాండ ద్వితీయభాగభూమిక | 2 | 13 |
| 3. ఈ విషయమును గూర్చిన వివరణము | 13 | 15 |
| 4. ఉపనిషదారంభమునగల శ్రీరామద్వాదశ మంజరీ | 15 | 20 |
| 5. కలిసంతరణోపనిషత్తు | 20 | 25 |
| 6. కలివిడంబనము | 25 | 28 |
| 7. శ్రీరామనామమునకు విష్ణుసహస్రనామతుల్యత్వము | 29 | 31 |
| 8. శ్రీరామనామానుషంగ-రామనామమహిమ | 32 | 34 |
| 9. కలిమోహితజనప్రవర్తనము-తన్నివృత్త్యుపాయము | 35 | 40 |

భూమిక సమాప్తము. ఇకరెండవమాటు షటనంబ్యా

| | | |
|---|---|---|
| 1. రామాయణపారాయణారంభపఠనీయ శ్లోకములు | 1 | 1 |
| 2. ఉత్తరకాండము 1వ సర్గమునుండి ఆఖరుదాకము | | |

రావణాదుల జనన వివాహతవముల వృత్తాంతము

| | | |
|---|---|---|
| 3. కుంభకర్ణుని నిద్రాకాంకధ | 2 | 30 |
| 4. రావణుని దిగ్విజయమందు వేదవతీశాపము | 40 | 45 |
| 5. రావణవధార్థమై సీతాదేవి మండోదరివిమి త్తమున-లంకలోని అశోకవనసరోవర మున పద్మమందుజనించుట సాగర మందు సీతను విసర్జించుటయు | 46 | 47 |
| 6. దేవేంద్రునిచే రావణబంధనము, ఇంద్రజిత్తు పరాక్రమము, | 48 | 55 |
| 7. అగస్త్యముపికృత శ్రీరామ స్తోత్రము. | 56 | 59 |
| 8. పాతాళమునందు నివాతకవచ రావణులసఖ్య - తది తర సఖ్యము మొదలగు వృత్తాంతము. | 60 | 63 |
| 9. రావణుని దిగ్విజయము వాలీరావణ సఖ్యము, శ్వేతద్వీపమున శ్రీలచే రావణ పరాభవమును. | 64 | 73 |
| 10. శ్రీమదాంజనేయ మాహాత్మ్యము. | 74 | 77 |
| 11. హనుమంతుని సామర్థ్యము | 80 | 91 |
| 12. కిష్కింధా - వాలిసుగ్రీవుల వృత్తాంతము. | 92 | 107 |
| 13. శ్రీరామరాజ్య వైభవము శ్రీరామచంద్రుని విశ్వా హ్నిక కృత్యము. | 108 | 115 |
| 14. శ్రీరామచంద్రుడు అనేక రూపములతో భక్తులననుగ్రహించుట. | 116 | 119 |
| 15. శ్రీరామకృష్ణులకభేదము ఆకాశవాణివిధా సించుట | 120 | 123 |
| 16. వేదవ్యాసమునితో శ్రీరాముడు తన ఏక | 124 | 127 |





పత్నీవ్రతాది నియమముల చెప్పుట.

| | | |
|---|---|---|
| 17. వ్యాసుడు శ్రీరామ చంద్రునితో నీకు కృష్ణావతారమందనేక భార్యలందురని చెప్పుట శ్రీరాముడంగీకరించుట. | 130 | 131 |
| 18. సత్యభామా పూర్వజన్మ వృత్తాంతము, | 132 | 133 |
| 19. కృష్ణావతారమందు ముని పత్నుల యన్న మును ఆరగించుటకుకారణమగు శ్రీరామ లీలా | 134 | 143 |
| 20. శ్రీరామచంద్రుడు పౌరకన్యకలగు 100 కన్యలకుశ్రీకృష్ణావతారమందుభార్యలు కందని వరమిచ్చుట - విద్యాదేవినము గ్రహించుట | 144 | 149 |
| 21. యమునానదికి శ్రీరామచంద్రుడు – తన కృష్ణావతారమందు కాళిందియనుభార్య వగుమనియనుగ్రహించుట 8 భార్యల వృత్తాంతము వాయక-పూర్వనభారంక కాటోవు పంచపాండవకాలనేమి సంకర్ష ణాదులకు శ్రీరామచంద్రుడు తనకృష్ణా వతారమున ననుగ్రహింతుననుట | 150 | 155 |
| 22. ఒకనాడు శ్రీరామచంద్రుడు వేటకేగి సింహమును జంపి దానికి పూర్వ రూపమొసగిఅచ్చటిగుహయందుదుందు భియను వానిచే నిక్కుంభింపబడియున్న 16 వేలమంది క్షత్రివకన్యకలకును | | |

| | | |
|---|---|---|
| కృష్ణావతారమందు భార్యలు కండని వరమొసగుట వారి నిర్బంధముచే నంతర్ధానుడగుటరామాన్వేషణమునారీగీతలు | 158 | 171 |
| 23. సీతాదేవి పాతివ్రత్యమును శోధించి శ్రీరామచంద్రుడు స్త్రీలకు పాతివ్రత్యమును బోధించుట సీతాదేవి విరిగిన తులసీ దళమును సంధింప చేయుట | 172 | 187 |
| 24. శ్రీనారదుడు శ్రీరామచంద్రుని గూర్చి స్తుతించిన పాపఘ్న పంచక శ్లోకరూప శ్రీరామస్తోత్రము. | 188 | 191 |
| 25. ఆడమశయాళ దేశోత్పత్తి కారణమగు శ్రీమదనంత శయనావిర్భావాత్మకమగు బ్రాహ్మణభక్త మాహాత్మ్యము ప్రతీకవిద్యా స్వరూపము. | 192 | 207 |
| 26. దుర్వాసుడు శ్రీరాముని మాహాత్మ్యము లోకమున కెరిగింప వచ్చి భుజించి వెళ్ళుట. | 208 | 215 |
| 27. శ్రీరామప్రతిష్ఠితములగు సహస్రరామలింగ క్షేత్రములలో కొన్నింటిని వివరించుట | 216 | 221 |
| 28. మాధావత్యాది ధర్మనిర్వాహకుల శిక్షార్థమై శ్రీరామచంద్రుడు శునక నిమిత్తమున సన్యాసికి మాధావత్య కల్పన శ్రీరామ లీలా. | 222 | 227 |
| 29. రాజాధర్మము వలననే జనులల్పాయు | | |





| | | |
|---|---|---|
| ష్కులగుదురని బోధించుటకై కల్పించిన శంబుకవధా పూర్వకమగు సాక్షాచ్ఛ్రీభద్రాచలక్షేత్రనిర్మాణమాహాత్మ్యము | 228 | 241 |
| 30. శ్రీరామచంద్రుడు గృధ్రోలూక సంవాద రూపమున రాజధర్మముల బోధించుట | 242 | 245 |
| 31. రాజధర్మ నిరూపణచే శ్రీరామచంద్రుడ గస్త్యమునిచే నాభరణముస్వీకరించుట. | 246 | 249 |
| 32. శ్రీరామచంద్రుడు వాయసములకు వరమొసగుట. | 250 | 253 |
| 33 శ్రీ నారదసమాగమము హనుమద్రామ సంగ్రామలీలా | 254 | 275 |
| 34. శ్రీసీతాదేవీమహాత్మ్యము-విభీషణద్వితీయ శరణాగతి శ్రీరామశ్శరణంమమయను "శ్రీరామాష్టాక్షరీ" మంత్ర సంపుటితమగు 25 శ్లోకములును. | 276 | 285 |
| 35. సీతాదేవి శతకంఠరావణుని వధించులీల. | 286 | 295 |
| 36. శ్రీ సీతాదేవి మూలకాసురుని వధించులీల | 296 | 307 |
| 37. బ్రహ్మగీతలు - సీతనుగూర్చి | 308 | 311 |
| 38. శ్రీరామరక్షా కవచము | 312 | 331 |
| 39. సీతాదేవి సహస్రకంఠ రావణాసురుని వధించు లీల | 332 | 377 |
| 40. శ్రీరామచంద్రుడు స్వీయజనులతో రామావతార వైభవము జెప్పుట | 378 | 385 |
| 41. ఏకాంతమున సంతానోత్పతి నిమిత్తము సీతారామ సంభాషణము మున్యాశ్రమ | | |

| | | |
|---|---|---|
| వాసత్వము సీతకోరుట శ్రీరామచం | | |
| ద్రుడు వరమిచ్చుట. | 386 | 392 |
| 42. ఏకాంతమున - తమ్ముయవతార విషయమై | | |
| సీతారామ సంభాషణము. | 392 | 395 |
| 43. రజకనిమిత్తమునలోకావవాదమును సహిం | | |
| పక-శ్రీరామాజ్ఞచే లక్ష్మణుడుసీతాదేవిని | | |
| శ్రీమద్వాల్మీక్యాశ్రమము చేర్చుట. | 396 | 405 |
| 44. సుమంత్రుడులక్ష్మణునకు పూర్వము దుర్వా | | |
| సునిచే చెప్పబడిన భవిష్యచ్ఛ్రీరామలీం | 406 | 411 |


విషయసూచికసమాప్తము

అనంతరమం దుత్తర రామాయణ ద్వితీయభాగము 7 వ
సర్గమునుండి ఆరంభము

పాంగనపరివార చిన్మయ శ్రీరామార్పణమస్తు

---

శ్రీరామ శ్శరణం మమ.

శ్రీ శివాయ గురవే నమః.

శ్లో॥ మానవ్యాఖ్యా ప్రకథిత పరబ్రహ్మతత్త్వం యువానం
వర్షిష్ఠాంతే వసదృషిగణై రావృతం బ్రహ్మనిష్ఠైః।
ఆచార్యేంద్రం కరకలిత చిన్ముద్ర మానందమూర్తిం
స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తి మీడే॥ 1

శ్లో॥ విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ తుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివో ద్భూతం యథా
నిద్రయా, య స్సాక్షా త్కురుతే ప్రబోధసమయే
స్వాత్మాన మేవాద్వయం, తస్మై శ్రీ గురుమూర్తయే
నమఇదం శ్రీదక్షిణామూర్తయే। 2

శ్లో॥ మేకో నిత్య మధీయతాం తదుదితం కర్మస్వనుష్ఠీయతాం
తేనేశస్య విధీయతా మపచితిః కామ్యే మతి స్త్యజ్యతాం
పాపౌఘః పరిధూయతాం భవసుఖే దోషోనుసంధీయతా
మాత్మేచ్ఛా వ్యవసీయతా న్నిజగృహాత్తూర్ణం వినిర్గమ్యతాం॥ 3

శ్లో॥ తావత్సత్యం జగద్భాతి శుక్తికా రజతం యథా,
యావన్నజ్ఞాయతే బ్రహ్మ సర్వాధిష్ఠాన మద్వయమ్॥ 4

శ్లో॥ సంసార స్స్వప్నతుల్యోహి రాగద్వేషాది సంకులః
అకాలే సత్యపి ద్భాతి ప్రబుద్ధేఽసత్యపి ద్వయే॥ 5

శ్రీరామ శ్శరణం మమ

చతుర్వింశ త్యార్షరామాయణ గుణోపసంహారాత్మక

## శ్రీరామాయణ సారోద్ధార ఉత్తరకాండ

## ద్వితీయభాగభూమికా

అయిభోః! నానామతావలంబినః శ్రీరామభక్తాః భాగవతాః వేదవేదాంగ వేదాంత స్మృతిసంహితాపురాణేతిహాసాగమరహస్యార్థవేదినోపండితమహాశయాః దత్తశ్రవసీమద్వచసి. నావిదితం తత్రభవతాం భవతామేతత్. యచ్ఛ్రీరామస్సాక్షాత్సచ్చిదానంద నిర్గుణపరంబ్రహ్మేతి, పునశ్చ సఏవ మాయావశాత్సగుణస్సర్వ ఏవేతిచ. తథాచ, ఉపర్యుక్త వేదాదీనాం గౌణరీత్యా తదితరత్రాప్యర్థావగమో భవతునామ, యథార్థతః తత్సర్వాణ్యపి పరబ్రహ్మణి భగవద్విషయే ఏవ ముఖ్యతాత్పర్యమితి చాపి విదితమేవ భవతాం॥

అతఏవ లోకే తావత్ కేచన ఆత్మజ్ఞానినో పండితాగ్రగణ్యాః అంతతః రామాయణ భారత భాగవతాది గ్రంథప్రవచనేపి అంతరార్థత్వేన భగవద్విషయకార్థమేవ వక్ష్యంతి. తదేవ శాస్త్రమర్యాదాత్వాత్. తత్ యుక్తమేవేతి వ్యజ్యతే॥

శుభమస్తు

శ్రీరామ శ్శరణం మమ

ఇరువదివాలుగు ఆర్షరామాయణ భావముల నేకము చేయబడిన

గుణోపసంహారరూప

శ్రీరామాయణ సారోద్ధార గ్రంథ ఉత్తరకాండ

## ద్వితీయ భాగమునకు భూమిక.

అయ్యా! మహానుభావులైన తమరు వేరువేరు మతముల నవలంబించినను శ్రీరామభక్త భాగవతులైన వేదవేదాంగ వేదాంత స్మృతి సంహితా పురాణేతిహాసాగమ రహస్యవిదులైన పండితమహాశయులైనను నా వచనముల కొంచె మాలకింపుడు. నేను చెప్పబోవునది మీకు తెలియనిది కాదు. అదేదందురా వినుడు. శ్రీరామచంద్రుడని వలుకబడు దైవమేది చెప్పబడెనో ఆతడే సాక్షాత్ సచ్చిదానంద నిర్గుణ నిరూపపరంబ్రహ్మమనియును, మరల నాతడే మాయావశమున సగుణ సరూపసర్వాత్మకుడను విషయమును మీకు తెలిసినదే యగును.

అటులనే స్వతఃప్రమాణములైన వేదాదులకు గౌణరీత్యా- తదితరత్ర చిజ్జడవస్తువుల కర్థము స్ఫురించుచున్నను, యథార్థమున, ఆ సర్వవాఙ్మయమునకును, భగవంతుడగు పరబ్రహ్మయందే తాత్పర్యమని మీకును తెలిసినదే యగును.

కావుననే లోకమందు ఆత్మజ్ఞానులైన పండితాగ్రగణ్యులు శ్రీరామాయణ భారత భాగవతాది గ్రంథములు ప్రవచనము చేయునప్పుడును దాని యంతరార్థ మిదియని కేవల పరమార్థ విషయమునే చెప్పుచుండుట సర్వులకును విశదమే. అదియే శాస్త్ర నియమమగుటవలన నట్లు చెప్పుట యుక్తమేయగునని తెలియుచున్నది.

అహ మజ్ఞోపి సాక్షా ద్విజయవాటికా చిత్రకూటాశ్రమస్థ శ్రీరామచంద్రమూర్తిప్రేరణయాసంగ్రథిత శ్రీరామాయణసారోద్ధార కాండసప్తకేపి తత్రతత్ర యథామతి తత్తద్ఘట్టేషు ప్రమాణవచన నిదర్శనపూర్వకం శ్రీరామస్సాక్షాత్పరంబ్రహ్మేతి, సఏవ మాయావశాత్సగుణ సరూప సర్వాత్మకస్సర్వఏవేతి సర్వజ్ఞ ఇతిచ ప్రతిపాదితవా నస్మి.

తన్నిదర్శనార్థం వేదరామాయణ మితి ఋగ్వేద మంత్రాణాం శ్రీరామస్య సగుణలీలా ప్రవచనేఽపి తాత్పర్య మితి తద్భాష్యాంధ్ర తాత్పర్య పూర్వకం సాంప్రదాయార్థం విలిఖ్య ముద్రాపిత మితి విదితమేవ సర్వేషాం।

కింతు ఏత త్సిద్ధాంత మసహమానాః కేచన దేవానాం ప్రియాః పండితమ్మన్యాః ఏవ మాక్షేపణం కుర్వన్తీతిశ్రుతం. తథాహి. శ్రీరామచంద్రస్తు విష్ణుదేవాంశకోపి శాపవశాత్ సాధారణమానుష ఏవేతి అపిచ 1. పర 2. వ్యూహ 3. విభవ 4. అర్చ 5. అంతర్యామిత్వరూప భగవదుచ్చావచస్వరూపేషు తృతీయస్థాన విభవాఖ్య కేవల మాయామానుషావతారత్వాచ్చ,సీతావియోగాదిషుదుఃఖితత్వాచ్చసతుసామాన్య ఏవేతి, - తస్మాత్ సతు సామాన్యఏవేతి, సతు న పరబ్రహ్మేతి, షాడ్గుణ్య సంపూర్ణ భగవత్స్వరూపో నభవతీతిచ స్వీయసదృశ సామాన్యజన సంఘమధ్యే వక్షస్తాడనపూర్వకం ఘంటాఘోషేణోపన్యాసాని కుర్వన్తి. తచ్ఛ్రుత్వా తాదృశ



నే నజ్ఞుడనైనను సాక్షాద్విజయవాటికా చిత్రకూటాశ్రమస్థ శ్రీరామచంద్ర పరమాత్మప్రేరణచే గ్రథనము గావించిన శ్రీరామాయణ సారోద్ధార గ్రంథసప్తకాండములందును, అచ్చటచ్చట, యథామతి, యథాశక్తిగా నాయ ఘట్టములందు, ప్రమాణవచనోదాహరణ పూర్వకముగా శ్రీరామచంద్రుడు సాక్షాత్పరబ్రహ్మమేయనియును, మాయావశమున, సగుణసరూప సర్వాత్మకుండనియును. ప్రతిపాదించితిని.

దానికి నిదర్శనముగ ఋగ్వేదమంత్రములకు వేదరామాయణమను పేరిట శ్రీరామచంద్రుని సగుణ లీలాప్రవచనమందును తాత్పర్యమని సాంప్రదాయ భాష్యాంధ్ర తాత్పర్య పూర్వకముగ వ్రాసి ముద్రింపించితినని సర్వులకును యిదివరకే తెలియును.

కాని అట్టి సిద్ధాంతమును, విని, చదివి, సహింపలేని దేవానాం ప్రియులగు కొందరు పండితమ్మన్యులు యీ క్రింది విధముగా నాక్షేపణము చేయుచున్నారని వింటిని. అదేదందురా వినుడు. శ్రీరామచంద్రుడు త్రిమూర్తులలో నొకడైన విష్ణుదేవుని యంశమున జనించినవాడైనను, శాపవశమున నాతడు సర్వజ్ఞతలేని సామాన్యమానవ మాత్రుడే యనియును అంతమాత్రమేకాక (1) పర (2) వ్యూహ (3) విభవ (4) అర్చ (5) అంతర్యామి రూపములగు భగవంతుని హెచ్చుతగ్గు స్వరూపములలో మూడవదగు విభవమను కేవల సాధారణ మాయామానుషావతారమగుటవలనను, సీతావియోగాదులందు దుఃఖించుటవలనను, అతనికి నేను పరబ్రహ్మమునని తెలియదు కావున శ్రీరామచంద్రుడు సంపూర్ణషాడ్గుణ్య భగవత్స్వరూపుడని చెప్పుట తగదు- అని తనవంటి సాధారణ, సామాన్య జనసంఘ మధ్యమున నిర్భయముగ నిలచి దారుకాసన వక్షస్తల హస్త

శ్రోతారశ్చాపి హస్తోరుతాడన పూర్వకం తదేవ సత్యమితి ఉద్ఘోషయంతీతిచ శ్రుతవానస్మి.

తస్మా దస్మిన్విషయే శ్రీరామచంద్రప్రేరణయా తత్తత్ప్రమాణవాక్య నిరూపణేనచ కించి దత్ర సర్వమంత్ర బ్రాహ్మణసంహితా స్మృతి సూత్ర పురాణేతిహాసాగమ ప్రకరణగ్రంథస్థ ప్రమాణ్య పదవాక్యాక్షరాణి సర్వాణి గౌణత్వేన ఇతరార్థ స్ఫురణగ్రంథ సర్వస్వమపి ముఖ్యతః భగవద్విషయే ఏవ తాత్పర్యమితి ప్రస్తావనాక్రియతే—ఏతదేవ ప్రమాణం.

తద్యథేతిచే దుచ్యతే— శ్లో॥ వేదాః ప్రమాణం స్మృతయః ప్రమాణం, ధర్మార్థయుక్తం వచనం ప్రమాణం, యస్య ప్రమాణం న భవేత్ప్రమాణం, కిం తస్య వాక్యస్య భవే త్ప్రమాణం। ఇతి న్యాయానుసారేణైత త్సాహసం కర్తు ముద్యుక్తోస్మి. ఇత్యేత న్మదీయసాహసం క్షంతవ్య మితి ప్రార్థయామి. ప్రమాణవిదాన్ పండితప్రకాండాన్ శ్రీరామ భక్తాన్ భాగవతాంశ్చ.

## తథాహి ప్రమాణగ్రంథేషు ప్రతిపాదిత ప్రమాణవాకాన్యి

1. సర్వాణి నామాని భగవదితరవిషయే యౌగికాని భవన్తి.



తాడన పూర్వకముగ ఘంటాఘోషముగ ఉపన్యాసము చెప్పుచుందురట. దానిని విని, ఆ ఉపన్యాసకులవంటి శ్రోతలును చేతులను, తొడలను బాదుకొనుచు ఘోషింతురు. అని వింటిని.

కావున నీ విషయమై సాక్షాచ్ఛ్రీరామచంద్రుని ప్రేరణచే కొన్ని ప్రమాణవాక్యముల నుదహరించుచు కొద్దిగా ప్రస్తుత మిచ్చట సర్వవేద మంత్ర బ్రాహ్మణ సంహితాస్మృతిసూత్ర పురాణేతిహాసాగమ ప్రకరణ గ్రంథములందుగల వాక్యముల నుదహరించుచు సర్వపదాక్షర వాక్యాదుల కును గౌణరూపమున భగవదేతర వస్త్వర్థములు స్ఫురించినను, ముఖ్యముగ వాటి కన్నిటికిని సాక్షాత్ భగవద్విషయమందే తాత్పర్యమని ప్రస్తావన గావించుచున్నాను. యిట్లు చెప్పుటయే ప్రమాణముగాని, కేవలవాచాడంబరము ప్రమాణము కాదను యీక్రింది ఆభాణవచనము గలదు.

శ్లో॥ ప్రమాణ నిరూపణమందు వేదములును, స్మృతులును వాటి ననుసరించిన పురాణేతిహాస నిర్ణయ గ్రంథవాక్యములు మాత్రమే ప్రమాణములు. ఇట్టి ప్రమాణము లెవ్వరికి ప్రమాణములుగావో, అట్టివాని వాక్యాడంబరము లెవ్వరికి ప్రమాణములగును ? అను వాక్యమునను సరించి నేనిట్టి యుపన్యాసము వ్రాయుటకు సాహసించితిని. ఇట్టి సాహసమును క్షమింతురుగాకయని ప్రమాణవిదులగు పండితప్రకాండులను నమస్కార పూర్వకముగ ప్రార్థించుచున్నాను.

అట్టి ప్రమాణగ్రంథములందు ప్రతిపాదింపబడిన ప్రమాణవాక్యములేవందురా వినుడు.

1. సర్వనామములును భగవదేతర విషయమందు యౌగికములే కాని యథార్థములు కావు

2. తాని కాలేన యోగేన చేతరత్రాపి రూఢాని భవన్తి. ముఖ్యతః పరమాత్మన్యేవ తాత్పర్యం.

3. యోగస్తు కర్మగుణాది లింగాత్మకః.

4. సర్వకర్మగుణాదయః భగవద్విషయేఏవ సంపూర్ణా భవన్తి.

5. నాన్యేషు.

6. అతః సర్వాణి నామాని ముఖ్యతః భగవంత మాదిశన్తి.

7. కింతు తాని అన్యేషు అముఖ్యవృత్త్యా అనిత్యత్వేన భవన్తి. శ్రు॥ సత్యం చానృతంచ సత్య మభవత్ తత్సత్యమిత్యాచక్షతే। ఇతి కిల శ్రుతిః.

8. సర్వైర్నామభిః భగవాన్వేదే తత్తల్లింగైర్వర్ణితః.

9. శ్రు॥ ఇంద్రం మిత్రం వరుణ మగ్ని మాహు రథో దివ్య స్సుపర్ణో గరుత్మాన్ ఏకం సద్విప్రా బహుధా వదన్త్యగ్నిం యమం మాతరిశ్వాన మాహుః.

10. ఋచో అక్షరే పరమే వ్యోమన్ యస్మిన్ దేవా అధివిశ్వే నిషేదుః యస్తన్న వేద కిమృచాకరిష్యతి యఇత్తద్విదు స్తఇమే సమాసతే – ఇతి.

11. శ్రు॥ ఏత మేకే వదం త్యగ్నిం మనుమేకే ప్రజాపతిం, ఇంద్రమేకే పరేప్రాణం అపరే బ్రహ్మశాశ్వతమ్।



2. అవి కాలానుగుణ్యముగ యోగాదులచే భగవదేతరమందు సహితము రూఢములవలెనే కనబడును.

3. యోగమనగా (1) కర్మ (2) గుణము మొదలుగాగల యంగములు గలది.

4 సర్వకర్మలును సర్వగుణములును భగవద్విషయమందు మాత్రమే సంపూర్ణముగ నుపయోగపడును.

5. తదితరత్ర కొంతవరకు మాత్రమే యుపయోగపడును.

6. కావుననే సర్వనామములును ముఖ్యముగ భగవంతునిగూర్చియే యర్థమని తాత్పర్యము.

7. కాని, ఆ సర్వనామములు యితరత్ర అముఖ్య విధమున ఉపయోగ పడవచ్చును. శ్రు॥ సత్యమనినను, అసత్యమనినను సత్యమునకే తాత్పర్యము: పరమాత్మయందు కల్పితమైన వస్తువు లన్నియును బ్రహ్మేతరములు కావుగదా.

8. వేదమందు గల సర్వ లింగ నామముల చేతను ముఖ్యముగ భగవంతుడే చెప్పబడెను.

9. శ్రు. ఇంద్రుడనియును, మిత్ర, వరుణ, అగ్నిదేవ గురుత్మంతాది బహువిధ నామములచేత ఒకడైన భగవంతుడే చెప్పబడెను.

10. సర్వ బుక్కులందు గల సర్వాక్షర పదవృత్తవ్యాప్తులందును సర్వదేవతా స్వరూపములతో నా భగవంతుడే కలడని తెలిసిన వారికి మాత్రమే, యా వేదాదిమంత్రములు ఫలదాయకము లగును. అది తెలియనివానికా మంత్రములు సంపూర్ణ ఫలదాయకములు కాజాలవు.

11. శ్రు॥ అట్టి శాశ్వతమైన పరబ్రహ్మమునే కొన్ని వేదమంత్రములు అగ్ని, ఇంద్ర, ప్రజాపతి ప్రాణాది నామములచే చెప్పబడినవి.

12. స్మృ॥ వేదాక్షరాణి యావంతి పఠితాని ద్విజోత్తమైః, తావంతి హరినామాని కీర్తితాని నసంశయః.

13. అతఏవ భగవద్గీతాస్వపి సాక్షాద్భగవాన్ శ్రీకృష్ణ ఏవమాహ. శ్లో॥ వేదైశ్చసర్వై రహమేవ వేద్యః॥ ఇతి. శ్రీమద్రామాయణేఽపి వేదవేదేపరేపుంసిజాతేదశరథాత్మజే వేదః ప్రాచేతసాదాసీత్సాక్షా ద్రామాయణాత్మనా॥ ఇతిచ. అర్జునవాక్యేపి- "త్వమేకమాహుః పురుషం" ఇతి "త్వామాహుస్సాత్వతాంగతిం" ఇతి. "నామభిస్త్వాంబహువిధైః స్తువంతి ప్రయతాద్విజాః" ఇతి చ స్మృతం దృశ్యతే.

14. వాయురితి భూతవాయో స్సాధారణతః వ్యాపకత్వాత్ గౌణవిధినా తన్నామాఽభవత్. కింతు యథార్థతః సతు భగవానివ సర్వగతత్వం వాయోర్నభవతీతి. అతఏవ శ్రు॥ నమో బ్రహ్మణే నమస్తే వాయో త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి- ఇతత్ర్య వాయురితి నామముఖ్యతః భగవద్విషయే ఏవ తాత్పర్యమితి వ్యజ్యతే.

15. ఇత్యతః ఏకేన నామ్నా నిర్దిష్టం వస్తు యత్ర యత్ర అపూర్ణమితివా దోషయుక్త ఇతివా వర్ణితం భవతి తత్ర తత్ర తల్లింగాత్ భగవత్యేవ తాత్పర్యమితి సిద్ధ్యతి. ఇతరత్ర గౌణాదివిధానా దర్థోభవతునామ। తత్తు జీవోవా జడోవా భవేత్. ఇత్యతః వాయ్వాకాశాదిశబ్దాః ముఖ్యతః, బ్రహ్మణి అముఖ్యతః తత్తన్నామ్నాచేతరేషు అథవా జడేషువా ఉపయుక్తాని భవేయుః.



12. కావుననే స్మృ॥. వేదాక్షరము లన్నియును భగవన్నామములే కావున వాటిని పఠించిన ద్విజులు సర్వదా భగవన్నామము చేసిన ఫలమనుభవింతురని వేదవిదులకు తెలియునని కలదు.

13. భగవద్గీత లందును సాక్షాత్ శ్రీకృష్ణభగవానుడు సర్వ వేదములచేత తెలియబడువాడను నేనే యని చెప్పెను. శ్రీ మద్రామాయణమందును, వేదవేద్యుడు, ఆ శ్రీరామచంద్రుడే గావున, ఆతడు మానుషావతారమున నవతరించిన కాలమున నా వేదమే ప్రాచేతసునిచేత రామాయణముగ పరిణమించెనని గలదు. మరల గీతలందు అర్జునుడు శ్రీకృష్ణునిగూర్చి శ్లో॥ నిన్ను తత్వవిదులు ఏకరూపుడైన పరమపురుషుడనియును, భక్తవరదు డనియును, యీలాటి నామములచే స్తుతింతురనెను.

14. దానికి తార్కాణముగ వాయువను పదము, సాధారణముగ భూతవాయువందు మన ముపయోగింతుము. యదార్థముగ శ్రుతులందు శ్రు॥ ఓ పరబ్రహ్మమా। వాయువా। నీకు నమస్కారమని గలదు. మరియును, వాయు శబ్దము సర్వాత్మక మగుటచే వాయువందు గౌణము, పరమాత్మయందు సత్యమగు చున్నది.

15. దీనివలన ఏ నామమైనను, ఎచ్చటెచ్చట, అసంపూర్ణార్థకముగను, దోషయుక్తముగను వర్ణింపబడునో ఆ పేరున భగవంతుడే చెప్పబడునని తాత్పర్యము. గౌణముగానే యర్థమైనను చెప్పవచ్చును. ఇదియే ప్రమాణమని సిద్ధము.

16. తథాచ ప్రాకృత పురుషనామక శరీరం ప్రాప్తం జీవంప్రతి పురుషఇత్యుచ్యమానేఽపి తత్తు పూర్వ ఇంద్రియేషు శేషే ప పురుష ఇత్యుక్త్వా పురుషశబ్దస్తు పరమాత్మన్యేవ తాత్పర్యం భవతి. శ్రుతి: సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ ఇతి శ్రుత్యా జ్ఞానం నామ పరమాత్మైవ, తథాపి యత్ర యత్ర జ్ఞానశబ్ద మస్తి తత్ర తత్ర తత్స్తుతానామ్నాం సర్వేషాం పరమాత్మన్యేవ తాత్పర్యం భవతు.

18. ఏతేన ఋగాది సర్వవేదేషు ఇతిహాస పురాణాదిషుచ అగ్న్యాదినామభి స్సర్వైః కృష్ణ ఏవాభిపర్ణ్యతే ఇతి భారతభాగవతోక్తి స్సమన్వయం భవతి.

## అథాస్మిన్విషయే కించి ద్వివరణం క్రియతే.

తథాహిఋగ్వేదాదిశ్రుతిః "అగ్నిమీళే పురోహితం యజ్ఞస్య దేవమృత్విజం- హోతారంరత్నధాతమం" ఇతి. అస్యార్థః - పురోహితం -సర్వదాహితకర్తారం (అశేషజనస్య పూర్వమేవ సర్వదాహితకర్తారం) యజ్ఞస్య = పూజాయాస్సాధనం - హోతారం-సుఖసాధనం - రత్నధాతమం = ఉత్తమఫలదాతృతమం - అగ్నిం - బ్రహ్మాణం - ఈడే = స్తౌమి, ఇత్యేష వాస్తవార్థః.

అతఏవ మనుస్మృతౌచ 2అధ్యాయే 12శ్లోకే "ఏతమేకేవదంత్యగ్నిం మనుమన్యే ప్రజాపతిం, ఇంద్రమేకేఽపరే ప్రాణం అపరే బ్రహ్మశాశ్వతం" ఇతి. శుక్లయజుర్వేదేఽపి



16. కావుననే ప్రాకృతమగు పీ యవస్థ పురుష శరీరమును గూర్చి పురుషుడని మనము పిలుచుచున్నారము. కాని పురుష శబ్దము వశేంద్రియములను వ్యాపించియున్న చైతన్యపరమాత్మ యని యర్థము.

17. అదెట్లన ఋగ్వే. సత్యవిజ్ఞానము, జ్ఞానమనగా, ఆనంద మనను కేవల పరమాత్మకే యర్థమైనను, అది యితరత్ర ప్రణముగ మన ముపయోగించుట లేదా! కావున సర్వనామములకును భగవంతు డనియే తాత్పర్యము.

18. కావుననే ఋగాది సర్వ పురాణేతిహాస సంహితాదులందును, అగ్న్యాది నామములచేత శ్రీకృష్ణుడే చెప్పబడెనను భారత వచనము ఇట్లయిననేగదా సమన్వయ మగును.

## ఇక నీ విషయమును గూర్చి కొద్దిగా వివరింపబడును.

అదీ దందరా వినుడు. ఋగ్వేదాది యందు అగ్నిమీళే' ఇను మంత్రము గలదు. ఈ మంత్రమున కర్థము = 'పురోహితమ్'=అవగా తనకంటె పూర్వమే తనకు సర్వహితమును బోధించువా డనియును, భగవత్ప్రాప్తికు సాధకుడనియును, సుఖమూలమనియును, ఉత్తమ ఫల దాతలలో గొప్పవాడనియు, యిట్టివాడు బ్రహ్మమే గాన ఆతని ఈ మంత్రము స్తుతించుచున్నదని చెప్పుట యుక్తమే యగును.

మనుస్మృతి యందును 2 అధ్యాయము 12 శ్లోకము. వేదములందు ఒకడయిన పరబ్రహ్మమునే అగ్ని, ప్రజాపతి, ఇంద్ర, వాయు మొదలగు నామములచేత వేరువేరు వక్తలచే చెప్పబడినది అని కలదు. ఈ క్ల

32-1. శ్రుతిః. "తదేవాగ్నిః తదాదిత్యః తద్వాయుస్తదు చంద్రమాః తదేవశుక్రంతద్బ్రహ్మస ఆపస్తత్ప్రజాపతిః" ఇత్యస్తి అతఏవోక్తం.

శ్రీమదానందరామాయణే రాజ్యకాండే 14 సర్గే శ్రీరామంప్రతి వాల్మీకినా-శ్లో॥ లౌకికేవైదికేవాపి అకారాద్యాస్తుషోడశ, స్వరాస్తధైవవర్ణాశ్చ చతుస్త్రింశచ్ఛుభావహాః కకారాదిళకారాంతాః మంత్రరూపాశ్శుభావహాః, చరాచరాణాం సర్వేషాంయానినామానినాతానితే" ఇతస్తి. తథాచలోకే పరిదృశ్యమాన వేదతదంగ శాస్త్రస్మృతి సంహితాపురాణేతిహాస కావ్యాగమాదిషు యాన్యక్షరాణ్యుక్తాని తాని సర్వాణ్యపి శ్రీరామరామకాన్యేవేతిప్రజ్ఞతే. నచైతావన్మాత్రం శ్రుతిమూర్ధన్యత్వేన శ్రీరామచంద్రేణ హనుమంతంప్రత్యుక్త అష్టోత్తరశతోపనిషత్సంగ్రహేపి తత్తదుపనిషదాదౌ ప్రోక్త శ్రీరామధ్యానేషు ద్వాదశమంజరీతి 12 శ్లోకాని మాత్రమేవాత్ర సంగ్రహేణ నిరూప్యంతే.। తథాహి.

## ఉపనిషదాదావుక్త శ్రీరామధ్యాన ద్వాదశమంజరీ

1. శ్లో॥ కిం మంత్రైర్బహుభిర్వినశ్వర పరైరాయాస సాధ్యాత్మకైః, కించిల్లోపవిధానమాత్ర విఫలై



యజుర్వేదమందును, అగ్ని, ఆదిత్య, వాయు, చంద్ర, తేజ, ఆప, ప్రజాపతి శబ్దములచేత నా పరబ్రహ్మమే చెప్పబడెనని కలదు.

కావుననే ఆనంద రామాయణమందును, రాజ్యకాండమున 14 వ సర్గయందు సాక్షాత్ శ్రీరామచంద్రునితో శ్రీమద్వాల్మీకి ఇటుల పల్కెను. శ్లో॥ వేదములందుగాని, తదితర వేదాంగాది గ్రంథములందుగాని చెప్పబడిన అకారాది 16 అచ్చులును, కకారాది ళకారాంతములు 34 హల్లులును వెరశి యీ ఏబది అక్షరములే సర్వమంత్ర స్వరూపము లగును. కావున, నీ యేబది యక్షరములచే చెప్పబడు ప్రపంచమందు గల ఏ వస్తువు చెప్పబడినను వాటన్నిటికిని ఓ శ్రీరామచంద్రా! నీవనియే యర్థమని చెప్పెను. దీనివలన మనకు లోకమందు గోచరించుచున్న వేద వేదాంగ శాస్త్రస్మృతి సంహితా పురాణేతిహాస కావ్యాగమాదులందు, ఏఏ అక్షరములుచ్చరింపబడుచున్నవో, వాటన్నిటికిని సాక్షాత్పరమాత్మ యగు శ్రీరామచంద్రుడే యర్థమని వ్యక్తమగుచున్నది. యింతమాత్రమేగాదు. సర్వశృతి శిరోభూషణములని ప్రసిద్ధిచెంది శ్రీమదాంజనేయమూర్తికి ఒకప్పుడు శ్రీరామచంద్రమూర్తిచే చెప్పబడిన అష్టోత్తర శతోపనిషత్తులను వేదమూర్ధన్య గ్రంథమగు శ్రీరామతత్వ గ్రంథాదియందు ధ్యాన రూపమున చెప్పబడిన శ్లోకములలో శ్రీరామధ్యాన ద్వాదశమంజరి యను 12 శ్లోకములు మాత్రమే యిచట నిరూపింపబడుచున్నవి. అవేవందురా వినుడు.

## శ్రీరామధ్యాన ద్వాదశమంజరీ

1. శ్లో॥ కొంతకాలము మాత్రమే సుఖ మనుభవింపజేసి తొలగిపోయెడి సాధారణమంత్రబాహుళ్యానుష్ఠానముచే నేమి సుఖము? అనియై

స్సంసారసౌఖ్యావహైః, ఏకస్సన్నపి సర్వమంత్రఫలదో లోభాది దోషోఝ్ఝితః శ్రీరామశ్శరణంమమేతి సతతం మంత్రోయ మష్టాక్షరః॥

2. శ్లో॥ రమంతే యోగినోఽనంతే నిత్యానందే చిదాత్మని। ఇతి రామపదేనాసౌ పరబ్రహ్మాభిధీయతే।

3. శ్లో॥ చిన్మయస్యాఽద్వితీయస్య నిష్కళస్యాఽశరీరిణః, ఉపాసకానాం దార్ఢ్యార్థం బ్రహ్మణో రూపకల్పనం॥

4. శ్లో॥ ద్విచత్వారి షడష్టానాం దశ ద్వాదశ షోడశ, అష్టాదశామీ కథితాః హస్తా శ్శంఖాదిభి ర్యుతాః॥

5. శ్లో॥ కామరూపాయ రామాయ నమోమాయామయాయచ, నమో వేదాదిరూపాయ ఓంకారాయ నమోనమః॥

6. శ్లో॥ ఈశా ద్యష్టోత్తరశత పటలాశయ చిన్మయం, కైవల్యనాడికాంతస్థ పరాభూమినివాసినం॥

7. శ్లో॥ అయోధ్యా నామనగరే చిత్రేసౌవర్ణమంటపే మందారపుష్పై రాబద్ధ వితానే తోరణాంచితే। సింహాసనే సమాసీనం పుష్పకోపరి రాఘవం, సీతాలంకృతవామాంగం రామచంద్రపదం భజే॥

8. శ్లో॥ ప్రజ్ఞానాదిమహావాక్య రహస్యార్థశరీరిణం, మూలాధారాది షట్చక్ర సహస్రారోపరిస్థితం।



నను బహుళాయాస సాధ్యములు. ఏమాత్రము లోపము కల్గినను నిష్ఫలములు. కేవల సంసార సౌఖ్యావహము లైనవి. కావున ఒకే మంత్రమైనను సర్వమంత్ర ఫల మొసగునదియును, ఏ లోపములు లేనిదియును. "శ్రీరామశ్శరణం మమ" (నాకు శ్రీరామచంద్రుడే రక్షకుడు) అను అష్టాక్షర మంత్రరాజమే చాలును గదా।

2, శ్లో॥ జ్ఞానయోగులు, నిరంతరమును తమ స్వరూపమును నిత్య సచ్చిదానందాత్మకమగు ఏ పరబ్రహ్మము అని రమింతురో, ఆ పరబ్రహ్మమునకే శ్రీరామచంద్రు డని పేరు.

3. శ్లో॥ అట్టి అద్వితీయ, చిన్మయ, నిర్గుణ నీరూప పరబ్రహ్మమునకే ఉపనిషత్తులు ఉపాసకులకు ధ్యానాద్యనుకూల మగుటకుగాను శ్రీరామయను నామరూపములు కల్పించినవి.

4. శ్లో॥ అంత మాత్రమేకాక రెండు మొదలు సహస్ర సంఖ్య వరకును శంఖ చక్రాద్యాయుధములతో కూడిన, హస్తములును తదితరావయవములును, విరాట్స్వరూపమగు శ్రీరామ మాయామయమూర్తికి ఉన్నట్లు ఉపనిషదాదులందు వర్ణింపబడినది.

5. శ్లో॥ మాయామయమగు అనేక నామరూపములు గలిగినను పరిశుద్ధమగు యథార్థ నామరూపసహిత ఓంకార వాచ్య స్వరూపుడగు శ్రీరామచంద్రునకు నమస్కరించు చున్నాను.

6. శ్లో॥ ఈశావాక్యా ద్యష్టోత్తర శతోపనిషత్ప్రతిపాద్యుడును, చిన్మయుడును, కైవల్య నాడి కాంతస్థ పరాభూమి వివాసుడగు శ్రీరామచంద్రునకు నమస్కారము.

7. శ్లో॥ అస్రాకృతమగు శ్రీమదయోధ్యా నగరమున చిత్రమగు మందార దివ్య పుష్పములచే చిత్రింపబడిన చాందినీతోరణములతో విరాజిల్లెడి సౌవర్ణ మంటపమందుగల పుష్పకమందు రత్న సింహాసనమున, వామాంకమున సీతను ఉంచుకొని కూర్చున్న శ్రీరామచంద్రుని భజించెదను.

9. శ్లో॥ పాశుపతబ్రహ్మవిద్యా సంవేద్యం పరమాక్షరం। స్వావిద్యావృత తత్కార్యం శ్రీచక్రోపరిసంస్థితం॥ త్రిపురోపనిషద్వేద్యసారమైశ్వర్య వైభవం। అఖండానంద సామ్రాజ్యం రామచంద్రపదం భజే॥

10. శ్లో॥ సన్యాసజ్ఞానసంపన్నా యాంతి యద్వైష్ణవం పదం। తద్వై పదం బ్రహ్మతత్వం రామచంద్రపదం భజే॥

11. శ్లో॥ యో రామః కృష్ణతామేత్య సర్వాత్మ్యం ప్రాప్యలీలయా। అతోషయ ద్దేవమౌని పటలం తం నతో స్మ్యహమ్॥

12. శ్లో॥ శరీరయజ్ఞసంశుద్ధ చిత్తసంజాత బోధతః। మునయో యత్పదం యాన్తి త ద్రామపద మాశ్రయే॥

ఇతి వేదాంతోపనిషదాదావుక్త శ్రీ రామ స్వరూప ప్రార్థనా ద్వాదశమంజరీ సమాప్తా.

ఇత్యాదినా శ్రీరామస్య స్వస్వరూప ప్రతిపాదనాత్ శ్రీరామ ఏవ పరంబ్రహ్మేతి సగుణ నిర్గుణాత్మక సర్వదేవ ఇతిచ వ్యజ్యతే॥ ఏత ద్రామోపాసనం వినా కలి దోషనివారణ సాధన మన్యత్ సుతరాం న విద్యతే. అతఏవ



8. శ్లో॥ "ప్రజ్ఞానమే బ్రహ్మ, యనుటాదిగాగల మహావాక్య చతుష్టయ రహస్య స్వరూపుడయ్యును, మాయచే ననేక నామరూపములు ధరించిన వాడును, మూలాధారాది షట్చక్రోపరి సహస్రారమందు ప్రకాశించెడి శ్రీరామచంద్రుని భజించెదను.

9. శ్లో॥ శ్రీ పాశుపత బ్రహ్మవిద్యచే తెలియబడువాడును, ఓంకారాక్షర భావార్థ స్వరూపుడును, స్వావిద్యా తత్కార్యరహితుడును, తనయందే కల్పితమైన అవిద్యా తత్కార్యాదులు గలవాడై శ్రీ చక్రాగ్రమందు భావింపబడు త్రిపురోపనిషద్వేద్యుడగు పరమైశ్వర్య వైభవాఖండ బ్రహ్మానంద సామ్రాజ్యయుక్తు డగు శ్రీరామచంద్రుని భజించెదను.

10. శ్లో॥ సన్యాసజ్ఞాన సంపద గలవారలు ఏ కైవల్య మను వైష్ణవ పదమును చేరుదురో అట్టి పరబ్రహ్మ తత్వస్వరూపుడగు శ్రీరామచంద్రుని భజించెదను.

11. శ్లో॥ ఏ పరమాత్మ యగు శ్రీరామచంద్రుడు తాను స్వయముగ సర్వాత్మకుడైన శ్రీకృష్ణ రూపమును ధరించి తన దివ్యలీలలచే దేవమానవ మౌని, గోపికాసంఘముల సంతోషింప జేసెనో అట్టి శ్రీరామచంద్రునకు నమస్కరించెదను.

12. శ్లో॥ ఏ జ్ఞానయోగులు శారీరక యజ్ఞాచరణములచే తమపరిశుద్ధ చిత్తమం దుద్భవించిన జ్ఞానమువలననే సాక్షాత్కైవల్యమును జెందుదురో అట్టి కైవల్య మోక్షస్వరూపుడగు శ్రీరామచంద్రుని భజించెదను.

ఇత్యాదిగ శ్రీరామునియొక్క నామస్వరూప మహాత్మ్యమును ప్రతిపాదించుటవలన శ్రీరామచంద్రుడే సగుణనిర్గుణ సర్వదేవాత్మకమగు పరంబ్రహ్మ మని చెప్పబడుచున్నది. ఇట్టి శ్రీరామనామ సంకీర్తనము

శ్రీరామనామైవ సకలకలుషాలవాల సాగర సంతారణ ప్రధానకారణమితి కలిసంతారణముఖ్యకారణమితి కలిసంతారణోపనిషది ఏవం శ్రూయతే. తథాహిసర్వప్రమాణమూర్ధన్యత్వేన శ్రుతిః. "తస్యయజుర్వేశిరః"॥ ఇత్యుక్త్యాయాజుషీయ 103 సంఖ్యాక కలిసంతారణోపనిషది కలి కలుషనాశన పూర్వకం బ్రహ్మజ్ఞానసాధనం శ్రీరామనామైవేతిశ్రూయతే.

## —: 103 సంఖ్యాక కలి సంతారణోపనిషత్ :—

శ్రీ॥ ద్వాపరాంతేనారదో బ్రహ్మాణం జగామ. కథం భగవన్ గాం పర్యటన్ కలిం సంతరేయ మితి. సహోవాచ బ్రహ్మా. సాధు పృష్టోస్మి. సర్వశ్రుతిరహస్యం గోప్యం తచ్ఛృణు. యేన కలిసంసారం తరిష్యసి॥ భగవత ఆదిపురుషస్య నారాయణస్య నామోచ్చారణమాత్రేణ నిర్ధూతకలిర్భవతి. నారదః పునఃపప్రచ్ఛ. తన్నామ కిమితి. సహోవాచ



రామనామజపమును శ్రీవిష్ణు తప్ప కలిదోష మంటకుండ జేసికొను టకు వేరు ఉపాయము లేదు. కావునవే రామనామ సంకీర్తనమే సకల కలి కలుషాలవాల సాగరమును తరించుటకు చక్కని యజుర్వేదాంతర్గత కలి సంతారణోపనిషత్తు వందు యీ క్రింది విధమున ఘోషింపబడి యున్నది. ఈ యజుర్వేదము వేదరాశికి శిరస్సు వంటిదని వేదమందే చెప్పబడినది. అట్టి అష్టోత్తర శతోపనిషత్తులందు 103 వ సంఖ్యాకమగు కలి సంతారణోపనిషత్తునందు, కలి కలుషనాశన పూర్వక బ్రహ్మజ్ఞాన సాధనము శ్రీరామ నామ సంకీర్తన మనియే గానంబుచున్నది. అనేదందురా వినుడు.

## 103 వ సంఖ్యాక కలి సంతారణోపనిషత్తు

శ్రీ॥ ద్వాపరాంతమున పరమ భాగవత శిఖామణి యగు నారద మహర్షి బ్రహ్మదేవుని కడకేగి ఓ భగవంతుడా! నేను భూమండలమున పర్యటనమందు సర్వత్ర వ్యాపించక తప్పను. పర్యుత్సుకము రాబోవు కలియుగమందు, ఆయా దేశములందు వ్యాపించియున్న కలి దోషము లేమాత్ర మంటకుండ తరించుట కుపాయ మనుగ్రహింపుడు. అన బ్రహ్మదేవుడిట్లని వల్కెను ఓ నారదా! నీవు మహా రహస్యమైన గొప్ప విషయమును ప్రశ్నించితివి కావున నీకు సర్వ శ్రుతి స్మృతి రహస్యములలో రహస్యతరమైన ముఖ్యమార్గ మువదేశించెదను వినుము. నీవా మార్గము ననుసరించి కలి కలుష సంసారార్ణవమును, సుఖముగ తరింపగలవు. ఆ రహస్య మేమన వినుము. సాక్షాత్పరమాత్మ యగు శ్రీమదాదినారాయణుని షోడశ నామోచ్చారణ మాత్రమునే కలి దోషము లన్నియు తన కంటక మొదలంట తొలగిపోవును. అన మరల నారదుడు అట్టి సర్వ కలి కలుషాపహారకమగు భగవన్నామ మేదో నా

హిరణ్యగర్భః॥ "హరేరామ హరేరామ రామరామ హరే హరే, హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే" ఇతి షోడశకం నామ్నా కలికల్మషనాశనం, నాతఃపరతరోపాయ స్సర్వవేదేషు దృశ్యత ఇతి. పున ర్నారదః పప్రచ్ఛ.

కోఽస్య విధిరితి. తగుం హోవాచ. నాన్యోవిధిరితి. సర్వదా శుచి రశుచిర్వా పకన్ బ్రహ్మణ స్సలోకతాం సమీపతాం సాయుజ్యతా మేతి.

యథాఽస్య షోడశకస్య సార్థత్రికోటి ర్భవతి తదా బ్రహ్మహత్యాం తరతి. తరతి వీరహత్యాం. స్వర్ణస్తేయా త్పూతో భవతి. పితృదేవ మనుష్యాణా మపకారా త్పూతో భవతి. సర్వధర్మ పరిత్యాగ పాపాత్సద్య శ్శుచితా మాప్నుయాత్. సద్యో ముచ్యతే, సద్యో ముచ్యత ఇత్యుపనిషత్.

## ఇత్యేత చ్ఛ్రుతివచనోపబృంహక శ్లోకాః

శ్లో॥ యద్దివ్యనామ స్మరతాం సంసారోగోష్పదాయతే, స్వానన్యభక్తి ర్భవతి తద్రామపద మాశ్రయే॥ ఇత్యాది. నను తత్తథైవాస్తు. తత్కలిదోషాని కీదృశానీతిచే దుక్తంహి. పురాణేషు కలివిడంబనఘట్టేషు. తథాహి, కిం తత్ కలికలుషానీతి ప్రశ్నే ఉక్తంహి శివరహస్య ఖండాదిషు సర్వత్ర. తదిహాత్ర సంక్షేపేణ ప్రస్తూయతే. తథాహి.



కుపదేశింపు దన బ్రహ్మదేవు డిట్లుపదేశించు చున్నాడు. "ఓ శ్రీహరీ, శ్రీరామ, ఓ శ్రీరామా, శ్రీహరీ, ఓ శ్రీహరీ, శ్రీరామ ఓ శ్రీహరీ శ్రీకృష్ణ ఓ శ్రీకృష్ణా శ్రీహరీ, ఓ శ్రీహరీ శ్రీకృష్ణ యను షోడశనామ కవచమిది. దీని నుచ్చరించిన వారలకు సకల కలికల్మష నాశనమగును. కలి కలుషముల నంటకుండ వాటిని నాశనము చేయుట కింతకంటె మంచి యుపాయము వేదసర్వస్వ మందెచ్చటను కాన్పింపదు. అన విని మరల నారదుడు దీనికేమైన నియమములున్న చెప్పుడన బ్రహ్మదేవుడు చెప్పు చున్నాడు. యీ నామోచ్చారణ కే నియమమునులేదు. అశుచియైగాని, శుచియైగాని ఉపాసకుడీ షోడశనామ పంజరమును స్మరించిన ఆ యుపాసకుని భావానుసారము పరబ్రహ్మయొక్క 1) సాలోక్య 2) సామీప్య 3) సారూప్య 4) సాయుజ్యసిద్ధులను బడయును. తుదకు అర్థ, భావన, రహితముగానైనను ఏ మానవు డీ నామమును 3 కోట్ల 50 లక్షలు జపించునో అతనికి బ్రహ్మహత్యాది పంచపాతకములును అంటక తొలగిపోవును. ఈ చరాచరాత్మక సర్వ ప్రపంచ దోషదూరు డగును. సర్వ ధర్మ పరిత్యాగియైనను వెంటనే పరిశుద్ధుడై సద్యోముక్తు డగును. ఇదియే ఉపనిషత్ సిద్ధాంతము, అని చెప్పెను. కావున శ్లోః శ్రీరామ యను నే దివ్యనామస్మరణమాత్రమున నే మానవుడైనను అపారాగాధమైన సంసార సాగరమును అవు పాదముంచిన గుంటనువలె సులభముగా దాటశక్తు డగును, పరమభక్తి ఏర్పడును. అట్టి శ్రీరామనామ సంకీర్తన మూలమగు శ్రీరామ పదమును ధ్యానించెదను.

ఓ మహానుభావా, మీరు చెప్పునది సరియేకాని ఆ కలిపురుషుడు కలి కాలమందు చేయించు దోషము లేవేమి యని యందురా, నినుడు, శివరహస్య, స్కాందాది సర్వపురాణము లందును, అచ్చటచ్చట కలివిడంబనము చెప్పబడినది, దానిని గూర్చి ఇచ్చట కొద్దిగా వివరించెదను.

## పార్వతీంప్రతి సాక్షాత్ పరమేశ్వరప్రోక్త కలివిడంబనం

శ్రీ పరమేశ్వర ఉవాచ:-

1. శ్లో॥ ఆయాతేతు కలా కలిః కిలబలీ కామాదిభి స్సంవృతః, వేదాంతశ్రవణాది సర్వ మకరో న్నిర్వీర్య మూర్వీ తలే, తేన వ్యాస పరాశరప్రభృతిభిః దీనై ర్దయాసింధుభిః, ముక్తా సాధన మధ్యదాయి భజనం శ్రీరామనామైవహి॥

---

## పార్వతివి గూర్చి ఇది సాక్షాత్ పరమేశ్వర ప్రోక్తమైన కలి విడంబనము

1. శ్లో॥ అహో మహాకష్టము, ఈ కలియుగము ప్రవేశించుట తోడనే ఆ కలిపురుషుడు మాత్రమే కేవలము బలవంతుడు అగును. తదితర దేవత లందరును ఆకాలమునుండి బలహీనులే యగుదురు. ఇంత మాత్రమేకాక కామ, క్రోధాది లా కలిపురుషునకు సచివులు. వారు ఏమి చేయుచున్నారంటరా,వినుడు. వేదవేదాంతాది సమస్త శాస్త్రములను నిర్వీర్యములుగా చేయుదురు. (అవ్యిమాత్ర మను బుద్ధి జనింపజేయుదురు) ఈ భూతలం మంతయును ధర్మశూన్య మొనరించి సర్వ ఓషధులను శక్తిలేని వాటివిగా చేయుదురు, ఇట్టి మరికొన్ని హేయకార్యములు చేయుదురని తెలుసుకొని వ్యాస, పరాశరాది 36 మంది మహర్షులు దీనులందు అత్యంత దయామయు లగుటవలన, వరపుర మాలోచించి, భగవత్ ప్రేరణచే కలిని జయించుటకు శ్రీరామనామ పుణ్యకీర్తనము, రామాయణ పారాయణ శ్రవణములు మాత్రమే ముఖ్య సాధనములని నిర్ణయించిరి. (కలి ప్రభావమంతా నేనేమి యగువంటరా వినుడు).



2. శ్లో॥ నిర్వీర్యా పృథివీ నికామధి లతా నీచా మహత్వం గతాః, రాజానోఽర్థపరాయణాః ప్రతిదినం ప్రుక్షాః పితుర్ధూషకాః, భార్యా భర్తృషు బద్ధవైరహృదయా శ్శిష్యా గురోర్ధూషకాః, ఇత్థం బాహుబలే కలౌ వసతిచే ద్ధర్మో వనాంతం గతః॥

3. శ్లో॥ నదేవే దేవత్వం కపటపటవ స్తాపసజనాః, జనోమిథ్యావాదీ నసమయపృష్టి ర్జలనరః, ప్రసంగో నీచానా మవనిపతయో దుష్టమనసః, జనా భ్రష్టాన్టష్టా అహహ కలికాలః ప్రభవతి॥

---

2. శ్లో॥ ఈ భూభాగమంతయును, నిర్వీర్యమగును. లతాదులం దాషధశక్తి లేకుండును. మహాత్ములగు విద్వాంసులు సంపూర్ణముగా అణగదొక్కబడుదురు, పిచ్చులును, నాస్తికులును, మతోద్ధారకులగుదురు. వ్యవహారజ్ఞులు నగు రాజులు కేవలం అర్థపరాయణులు మాత్రమే యగుదురు. పుత్రులు పితృమాతకులుగను, భార్యలు భర్తృ దోషముల వరిశీలించి క్షీణ బూనెదరు. శిష్యులు గురువును మూషింతురు, ఈ విధమగు కలి విజృంభణమునకు తాళలేక ధర్మము జనరహితమునుగు మహారణ్యములకు పారిపోవును.

3. శ్లో॥ తుదకా కలి పురుషుడు దేవతలందు దేవత్వము లేకుండునట్లును, తాపసులను కపట వేషధారులని భావించునట్లుగను, వర్ణజనులను అనర్థమునే పలుకువారుగను చేయును. ఇట్టి మార్గమున పాపమంతయును పండి మేదిని సహితము కావడ్యాదిమునే వలసివచ్చును వర్షింపక వకాలవర్షాయుతు లగును. పిచ్చులే ధర్మబోధకులుగ నగుదురు. రాజులు వర్ణజనుల నుండి ధనమును కండలు దీసెదరు. తుదకా కలికాలమున విట్టి యకార్యములంచే ధర్మిష్ఠులై కర్మరహితులై మానవులు నానా ఇక్కట్టులను పడుచున్నను ఇదిమే దాగని తలచెదరు (ఇత్యాది కలి విజృంభణమును విని భీతిచెందిన లోకమాత యగు పార్వతీదేవిని గూర్చి పరమేశ్వరుడు మరల నామెను ఏ విధమున బోధించుచున్నాడు.

4. శ్లో॥ కలికలుషగుణోపి సాధురేవాయమీశే, క్షణమపి హరిపూజా ధ్యాననామైకనిష్ఠః, సహి కృతయుగ త్రేతా ద్వాపరే వాసమంతాత్, అయుతయుగ సమృద్ధ్యా తత్ఫలం నోలభేత॥

5. శ్లో॥ కలిస్సాధుః కలిస్సాధుః కలిస్సాధు ర్నసంశయః, శ్రవణా త్కీర్తనాదేవ ప్రాప్నోతి పరమాంగతిం॥

---

4. శ్లో॥ ఓ పార్వతీ భయపడకుము. ఇంత ఘోరమయిన పాప ప్రవర్తనము కలిగించిన కలికాలమందును ఒక సులభమయిన మంచి పుణ్యమార్గము కలదు. అది ఏదందువా వినుము. కృత, త్రేత, ద్వాపర యుగములందు పదివేల సంవత్సరములు, భగవంతుని నామ భజనమును ధ్యానవిష్ణయు చేసినచో యెంత ఫలమబ్బునో ఆ ఫల మంతయును సంపూర్ణముగా కలికాలమందు, ఒక క్షణకాలము భగవంతుని ధ్యానించి భజించినంత మాత్రముననే మానవుడు సులభముగా ఆ పుణ్యము సంపాదించవచ్చును. కావున ధైర్యముగా మండుము, అని బోధించి మరల విటుల వల్కెను.

5. శ్లో॥ ఇటుల కావుననే కలియుగమందు తదితర యుగములందు చేయబడిన దీర్ఘకాల పుణ్యమును క్షణ కాలములోనే సంపాదించవచ్చును. కావున నీ కలియుగమే మంచిదని నా యభిప్రాయము. సంశయములేదు. అది ఏల యందువా? తదితర యుగములందు అతి కష్టసాధ్యములైన కర్మ, భక్తి, జ్ఞాన, ధ్యాన, తపోనియమాదులు చాలా కాలము చేసినను సంపాదింపలేని పుణ్యమును, శ్రీరామనామ సంకీర్తనమును, రామాయణపారాయణ శ్రవణములు చేసినంత మాత్రముననే పరగతి బడయవచ్చును. (కావుననే శ్రీరామనామస్మరణ మాహాత్మ్యమిందు ఈ విధముగా చెప్పబడి యున్నది.)



6. శ్లో॥ రామతారక జపామృతపానం, సోమపాన శతకోటిసమానం, సోమపోపిపునరేతిహిజన్మ, జన్మనైతితవతారక నామ్నా॥ ఇత్యలమతివిస్తరేణ ఇత్థ ముపదిష్టాయ శివాయగురవేనమః॥ ఇత్యాదినా కలికాలే కలివిడంబనాత్త కలుషనాశప్రదమ్. పుణ్యకార్య నిర్వహణరూప మోక్షప్రదం మార్గం కిమప్యస్తివేతిచేదుక్తమేవఖలు. ఇతఃపూర్వమేవ కలిసంతారణోపనిషది షోడశనామ సంకీర్తనాఖ్య నిరాటంకమార్గం. పునశ్చాత్రాపి, తదేవ కించి దుచ్యతే.

---

6. శ్లో॥ ఓ శ్రీరామచంద్రా! నీ నామ సంకీర్తనము శతకోటి పర్యాయములు సోమపానము చేసిన పుణ్యముతో సమాన మగును. అంత మాత్రమేకాదు, దానికన్న విశేషమేమన అంతపుణ్యము చేసినను మరల జన్మింపక తప్పదు. కాని నీ శ్రీరామనామ సంకీర్తనామృతముచే మరల జన్మములేని ముక్తి లభించును. అవి కలదు. (గ్రంథ విస్తర భీతిచే యెంతయో చెప్పవలసిన విషయము ఇంతమాత్రముతో ముగించితిని.) ఇట్లు ఉపదేశించిన జగదాదిగురుడగు శ్రీ పరమేశ్వరునకు నమస్కారము.

ఇంతటి ఘోరమయిన కలి విజృంభణ కలుషలేవనా రహితమైన పుణ్యప్రదమగు మార్గ మెచ్చటనైనను కలదా యనినచో అది యిదివరకే కలి సంతారణోపనిషత్తునందు శ్రీరామషోడశనామ సంకీర్తనమను నిరాటకమైన మార్గము చెప్పబడినది. అయినను మరల విచ్చట ఆ విషయమే

తత్కిమితిచేత్. రామనామస్థ శ్లో॥ రా శబ్దోచ్చారమాత్రేణ
ముఖా న్నిర్యాస్తిపాతకాః, పునఃప్రవేశతీత్యాచ మకార స్తు
కవాటవత్॥ ఇతి. శ్లో॥ చరితం రఘునాథస్య శతకోటిప్ర
విస్తరం, ఏకైక మక్షరం ప్రోక్తం మహాపాతక నాశనం.
ఇత్యుక్త్యాచ. వినా శ్రీరామనామ సంకీర్తనం శ్రీరామాయణ
పారాయణ శ్రవణాదికం నాన్యథా గతిరితి శ్రీరామాయణేపి
శ్రీవాల్మీకి పష్టిసమాగమే శ్లో॥రామస్మరణా దన్యోపాయో
నహి కశ్యామో భవతరణే,ఇత్యస్తి.పునః తస్య రామనామ్నః
శ్రీమద్విష్ణు సహస్రనామ తుల్యత్వం లక్ష్మీత్మికస్కాందే
శ్రీపార్వతీంప్రతి పరమేశ్వరోక్త కథాస్వత సంగ్ర
హేణోచ్యతే॥

---

చెప్పబడుచున్నది. అదియేవిధంబురా వినుడు, శ్లో॥ అట్టి రామనామ శబ్ది
మందు "రా" అనునక్షరము పలుకుచుండగనే మానవ దేహ
మందుండు సర్వ పాతకములును అతని నోటినుండి వెడలిపోవును. మరల
అవి ప్రవేశించవేమో యను భయవిచారణమునకై "మ" యను అక్షరో
చ్చారణము చేసినచో మూయించెదయును, అట్టి అక్షర
మందుగల శతకోటి విస్తరమగు రామాయణములందు గల ఒక్కొక్క
అక్షరము సహస్రము మహాపాతక నాశనకరమనియు, శ్రీరామనామసంకీ
ర్తనము శ్రీరామాయణపారాయణ శ్రవణములు వినా కలిదోషహరణమ్ము
పొందు వేరుగతి లేదు రామాయణము వండును, వాల్మీకి మహర్షిసమాగమ
మున- శ్లో॥ అన్య శరణంచుటకు శ్రీరామనామస్మరణము కన్న వే రుపా
యము లేనికదా కందు. మరియును ఆత్మీకస్కాంద పురాణమున
చెప్పబడిన శ్రీరామనామతత్వమును శ్రీవిష్ణు సహస్రనామతుల్యమని
పార్వతీదేవికి పరమేశ్వరుడే చెప్పబడిన ఒక ఆఖ్యాయిక కందు. అది
ఇప్పుడు సంగ్రహముగా చెప్పబడుచున్నది. అదేదంబురా వినుడు,



## శ్రీరామనామ్నః విష్ణుసహస్రనామతుల్యత్వం - తథాహి

ఏకదా పరమేశ్వరోపాసకాః బ్రహ్మర్షయః
పార్వతీపరమేశ్వరయోఃసంక్తా తాభ్యాం సహ ప్రసాదస్వీకరణం
కర్తవ్యమితి బుద్ధ్యా కైలాసం ప్రాప్య శ్రీపరమేశ్వరం
సంపార్థ్య స్వీయాశయం నివేదితాః. భక్తసులభత్వాచ్ఛివోపి
తథైవ భవత్వితి తేషాం ప్రత్యుక్త్వా సాధారణతః ప్రతిదినం
విష్ణుసహస్రనామపారాయణం కుర్వన్తీం పార్వతీ మాహూత
వాన్. సాపి భో నాథ! అహ మిదానీం విష్ణుసహస్రనామ
పారాయణం కుర్వన్నుపవిశామి. తదితఃపరం సార్ధఘటికా
ద్వయకాలే సంపూర్ణం భవిష్యతీతి మన్యే. తత్తథైవాస్తు.
అత్రాపి అత్యంతాశ్చర్యకారణ మేకమస్తి. తత్కిమితిచేత్!

---

-: శ్రీరామనామము విష్ణుసహస్రనామ సమానము :-

ఓనాథ పుణ్యనమయమున పరమేశ్వరుని అంతర్యత్తులగు బ్రహ్మ
ర్షులు వేడు కైలాసమున పార్వతీపరమేశ్వరుల సహవాక్తివి ప్రసాదము
పుచ్చుకొనవలెనని నిశ్చయించి కైలాసమున కేగి వచ్చినని ప్రార్థించి
స్వీయాభిష్టము తెరిగింప భోళాశంకరుడు కావున శివుడు వారితో వలుకే
కాదని చెప్పి అనుష్ఠానము చేయుచున్న పార్వతీదేవిని పిలిచెను.

అమె శివునితో నాథ! నేను ప్రస్తుతము మీ రుపదేశించిన విష్ణు
సహస్రనామ పారాయణము చేయ నారంభించితిని. అది యింకను రెండు
ఘడియలకు గాని పూర్తికాదు. అని చెప్పి అది యటుండనిండు,

భవానపి మయాసహ ఇదానీమేవ ఖలు విష్ణుసహస్రనామ పారాయణార్థ ముపవిష్టః. తదేత దత్యంత సూక్ష్మకాలే కథం సంపూర్ణ మభూ దిత్యేత త్సందేహనివారణం కురుధ్వ మిత్యుక్తే శంకరోపి పార్వతీంప్రత్యేవ మువాచ. తత్సత్యం తథాపి.

మయా సంగ్రహేణ ప్రతిదినం తత్తుల్యనామత్రయ పారాయణమేవ కరోమీత్యుక్తే- సా పార్వతీ అత్యంతవిస్మయేన భోస్స్వామిన్ ! త త్సంగ్రహనామత్రయం మమాప్యుపదిశే త్యుక్తవతీ. తదా పార్వతీంప్రతి పరమేశ్వరేణైవ ముపదిశ్యాను గృహీతం ఇతి తద్గ్రంథేఉక్తం.తన్నామత్రయంకీదృగ్విధమితిచే

---

నా కొక ఆశ్చర్యకరమయిన సందేహము తోచెను. అదేదన మీరును నానరె విన్నుడే గదా పారాయణము చేయ మొదలిడితిరి. అది యింతలో మెటుల పూర్తి అయ్యెనన శంకరు డా పార్వతితో విటుల చెప్పెను.

ఓ దేవీ ! నేను సంగ్రహముగా తత్తుల్య శ్రీరామనామ త్రయ పారాయణ మొనర్చితి నన నా పార్వతి ఓ స్వామీ ! నాకును ఆ శ్రీరామ నామత్రయ పారాయణ మనదేశింపుడన పరమేశ్వరు డా పార్వతీదేవిని గూర్చి యీ క్రింది విధముగా నా మంత్రము నుపదేశించెను. అదేదందు రా వినుడు.



త్తద్గ్రంథే ప్యేవంవిధమస్తి. తథాహి. శ్లో॥ శ్రీరామరామ రామేతి రమేరామే మనోరమే, సహస్రనామతత్తుల్యం రామనామ వరాననే। ఇతి. తచ్ఛ్లోకస్థ తత్తుల్యశబ్దస్తు॥ "తత్తుల్యం పూర్ణలక్షణ" మిత్యుక్తత్వాత్. విష్ణుసహస్ర నామ పారాయణసంపూర్ణతుల్యఫలదత్వం భవతీతిజ్ఞాయతే. పునశ్చ సహస్రనామతస్తుల్యమితి పాఠాంతరమప్యస్తి. తథాపి పూర్వోక్తార్థమేవ వ్యజ్యతే.

---

మనస్సును రంజింపజేసెడి చక్కని నాక్కులు గల చంద్రాసన యగు యో పార్వతీ ! "శ్రీరామ రామ రామ" అనునదే ఆ మంత్రము. అది సాక్షాచ్ఛ్రీవిష్ణు సహస్రనామపారాయణ తుల్యమగు పుణ్య ఫలదాయ కము. ఆ మంత్రరాజమును నేను నిత్యమును సకృదావృత్తిగా పారాయ ణము చేయుచున్నాను. కావుననే యింత శీఘ్రకాలములో పూర్తిచేయగలి గితి నని చెప్పెను. మరల నా శ్లోకమందు గల "సహస్రనామతత్తుల్యం" అను శబ్దమునకు మీమాంసాశాస్త్రమందు తత్తుల్యం అనుదానికి సంపూర్ణ ఫలదాయకమని అర్థము గలదు. లేక లోకమున "సహస్రనామ తస్తుల్యం" అను పాఠాంతరము కూడ కలదు. దానికిని లోగడ చెప్పబడిన అర్థమే అగును. అవి అనెను. కావున శ్రీరామనామము విష్ణుసహస్రనామతుల్య ఫలదాయకమని సిద్ధాంతము.

## శ్రీరామ నామానుషంగ నామ మహిమా.

పునశ్చ తత్రైవ స్కాందే శ్రీరామనామానుషంగ నామ మహిమాపి దృశ్యతే. తథాహి. ఏకదా దస్యవః కిరాతాశ్చత్వారః కస్మింశ్చి త్పునోపవనే అర్ధరాత్రే చోరత్వ విధాన నిర్ణయార్థం వృక్షమూలే నివసంతః. నిజసంతోషార్థం ఏవం వక్ష్యమాణ సంభాషణం చక్రుః. తత్కాల ఏవ దైవా దాకాశే మేఘపటలమావృత్య మహావాయుసహితవర్షం ववర్ష.

---

### శ్రీరామ నామానుషంగ నామ మహిమ.

ఇంతమాత్రమే గాక యీ కిరాత చెప్పబోవు మరొక కథయును కలదు. అదేమందురా వినుము. ఒకానొక వనమునుండి చోరులయిన నలు గురు కిరాతులు దొంగిలించుటకయి అర్ధరాత్రమున ఒక పుష్పవనము నందు ఒక పెద్ద మర్రిచెట్టు క్రింద కూర్చుండి దొంగతన మెట్లు చేయ వలెనా అని యాలోచించుచు తమ పామర్యమును గూర్చి సంతోషముతో చెప్పుకొనసాగిరి. ఇంతలో దైవసంకల్పముచే నాకాశమందు గొప్ప మేఘ మేర్పడి గొప్ప గాలివాన వచ్చుటచే నా చెట్టు పెద్దగొమ్మ విరిగి వారిపయి



తేన తద్వృక్షమహాశాఖాపి భిన్నా తేషా ముపరి పతత. తేన తే కిరాతా శ్చత్వారః మృతాః. తేషాం సంభాషణాత్తేషాం తస్య రామపదానుషంగేన తే సర్వేపి ముక్తింగతాఇత్యస్మిన్ తేషాం రామపదానుషంగవచనాత్తేషాణి కాసీతిచే దత్రోదా హ్రియతే. తథాహి. శ్లో॥ వనే చరామో వసుచా హరామః నదీం స్తరామో నభయం స్మరామః, ఇతీరయంతో విపినే కిరాతాః ముక్తిం గతా రామపదానుషంగాత్॥

ఇత్యపి తత్రైవాస్తి. ఏతేన సిద్ధాంతః కిమితిచేత్. శ్రీరామాయణ పారాయణ శ్రవణ శ్రీరామనామ సంకీర్తన

---

దివ తత్క్షణమే ఆ దొంగలు నలుగురును మరణించిరి. కావి వారిసంభాషణమునందు శ్రీ రామనామమును స్మరింపజేయు అనుషంగ ధ్వనివిశేషముండుటవలన నా పుణ్యముచే వారు నలుగురును ముక్తి పొందిరి. దానికి నామానుషంగమనిపేరు. అదియెట్లనుచురా వినుడు. శ్లో॥ వనేచరామః = మన మీ వనమందు నిర్భయముగా సంచరించుచున్నాము వసుహరామః-ఈవట్టిమందలి ధనమంతయు మనము దొంగిలించుకొనుట పొసుగా కపోవచ్చును,దొంగిలించినచో మనదేగదా. శ్లో॥నదీం స్తరామః=గొప్ప వదులర్జమైనను నిర్భయముగా మనము దాటుచున్నాము. "నభయంస్మరామః = లోకమున మన కే భయమును లేదని స్మరించుచున్నాము. అను వాక్యము లందుగల చరామః, హరామః, తరామః, స్మరామః అను రూపుల్దీ రామానుషంగము. ఆ పుణ్యవిశేషమువలననే వారు ముక్తులయిరని కథ. కావున దీని బుద్ధిపూర్వకముగా రామనామమును స్మరించినవారికి కేవల పాయజ్యమబ్బునని వేఱు చెప్పవలయునా? దానికి కేవలమోక్షమే ఫలమని స్కాందమందు గలదు.

ఇంతవరకు చెప్పిన వాక్యముల సిద్ధాంత మేమందురా వినుము. శ్రీరామనామ సంకీర్తనమును, శ్రీ రామాయణ పారాయణశ్రవణములను

మేవ కలిదోషనివృత్తిద్వారా భుక్తిముక్తిప్రదం ఇహపరసాధన మితి కంఠోక్త్యా ప్రతిపాదితం భవతి. కింతు తచ్ఛ్రీరామనామ సంకీర్తనా రామాయణ పారాయణ శ్రవణత్రయంతు- వినా నామాపరాధ దశకపూర్వకం విధివిధానేన కర్తవ్యమేవ. నోచేత్సంపూర్ణ ఫలదాయకం నభవతి. కాని తాని నామాపరాధ దశకానీతిచేదుక్తంహి. తత్రైవ స్కాందే తథాహి. శ్లో॥ (1) సన్నిందా (2) అసతి నామవైభవకథా (3) శ్రీశేశయోర్భే దధీః (4) అశ్రద్ధాశ్రుతి (5) శాస్త్ర (6) దేశికగిరాం (7)

---

కలిదోషములు తొలగించి, ఇహపరసౌఖ్యకరములగును, భుక్తిముక్తి ప్రదాయకమయిన మార్గ మింతకంటె వికరపుణ్య మేదియునులేదని ఘంటా ఘోషముగా సిద్ధాంతముచేయబడినది. అని అర్థము. కాని అట్టి శ్రీరామ నామ సంకీర్తనము, శ్రీ రామాయణ పారాయణ శ్రవణములు మూడును ఈ పదివిధములగు నామాపరాధ దోషరహితముగా చేసినగాని సంపూర్ణఫలదాయకములుకావు. ఆ దశాపరాధములేమందురా ! వినుడు. శ్లో॥ శ్రీరామనామస్మరణ, శ్రీ రామాయణ పారాయణ శ్రవణముల నాచరించువారు గర్వముచే తదితరపుణ్య విషయముల నిందింపరాదు. (2) శాస్త్రసిద్ధాంతములో లేని యెటువంటి మంచి కార్యములైననుగొప్పవని స్తుతింపరాదు. (3) శ్రీ మహావిష్ణుదేవునియందును, శంకరునియందును భేద బుద్ధివి తలపరాదు. (4) వేదశ్రుతులందును, (5) ధర్మశాస్త్రవిరుద్ధ ధర్మ మునందును, (6) వేదశాస్త్రవిరతులగు విద్వాంసుల పదుపదేశములందును, ఏమాత్రము సంశయముంచరాదు. (7) భగవన్నామసంకీర్తనమును, శ్రీ రామాయణ పారాయణ శ్రవణములును అర్థవాదములని వాదింప రాదు. (8) మేము రామనామ సంకీర్తనమును శ్రీ రామాయణ పారాయణ శ్రవణములను చేయుచున్నామని గర్వించి శాస్త్రవిషిద్ధకార్యములు చేయరాదు. (9) విధివిహితధర్మకర్మముల విడువరాదు. (10) నామసంకీ



నామ్న్యర్థవాదభ్రమః (8) నామాస్తీతినిషిద్ధవృత్తిః (9) విహితత్యాగశ్చ (10) ధర్మాంతరైస్సామ్యంనామనిశంకరస్య చ హరేర్నామాపరాధాదశ॥ ఇతి.

పునశ్చ - లక్షాత్మికస్కాందే శ్రీ పార్వతీపరమేశ్వర సంవాదే-కలిదోషప్రస్తావనే త్వైతథాస్మర్యతే.తథాహి. సాక్షాత్పరమేశ్వరం ప్రతి పార్వతీ ఏవంప్రాహ॥

పార్వత్యువాచ:- శ్లో॥ బ్రహ్మణ్యం సర్వపాపాని మూలతో నాశయిష్యతి, సత్యమేవ పరంప్రోక్తం లోకక్షేమ ప్రదం శుభం॥ ఇత్యాహవేదం తద్బ్రాహ్మ్యం సత్యే తౌకిల్బి షాపహౌ, సామాన్య కలిదోషేణ కథంసీదంతి బ్రాహ్మణాః॥

పరమేశ్వర ఉవాచ :-

కలౌబ్రాహ్మ్యంచ సత్యంచ నామమాత్రాఽవశిష్యతే

---

ర్తన, శ్రీ రామాయణ పారాయణ శ్రవణపుణ్యములతో తదితరపుణ్యములు సమానములని పలుకరాదు ఇవియే శివకేశవాభేదనామ సంకీర్తనముచేయుట యందు గల పది నామాపరాధములు. ఈ దశాపరాధములు లేకుండునట్లు శ్రీరామనామసంకీర్తనమును శ్రీరామాయణ పారాయణ శ్రవణములును చేయవలెనని మానవులను శాస్త్రము మందలించుచున్నది.

మరల లక్షశ్లోక సంఖ్యాకమగు స్కాందపురాణమున శ్రీ పార్వతీ పరమేశ్వర సంవాదమట్టమున కలిదోష ప్రస్తావనమందు ఈ క్రింది విధమున గలదు. అదేదందురా వినుడు. సాక్షాత్పరమేశ్వరుని పార్వతీ దేవి బ్రాహ్మణ్యమును గూర్చి ఈ విధముగా నడిగెను.

శ్లో॥ ఈ ప్రపంచమందు ముఖ్యమయిన బ్రాహ్మణ్యము సర్వపాప ములను మొదలంట నాశము చేయు నదియును, యిది సత్య మనియును శ్రేష్ఠమయిన దనియును శ్రుతిస్మృత్యాదులందు స్పష్టముగా చెప్పబడినది గదా! దీనిచే వేదమును, బ్రాహ్మణ్యమును సత్యముగా సర్వకిల్బిషములను

పార్వత్యువాచ:-

కథం బ్రాహ్మణతానష్టా భవే న్మే వద శంకర।

శివః:-

వేదమూలమిదం బ్రాహ్మ్యం శిష్టాచారసమన్వితం,
శిష్టాచార విహీనంతు నపునంతి కిలశ్రుతిః।
వేదానభ్యసనాద్ద్రోహాత్ గురువృద్ధ వినిందనాత్।
వాణిజ్యేనకుశీదేన ధూమపానేన సేవయా।

---

హరించునవి తెలియుచున్నది. అటులయినచో సామాన్యమగు కలిదోష ములచేత బ్రహ్మణ్య లక్షణ లక్షితులగు బ్రాహ్మణులు చెడిపోవు టెటుల సంభవించును? అన పరమేశ్వరు డిటుల సమాధానము చెప్పుచున్నాడు.

శ్లో॥ ఓ పార్వతీ! పర్వతోబలిష్ఠమయిన ఈ కలికాలమందు బ్రాహ్మణ్యమును, సత్యమును నామమాత్రావశేషములుగనే యుండును గాని సంపూర్ణ ఫలదాయకములుగ నుండజాలవు. అన విని పార్వతి యిట్లనియె.

అటులయినచో నట్టి కలికాలమందు బ్రాహ్మణ్యము ఏ కృత్యముల వలన నశించునో వాటి వివరము దయచేసి నాకు చెప్పుడు. అని పార్వతి అడుగగా పరమేశ్వరు డిటుల చెప్పుచున్నాడు.

బ్రాహ్మణ్యమన నది శిష్టాచార పూర్వకమగు పాక్షి ద్వేదమూలక మయినది. కావున శిష్టాచారములేని కేవల వైదికుని వేద మే మాత్రమును పవిత్రుని చేయలేదు.

బ్రాహ్మణ్యము యే వృత్తులవలన నశించునవ వేదములు పఠించుట, యితరులకు చెప్పుట, (స్వాధ్యాయ ప్రవచనములు) లేకుండుటవలనను సదాచారమునకు వ్యతిరేకములయిన ద్రోహకార్యము లాచరించుటవలనను, గురు శాస్త్ర దేవ వృద్ధుల నిందించుట వలనను, వ్యాపారము చేయుట, వడ్డీ



బ్రాహ్మణ్యం నాశ మాయాతి, సీరకర్షణత స్తథా।
ఊర్ధ్వవస్త్రా నధోవస్త్రా న్పతితేభ్యో పరిగ్రహాత్।
బ్రహ్మవిష్ణ్వీశదేవేషు భేదబుద్ధి ప్రకల్పనాత్।
శూద్రాధ్యాపనత స్తర్కాత్ శాస్త్రీయేతరవర్తనాత్।
సంధ్యాకర్మ పరిత్యాగా త్తథాశూద్రాన్నభోజనాత్।
దేవలత్వేనచ తథా యాచకత్వేన వా పునః।
చికిత్సా గణితాభ్యాంవా జీవనాద్వా వృథా హతాత్।

---

కిచ్చిన ద్రవ్యముచే జీవించుట, ధూమపాన మాచరించుట, సేవచే జీవించుట, నాగలి పట్టి దున్నుటలవలనను, యెటువంటి బ్రాహ్మణత్వ మయినను నశించును.

శ్లో॥ పాపాత్ములవలన బ్రాహ్మణుడు కట్టుపస్త్రములను గాని ఉత్తరీయాదులను గాని ప్రతిగ్రహించుట వలనను, బ్రహ్మ విష్ణు మహేశ్వరులను మువ్వురిలో హెచ్చు తగ్గు మొదలగు భేదబుద్ధిని భావించుటవలనను, శూద్రులకు వేదము చెప్పుట వలనను, కేవల తర్కశాస్త్రమును మాత్రమే అభ్యసించుట వలనను, పచ్చాస్త్రీయేతరమగు కేవల సంఘ సంస్కరణమందు పాల్గొనుటవలనను, స్నాన సంధ్యాది నిత్యకర్మములను పరిత్యజించుటవలనను, అటులనే శూద్రసంబంధమయిన ద్రవ్యభోజనముచే జీవించుటవలనను, ఆగమతంత్రాదులచే స్థాపితమయిన దేవతల కర్చకు డగుటవలనను, కేవల యాచనావృత్తి చేతనే జీవించుటవలనను, అవరేషను మొదలగు చికిత్సా వృత్తులచేతను, తప్పులెక్కలు వ్రాయుట చేత జీవనము చేయుటవలనను, యెప్పుడు చూచినను కోపముతో నుండుటయే స్వభావముగా నుండుటవలనను, ద్రవ్యమును గ్రహించి యితరులకు

ప్రతిగ్రహ ముపాదాయ జపాత్ శ్రీ వేదమాతరమ్॥
అయాజ్యయాజనాచ్చైవాశ్చాసంతోషాన్మృషోక్తితః॥
అపభ్రంశాది భాషేభ్యః పఠనాజ్జీవనాత్తథా
దేవలత్వేన చ తథాయాచకత్వేనవాపునః॥
గ్రామయాజనవృత్తేశ్చ క్రూరదానపరిగ్రహాత్।
మనుష్యవాఙ్మిర్మితస్య గ్రంథస్యాధ్యయన శ్రుతేః॥
సంస్కారాణాం పరిత్యాగా ద్వేదవిక్రయణాత్తథా।
బ్రాహ్మణ్యం నశ్యతి కలౌ సాధ్వభావ కుసంగమాత్।

---

వేదపారాయణ మంత్ర జపాదు లాచరించుట వలనను, భ్రష్టులచే ఇష్ట కర్మ లాచరింపజేయుటవలనను, సంతోష మనునదియే లేకుండుటవలనను, అబద్ధములు పలుకుట వలనను, గ్రామపౌరోహిత్యవృత్తి వలనను, క్రూరదానములను ప్రతిగ్రహించుట వలనను, కేవల మానవకవులచే రచింపబడిన గ్రంథములను పఠించుట. యితరులకు బోధించుట వలనను, బ్రాహ్మణునకు విధివిహితమయిన 64 సంస్కారములను ఆచరింపకపోవుట వలనను, వేదవిక్రయము చేయుటవలనను, సాధుభావము లేకపోవుటయు, దుష్ట సాంగత్యమును చేయుటయు మొదలుగా గల కృత్యముల వలన ఏకలియుగమందు బ్రాహ్మణ్యము నశించును.



తథాపి తత్కలౌదేవీ రామభక్తి పరాయణః।
శమీ దమీ తితీక్షశ్చ గాయత్రీజపతత్పరః॥
బ్రాహ్మణో దేవపూజ్యస్యాత్ మనుష్యాణాంచ
కాతథా।

ఇత్యస్తి.

అలమతి విస్తరేణ. ఇతఃపరం చతుర్వింశత్యార్ష రామాయణ గుణోపసంహారపూర్వక శ్రీరామాయణసారోద్ధారోత్తరకాండ ద్వితీయ భాగస్తు సంగ్రహేణ శ్రీ విజయవాటికాయాం కృష్ణలంకే శ్రీ కృష్ణాతీరస్థ శ్రీ చిత్రకూటాశ్రమ పాలక సాక్షాచ్ఛ్రీరామచంద్రప్రేరణేన ప్రారభ్యతే సర్వం చతురస్రం సుందరంచ. శ్రీరామప్రార్థనా-శ్లో॥ యః పృథ్వీధర

---

ఇట్టి అబ్రాహ్మణ్య రూపమగు మహాపాపమును తొలగించుకొనుటకు ఉపాయ మేమందువా వినుము. ఈకలికాలమందయినను శ్రీరామభక్తి పరాయణుడయి శమదమాదుల నాచరించుచు సాక్షాచ్ఛ్రీ వేదమాతయగు గాయత్రీజప తత్పరుడై యే బ్రాహ్మణుడు పయి చెప్పబడిన విహిత కార్యముల నాచరించునో ఆతడు దేవతలకు పయితము పూజ్యుడే యగును. యిక సాధారణ మనుష్యులకు పూజ్యుడని చెప్పవలసిన దేమున్నది. అని గలదు. గ్రంథవిస్తర భీతిచే ఈ విషయ మింతటితో చాలించి ఇకమీదట చతుర్వింశత్యార్ష రామాయణ గుణోపసంహార పూర్వకమగు శ్రీరామాయణ సారోద్ధార ఉత్తరకాండ ద్వితీయభాగమును సంగ్రహముగా శ్రీ విజయవాడ కృష్ణలంకలోని శ్రీ కృష్ణానదీతీరమునగల శ్రీ చిత్రకూటాశ్రమ పాలకుడగు సాక్షాచ్ఛ్రీరామచంద్ర ప్రేరణచే ప్రారంభింపబడుచున్నది.

శ్రీ రామచంద్ర ప్రార్థనము

శ్లో॥ ఏ సచ్చిదానంద పరబ్రహ్మము భూభారకులగు రావణాదుల

వారణాయ దివిజై స్సంప్రార్థిత శ్చిన్మయః, సంజాతః పృథివీ తలే మనుకులే మాయామనుష్యోఽవ్యయః, నిశ్చక్రం హత రాక్షసః పురమగా ద్బ్రహ్మత్వ మాద్యం స్థిరాం, కీర్తిం పాపహరాం విధాయ జగతాం తం జానకీశం భజే॥

శ్లో॥ శ్రీరామచంద్రః శ్రితపారిజాతః, సమస్తకల్యాణగుణాభిరామః, సీతాముఖాంభోరుహచంచరీకో, నిరంతరం మంగళమాతనోతు॥ ఇతి శమ్. హరిః ఓం తత్సత్॥

శ్రీ సాంగ సపరివార చిన్మయ శ్శ్రీరామచంద్ర దేవతార్పణమస్తు.

---

నిర్మూలించుటకయి బ్రహ్మాదిదేవతలచే ప్రార్థింపబడి స్వకీయమాయను స్వీకరించి ఈ భూతలమందలి మనువంశమున దశరథమహారాజునకు శ్రీరామచంద్రుడను నామమున మాయా మానవుడయి యవతరించి. తన బాలలీలలు జూపి సీతను పెండ్లాడి పితృవాక్య పరిపాలనకై వనమునకేగి సర్వ దుర్మద రాక్షసమండలమును సంహరించి భూభారమును మాన్పి, మరల నయోధ్యాపురమును జేరి పట్టాభిషిక్తుడయి భక్తులను సాలించుచుండెనో ఇట్లయ్యును తాను తన స్వస్వరూపమగు నద్వైత పరబ్రహ్మతత్వమును వీడక తన దివ్యనామ లీలా పారాయణ శ్రవణాదులచే సర్వభక్తమానవ కలుషముల నశింపజేయుచుండెనో అట్టి పుణ్యకీర్తిని ప్రతిష్ఠించిన సీతా నమేతుడగు శ్రీరామచంద్రుని ప్రార్థించుచున్నాను.

ఇది సర్వశుభదాయకము. ఇది అంతయును సచ్చిదానంద పర బ్రహ్మ మాయామయ లీలయే యగును. బహ్మేతర మేమాత్రమును లేదు. ఇట్లు యిది సర్వమును సాంగ సపరివార చిన్మయ శ్రీరామ చంద్రమూర్తికి సమర్పించబడినదే యగును.

శుభమస్తు.

శ్రీరామశ్శరణం మమ

## శ్రీరామాయణ సారోద్ధారే—ఉత్తరకాండే

### సప్తమః సర్గః

వినాయక ప్రార్థనము

ఆనందమాత్ర మకరంద మనంతగంధం
యోగీంద్రసుస్థిరమిళింద మపాస్తబంధం।
వేదాంతసూర్యకిరణైక వికాసశీలం
హేరంబపాద శరదంబుజ మానతోఽస్మి॥ 1

సరస్వతీ స్తోత్రము

కరబదరసదృశ మఖిలం యత్ప్రసాదతః కవయః।
పశ్యంతి సూక్ష్మమతయస్సా జయతి సరస్వతీ దేవీ॥ 2

గురుప్రార్థనము

మాతాపితు ర్గురుభ్యశ్చ దేవర్షిపితృమానవైః।
యైరహం శిక్షితో జ్ఞానే తేభ్యో మమ నమశ్శతం॥ 3

శ్రీరామచంద్ర ధ్యానము

యన్మాయావశవర్తివిశ్వమఖిలం బ్రహ్మేశవిష్ణ్వాత్మకం
యత్సత్వాదమృషైవ భాతి సకలం రజ్జౌ యథాహిభ్రమః।
యత్పాదప్లవమేక మేవహి భవాంభోధి స్తితీర్షానతాం
వందేఽహం తమశేషకారణపదం రామాఖ్యమీశం హరిం॥

సాంగసపరివారచిన్మయ శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

—: హరిః ఓం :—

# శ్రీరామాయణసారోద్ధారే - ఉత్తరకాండే

## సప్తమస్సర్గః

*1ఏకదా రాఘవం ద్రష్టుం మునిభిః కుంభసంభవః ।
యయౌ రామేణ సమ్మాన మానీతస్స ఉపావిశత్ ॥ 1

సంపృష్టకుశలా స్సర్వే రామం కుశల మబ్రువన్ ।
దిష్ట్యా త్వయా హతాస్సర్వే మేఘనాదాదయోఽసురాః ॥ 2

ఇతి తేషాం వచ శ్శృత్వా రామ స్తాన్ప్రాహ సుస్మితః ।
కిమర్థ మాదౌ యుష్మాభి ర్మేఘనాదోద్య కీర్తితః ॥ 3

---

*వ్యాః శ్రీమద్వాల్మీకి రామాయణే ఉత్తరకాండే ప్రాగ్దిశః ॥ కౌశిక - యవక్రీత - గార్గ్య - కణ్వ - మేధాతిధి - గాలవాదయః షట్సంఖ్యాకాః ఋషయః. దక్షిణదిశః నముచి, స్వస్తికర, ఆత్రేయ, దుర్వాస, అగస్త్య, సుముఖాదయః షట్సంఖ్యాకాః పశ్చిమదిశః:- కవష, ధౌమ్య; కాద్రేయ, సూర్యతేజ, వృషాదయః పంచ సంఖ్యాకాః. ఉత్తరదిశః-కశ్యప, వసిష్ఠ, జమదగ్ని, గౌతమ, విశ్వామిత్ర, అత్రి, భరద్వాజాదయః సప్త సంఖ్యాకాః అహత్య 24 సంఖ్యాకాః ఋషయః అగచ్ఛన్నిత్యుక్తం ।

1. ఆనంద రా. సా. కాం. ౧౩ స



## త్తరకాండే - 7 సర్గః

## ఏడవ సర్గము

### తాత్పర్యము

ఒకానొకప్పుడు అగస్త్యుఁడు మునులతోఁ గూడినవాఁడై శ్రీరాముని దర్శనమునకై వెళ్ళి రామునిచేఁ బూజింపఁబడినవాఁడై యుచితాసనమునఁ గూర్చుండెను. ౧

శ్రీరామునిచే నెల్ల ఋషులు కుశలము నడుఁగబడిన వారలై తమ తమ కుశలవార్తలనుఁ దెల్పి "ఓరామచన్ద్రా ! దైవవశంబున మేఘనాదాదులు నీచేఁ జంపఁబడిరి." ౨

అని చెప్పుచున్న నా మునుల వాక్యములను విని శ్రీరాముఁడు విస్మయావిష్టచేతస్కుండై యడిగెను. మీరేల మొదట మేఘనాదు నుగ్గడించితిరి ? అని యడిగెను. ౩

---

* శ్రీమద్వాల్మీకి రామాయణ - ఉత్తరకాండమందు శ్రీరామచంద్రుని సన్నిధికి తూర్పుదిశ నుండి 1 కౌశిక, 2 యవక్రీత, 3 గార్గ్య 4 కణ్వ, 5 మేధాతిధి 6 గాలవాదు లార్గురు ఋషులు, 2) దక్షిణము నుండి 1 నముచి, 2 స్వస్తికర, 3 ఆత్రేయ, 4 దుర్వాస, 5 అగస్త్య 6 సుముఖాది మహర్షులు ఆర్గురును, 3) పశ్చిమమునుండి 1 కవష 2 ధౌమ్య, 3 కాద్రేయ 4 సూర్యతేజ 5 వృషాదులను నైదుగురును, 4) ఉత్తరమునుండి 1 కశ్యప, 2 వసిష్ఠ, 3 జమదగ్ని, 4 గౌతమ, 5 విశ్వామిత్ర 6 అత్రి 7 భరద్వాజులను ఏడుగురు మహర్షులును వెరసి 24 సంఖ్యాక మహర్షులు వచ్చిరని చెప్పబడినది.

కుంభయోని స్తదా రామం ప్రీత్యావచన మబ్రవీత్ ।
శృణు రామ ప్రవక్ష్యామి రాక్షసానాం సముద్భవం । 4

1ప్రజాపతిః పురా సృష్ట్వా హ్యాప స్సలిలసంభవాః ।
వ్యాంభాంస్యేతాని రక్షామేత్యుక్తవంత స్తథాపరే । 5

అన్యే జక్షామ ఇత్యూచు స్తానువాచాత్మభూ స్స్వయం । 5½

జక్షేతి భక్షణే ధాతు స్తథా రక్షస్తు పాలనే । 6
జక్షామేతి చ యైరుక్తం తే వై యక్షా భవంతు వః । 6½
3రక్షామేతి చ యైరుక్తం రాక్షసా స్తే భవంతు వః । 7

---

1. వాల్మీకి రా ర సర్గసారః.

2వ్యా। రక్షామేతీతి । రాక్షసశబ్ద విర్వచనే నిరుక్తం। రక్షితో రక్షితవ్య మస్మాదితి । యస్య క్రూరకార్యాత్ సర్వే జనాః రక్షణీయా భవంతి స రాక్షసః । రక్షస్ ఇతి రాక్షస శబ్దః । తథా హి శ్రీమద్భాగవతే తృతీయస్కంధే బ్రహ్మణః తమోమయ దేహోత్పన్నాః రాక్షసాః తే బ్రహ్మాణం భక్షయిష్యా మిత్యవదన్ । తతో బ్రహ్మా మా జక్షత రక్షతేత్యుక్తవాన్ । తే యక్షరాక్షసాః ఇతి — పూర్వ దేవా ఇత్యుత పూర్వం దేవపదే స్థితా ఇత్యర్థః ।



కుంభజన్మందగు వగస్త్యుండును ప్రీతితో శ్రీరామునిఁ గూర్చి యిట్లు చెప్పెను. "ఓరామా ! రాక్షసుల జన్మమునుఁ గూర్చి చెప్పుచున్నాను వినుము."

బ్రహ్మ ప్రజాపతి నీటిని సృజించెను. వానిని సంరక్షించుటకు కొందఱనుఁ బుట్టించెను. అందులో గొందరీజలంబులు మాకు రక్షకము లనిరి.

మఱి కొందరు నీటిని భక్షించెదమనిరి. బ్రహ్మయు వారినిఁ గూర్చి యిట్లు చెప్పెను.

3జక్షధాతువు భక్షణార్థకము. రక్షధాతువు పాలనార్థకము. మీలో నెవ్వరు "జక్షామః" అని చెప్పితిరో వారలు యక్షులగుదురుగాక. "రక్షామః" అని యెవ్వరు చెప్పితిరో వారలు రాక్షసులగుదురుగాక. అని చెప్పెను.

---

3రక్షామ "అస్య శ్లోకస్యాభ్యానము" రాక్షసశబ్దనిర్వచనము నిరుక్తము వండిట్లు గలదు. ఈవని క్రూరకర్మంబలన నెల్లవారలు కాపాడఁదగియున్నారు, కావున నవఁడు రాక్షసుఁడాయెను. రక్షస్ శబ్దమే రాక్షస శబ్దముగా నాయెను. శ్రీమద్భాగవతమున తృతీయస్కంధమున తమోమయమగు బ్రహ్మయొక్క దేహమున బుట్టిన రాక్షసులు బ్రహ్మను భక్షించెదమని చెప్పిరి. అటుపిమ్మట "తినవఁదు కాపాడుడు." అని బ్రహ్మ చెప్పినందువలన వారందరు యక్షరాక్షసులయిరి. పూర్వదేవులు అని రాక్షసుల కేల పేరు వచ్చినదనగా బూర్వము వారు దేవతల స్థానమున నుండిరి. కావున వారు పూర్వదేవులయిరి.

1తత్ర హేతిప్రహేతిశ్చ భ్రాతరౌ రాక్షసాధిపౌ ।
ప్రహేతి ర్ధార్మిక స్తత్ర తపోవన ముపాగమత్ ॥ 8

హేతిస్తు కాలభగినీం భయా ముద్వాహ్య సంస్థితః । 8½

విద్యుత్కేశో హేతిపుత్ర స్తస్యాస్తి సాలకటంకటా ।
విద్యుత్కేశా ద్గర్భ మాప ప్రసూతా సుందరే తదా । 9½

తమున్మృజ్యాతు సా గర్భం విద్యుత్కేశాద్రథార్దినీ ।
చేమే సా పతినా సార్ధం విస్మృత్యా సుత మాత్మజం । 10½

ఉత్సృష్టస్తు తదా గర్భో ఘనకాలసమస్వనః ।
నిధాయాస్యే స్వయం ముష్టిం రురోద శనకై రివ । 11½

తతో వృషభ మాస్థాయ పార్వత్యా సహిత శ్శివః ।
వాయుమార్గేణ గచ్ఛన్వై శుశ్రావ రుదితస్వనం । 12½

ఉమయాపి వరో దత్తో రాక్షసానాం నృపాత్మజ ॥ 13
ఋరద్యోపలబ్ధి ర్గర్భస్య ప్రసూతి స్సద్య ఏవ చ ।

---

1వాల్మీకి రా ఉ స

ఋవ్యాఖ్యా సద్యోపలబ్ధి రిత్యాదినా యదుక్తం రాక్షసీనాం గర్భధారణానుపదం ప్రసవః సతు భారతేపి ఆదిపర్వణి 16—12—11 శ్లోకేపి దర్శితః ॥



అందు హేతిప్రహేతియను వారలిరువురు రాక్షసరాజులు విక్కటి బలవంతులై యుండిరి. ఆ యిరువురికో ధర్మపరాయణుడగు ప్రహేతియనువాడు తపోవనమునకుఁ బోయెను. ౮

హేతియు కాలుని చెల్లెలగు భయ యను నామెనుఁ బెండ్లి యాడెను ౯

వారిరువురకు విద్యుత్కేశుడనువాడుపుట్టెను. ఆవిద్యుత్కేశుఁడు సాలకటంకటయను నామెనుఁ బెండ్లాడెను. ఆ సాలకటంకటయు విద్యుత్కేశునివలన గర్భమునుఁ బడసెను. ౧౦

ఆ సాలకటంకట విద్యుత్కేశునివలన గర్భమును బడసినదియై మందరపర్వతమునఁ గొడుకునుఁ గని యచటనే వదలిపెట్టి విద్యుత్కేశుని వలన సంభోగమును గోరినదియై కొడుకును మఱచిపోయి తన భర్తతోడ రమించుచుండెను. ౧౧

మేఘధ్వనులఁ బోలు ధ్వనిచేయుచు పుట్టిన శిశువన్నచో తానేమీఁ బిడికిలిఁ బెట్టుకొని మెల్లగా రోదనము సేయుచుండెను. ౧౨

ఆసమయమున వృషభము నెక్కి పార్వతీ దేవితోఁడ నాకాశమార్గమునఁ బోవుచున్న శంకరుడాయేడ్పును విని దానిన కేలెంచి రోదనము సేయుచున్న బాలుని గాంచెను. ౧౩

* ఓ రాజకుమారా! పార్వతీదేవి రాక్షసులకు గర్భధారణమును

---

* సద్యోపలబ్ధియను శ్లోకముచే రాక్షసులకు గర్భము దరించిన వెంటనే ప్రసవము గలుగునను విషయ మెయ్యది చెప్పినదో యట్టి రాక్షసమునందును ఆదిపర్వమున 16 – 12 - 11 శ్లోకము వందునుఁ జెప్పఁబడియున్నది.

సర్వ ఏవ వయఃప్రాప్తి ర్నాతుశేవ వయస్సుం ।
సుకేశ ఇతి తం ప్రాహు స ప్రాపాన్యా స్వరాన్బహూన్ । 14½

1దేవవత్యాం సుకేశస్తు జనయామాస రాఘవ ।
మాల్యవంతం సుమాలిం చ మాలించ బలినాం వరం । 15½

విమృద్ధి మగమం స్తత్ర వ్యాధయోపేక్షితా యథా । 16

తప స్తప్తుం గతా మేరుం భ్రాతరః కృతనిశ్చయాః ।
విచేరు స్తే తపోఘోరం సర్వభూతభయావహం । 17

తతో విభు శ్చతుర్వక్త్రో వరదోస్మీ త్యభాషత ।
ఊచుః ప్రాంజలయ స్సర్వే వేపమానా ఇవ ద్రుమాః । 18

అజేయా శ్శత్రుహంతారః తథైవ చిరజీవినః ।
ప్రభవిష్ణో భవేమేతి పరస్పర మనువ్రతాః । 19

2ఏవం భవిష్యతీత్యుక్త్వా యయౌ బ్రహ్మా యథాగతః । 19½

ఆథ తే విశ్వకర్మాణ మాహూయేద మువోచిరే ।
మహేశ్వరగృహప్రఖ్యం గృహం నః క్రియతాం మహత్ । 20½

---

1. వాల్మీకి రా ఉ స  2. శివ రా



వెంబనే శివు జవించుటయు, దావివెంబనే తల్లితో సమానమగు వయస్సు వచ్చుటయు మొదలగు వరంబుల నొసగెను. అవని సుకేశు డవి పిబచుచున్నారు. మరియునవేకవరంబుల నొసంగిరి. ౧౩-౧౫-౧౫½

ఓ రాఘవా! సుకేశుడును, దేవవతియందు మాల్యవంతుడును, సుమాలియు బలవంతులలో నుత్తముడగు మాలియను మువ్వురు పుత్రులం గనెను. ౧౫½

అంత నా మువ్వురు పుత్రులును చికిత్స జేయక యుపేక్షించిన రోగములమాడ్కి వృద్ధినొందిరి. ౧౬

ఆసోదరులు మువ్వురునుఁ దపంబుసేయ నిశ్చయించి మేరువర్వతమునకు బోయి యచ్చట సర్వ భూతములకు భయ మొదవించునట్టి ఘోరంబగు తపంబొనరించిరి. ౧౭

అంత సమర్థుండగు నలువ ప్రత్యక్షమై వరముల నొసగెద వరింపుడని కోరెను. అమువ్వురు రాక్షసులును చేతులు జోడించుకొని వణకుచున్న వృక్షముల మాడ్కి గడగడ వణకుచు విట్లు ప్రార్థించిరి. ౧౮

ఓ దేవా! మాయందనుగ్రహించితివేని మేమందర మితరులకు జయింప దగని వారమగుదము, శత్రువులను జంపువారమగుదము, చిరకాలము జీవించి సకల లోకముల నేలువారమగుదము వరంబుల నీయవలయునని వేడిరి. ౧౯

బ్రహ్మయు నట్లే యగుగాక అని వరంబుల నొసగి తాను వచ్చిన మార్గముననే పోయెను. ౧౯½

పిమ్మట వారు విశ్వకర్మను పిలిపించి మహేశ్వర భవనముతో సమానమగు నొక భవనమును నిర్మింపవలయునని యాజ్ఞాపించిరి. ౨౦½

సోప్యువాచ త్రికూటాఖ్యే శైలే సాగరమధ్యమే ॥
త్రి-శద్యోజనవిస్తీర్ణా శతయోజనమాయతా ।
మయా లంకేతి నగరీ శక్రాజ్ఞప్తేన నిర్మితా ॥
తస్యాం వసత దుర్ధర్షా ఇత్యుక్త్వా స యయౌ ద్రుతః । 22½

లంకా మవాప్య తే హృష్టా విచరంతి నిశాచరాః ॥ 23

భార్యాభి స్సహ చిక్రడు రప్సరోభి రివామరాః । 23½

తస్య మాల్యవతో భార్యా సుందరీ నామ సుందరీ ॥
ఏతస్యాం జనయామాస యదపత్యం నిబోధ తత్ । 24½

వజ్రముష్టి ర్విరూపాక్షో దుర్ముఖశ్చైవ రాక్షసాః ॥
సుప్తఘ్నో యజ్ఞకోపశ్చ మదోన్మత్తౌ తథైవచ ।
అనలా చాఽభవత్కన్యా సుందర్యాం రామ సుందరీ ॥ 26

ప్రహస్తోఽకంపనశ్చైవ వికటః కాలకార్ముకః ।
ధూమ్రాక్ష శ్చాథ దండశ్చ సుపార్శ్వశ్చ మహాబలః ॥
సంహ్రాదిః ప్రహసశ్చైవ భాసకర్ణశ్చ రాక్షసః ।
బాలా పుష్పోత్కటాచైవ కేకసీచ శుచిస్మితా ।
కుంభీనసీ చ ఇత్యేతే సుమాలీప్రసవా స్మృతాః । 28½
అనిలశ్చానలశ్చైవ హర స్సంపాతి రేవచ ।
ఏతే విభీషణామాత్యాః మాలేయా స్తే నిశాచరాః । 29½



ఆవిశ్వకర్ముడును త్రికూటమను పర్వతమున సముద్ర మధ్యం బున ముప్పది యోజనములు విస్తీర్ణము గలిగి నూరు యోజనములు పొడవు గలిగిన లంకయను మహానగరమును పూర్వము నింద్రు నాజ్ఞచే నిర్మించియున్నాడను. ఆపట్టణమున మీరు నివసించితిరేవి శత్రువులకు జయింప సాధ్యము కానివారలగుదురు. అని చెప్పి యాతడు వెడలి పోయెను. ౨౧॥ - ౨౨॥

ఆ నిశాచరులును లంకానగరమునకు బోయి మిక్కిలి సంతసించిన వారలై తిరుగుచుండిరి. ౨౩

వేల్పు లచ్చర లేమల తోడంబోలె నాసుకేశు తనయులు భార్యల తోడంగూడి విహరించిరి. ౨౩॥

ఓ రామా! ఆమాల్యవంతుడు సుందరియను తన కాంత యందు పుట్టించిన సంతతి గూర్చి తెలిపెద వినుము. ౨౪॥

వజ్రముష్టి, విరూపాక్షుడు, దుర్ముఖుడు, సుప్తఘ్నుడు, యజ్ఞకోపుడు, మత్తుడు, ఉన్మత్తుడు అను కుమారులను, ఆవల అనలయను నొక కూతురును గల్గిరి. ౨౫ - ౨౬

ప్రహస్తుడు, అకంపనుడు, వికటుడు, కాలకార్ముకుడు, ధూమ్రాక్షుడు దండుడు, బలిష్ఠుడగు సుపార్శ్వుడు, సంహ్రాది, ప్రహసుడు, భాసకరుడు, అను కుమారులును, పుష్పోత్కట, కైకసి, చిరునగవు మోముగల కుంభీనసి యను కూతులును, సుమాలికి గేతుమతి యందు పుట్టిన వారలు. ౨౬ - ౨౭ - ౨౮॥

అనలుడు, అనిలుడు, హరుడు, సంపాతి యనువారు మాలి పుత్రులు. వీరు నలుగురు విభీషణుని మంత్రులైరి. ౨౯॥

1 ఏతే సర్వే మహావీర్యా రావణాద్బలవత్తరాః ॥ 30

2 తైర్వధ్యమానా దేవాశ్చ ఋషయశ్చ తపోధనాః
భయార్తా శ్శరణం జగ్ము ర్దేవదేవం మహేశ్వరం । 31

తానువాచ మహాదేవః కపర్దీ నీలలోహితః ।
గచ్ఛధ్వం శరణం విష్ణుం వానిష్యతి స తాన్విభుః॥ 32

తతస్తే జయశబ్దేన ప్రతినంద్య మహేశ్వరం ।
విష్ణో స్సమీప మాజగ్ము ర్నిశాచరభయార్దితాః ॥ 33

తానువాచ మహావిష్ణు ర్దైత్యా న్సర్వా న్హరామ్యహం ।
ఇత్యుక్త్వా ప్రయయౌ దేవ శ్శంఖచక్రగదాధరః ॥ 34
తధా తే రాక్షసా యుద్ధే విష్ణునా ప్రభవిష్ణునా
ద్రవంతి ద్రావితా శ్చాన్యే శాయితాశ్చ మహీతలే ॥ 35

చిరాత్సుమాలీ వ్యచర ద్రసాతలం
సరాక్షసో విష్ణుభయార్దిత సదా ।
పుత్రైశ్చ పౌత్రైశ్చ సమన్వితో బలీ
తతస్తు లంకా మవస ద్ధనేశ్వరః ॥ 36
కుబేరజన్మవృత్తాంతం వక్ష్యామి శృణు రాఘవ । 36½

1) వాల్మీ॥ రా ఘ స 2) వాల్మీ॥ రా ఉ సర్గసారః



పితందరు మిక్కిలి బలవంతుడు. రావణుని కంటె మిక్కిలి బలవంతులు. 30

దేవతలును, తపోధనులగు ఋషులును, సుకేశు తనయులచే బాధింపబడి భయభ్రాంతులై దేవదేవుడగు శంకరునిశరణుజొచ్చిరి. 31

అటుపిమ్మట నీలలోహితుండును, కపర్దియునగు మహేశ్వరుడు విష్ణువును శరణు వేడుడు. ఆదేవుడు మీశత్రువులను సంహరింపగలడు. అని చెప్పెను. 32

అంతట వారందరు జయశబ్దము మ్రుచ్చరించి మహేశ్వరునిఁ బ్రతినందించి యారాక్షసుల వలన భయపడినవారై విష్ణు సమీపమునకు బోయిరి. 33

అంత నావిష్ణుదేవుండు "రాక్షసుల వందరను సంహరించెదను" అని చెప్పి శంఖ చక్ర గదాధరుడై అంతర్హితు డాయెను. 34

ఆవిధముగా రాక్షసులందరు మహా సమర్థుండయిన వెన్నునిచే భరుమ బడిరి. కొందరు క్రిందం ద్రోయబడిరి. 35

ఓ రామా! బలవంతుడగు సుమాలి యటుపిమ్మట విష్ణువు వలన భయపడి దిగుబడి పుత్ర పౌత్రులతో గూడినవాడై పాతాళమునకే నివసించుచుండెను. కుబేరుడు లంకాపురంబున నివసించుచుండెను. 36

ఓ రామచంద్రా! కుబేరుని జన్మవృత్తాంతమును చెప్పుచున్నాను వినుము " 36½

1పురా కృతయుగే రామ పులస్త్యో బ్రహ్మణస్సుతః ॥
తృణబిందుసుతాయాం స పుత్రం వైశ్రవ్యవిశ్రుతం ।
విర్మమే విశ్రవానామధేయా వేదనిధిం శుభం ॥ 38

భరద్వాజ సుతాయాం చ విశ్రవా విర్మమే సుతం ।
శ్రేష్ఠం వైశ్రవణం తస్మై ప్రసన్నో భూద్విధిశ్చిరాత్ ॥ 39

విధి ర్వైశ్రవణాయాథ తుష్టస్తత్తపసా దదా । 39½
మనోభిలషితం తస్మై ధనేశత్వ మఖండితం ॥
పుష్పకం చాప్యనఘదా ఽసౌ ద్రష్టుం విశ్రవసం[illegible] । 40½

నత్వా తాతం తదా ప్రాహ న స్థానం బ్రహ్మణా మమ।
దత్తం స్థేయం మయా యత్ర తద్విచార్య వదస్వ మాం। 41½

విశ్రవా అపి తం ప్రాహ విశ్వకర్మ వినిర్మితా।
లంకానామ్నా పురీ శ్రేష్ఠా సాగరేస్తి సుమండితా।
త్యక్త్వా విష్ణుభయాత్ దైత్యా వివిశు స్తాం రసాతలం ॥ 43

సుఖం త్వం వస తస్యాం వా తథేత్యుక్త్వా ధనేశ్వరః ।
గత్వా తస్యాం చిరం కాల మువాస పితృరమ్మతః ॥ 44

---

1) అధ్యాత్మ రా ౧ సర్గః



ఓ రామా! పూర్వము కృతయుగమున బ్రహ్మపుత్రుడు పులస్త్యు డనువాడుండెను. అతడు తృణబిందుపుని కూతురిని వరిణయమాడి యామెయందు వేదవిది, యవిశ్రవుడను పేరుగలవానిని గనెను. 34½ - 37

ఆ విశ్రవసు డనువాడు భరద్వాజుని పుత్రికను వరిణయమాడి యామెయందు శ్రేష్ఠుడైన వైశ్రవణుని పుట్టించెను. అతడు తపంబుసేయ బ్రహ్మయు నాతనియెడ ప్రసన్నుండాయెను. 38

బ్రహ్మయు నాతనియెడ ప్రసన్నుండై యతని మనోభిలషితమగు ధనేశ్వరత్వము నిచ్చెను. మరియు పుష్పకమను విమానోత్తమంబు నిచ్చి యొకప్పుడాతని చూడగోరి బ్రహ్మయచటికి బోయెను. 39½-40½

తన తండ్రిని నమస్కరించి " బ్రహ్మ ప్రసన్నుండై వరములనిచ్చెనుగాని నివాస స్థానమును మాత్ర మిచ్చియుండలేదు. నేనెచ్చట నుండవలయునో విచారించి చెప్పుడు " అని యడిగెను. 41½

విశ్రవుడు నతనితో నిట్లు చెప్పెను. పూర్వము విశ్వకర్మనిచే నిర్మింపబడిన పట్టణమొకటి సముద్ర మధ్యంబున గలదు. రాక్షసులందరు విష్ణువు వలన భయమునొంది యానగరమును విడిచి పాతాళలోకమునకు బోయి యున్నారు. 42½ - 43

అచ్చటికి బోయి సుఖముగా నుండుము. అని చెప్పగా ధనేశుడల్లెయని యచటికిబోయి యచట సుఖముగా చాలకాలముండెను. 44

1 నైఋతానాం సహస్రైస్తు హృష్టైః ప్రముదితైస్సహ।
2 కస్మింశ్చి త్వథ కాలే హి సుమాలిర్నామ రాక్షసః॥
దుహిత్రావ్యచర ద్ధీమా న్పుష్పకే తం దదర్శ సః। 45½
హితాయ చింతయామాస రాక్షసానాం మహామనాః 46

కైకసీం తనయా మాహ గచ్ఛ విశ్రవసం మునిం।
వరయస్వ మునే స్తేజః ప్రతాపాస్తే సుతాశ్శుభాః॥ 47

భవిష్యన్తి ధనాధ్యక్ష తుల్యా నో హితకారిణః। 47½

సా సంధ్యాయాం యయౌ శీఘ్రం మునేరగ్రే వ్యవస్థితా॥ 48

తామపృచ్ఛ న్మునిః కా త్వం సాహ త్వం వేత్తు మర్హసి।
తతో ధ్యాత్వా మునిస్సర్వం జ్ఞాత్వా తాం ప్రత్యభాషత॥ 49

జ్ఞాతం తవాభిలషితం మత్తః పుత్రా వభీప్స్యసి। 49½

3దారుణా యాంతు వేళాయాం యస్మా త్త్వం మా ముపస్థితా॥
ప్రసవిష్యతి సుశ్రోణి రాక్షసా న్క్రూరకర్మణః। 50

---

1. వాల్మీకి రా 3 సర్గః
2. ఆనంద రా. సా. కాం 13 స
3. వాల్మీకి రా. ౯ సర్గ



8) ఉత్తరకాండే — 7 సర్గః

ఒకానొక సమయమున సుమాలియు, రాక్షస సహస్రంబులతోఁ గూడి తన పుత్రికతోడ తిరుగుచు పుష్పకమున పోవుచున్న యతనిని జూచెను. ౪౫ - ౪౫॥

రాక్షసులయొక్క హితంబును కోరినవాడై యా గొప్పబుద్ధిగల సుమాలి యిట్లు ఆలోచించెను. ౪౬

అట్లు చింతించి కేకసియను తనకూతునుఁ జూచి యిట్లు చెప్పెను. విశ్రవసుడను మునియొద్దకుఁ బొమ్ము. మునిని వరియింపుము. ప్రతాపవంతులగు కుమారులు నీకుదయించగలరు. ౪౭

వారు కుబేరునితో సమానులు కాగలరు. అని చెప్పెను. ౪౭॥

ఆమెయు సంధ్యా సమయంబున శీఘ్రముగా ముని యొద్దకుఁ బోయి యెదురుగా నిలిచెను. ౪౮

ఆమునియు నామెను జూచి నీవెవ్వతెవని యడుగగా నామె నీవే యెరుంగుమని జవాబివ్వగా నంత వాముని యంతయు నెరింగి యామెతో నిట్టులనియె. ౪౯

దారుణమగు వేళయందు నీవు నావలనఁ బుత్రుల గోరుచున్న దానవు. నీ యభిలాషము తెలియవచ్చుచున్నది. ౪౯॥

దారుణ సమయమునఁ బుత్రులఁ గోరి నాయొద్దకు వచ్చితివిగాన క్రూరకర్ములగు పుత్రులఁ గనగలవు. ౫౦

.సా బలీన్మునిశార్దూలం త్వత్తోప్యేవం విధం సుతం ॥
తా మాహాంతిమజాతోయో భవిష్యతి మహామతిః । 51½

తత స్సా సుషువే పుత్రా న్వ్యధాకాలే సుమధ్యమా ।
*రావణం కుంభకర్ణం చ క్రౌంచీం శూర్పణఖాం శుభాం ।
తతో విభీషణో జాత శ్చాంతాత్మా సౌమ్యదర్శనః ॥ 53

సర్వే వేదవిద శ్శూరా స్సర్వే సుచరితవ్రతాః ।
†ఊషుః పిత్రా సహ రతా గంధమాదనపర్వతే । 54

కస్మింశ్చి త్సమయే ప్రాప్య మునిం పుష్పోత్కటా శుభా ।
పౌలస్త్యాత్తనయాన్ లేభే త్రీన్ ఖరాదీ న్మహాబలాన్ । 55

ఇతి శ్రీరామాయణసారోద్ధారే
ఉత్తరకాండే - సప్తమస్సర్గః

---

1. ఆనంద రా. సా. కాం॥ 63॥

*53 శ్లోకవ్యాఖ్యా। నారదీయ రామాయణే- జైమినీ రామాయణే చ రావణస్య దశశీర్షత్వం వింశతిభుజత్వం తేన సహ పాదచతుష్టయమప్యస్తీత్యుక్తం - తథాహి ॥ శ్లో॥ సా కైకసీ। అచిరేణైవకాలేన సుషువేపుత్రమద్భుతం। దశాస్యం వింశతిభుజం భిన్నాంజనచయోపమం। పాదైశ్చతుర్భిశ్చతుష్మగం



అమెయు వానివితో విప్రువంటి యుత్తమ పుత్రుని నీవలనఁ గనవలయునఁగా నాముని నీ కడపటి కొడుకు మంచి బుద్ధిమంతుఁడుద యించగల దనెను. 50 - 52॥

,అంత నా కేకసి తగిన కాలమున రావణుడు, కుంభకర్ణుడు, క్రౌంచి, శూర్పణఖ యనువారిని విభీషణుడను ధర్మాత్మునిఁ గనెను. 53 - 53

*వారందరు వేదములనుఁ జదివిన వారలు మహా శూరులు. అందరు సుచరితవ్రతులు. వారందరు తండ్రితోడ గంధమాదన పర్వతమున నివసించిరి. 54

ఆమునిని పుష్పోత్కట యను నామె, ఒకానొక సమయమున పొంది, పౌలస్త్యుని వలన ఖరుడు మొదలుగాగల మువ్వురు పుత్రులను పొందెను. 55

శ్రీ రామాయణ సారోద్ధారమున నుత్తరకాండమున
ఏడవసర్గము సమాప్తము.

---

,53 శ్లోకవ్యాఖ్యానము నారదీయ రామాయణ మందును, జైమినీ రామాయణ మందును రావణునకు దశశీర్ష వింశతి భుజములతో పాటు పాదచతుష్టయము మున్నట్లు చెప్పబడినది అంత నాకైకసి ॥శ్లో॥ కొద్ది కాలములోనే పుత్రుని గనెను. అతనికి వెంటనే పది శిరస్సులును, ఇరువది చేతులును, నాలుగు కాళ్ళును, నల్లని శరీరమును, ఎర్రని పెదవులును, తామ్ర చూడత్వ మేర్పడెను. కావుననే రఘువంశ కావ్యము నందు కాళిదాసకవి 18 సర్గలో ॥శ్లో॥ భుజ శీర్ష పాదములందు ధన

## అ ష్ట మ స్స ర్గః

తతో వైశ్రవణం తత్ర దదృశు ర్నరవాహనం ।
జాతామర్షా స్తత స్తేతు తపసే ధృతనిశ్చయాః ॥ 1

బ్రహ్మాణం తోషయామాసు ర్ఘోరేణ తపసా తదా
ఖరశ్శూర్పణఖాచైవ తేషాంవై తప్యతాం తపః ॥
పరిచర్యాంచ రక్షాంచ చక్రతు ర్హృష్టమానసౌ ॥ 2½

తతో బ్రహ్మా స్వయం గత్వా తపస స్తాన్నివారయత్ ।
ప్రీతోస్మి వై నివర్తధ్వం వరాన్వృణుత పుత్రకాః ॥ 3½

రావణః

కుబేరాదధికైశ్వర్యం దిక్పాలవిజయం రణే ।
తథైవ విష్ణోర్విజయం మునీనాం విజయం బలం
కామరూపం నభోయానం దీర్ఘాయు ర్నిత్యయౌవనం ।

---

తామ్రోష్ఠం॥ తామ్రమూర్ధజం ॥ ఇతి ॥ అతఏవ – రఘువంశ మహాకావ్యే కాళిదాసః అష్టాదశ సర్గే ॥శ్లో॥ భుజమూర్ధోరు బాహుళ్యా దేకోఽపి ధవదానుజః ఇతి॥ తథాచ జానకీ పరిణయ నాటకేపి ॥ శ్లో॥ శిరో దశకమగ్రతః పదచతుష్టయం చాన్యతః॥ ఇతి వర్ణితం ।

*వ్యా॥ గంధమాదనః బదరికాశ్రమస్థపర్వతవిశేషః । తస్య రుద్రహిమాలయ పర్వతభాగ బదరికాశ్రమ సమీపే ఈశాన్యభాగే ప్రారంభః ॥



## ఎ ని మి ద వ స ర్గ ము

అంత నా రాక్షసులు కుబేరు నచ్చటఁ జూచి మిక్కిలి యోర్వలేమి గలవారలై తపంబు సేయ దృఢ నిశ్చయము గలవారలై తపంబు ఒనరించిరి. ౧

అట్లు తపంబొనరించి బ్రహ్మను సంతోషపరచిరి. ఖరుఁడును, శూర్పణఖయు నావిధంబుగా తీవ్రంబగు తపంబొనరించుచున్న వారలకుఁ బరిచర్యయు, సంరక్షణమును చేయసాగిరి. ౨ – ౨½

పిమ్మట బ్రహ్మయు సంతసించినవాడై యచటికిఁబోయి వారిని తపంబు సేయవలదని నివారించి యో పుత్రులారా! చాల సంతసించితిని. వరములను వేడుడు. అని చెప్పెను. ౩½

రావణుడు చెప్పుచున్నాడు.

ఓ దేవా! కుబేరుని యైశ్వర్యమునకంటె నధికమగు ఐశ్వర్యమును, యుద్ధమున దిక్పాలురను జయించుటయు, కామరూపమును, ఆకాశ గమనము, చిరకాలము జీవించుటయు, నిత్యయౌవనమును,

---

దానుజుడయిన రావణునకు విశేష ముండెనని కలదు. మరియును జానకీ పరిణయమందును ॥శ్లో॥ ముందు పదితలలును, వెనుక పద చతుష్టయము రావణున కుండెనని వర్ణింపబడియున్నది.

*గంధ మాదనము బదరికాశ్రమమున నున్న యొక పర్వతము. రుద్ర హిమాలయ పర్వతభాగ బదరికాశ్రమ సమీపమున ఈశాన్యభాగమున దాని ప్రారంభము.

1 సుపర్ణయక్షనాగానాం దేవతానాం తథాఽసురైః ।
అవధ్యత్వం తు మే దేహి తృణభూతాస్తు మానుషాః ॥ 5½

భేకస్సర్పం కథం హన్యా న్మూషికో వా బిలాశయం ॥ 6

అన్యచ్చ తే వృణే బ్రహ్మన్ తచ్ఛృణుష్వ పితామహ ।
ఆత్మనో దుహితా మోహా ద్రత్యర్థం ప్రార్థితా భవేత్ ॥
తదా మృత్యుర్మమ భవే ద్యది కన్యా న కాంక్షతి ॥ 7½

తథాస్త్వితి ప్రజాధ్యక్షః పునరాహ దశాననం ॥ 8

2 ఛందత స్తవ రూపం చ మనసా యద్యధేప్సితం ।
భవిష్యతి న సందేహో మద్వరాత్తవ రాక్షస ॥ 9

వాణ్యా శప్తస్తతః ప్రాహ కుంభకర్ణః పితామహం ।
స్వప్తుం వర్షాణ్యనేకాని దేవదేవ మమేప్సితం ॥ 10

3 కుంభకర్ణో నిర్దయేతి వచనే పరివర్తితే ।
మాయావిమోహితో రక్షో నిద్రాం దేహీత్యయాచత ॥ 11

---

1) శ్రీరామ భాగవతే 2) వాల్మీకి రా ౧౦ స
3) శివరామా



సుపర్ణ, యక్షనాగులకు, దేవతలకును, అసురులకు నజయ్యుఁడుగా మండుటయు, నాకు వరములుగా నీయవలయును. మానవులొకచెల్కకు చేరినవారు కానేరరు. ౪॥ - ౫॥

కప్ప పాము నెట్లు చంపగలదు? ఎలుక పాము నెట్లు చంపగలదు. అటులనే మానవులు నన్నుఁ జంపజాలరు. ౬

బ్రహ్మ దేవుడా! మరియు నొక వరమునుఁ గోరుచున్నాను. ఈ వరమును వినుము. నేను నా కూతురును స్వయముగా సురతార్థినై కోరిన యెడల నామె యంగీకరింపనిచో నాకు మరణము కలుగు గాక! అను నీ వరముల నిమ్ము. ౭ - ౮॥

ప్రజాపతియు నటులే కానిమ్ము. అని చెప్పి మరల రావణునితో నిట్లు చెప్పెను. ౮

ఓ రాక్షసుడా! నీ యిష్టానుసారముగా రూపములను పొందగలవు. నా వర ప్రభావము వలన నటులే యగుగాక! సందియము లేదు. ౯

పిమ్మట సరస్వతీదేవిచే శపింపబడిన కుంభకర్ణుడు పితామహుని గూర్చి యిట్లు చెప్పెను. ఓ దేవదేవ! నాకు నిద్రించుటకు ననేక సంవత్సరములు కావలయును. ౧౦

కుంభకర్ణుఁడు నిర్దయనిమ్ము అని వరమును వరియింపబోయి అక్షరములయొక్క తారుమారగుటచే నిద్రనిమ్ము. అని వరమును వేడెను. ౧౧

ఏవమస్త్వితి తం ప్రాహ దేవో హృష్టా దివౌకసః ।
దేవీ సరస్వతీ చైవ రాక్షసం తం జహా పునః ॥ 12

పున స్తప్త్వా వరం లేభే చైకవారస్య జాగరం ।

1 విభీషణోపి తం నత్వా ప్రాంజలిర్వాక్యమబ్రవీత్ ।
దేవ మే సర్వదా బుద్ధి ర్ధర్మే తిష్ఠతు శాశ్వతీ । 13½

తతః ప్రజాపతిః ప్రీతో విభీషణ మథాబ్రవీత్ ।
తత్సత్యం ధర్మశీలోపి తథైవ చ భవిష్యసి ।
* అయాచితోపి యే దాస్యేహ్యమరత్వం విభీషణ । 15

బ్రహ్మణా సహదేవేషు గతేష్వథ నభస్థలం ।
కుంభకర్ణ మనుద్దిశ్య చింతయామాస దుఃఖితః । 16

ఈదృశం నిష్ఫలం వాక్యం మమాద్య వదనాచ్యుతం ।
అహం వ్యామోహితో మన్యే దేవైరిహ సమాగతైః ।
కిం కుర్యాం సమయోతీతో వంచితోస్మిత్యఖిద్యత । 17½

---

1) అధ్యాత్మ రా॥ సా॥

* అపరిమితాయుర్దాయయోగే బృహజ్జాతకే । శ్లో । గురుశశిసహితే కుజేశే - లగ్నే శశితనయే భృగుజే చ కేంద్ర యాతే । భవరిపుసహజోపగైశ్చ శేషై రపరిమిత మితరాయు రనుక్రమాన్వినా స్యాత్ ఇత్యుక్తం "



అట్లే యగుగాక! యని బ్రహ్మ యనుగ్రహించెను. దేవతలందరు సంతసించిరి. సరస్వతీ దేవియు నటుపిమ్మట వారాక్షసుని వదలిపెట్టెను. కుంభకర్ణుడు మరల తపస్సుచేసి ఒకరోజు నిద్రలేకుండు వరమును పొందెను. 11

విభీషణుడా దేవదేవుని నమస్కరించి చేతులు మోడించుకొని వినయముతో నిట్లు చెప్పెను. ఓ దేవా! నాబుద్ధి యెల్లప్పుడు ధర్మమునందే శాశ్వతమై యుండుగాక యని వరమును వేడెను. 13

అటు తరువాత బ్రహ్మయు చాల సంతోషించి విభీషణునితో ఓ విభీషణా! నీవు ధర్మశీలివగుదువు కాగలవు. నీవు కోరకపోయినను నీకు మరణము లేకుండునటుల వరము విచ్చుచున్నాను. 14-15

బ్రహ్మయు దేవతలును ఆకాశమార్గమునకు బోయిన వారలగుచుండగా దుష్టబుద్ధిగల కుంభకర్ణుడు తాను కోరిన నిద్రావరమునకు చాల దుఃఖించెను. 16

యేల నాముఖమునుండి యిట్టి విపరీతపు వాక్కు వచ్చెను. అచ్చటికి వచ్చి యుండిన దేవతలచే నేను వ్యామోహితుడనై యుందును. సమయము గడచి పోయినది. ఏమిచేయగలను. అని మిక్కిలి దుఃఖించెను. 17 - 17½

---

అపరిమితాయుర్దాయ యోగమందు బృహజ్జాతకమున ॥శ్లో॥ కర్కాటక రాశియందు చంద్ర గురులును, లగ్నమందు బుధుడును కేంద్రమందు శుక్రుడును ఉన్నచో తన పుట్టిన జాతివారిలోను శత్రువులలోను, అనుకూలతతో నెక్కువేనన్ని సంవత్సరము అపరిమితాయుర్దాయము కలవాడని కలదు.

ఏవం లబ్ధ్వా వరా న్సర్వా ఞ్ఛాతరో దీప్తతేజసః ।
శ్లేషాత్మకవనం గత్వా తత్ర తే న్యవస న్సుఖం ॥ 18

1 రాక్షసస్తు వరం లబ్ధ్వా దశగ్రీవో మహాబలః ।
పాతాళం గతవా న్తత్ర రాక్షసా ఏవ మబ్రువన్ ॥ 19

యథేష్టం పిబ భుంక్ష్వేత్ర రమస్వ నియతి ర్వినా ।
ఇంద్రియాణీంద్రియార్థేషు త్యజ తా న్మావశం కురు ॥ 20

ప్రతికూలవధం కృత్వా మనోభీష్టం కురు ధ్రువం ।
నోచే న్మృత్యోర్వశం ప్రాప్య సుఖీభవ పరేభువా ॥ 21

ఇత్యేవం రాక్షసాఽద్వైతం రావణ త్వంహి రాక్షసః ।
కుతో ధర్మః కుతస్సౌఖ్యం కుతో రౌద్రః కుత శ్శమం ॥
తస్మాద్రమస్య భోగేషు నిమీల్యాక్షీణి మాశుచ । 23½

అరోచయత తన్మార్గం రావణస్య మహాత్మనః ।
తత స్తైరాక్షైర్యుక్తః భూలోకం ప్రాప్య రాక్షసః ।
లంకాయా శ్చ్యావయామాస యుధి జిత్వా ధనేశ్వరం ।
విమానం పుష్పకం తస్య జగ్రాహాక్రమ్య రావణః । 24½

1. మహాభారతే అరణ్య ప 282 అ



ఈ విధముగా నా మువ్వురు సోదరులను వరములఁ బడసిన వారలై మిక్కిలి దీప్త తేజస్కులై శ్లేషాత్మక వనమునకు బోయి యచట సుఖముగా నుండిరి. 17

రాక్షసు డగువ రావణుడు వరములనుఁ బడసినవాడై, మంచి బలము గలవాడై పాతాళ లోకమునకు బోయెను. అచ్చటనున్న రాక్షసు లిట్లు చెప్పిరి. 18

యథేష్టముగా ఁదావుము, వియమము లేక యింద్రియార్థములందు వింద్రియములను ప్రవర్తింపఁజేయుము. ఇంద్రియములను లోబరచుకొన కుము. 20

ప్రతికూల వధ యొనర్చి నీయిష్టార్థములను నెరవేర్చుకొనుము. లేనిచో మృత్యువునకు వశంవదుడవై వరభూమియందు సుఖముం డుము. 21

ఓ రావణా! రాక్షసాద్వైతమునుఁ జేయుము. నీవు రాక్షసుడవు గదా! ధర్మమెచ్చట? సౌఖ్యమెచ్చట? రౌద్ర మెచ్చట? శమ మెచ్చట? కావున సుఖములను కన్నులుమూసుకొని యథేష్టముగా ననుభవింపుము. అని చెప్పిరి. 23½

దుర్మార్గుడగు రావణున కామార్గమే యుక్తముగా తోచెను. వరంపడి రావణు డారాక్షసులతో కూడినవాడై భూలోకమున కేగి కుబే రుని యుద్ధమునందు జయించి లంకానగరమును స్వాధీనము చేసుకొని యాతని పుష్పక విమానమును బలవంతముగా లాగుకొనిపోయెను. 24½

శశాప తం వైశ్రవణో న త్వా మేతద్వహిష్యతి ॥
యస్తు త్వాం సమరే హంతా తమేవైత ద్వహిష్యతి । 25½

ధవదేన పరిత్యక్తాం సువిభక్తమహాపథాం ॥
ఆరురోహ స దేవారి స్స్వర్గం దేవాధిపో యథా । 27

స చాభిషిక్తః క్షణదాచరై స్తదా
నివేశయామాస పురీం దశాననః ।
నికామపూర్ణా చ బభూవ సా పురీ
నిశాచరై ర్నీలవలాహకోపమైః ॥ 28

ధనేశ్వర స్త్వథ పితృవాక్యగౌరవా
న్న్యవేశయ చ్ఛశివిమలే గిరౌ పురీం ।
స్వలంకృతై ర్భవనవరై ర్విభూషితాం
పురందరః పుర మమరావతీం యథా ॥ 29

దశగ్రీవశ్చ దైత్యానాం దానవానాం బలోత్కటః ।
రావయామాస లోకాన్యత్తస్మా ద్రావణ ఉచ్యతే ॥ 30

1దశగ్రీవః కామబలో దేవానాం భయమాదధత్ । 30½

---

1. శివరామాయణే ॥



క్రుద్ధుండై ధనదుఁడు ఓ రావణా! నిన్నీ విమానము వహింప జాలదు. నిన్నెవ్వడు యుద్ధమునఁ జంపునో యాతనినే మోయఁగలదు. అని శపించెను. ౨౫॥

కుబేరునిచే విడువంబడినదియు, విశాలములై తీర్చియున్న మార్గములు గల లంకానగరమును స్వర్గమును దేవేంద్రుడువలె రావణు డధిరోహించెను. ౨౬

అంత రాక్షసులందరు రావణునకు లంకారాజ్యమున పట్టాభిషేక మొనర్చిరి. రావణు డాపట్టణమున నుండెను. లంకయు నల్లని మేఘము లనుఁ బోలిన రాక్షసులతో నిండి మిక్కిలి పూర్ణమై యుండెను. ౨౮

ధనేశ్వరుండగు కుబేరుడు పితృ వాక్యముల యందలి గారవము చే చంద్రునివలె నిర్మలమగు కైలాసపర్వతమునందు మిక్కిలి యలంక రింపబడిన నుత్తమభవనంబులతో నిండిన పురంబు నొకదానిని నిర్మించు కొని యందమరావతియందింద్రుండుఁ బోలె సుఖముగా నివసించు చుండెను. ౨౯

పది తలలుగల రావణుడు దైత్య దానవ బలంబులతో గూడి మిక్కిలి గర్వించినవాడై మూడు లోకముల నేడ్పించు చుండెను. కావుననే యతడు రావణుండాయెను. ౩౦

కామ బలుండగు రావణుండు దేవతలకు భయమును గల్గించు చుండెను. ౩౦॥

పూర్వం కబళితం రిక్తం భాండం చామృతవర్జితం ।
తేన తస్య శిరోంగాని జాయంతే ఖండితాన్యపి । 31½

తపసా తోషితో రుద్రః ప్రసన్నో వాక్యమబ్రవీత్ ।
1మత్తోషార్థం త్వయా వీర దశవారం నిజం శిరః ।
ఖడ్గేన ఛేదితం యస్మాత్తస్మాత్తేద్య శిరాంసి హి ॥
దశవింశద్భుజస్యాపి భవిష్యంతి గిరా మమ ।
వైరూప్యం చ న తే దేహే కామరూపధర స్తథా ।
భవిష్యసి రణేరీణాం వీజేతాచ న సంశయః । 34½

2జ్ఞానం విజ్ఞానసహితం లబ్ధం తేన సదాశివాత్ ।
అజేయత్వం చ సంగ్రామే ద్వైగుణ్యం శిరసామపి । 35½

పంచవక్త్రో మహాదేవో దశవక్త్రో హి రావణః । 36

దేవానృషీ న్పితౄంశ్చైవ నిర్జిత్య తపసా విభుః ।
మహేశ్వరప్రసాదాచ్చ సర్వేషా మధికో భవత్ ॥ 37
3తతః ప్రదానం రాక్షస్యా భగిన్యా స్సమచింతయత్ ।
స్వసారం కాలకేయాయ దానవేంద్రాయ రాక్షసీం ॥ 38
దదౌ శూర్పణఖాం నామ విద్యుజ్జిహ్వాయ నామతః । 38½

1. ఆనంద రా. సార కాం ౧౩ స. 2. స్కాందే మహేశ్వరఖండే ౮ అ. 3. వాల్మీకి రా ౧౨ స॥



పూర్వము దేవతలచేపానముచేయఁబడి యమృతములేని యమృత కలశమును మ్రింగి వేసెను. అందుచే నారావణుని శిరంబులు ద్రుంచ బడినవి యైనను మరల మొలచుచుండినవి. ౩౧॥

ఒకప్పుడు రావణుడు శివునిఁ గూర్చి యుగ్రమైన తపంబొన రించి తన పదితలల ఛేదించి హోమము చేసెను. అంత శివుడు ప్రస న్నుండై యిట్లు చెప్పెను. ఓ వీరుడా! నాకు సంతోషమును కలిగింప వలయునని పదిమారులు నీ శిరంబునుఁ గోసి హోమము చేసితివి. కావున నికమీద నీకుఁ బదితలలు కలుగుగాక. ఇరువది భుజంబులు కలుగు గాక. నీ శరీరంబున విరూపతయు కలుగ నేరదు. నీవు కామ రూపుండవై యుద్ధమున శత్రువులఁ కజేయుండవు కాగలవు.
౩౨ - ౩౩ - ౩౪ - ౩౫॥

విజ్ఞానసహితముగ జ్ఞానము పరమేశ్వరుని యనుగ్రహము వలన నా రావణునకు లభించెను. యుద్ధమున నజేయుండుగను, పదితలలు గలవాడుగ నాయెను. ౩౫॥

సదాశివుడు అయిదు తలలు గలవాడు, రావణుడు పది తలలు గలవాడుగ నాయెను. ౩౬

పరమేశ్వరుని యనుగ్రహంబున రావణుడు యుద్ధమున దేవత లను, పితరులను, ఋషులను, జయించి యందరిలోనధికుడాయెను. ౩౭.

అటు పిమ్మట రావణుఁడు రాక్షసియు, తన చెల్లెలు నగు శూర్ప ణఖ కు వివాహము సేయఁదలచెను. కాలకేయుడగు విద్యుజ్జిహ్వుడను వానికి తన చెల్లెల విచ్చి వివాహము చేసెను. ౩౮ - ౩౮॥

అథ దశ్వా స్వసారంహి మృగయాం పర్యటన్నచ ॥
తత్రాపశ్య త్తతస్సోపి మయం నామ దితే స్సుతం ।
కన్యాసహాయం తం దృష్ట్వా దశగ్రీవో నిశాచరః ॥
*అపృచ్ఛ త్తో-భవానత్ర పృష్ఠస్సోప్యబ్రవీ త్పునః । 40½
శ్యాయతాం సర్వమాఖ్యాస్యే యథావృత్త మిదం మమ। 41
హేమా నామాప్సరా స్తత పంచవర్షశతాన్యహం ।
సాచ దైవతకార్యేణ గతా వర్షాం శ్చతుర్దశ ॥ 42½

తస్యాః కృతే చ హేమాయాః సర్వం హేమమయం పురం ।
వజ్రవైడూర్యచిత్రం చ మాయయా నిర్మితం మయా ॥ 43½

ఇయం మమాత్మజా రాజన్ తస్యాః కుక్షౌ వివర్ధితా ।
భర్తార మనయా సార్ధ మస్యాః ప్రాప్తోస్మి మార్గితుం ॥ 44½

1కన్యాపితృత్వం దుఃఖంహి సర్వేషాం మానకాంక్షిణాం। 45

---

*ఆప ద్యున్మార్గగమనే కార్యకాలాత్యయేపి చ ।
అపృష్టోపి హితాన్వేషీ బ్రూయా త్కళ్యాణభాషితం ।

1 కన్యేతి। అత ఏవోక్త మానంద రామాయణే మనోహర కాండే 2 సర్గే। ఏక ఏవ వరః పుత్రః కింజాతా దశ కన్యకాః । పున్నామ్నో నరకా త్పుత్ర స్తారయే త్పితృకులం



తనచెల్లెలంత వివాహముచేసి యటుపిమ్మటి రావణుడు వేటకుం జని యావనమువఁ దిరుగుచు కన్నియను విలుచుకొని వచ్చుచున్న దితి యొక్క కుమారుడగు మయునిఁ జూచి " నీ వెవ్వడవు " అని యడిగెను. అత డిట్లు చెప్పెను. ౪౦ - ౪౦౫

॥ నా వృత్తాంతమంతయుఁ జెప్పుచున్నాను వినుము. ౪౧

ఓ నాయనా! హేమయను నచ్చరలేమ గందు. నీవును వినియే యుందువు. ఆమెయందు నా మనంబు లగ్నమై చైదు వందల సంవత్సరము లాయెను. ఆమెయు దైవ కార్యార్థమై పోయి పదునాలుగు సంవత్సరములు గడచినవి. ౪౨౫

ఆపెకై పురమంతయు హేమ మయముగను, వజ్ర వైడూర్య చిత్రముగా నా మాయచే నిర్మించి యుంచితిని. ౪౩౫

ఓ రాజా! ఈయమ నా కూతురు. ఆమె గర్భమునఁ బుట్టి పెరిగినది. ఈమెకు తగిన వరుని వెదకుచు ఈమెతోడఁ దిరుగుచు నిచ్చటకు వచ్చితిని. ౪౪౫

* మానమునుఁ గోరు వ్రతి వారికినిఁ గన్నియకుఁ దండ్రిగా నుండుట చాల దుఃఖకరము. ౪౫

---

॥ ఆవశ్యాం మందును. చెడు దారినిఁ బోయెడి సమయమం దును, కార్యకాలము అతిక్రమించునప్పుడును అతని హితము కోరువాడు అత తడుగకున్నను హితమును బోధింపవలయును.

* కన్య యను ॥శ్లో॥ ॥వ్యా॥ కావుననే ఆనంద రామాయణమున

కన్యా హి ద్వే కులే నిత్యం సంశయే స్థాపయిష్యతి । 45½

ద్వా సుతౌతు మమ త్వస్యాం భార్యాయాం సంబభూవతుః ।
మాయావీ ప్రథమ స్తత్ర దుందుభి స్తదనంతరః ॥
త్వా మిదానీం కథం తాత జానీయాం కో భవానితి । 46½

రావణః

అహం పౌలస్త్యతనయో దశగ్రీవశ్చ నామతః ॥
మునే ర్విశ్రవసో యస్తు తృతీయో బ్రహ్మణోఽభవత్ । 47½
ప్రహస న్నాహ దైత్యేంద్రో రాక్షసేంద్ర మిదం వచః ॥ 48

---

ఋణాత్ । కన్యా స్వీయ దురాచారాత్ ఋణాన్నిజపితుః కులం । తథా భర్తుః కులం చాపి నరకే పాతయేచ్చ సా ॥ తస్మాన్నరైశ్చ పుత్రార్థం యత్నః కార్యస్త్వహర్నిశం । వీర్యవ్యా బహవః పుత్రా యద్యేకోపి గయాం వ్రజేత్ ॥ యజేత వాశ్వమేధేన నీలంవా వృషముత్సృజేత్ । జీవతో వాక్యకరణా త్ప్రత్యబ్దం భూరిభోజనాత్ । గయాయాం పిండ దానేన త్రిభిః పుత్రస్య పుత్రతా ॥ ఇతి॥



కన్నియ రెండు వంశములను సందేహమునఁ బడవేయ గలదు. ౪౫½

ఆ హేమ యిందు నా కిరువురు పుత్రు లుదయించిరి. అందు మొదటి వాడు మాయావి. రెండవ వాడు దుందుభి. నేను నీ వెవ్వడవో యెరుంగ గోరు చున్నాను. నీ పేరేమిఁ యని యడిగెను. ౪౬½

రావణుడుచెప్పు చున్నాడు.

నేను బ్రహ్మకు మూడవ తరము వాడయిన పౌలస్త్యుడగు విశ్రవసుని కుమారుడను నన్ను దశకంఠు డందురు. అని చెప్పెను. ౪౭½

అంత మయుడు నవ్వుచు రాక్షస రాజగు రావణునితో నిట్లు చెప్పెను. ౪౮

---

మనోహర కాండమున ఁ వ సర్గము నందిట్లు గలదు. " ఒక్కఁడైన పుత్రుడే యుత్తముఁడు. పది మంది యైనను కన్నియ లుత్తములు కారు. పుత్రుడు పున్నామ నరకము నుండి తన వంశమునుఁ దరింప జేయును. కన్నియ దురాచారము వలన తన తండ్రి వంశమును, భర్తృవంశమును, నరకమున బడవేయు చున్నది. కావునఁ బురుషు పుత్రులకై యత్నింప వలయును. అనేక మంది పుత్రులను గనవలయును. అందులో నొక్కఁడయినను గయకుఁ బోవును. అశ్వమేధ యాగమును చేయును. నల్లని యెద్దును విడువ గలడు. తండ్రి జీవించి యుండగా నాతని వాక్యములను వినవలయును. మరణించిన పిదప శ్రార్థములనుఁ జేయవలయును. గయ యందు పిండములను వేయవలయును. ఈ మూఁడు పనులు సేయువాడే పుత్రుడు. అని యున్నది.

కన్యా మండోదరీ నామ పత్న్యర్థం ప్రతిగృహ్యాకాం ।
బాఢ మిత్యేవ తం ప్రీతో దశగ్రీవో ప్యభాషత ॥
ప్రజ్వాల్య తత్ర చైవాగ్ని మకరో త్పాణిసంగ్రహం । 49½

అమోఘాం తస్య శక్తిం చ ప్రదదా పరమాద్భుతాం ॥ 50

ఏవం స్వీకృతదారోవై లంకాయాం ఈశ్వరః ప్రభుః ।
వైరోచనస్య దాహిత్రీం వజ్రజ్వాలేతి నామతః ।
తాం భార్యాం కుంభకర్ణస్య రావణ స్సముదాహరత్ । 51½

గంధర్వరాజస్య సుతాం శైలూషస్య మహాత్మనః ॥
సరమాం నామ ధర్మజ్ఞాం లేభే భార్యాం విభీషణః । 52½

తీరేతు సరస స్సాతు సంజజ్ఞే మానసస్య వై ॥
మానసం చ సరః పుణ్యం వవృధే జలదాగమే । 53½

మాత్రాతు తస్యాఃకన్యాయాః స్నేహా దాక్రందితం వచః
సరో మావర్ధయస్వేతి తత స్సా సరమాఽభవత్ । 54

ఏవం తే కృతదారా వై రేమిరే తత్ర రాక్షసాః । 55



ఓ రాక్షస రాజా! ఈ కన్నియ మండోదరి యను పేరు గలది. దీని నీవు భార్యగా పరిగ్రహింపుము. అని యడుగగా రావణు డందుల కియ్యకొనెను. అంత మయుడు వారిరువురకు నగ్ని సాక్షికముగా వివాహము జేసెను. ౪౯

మరియు నా రావణునికి అమోఘమైన వింతయగు శక్తి యను నాయుధము నొసగెను. ౫౦

ఇవ్విధంబునఁ దాను వివాహము చేసుకొని లంకా పురంబునకు ప్రభువగు రావణుఁడు వజ్రజ్వాల యను పేరుగల వైరోచనుని కూఁతు బిడ్డనుఁ దెచ్చి కుంభ కర్ణునకుఁ బెండ్లి చేసెను. ౫౧½

మరియు గంధర్వ రాజగు శైలూషుఁ డనువాని కూతురును, ధర్మ బుద్ధి గలదియును సరమ యను పేరుగల దానిఁ దెచ్చి విభీషణున కిచ్చి పెండ్లి చేసెను. ౫౨½

ఆ సరమ యనునది మానస సరస్సు యొడ్డున బుట్టెను. ఒక నాడు వర్షాకాలమున నా మానససరస్సు మిక్కిలి యుప్పొంగుచుండెను. ౫౩½

అప్పుడా సరమతల్లి మిక్కిలి దుఃఖించి కుమార్తె యందలి ప్రేమచే " ఓ సరస్సా నీవుప్పొంగకుము" అని ప్రార్థించెను. అందుచే నా బాలిక సరమ యను పేరు గలదాయెను. ౫౪

ఇట్లా రాక్షసులు మువ్వురును వివాహమాడి తమ తమ ప్రియురాండ్రతో రమించుచుండిరి. ౫౫

తతో మండోదరీ పుత్రం మేఘనాద మజీజనత్ । 56

జాతమాత్రేణ హి పురా తేన రాక్షస సూనునా । 56
రుదతా సుమహా న్మేఘో నాదో జలధరోపమః ।
జడీకృతా చ సా లంకా తస్య నాదేన రాఘవ ॥ 57
పితా తస్యాఽకరోన్నామ మేఘనాద ఇతి స్వయం ।

సోఽవర్ధత తదా రామ రావణా న్తఃపురే శుభే । 58
రక్ష్యమాణో వరస్త్రీభి శ్చన్నః కాలైరివానలః ।

ఇతి శ్రీ రామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
అష్టమస్సర్గః



అంత కొన్ని రోజులకు మండోదరి మేఘనాదుని గనెను. 55

ఈ మేఘనాదుడు జన్మించిన తోడనే యుగాంతము వంటి యరపు వేసెను. ఆ నాదమును విన్న తోడనే లంక యంతయు దిగ్భ్రాంతి చెందెను. అందుచే రావణుడు తన తనయునకు మేఘనాదుడను నామము నిడెను. 56 - 58

ఓ రామచంద్రా ! ఆ మేఘనాదుడు ఉత్తమ దాసీ జనంబులచే నంతఃపురంబునందు పోషింప బడుచున్నవాడై కట్టెలచే గప్పబడిన విప్పు వలె వెలికాకుండెను.

శ్రీ రామాయణ సారోద్ధారము నందుత్తర కాండమున
నెనిమిదవ సర్గము సమాప్తము.

## నవమస్సర్గః

తతో భ్రాతర మాసీనం కుంభకర్ణోఽబ్రవీద్వచః ।
నిద్రా మాం బాధతే రాజన్ కారయస్వ మమాలయం ॥ 1

వినియుక్తాస్తతో రాజ్ఞా శిల్పినో విశ్వకర్మవత్ ।
విస్తీర్ణం యోజనం శుభ్రం తతో ద్విగుణ మాయతం ।
దర్శనీయం నిరాబాధం కుంభకర్ణస్య చక్రిరే । 2½

తత్ర నిద్రాసమాదిష్టః కుంభకర్ణో నిశాచరః ।
బహూ న్యబ్ద సహస్రాణి శయానో న ప్రబుధ్యతే । 3½

నిద్రాభిభూతేతు తదా కుంభకర్ణే దశాననః ।
దేవర్షి యక్షగంధర్వా న్బాధతేస్మ స నిత్యశః । 4½

1 రావణో విజయీ లోకా న్సర్వా న్జిత్వా క్రమేణతు ।
కైలాసం తోలయామాస బాహుభిః పరిఘోపమైః । 5½

2 తత్ర నందీశ్వరేణైవం శప్తోయం రాక్షసేశ్వరః ।
వానరై ర్మానుషైశ్చైవ నాశం గచ్ఛసి కోపినా । 6½

3 చలనా త్పర్వతేంద్రస్య గణా దేవస్య కంపిరే ।
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరం । 7½

---

1) అధ్యాత్మ రా ౨ స  2) శివ రా
3) వాల్మీకి రా ౧౬ స ।

6)

## తొమ్మిదవసర్గము

తర్వాత కుంభకర్ణుడు పిండోదవాసీనుండై యున్న రావణుం గాంచి యన్నా! నిద్రాదేవి నన్ను బాధించుచున్నది. నాకు నిద్రాగృహం బునుఁ గట్టింపుము, అని యడిగెను. ౧

రావణునిచే నాజ్ఞాపింప బడిన వారలై విశ్వకర్మనుఁ బోలు శిల్పులు యోజనము వెడల్పును, రెండు యోజనములు విడివియు గలిగి మిక్కిలి రమణీయమై ఎట్టి బాధలులేని యొకభవనమునుఁగట్టిరి. ౨-౩॥

ఆ భవనము నందు నిద్రావిష్టుఁడై రాక్షసుడగు కుంభకర్ణుడు అనేక వేల సంవత్సరములు నిద్రించుచు మేల్కొనక యుండెను. ౩॥

కుంభకర్ణు డిట్లు నిద్రించు చుండగా నా రావణుఁడు దేవతలను, ఋషులను, యక్షులను, గంధర్వులను నిత్యము బాధించు చుండెను. ౪॥

రావణుడు సమస్తమైన లోకములను జయించినవాడై కైలాస పర్వతమును పరిఘలనుఁ బోలు బాహువులతో నెత్తెను. ౫॥

అందు నందీశ్వరునిచే నా రాక్షసుడు వానరుల చేతను, మను ష్యుల చేతను నాశమునుఁ బొందగలవు అని శపింప బడెను. ౬॥

పర్వత శ్రేష్ఠమగు కైలాసమునుఁ గదలించుట వలన నా దేవ దేవుని గణములు చలించినవి. ఆ సమయమునఁ బార్వతీ దేవియు గంపించి మహేశ్వరునిఁ గౌగిలించుకొనెను. ౭॥

## నవమస్సర్గః

తతో భ్రాతర మాసీనం కుంభకర్ణోఽబ్రవీద్వచః ।
నిద్రా మాం బాధతే రాజన్ కారయస్వ మమాలయం ॥ 1

వినియుక్తా స్తతో రాజ్ఞా శిల్పినో విశ్వకర్మవత్ ।
విస్తీర్ణం యోజనం శుభ్రం తతో ద్విగుణ మాయతం ।
దర్శనీయం నిరాబాధం కుంభకర్ణస్య చక్రిరే । 2½
తత్ర నిద్రాసమాదిష్టః కుంభకర్ణో నిశాచరః ।
బహూ న్యబ్ద సహస్రాణి శయానో న ప్రబుధ్యతే । 3½
నిద్రాభిభూతేతు తదా కుంభకర్ణే దశాననః ।
దేవర్షి యక్షగంధర్వా న్బాధతేస్మ స నిత్యశః । 4½

1 రావణో విజయీ లోకా న్సర్వా న్జిత్వా క్రమేణతు ।
కైలాసం తోలయామాస బాహుభిః పరిఘోపమైః । 5½
2 తత్ర నందీశ్వరేణైవం శప్తోయం రాక్షసేశ్వరః ।
వానరై ర్మానుషైశ్చైవ నాశం గచ్ఛసి కోపినా । 6½
3 చలనా త్పర్వతేంద్రస్య గణా దేవస్య కంపిరే ।
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరం । 7½

---

1) అధ్యాత్మ రా ౨ స  2) శివ రా
3) వాల్మీకి రా ౧౬ స ।

6)

## తొమ్మిదవసర్గము

తర్వాత కుంభకర్ణుడు సింహాసనాసీనుండై యున్న రావణుం గాంచి యన్నా! నిద్రాదేవి నన్ను బాధించుచున్నది. నాకు నిద్రాగృహం బునుఁ గట్టింపుము, అని యడిగెను. ౧

రావణునిచే నాజ్ఞాపింప బడిన వారలై విశ్వకర్మనుఁ బోలు శిల్పులు యోజనము వెడల్పును, రెండు యోజనములు నిడివియు గలిగి మిక్కిలి రమణీయమై ఎట్టి బాధలులేని యొకభవనమునుఁగట్టిరి. ౨-౨॥

ఆ భవనము నందు నిద్రావిష్టుఁడై రాక్షసుడగు కుంభకర్ణుడు అనేక వేల సంవత్సరములు నిద్రించుచు మేల్కొనక యుండెను. ౩॥

కుంభకర్ణు డిట్లు నిద్రించు చుండగా నా రావణుఁడు దేవతలను, ఋషులను, యక్షులను, గంధర్వులను నిత్యము బాధించు చుండెను. ౪॥

రావణుడు సమస్తమైన లోకములను జయించినవాడై కైలాస పర్వతమును పరిఘలనుఁ బోలు బాహువులతో నెత్తెను. ౫॥

అందు నందీశ్వరునిచే నా రాక్షసుడు వానరుల చేతను, మనుష్యుల చేతను నాశమునుఁ బొందగలవు అని శపింప బడెను. ౬॥

పర్వత శ్రేష్ఠమగు కైలాసమునుఁ గదలించుట వలన నా దేవదేవుని గణములు చలించినవి. ఆ సమయమునఁ బార్వతీ దేవియు గంపించి మహేశ్వరునిఁ గౌగిలించుకొనెను. ౭॥

తతో రామ మహాదేవః ప్రహస స్వీక్ష్య తత్కృతం ।
పాదాంగుష్ఠేన తం శైలం పీడయామాస లీలయా । 8½

పిడితాస్తు తత స్తస్య శైలస్యాధోగతా భుజాః । 9

రక్షసా తేన రోషాచ్చ భుజానాం పీడనేన చ ।
ఆర్తో విరావ సనాసా త్త్రైలోక్యం యేన కమ్పితం । 10
సామభి ర్వివిధై స్తోత్రైర్ ప్రణమ్య స దశాననః ।
సంవత్సర సహస్రం తు రుదతో రక్షసో గతః । 11

తతః ప్రీతో మహాదేవ శ్శైలాగ్రే విష్ఠిత స్తధా ।
ముక్త్వా తస్య భుజా న్రామ ప్రాహ వాక్యం దశాననం ।
యస్మాల్లోకత్రయం త్వేత ద్రావితం భయ మాగతం ।
తస్మాత్ త్వం రావణో నామ నామ్నా పీర భవిష్యసి । 13

మయా త్వమభ్యనుజ్ఞాతో రాక్షసాధిప గమ్యతాం । 13½

ఏవ ముక్త స్స లంకేశ శ్శంభునా స్వయ మజ్ఞపీత్ । 14

దీర్ఘ మాయుశ్చ సంప్రాప్తం బ్రహ్మణ స్త్రిపురాంతక
వాంఛితం చాయుష శ్శేషం శస్త్రంచత్వంప్రయచ్ఛమే । 15



అట్లు పిమ్మట ఓ రామా! పరమేశ్వరుడు నవ్వుచు విలాసముగా తన కాలి బొటన వ్రేలితో నా పర్వతమును ఒత్తి వేసెను. 8½

అంత నా రాక్షసుని భుజములు పర్వతము యొక్క క్రింది భాగమునఁ జిక్కుకొనియెను. 9

రావణుఁడు కోపము చేతను, చేతులు నలుగుట చేతను మూడు లోకము లదరునట్లుగా గొప్ప బొబ్బరింతలు గావించెను. 10

సామముల చేతను, వివిధములైన స్తోత్రముల చేతను ఆ రావణుఁడు మహేశ్వరుని స్తోత్రము చేసి యేడ్చుచుండ వేయి సంవత్సరములు గడచినవి. 11

పిమ్మట పరమేశ్వరుఁడు ప్రసన్నుఁడై యా పర్వతాగ్రమునఁ గూర్చున్నవాఁడై యారావణుని చేతులు విడిపించి యిట్లు చెప్పెను. ఓ రావణా! నీవు కావించిన యార్భటికి మూడు లోకములు వారును జడిసి వరుగిడిరి. కనుక నీకు "రావణుఁడు" అను పేరు లోకప్రసిద్ధ మగుగాక. 12 — 13

ఓ రాక్షస రాజా! నే ననుజ్ఞ యిచ్చుచున్నాను. పొమ్ము. అని శంకరుడు చెప్పెను. 13½

అని యీవిధముగా నీశ్వరునిచేఁ జెప్పఁబడిన వాఁడై రావణుఁడు తిట్లు చెప్పెను. 14

ఓ దేవా! నేను బ్రహ్మ వలన దీర్ఘాయువును వరంబుగా గైకొంటిని. అయాయుశ్శేషమును, శస్త్ర మొకటిని యిమ్ము. అని యడిగెను. 15

ఏవముక్త స్తదా తేన రావణేన స శంకరః ।
దదౌ ఖడ్గం మహా దీప్తం చంద్రహాస ఇతి శ్రుతం ।
ఆయుష శ్చావశేషంచ స్థిత్వా భూతపతి స్తదా ।
దత్తోవాచ తదాశంభు ర్నావజ్ఞేయ మిదం త్వయా ॥
అవజ్ఞాతం హి యది తే మూమేవైవ్య ర్యసంశయః । 17½
1*దేవదానవభిన్నేషు త్యక్తశ్చే ద్వినశిష్యతి ॥ 18

---

1. యాజ్ఞవల్క్య రా.

*వ్యా॥ అతఏవ నృసింహపురాణే 49 అ 99 శ్లో॥ జటాయుః రావణం ప్రతీదముక్తవాన్ శ్లో॥ ఉవాచ స దశగ్రీవం దుష్టాత్మన్నత్వయా హతః । చంద్రహాసస్య వీర్యేణ మాతో హం రాక్షసాధమ। విరాయుధం కో హనేద్ధి గ్నాయుధ స్త్వామృతే ఽధమ "సీతాహరణజం విద్ధి మృత్యో స్తే దుష్ట రాక్షస । మూఢ రావణ రామ స్త్వా వధిష్యతి న సంశయః" ఇత్యసి ॥

వాల్మీకి రామాయణేపి రావణప్రస్తావే "రాక్షసాపశదః" ఇత్యుక్తః ॥ అపశదశబ్దార్థస్తు మనుస్మృతౌ 10-11 శ్లోకే ఏవం ప్రతిపాదితఃగ॥ శ్లో॥ విప్రస్యత్రిషు వర్ణేషు నృపతే ర్వర్ణయో ర్వయోః । వైశ్యస్య శూద్రవర్ణేచ మతేఽపశదా స్మృతాః । ఇతి॥ తస్మాత్స్వస్వవర్ణేతర భార్యాసు జాయమానా పత్యుస్తస్య వాపశదనామ భవతి "రావణో ఽపి పరిశుద్ధబ్రాహ్మణస్య విశ్రవసబ్రహ్మణః రాక్షసస్త్రియాం జాతః తస్మాదపశద ఇత్యర్థః ॥"



అని రావణు డిట్లడుగగా పరమేశ్వరుడు వికృతి శేజరిల్లు చంద్రహాస మనెడి ఖడ్గమును ఆయుశ్శేషము వొసగెను. అట్లొసగి ఓ రావణా! నీవు దీని నవమ్యము సేయరాదు. నీవట్లవమ్యముసేతువేని యీశక్తియు ఈయాయుశ్శేషమును నన్నే పొందగలదు. ఇందులకు సందియము వలదు. ౧౬ - ౧౭½ - ౧౮

దేవదానవ భిన్నులయందు విడిచిన యెడల వశంచ గలదు. అని చెప్పెను. ౧౮

---

* కావుననే నృసింహ పురాణమునందు 49 అ 99 శ్లో॥ రావణుని గూర్చి జటాయువిట్లనెను. ॥శ్లో॥ ఓరీ! దుష్టుడవగు రావణా! నేను నీ స్వంత బాహుబలముచే విరిగి పడలేదు. శివునిచే దత్తమగు చంద్రహాసముచే కూలితిని. నీవును చచ్చినట్లే. పనికిమాలిన అవశదుడవగు నీవు తప్ప నిరాయుధునిపై నీప్రాణము కాపాడెడి చంద్రహాసము నెవడు ప్రయోగించును. నీ మృత్యువునకే సీతాహరణ మాచరించితివి. చంద్రహాసమును పోగొట్టుకొంటివి. కావున నిన్నా రామచంద్రుడు సులభముగా వధియింప గలడని గలదు.

వాల్మీకి రామాయణ మందును రావణుని గూర్చి రావడాపశదుడని గలదు. అపశదుడన మనుస్మృతి యందు 10 అ॥ 11 ॥శ్లో॥ బ్రాహ్మణునిచే మిగతా 3 వర్ణ స్త్రీలందును, క్షత్రియునిచే తదితర వర్ణద్వయమందును, వైశ్యునిచే శూద్రస్త్రీ యందును పుట్టినవానికి అపశదుడని పేరు గలదు. కావున రావణుడు పరిశుద్ధుడగు పౌలస్త్య పుత్రుడగు నిశ్రవస బ్రహ్మచే రాక్షస స్త్రీయందు పుట్టెను గావ అపశదుడేయగును.

తతోభివాద్య దేవేశం యయౌ యానేన రావణః ।
జటాయుషం తు తేనైవ హతవా వ్రణవిక్రమం ॥
తస్మా న్నిర్వీర్య మభవ ద్రావణస్య వరాయుధం ।
ఆయుష్మాంస్తు తేనైవ వ్యాగమ ద్దైవచోదనాత్ ॥ 20

1అథ రాజ న్మహాబాహు ర్విచర న్స మహీతలే ।
హిమవద్వనమాసాద్య పరిచక్రామ రావణః ॥ 21

తత్రాపశ్య త్తనై కన్యాం కృష్ణాజినజటాధరం ।
కామమోహపరీతాత్మా పప్రచ్ఛ ప్రహసన్నివ ॥ 22

కస్యాసి దుహితా భద్రే కోవా భర్తా తవాపథే । 23½

కన్యా

కుశధ్వజో మమ పితా బ్రహ్మర్షి రతులప్రభః ॥
బృహస్పతిసుత శ్శ్రీమా న్బుద్ధ్యాతులో బృహస్పతేః । 23½

తస్యాహం కుర్వతో నిత్యం వేదాభ్యాసం మహాత్మనః ।
సంభూతా వాఙ్మయాత్కన్యా నామ్నా వేదవతీ స్మృతా । 24½

నారాయణో మమ పతి ర్నత్వన్యః పురుషోత్తమాత్ ।
ఆశ్రయే నియమం ఘోరం నారాయణపరీప్సయా ।
విజ్ఞాత స్త్వం హి మే రాజన్ గచ్ఛ పౌలస్త్య నందన । 26



అంత వా రావణుడు దేవదేవుని నమస్కరించి యానము వెళ్ళిపోయెను. రావణుడా చంద్రహాసమను వరాయుధము చేతనే రణవిక్రముండగు జటాయువును జంపెను. అందుచే నావరాయుధము వీర్యము లేనిదాయెను. అక్కడనుండినంతనే రావణుని యాయువు పైతము క్షీణింప దొరగెను. 19 - 20

ఓ రామా! తీవ్ర దాహవగు నా రావణుడు భూతలమున నంచలించుచు హిమవత్పర్వత పరిసర కాంతారమువఁ దిరుగుచుండెను. 21

ఆ కాంతారమునఁ గృష్ణాజినమును, జటలను ధరించిన యొకా కన్నియం గాంచెను. అట్లు చూచి కామముచేతను, అజ్ఞానము చేత నావరింపబడినవాడై నవ్వుచు నిట్లు పలికెను. 22

ఓ చక్కనిదానా! నీ వెవ్వని కూతురవు? నీభర్త యెవడు? 23½

కన్నియ చెప్పుచున్నది.

సాటిలేని బ్రహ్మ తేజంబున విరాజిల్లు కుశధ్వజుఁడను మహర్షి నా తండ్రి. అతడు బృహస్పతి కుమారుడు. బుద్ధియందు బృహస్పతినిఁ బోలినవాడు. 23½

ఆ మహాత్ముడు నిత్యము వేదాభ్యాసము చేయుచుండగా అతనికి వాఙ్మయమైన కన్యకగా జన్మించితిని. నన్ను వేదవతి యందురు. 24½

నారాయణ మూర్తియే నాకు భర్త. పురుషోత్తముఁ దక్కఁ వేరొక్కరుడు నాకు భర్తగాడు. తనుకనే నారాయణునిఁ బొందగోరి ఘోర నియమంబుఁ బూని తపంబొనర్చుచున్న దానను. ఓ పౌలస్త్య పుత్రా! నిన్ను నేనెరుంగుదును. పొమ్ము. 26

ఏవముక్త స్తయా తత్ర వేదవత్యా నిశాచరః ।
మూర్ధజేషు తదా కన్యాం కరాగ్రేణ పరామృశత్ ॥ 27

తతో వేదవతీ క్రుద్ధా కేశాన్ స్తస్తేన సాఽచ్ఛినత్ । 27½

ఉవాచాగ్నిం సమాధాయ మరణాయ కృతత్వరా । 28

యస్మాత్తు ధ్వస్తితా చాహం త్వయా పాపాత్మనా వనే
తస్మాత్తవ వధార్థంవై సముత్పత్స్యేత్వహం పునః । 29

ఏవముక్త్వా ప్రవిష్టా సా జ్వలితం జాతవేదసం । 29½

*పురైవ హి సంభూతా పద్మే పద్మసమప్రభా । 30

---

* పునరిత్యత్ర వాల్మీకి రామాయణే ఉత్తరకాండే అధికపాఠే 32 సర్గేపి పురా లక్ష్మ్యా స్త్వభూ జ్జాతా పద్మకోశే సరోవరే । లంకాయాం శివపూజార్థం రావణేన మహాత్మనా। పద్మా న్యాహర్తుకామేన దృష్టా సా శుభలక్షణా । ప్రహస్తా దిభి రాలోచ్య మంత్రితవి ర్మంత్రకోవిదైః । నిక్షిప్య తాం పేటికాయాం సింధుమధ్యే వినిక్షిపత్ । పేటికా స్థితా తస్వీ మిథిలాసగరం గతా । ఏవం స్థితే విదేహానాం రాజా సీరధ్వజో మహాన్ । హలేన కర్షణం చక్రే సర్వేషాం పశ్యతాం సతాం । ప్రాచీన దేవీ భాగవతే రం అధ్యాయే



అని యా వేదవతి యిట్లు పలుకుచుండగా రావణుఁడు ఆ వేదవతి కురులందుఁ బట్టుకొని యీడ్చెను. 26

అంత నా వేదవతి విక్కిరి కోపముఁ జెందినదై యా వెంట్రుకలనుఁ దన చేతతోఁ గోసివేసెను. 27½

పిదప మరణించుటకు నిశ్చయించుకొని యా వేదవతి యగ్నిని జ్వలింపఁజేసి రావణునితో నిట్లు చెప్పెను. 28

పాపాత్ముఁడవగు నీవు వన్నీ వనమునఁ జెఱప దలచితివి. కావున నిన్ను జంపుటకై మరల జన్మించగలను. 29

అని యిట్లు పలికినదియై యా వేదవతి మండుచున్న యగ్నిలో బడెను. 29½

* మరల పద్మ సమ ప్రభ గలిగిన యా వేదవతి పద్మమునందు పుట్టెను. 30

---

* పునరిత్యాది శ్లోక వ్యాఖ్యానము. " పూర్వము లక్ష్మీదేవి పద్మ సరోవరంబున నొక పద్మ కోశమున జన్మించెను. లంకానగరమునందు రావణుఁడు శివపూజార్థమై పద్మములను గోయుటకుఁబోయి యచ్చట నున్న యా లక్ష్మిం జూచెను. అంత రావణుఁడు, ప్రహస్తుడు మున్నగు మంత్రులంతో నాలోచించి యొక పెట్టెలో నా కన్నియ నించి సముద్ర మున విడచెను. ఆమెయు నా పెట్టెలోనే యుండి మిథిలా నగరసమీప మేరకు. ఇట్లుండగా విదేహదేశాధీశ్వరుఁడు జనకమహారాజు అందరుఎఱుఁగ నాగలితో యజ్ఞభూమిని దున్నెను. ఇత్యాదికముపేఁ బ్రతిపాదితము. ప్రాచీన దేవీభాగవతమున 10 అధ్యాయమున " సుందరాంగి యగు

1ఆలోచ్య మంత్రిభి స్సింధా తాం ప్రదిశేప రావణః । 10½
సైషా జనక రాజస్య ప్రసూతా తనయా ప్రభో ॥ 11
తవ భార్యా మహాబాహో ర్విష్ణో స్త్వం హి గతిర్నృణాం । 11½
ఏషా వేదవతీ నామ పూర్వ మాసీత్కృతే యుగే ।
త్రేతాయుగ మనుప్రాప్య వధార్థం తస్య రక్షసః । 82½
* ఉత్పన్నా మైథిలకులే జనకస్య మహాత్మనః ॥ 83
సీతా లక్ష్మీ ర్మహాభాగ సంభూతా వసుధాతలాత్ ।
త్వదర్థ మియ ముత్పన్నా జనకస్య కులే ప్రభో ॥
లంకా మానీయ యత్నేన మాతేవ పరిరక్షితా । 84½
2 ప్రవిష్టాయాం హుతాశం తు వేదవత్యాం స రావణః ।
పుష్పకం తత్సమారుహ్య పరిచక్రామ మేదినీం ॥ 85½
తతో మరుత్తం నృపతిం యజన్తం సహ దేవతైః ॥
ఉశీరబీజ మాసాద్య దదర్శ సతు రాక్షసః ॥ 86½

---

ఇత్యాదినా ప్రతిపాదితం । సీతా మండోదరీ గర్భసంభూతా చారురూపిణీ। క్షేత్రజాతనయాపత్యస్య రావణస్య రఘూత్తమ।

1) వాల్మీకి రా 3-9 సర్గానన్తరాధిక పాఠే 11 స।

* సీతా జనన విషయ మహా సుందరీ తంత్రే ఏవం ప్రతిపాదితం తథాహి ॥శ్లో॥ వైశాఖే శుక్ల నవమీ ముత్పన్నా పావనీ సుతా। సీతాముఖా త్సా సంజాతా పాలితా జనకేన చ రామపత్నీ మహాభాగా సీతానామేన విశ్రుతా ఇత్యస్తి.

1. వాల్మీకి రా ---- స 2. వాల్మీకి రా ---- స



ఆ కన్యజను రావణుడు మంత్రులతో నాలోచించి సముద్ర మధ్యమున విడిచెను. 10½

ఓ ప్రభూ! ఆమెయే జనకరాజ కూతురయిన సీతాదేవి 11

ఆ సీతయే నీ భార్య. నీవు సనాతనుడవగు విష్ణువవు. 11½

*తేతాయుగమే పూర్వము కృతయుగమున వేదవతిగా నుండెను. త్రేతాయుగంబున నా రాక్షసుని వధించు నిమిత్తము జనక మహారాజు కులమున పుట్టినది. 82½ - 83

ఓ ప్రభూ! సీత మహా భాగురాలు అగు లక్ష్మీదేవి. నీ నిమిత్తమై యామె జనక మహారాజ కులమున భూతలమునుండి యవతరించినది. ఆ రాక్షసు డీమెను లంకకు దీసుకొనిపోయి తల్లివలె కాపాడెను. 84½ - 84½

వేదవతి యగ్నిని ప్రవేశించినంతనే యా రావణుడు పుష్పక విమానము నెక్కి భూమండలమెల్ల తిరుగ చుండెను. 85½

అంత నొకనాడు రావణు డుశీరబీజమను ప్రదేశమునకు బోయి యచ్చట ఋత్విజుల లోప జన్నము సేయుచున్న మరుత్తను రాజును చూచెను. 86½

---

మంథోవరి గర్భమునం బుట్టెను, ఓ రామా! రావణునకు సీత క్షేత్రజురాలు." అని వాల్మీకి రామాయణమున ౩౭ సర్గయందు గలదు.

* శ్రీ సీతాదేవి జనన విషయమున మహాసుందరీ తంత్ర గ్రంథమందు శ్లోకము చెప్పబడినది. ॥శ్లో॥ వైశాఖ శుద్ధ నవమి నాడు వానిచే పాలన సీత ఉత్పన్నమై జనకునిచే పాలింపబడెను. ఆమెయే శ్రీరామచంద్రుని భార్యయై సీతయని ప్రసిద్ధి గాంచెను. అని కలదు.

సంవర్తో నామ బ్రహ్మర్షి స్సాక్షా ద్భ్రాతా బృహస్పతేః ।
యాజయామాస ధర్మజ్ఞ స్సర్వై దేవగణైర్వృతః ॥ 37½

దృష్ట్వా దేవాస్తు తద్రక్షో వరదానేన దుర్జయం ॥
తిర్యగ్యోనిం సమానిష్టా స్తస్య దర్శనభీరవః । 38½

ఇంద్రో మయూర స్సంవృత్తో ధర్మరాజస్తు వాయసః ॥
కృకలాసో ధనాధ్యక్షో హంసో వై వరుణోభవత్ । 39½

అన్యేష్వపి గతేష్వేవం దేవే ష్వరినిషూదన ॥
రావణః ప్రావిశద్యజ్ఞం సారమేయ ఇవాశుచిః । 40½

స నివృత్తో గురో ర్వాక్యా న్మరుత్తః పృథివీపతిః ॥ 41

తత స్తం నిర్జితం మత్వా ఘోషయామాస వై దిశః ।
సమాసాద్య తు రాజేంద్రా న్మహేంద్రవరుణోపమాన్ ।
అబ్రవీ ద్రాక్షసేంద్రస్తు యుద్ధం మే దీయతామితి ।
నిర్జితాస్మేతి వా బ్రూత ఏష మే కిల నిశ్చయః ॥ 43

మంత్రయిత్వా తదా న్యోన్యం రాజాన స్సుమహాబలాః ।
నిర్జితాస్మే త్యభాషంత జ్ఞాత్వా వరబలం రిపోః ॥ 44



ఆ యజ్ఞమున బృహస్పతితో సమానమైన బుద్ధిగల సంవర్తు డనెడి బ్రహ్మర్షి బృహస్పతి సోదరుడు దేవ గణంబులతోఁ కూడిన వాడై యాగము సేయుచుండెను. ౩౭॥

ఆ రావణుని జూచినంతనే " యితండు వరంబుల ప్రభావంబున దుర్జయుండు " అని తెలుసుకొని వానిని జూడ వెఱచి పశు పక్ష్యాది రూపములను దాల్చిరి. ౩౮॥

ఇంద్రుడు మయూర రూపమును దాల్చెను. యముడు కాకి యయ్యెను. కుబేరుడు తొండయు, వరుణుడు హంసయు నైరి. ౩౯॥

శత్రువులను జంపునట్టి రామా! తక్కిన వేల్పులందరు నిట్లె మాయా రూపంబులఁ దాల్చి యుండ కుక్కవలె నపరిశుద్ధుడగు రావణుడు యజ్ఞశాలం బ్రవేశించెను. ౪౦॥

ఆ మరుత్తుడు గురువాక్యాను సారముగా యుద్ధమునుండి విరమించుకొనెను. ౪౧

అటు పిమ్మట నా రాజు ఓడిపోయెనని తలంచి విజయ ఘోషమును జేయించెను. తరువాత ఇంద్రుని, వరుణుని బోలిన రాజుల యొద్దకు బోయి " యుద్ధము నివ్వవలయును. లేక ఓడిపోయితిమని గాని చెప్ప వలయునని యడిగెను. ౪౨ - ౪౨॥ - ౪౩

మహా బలశాలురగు నా రాజులునుఁ బరస్పరము సంభాషించుకొని శత్రువు వరములచే గర్వించి యున్నాడని తెలిసికొని ఓడిపోయితిమని చెప్పిరి. ౪౪

*అయోధ్యాధిపతి స్తస్య శ్రుత్వా చానమతం వచః।
అనరణ్య స్తు సంక్రుద్ధో రాక్షసేంద్ర మధాబ్రవీత్ ॥
దీయతే ద్వంద్వయుద్ధం తే రాక్షసాధిపతే మయా। 45½

1ఇత్యుక్త్వా తేన సంయుత్య అనరణ్యో జిత స్తదా ॥
శశాప రావణం చైవ మద్వంశ్యేన వానిష్యసే। 46½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
నవమస్సర్గః

* వ్యా। అయోధ్యాధిపతిరితి। అనరణ్యోపి మరుత్తరయజ్ఞే రావణేన హత ఇతి ద్యోత్యతే। తథా హి భవిష్యే। అనరణ్య స్తతో జాతో వ్యష్టావింశత్సహస్రకం। రాజ్యం ద్వితీయచరణే కృతం సత్యయుగే స వై ॥ మద్వంశా స్తవ మృతిశ్చేతి యేన శప్తో దశాననః ॥ ఇతి।

1. శివరామాయణే।



* అయోధ్యాధిపతియగు అనరణ్యుడు అతని గర్వపు మాటలను విని మిక్కిలి మండిగి రాక్షస రాజుతో నిట్లు పలికెను. ఓ రాక్షస రాజా! ద్వంద్వయుద్ధము నిచ్చుచున్నాను. 45½

అని చెప్పి యా రావణునితో యుద్ధము చేసి యుద్ధమున నోడిపోయి " నా వంశమున బుట్టిన వానిచే నీకు మరణము కలుగు గాక! అని శపించెను. 46½

శ్రీ రామాయణ సారోద్ధారమున ఉత్తరకాండమున
తొమ్మిదవ సర్గము సమాప్తము.

* అయోధ్యాధిపతియను శ్లోక వ్యాఖ్యానము। అనరణ్యుడు మరుత్తర రాజు యజ్ఞమున రావణునిచే చంపబడెను. భవిష్యత్పురాణమున " అనరణ్యుడు ఇరువది యెనిమిది వేల సంవత్సరములు రెండవ పాదమున రాజ్యమేలెను. " నా వంశమున బుట్టినవాని వలన నీకు మరణము కలుగ గలదు. అని రావణుని శపించెను. అని యున్నది.

# పదియవసర్గము

* అంత నా రావణుఁడు యుద్ధమున యముని, వరుణుని, జయించి దేవేంద్రుని జయింప వలయునని తలంపున స్వర్గ లోకమునకుఁ బోయెను.

పిదప రావణుఁ డింద్రుని తోడను, దేవతల తోడను తీవ్రముగా యుద్ధము చేసెను. అప్పుడింద్రుడు రావణునిఁ జెనకి యాతనిఁ గట్టి వేసెను.

---

* ఈ యమ రావణ యుద్ధమందు రావణు డా యమకింకరులను పాపవశాత్రముచే భస్మము గావించెనని శ్రీ వాల్మీకి రామాయణ మందే కలదు.

కాపుననే శ్రీరాముడు ప్రస్రవణ పర్వతమందు అగస్త్యునిచే బోధింపబడి కార్తీక వ్రత మాచరించి శివునిచే పాశుపతమును స్వీకరించెనని తెలియుచున్నది.

మరల నచ్చటనే 28 స 36 శ్లో॥ కుంభీనసి యను రావణుని మేనమామ యగు సుమాలి తమ్ముడు మాల్యవానుడనియును, అతని పుత్రిక యగు అనల యనుదాని కూతురే కుంభీనసి యనియును కలదు. మరల 30 స 26 శ్లో॥ అహల్యను బ్రహ్మ సృష్టించె ననియును, ఆమెను చూచి ఇంద్రుడు తనకు భార్యగా నివ్వమని యాచించె ననియును కలదు.

అచ్చటనే 61 సర్గయందు 23, 24 శ్లోకములందు భృగుమహర్షి తన శాప విముక్తికై విష్ణుదేవు నారాధించెను గాని కేవల భక్తి చేత కాదని కలదు.

## అథ దశమస్సర్గః

*తతో యమంచ వరుణం నిర్జిత్య సమరే౽మరః।
స్వర్గలోక మగాత్తూర్ణం దేవరాజజిఘాంసయా ॥ 1

1తతోభవ న్మహాయుద్ధ మింద్రేణ సహ దేవతైః।
తదా రావణమభ్యేత్య బబంధ త్రిదశేశ్వరః। 2

---

*వ్యా। అస్మి న్వ్యమ రావణయుద్ధే పాశుపతా స్త్రేణ యమకింకరాన్ రావణో దదాహేతి వాల్మీకిరామాయణో త్తరకాండేప్యస్తి। అతఏవ ప్రస్రవణపర్వతే రావణ వధార్థం కార్తీక వ్రతం అగస్త్యోపదేశేన రామేణ కృతం పాశుపతం స్వీకృతమితి బోధ్యతే। పునశ్చ తత్రైవ 28 స - 36 శ్లోకేన రావణస్య మాతామహస్య సుమాలేః భ్రాతా మాల్యవాన్ తస్య పుత్రీ అనలాఖ్యా తస్యాః పుత్రీ కుంభీనసీ త్యస్తి। పునశ్చ 61 సర్గే 23, 24, శ్లోకే భృగుణా విష్ణో రారాధనం శాపముక్త్యర్థ మేవేతి న కేవలభక్త్యా ఇతి ప్రతిపాదితం।

1. అధ్యాత్మ రా ఆ స।

తచ్ఛృత్వా సహసాగత్య మేఘనాదః ప్రతాపవాన్ ।
ఇంద్రం గృహీత్వా బధ్వాసౌ మేఘనాదో మహాబలః ॥
మోచయిత్వా తు పితరం గృహీత్వేంద్రం యయౌ పురీం ।

బ్రహ్మాతు మోచయామాస దేవేంద్రం మేఘనాదతః ॥
దత్వా వరాన్ బహూన్తస్మై బ్రహ్మాస్త్రాదిక మప్యదాత్ ।

1అబ్రవీ ద్గగనే తిష్ఠన్ సాంత్వపూర్వం ప్రజాపతిః ॥ 5

వత్స రావణ తుష్టోస్మి తవ పుత్రస్య సంయుగే ।
జితం హి భవతా సర్వం త్రైలోక్యం స్వేన తేజసా ॥ 6

అయంచ పుత్రోతిబలస్తవ రావణ వీర్యవాన్ ।
జగతీంద్రజిదిత్యేవ పరిఖ్యాతో భవిష్యతి ॥ 7

ముక్త శ్చేంద్రజితా శక్రో గతాశ్చ త్రిదివం సురాః । 7½

*2అహల్యాధర్షణా దింద్రో ప్యసురై ర్వశ్యతాం గతః ॥
జ్యోతిష్మత్యాశ్చ శాపేన వశ్యతా మసురైర్గతః । 8½

---

1. వాల్మీకి రా 30 స ॥ 2. శివ.రా

*వ్యా॥ శ్రీమద్వాల్మీకిరామాయణోత్తరకాండే 28 సర్గే – 36 శ్లోకే ఏకదా అహల్యానామ్నీం బ్రహ్మా సృష్ట



ఆ వార్తను విని మహాబల సంపన్నుడగు మేఘనాదుఁడు వచ్చి యుద్ధమున నింద్రునోడించి యాతనిఁ గట్టివేసి తన తండ్రిని బంధముల నుండి విడిపించి యింద్రునిఁ దీసుకొని తన లంకానగరమునకుఁ బోయెను. ౩॥

బ్రహ్మయు మేఘనాదుని యొద్దకుంబోయి యాతని కనేక వరముల నొసగి బ్రహ్మాస్త్రమును సైతమిచ్చి యింద్రుని బంధముల నుండి విడిపింప జేసెను. ౪॥

మఱియు నా బ్రహ్మ యాకాశమున నున్నవాడై యూరడింపు మాటలతో నిట్లనియె॥ ౫

ఓ రావణా! నీ పుత్రుని బల పరాక్రమములకుఁ జాల సంతసించుచున్నాడను. నీవు నీపరాక్రమముచే మూడులోకములను జయించితివి. ౬

ఓ రావణా! నీ పుత్రుడు మిక్కిలి వీర్యము గలవాడు. మిక్కిలి బలము గలవాడు కావున నికమీద లోకమున నింద్రజిత్తని ప్రఖ్యాతి బడయ గలడు. ౭

అని యిట్లు చెప్పగనే యింద్రజిత్తుచే విడిపింపబడి ఇంద్రుడు, దేవతలు స్వర్గమునకు బోయిరి. ౮॥

* ఇంద్రుడు అహల్యను భంగపరచుటచే రాక్షసులకు లోబడ వలసి వచ్చెను మఱియు జ్యోతిష్మతి యొక్క శాపమున నింద్రుడు రాక్షసులకు లోఁబడ వలసి వచ్చెను. ౮॥

---

* శ్రీమద్వాల్మీకి రామాయణోత్తర కాండమున 28 స 36 శ్లో॥ ఒకప్పుడు బ్రహ్మదేవు డహల్యను సృజించెననియును, ఇంద్రుడామెను

1ఇంద్రజిన్నామ తస్యాసీ త్తదారభ్య రఘూత్తమ ॥ 9

రావణాదపి యశ్చాసీ ద్బలిష్ఠ స్సమరప్రియః ।
మేఘనాదాదియశ్చేతి త్తస్మా త్రోక్త స్తవాగ్రతః ॥ 10

అథకో మేఘనాద్రాహి స్తం మూలతో నాశిత స్వయా ।
2త్వత్ప్రతాపప్రదీప్త్యా హి ప్రకాశ్యత్యఖిలం జగత్ ॥ 11

హూర్మ్ణి పాదోస్య యష్టి ర్భుజగపతిరసౌ
దీపవర్తి ప్రదీపః అస్థి శ్చండాంశురోచి
ర్గగనమలినతా తారకావిస్ఫులింగా
స్త్రైలోక్యాం హి జ్వలతి రఘుపతే త్వత్ప్రతాప ప్రదీపః 12

---

వాసతి తాం దృష్ట్వా చేంద్రోఽపి తాం భార్యార్థం మమ దాతవ్య మిత్యుక్తవానిత్యస్తి ॥

అహల్యాధర్షణే గౌతమశాపః శ్లో ॥ యస్మా న్నే ధర్షితా పత్నీ త్వయా వాసవ నిర్భయం తస్మాత్త్వం సమరే రాజన్ శత్రుహస్తం గమిష్యసి ॥ ఇతి బ్రహ్మవైవర్తే - ఉత్తరార్ధే 62 అ 6 శ్లో ॥ అహల్యా శాపవిమోచనఘట్టే గౌతమః ॥ శ్లో ॥ దృష్ట్వా పాషాణరూపాం చ రామో వర్త్మని తావనే పస్పర్శ పాదాంగుళినా సా బభూవ చ కన్యకా ॥ ఇత్యస్తి ॥

1. ఆనంద రా సార కాం ౧౩ ॥
2. హనుమద్రామాయణే —



రామా, ఆదిమొద లతనింద్రజిత్తని పిలువఁబడు చున్నాడు. ౯

అతడు యుద్ధప్రియుడు. రావణునికంటె మిక్కిలి బలవంతుడు. కావునే మేఘనాదుఁడు మొదటఁగా జెప్పబడెను. ౧౦

మేఘనాదు డధర్మ రూపుడు, అతడు నీచే సమూలముగాఁ జంప బడియున్నాడు. నీ ప్రతాప కాంతిచే జగత్త్రయము వెలుంగుచున్నది. ౧౧

ఓ రఘు వంశమునకుఁ బతియైన శ్రీరామ చంద్రా, నీ ప్రతాప మను ప్రదీపము మూడు లోకముల యందుఁ గాంతి విచ్చుచున్నది అ ప్రదీపమునకు వాది కూర్మము పాదము. ఆదిశేషుడు స్తంభపుఁ గ్రమ. భూదేవియే ప్రమిద. తైలా పూరణములు సముద్రములు. మేరు పర్వ తము దీపపు వత్తి. సూర్యుడు తేజస్సు. ఆకసము మాలిన్యము. నక్ష త్రములు మిణుగురులు. ఈవిధముగా వెలుగుచున్నది సుమా. ౧౨

---

కను భార్యార్థముగా నిమ్మని ప్రార్థించెననియును కలదు. మరియును అహల్యా ధర్షణముచే గౌతముఁడు నింద్రు విట్లు శపించెను. ఓరీ ఇంద్రా బలాత్కారముగా నాభార్యను నీవు ధర్షించితివి గావ నీవు శత్రు వశంగతుడ వయ్యెదవు అనియును నచట గలదు.

బ్రహ్మ వైవర్తము నందు ఉత్తరార్ధమున 62 అ 6 శ్లోకమున అహల్యను గూర్చి గౌతముఁ డిట్లనెను. ఓ అహల్యా! నా శాపవశమున పాషాణ రూపివై పడియున్న నిన్ను శ్రీరామచంద్రు డుద్ధరింపగలడవి. కావునే శ్రీరామచంద్రు డహల్యను తన పాదాంగుష్ఠ స్పర్శచేసినంతనే ఆమె మరల కన్యక అయ్యెనని కలదు.

మూలం ఫణాః ఫణిపతే ర్గగనం చ మధ్యం
భూమి ర్దిశో జలధిమండల మాలవాలం
శ్రీరామచంద్ర తవ కీర్తిసురద్రుమస్య
తారాగణా న్సుమనసః ఫల మిందుబింబం॥ 13

1అధాన్య త్సంప్రవక్ష్యామి రావణస్య ప్రవర్తనం। 13½
గుహాయా మేకదా రక్ష స్సమాసీనం మునీశ్వరం॥
సనత్కుమార మేకాంతే దృష్ట్వా ప్రాహ దశాననః। 14½
శ్వేతద్వీపస్య మాహాత్మ్యం తత్రస్థం విష్ణువైభవం॥ 15

సోప్యాహ విస్తరాత్తం హి కథం తత్ప్రాప్తి రిత్యసౌ।
పృష్టే ధ్యాత్వా క్షణం మౌనీ పునః ప్రోవాచ రావణం॥ 16

2తద్గతై స్సద్గతప్రాణై శ్శుచిభి స్తత్పరాయణైః।
శక్యః ప్రవేష్టుం లోకోఽయం జ్ఞాననిర్ధూతకిల్బిషైః॥ 17

అష్టావింశే యుగే ప్రాప్తే మనోరస్య వివస్వతః।
వైష్ణవం మూర్తి మావిశ్య లోక మేనం ప్రవేక్ష్యసి॥ 18

3ఇతి కృష్ణావతారే త్వన్ముక్తి రిత్యవద న్మునిః। 18½

1. యాజ్ఞవల్క్య రా॥
2. వాల్మీకి రా ౩౨ సర్గాంతస్థాధికపాఠే ౫ స॥
3. శివ రా॥



ఓ శ్రీరామచంద్రా! నీ కీర్తియను కల్పద్రుమమునకు వ్రేళ్ళు ఆదిశేషుని వేయి పడగలు. ఆకసము నడుము. దిక్కులు భూమి. సముద్రములు పాదులు. నక్షత్రములు పుష్పములు. చంద్ర మండలము ఫలము. ౧౩

మఱియు రావణుని ప్రవర్తనమునుఁ జెప్పుచున్నాను. ౧౩॥

ఒకా నొకప్పుడు గుహలో నొంటరిగా కూర్చొని యున్న ముని శ్రేష్ఠుడగు సనత్కుమారునిఁ జూచి యిట్లు చెప్పెను. ౧౪॥

శ్వేత ద్వీప మాహాత్మ్యమును, అందున్న విష్ణుమూర్తి యొక్క వైభవమును వినగోరు చున్నాడనని యడిగెను. ౧౫

ఆ మునియుఁ గొంత తడవు ధ్యాన మౌనుండై యుండి అచ్చటికిఁ బోవు నుపాయమును, అందలి వైభవమును విపులముగాఁ జెప్పెను. ౧౬

ఆ భగవంతునే పొంది యతని యందే ప్రాణములను సమర్పించి త్రికరణంబులచేఁ బరిశుద్ధులై యా భగవంతుడే ముఖ్యగతియని తలఁచిన వారై తమ పాపములను జ్ఞానముచేఁ బోగొట్టుకొన్న వారలైన భక్తులే యా లోకమునకుఁ బోగలరు. ౧౭

ఇరువది యెనిమిదవ యుగము వచ్చినపుడు ఈ వైవస్వత మన్వంతరము నందు విష్ణుమూర్తినిఁ జొచ్చి ఈ లోకంబునుఁ బ్రవేశింప గలవు. ౧౮

అనియుఁ గృష్ణావతారమున నీకు ముక్తి లభించ గలదనియు సనత్కుమారుడు చెప్పెను. ౧౮॥

తతో రసాతలం గచ్ఛ న్నివిష్టః పయసాం నిధిం ।
నివాతకవచా స్తత్ర దైత్యా లబ్ధవరా వసన్ ।
రావణ స్తా న్సమాసాద్య యుద్ధాయ సముపాహ్వయత్ । 20
అన్యోన్యం విభిదుః కృత్వా రాక్షసా దానవా స్తదా ।
తేషాంతు యుధ్యమానానాం సాంగస్సంవత్సరో గతః । 21

తతో బ్రహ్మా సమాగత్య నివార్య రణకర్మ తత్ ।
సఖ్యం చకార రాజ్ఞో ద్వే చావిభక్తే ఇతి ప్రభుః ।
అవిభక్తా హి సర్వార్థా స్సహృదాం నాత్ర సంశయః । 21½

తతోఽగ్నిసాక్షికం సఖ్యం కృతవాం స్తత్ర రావణః । 23

తత్రో పధార్య మాయానాం శతమేకోవ మాప్తవాన్ ।
సలిలేంద్రపురాన్వేషీ బభ్రామ చ రసాతలం ॥ 24
తతోశ్మనగరం నామ కాలకేయాభిరక్షితం।
గత్వాతు కాలకేయాంశ్చ వాహ్వా తత్ర బలోత్కటాన్।
శూర్పణఖ్యాశ్చ భర్తార మసినా చాచ్ఛిన త్తదా।
2 స్యాలం తు బలవంతం చ విద్యుజ్జిహ్వాం స రావణః 26½
బలిపట్టణ మాసాద్య వ్యవసాన మువేత్యచ।
సూర్యలోకం తతో గత్వా ఖే గచ్ఛంతం నృపాధిపం।
మాంధాత్రా సహ యుద్ధం హి కృతవా నతిదారుణం। 27½

---

శ. వాల్మీకి రా ।౩౩ స ।
1. శివ రా ।



తదనంతర రావణుఁడు పాతాళమునకుఁ బోవుచు సముద్రమునఁ బ్రవేశించెను. అందు నివాత కవచులను రాక్షసులు వరంబులం బడసి యుండిరి, రావణుఁడు వారిం జూచి యుద్ధమునకుఁ బిలిచెను. 20

రాక్షసులు దానవులు కోపించి యొకరి నొకరు కొట్టుకొనిరి. ఇట్లు వారచు యుద్ధము సేయుచుండఁ బూర్తిగా నొక సంవత్సరము గడచెను. 21

అంత బ్రహ్మయు వచ్చి కదుపెంచి యుద్ధమునఁ బాలింపఁజేసి వారలకుఁ బరస్పరము మైత్రి కుదుర్చెను. ఆ రాజ్యములు రెండు నవిభక్తములుగా నుండినవి. అవిభక్తుల కన్ని యర్థము లవిభక్తము బగానే యుండును. అందులకు సందియము లేదు. 21½

రావణు డగ్ని సాక్షికముగా మైత్రి చేసుకొనెను. 23

అచ్చట రావణుడు తొంబది తొమ్మిది మాయలను నేర్చుకొనెను. పిదప వరుణుని పురంబు వెదకుచున్నవాఁడై పాతాళమునకు బోయెను. 24

తర్వాత రావణుఁడు కాలకేయులఁజే నాపాద బడుచున్న యశ్మంత నగరమునకు బోయి బహు గర్వితులగు కాలకేయుల నెల్లఁ బరిమార్చి కాను మటదియై యున్నను, బలి గర్వితుఁడు నైన శూర్పణఖ భర్త యగు విద్యుజ్జిహ్వుని ఖడ్గముచే నందించెను. 26½

బలి చక్రవర్తి పట్టణమునకుఁ బోయి యవమానపరచి యటు తదనంతర సూర్య లోకమునకుఁ బోయి యాకాశమునఁ బోవుచున్న మాంధాతను యుద్ధమునకుఁ బిలిచి చూచుచుండఁ దీవ్రమగు సంగ్రామ మొనర్చెను. 27½

1 అథ తౌ మునిశార్దూలా ధ్యానయోగా దపశ్యతాం।
పులస్త్యో గాలవ శ్చైనం వారయామాసతు ర్నృపం
తౌతు కృత్వా పరాం ప్రీతిం నరరాక్షసయో స్తదా॥
సంప్రస్థితౌ తు సంహృష్టౌ పథా యేనైవ చాగతౌ। 29½

2 చంద్రలోకం గత స్తత్ర శీతబాధాప్రపీడితః ॥ 30

జ్ఞాత్వా శైవం బ్రహ్మణాసౌ నామాష్టశతము త్తమం।
విష్ణునా శిక్షితస్సోపి పునర్లంకా ముపేయివాన్ ॥ 31

3 నివర్తమాన స్సంహృష్టో రావణ స్స దురాత్మవాన్।
దృష్ట్వా పథి నళేంద్రస్య దేవ దానవ కన్యకాః॥ 32

దర్శనీయాం చ తద్దృష్ట్వా కన్యాం స్త్రీం వానుపశ్యతి।
హత్వా బంధుజనం తస్యా విమానే తాం రురోధ హ॥ 33

తాభి స్సార్ధావవద్యాభి ర్నదీభిరివ సాగరః।
ఆపుపూరే విమానం తద్భయశోకా శివాశ్రుభిః 34

శ్ర స్త్రీభి స్సతు తదా హతౌజా ఇవ నిర్మదః। 34½

యస్మా దేష పరక్యామ స్త్రీషు రజ్జతి దుర్మతిః॥ 35
తస్మాత్తు స్త్రీకృతేనైవ వధం ప్రాప్స్యతి రావణః। 35½

1. వాల్మీ॥ రా ఉత్త 33 సర్గావసంతరాధికపాఠే 4 స॥
2. యాజ్ఞవల్క్యా రా ।
3) వాల్మీ॥ రా ఉత్త 34 స



అటు పిమ్మట మునిశ్రేష్ఠులగు పులస్త్యుడు, గాలవుడను వారలు ధ్యానయోగముచే .దెలిసికొనియామా ఁధాసు నివారించి వారివురకుఁ బ్రేమను గలిగించి సంతసించిన వారై వచ్చిన మార్గమువనే పోయిరి. 29½

చంద్ర లోకమునకు పోయి యచ్చట చలిచే బాధింపబడెను. 30

బ్రహ్మ దేవునిచే శివ సహస్ర నామావళి బోధింపబడిన వారై విష్ణువుచే శిక్షింపబడి లంకానగరమునకు పోయెను. 31

దుర్మార్గు డయిన రావణుఁడు సంతసంబున మరలి వచ్చుచు మార్గ మధ్యంబునఁ దాను చూచిన దేవ దానవ గంధర్వ కన్యలను నెక్కించ్రను చెరపట్టి తెచ్చెను. 32

ఆ రావణుడు మార్గమధ్యంబున నెప్పటనేనిఁ జక్కని కన్నియను గని, పడుచునేనిఁ జూచినచో వారలకుఁ గావలసిన బంధువుల వెల్ల చంపి యక్కాంతను విమానంబు నెక్కించుకొని పోపుచుండెను. 33

సముద్రము, నదులచే నిండు మాడ్కి నా రావణ విమానము భయ శోక సమాక్రాంతలై కన్నుఁ గవలనుండి కన్నీరు మున్నీరుగాఁ గారుచున్న యక్కాంతలలో నిండి యుండెను. 34

ఆ స్త్రీలు శపించుటచే రావణుడు కాంతి దగ్గిన వాడై మోమున కళఁ దప్పఁ గలవరపాటొందెను. 34½

ఏ కారణముచే నీ దుర్మార్గుడు పరస్త్రీల యందమురాగము గలిగి యున్నాడో యా కారణమున నీ దుర్మార్గుఁడు పరస్త్రీల మూలముననే మరణంబు నొందగలడు, అని శపించిరి. 35½

సతీభిః పరనారీభి రేవం వాక్యే భ్యుదీరితే॥
నేదు ర్దుందుభయో దివ్యాః పుష్పవృష్టిః పపాతహ॥ 36½

తాస్వేవం విలపంతీషు రావణో రాక్షసాధిపః॥
ప్రవివేశ పురీం లంకాం పూజ్యమానో నిశాచరైః॥ 37½

1 తత శూర్పణఖాదుఃఖ శమనార్థం దశాననః।
పారిబర్హం దదౌ తస్యై దండకారణ్య ముత్తమం। 38½

2 అబ్రవీ త్సాంతయిత్వాచ సామ పూర్వ మిదం వచః॥ 39

జామాతరం న్న జానామి ప్రహర న్యుద్ధదుర్మదః।
అస్మిన్కాలేతు యత్రాప్తం తత్కరిష్యామి నో వచః॥ 40

భ్రాతు రైశ్వర్య యుక్తస్య ఖరస్య భవ పార్శ్వతః।
దూషణోస్య బలాధ్యక్షో భవిష్యతి మహాబలః॥ 41

శీఘ్రం గచ్ఛ త్యయం శూరో దండకా న్పరిరక్షితుం।
సహి శప్తో వనోద్దేశః కృద్ధే నోశనసా పురా॥
రాక్షసానా మయం వాసో భవిష్యతి న సంశయః। 42½

ఏవ ముక్త్వా దశగ్రీవ స్సైన్యం తస్యాదిదేశ హ॥
చతుర్దశ సహస్రాణి రక్షసాం కామరూపిణాం
సాచ శూర్పణఖా ప్రీతా న్యనసద్దండకావనే॥ 44

(1 యాజ్ఞవల్క్య రా॥ 2) వాల్మీకి రా 24 స



అని యా పతివ్రత లందరు వలుకు చుండగా దేవ దుందుభులు మ్రోగినవి. దివ్యములగు పుష్పవర్షములు దివినుండి కురిసినవి. ౩౬॥

ఆ పతివ్రత లిట్లు విలపించు చుండగా రాక్షసాధిపతి యగు రావణుఁడు రక్షసుల పొగడ్తల నభినందించుచు లంకా నగరముఁ జేరెను. ౩౭॥

అటు పిమ్మట రావణుఁడు శూర్పణఖ యొక్క దుఃఖమును శమింపఁ జేయుటకై యామెకు పారిబర్హముగా నుత్తమమగు దండకారణ్యము నిచ్చెను. ౩౮॥

రావణుఁడు శూర్పణఖ నోదార్చి తిన్నని మాటలతో నిటుల నియె. ౩౯

యుద్ధమునం దొడలు తెలియని వాడ నయినందున నల్లుని గమనింపక పోయితిని. కడచినది పోనిమ్ము. నిన్నిప్పుడు యుక్తవిధంబున సత్కరించెదను. ౪౦

నీవు ప్రభుత్వ సంపన్నుడును. సోదరుడు నయిన ఖరాసురునితో దండకారణ్యమున నుండుము మహా బల సంపన్నుండగు దూషణుఁడు అతనికి సేనా నాయకుడై యుండగలడు. ౪౧

ఇతడు శీఘ్రముగా దండకారణ్యమునుఁ బాలింప బోగలడు. శుక్రాచార్యుడు క్రోధోద్దీపితుండై " యీ దండకారణ్యము రాక్షసుల కునికివటు కాగలదని శపించి యున్నాడు. ౪౨॥

అని యిట్లు చెప్పి రావణుడు పదునాలుగు వేల కామరూపులైన రాక్షస సైన్యముల నొసగెను. ఆ శూర్పణఖయు మిక్కిలి సంతసించినదై దండకారణ్యమున నివసించు చుండెను. ౪౪

1 విభీషణస్తు తా నారీ దృష్ట్వా రావణమబ్రవీత్।
శ్రూయతా మస్య పాపస్య కర్మణః ఫల మాగతం ॥ 45

మాతృష్వసు స్సుతాస్మాకం కుంభీనసి ఖలుస్థితా।
సా హృతా మధునా రాజన్ రాక్షసేన బలీయసా ॥ 46

పరదారా న్విసృజ త్వ మిత్యుక్తే స తథాకరోత్। 46½

సతు గత్వా మధుపురం ప్రవిశ్యచ దశాననః॥
స దదర్శ మధుం తత్ర భగినీం తత్ర దృష్టవాన్ । 47½

సా తదా ప్రాంజలి ర్భూత్వా శిరసా పాదయో ర్గతా। 48

రావణ స్త్వబ్రవీ ద్ధృష్టః స్వసారం తత్ర సంస్థితాం ।
తవ కారుణ్యసౌహార్దా న్నివృత్తోస్మి మధో ర్వధాత్
సహ తేన గమిష్యామి సురలోక జయాయ హి ।
ఇత్యుక్తా సా ప్రసుప్తం తం సముత్థాప్య నిశాచరం ॥
పూజయామాస ధర్మేణ రావణం రాక్షసాధిపం । 50½

తత్ర చైకాం నిశా ముష్య గమనాయోపచక్రమే ॥ 51

2* బలినా కృతవీర్యజేన సోయం
విజిత స్సర్వ సురాసురా న్విజజ్ఞే ।

---

1. వాల్మీకి రా ౨౫ స 2. పులస్త్య రా॥
*వ్యా॥ వాల్మీకి రామాయణే ఉత్తరకాండే 27 సర్గే



విభీషణుడా చెరయందున్న రాక్షస స్త్రీలనుఁ జూచి రావణునితో ఇట్లు చెప్పెను. ఈ పాపకర్మమునకు ఫలము సమీపించి యున్నది. ౪౫

ఓ రాజా! కుంభీనసి యను నామె మన పినతల్లి కూతురు. మిక్కిలి బలశాలి యగు మధువను రాక్షసుడామెను హరించుకొనిపోయి యున్నాడు. ౪౬

పర భార్యలను వదలి వేయుము. అని విభీషణుడు చెప్పగానే రావణుం డటులే యొనర్చెను. ౪౬॥

ఆ దశాననుడును మధుపురంబునకు పోయి యచ్చట మధువును. చెల్లెలగు కుంభీనసినిఁ జూచెను. ౪౭॥

ఆమెయు రెండు చేతులు జోడించుకొని యన్న యగు రావణుని పాదముల యందు వ్రాలి మధువునుఁ జంపవలదని వారించెను. ౪౮

దుష్టుడగు రావణుఁడు అచ్చట నున్న తన చెల్లెలినిఁ జూచి ఇట్లు చెప్పెను. నీయందలి కరుణచే మధువునుఁ జంపుట మానివైచితిని. ఆతని తోడఁ గూడి విజయమునకై దేవలోకమునకుఁ బోగలను. అని రావణునిచే చెప్పబడినదై నిద్రించుచున్న మధువును లేపి రావణునిఁ పూజింప జేసెను. ౪౯ - ౫౦ - ౫౦॥

అచ్చట ఒకరాత్రి నివసించి వెళ్ళుటకు ప్రారంభించెను. ౫౧

* కృత వీర్యుని కుమారు డయిన బలిచక్రవర్తిచే నోడింపబడిన వాడై రావణుడు సమస్త మయిన సురాసురులను జయించెను. బ్రహ్మ

---

వాల్మీకి రామయణోత్తర కాండమున 27 సర్గ యందు 13 శ్లోక

*విధినా నలకూబరేణ శప్తః
పరసాధ్వీగ్రహణే వినంక్ష్యతీతి । 62

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
దశమస్సర్గః

---

13 శ్లోకాదారభ్య స్వర్గే రావణేన పీడ్యమానే ఇంద్రోఽపి శ్రీమహావిష్ణుం గతోవాచ। ఇంద్రః శ్లో। అపి చక్రసహాయస్త్వం జహి తం రావణం విభో। ఏవముక్తస్య శక్రేణ దేవో నారాయణోఽబ్రవీత్ ॥ న తావదేష దుర్వృత్తో శక్యో జేతుం సురాసురైః। హంతుం యుద్ధే సమాసాద్య వరదానేన దుర్జయః। విష్ణుః। ప్రతిజానామి దేవేంద్ర త్వత్సమక్షం శతక్రతో భవితాస్మి యథాస్యాహం రక్షసో మృత్యుకారణం। అహమేవ నిహంతాఽస్మి రావణం ససుతం యుధి। దేవతా స్తోమయిష్యామి జ్ఞాత్వా కాల ముపస్థితం। ఇత్యుక్త్వా। కాలస్వరూపీ భగవానిత్యుక్తం భవతీతి శం।

*వ్యా। విధినేతి శ్లోకస్థ రావణస్య నలకూబర పితా మహయోః శాపయోః పౌర్వాపర్యవిచారః క్రియతే। తథాహి। కస్మింశ్చిత్సమయే రావణః నలకూబరం ప్రతి గచ్ఛంతీం రంభాం విలోక్య మదనపరాధీన స్సన్ తాం బలాత్కారేణ భక్షితవాన్। తతఃపరం నలకూబరో రంభయా నివేదిత స్సన్ రావణ ముద్దిశ్య శాప ముత్ససర్జ। తథాహి వాల్మీకిరామాయణే ఉత్తరకాండే 26 సర్గే। శ్లో। యదా కామాం సుగుప్తాన్నా ధర్షయిష్యతి యోషితం। మూర్ధా



తేశము, నలకూబరుని చేతను, " పరస్త్రీలను చెఱవట్టినపుడు మరణించ గలవు. అని శపింప బడెను.

శ్రీ రామాయణ సారోద్ధారమువం దుత్తర కాండమున పది యవ సర్గము సమాప్తము.

---

ము రావణుడు స్వర్గమును పీడింప ఇంద్రుడు శ్రీమహావిష్ణువి కడకేగి ఇట్లు ప్రార్థించెను. ॥శ్లో॥ ఓ మహాను భావా! ఉపేంద్రా! నీవు నాకు సహాయమై వచ్చి రావణుని జయింపుమన నారాయణుడు బదులు చెప్పుచున్నాడు. ఆ దుర్మార్గుడు వరదానముచే నాకే కాదు, సురాసురులతో త్రిమూర్తులు వచ్చినను జయింప సాధ్యము కాదని ప్రతిజ్ఞా పూర్వకముగా చెప్పుచున్నాను. ఒకనాటి కొక కారణమున నొక కాంతను సపుత్రకముగా నాతని నేనే వధించెదను. అని చెప్పుటచే భగవంతుడు సహితము కాలస్వరూపియనియే చెప్పబడివది.

॥ " బలాత్కృత పీడ్యజేన ॥ అను శ్లోకమున రావణాసురుని బలి చక్రవర్తి, నలకూబరుడు శపించె ననుటలో నారెండు శాపముల గు పౌర్వాపర్యమును విచారించు చున్నారము, ఒకానొక సమయమున రావణుడు నలకూబరుని యొద్దకుఁ బోవుచున్న రంభనుఁ జూచి మదన పరాధీనుఁ డై యామెను బలాత్కరించెను. అటు పిమ్మట రంభ యా వృత్తాంతమును నలకూబరునకు విచేదింప, నలకూబరుడు కనలి రావణుని శపించెను. " ఓ రావణా! నిన్ను ప్రేమించని స్త్రీని దుష్ట బుద్ధి గలవాడవై బలాత్కరించెదవో యప్పుడే నీ తల వేయి తునకలుగా పగుల గలదు. అని శపించి నటుల వాల్మీకి రామాయణమునం దుత్తర కాండమున 26 సర్గ యందు గలదు. మరియు నొకానొక సమయమున బ్రహ్మ సదనమునకు పోవుచున్న పుంజికస్థల యను నామెను రావ

## ఏకాదశస్సర్గః

అర్జునేన విముక్తస్తు రావణో రాక్షసాధిపః ।
చచార పృథివీం సర్వా మనిర్విణ్ణ స్తథా కృతః ॥ 1

తతః కదాచిత్కిష్కింధాం నగరీం వాలిపాలితాం ।
గత్వా హ్వయతి యుద్ధాయ వాలినం హేమమాలినం ॥

తత స్తం వానరామాత్యా ఊచు స్తే రావణం ప్రతి। 2½

రాక్షసేంద్ర గతో వాలీ యస్తే ప్రతిబలో భవేత్ ॥
చతుర్భ్యోపి సముద్రేభ్యః సంధ్యా మన్వాస్య రావణ।
ఇమం ముహూర్త మాయాతి వాలీ తిష్ఠ ముహూర్తకం॥ 4

సహస్రధా తస్య శకలీభవితా తదా ॥ ఇతి ॥ పునః ఏకస్మిం త్సమయే పితామహసదనం గచ్ఛంతీం పుంజికస్థలాం వివస్త్ర వపుషాం కృత్వా రావణః ప్రేషయామాస। తత్సర్వం పితా మహోపి శ్రుత్వా శాప మేవం విధత్తవాన్ ॥ తథాహి వాల్మీకి రామాయణే ఉత్తరకాండే ॥

అద్య ప్రభృతి యా మన్యాం బలాన్నారీం గమిష్యసి। తదా తే శతధా మూర్ధా ఫలిష్యతి న సంశయః ॥ ఇతి ॥ అత్ర నలకూబరశాపస్యైవ ప్రాథమికత్వ మంగీకర్తుం న్యాయ్యం। తత్ర నలకూబరశాపస్య ప్రకామస్త్రీధర్షణ మాత్రం బ్రహ్మశాపస్య తు న తు ప్రాథమికత్వం। తస్య అన్యస్త్రీవిషయపరత్వాత్ ॥ ఇతి —

## పదునొకండవసర్గము

రాక్షస రాజగు రావణుఁడు కార్తవీర్యార్జునునిచే విడిపింప బడిన వాడయి, యతనిచే నవమానింప బడినను మనంబున విచారంబు లేక పుడమి యంతయు దిరుగు చుండెను. ౧

ఒకానొకనాడు రావణుఁడు వాలిచేఁ బాలింపబడుచున్న కిష్కింధా పురంబునకుఁ పోయి బంగారు మాలను ధరించి యున్న వాలిని యుద్ధ మునకుఁ బిలిచెను. ౨

అంత నా వాలి యమాత్యులు రావణునితో నిట్టులనిరి. ౨½

ఓ రాక్షస రాజా! నీకు ప్రతిబలుండగు వాలి నాలుగు సముద్ర ముల నుండి సంధ్యావందనము చేసి యీ క్షణంబుననే మరలి రాగలడు. ఒక ముహూర్త కాలము వేచి యుండుము. ౪

ణుఁడు వివస్త్రనుఁ గానించి పంపెను. ఆ వృత్తాంతము నంతయు బ్రహ్మ విని రావణు నిట్లు శపించెను. వాల్మీకి రామాయణమున ఉత్తర కాండ మున నిట్లు గలదు. " ఈరోజు మొదలు ఎప్పుడయినను పరస్త్రీని బలా త్కారముగా నుపగమించినచో నప్పుడే నీతల నూరు తునకలుగా పగుల గలదు. సందియము లేదు. " అని యున్నది. ఇందు నలకూబరుని శాపమే మొదటిది యని చెప్పుట న్యాయము. నలకూబరుని శాపము. తన్నుఁ గోరని పరవనితను బలాత్కరించినంత మాత్రము తలఁ బగు లును. బ్రహ్మ శాపము రెండవది. ఏలనన ఇతర స్త్రీ విషయ పరము. కావున రెండవది యగుచున్నది.

1అథవా త్వరసే మర్తుం గచ్ఛ దక్షిణ సాగరం । 4½

సతు తారం వినిర్భర్త్స్య రావణో రాక్షసేశ్వరః ॥
పుష్పకం తత్సమారుహ్య ప్రయయౌ దక్షిణార్ణవం । 5½

రావణో వాలినం దృష్ట్వా సంధ్యోపాసనతత్పరం ॥
పుష్పకా దవరుహ్యాఽథ నిశ్శబ్దపద మాద్రవత్ । 6½

గ్రహీతుకామం తం గృహ్య రక్షసా మీశ్వరం హరిః ॥
ఖ ముత్పపాత వేగేన కృత్వా కక్షావలంబినం ॥ 7½

చతుర్ష్వపి సముద్రేషు సంధ్యా మన్వాస్య వానరః ॥
కుతస్త్వమితి హోవాచ ప్రహస న్రావణం ముహుః । 8½

విస్మయం తు మహద్గత్వా శ్రమలోలనిరీక్షణః ॥
2 రాక్షసేశో హరీశం త మిదం వచన మబ్రవీత్ । 9½

వానరేంద్ర మహేంద్రాభ రాక్షసేంద్రోస్మి రావణః ॥
యుద్ధేప్సురిహ సంప్రాప్త స్స చాద్యాసాదిత స్త్వయా । 10½

అహోబల మహోవీర్య మహో గంభీరతా చ తే ॥
యేనాహం పశువద్గృహ్య భ్రామిత శ్చతురర్ణవాన్ । 11½

---

1) వాల్మీకి రా 3ర స ॥
2) పుల స్త్య రా ॥



అటు గాక యింతకు మున్నే చావదలతుఁ వేని దక్షిణ సముద్రమునకు బొమ్ము. ౪॥

అంత నా రాక్షస రాజగు రావణుడు తారుని దూషించి పుష్పక విమానంబు నెక్కి దక్షిణ సముద్రమునకు పోయెను. ౫॥

రావణుడు సంధ్యోపాసన తత్పరుండగు వాలిం జూచి యటు పిమ్మట పుష్పకము నుండి దిగి వాలిని వెనుకనుండి పట్టుటకై యడుగుల చప్పుడు తెలియకుండు లాగునఁ బరుగెత్తెను. ౬॥

తన్నుఁ బట్టవచ్చిన రాక్షసాధిపతి యగు రావణుఁని బట్టి తన కక్షములలో వ్రేలాడునట్లు చేసుకొని వేగముతో నాకసమున కెగిరెను. ౭॥

అట్లు నాలుగు సముద్రముల యందు సంధ్యోపాసనము గావించుకొని కిష్కింధకు వచ్చి రావణునివల నవ్వుచు " ఓహో! రావణా! యెటనుండి? యెటనుండి? " అని యడిగెను. ౮॥

రాక్షస రాజగు రావణుఁడు మిక్కిలి యచ్చరువంది నలుగుడు శ్రమచేఁ గన్నులు గిరగిర దిరుగు చుండ నావాలితో నిట్లనెయె. ౯॥

దేవేంద్రుని బోలినట్టి యోవాలీ! రాక్షసేంద్రుడగు రావణుఁడను. యుద్ధమును గోరి వచ్చి యున్నాడ అట్టి వాడగు నేను నీచేఁ జిక్కితి. ౧౦॥

ఆహా! నీ బలమెంత? నీ పరాక్రమ మెంత? నీ లోతెంత? నీవు నన్ను పశువునుఁ బోలెఁ గక్షములలో నిరికించుకొని నాలుగు సముద్రముల యందు ద్రిప్పితివి గదా? ౧౧॥

సోహం దృష్టబలం తేభ్య మిచ్ఛామి హరిపుంగవ ।
1 త్వయా సహ చిరం సఖ్యం సుస్నిగ్ధం పావకాగ్రతః । 12½

దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదనభాజనం ।
సర్వమేవావిభక్తం నౌ భవిష్యతి న సంశయః । 13½

తతః ప్రజ్వాలయిత్వాగ్నిం తావుభౌ హరిరాక్షసౌ ।
భ్రాతృత్వ ముపసంపన్నౌ పరిష్వజ్య పరస్పరం । 14½

స తత్ర మాస మధిత సుగ్రీవ ఇవ రావణః ।
అమాత్యైర్యాగతైర్నిత స్త్రిభిర్లోకాన్త రాన్తరార్థిభిః । 15½

చోదితో నారదేనాథ రావణ శ్శతురావణః ।
ప్రవివేశ తత స్తస్మిన్ శ్వేతద్వీపే జనాంతికం । 16½

2 వీక్ష్యా సుస్మితం కృత్వా హస్తే గృహ్యాశు రావణం ।
సఖ మన్యాం సమాహూయ పశ్య త్వం కీటకం ధ్రువం ।
దశాస్యం వింశతి భుజం కృష్ణాజినసమప్రభం । 18
హస్తాద్ధస్తేన చ హ్యస్తో భ్రామ్యతే శ్రమలాలసః । 18½

---

1) వాల్మీ॥ రా 32 సర్గానంతరాధిక పాఠే 2 స
2) వాల్మీ॥ రా 32 స ।



ఓ వానరోత్తమా! ఏమని బంధవాక్రమమునుఁ గాంచితిఁ. గన నీతో నగ్ని సాక్షికంబగు మైత్యంబును గోరి చున్నాడను. ౧౨॥

నాదారా పుత్రులు, పట్టణము, సకల భోగ్య వస్తువులు, ఉడుపు, భోజన పదార్థములు, మున్నగునవి యున్నియు మనము పంచుకొనక యనుభవింతుము నీది నాది యను భేదంబు లేదు. ౧౩॥

అంతట వాలి రావణు లిట్లు విశ్వసించుకొని యగ్ని ప్రోలి నొకరి నొకరు కౌగిలించుకొని భ్రాతృ భావము నొందిరి. ౧౪॥

అంతట వాలి, రావణు డిట్లు సుగ్రీవుని వలె నొక మాసముండి మూడు లోకములను వశనము చేయుగోరిన మంత్రులచే రావణుడు తీసుకొని పోయెను. ౧౫॥

శత్రువుల నేడ్పించు చున్న రావణుఁడు నారదునితో ప్రవేశింప బడిన వాడై శ్వేత ద్వీప స్థలి యొద్దకుఁ బోయెను. ౧౬॥

వారిలో నొకానొకతె చిరునవ్వు నవ్వి రావణుని చేతియందుఁ బట్టుకొని తన చెలికత్తియ నొక దానినిఁ బిలిచి "ఓసీ! పదితలలు గలియు, ఇరువది చేతులు గలదియు, వల్లని కాటుకవంటి కాంతి గలదియు, నైన పురుషుని నీవు నిక్కముగా చూచితివె" యనెను. ౧౭ - ౧౯

ఏదీ ఏదీ! యని యొకతె చేతినుండి మరియొకతె యివ్విధంబుగా నా రావణునిఁ బురుషుని నలిపి వట్లు నలిపి వేసిరి ౧౮॥

భ్రామ్యమానేన బలినా రాక్షసేన విపశ్చితా ।
పాణావేకాధ సందష్టా రోషేణ వనితా శుభా ।
తయాసహ వినిర్ధూత స్సహసైవ నిశాచరః ॥ 20

నారదోపి మహాతేజా రావణం వీక్ష్య ధర్షితం ।
విస్మయం పరమం గత్వా ప్రజహాస ననర్త చ ॥ 21

ఏతచ్ఛ్రుత్వా సవిస్తారం రావణస్య కథాం ప్రభుః ।
2 అపృచ్ఛచ్చతదా రామో దక్షిణాశాశ్రయం మునిం ॥ 22

అతులం బలమేతద్వై వాలినో రావణస్య తు ।
నత్వేతాభ్యాం హనుమతా సమం త్వితి మతిర్మమ ॥ 23

న కాలస్య న శక్రస్య న విష్ణోర్ధనదస్య వా ।
కర్మాణి తాని శవాయంతే యాని యుద్ధే హనూమతః ॥ 24

ఏతస్య బాహువీర్యేణ లంకా సీతాచ లక్ష్మణః ।
ప్రాప్తో మయా జయశ్చైవ రాజ్యం మిత్రాణి బాంధవాః ॥ 25

కిమర్థం వాల్యనేనైవ సుగ్రీవప్రియకామ్యయా ।
తదా వైరే సముత్పన్నే న దగ్ధో వీరుధో యథా ॥ 26

---

1) వాల్మీకి రా 3౬ స॥



బలవంతుడును, విద్వాంసుడు నగు నా రావణుఁ డిట్లు ఒకతె చేతినుండి మరియొకతె చేతికి వి[illegible] ఇడుచు నొక యండ గత్తియ చేతిని గఱచెను. అంత వాయమ చేయి విదలింపగా రావణుఁడు భయపడిన వాడయి సముద్ర మధ్యంబున నీటిలోఁ బడెను. ౨౦

మహా తేజశ్శాలి యగు నారదుఁడు శ్వేతద్వీప స్త్రీలచేఁ దిరస్కరింపబడిన రావణునిఁ జూచి మిక్కిలి యాశ్చర్యము నొంది నవ్వెను. ౨౧
వాద్యమునుఁ జేసెను.

శ్రీరామ చంద్రుడీ రావణుని వృత్తాంతము సంతయు విని చేతులు దోయిలించి యగస్త్యునితో నిట్టులనియె. ౨౨

ఓ మహర్షీ! వాలికిని రావణునకు బలము సమానము కాదంటిరి. అయినను వీరలకు హనుమంతునితో సాటియగు బలము లేదనవచ్చును. ఇదియే నా మతము. ౨౩

హనుమంతుడు యుద్ధమునఁ జేసిన సాహస కార్యములు విష్ణువు గాని, దేవేంద్రుడు గాని, యముడు గాని, కుబేరుడు గాని, చేసినట్లు విన్నదియు లేదు. ౨౪

ఈ హనుమంతుని బాహు బలంబు చేతనే లంకకుఁ జేరగలిగితిని. సీతనుఁ బొందితిని. లక్ష్మణునిఁ బ్రతికించు కొంటిని. జయము నొందితి. రాజ్యమును, చుట్టాలను, స్నేహితులను బొందితిని. ౨౫

వాలి సుగ్రీవులకు వైరంబు పొడమినప్పుడు ఈ హనుమంతుడు వాలి నేల పొదలనుఁ గాల్చినటుల గాల్చియుండ లేదు. ఓ మహామతీ! దేవ పూజితుడా! హనుమంతుని విషయమున గల నా సందియమును

విస్తరేణ యథా తత్వం కథయామరపూజిత । 26½
రాఘవస్య వచ శ్శృత్వా హేతుయుక్త మృషి స్తదా ॥
హనూమత స్సమక్షం తదిదం వచన మబ్రవీత్ । 27½

సత్యమేత ద్రఘుశ్రేష్ఠ యద్బ్రవీషి హనూమతః ॥ 28
న బలే విద్యతే తుల్యో నగతౌ న మతౌ పరః । 28½

1అథా క్షీణోల్లంకామయమయ ముదన్వంత మతర
న్విశల్యం సౌమిత్రే రయముపనినా యోషధిగిరిం ।
ఇతి స్మారం స్మారం త్వదరినగరీభి త్తిలిఖితం
హనూమంతం దంతై ర్దశతి కుపితో రాక్షసగణః ॥ 30

2అమోఘశాపై శ్శాపస్తు దత్తోస్య ఋషిభిః పురా ।
న వేత్తా హి బలం యేన బలీసన్నరిమర్దనః ॥ 31

యదా తే స్మార్యతే కీర్తి స్తదా తే వర్ధతే బలం ।
రామావతారే సమయే కార్యార్థమితి రాఘవ ॥
ఏష శాపవశాదేవ న వేద బల మాత్మనః ।
వాలిసుగ్రీవయో ర్వైరం యదా రామ సముత్థితం ॥ 33

1. హనుమద్రామాయణే
2. వాల్మీకి రా. 3౫ స॥



౨౬॥

దీర్ఘము.

శ్రీరాముడు యుక్తి యుక్తముగా నడిగిన మాటలను విని అగస్త్యుడు హనుమంతుని యెదుటనే శ్రీరామునితో నిట్లు చెప్పెను. ౨౭॥

రఘు వంశస్థులలో మేటియగు రామా! నీవుఁ జెప్పిన దంతయు నిజమే. హనుమంతునకు బలము నందు సాటి యగువాడు లేడు. హనుమంతునికి బలము నందును, వేగము నందును, బుద్ధి యందును సాటి యగువాడు లేడు. ౨౮॥

ఓ రామా! నీ శత్రు నగరమున రాచ నగరులో గోడల యందు వ్రాయబడియున్న హనుమంతునిఁజూచి శత్రువులగు రాక్షసులు గుంపుగా కూడి చూచుచు " ఇతడు లంకా నగరమును గాల్చెను. ఇతడు సముద్రమును దాటెను. ఇతడు లక్ష్మణుని విశల్యమను నౌషధ పర్వతమునుఁ దెచ్చి బ్రతికించెను. " అని యిట్లు స్మరించి స్మరించి పండ్లు కొరుకుచున్నారు. ౩౦

అమోఘము లయిన శాపములు గల మహర్షులు తొల్లి హనుమంతుని శపించిరి. ఓ హనుమంతుడా! బలవంతుడ వయ్యు, శత్రు సంహార దక్షుడ వయ్యు, నీవు నీ బలమును స్వయముగా నెఱుంగఁ జాలవు. ౩౧

శ్రీరామావతార సమయమున శ్రీరాముని కార్యార్థమై నీ బలమును, శౌర్యమును ఎప్పుడు ఇతరులు స్మరింప జేయుదురో యప్పుడే నీ బల శౌర్యములు వృద్ధినొంద గలవు. వాలి సుగ్రీవుల వైరము సంభవించినపుడు శాప వశంబుననే యాత్మ బలంబును హనుమంతు డెరుంగ జాలక యుండెను. ౩౩

1అసౌ పురా వ్యాకరణం గ్రహీష్య
న్సూర్యోన్ముఖః పృష్ఠ గమః కపీంద్రః ।
ఉద్యద్గిరే రస్తగిరిం జగామ
గ్రంథం మహాద్ధారయ దప్రమేయః ॥ 34

2చతుర్ముఖః పంచముఖశ్చ షణ్ముఖ
స్సహస్రజిహ్వో ద్విముఖోఽముఖో వా ।
త్రిమూర్తితేజోమయ మాంజనేయం
జ్ఞాతుం సమర్థోస్తి వహి త్రిలోక్యాం ॥ 34½

చింతితార్థప్రదం దేవం శాంతాకారం మహాప్రభుం ॥ 35
సతతం చింతయే చ్చిత్తే హనూమంత మనూపమం ॥ 35½

ఋక్షవానరగోపుచ్ఛా ఇమం మంత్ర ముపాసతే ॥
జాంబవా న్వినతో నీలః పనసో గంధమాదనః ।
సుషేణమైందద్వివిదాః ప్రధానాస్తత్ర వానరాః ॥ 37

హేమరంభావనే స్వర్ణగేహే వై గంధమాదనే ।
3సువర్చలాసమాయుక్తం సర్వదేవమయం హరిం ॥
వానరా సేవకా భూత్వా హనూమంత ముపాసతే ॥ 3½

---

1. వాల్మీకి రా. 3౬ స॥
2. పరాశర సం ౨౪ పటలే ॥
3. దేవీరామాయణే ॥



పూర్వమీ హనుమంతుడు సూర్యుని యొద్ద వ్యాకరణ శాస్త్రము నభ్యసింపగోరి సూర్యుని కెదురై వెన్నంటి విశేష శాస్త్రమును నేర్చుచు మదయ పర్వతము నుండి యస్తమయ పర్వతము వరకుఁ బోవు చుండెను. ౩౪

వాలుగు ముఖములు గల బ్రహ్మయు, ఐదు ముఖములు గల దుర్గుడును, ఆరు ముఖములు గల కుమారస్వామియు, వేయి నాలుకలు గల ఆదిశేషుడును, ద్విముఖుండును, ముఖములు లేనివాడును, మూర్తి త్రయాత్మకుఁడగు నాంజనేయు నెరుంగజాలరు. మూడు లోకములలో నెవ్వరు నెఱుగ జాలరు. ౩౪॥

ఇష్టార్థములఁ నిచ్చువాడును, శాంతమైన యాకారము గలవాడును, మహా ప్రభువును, సాటిలేనివాడగు హనుమంతుని నెల్లప్పుడు స్మరించు చున్నాను. ౩౫॥

జాంబవంతుడు, వినతుడు, నీలుడు, పనసుడు, గంధమాదనుడు, సుషేణుడు మైందుడు, ద్వివిదుడు, మొదలగు ప్రధానులగు వానరులు వెలుగుబంట్లు, గోపుచ్ఛులు, ఈ హనుమన్మంత్రము నుపాసించుచున్నారు. ౩౭

గంధమాదన పర్వతమున బంగారరటి చెట్ల వనములో బంగారపు టింటిలో సువర్చలా దేవితోఁ గూడి సర్వదేవ మయుండై యున్న హనుమంతునికి కింకరులైన వానరులందరు హనుమంతు నుపాసనఁ జేయుచున్నారు. ౩౮॥

1ఛత్రం దధౌ సుషేణోవై చామరే మైంద ద్వావిదౌ ।
మాగధో వేత్ర మాదాయ పురోగాత్ గంధమాదనః ।
వివిధా ద్విదోవాచ శ్లోకావయేత్తు సమంజసం । 40

పవనః పాదుకే గృహ్ణన్ పాదాభ్యాం సన్నిరీక్ష్యతే ।
హిత మాచరతే వృద్ధో జాంబవాన్నీతికోవిదః ।
అన్యే వానరముఖ్యాశ్చ గవాక్షప్రముఖా అపి ।
అనుజగ్ముః కపిశ్రేష్ఠ మతిసంకటగామినం । 42

శైత్రేయ నీల ధ్వజదత్త శాల
మైందాంజనాంశ్చ విజయం భరతం సుషేణం ।
హరీశ వైశ్యాప సుపుష్కర సోమదత్తా
న్నీలం స్మరామి హనుమత్పద నిత్యభక్తాన్ । 43

ఏకోదేవ స్సర్వద శ్శ్రీహనూమా
నేకో మంత్రః శ్రీహనూమ త్ప్రకాశః ।
ఏకో ముక్తి శ్శ్రీహనూమత్సమీప
మేకం కర్మ శ్రీహనూమత్సపర్యా । 44

జలాధీనా కృషి స్సర్వా భక్తాధీనం తు దైవతం ।
సర్వం శ్రీహనుమతోధీన మితి మే నిశ్చితామతిః । 45

---

1. పరాశర సం ౨౭ పటలే ।
2. పరాశర సంహిత ౫ పటలే ।
3. పరాశర సంహిత ౬ పటలే ।



సుషేణుడు హనుమంతునకు ఛత్రమును ధరించుచున్నాడు. మైందుడు ద్వివిదుడను వారలు చామరములను ధరించుచున్నారు. మాగధుడు వెత్రమును బట్టుకొని యుండును. గంధమాదనుడు ముందుదోవ చూచును. ద్వివిదుడు వివిధము లయిన శ్లోకములను స్తుతించు చుండును. ౪౦

పవనుడు పాదుకలను బట్టుకొని హనుమంతుని పాదములను జూచుచుండును వృద్ధుడగు జాంబవంతుడు నీతిమార్గమునే బోధించుచు హనుమంతునకు హితము గరపు చుండును. మిక్కిలిసంకటములయందు బోవు హనుమంతుని గవాక్షుడు మున్నగు వానర ప్రముఖులు అనుగమించు చుందురు. ౪౨ – ౪౩

మైత్రేయుడు, నీలుడు, ధ్వజదత్తుడు, కాలుడు, మైందుడు, అంగదుడు, విజయుడు, భరతుడు, సుషేణుడు, వానరాధిపుడు, కశ్యపుడు, సుపుష్కరుడు, సోమదత్తుడు, నీలుడు మున్నగు హనుమంతుని పాదసేవకులను నిచ్చలు స్మరించు వాడను. ౪౩

హనుమంతు డనువా డొక్కరుడే దేవుడు. హనుమత్ప్రకాశక మగు మంత్ర మొకటియే మంత్రము. హనుమత్సమీప ప్రాప్తియనునది యొక్కటియే మోక్షము. హనుమత్సేవయే కర్మము. ౪౪

లోకమునఁ గృషియంతయు జలాధీనము. దైవము భక్తుల యధీనము. అంతయు శ్రీ హనుమంతుని యధీనము. అని నా నిశ్చయాభిప్రాయము. ౪౫

హనూమా న్కల్పవృక్షో మే హనూమాన్మమ కామధుక్ ।
చింతామణిస్తు హనుమా న్కోవిచారః కుతో భయం ॥ 46

1వాయోః కుమారో బలవాన్పుణ్యగంధరసశ్శుచిః ।
హిరణ్యవర్ణ దీర్ఘాంగో పృథువక్షా కపీశ్వరః ॥
రూపం ధారయతే సేవ్యం తత్తత్కాలే యథోచితం ।
కదాచి దుష్ట్రి మారుహ్య మనోవేగం మహాబలం ॥
పర్యటన్వివిధాన్ లోకా న్సంతోషయతి దేవతాః । 48½

2శ్రీకరాకారదృఙ్మూర్తి ర్మోహితాఖిల మూర్తయే ॥
స్త్రీపుంమయాయ మహతే పరేశాయ నమో నమః । 49½

వాగర్థసృష్టనిధయే మృత్యవే సురవైరిణాం ॥
రామదృక్పద్మరవయే భవిష్యద్బ్రహ్మణే నమః । 50½

3వామే జానుని వామబాహుమపరంజ్ఞానాఖ్యముద్రాన్వితం।
హృద్దేశే కలయన్నుతో మునిగణైరధ్యాత్మతత్త్వేక్షణం ॥

---

1. పరాశర సం ౨౮ పటలే ।
2. ౨౫ పటలే పంచముఖ హనుమన్మాలామంత్రే ।
3. ౩౬ పటలం ౩౨ అక్షర హనుమన్మంత్రధ్యాసం ।



వాయెడ హనుమంతుడు కల్పకము వంటివాడు. హనుమంతుడు వా కోర్కెల నీడేర్చువాడు. హనుమంతుడు వాపాలిటి చింతామణి. ఇఁక వాకుఁ భయమేల? విచారమేల? ౪౬

వాయునందనుడగు హనుమంతుడు మిక్కిలి బలము గలవాడు. పుణ్య గంధ రసములు గలవాడు, శుచియైన వాడు, వానర రాజగు హనుమంతుడు, బంగారునుఁ బోలిన మేనికాంతి గలవాడై దీర్ఘాంగుడై యున్నవాడు. ఒకప్పుడు ఒంటె నెక్కి యాయా సమయమునకు తగిన సేవ్యమగు రూపమును ధరించి మనోవేగ మహాబలములు గలవాడై సమస్తము లయిన లోకముల యందుఁ దిరుగుచు దేవతలను సంతోషపరచుచున్నాడు. ౪౭॥

సంపత్కర మయిన యాకారము చేతను, దృష్టి చేతను, సమస్త లోకములను మోహింపజేసిన వాడును, స్త్రీపుంస్వరూపుడును, మహత్స్వరూపుఁడును, పరాత్పరుడయిన హనుమంతునకు నమస్కారము. ౪౯॥

వాగర్థములకు నిధియైన వాడును, రాక్షసులకు మృత్యుస్వరూపుడును, శ్రీరామచంద్రుని నేత్రములను పద్మములకు సూర్యునివంటి వాడును, కాబోవు బ్రహ్మయైన హనుమంతునకు నమస్కారము. ౫౦॥

ఎడమ తొడయందు ఎడమ చేయియు, మరియొక చేతియందు జ్ఞానముద్రను ధరించి యా హస్తమును హృదయమునందు ధరించుచున్నవాడును, ముని గణంబులచే సన్నుతింపబడిన వాడును, ఆత్మతత్వమునుఁ జూచుచున్నవాడును, మణిమయమగు కదళీవనమునఁ కూర్చొని

ఆసీనః కదలీవనే మణిమయే బాలార్కకోటిప్రభః
ధ్యాయన్బ్రహ్మ పరంకరోతుమనసాశుద్ధింహనూమాన్మమ ॥

1 ఉద్యదాదిత్యసంకాశ ముదారభుజవిక్రమం ।
కందర్పకోటి లావణ్యం సర్వవిద్యావిశారదం ।
శ్రీరామ హృదయానందం భక్తకల్ప మహీరుహం ॥
అభయం వరదం దోర్భ్యాం కలయే మారుతాత్మజం ॥ 53½

హనూమా నంజనాసూను ర్వాయుపుత్రో మహాబలః 54
రామేష్టః ఫల్గునసఖః పింగాఽక్షోఽమిత విక్రమః
ఉదధిక్రమణశ్చైవ సీతాశోక వినాశనః॥ 55
లక్ష్మణప్రాణదాతా చ దశగ్రీవస్య దర్పహా ।
ఏవం ద్వాదశ నామాని కపీంద్రస్య మహాత్మనః ॥ 56
స్వాపకాలే ప్రబోధే చ యాత్రాకాలేచ యః పఠేత్ ।
తస్య సర్వభయం నాస్తి రణేచ విజయీ భవేత్ ॥ 57
రాజద్వారే గహ్వరే చ భయం నాస్తి కదాచన ॥ 57½

ఉల్లంఘ్య సింధో స్సలిలం సలీలం
యశ్శోకవహ్నిం జనకాత్మజాయాః
ఆదాయ తేనైవ దదాహ లంకాం
నమామి తం ప్రాంజలి రాంజనేయం ॥ 58½

1) ఆనంద రామనోహర కాండే ౧౩ సర్గే హనుమ
ద్వాదశనామ స్తోత్రం ॥



కోటి బాలసూర్యుల వంటి కాంతి గలవాడును, పరబ్రహ్మను ధ్యానము చేయుచున్నవాడు నగు హనుమంతుడు నామనంబు శుద్ధంబుఁ జేయు గాక. ౫౧॥

ఉదయించు చున్న సూర్యునివలె వెలుంగుచున్న వాడును, ఉదార భుజ పరాక్రమ సంపన్నుడును, కోటి మన్మథ లావణ్యము గలవాడును, సమస్త విద్యా విశారదుండును. శ్రీరాముని హృదయమున కానంద మొదవఁ జేయుచున్నవాడును, భక్తులకు కల్పవృక్ష మయిన వాడును, రెండు చేతుల యందు అభయ వరద ముద్రలను ధరించుచున్న వాయు నందనుని హృదయమున ధ్యానము సేయుచున్న వాడను. ౫౩॥

1) హనుమంతుడు 2) అంజనా సూనుడు. 3) వాయుపుత్రుడు. 4) మహాబలుడు, 5) రామేష్టుడు, 6) ఫల్గున సఖుడు. 7) పింగాక్షుడు. 8) అమిత విక్రముడు; 9) ఉదధిక్రమణము చేసినవాడు, 10) సీతకు భయంబును పోగొట్టిన వాడు, 11) లక్ష్మణుని ప్రాణంబుల విచ్చినవాడు, 12) దశగ్రీవుని గర్వమునుఁ బోనడంచిన వాడు. ఆను నీ హనుమద్వాదశ నామములు నిద్రాసమయము నందును, ప్రబోధసమయముసందును ప్రయాణ సమయము నందును, ఎవ్వడు చదువుచున్నాడో యతనికి సమస్తంబు వలని భయంబులేదు. విజయమునుఁ బడయ గలడు. రాజద్వారము నందును, గహ్వరమునందు, నాతనికి భయముకలుగదు. ౫౪॥

సముద్రమును దాటి యా సముద్ర జలంబు నవలీల విలాసము మెయిగ్రహించి, జనకజయగు సీతయొక్క దుఃఖాగ్ని నా జలంబున జల్లార్చి యాయగ్నినే గ్రహించి యద్దానిచే లంకనంతయు నెవ్వడు కాల్చివేసెనో యా హనుమంతుని చేతులు జోడించుకొని ప్రార్థించు చున్నాడను. ౫౫॥

ఇతి శ్రీ రామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
ఏకాదశస్సర్గః

## శ్రీ మ దా ం జ నే య ప్ర భా వ ః
## — నానా రామాయణ సార సంగ్రహః —

ఏకదా వానరా స్సర్వే సాకేతోద్యానమంటపే
సంగతా స్సన్తురుం రామం మత్వా తద్బోధనామృతం 1

పీత్వాచ వానరా స్తస్య భుక్తశేష ప్రలబ్ధయే
న జానంత ఉపాయం తం మారుతిం శరణం గతాః 2

తధేతి స ప్రతిజ్ఞాయ రామజన్మోత్సవే జనాః
ఏకాదశ్యాం చైత్రశుద్ధే చోపోష్య ద్వాదశీ దినే 3
ఋష్యశిష్యజనై స్సార్ధం ఋషిసంఘైశ్చ రాఘవః ।
పార్వణం కుర్వతి కపీన్ప్రస్థాప్యోద్యానసద్మనం ॥ 4
హనూమా న్రాఘవం భక్త్యా చోపచారాన్ సమాచరన్ ।
ఆహూతోపి న భోక్ష్యేతి చోక్త్వా రామేణ చోదితః ॥ 5
అంతతో ఆంజనేయస్తు భాజనం రామపార్శ్వతః ।
విస్తీర్య భక్ష్యభోజ్యాది పరివేష మకారయన్ ॥ 6
వానరప్రీతిసం భోక్ష్యే పుష్కలాన్నం ప్రదీయతాం ।
యూయం సర్వే ప్రభుంజంత్విత్యుక్త్వా తత్రైవ సంస్థితః ॥ 7
ఉత్తరాపోశనాంతేతు రామభుక్తావశేషితం ।
స్వీయపాత్రే నువిస్తీర్ణే మేళయిత్వా చ వాయుజః ॥ 8



శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
పదునొకండవ సర్గము సమాప్తము.

## శ్రీ మ దా ం జ నే య ప్ర భా వ ము
## — నానా రామాయణ సార సంగ్రహము —

ఒకానొకప్పుడు సాకేతోద్యాన మంటపమున వానరులందరును చేరి శ్రీరామచంద్ర సద్గురుని బోధనామృత మాసిగించిరి. గావున 1

శ్రీరామచంద్రుని భుక్తశేషమును ప్రాశనము చేయ విశ్వసించి దాని కుపాయము లోచక శ్రీమదాంజనేయునకు శరణు సొందిరి. 2

హనుమంతుడును వారి నాదరించి చైత్ర శుక్ల ద్వాదశియందు మహర్షి సంఘ ఋష్యశిష్య జనములతో పార్వణ మూపరింప బూనినవాం క్తి కాంజనేయ మూర్తి రాక తుదకు శ్రీరామ ప్రేరణచే వచ్చి అంతకు ముందే కపులను తద్యానవనమున కవిపి చోటుచూపక శ్రీరామ పార్శ్వ మునసే కూరుచుండెను. 3, 4, 5

పెద్ద విస్తరిని వేసుకొని నేను వానరు లందరి తృప్తికై భుజించెదను. పుష్కలముగా వడ్డింపుడనుచు, విశేషముగా వడ్డించుకొని మీరందరు భుజింపుడని చెప్పి తాను భుజింప దయ్యెను. 6, 7

అంద రుత్తరాపోశనము గావించిన పిమ్మట బంగారు పళ్ళెరము లోని శ్రీరామ భుక్తశేషము నంతయును తన విస్తరిలో కుమ్మరించు కొని దానిలో మేళవించి చని, 8

హరీ నాహూయ చ వనే ప్రసాదప్రాపణాయ సః ।
అగస్త్యామలకాఽభిఖ్య మిశ్రవృక్షం సమారుహన్ ॥ 9
ఏకైకాగస్త్యపత్రేణ ఫలే నామలకేన చ ।
భోజ్యావశేషం రామస్య కించిత్కించిద్విభజ్య సః ॥ 10

శ్రీరామ రామ రామేతి సంస్మరన్ ప్రదదౌ కపిః ।
శ్రీరామభుక్తశేషాఖ్య మమృతం జ్ఞానమోక్షదం ॥ 11

స్వయం భుక్త్వా చాంజనేయో వానరైః పరివేష్టితః ।
శ్రీరామ రామ రామేతి గాయన్ నృత్య మకార త్ ॥ 12

తదానందస్థితిం దృష్ట్వా దేవా బ్రహ్మర్షిసత్తమాః ।
తుష్టువు ర్వానరాన్ రామ స్వరూపజ్ఞానవిగ్రహాన్ ॥ 13

తచ్చ కోలాహలం శ్రుత్వా రామో బంధుజనైస్సహ ।
తత్రాగత్య చ జ్ఞాత్వా స వృత్తం తేషాం వరం దదౌ । 14

యుష్మద్భక్తి ఖ్యాపనార్థం త్రిలోకేస్మి న్నితః పరం
ద్వాదశ్యాం పార్వణేఽగస్త్యపర్ణా మలక సంయుతం 15
భోజయంతి ప్రభుంజంతి తేషాం జ్ఞానం దదామ్యహం
మద్భుక్తశేషం ద్వాదశ్యాం తయో స్తిష్ఠతి శాశ్వతం 16

మత్సాయుజ్య మవాప్నోతి మద్భక్త్యా తత్ ప్రభుంజకః
ఇత్యుక్తా రామచంద్రేణ తదారభ్య చ తద్వ్రతం 17



వనమందు వానరులను పిలిచి అందొక జమ్మిచెట్టుతో కలిపి ఫలించియున్న ఉశిరిక చెట్టు నారోహించి ఒక్కొక్క జమ్మియాకును ఉశిరిక ఫలమును శ్రీరామ భుక్తశేషమును కలిపి. 9 - 10

కొంచెము కొంచెముగ శ్రీరామ రామ రామ యని ఉచ్చరించుచు వానరుల కందరికిని పంచిపెట్టి తానును విజ్ఞాన మోక్షప్రదమగు నా శ్రీరామోచ్ఛిష్టమును భుజించెను. 11

అటుల నా ప్రసాదమును భుజించి హనుమంతుని నా వానరులందరును వినకులై రామనామమును గానము చేయుచు నృత్యకాలక్షేపము చేయుచుండిరి. 12

అట్టి రామతత్వ విజ్ఞాన స్వరూపమున తన్మయులైయున్న వానరులను జూచి దేవతలుస్తోత్రములను చేయుచుండిరి. ఆధ్వని పట్టణమునకు వినవడెను. 13

అట్టి కోలాహలమును విని సర్వర్షి బంధు పరివార సహితుడై సీతాదేవితో శ్రీరామచంద్రు డచటికి వచ్చి చూచి యానందించి వరమొసగెను. 14

మీ భక్తిభావము శాశ్వతముగ నుండుటకై ఇకమీద యేమానవుడు ద్వాదశీపార్వణమందు జమ్మియాకును ఉశిరిక ఫలమును భుజించునో వారికి జ్ఞానసిద్ధి కలుగును గాక, ఆ రెండు వస్తువు లందును నా భుక్తశేష మెప్పటికిని ఉండును. గావుతమని యును తుద కాభోక్త సాయుజ్యమొందుననియెను. 15 - 16

ఆవిధమున శ్రీరామచంద్రు డనుగ్రహించుట వలన నదిమొదలు

ద్వాదశ్యాం పార్వణేఽగస్త్యశాకం ధాత్రీఫలాశనం
ప్రకుర్వంతి జనా రామభక్తిజ్ఞాన ప్రవృద్ధయే । 18

అగస్త్యః

అథాన్యత్సంప్రవక్ష్యామి కల్పాంతర కథాం శుభాం ।
కశ్చి త్కృష్ణావతారే తు పార్థః శ్రీకృష్ణమబ్రవీత్ । 19

కీదృశో రామచంద్రాఖ్య స్తస్య శస్త్రబలం కియాన్ ।
కిమర్థం సేతుబంధం స పాషాణైః కృతవాన్ప్రభుః । 20

స్వీయబాణసమూహేన కిమర్థం నకృతం వద ।
కృష్ణః । వానరా బహవస్సంతి మేరుమందర సన్నిభాః । 21

బాణసేతుం చూర్ణయేయురితి నిశ్చిత్య చాత్మవాన్ ।
ప్లావయిత్వా జలే శైలాన్ సేతుబంధః కృత స్తథా । 22

అర్జునః । తాదృశా వానరా లోకే సాంప్రతం సంతి వా నవా?
కృష్ణః । రామేణ యాతా వైకుంఠం కపయ స్సహ సంగతాః ।
ఏక ఏవాతివృద్ధోద్య స్థితవా న్గంధమాదనే ।
అర్జునః । ఆనయధ్వం తమద్యైవ బాణై స్సేతు మహం ప్రభో



శ్రీరామ భక్తు లందరును ప్రపంచమున ద్వాదశి పార్వణమందు జమ్మి ఆకును. ఉశిరిక ఫలమును రామభక్తి జ్ఞానాభివృద్ధి కొరకై వేటికిని భుజించుచున్నారు. 17 - 18

అగస్త్యుడు చెప్పుచున్నాడు.

ఓ శ్రీరామ చంద్రా! ఇట్టి శ్రీమదాంజనేయుని మాహాత్మ్యమును గూర్చి కల్పాంతరకథనొకటి చెప్పుచున్నాను వినుము. ఒక కల్పమందు కృష్ణావతార కాలమున శ్రీకృష్ణుని గూర్చి అర్జునుడిట్లు ప్రశ్నించెను. 19

అస్త్రశస్త్ర విద్యలలో శ్రీరామచంద్రు డధికుడని వింటను. అటు లయిన యాతడు సాగరముపై పాషాణములచేత సేతువును నిర్మించ నేల ? 20

తన యక్షయ తూణీర బాణములచే సేతువు నేల బంధింపలేక పోయెను. అతడు విష్ణ్వంశ సంభూతు డందురుగదా యన శ్రీకృష్ణదేవు డిట్లనెను. 21

అర్జునా! శ్రీరామచంద్రుని సన్నిధిని మేరు, మందర, సదృశు లయిన వానరులు గలరు. వారు బాణములచే సేతువు నిర్మించిన చూర్ణము గావింతురని తన మాహాత్మ్యముచే నీళ్ళపై శైలములు తేలునట్లు గావించి కొండలచే నా సేతువును కట్టెననెను. 22

ఆ మాట నలక్ష్యము చేసి మరల నర్జునుడు బావా! అట్టివానరు లిప్పుడు లోకమందెచ్చటయిన కలరా! యన శ్రీకృష్ణుడు అర్జునా! ఆ వానరు లందరును శ్రీరామునితో వైకుంఠమున కేగిరి. కాని వారిలో చాల వృద్ధవానర మొకటి మాత్రము గంధమాదనమున కలదన నర్జును డాతని ఎటులయినా నీ సాగర తీరమునకు రప్పింపుడు. నేను సాగర

సాగరే కల్పయిష్యామి భగ్నం కుర్యాత్స వానరః ।
ఇత్యుక్త్వా బాణసంఘాతై స్సేతుం నిర్మితవాన్ తదా ॥ 25

వాసుదేవాజ్ఞయా సేతుం చూర్ణం కృత్వా గతః కపిః ।
ప్రేషితం పాండవం దృష్ట్వా కృపయా భక్తవత్సలః ॥ 26

కృష్ణోఽపి కపిమాహాత్మ్యం పార్థాయ ఖ్యాపనాయ చ ।
గరుడస్య హి గర్వం చ పరిహర్తుం సతీయుతః ॥ 27

స్మృత్వా తార్క్ష్యం సమానాయ్య స్తువన్ తద్బలపౌరుషాన్ ।
ఉవాచ హనుమంతం త్వమానయస్వ మమాంతికం ॥ 28

గంధమాదనశైలేతు గత్వా తత్సన్నిధిం జనాత్ ।
సత్యభామాయుతః కృష్ణ స్త్వామాజ్ఞాపితవాన్ ప్రభుః ॥ 29
ఇత్యుక్త్వా తం సమానీయు దర్శయస్వ మహాబల
తథేతి సతు గర్వేణ గత్వా ప్రోవాచ మారుతిం ॥ 30

రామధ్యానపరం పోఽపి శ్రుత్వా దృష్ట్వా చ తం రుషా ।
ఉవాచ రేక స్త్వ మహం శ్రీరామస్యైవ సేవకః ॥ 31
కోఽసౌ కృష్ణ స్సతీయుక్తో మా మాజ్ఞాపయితుం పరః ।
శీఘ్రం గచ్ఛేతి తచ్ఛ్రుత్వా కృష్ణవృత్తం ఖగోఽబ్రవీత్ ॥ 32



ముపై బాణములతో సేతువు నిర్మించెదను. అతడది చూర్ణము చేయుగాక యని బాణములతో సేతువును కట్టెను. 23 - 24 - 25

అంత శ్రీకృష్ణు డాంజనేయుని స్మరింప వచ్చి శ్రీకృష్ణాజ్ఞచే నా సేతువు నాంజనేయుడు చూర్ణము గావించెను. అది చూచి అర్జునుడు సిగ్గువడి తలవంచుకొనుట జూచి భక్తవత్సలుడు గావున 26

శ్రీకృష్ణు డర్జునునకు ఆంజనేయ పరాక్రమమును, శ్రీరామ మాహాత్మ్యమును చెప్పి ఆతని రప్పించి అర్జునుని గర్వమును నాకంటె వీరుడు లేడని గర్వించుచున్న గరుడుని గర్వము మాపతలంచి సత్యభామా సమేతుడై. 27

గరుత్మంతుని స్మరింప నాతడచ్చటికి వచ్చెను. శ్రీకృష్ణుడాతని బలపరాక్రమములను వేయిరెట్లుగా పొగడి నీవు శీఘ్రముగ గంధమాదనమున కెగి. 28

ఈ యర్జును డాతని చూడగోరు చున్నాడు. సత్యభామా సమేతుడై నిన్ను సాగర తీరమునకు చేరరమ్మని పిలుచుకొని రమ్ము. నా బలమున కిది గొప్పకాదని గర్వముచే గరుత్మంతు డచటికిచని శ్రీకృష్ణుని ఆనతిని మారుతికి చెప్పెను. 29 - 30

తన్మయుడై శ్రీరామ ధ్యానము చేయుచున్న హనుమంతు డాతని పదేపదే వాక్యముల విని కోపముతో ఓరీ! నీవెవడవు? నేను పాఱెత్ శ్రీరామ సేవకుడను. సత్యభామా యుతుడయి నన్ను రమ్మనుట కా కృష్ణుడెవడు? నన్నాజ్ఞాపించుట కాతని కేమధికార మున్నది? నీవు వెళ్ళు మన శ్రీకృష్ణ మాహాత్మ్యము కొంత గరుత్మంతుడు చెప్పెను. 31 - 2

తచ్ఛృత్వా రోషతామ్రాక్షః కపోలే తు ఛపేటికాం ।
కృతః ఖగోఽపి కృష్ణస్య సమీపే సర్వ మబ్రవీత్ ॥ 33

పార్థస్తు చకితః కృష్ణ మాహ తం తు సమానయ ।
నమస్తేతి వచశ్శ్రుత్వా గతగర్వం ఖగాధిపం ॥ 34

నిరీక్ష్య త్వం పునస్తత్ర గంతవ్యమితి సోఽబ్రవీత్ ।
నాహం గచ్ఛామి భో నాథ సతు మాం మారయిష్యతి ॥ 35

తం సమాధాయ కృష్ణోఽపి సీతాలక్ష్మణసంయుతః ।
శ్రీరామ స్త్వామాహ్వాయ లీత్యేవం రామం స్మరన్ వద ॥ 36

ఆయోగ్య త్యాంజనేయ స్త్వాం కపిః సంపూజయిష్యతి ।
గతస్తార్క్ష్యో కపిం రామం స్మరన్ దూరే స్థితోఽబ్రవీత్ ॥ 37
భో కపే మాం క్షమధ్వం త్వాం సీతాలక్ష్మణ సంయుతః ।
త్వామాహ్వాయతి శ్రీరామః శీఘ్ర మాగచ్ఛయామి తం ॥ 38

ఇత్యుక్తవంతం దూరస్థం తార్క్ష్యం నత్వా ప్రపూజ్య తం ।
స్వీయస్కంధే సమారోప్య తేన సాకం గతస్తదా ॥ 39

ఏతస్మిన్నంతరే కృష్ణః బలభద్రం ప్రబోధ్య చ ।
తం లక్ష్మణం విధాయాథ సీతాం కృత్వా తు రుక్మిణీం ॥ 40
స్వయం శ్రీరామచంద్రస్సన్ స్థితవాన్ పార్థసన్నిధౌ ।
పార్థోఽపి దృష్ట్వా శ్రీరామం సీతాలక్ష్మణసంయుతం ॥ 41



అది విని యాంజనేయు డాగరుత్మంతుని చెంప వగులగొట్ట నా
దెబ్బతో కృష్ణుని పాదములపై బడి సర్వమును దీనతతో చెప్పెను. 33

అది విని యర్జునుడు శ్రీకృష్ణునితో ఎటులయినను అతని నిచ్చ
టికి రావింపుడనికోర గతగర్వు డయిన ఖగేంద్రునికరుణతో చూచి. 34

నీవు తప్పక మరల నచ్చటికి పోవలయునన గరుత్మంతు డాతడు
మరల నచ్చటికి వెళ్ళిన నన్ను సంహరించును అనెను. 35

వాసుదేవు డా గరుత్మంతుని కరుణతో బుజ్జగించి నాతనితో నీవ
చ్చటి కేగి వాసుదేవుడు అచ్చట గలడు కాని నిన్నాహ్వానించినది శ్రీ
సీతా సహితు డయిన శ్రీరామచంద్రమూర్తి యని రామనామ స్మర
ణము చేయుచు నా హనుమంతుని పిలువుము. 36

అది విని యాంజనేయుడు నిన్ను పూజించి తప్పక నిచ్చటికి
రాగలడన విధిలేక ఒప్పుకొని గరుత్మంతుడు శ్రీరామస్మరణ చేయుచు
దూరముగా నుండి సీతా సహితుడై శ్రీరామచంద్రమూర్తి మిమ్ము
రమ్మనుచున్నాడు. రండు. నేను ముందుగా వెళ్ళుచున్నానన. 37 - 38

ఆంజనేయు డా గరుత్మంతునికి నమస్కరించి పూజించి తన
రుజములపై నాతని నెక్కించుకొని కృష్ణార్జునుల సన్నిధి కేగు
చుండెను. 39

ఈలోగా వాసుదేవుడు బలభద్రుని రావించి లక్ష్మణుని గావించి
(సత్యభామరు సీతారూపము తెలియనందున) రుక్మిణీదేవిని రావించి
సీతను జేసి తాను శ్రీరామచంద్రుడై అర్జునుని సమీపమున సీతాలక్ష్మణ
సహితుడయి కూర్చుండ నర్జునుడా శ్రీరాముని దర్శించి వేయి విధ

సహస్రశః పూజయిత్వా కృతార్థోహమితి స్థితః ।

నారదో ద్వారకాం గత్వా సత్యభామాం ప్రబోధ్య చ । 42
గర్వం నిర్వాప్య తస్యైశ రామసన్నిధి మాగతః ।
వాహయిత్వా చ గరుడం చాగతో హనుమాన్ తదా ॥ 43

రామం దృష్ట్వా ససీతంతు లక్ష్మణం స ప్రణమ్య చ
ఉవాచ ద్వాపరే రామదర్శనం తవ దుర్లభం ॥ 44
కథం మమ సుసంప్రాప్త మిత్యుక్తే సత్య మబ్రవీత్ ।
అహమేవ హి శ్రీకృష్ణః బలభద్రస్తు లక్ష్మణః ॥ 45
సీతైవ రుక్మిణీ జాతా వసామోత్రైవ ద్వారకే ।
అద్య మాం దర్శయస్వేతి కృష్ణరూపం ప్రదర్శయన్ ॥ 46
పున శ్శ్రీరామ రూపోసౌ భూత్వా కృష్ణత్వ మాప్తవాన్
తయో ర్భేదం విహాయాథ స్తుత్వా కృష్ణం సచాబ్రవీత్ ।

కిన్నిమిత్తం సమానీతో మాం బ్రూహి రఘునందన ।
ఇత్యుక్తే సకలం వృత్త ముక్త్వా సేతుం ప్రదర్శయత్ ॥ 48

అర్జునం పశ్య ఇత్యుక్త్వా భావియుద్ధే ర్జునస్య వై ।
రథే కపిధ్వజం దాతుం సంభావ్యాహ ప్రహస్య తౌ ॥ 49

కృష్ణః ॥ పతిజ్ఞాపూర్వకం కర్మ కర్తవ్యం యువయోః పునః ।
ఇత్యుక్తే ప్రాహ కౌంతేయో సేతుభంగే పునస్త్వహం ॥ 50



మిల కానియాడి పూజించి కృతార్థుడ నైతినవి ధ్యానించు చుండెను.
40 - 41 - 42

ఈలోగా నారదుడు ద్వారక కేగి సత్యభామా గర్వపరిహారము గావించి శ్రీరామ సన్నిధి చేరెను. పిమ్మట తన ధుజములపై గరుత్మంతుని నెక్కించుకొని హనుమంతుడు శ్రీరామార్జున సన్నిధికి సాగర తీరము చేరెను. 43

అంత నా హనుమంతుడు సీతారామ లక్ష్మణుల పూజించి ఇది ద్వాపర యుగము కదా! నాకీ కాలమున మీదర్శన మెటుల లభించెనన ఓ మారుతీ! నేనే ఈయుగమున వాసుదేవుడను. ఈ లక్ష్మణుడే బలరాముడు. జానకియే రుక్మిణీదేవి. కొంతకాల మిచ్చట నుండి మరల రాముడ నయ్యెదను. నా కృష్ణరూపమును జూడుమని బలరామ రుక్మిణీ దేవి సమేతముగా తన కృష్ణరూపమును జూపి మరల మరల ననేక పర్యాయము లటుల రెండు రూపములను చూపెను. అంత నాంజనేయుడు రామకృష్ణుల కభేదమని తెలుసుకొని స్తుతించి. 44, 45, 46 47

నన్నేనిమిత్తమునకు నిచ్చటికి రావించితిరన శ్రీరామచంద్రుడాతనికి జరిగిన దంతయును తెలిసి సేతువును చూపుచు నిటులనెను. 48

ఓ అర్జును చూడుమని హనుమంతునితో చెప్పుచు రాబోవు కురుపాండవ సంగ్రామమందర్జునుని రథమందా హనుమంతుని ధ్వజముగా నుండునటుల చేయనెంచి స్మిత పూర్వకముగా అంజనేయార్జుములతో నిటులనియెను. 49

అర్జు నాంజనేయు లారా! మీరుభయులును నేను చెప్పినట్లు చేయుడు. మరల నర్జునుడు బాణములతో సేతువు కట్టును. నీవు భగ్నము

గాండీవసహితో హ్యగ్నిం ప్రవేక్ష్యామీతి మారుతిం ।
శ్రీకృష్ణస్త్వాహ త్వం యుద్ధే పతాకో భవ నిర్జితే । 51

తథే త్యుక్తే సతు పున స్సేతుం పార్థోకృత శ్శరైః ।
సేతో ధస్థా న్మత్స్యరూపం ధృత్వా కృష్ణః స్థిత స్తతః । 52

అత స్తం వాయుజో భగ్నం కర్తుం శక్తో బభూవ న ।
తేన పార్థ ధ్వజే యుద్ధే తిష్ఠామీతి గతో హరిః । 53

కురుయుద్ధేఽర్జునస్య విషాదే దేవకీసుతః ।
గీతోపదేశవేళాయా మర్జునో పార్థసారథిం । 54
పర్యాయేణ స్వసందేహాన్ వీప్సారూపేణ పృష్టవాన్
తం ధ్వజస్థో ప్యాంజనేయ శ్శ్రుత్వా రామాత్తజ్ఞానవాన్ 55
అర్జునం భర్త్సయామాస శ్రోతు ర్మాంద్యనివృత్తయే ।
తచ్ఛ్రుత్వా ప్రాహ భగవా న్హనూమంతం గురు స్త్వహం । 56
శిష్యోఽపి పృచ్ఛతే వచ్మి మధ్యే త్వం భాషసే కథం ।
అతః పిశాచరూపం తే ప్రాప్నుయా ద్యుద్ధపూరణే । 57

గతం న శోచ్యం కర్తవ్యా స్మృతిః పూర్వోపకారిణే ।
గచ్ఛ న్నభక్షయే ద్ధ్వాన్తం స్మితపూర్వం న భాషయేత్ । 58



[illegible] అట్లు చేయలేవిచో మీకు దండన మేమన అదివిని యర్జు
[illegible] చేకట్టబోయెడి పేతువాతడు భగ్నము చేసిన గాండీవముతో నేనగ్ని
[illegible] చేపెదనన వాసుదేవుడు మారుతితో నీవాసేతువును భగ్నము
[illegible] యుద్ధరంగ మందాతని రథమునకు నీవు పతాకము
[illegible]. 50 - 51

దానికి మారుతి సమ్మతింప శ్రీకృష్ణాజ్ఞాప్రకార మర్జునుడు
[illegible] నిర్మింప వాసుదేవుడు మత్స్యరూపమున వాసేతువు క్రింద దూరి
[illegible]. 52

అటుపిమ్మట వాంజనేయు డాసేతువును భగ్నము చేయలేక
[illegible]దేవునితో మీరెప్పుడు తలచిన నప్పు డర్జునుని రథమందు నేమందు
[illegible] వాసుదేవునకు మ్రొక్కి తన నిజవాస మేగెను. 53

పిమ్మట కురుపాండవ యుద్ధమం దర్జునునకు వాసుదేవుడు రథ
[illegible] గీత నుపదేశింప అర్జును డడిగినదే యడుగుటను జూచి
[illegible]వాంజనేయ మూర్తి తానిదివరకు శ్రీరామచంద్రునివద్ద జ్ఞానోపదేశ
[illegible]వాడు గనుక భగవంతునకు శ్రమకలుగునని అర్జునుడు మంద
[illegible] ఇటులడుగుట శ్రోతృమాంద్య మనెను. అది విని వాసుదేవుడాంజ
[illegible]నితో నేను గురుడను, ఆతడు శిష్యుడు. నీవు మధ్యన ప్రసంగిం
[illegible] పిశాచ లక్షణము. కావున నీవీ యుద్ధానంతరమందు పిశాచ మగు
[illegible] శపించెను. ఆ పిశాచ లక్షణము లేవందువా వినుము.
54 55 56 57

గతించిన దానికి వగచుట పూర్వోపకారిని మరచుట నడుచుచు
[illegible]చుట, దవ్వుమాట పెనవేసి మాట్లాడుట, ఇద్దరొక విషయము

ద్వయో స్తృతీయో నభవే త్పిశాచో భవతి స్సతు ।
తచ్ఛ్రుత్వా వాయుజః కృష్ణం యయాచే శాపమోచనం ॥ 59

కృష్ణః ॥ మదుక్తగీతావ్యాఖ్యానం కురుపైశాచభాషయా ।
త్వం యథా వేత్సి తత్తత్వం నైవ జానాతి చేతరః ॥ 60
భాష్యం కృత్వా పునః స్వీయ రూపేణాగత్య మారుతే ।
మదీయ గీతావ్యాఖ్యాన ముపదేశం కురుష్వభోః ॥ 61

పున శ్శ్రీరామరూపేణ చావతారం కరో మ్యహం ।
తదా మన్మంత్రమాహాత్మ్యా త్సర్వజ్ఞో భవ మారుతే 62

ఇత్యుక్త స్సతు పైశాచరూపో భూత్వాచ వాయుజః ।
గీతాభాష్యం తు పైశాచే కృత్వా స్వీయస్వరూపతః ॥ 63

చతుర్వింశే తు త్రేతాయాం శ్రీరామస్య సమాగమం ।
కృత్వా మంత్రమ వాప్యాథ సర్వజ్ఞో మారుతాత్మజః ।
అద్యాప్యాస్తేఽ పరే కల్పే బ్రహ్మాభవతి రాఘవ ॥ 65



సంభాషించుచుండ తాను వారి మధ్యయందు పాల్గొనుట. ఇనియే పిశాచ
లక్షణములన విని యాంజనేయు డాశ్రీకృష్ణుని శరణు వేడి నాకు శాప
విమోచన మనుగ్రహింపుడని యాచించెను. 58_59

దాన వాసుదేవుడు హనుమంతు ననుగ్రహించి నీకు తెలిసినంత
మేరాంత మితరు లెవ్వరికినీ తెలియదు. కావున నీగీతలకు నీపైశాచిక
భాషతో భాష్యము వ్రాసి, స్వీయరూపమును ధరించి వాటిని తదర్హులకు
ఉపదేశింపుము. 60 - 61

నేను మరల శ్రీరామావతార మెత్తెదను. అప్పుడు నామంత్రము
నాచే నుపదేశింపబడి సర్వజ్ఞుడవయి జీవన్ముక్తుడ వగుదువు. 62

అని చెప్ప నాంజనేయు డాయుద్ధానంతర మందు పైశాచాంజ
నేయావతారమెత్తి గీతాభాష్యమును పైశాచ భాషలో రచించి స్వీయరూ
పమును ధరించి 63

మరల 24వ త్రేతాయుగమందు శ్రీరామచంద్రు నాశ్రయించి
తన్మంత్రోప దేశమున సర్వజ్ఞుడై విప్పటికిని గంధమాదనమున నుండెను.
అతడు జీవన్ముక్తుడు. రాబోవు కల్పమందాతడుసృష్టికర్తయగు బ్రహ్మ
దేవుడగును యని శ్రీరామునకు అగస్త్య మహర్షి చెప్పెను. 64 - 65

## ద్వాదశస్సర్గః

1ఏత చ్ఛృత్వాతు నిఖిలం రాఘవోఽగస్త్య మబ్రవీత్ ।
య ఏష ఋక్షజా నామ వాలిసుగ్రీవయోః పితా ॥ 1
జననీ కాచ భగవన్న త్వయా పరికీర్తితా । 1½

సంపృష్టో రాఘవేణైవ మగస్త్యో వాక్య మబ్రవీత్ ॥ 2

బ్రహ్మబాష్పా ద్వృక్షరజా స్సంజాతో వానరో భువి ।
స కదాచి న్మహారణ్యే సరసి స్నానమాత్రతః ॥ 3
స్త్రీభూత్వేంద్రా ద్వాలినంచ సూర్యా త్సుగ్రీవమేవ చ ।
జనయామాస వ్యుష్టాయాం నిశాయాం పురుషో భవత్ ॥ 4

ఏవ ముత్పాదితౌ వీరౌ వానరేంద్రౌ మహాబలౌ । 4½

దత్వాతు కాంచనం మాలాం వానరేంద్రస్య వాలినః ॥ 5
అక్షయ్యాం గుణసంపూర్ణాం శక్రస్తు త్రిదివం యయౌ । 5½

సూర్యోపి స్వసుతస్యైనం నియుక్త్య పవనాత్మజం ॥ 6
కృత్యేషు వ్యవసాయేషు జగామ సవితామ్బరం । 6½

---

1. వాల్మీకి రా॥ 37 సర్గానంతరాధిక పాఠే । సర్గసారః

## పంద్రెండవ సర్గము

ఈ వృత్తాంతము నంతయు విని శ్రీరాము డగస్త్య మునీంద్రు నితో నిట్టులనియె. ఋక్ష రజసు డనువాడు వాలి సుగ్రీవులకు తండ్రి యని తెలియనాయెను. వారి తల్లి యెవర్తుకయో తాము చెప్పియుండ లేదు. ఆ విషయమును తెలుపవలయును. ౧ - ౧॥

అని యిట్లు శ్రీరామచంద్రు డడుగగనే యమ్మునీంద్రు డిట్లు చెప్పుచున్నాడు. ౨

యోగాభ్యాస మొనర్చుచున్న బ్రహ్మదేవుని బాష్పముల నుండి ఋక్షరజసుడను వానరుడు పుట్టెను. అత డొకప్పుడు మహారణ్యము నందున్న యొకానొక కొలనిలో స్నానము చేయగానే స్త్రీ రూపమును ధరించెను. మహేంద్రుడు, సూర్యుడా స్త్రీని జూచి మోహించిరి. అటు పిమ్మట నింద్రుని వలన వాలియు, సూర్యుని వలన సుగ్రీవుడును, జన్మించిరి. ఆ రాత్రి పూర్తికాగానే మరల నాతడు పురుషుడాయెను. ౩ - ౪

ఈవిధముగా మహాబలశాలురగు వాలిసుగ్రీవులు జన్మించిరి. ౪॥

ఇంద్రుడొక యక్షయంబును గుణ సంపూర్ణంబు నగు కాంచన మయంబగు మాలిక నొకదానిని వాలికిచ్చి స్వర్గమునకు బోయెను. ౫॥

సూర్యుడును తనకుమారుడగు సుగ్రీవునకు కృత్యములయందును వ్యవసాయముల యందును, పవన నందనుడగు హనుమంతుని చూపి యాకసమున కెగిరెను. ౬॥

గృహ్యర్క్షరాజ స్తౌ శీఘ్రం బ్రహ్మణోంతిక మాగతః । 7
1వానరా న్బోధయామాస కాంశ్చి ద్ధర్మా న్విశేషతః । 7½

2ఆహూయ దేవదూతం తు బ్రహ్మోవాచ దయాన్వితః । 8

గచ్ఛ మద్వచనా ద్దూత కిష్కింధాం నామ వై శుభాం ।
తత్ర వానరయూథాని బహూని నివసంతి చ । 9
బహురత్నసమాకీర్ణా వానరైః కామరూపిభిః । 9½
విశ్వకర్మకృతా దివ్యా మన్నియోగాచ్చ శోభనా । 10

దృష్టమాత్రాశ్చ తే సర్వే వానరేణ చ ధీమతా ।
ఆస్వర్క్షరజసో నిత్యం భవిష్యంతి వశానుగాః । 11
తేషాం సంభావ్య సర్వేషాం మదీయే జనసంసది । 11½
అభిషేచయ రాజాన మారోప్య మహదాసనం । 12
ఇత్యేవముక్తే వచనే బ్రహ్మణా తు హరీశ్వరం । 12½
పురతః కృత్య దూతోపౌ ప్రయయౌ తాం పురీం శుభాం ।

స్థాపయామాస రాజానం పితామహనియోగతః । 13½
స బద్ధమకుట శ్శ్రీమా నభిషిక్త స్త్వలంకృతః । 14
వాలినుగ్రీవసహితో హ్యాపారబలవిక్రమః । 14½
ఆజ్ఞాపయామాస హరీ న్సర్వాన్ముదితమానసః । 15
సప్తద్వీపసముద్రాయాం పృథివ్యాం యే ప్లవంగమాః ।

1. శివరామాయణే
2. వాల్మీకి రా । 37 సర్గానంతరాధికపాఠే 1 సర్గసారః



అంత నా వానర రాజు వారంనుఁ దీసుకొని బ్రహ్మ యొద్దకు బోయెను. బ్రహ్మయు నా వానరులకు ధర్మములను బోధించెను. ౫౫

బ్రహ్మయు దేవదూతనుబిలచి దయాన్వింతుడై యిట్లు చెప్పెను. ౮

ఓ దూతా! నీవు నామాటఁ గొని రమ్య మయిన కిష్కింధా పురమునకు బొమ్ము. అచ్చట పెక్కండ్రు వానరులు గుంపులు గుంపులుగా నివసించు చున్నారు. మరియు నాపట్టణము బహు రత్నములతో గూడి కామరూపులగు పెక్కండ్రు వానరులతో నిండియున్నది. మన్నియోగం బునవిశ్వకర్మునిచే నిర్మింపబడినట్టి పట్టణము. ౯ - ౧౦

ఈ ఋక్షరజసుడు వానరులనుఁ జూచినంతనే వారందరు ఇతనికి నిత్యముపరిజనులగుదురు. వారందరయొక్కయు, మనవారలయొక్కయు కూటమునందు గొప్ప యాసనము నందుంచి కిష్కింధా రాజ్యమునకు, పట్టాభిషిక్తుం జేయుము. ౧౧ - ౧౨

అని యిట్లు బ్రహ్మ వచింపగనే యా దేవదూత సపుత్రుని ఋక్షరజసుని ముందిడుకొని కిష్కింధా నగరమునకు వయనమయి పోయెను. ౧౩

బ్రహ్మ యానతి చొప్పున ఋక్షరజసుని పట్టాభిషిక్తుం జేసెను. పిమ్మట నా ఋక్షరజసుడు మకుటమును ధరించి పట్టాభిషిక్తుండై యలంకృతుండయి సప్తద్వీప ముద్రితమయిన వాలుగు సముద్రముల మధ్యంబున నుండు వానరుల నందఱ బిలిపించి యిట్లాజ్ఞాపించెను. ౧౪ - ౧౫

2*వాలిసుగ్రీవయోరేవ హ్యేషక్షరజసః పితా । 16
జననీ చైవతు హరీ రిత్యేత ద్భద్రమస్తుతే । 16½

---

*2. వ్యా॥ వాలిసుగ్రీవయోః పూర్వజన్మవృత్తాంతః పద్మపురాణే సృష్టిఖండే । ౧౪ అధ్యాయే ఉక్తార్థసంగ్రహః। బ్రహ్మణః పూర్వం పంచమముఖం తన్ముఖే నేత్రత్రయం చాసీత్ । తేన రజోగుణపూరిత స్స న్సర్వాన్నిరాదరణ భావేన పీడా మకుర్వత । తతో దేవర్షిసంఘై స్సంప్రార్థితో రుద్రోపి తత్సమీప మాజగామ । తం దృష్ట్వాపి బ్రహ్మా రజోదోషేణ తూష్ణీం సింహాసనే స్థితః । తదను, తత్పంచమ ముఖం రుద్రోప్యచ్ఛివత్ । తచ్ఛిరస్తు రుద్రహస్తే సదా అతిష్ఠత్ । తతః శ్లో॥ ఛిన్నే పక్త్రే తతో బ్రహ్మా క్రోధేన మహతా వృతః । లలాటే స్వేదముత్పన్నం గృహీత్వాఽ తాడయద్భువి । స్వేదాత్స పురుషో జజ్ఞే సధను స్సుమహో షధిః । సహప్రకవచీ ధీరః కింకరోమీత్యువాచ హ తము వాచ పరిందీత్థం జయ త్వం రుద్రమోజసా । తదా కపాలా ద్రుద్రస్య విధిరక్తమయాచ్చవై ।
సంబభూవ తతః పశ్చాత్స కిరీటీ శరాసనః
బద్ధతూణీరయుగళో వృషస్కంధోంగుళిత్రహాన్ ।
పురుషో వహ్నిసంకాశః కపాలే సమదృశ్యత ।
నరో నామైష పురుషః పరమాస్త్రవిదాం వరః ।
తమువాచ శివ శ్శ్రీమా న్బ్రహ్మణా స్వేన తేజసా ।
సృష్టోఽసురో ధనుష్పాణి స్తమేనం త్వం నిషూదయ ।



* వాలి సుగ్రీవులకు ఋక్షరజసుడుతండ్రియనియు. హరితల్లి యనియుఁ జాటింపించెను. నీకు మేలయ్యెడు గాక ॥ ౧౬॥

---

వాలి సుగ్రీవుల పూర్వజన్మ వృత్తాంతము పద్మ పురాణమున సృష్టిఖండమున ౧౪వ యధ్యాయమున సుక్తార్థసంగ్రహము॥ పూర్వము బ్రహ్మకు ఐదు ముఖములును, ఆ ముఖమునందు మూడు కన్నులు నుండినవి. అందుచే రజోగుణ పూరితుండయి యెల్ల వారలను విరాద రణ భావమునఁ బీడించు చుండెను. అంత దేవతలు ఋషులు ప్రార్థింప రుద్రు డాతని సమీపమునకు వచ్చెను. ఆతనిని, జూచియు బ్రహ్మ రజో దోషముచే నూరకయే సింహాసనమున కూర్చొని యుండెను. అంత నా యైదవ ముఖమును రుద్రుడు ఛేదించెను. అటు పిమ్మట నా యైదవ ముఖము ఛేదింపఁబడగనే బ్రహ్మ మిక్కిలి క్రోధముతోఁ గూడినవాడై తన లలాటమునఁ బుట్టిన స్వేదమునుఁ దీసి నేలపై గొట్టెను. ఆ స్వేదము నుండి ధనుస్సు మహౌషధులతోఁ గూడుకొని వేయి కవచ ములను ధరించిన యొక ధీరుఁడగు పురుషుడు పుట్టి తమ యాజ్ఞ నేమి సేయవలయునని యడిగెను. అంత నా బ్రహ్మ యా పురుషునితో నీ బలంబున రుద్రుని జయింపమని చెప్పెను ఆ సమయమున రుద్రుని యా బ్రహ్మరక్తకపాలము నుండి కిరీటమును, శరాసనమును, రెండం బుల పొదులును, అంగుళి త్రాణములుఁ గలవాడును, వృషభమువెక్క మూపురము వంటి భుజ శిరంబులు గలవాడును. వహ్నిసదృశుండగు నొక పురుషుడు గన్పట్టెను. అతడు నరుడను పేరు గలవాడై పరమా స్త్రంబుల నెరింగిన వాడయి యుండెను. ఆ నరుడను వానితో శివుడిట్లు చెప్పెను. బ్రహ్మతేజస్సుచే పుట్టిన యాపురుషుని జయింపుము. అతడు ధనుష్పాణియై యున్న రాక్షసుడు. అంత నా స్వేదమున పుట్టిన వానికిని. రక్తమున పుట్టిన వానికిని మహా యుద్ధము జరిగెను. ఈ విధముగా నా

సతు రాజ్యం చిరం కృత్వా వానరాణాం హరీశ్వరః॥ 17
2 తత స్త్వర్క్షరజా రామ కాలధర్మేణ సంగతః 17½

తస్మి న్నస్తమితేచాథ మంత్రిభిర్మంత్రకోవిదైః 18
1*పిత్ర్యే పదే కృతో వాలీ సుగ్రీవో వాలినః పదే। 18½
ఏవ మేతత్పురావృత్తం కథితం తే రఘూత్తమ॥ 19

---

తతో యుద్ధం సమభవ త్స్వేదరక్తజయో ర్మహత్ ।
ఏవం సమేతయో ర్యుద్ధే దివ్యంవర్షశతం గతం॥
విష్ణునా తు సమాహూయ మహేశ్వరసురేశ్వరౌ ।
ఉక్తా విమౌ నరౌ భద్రౌ పాలనీయౌ మమాజ్ఞయా ॥
ఇత్యుక్త్వా భగవాన్విష్ణు స్తయోర్దేహే ప్రవేశయత్ ।
స్వేదజంతు సహస్రాంశే వాసవే రక్తజం తదా । ఇతి,
తతస్తౌ శ్రీరామావతారకాలేఇంద్రాంశాద్వాలీసూర్యాంశా
త్సుగ్రీవశ్చ జన్మ బభూవతుః । సౌభ్రాతృత్వం విహాయ
యుద్ధమేవ పూర్వవైరానుసారతః కృతవంతౌ । శ్రీరామావ
తారసమాప్తిసమయే ఇంద్ర శ్శ్రీరామం సంప్రార్థితవాన్।
తథా జన్మాంతరే తౌ కర్ణార్జునౌ భవేతాం । తదాహం శ్రీ
కృష్ణో భూత్వా తవాంశజస్య అర్జునస్య పక్షేస్థిత్వా అర్కాం
శజం హనిష్యామీతి వరం దత్తవానితి కథాబాహుళ్య మస్తి।
శివరామాయణేప్యేవ మేవ దృశ్యతే॥

(1) వాల్మీకిరామాయణే । 37 స ।



ఆ ఋక్షరజసుడు వానరులకురాజు అయి చిరకాలము రాజ్యము
చేసి కాలధర్మము నొందెను. ౧౩౪

ఆ ఋక్షరజసుడు కాలధర్మము నొందిన పిదప మంత్ర కోవిదు
లగు మంత్రులు యాతని స్థానమున వాలినిఁ పట్టాభిషిక్తుం జేసిరి. వాలి
యొక్క యువరాజ పదమున సుగ్రీవు నభిషిక్తుం గావించిరి. ఓ రఘు
వంశములో నుత్తముడా! ఇదియ, పూర్వము జరిగిన వృత్తాంతము నీకు
జెప్పితిని. ౧౫ - ౧౯

---

యిరువురు యుద్ధము సేయుచుండ నూరు దివ్య వర్షములు గడచినవి.
విష్ణువు సూర్యుని, ఇంద్రునిఁ బిలిపించి యిట్లు చెప్పెను. నా యాజ్ఞచే
నీ యిరువురు పురుషులను కాపాడ వలయును. అని చెప్పి వారి శరీర
మున ప్రవేశింపించెను. సూర్యునిలో స్వేదమునబుట్టిన వాడును ఇంద్రు
నిలో రక్తమున బుట్టిన వాడును ప్రవేశించెను. అని యున్నది.

మరల వారలు శ్రీరాముని యవతార కాలమున నింద్రుని
యంశము నుండి వాలిగ, సూర్యుని యంశము నుండి సుగ్రీవుడుగ,
జన్మించెను. వారిరువురు పూర్వజన్మ యందలి వైరము ననుసరించి
యీ జన్మమున సోదరులయ్యు పరస్పర సౌభాతృత్వమును వీడియుద్ధము
చేయసాగిరి. శ్రీరామ చంద్రుడును. సుగ్రీవుని పక్షమున నుండి వాలిని
జంపివేసెను. శ్రీరాముని యవతారము ముగియునప్పుడు ఇంద్రుడు
శ్రీరామునిఁ బ్రార్థించెను. వారు జన్మాంతరమున కర్ణార్జునులుగా పుట్టు
దురు. అప్పుడునేను శ్రీకృష్ణుడనై నీయంశమునబుట్టిన అర్జునుని పక్ష
మున జేరి సూర్యుని యంశమున బుట్టిన కర్ణుని చంపించ గలను. అని
యింద్రునకు వరమిచ్చెను. అని యీకథ విపులముగా నున్నది. శివ
రామాయణము నందు నీకథ యిట్లే గన్పట్టు చున్నది.

1 రాఘవ స్త్వం పరమేశ్వరోసి సకలం జానాసి విజ్ఞానదృ
గ్భూతం భవ్యమిదం త్రికాలకలనా సాక్షీ వికల్పోజ్ఝితః।
భక్తానా మనువర్తనాయ సకలాం కుర్వన్క్రియాసంహతిం
త్వం శ్రుత్వా న్మనుజాకృతి ర్మునివచో భాసీశ లోకార్చితః॥ 20

స్తుత్వేవం రాఘవం తేన పూజితః కుంభసంభవః।
స్వాశ్రమం మునిభిస్సార్ధం ప్రయయౌ హృష్టమానసః॥ 21

రామస్తు సీతయా సార్ధం భ్రాతృభి స్సహ మంత్రిభిః।
సంసారీ వర్తమానాధో రమమాణో వస ద్గృహే॥ 22

అనాసక్తో2పి విషయా న్బుభుజే ప్రియయా సహ 22½

హనుమత్ప్రముఖై స్సఖ్యై ర్వానరైః పరివేష్టితః॥ 23
అమానుషాణి కార్యాణి చకార బహులో భువి 23½

2 రామరాజ్యే సదావంధ్యా స్సర్వా ఆస న్ప్రజా భువి। 24
వసుధా సస్యసంపన్నా ఫలవంతశ్చ భూరుహాః। 24½
జనా ధర్మపరా స్సర్వే పతిభక్తిపరాస్త్రియః॥ 25

నాపశ్య త్పుత్రమరణం కశ్చిద్రాజని రాఘవే 25½
ధర్మేణ రాజధర్మజ్ఞ స్సీతారామః ప్రతాపవాన్॥ 26

---

1) అధ్యాత్మరామాయణేరసర్గః
2) ఆనందధా। రాజ్యకాండే ౧౫ స॥



ఓ శ్రీరామ చంద్రా! నీవు పరమేశ్వరుండవు. నీవు విజ్ఞాన స్వరూపుండవు. కావుననే భూత భవ్యముల నెరుంగుచున్న వాడవు. వికల్పము లేవి సాక్షీభూతుండవు. భక్తులను అట్లె యనువర్తింతురు గాక యని సకల క్రియలను జేయుచు ముని వాక్యమును వినుచు లోకమునే నారాధితుండవై లోకంబుల బాలించు చున్నావు. 20

అని యిట్లు శ్రీరాముని స్తోత్రము చేసి యతనిచే బూజింపబడిన వాడై యగస్త్యుడు మునులతో గూడుకొని తన యాశ్రమమునకు బోయెను. 21

శ్రీరాముడు సీతతోడను సోదరులతోడను మంత్రులతోడను గూడినవాడై సంసారియై సుఖముగాదనయింట రమించుచుండెను. 22

విషయముల యందాసక్తి లేనివాడయ్యు విషయముల ననుభవించుచు ప్రియురాలితో డనుండెను. 22½

హనుమంతుడు మొదలుగాగల మంచివానరులతోగూడిన వాడై శ్రీరామచంద్రుడు భూలోకమున నమానుషకార్యములనుజేసెను. 23½

శ్రీరాముని రాజ్యకాలమున జనులందరు ఎల్లపుడు ఆనందముతోనుండిరి. భూమియు పైరువంటలు గలిగి యుండెను. వృక్షములు ఫలవంతములుగా నుండినవి. జనులందరు ధర్మపరాయణులుగను స్త్రీలు పతిభక్తిగల వారలుగ నుండిరి. 24 25½

ఒక్కరుడైనను దనుబ్రతికి యుండగా దనపుత్రుడు మరణించుటను జూచియుండలేదు. ఇట్లు శ్రీరామ చంద్రుడు రాజై మహా ప్రాక్రమము గలవాడై న్యాయముగా నయోధ్యాపురమునసుండివిష్కంట

చకార రాజ్యం నిర్ద్వంద్వ మయోధ్యాయాం సు నిశ్చలం।

విజితానేకసమర శ్శ్రీ సమర్పితమార్గణః॥ 27
సీతారంజితవామాఙ్గః ఉగ్రః పరపురంజయః।
కృతో దక శ్శుచిర్భూత్వా కాలే హుతహుతాశనః॥ 28
సతతావభృధక్లిన్నమూర్ధజః క్షితిజర్షభః। 28½

1 భస్మావకుంఠితో రామః లసత్ఫాలోర్ధ్వపుండ్రకః 29
శ్రీరంగశాయినం దేవం సమభ్యర్చ్య యథావిధి॥ 30

* 2 పార్వతీకాంతచరణ యుగళధ్యానతత్పరః॥ 30½

విశ్వేశ్వరకథాలాప పరి క్షిప్తదినక్షపః।
ఏవ మాస్తే సదా రామ స్సర్వదేవాత్మకో హరిః ॥ 31

---

2 * వ్యా॥ పార్వతీకాంత ఇత్యత్ర బ్రహ్మవైవర్తే గణపతిఖండే 3౪ అధ్యాయే నారాయణేన నారదం ప్రతి కాణ్వశాఖోక్తశివకవచోపదేశః కృతః। తథైవ బ్రహ్మవైవర్త పురాణే బ్రహ్మఖండే ౧౧ అధ్యాయే ౧౬ శ్లోకే॥ న శంకరా ద్వైష్ణవశ్చ న సహిష్ణుర్ధరా పరా నచ సత్యా త్పరో ధర్మోన సాధ్వీ పార్వతీ పరా। ఇతి సూర్యోక్త్యాపి హరి హరౌపరస్పరపూజ్యావితి జ్ఞాయతే॥

1) ఉమాసంహితాయాం॥



కమగు రాజ్యమునుఁ బాలించుచుండెను. ౨౬ ౨౬॥

అనేకయుద్ధములయందు విజయము గాంచినవాఁడును తనబాణ ములయందు విజయరమనర్పించిన వాఁడై ఎడమప్రక్క సీతనుఁ గూర్చుండబెట్టుకొని యున్నవాడును. ప్రాతః కాలమున స్నానముచేసి శుచియై సకాలమున నగ్నికార్యము లొనర్చు వాఁడును, ఎల్లప్పుడుయజ్ఞ ములనుఁజేసి యవభృధస్నానముచేయుటచే నార్ద్రములగు శిరోరుహ ములుగల వాఁడైయుండెను. ౨౭ ౨౮ ౨౮॥

శ్రీరాముడు భస్మావకుంఠన మొనర్చి యూర్ధ్వ పుండ్రంబులను ధరించియథావిధిగా శ్రీరంగ శాయియగు తమకుల దైవమునుఁ బూజించి ౩౦

* పార్వతీపతియగుపరమశివుని. పాదయుగళమును ధ్యానించుట యందు తత్పరుడై. ౩౦॥

శ్రీరాముడుపగలంతయు విశ్వేశ్వరునికథలును మాటలాడిగడుపు చుండును. ఇట్లుసర్వదేవాత్మకుడగు హరియగు శ్రీరాముఁడు ప్రవర్తిం చుచున్నాడు. ౩౧

---

* వ్యా॥ పార్వతీకాంత యనునపుడు బ్రహ్మ వైవర్తమున గణపతి ఖండమున ౩౪ వయధ్యాయముననారాయణుఁనిచే నారదునిఁగూర్చి కాణ్వ శాఖయందు జెప్పబడిన శివకవచ ముపదేశింపఁబడెను. అట్లే బ్రహ్మ వైవర్త పురాణమునందును బ్రహ్మఖండమున ౧౧ వ యధ్యాయమున" శంకరునికంటె నితరుడు, విష్ణుభక్తుఁడును భూమికంటె నోర్పుకలిగి నదియు లేదు. సత్యమునకంటె నితరమగు ధర్మము లేదు. పార్వతి కంటె పతివ్రతయు లేదు. అవి సూర్యుడు చెప్పుటవలనను, శివకేశ వులు పరస్పర పూజ్యులని తెలియుచున్నది.

రామే శాసతి సాకేతపుర్యాం రాజ్యం సుఖేన వై ।
ఐరావత స్త్వేకదేవ శుభ్ర స్స్వర్గే గజో మహాన్ ॥
చతుర్దంతో రామరాజ్యే తద్వన్నాగా స్సహస్రశః । 32½

1పూర్వాహ్ణే ధర్మకార్యాణి కృత్వా ధర్మాణి ధర్మవిత్
సంగవే న్యాయవాదంచ హ్యపరాహ్ణేపి సాహసం ।
విచార్య శిక్షయ న్రామో వ్యవహారం కరోతి వై । 34

శేషం దివసభాగార్ధ మంతఃపురగతో ఽభవత్ । 34½

సీతాతు దేవకార్యాణి కృత్వా పూర్వాహ్ణికాని చ ॥
శ్వశ్రూణా మకరోత్పూజాం సర్వేషా మవిశేషతః । 35½

2అమూనుపాణి కార్యాణి రామోఽనేకా న్యకారయత్ । 36

ఏకదా యజ్ఞసంకల్పం కృతవంతౌ మహర్షిణౌ ।
వాల్మీకి ర్గాధిపశ్చాపి శిష్యమూలా ద్రఘూత్తమం । 37

ప్రేషితో రామచంద్రోపి సేనయా పరివారితః ।
క్రోశద్వయం తతో గత్వా ద్వేమార్గే నిరీక్ష్య చ ॥ 38

ససైన్యో ద్వేనిజే దేహే చకార రఘునందనః।

(1) యాజ్ఞవల్క్యోరా ॥
(2) శివరామాయణే ॥



అయోధ్యానగరమున శ్రీరామచంద్రుఁ డీవిధముగా రాజ్యము నేలుచుండ భూలోకమునందలి యేమనుజున్నియు శ్రీరామచంద్రుని యను గ్రహముచేత తెల్లనివియు. నాల్గుదంతములు గలవియు నామెను. స్వర్గ మున నైరావతమను నొక యేనుగ మాత్రము తెల్లనిదై వాల్గుదంతములు గల్గియున్నది. అనగా స్వర్గమునందుకంటె రామరాజ్యమున మిక్కిలి సుఖముకలదని భావము. 32½ - 33½

శ్రీరాముడు పూర్వాహ్ణమున ధర్మకార్యములనుఁ జేయుచుండును. సంగవసమయమున న్యాయమును విమర్శించును. అపరాహ్ణమున వ్యవహారములను విచారించి తగిన శిక్షలను విధించుచుండును. 33 - 34

మిగిలిన దివసభాగార్ధమున నంతఃపురమున నుండును. 34½

సీతయు పూర్వాహ్ణమున దేవకార్యములనుఁజేసి తనయత్తగార్లగు కౌసల్యాదులకెట్టి తారతమ్యము లేక పూజలుసేయుచుండును. 35½

శ్రీరాముఁడు మనుష్యులతుఁజేయ సాధ్యములుకాని కార్యముల ననే కములనుఁజేసెను. 36

ఒకానొకప్పుడు మహర్షియగు వాల్మీకియు విశ్వామిత్రుడును ఒక్క సమయమునందే యజ్ఞ సంకల్పములుఁజేసి శ్రీరాముని యజ్ఞమానతు రమ్మని శిష్యులద్వారా సమాచారమునుఁబంపెను. 37

శ్రీరామచంద్రుడును సేనలతోఁ గూడుకొని రెండు క్రోసుల దూరముపోయి యెదుట రెండుమార్గములనుఁజూచి 38

శ్రీరామచంద్రుడు తనశరీరమును సైన్యములను సీతను పుత్ర

తదా ద్వయో ర్మార్గయోశ్చ ససైన్యౌ సీతయాయుతౌ।
పుత్రాభ్యాం బంధుభిర్యుక్తౌ ద్వౌ రామౌ జగ్మతు ర్జనాః 39½

దదృశుః పుష్పకే ద్వౌ చ జాతౌ తౌ బ్రహ్మచారిణౌ।
1విశ్వామిత్రాధ్వరం చాన్యశ్శ్రీరామేణ ముదా యయౌ
వాల్మీకే రధ్వరం చాన్యశ్శ్రీరామేణ యయౌ ముదా। 41

తయో ర్యాగౌ విధాయాథ పరిపూర్ణౌ పునః పురీం।
ఆజగ్మతు స్తదా రామౌ ససైన్యౌ పూర్వవ న్ముదా। 42

యత్ర తే నిజదేహే వై కృతే తత్ర రఘూత్తమౌ।
సమాగత్య పునశ్చైకం నిజదేహం చకార సః। 43

తత శ్శ్రీరామచంద్రస్స వివేశ నిజమందిరం।
అథాన్య త్సం ప్రవక్ష్యామి రామేణాచరితం ముదా। 44

1. ఆసీత్పురా ద్విజవరః కావేర్యా ఉత్తరే తటే।
రామనాథపురే కశ్చిత్సుందరాఖ్యో తిభక్తిమాన్। 45

తస్యాసన్నవ పుత్రాశ్చ రామచింతనతత్పరాః।
చంద్రో తిచంద్ర శ్చంద్రాభ శ్చంద్రాస్య శ్చంద్రశేఖరః
చంద్రాంశు ర్జితచంద్రశ్చ చంద్రచూడో ష్టమస్మృతః
రామచంద్రశ్చేతి నవగ్రహాభాశ్చ నవ స్మృతాః। 47

1, ఆనందరా రాజ్యకాండే ౨౧। ౫।



బాంధవులను రెండుగా నిర్మించి సైన్యములతోడను, సీతతోడను పుత్ర బంధువుల తోడను ఇద్దరు శ్రీరాములు వెళ్ళిరి. ౩౯ - ౩౯½

ఆపుష్పకమున నిరువురు బ్రహ్మచారులైరి. ఒక బ్రహ్మచారియొక శ్రీరామునితోడ సంతసమున విశ్వామిత్రుని యాగమునకుఁ బోయెను. మరియొక బ్రహ్మచారి మరియొక శ్రీరామునితో గూడి వాల్మీకి యాగమునకు బోయెను. ౪౦ - ౪౧

ఆవిశ్వామిత్రునియాగము వాల్మీకియాగము పూర్తికాగానే యా రాములిరువురు సైన్యములతోడ సంతసంబున మరల తమ నగరమునకు బయలుదేరిరి. ౪౨

ఎచ్చట శ్రీరాముడు రెండు దేహములు గలవాడాయెనో యచ్చటికి వచ్చి మరల పూర్వమువలెనొకడే రాముడాయెను. ౪౩

అటు పిమ్మట శ్రీరామచంద్రుడు తన భవనమునకుఁ బోయెను. మరియు శ్రీరామునిమరియొక దివ్యకథను జెప్పుచున్నాను వినుము ౪౪

పూర్వము కావేరీనదియొక్క యుత్తర తటంబున రామనాథపురంబను గ్రామమున భక్తిగలవాడును సుందరుఁడను పేరుగల బ్రాహ్మణోత్తముడొకడుండెను. ౪౫

అతనికి 1. చంద్రుడు 2. అతిచంద్రుడు 3. చంద్రాభుఁడు 4. చంద్రాస్యుడు. 5. చంద్రశేఖరుడు 6. చంద్రాంశువు 7. జితచంద్రుడు 8. చంద్రచూడుడు 9. రామచంద్రుడు. అను తొమ్మండు గురు కుమారులు నవగ్రహంబులంబోలిన వారలు శ్రీరామచంద్రుని యందు భక్తిగలవారలై యుండిరి. ౪౬ - ౪౮

సమ్మర్దా ద్రామచంద్రస్య తేషాం నాభూచ్చ దర్శనం ।
వయం తీవ్రేణ తపసా ప్రాప్నుయామ స్తప్యతాం తపః॥
ఏకకాలేచ సర్వేషాం తపతా మంతరేణ హి
కస్యాదా రామచంద్రస్య దాస్యత్యత్ర ప్రదర్శనం॥
కస్యాస్మాను దృఢాభక్తి ర్విదితా సా భవిష్యతి
ఏవం పరస్పరం చోక్త్వాతే సర్వే ద్విజసూనవః॥
గతాస్తిదూరం సమ్మర్దా త్తేపు స్సర్వే తపో మహత్ । 50½

తత్సర్వం రాఘవో జ్ఞాత్వా సర్వసాక్షీ జగత్ప్రభుః।
చకార నవరూపాణి హ్యాత్మనః పరమేశ్వరః॥
శిబికా న్సువృతో భ్రాతృ న్దూతా న్మిత్రాంశ్చవాహనాన్॥
చకార నవధా రామ స్తదా తత్క్షణమాత్రతః
నవానాం భూసురాణాం హి యయావగ్రే రఘూత్తమః 53

పునః పూర్వమివ ప్రాప్తో హ్యయోధ్యాం చిన్మయో హరిః ॥

పార్వత్యువాచ

1సదాశివ గురో నాథ రామకృష్ణౌ వరా స్మృతౌ ॥
దశావతారే శ్వేతేషు కశ్చిజ్జ్ఞో వద మే ప్రభో । 54½

శివః

సర్వే చాంశకలాః పుంసః కృష్ణస్తు భగవా న్స్వయం ॥
పరిపూర్ణతమో రామః ఇతిశాస్త్రస్య నిశ్చయః । 55½

(1) శివరా॥ 4 స॥
(2) బ్రహ్మవైవర్తపురాణే శ్రీకృష్ణజన్మఖండే ౧౦ అ॥



సమ్మర్దవశంబున శ్రీరామ చంద్రుని దర్శన భాగ్యము వారలకు గలగలేదు. అటుపిమ్మట వారలు మనముతీవ్రంబగు తపంబొనరింతము ఒకసమయమున తపంబుసేయుచున్న మనలో నెవ్వరికి శ్రీరాముడు దర్శనం బీయగలడో చూతము. ఎవ్వరికి మొదట దర్శనమిచ్చునో అతడు మిక్కిలి భక్తి మంతుడు. అప్పుడు శ్రీరాముడియందెవ్వరికి దృఢమైన భక్తి గలదో తెలియగలదు " అని యొకరినొకరు జెప్పుకొని చాలదూరముగాబోయి తీవ్రంబగు తపంబుసేయమొదలిడిరి. ౪౦॥

సర్వమును జూచువాడును, జగత్తునకు ప్రభువగు శ్రీరాముడు, తనరూపంబును దొమ్మిదింటినించేసి పల్యంకములను, స్నేహితులను, సోదరులను, దూతలను, మిత్రులను, వాహనములను అక్షణంబుననే తొమ్మిదిగాచేసి యా తొమ్మండుగురు బ్రాహ్మణుల యెదుట ప్రత్యక్షమాయెను. ౪౨ — ౪౩

చిన్మయరూపుడగు రాముడు మఱల పూర్వరూపమును బొంది యయోధ్యానగరమువకు బోయెను ॥ ౪౪॥

॥ పార్వతీదేవి పరమేశ్వరు నడుగుచున్నది ॥

సదాశివ, గురూ, నాథ, శ్రీమహావిష్ణువుయొక్క పదియవతారములలో రామకృష్ణావతారము లుత్తమములండ్రు, వారిలో నేయవతారము ఉత్తమమో యానతీయవలయును. ౪౫॥

॥ పరమేశ్వరుడు చెప్పుచున్నాడు ॥

ఆ పదియవతారములలో నన్నియవతారములు అంశావతారములు. శ్రీకృష్ణుడు మాత్రము పూర్ణావతారము. శ్రీరాముడు పరిపూర్ణతముడు. అని శాస్త్రనిశ్చయము॥ ౪౬॥

3దశావతారమధ్యేతు రామకృష్ణౌ మహోత్తమౌ ॥
తాభ్యామపి వరః పూర్వ స్సత్యసంధో రఘూత్తమః ।
ఏవం జ్ఞాత్వోపాసనార్థ గ్రాహ్యాం శ్రీరాఘవస్య చ ॥ 57

4రామావతార శ్శ్రేష్ఠోత్ర విజ్ఞేయ స్సర్వదా నరైః ।
అస్మిన్నర్థే పురా వృత్తాం కథాం శృణు మనోహరాం ॥ 58

5నైమిశే సత్రయాగేతు ఋషిముఖ్యే ద్విజోత్తమః
రామమేవ పరో జ్ఞేయ ఇతి రామాభిదోఽవదత్ ॥
కృష్ణ ఏవ పరో నాన్య ఇతి కృష్ణాభిదోఽబ్రవీత్ । 59½
6ఏవం తయో ర్ద్వినవతో ర్ద్విజయోశ్చ పరస్పరం ॥
బభూవాకాశవాణీ తాం తౌతు సర్వేచ శుశ్రువుః । 60½

న నందసూనో పృథగస్తి రామో
న రామతో న్యో వసుదేవసూనుః
తథాప్యయోధ్యాపురపాలశీలే
సలక్ష్మణే ధావతి మే మనీషా ॥ 61½

రామ ఏవాత్ర కృష్ణశ్చ కృష్ణ ఏవాత్ర రాఘవః ॥
మానయత్యంతరం యోవా తయో శ్శ్రీరామకృష్ణయోః ।
పరస్పరం స నిరయే పతిష్యంతి న సంశయః ॥ 63

---

(3) ఆనందరా మ కాం 3 స ॥
(4) ఆనందరా రాజ్యకాం । 3 స ।
(5) దేవీరా ।
(6) ఆనందరా రాజ్యకాండే 3 స॥



పదియవతారములలో రామకృష్ణావతారములు మిక్కిలి యుత్తమములైనవి. అందు మొదటిదియగు శ్రీరామావతారమే ఉత్తమము అని తెలిసికొని శ్రీరాముని యుపాసన చేయవలయును॥ 57

శ్రీరామావతారము శ్రేష్ఠమని మానవులందరెరుంగుదురుగాక. ఈ విషయమున పూర్వము జరిగిన మనోహరమగు కథ యొకటి గలదు. చెప్పెద వినుము ॥ 58

నైమిశారణ్యంబునఁబూర్వము సత్రయాగము జరుగుచుండెను. అందనేక మంది ఋషిపుంగవులచ్చి యుండిరి. వారిలో రాముఁడను పేరుగలవాడు శ్రీరామచంద్రుడే యుత్తముడని చెప్పెను. కృష్ణుడను పేరుగలవాఁడు శ్రీకృష్ణుడే యుత్తముఁడని చెప్పెను. 59½–60½

ఈ విధముగా నా బ్రాహ్మణులిరువురు వివదించుకొనుచుండగా నాకాశవాణి యొకటి వినబడెను. వారందరావాక్కునువిని 60½

నందకుమారుడగు శ్రీకృష్ణునికంటె వేరుగా శ్రీరాముఁడులేడు శ్రీరామునికంటె వేరుగా శ్రీకృష్ణుడును లేడు. అయినను అయోధ్యాపురంబునుఁ బాలించులక్ష్మణునితోఁ గూడిన శ్రీరామునియందే నామనంబు ప్రసరించుచున్నది. 61½

శ్రీరాముడే కృష్ణుడు. శ్రీకృష్ణుడేరాముడు. ఆశ్రీరామ కృష్ణులఁ దారతమ్యము నెవ్వఁడు లెక్కించుచున్నాడో యట్టివాఁడు నరకమున బడియుండగలఁడు సందియములేదు. 63

1* రామ స్సుహృన్నికరవాంఛితపూరణార్థం
కృష్ణాత్మనా ద్విజమహీంద్రకులే వతీర్ణః
తాభిః కలాభి రసమానసమాన మాభి
ర్గోగోపగోపవనితా ముదితా అతానీత్ ॥

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
ద్వాదశస్సర్గః

## త్రయోదశ స్సర్గః

2తదిదం తే ప్రవక్ష్యామి సావధానమనా శ్శృణు।
ఏకదా రాఘవం ద్రష్టుం తదా స్నాతుం మహామనాః।
శిష్యై స్సమాయయౌ వ్యాసో మునిభిః పరివేష్టితః 1½

సమాగతం మునిం రామో నినాయ నిజమందిరం॥
పప్రచ్ఛ కుశలం తస్మై వ్యాసాయ రఘునందనః।

వ్యాస ఉవాచ

రామ రామ మహాబాహో యథా రాజ్యం త్వయా భువి

* అథర్వణి కృష్ణోపనిషది తదేవోక్తం-యో రామః కృష్ణతా మేత్య సర్వాత్మ్యం ప్రాప్య లీలయా। అతోషయత్ దైవమౌని పటలం తం నతోఽస్మ్యహం। స ఏష పరమాత్మా స ఏష ముముక్షుభి ర్ధ్యేయః। స ఏవ మోక్షప్రద ఇతి।

1) మహాకవికృతం। 2) ఆ. రా. యా. కాశీస.



* శ్రీరాముఁడు తన మిత్రుల యభీష్టార్థముఁ దీర్చుటకై యాదవ వంశమున వాసుదేవుడుగా నవతరించెను. ఆకళంచేతనే సమానముగా గోవులను, గోపకులను, గోపికలను, సంతోషపరచెను.

శ్రీరామాయణ సారోద్ధారమునం ఉత్తరకాండమున
పండ్రెండవ సర్గము సమాప్తము.

## పదమూడవ సర్గము

అయ్యదియంతయు నీకు జెప్పబోవుచున్నాను. మనంబును సావధానముగానుంచి వినుము. ఒకానొకప్పుడు షడ్గుణైశ్వర సంపన్నుండగు వ్యాసుఁడు శ్రీరామునిఁజూచుటకును, స్నానముచేయుటకును శిష్యులతోడను మునులతోడను గూడినవాడై యయోధ్యకువచ్చెను. ౧ - ౧॥

రఘునందనుఁడగు శ్రీరాముడు ఆవచ్చియున్న మువిపుంగవుని జూచి మిక్కిలి వినయముతో దనమందిరమునకు రావించి యా మువిపుంగవునిఁగుశల మరసెను. ౨॥

వ్యాసుడు చెప్పుచున్నాడు॥

ఓరామా! శ్రీరామచంద్రా! ఓమహాబాహు! భూలోకమున నీ

* అథర్వణవేదమందలి కృష్ణోపనిషత్తు యందు ఈవిషయమే చెప్పబడినది. శ్రీరాముడే తన విలాసచే సర్వాత్మభావమును బొంది, శ్రీకృష్ణత్వమును బొంది, దేవతలయొక్కయు, మునులయొక్కయు, సముదాయమును తృప్తిపరచెను. అట్టి పరమాత్మను నేను నమస్కరించుచున్నాను, అట్టి పరమాత్మయే, మోక్షేచ్ఛగలవారిచే ధ్యానించదగినవాడు. అతడే మోక్షము నొసగువాడు అని.

భుజ్యతే న తథాన్యేన కేనాపి పృథివీభృతా। 3½

అన్యత్ తేత్ర మహాభాగ్య మేకపత్నీ వ్రతం మహత్
దృష్ట్వా తు విస్మయ శ్చిత్తే జాయతే రఘు సత్తమ

శ్రీరామ ఉవాచ

మయాత్ర సుకృతా స్సన్తి నియమా మునిసత్తమ। 5
ముఖా ద్వినిర్గతం వాక్య మేక మేవ సునిశ్చితం।

అన్యత్సీతాం వినాన్యా స్త్రీ కౌసల్యాసదృశీమమ। 6

యథా యం ఘాతు మిచ్ఛామి బాణేనై కేన కోపతః
నిహన్యతే తదైకేన నాన్యం బాణం సృజామ్యహం॥ 7

పునరాహ మునిశ్శ్రీమా న్వ్యాసశ్శ్రీరాఘవం ప్రతి
ఏకపత్నీ వ్రతస్యాస్య ఫలేనాపరజన్మని॥
త్వం కృష్ణరూపతో బహ్వీ ర్నారీ ర్భోక్ష్యసి రాఘవ 8½

తథాస్త్విత్యాహ రామోపి నత్వా వ్యాసం వ్య సర్జయత్॥

అత్రైవ సంప్రవక్ష్యామి పురావృత్తం సుభక్తిదం। 9½

---

1) ఆనందరా యత్రాకాండే 2 సర్గః



వెట్లురాజ్యము ననుభవించుచున్నావో యట్లు మఱియొక క్షత్రియుఁడనుభ
వించుటలేదు. ౩॥

ఓరఘూత్తముఁడా ! మరియు నొకవిశేషముకలదు. నీయందేక
పత్నీ వ్రతమను మహాభాగ్యముగలదు. అద్దానింజూడ నా మనంబున
మిక్కిలి యశ్చరువు గలుగుచున్నయది. ౪॥

" శ్రీరామచంద్రుడు చెప్పుచున్నాడు "

ఓముని పుంగవుడా? నేననేక నియమములనుఁ జేసితినని తమరు
చెప్పుటచే నాకునిశ్చతమగుచున్నది. తమవాక్యమే నాకుప్రమాణము. ౫॥

సీతయొకర్తుకతప్ప తక్కిన స్త్రీలందరు నాతల్లియగు కౌసల్యతో
సమానము. ౬

కడుగనలినవాఁడనై వధ్యంబునొక బాణముచేతనేచంపుచున్నాను
మఱియొక బాణమునుఁ బ్రయోగించుటలేదు. అట్లె నాకు సీతయొక్క
తెయే, భార్యఅని చెప్పెను. ౭

అంత నా వ్యాసుడు శ్రీరామునితో మఱల నిట్లు చెప్పెను.
ఓరామా? నీవీజన్మయందాచరించిన యేకపత్నీవ్రతమునకు ఫలముగా
నపరజన్మంబున నీవు వాసుదేవుండవై యనేకమందిస్త్రీలననుభవించ
గలవు. ౮-౯॥

శ్రీరాముడు వ్యాసునితో నట్లే యగుగాకయని చెప్పియామునిని
వీడ్కొల్పెను. ౯

ఈ విషయమునఁ బూర్వము జరిగిన కథయొకటిగలదు. చెప్పు
చున్నాను వినుము. ౯॥

1 ఆత్రేయో దేవశర్మేతి వేదవేదాఙ్గపారగః॥
సూర్యమారాధయ న్నిత్యం సాక్షాత్సూర్య ఇవాపరః 10½

తస్యాతివయసి హ్యాసీ న్నామ్నా గుణవతీ శుభా॥ 11

వ్రతద్వయం తయా సమ్యగాజన్మమరణా త్కృతం।
ఏకాదశీవ్రతం సమ్యక్సేవనం కార్తికస్య చ॥
మాఘే చైత్రే మాధవేపి స్నానాని ప్రతివత్సరం
సమ్మార్జనం విష్ణుగేహే స్వస్తికాదినివేశనం॥
నిత్యం విష్ణోః పూజనం చ భక్త్యా తత్పరమానసా।
ఇత్థం వ్రతాష్టకం సమ్యక్సారరాధచ భక్తితః॥ 14

ఏకదా సా గుణవతీ పౌరాణికముఖేనహ ।
శృతా మహత్ఫలమితి సాకేత సరయూజలే ॥
చైత్రస్నానస్య కైవల్యదాయకం జనసంయుతా।
యయౌ శ్రీరామనగరీం రామతీర్థే వసచ్ఛుభా॥ 16

తయా సంపూజితో రామ స్సుప్రీత స్తాంతదా బ్రవీత్।
వరం వరయ మామద్య యత్ తే మనసి వర్తతే॥ 17

ఇతి రామవచ శ్శ్రుత్వా సా తుష్టారామ మబ్రవీత్ 17½

---

1) ఆనందరా, వి. కాండే ౮ సర్గే పాద్మే-ఉత్తర ఖండే ౯౧-౯౨- అధ్యాయయోశ్చ



అత్రివంశమునఁ బుట్టిన దేవశర్మయను బ్రాహ్మణుఁడు వేద వేదాంగపారంగతుఁడై విచ్చలు సూర్యునారాధించుచు నపరసూర్యుని బోలెఁ బ్రకాశించుచుండెను. ౧౦॥

అతడు మిక్కిలి ముదుసలి తనమున గుణవతియను నొకకన్ని యంగాంచెను. ౧౧

ఆమె జన్మించినది మొదలు మరణించునంతవరకు రెండు వ్రతములను ఆచరించు చుండెను, ఏకాదశీ వ్రతమునుకార్తికసేవనమును మాఘమాసమునందును చైత్రమాసమునందును వైశాఖమాసమునందును ప్రతిసంవత్సరము. స్నానముచేయుటయు విష్ణుగృహమునకు మార్జనము ముగ్గులు పెట్టుట భక్తితో తదేకమనస్కయై విష్ణువు నర్చించుటయు అను నీ యెనిమిది వ్రతములను భక్తితోఁజేయు చుండును. ౧౪

ఒకానొకప్పుడు. గుణవతి పౌరాణికుఁడు చెప్పుచుండగా "చైత్ర మాసమున సరయూనదీ జలమున రామతీర్థమునందు స్నానముచేసిన కైవల్యము లభించును " అనువాక్యమును విని కొందరుజనులతోగూడి నదియై యయోధ్యానగరమునకుబోయి రామతీర్థమున వివసించుచుండెను. ౧౫ - ౧౫॥ - ౧౬

ఆగుణవతిచే బూజింపబడినవాడై శ్రీరామచంద్రుడు సంతోషించి నీమనంబున గల దానిని వరింపుము. అని యడిగెను. ౧౭

అను రాముని వాక్యములను విని సంతోషించినదై యాగుణవతి యిట్లుచెప్పెను. ౧౭॥

రామ రాజీవపత్రాక్ష యథేమా స్తేసహస్రిణః ॥
దాస్య స్సంతి తథా మాం త్వమంగీకర్తు మిహార్హ సి 18½

శ్రీరామ ఉవాచ

కథం త్వం బ్రాహ్మణీ చేద్ధం వదిష్యద్య్ శుభప్రదే। 19

శృణుష్వ త్వం గుణవతి కృష్ణరూపధరో హ్యహం॥
ద్వారకాయాం ద్వాపరేహి భవిష్యా మ్యన్యజన్మని॥ 20

సత్రాజి దేవశర్మా తే భవిష్యతి పితా పురా।
సత్యభామేతి నామ్నా త్వం భవిష్యసి ప్రియా మమ।

తథా కురుష్వ దాస్యం మే యుష్మే మనసి వర్తతే।
ఇతి రామవచ శ్శ్రుత్వా తుష్టా గుణవతీ ముహుః
చైత్రస్నానావసరం హి హరిద్వారం యయౌ ముదా। 22½

1 ఏకదా హయ మారూఢో వనం గత్వా రఘూత్తమః।
బంధుభృత్యై స్సహా క్రాంతః క్షుధార్వాప్తో భృగూత్తదా।

తావత్స శబరీం కాంచిత్ దృష్ట్వా తామాహ రాఘవః॥ 24
ఆహారం దీయతాం కించి త్తాస్యామ్యహ మ్క్షుత్రియోత్తమ 24½

1 ఆనందరా। మనోహరకాండే ౧౩ స।



ఓరామా! తామరరేకునంటిదోవకన్నుడగలవాడా నీకువేరెవరి పరిచారికలెల్ల పరిచర్యలు చేయుచున్నారో వారల్లే నన్ను నీకు పరిచారికగా గొనుము. ౧౮

.. శ్రీరాముడు చెప్పున్నాడు "

ఓభద్రవ్రతముదాగు గుణవతీ! నీవు బ్రాహ్మణ కన్యవు, కావున నీవు పరిచర్యచేయదగదు. ౧౯

ఓగుణవతీ! వినుము, అన్యజన్మమునద్వాపరయుగమున ద్వారకా నగరమున శ్రీకృష్ణుడనై అవతరింప బోవుచున్నాను. ౨౦

నీకు నన్యజన్మమున సత్రాజిద్దేవశర్మ యనువాడు తండ్రి కాగలండు. నీవాతని కుమార్తెసత్యభామయను పేర బరగి నాకుప్రియురాలివి కాగలవు. ౨౧

అప్పుడు నీమనంబునున్న విధముగా నాకుఁ బరిచర్యలు సలుపుము, అనిచెప్పుచున్న శ్రీరాముని వాక్యములనువిని గుణవతి మాటి మాటికి సంతసించినదై చైత్రమాసమున స్నానముచేసి సంతోషముతో హరిద్వారమునకుఁ బోయెను. ౨౨ - ౨౩

ఒకానొకప్పుడు శ్రీరాముడు గుఱ్ఱమునెక్కి బంధువులు భృత్యులతో గూడుకొనినవాఁడై వనమునకుఁబోయి మిక్కిలియాకలి గలవాడాయెను. ౨౪

ఆసమయమున శబరియను నొకదానివిఁ జూచి శ్రీరాముడిట్లు చెప్పెను. ౨౪

శ బర్యు వా చ

1 శూద్రజాతి రహం దేవశఠం దాస్యామి తే త్రియం॥ 25

రామ॥ ఘృతం క్షీరం తథా తైలభక్ష్యం స్నేహేన పాచితం।
గత్వా నదీతటే విప్రో భుంజీయా చ్ఛూద్రభోజనం ॥ 26

2 ఆరనాళం తథా క్షీరం కాందకం జథి సక్తవః।
స్నేహపక్వం చ తక్రంచ శూద్రస్యాపి న దూష్యతి॥ 27

3 దేశభంగే ప్రవాసే వా వ్యాధిషు వ్యసనేష్వపి।
రక్షే దేవ స్వదేహాని పశ్చా ద్ధర్మం సమాచరేత్॥ 28
తచ్ఛ్రుత్వా శబరీ రామ మువాచ వినయాన్వితా। 28½

ఇతోఽవిదూరే దుర్గాస్తి భ్రాతవారోద్య రాఘవ ॥ 29
విప్ర పత్న్యస్తత్ర పూజాం కారయిష్యంతి భూరిశః॥ 30
తత్ర త్వం చ మయా రామ యది యాస్యసి సాంప్రతం। 31
తర్హి తత్ర విచిత్రాన్నైః తుష్టిం ప్రాప్స్యసి వైఖిలాత్ 31½

తచ్ఛ్రుత్వా రాఘవోహ్యాహ శబరీంజ్ఞానవిగ్రహః॥ 32½
గచ్ఛ త్వమేవ తాం దుర్గాం స్త్రీ ర్మే వృత్తం నివేదయ 133½
పాపి తత్ర తథా చక్రే విప్రపత్న్యా స్సుశీఘ్రతః ।

---

1 పరాశరస్మృతౌ
2 చతుర్వింశతి మతే।
3 మనుస్మృతి ।



18)

కాంచమాహారమిమ్మ అని శ్రీరాముడడుగ గనే శబరి యిట్లు
బల్కుచున్నది. శ్రీరామచంద్రా నేను కేవలశూద్రజాతి దానను. శ్రేష్ఠ
మగు క్షత్రియుడవగు నీకాహార మెట్లివ్వగలను అన

శ్రీరామచంద్రుడిట్లనియె "ఓశబరీ నేయి - క్షీరము - తైలపక్వ
భక్ష్యములను-వనమందును నదీతీరమందును బ్రాహ్మణుడైనను శూద్రుని
వలన పుచ్చుకొని భుజింపవచ్చును. మరియును జావయు - పాలును -
కాల్చిన కందమూలములు , పెరుగుతోగాని మానెతోగాని పక్వమైన
వాటిని - మజ్జిగయు శూద్రుడిచ్చినను భుజింపవచ్చును.

దేశభ్రంశమునను, ప్రవాసమందు, వ్యాధులయందు, మిక్కుటి
మగు కష్టములయందును తనశరీరమును రక్షించుకొనియే తీరవలయును
తరువాత ధర్మమాచరించి అపాపమును పోగొట్టుకొనవచ్చును, ఈమాట
లని శబరి వినయముతో శ్రీరాముని గూర్చి ఇట్లుపలికెను. అలా - అలా॥

క్షత్రియోత్తముడా! ఇచటికిఁ గొంది దూరములో దుర్గ
గందు. నేడుమంగళవారము. అచ్చట బ్రాహ్మణస్త్రీలు చాలామేరుగా
దుర్గనుఁబూజించుచున్నారు, ఓరామా! నీవునాతోడ నివ్వుడవచ్చిన
వేని యచ్చట విచిత్రములైన యన్నములు లభించగలవు. అందుచేత
నీవు వారితోషమునందగలవు.

జ్ఞాన విగ్రహుండగు శ్రీరాముడు శబరితో నిట్లు చెప్పెను,
నీవే యా దుర్గాలయమునకుఁ బొమ్ము ఆ విప్ర వనితలకు నామాటలు
చెప్పుము.

ఆశబరి యచ్చటికిద్రోయి బ్రాహ్మణస్త్రీలతో శ్రీరాముని మాట
లను చెప్పెను. వారును శీఘ్రముగా దుర్గాదేవికి నివేదనముచేసి యావం

దుర్గాం నివేద్య దాస్యామ ఇతి దేవాలయే విశుః॥ 34

కవాటాని దృఢం బధ్వా తూష్ణీ మాసీ ద్గిరీంద్రజా॥
తదాశ్చర్యమనా స్సర్వా ద్వారదేశే స్థితాః క్షణం। 35

తావ ద్దేవాలయే శబ్దో నిర్గత శ్శుశృవు స్త్రియః॥ 35½

అహమేవాత్ర సీతాస్మి రామ స్సాక్షా న్మహేశ్వరః ॥
యే భిన్నం మానయంత్యద్య మాం సీతాం రాఘవం హరం॥
తే కోటికల్పపర్యంతం రౌరవేషు వసంతిహి ।
అతో యూయం హి భో నార్యో మన్నాథం చ జగత్ప్రభుం।
తో షయధ్వం వరాన్నైశ్చ తచ్ఛేషేణ త్వహం తతః ।
తుష్టా భవామి గచ్ఛధ్వం క్షుధితం తం రఘూత్తమం ॥ 39

తచ్ఛృత్వా దుదృవు స్సర్వాః శబరీచరణానుగాః ।
తత స్సా శబరీ తాభ్యో దర్శయామాస రాఘవం ॥ 40

తా దృష్ట్వా రామ సౌందర్య మూచు ద్దుర్గావచ స్తదా ।
దుర్గావాక్యం శృణుష్వాద్య త్వహమేవాత్ర జానకీ
రామ స్సాక్షా న్మహాదేవో నాత్రభేదః కదాచన॥
మానయన్త్యత్ర భేదం యే రౌరవేషు పతంతితే 42



శ్రీరాముని కిడి దెమని విశ్వయించుకొని దేవ్యాలయమునకుఁ బోయిరి. ౩౪

అచ్చటికి బోయిచూడగా ఆలయ కవాటములన్నియు మూసి కొనిదుర్గాదేవి లోపలనుండెను. అంతవార లాయాశ్చర్యమునుఁజూచి యచ్చెరువాటుతో వాకిట నిలువంబడి యుండిరి. ౩౫

అప్పుడు లోపలనుండి శబ్దమొకటి వినబడెను. వారందరా శబ్దమును వినిరి. ౩౫॥

నేనే సీతాదేవిని. శ్రీరాముఁడు సాక్షాన్మహేశ్వరుఁడు సీతయైన నన్నును శ్రీరాముడయిన మహేశ్వరు నన్యథా తలంచినవారులు కోటి కల్పములవరకు రౌరవాదినరకములయందుఁబడి యుండగలరు; కావు ననో స్త్రీలారా! నాకు నాధుడును జగంబులకు బ్రభువగు శ్రీరాముని వరాన్నములచేఁ దృప్తుంగావించి తచ్ఛేషమును నాకు వివేదించిన యెడల నేను పరితుష్టురాలనయ్యెద. కావున నాకలిగొన్న శ్రీరామునియొద్దకుఁ బోయి యా మహాత్ముందృప్తునిఁగావింపుడు పొండు అని చెప్పెను. ౩౯

ఆ దుర్గాదేవి వాక్యములను విని విప్రవనిత లెల్లరు శబరీపాద విన్యాసముల ననుసరించి శ్రీరామునియొద్దకుఁబోయిరి. శబరియు నావిప్ర వనితలకు శ్రీరామునిఁ జూపించెను. ౪౦

వారు నారాముని సౌందర్యమునుఁజూచి దుర్గాదేవి వాక్యము లను శ్రీరామునకు వినిపించిరి. ఓ రామా! దుర్గావాక్యములను నినుము. 'నేను దుర్గాదేవినవియు శ్రీరాముడు సాక్షాన్మహాదేవుఁడనియు మాకు భేదములేదనియు ఎవ్వరుభేదమును దలచుచున్నారో వారలు రౌర వముల యందు బడగలరు అనియు" దుర్గాదేవి చెప్పినదని శ్రీరా మునితోఁజెప్పిరి. ౪౨

తత స్తా ప్రాహ శ్రీరామో విహస్య ముదితాననః।
యది దేవి చ తత్సత్యం తన్మ్యా త్రైవ గహనే వనే।
సీతారూపేణ సా దుర్గా మాం సమాయాతు సత్వరం। 43½

తద్రామవచనం శ్రుత్వా దుర్గాం తాః ప్రోచురేవ హి॥
దుర్గా శవాటముద్ఘాట్య సీతారూపేణ నిర్యయౌ 45

తో యపాత్రం కరే ధృత్వా యయౌ రామం స్మితాననా।
నమస్కృత్వా రామచంద్రం తత్పార్శ్వే సంస్థితాఽభవత్।

ఏతస్మిన్నంతరే రామ మాజగ్ము ర్బాంధవా స్తదా॥
సీతాం దృష్ట్వా చ విభ్రాంతాః పృష్ట్వా శ్రుత్వావిస్తరం।
బుభుక్షార్తా ప్రార్థితా రామం భోజనం దీయతామితి। 48

తత శ్శరాసనే బాణం సంధాయ జగదీశ్వరః
భువం భిత్వాచ పాతాళా జ్జలం తత్ర సమానయత్। 49

తత్ర స్నాత్వా చ రామోపి భుక్త్వా ప్రోవాచ సాదరం। 49½

వరయధ్వం వరాన్నార్యో యుష్మాకం యత్తు రోచతే। 50

ఇతి రామువచ శ్శ్రుత్వా స్త్రియః ప్రోచూ రఘూత్తమం।
జన్మాంతరేపి త్వం రామ దర్శనం దేహి నః పునః 51

తతస్తాసాం వచ శ్శ్రుత్వా రాఘవో వాక్య మబ్రవీత్। 51½



అంతశ్రీరాముడు ముదితాననుండయి యవ్వి ప్రవనితలతో విట్లు చెప్పెను. దుర్గాదేవి విజముగా సీతయైనయెడల నాదుర్గ సీతారూపమున నాయొద్దకు రావలయును. ౪౩½

అవ్వి ప్రవనితలు శ్రీరాము వాక్యములను దుర్గాదేవికి జెప్పివిపించిరి. వెంటనే తలుపులు దీసుకొని సీతారూపమున దరించి బయటి దేరెను. ౪౫

దుర్గ జలపాత్రమునుఁ జేతియందుంచుకొని చిరునగవులతోఁ గూడినదియై శ్రీరామునియొద్దకువచ్చి శ్రీరామునికి నమస్కరించి యాతని ప్రక్కన నిలుచుండెను.

ఇంతలో శ్రీరాముని యొద్దకు బంధువులువచ్చిచేరిరి. సీతనుజూచి సంభ్రాంతులై యంతయునడిగి యావృత్తాంతమునువిని ఆకలి యగుచున్నది భోజనమునిడవలయునని శ్రీరామునడిగిరి. ౪౮

అంత జగదీశ్వరుడగు శ్రీరాముడు శరాసనంబున బాణమును సంధించి భూమిని భేదించి పాతాళమునుండి జలమునుపరప్పించెను. ౪౯

ఆ నీటియందు స్నానము చేసి, భోజనము చేసి యాప్తులతో శ్రీరాముడు వినయముగా విట్లు చెప్పెను. ౪౯½

ఓ స్త్రీలారా! మీకిష్టము లెవ్వియో యావరములను గోరుడు. ౫౦

అని శ్రీరాముని వచనము లాలించి ఓ రామా! మరియొకజన్మము నందును నీ దర్శనము నీయవలయునని కోరిరి. ౫౧

వారల వాక్యములను విని శ్రీరాము డిట్లుచెప్పెను. ౫౧½

ద్వాపరే కృష్ణరూపేణ యుష్మాకం దర్శనం మమ।
భవిష్యతి వనే యజ్ఞే త్వన్నయాచ్ఛా ప్రజ్ఞతః
ద్విజపత్న్యస్తదా యూయం భవిష్యథ స్త్రియో వనే। 52

1ఇయంతు శబరీ పత్నీ విప్రస్యైవ భవిష్యతి।
మద్దర్శనార్థ ముద్యుక్తా మేనామస్యాః పతిర్యథా।
స్తంభే బధ్వా మహాదండం స కరిష్యతి వైగృహే।
తేనేయం మద్గతమనా వనే యాస్యతి మాం ప్రతి॥
భిన్నదేహేన శబరీ కౌతుకం తద్భవిష్యతి।
అంతే మల్లోక మాసాద్య భోక్ష్యధ్వం సుఖముత్తమం। 55

ఇతి దత్వా వరాంస్తాభ్య స్సీతా మాహ పురస్స్థితాం
సుఖం యాహి స్థలం స్వీయం తథేత్యుక్త్వా విదేహజా।
రామం ప్రణమ్య స్త్రీయుక్తా యయౌ దేవాలయం పునః
రామోపి బంధుభృత్యాద్యై ర్యయౌ నిజపురీం ప్రతి। 57

2 తదా సర్వే భక్తజనా రామమేవ మనోదిరే। 57½

నారాయణాచ్యుత జనార్దన వాసుదేవ
గోవిందమాధవ ముకుంద రమేశ విష్ణో
సంకర్షణాజ నరసింహ పరాపరాత్మ
న్రామోరుగాయ శివ వామన పాహి భక్తాన్॥ 58½

1) ఆనందరా॥మ కాంర స।
2) ఆనందరా. రా. కాం ర సర్గః



ద్వాపర యుగమున శ్రీకృష్ణ రూపమున నవతరించ గలను. అప్పుడు నా దర్శనము మీకు లభించగలదు. యజ్ఞమునందన్నము గోరు ప్రసంగ వశమున మీకు దర్శనము కలుగ గలదు. మీరు బ్రాహ్మణ పత్నులుగా నుండగలరు. ౫౨

యీ శబరస్త్రీ యా బ్రాహ్మణుని ధర్మపత్నిగా పుట్టగలదు. ఈమె నన్ను చూడగోరినదై బయలుదేరగా నీమె భర్త తన యింటియందీమె నొక స్తంభమున గట్టివేసి కఠినముగా శిక్షించును. అప్పుడీమె మద్గత మనస్కయై మరియొక శరీరమును ధరించి నాయొద్దకు బయలుదేరి రాగలదు. ఇచ్యుది చూచువారలకు గడుం గడు యచ్చెరువాటు నొద వించును, కడపట మీరందరు నాలోకమునకు వైకుంఠమునకు వచ్చి సుఖము బడయగలరు. ౫౫

అని వారలకు వరములవిచ్చి తన యెదుట నున్న సీతతో నిట్లు చెప్పెను, నీవు నీ స్థలమునకు బొమ్ము. అని చెప్పగానే విదేహ నందినీ రూపమున నున్న దుర్గయు నా విప్రస్త్రీ పరివేష్టితయై దేవ్యాలయమునకు బోయెను. శ్రీరాముడును బంధు భృత్యాదులతో స్వనగరమునకుఁ బోయెను. ౫౬

ఆ సమయమున భక్తులందరు రామునిట్లు స్తుతించిరి. ౫౭॥

నారాయణా! అచ్యుత! వాసుదేవా! గోవింద! మాధవా! ముకుంద! లక్ష్మీనాథ! విష్ణు! సంకర్షణా! పుట్టుకలేవివాడా! పరాపరాత్మ! నరసింహ! శ్రీరామా! శివా! భక్తులమయిన మమ్ము కాపాడుము. ౫౮॥

యేనేదం వికృతం విశ్వం విశితా యేన చేతనం।
యస్థితం యత్ప్రతిష్ఠంచ తస్మై సర్వాత్మనే నమః 19½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
త్రయోదశస్సర్గః

## చతుర్దశస్సర్గః

1 ఏకదా రాఘవో రాత్రౌ పారిజాతతరో రధః।
నిద్రితో హేమపర్యఙ్కే జానక్యా స్పర్శనం వినా॥ 1

ఏతస్మిన్నంతరే తస్యాం రాత్రౌ తే రామరక్షకాః।
ద్వారపాశ్చాపి దాస్యశ్చ దాసాద్యా స్సకలా స్తదా।
యయు ర్వై కీర్తనం శ్రోతుం క్వాపి రామస్య భక్తితః 2½

దృష్ట్వా తం సమయం వేగా త్కామబాణప్రపీడితాః।
పౌరాణాం శతనార్య స్తా స్సర్వా రామపుర స్థితాః। 3½

తదా తాసా మభిప్రాయం జ్ఞాత్వా చ రఘునందనః।
అబవీ న్మధురం వాక్యం శృణుధ్వం ప్రమదోత్తమాః। 4½

1 ఆసంద రా - రాజ్ఞి తా - 4 సః



19) జగమును వికృతమునైన యీజగత్తును ఎవ్వడు ప్రవేశించుటచే
నిమ్మది సచేతనమాయెనో ? ఎవ్వనియందు లీనమైయుండునో యట్టి
సర్వాత్మస్వరూపునకు నమస్కారము. 19½

ఇది శ్రీ రామాయణ సారోద్ధారమున ఉత్తర
కాండమున పదమూడవ సర్గము
సమాప్తము

## పదునాల్గవ సర్గము

ఒకానొకప్పుడు శ్రీరామచంద్రుడు పారిజాతవృక్షము యొక్క
క్రిందిభాగమున బంగారు మంచమునందు సీతాసంస్పర్శనములేక నిద్రించి
యుండెను. 1

ఇంతలో నారాత్రి సమయమున నెప్పటనో శ్రీరామ సంకీర్తన
జరుగుచుండ శ్రీరామరక్షకులును ద్వారపాలురు దాసదాసీ జనంబులును
అందరు నప్పటికి నామసంకీర్తన శ్రవణమునకుఁ బోయియుండిరి.
2 - 2½

ఆసమయమునఁ బౌరకాంతలు నూర్గురు. ఇదియేమంచి సమయ
మని తలంచి మన్మథబాణ పీడితలై శ్రీరామచంద్రుని యెదుటికి వచ్చి
నించిరి. 3½

ఆంత శ్రీరామచంద్రుం డాయుత్తమాంగనల యభిప్రాయంబు
నెరింగి మధురంబులగు వచనంబులచే నిట్లుపలికెను. 4½

ఏకపత్నీవ్రతం మేస్తి మాళ్యతుల్యా స్త్రియో మమ ॥
ఇతరా స్సకలా స్సీతాకారహితా ఇహ జన్మని । 5½

కరిష్యామి న సందేహః కృష్ణరూపేణ వై సుఖం 6

నానాన్యపాణాం యుష్మాకి ర్భవధ్వం బాలికా స్తదా
కరిష్యామి వివాహాంశ్చ యుష్మాభి ర్ద్వారకాపురే
షోడశస్త్రీసహస్రాణా మూర్ధ్వతోన్యా శ్శతం త్వహం 7½

ఇతి రామవచ శ్శ్రుత్వా యయు స్స్వం స్వం గృహం ప్రతి ।

ఏతస్మిన్నంతరే రామో రోదనం నగరాద్బహిః
శుశ్రావ స్త్రీకృతం ఘోరం కిమిదం చేతి విస్మితః 9

ప్రేష్యదూతా స్సీకీర్తనస్థా నాహ్వయామాస వేగతః
రామదూతా స్తథోచుస్తా న్కథం శ్రీరామకీర్తనం
అసమాప్తం విహాయాద్య గంతవ్యం స్వామినం ప్రతి 10½

తచ్ఛ్రుత్వా విస్మితో భూత్వా లక్ష్మణం ప్రాహ రాఘవః
మత్కీర్తనసమాసక్తా న్నాహం దండయితుం క్షమః
ఇత్యుక్త్వా తాం తు రుదతీం పునశ్శ్రుత్వా బహిః ప్రభుః
సలక్ష్మణో విమానేన గత్వా తామాహ రాఘవః 12½



నాకు ఏకపత్నీవ్రతము గలదు. మీరునాకు తల్లుల వంటివారలు. పరస్త్రీలయొక్కరూపకథనము తలంచిన స్త్రీలందరు నాకేజన్మమునఁ దల్లులవంటి వారలు. 3½

నేనుకృష్ణుడనుగా నవతరించి నప్పుడు మీకు సుఖమును కల్గించ గలను. 4

మీరలాయాదాజులకుఁ బుత్రికలుగా జన్మించుడు. ద్వారకా నగర మున మిమ్ములఁ బరిణయ మాడఁగలను అప్పుడు నాకుఁ బదునారు వేల మందిభార్యలుందురు. వారికి పైన మిమ్ములమార్గరను వివాహమాడ గలను. 5-6½

అనిచెప్పుచున్న శ్రీరామచంద్రుని వాక్యములను విని యాప్రమదోత్తంసలు తమతమ యిండ్లకుఁ బోయిరి.

యింతలో శ్రీరామచంద్రుఁ డయోధ్యానగరము వెలుపల నొక యువిద యేడ్చుచుండ నారోదనధ్వని వినెను. వివి యిదియేమని చాల యచ్చెరువందెను.

అంత శ్రీరాముఁడు కీర్తనస్థానమునందున్న దూతలను బిలిపించెను. వారును శ్రీరామసంకీర్తనము పూర్తిగాకయే మేమెట్లురాగలము. అని జవాబుచెప్పి పంపిరి. 10-10½

ఆసమాధానమునువిని విస్మితుండై శ్రీరాముఁడు లక్ష్మణునితో విట్లు చెప్పెను. " ఓ లక్ష్మణా! నా సంకీర్తనము నందున్న వారలనెట్లు శిక్షింపగలను. " అని చెప్పి తాను లక్ష్మణ సమేతుడై పుష్పక విమానమున సచ్చోటికేగి యేడ్చుచున్న యా యబలతో విట్లు చెప్పెను. 12½

కింతే దుఃఖం వదస్వాద్య కా త్వం రోదిషి వైకథం 13

ఇతి రామవచ శ్శృత్వా సా రామం వాక్య మబ్రవీత్ 13½

నిర్మితా విధినా పూర్వం నిద్రానామ్నీ త్వహం ప్రభో
దత్తం తేన మమ స్థానం కుంభకర్ణే చిరం సుఖం
తతో నష్టనివాసాహం కుత్ర మే వసతిః ప్రభో 15

తత్తస్యా వచనం శృత్వా రాఘవో వాక్య మబ్రవీత్
స్మృత్వా దూతకృతం పూర్వం తథా క్రోధేనచోదితః 16

నిద్రే శృణు వచో మేద్య తే స్థానం కీర్తయా మ్యహం
పాపాత్మానో నరా భూమ్యాం యే శృణ్వంతిహి కీర్తనం
పురాణశ్రవణం వేదపఠనం పూజనం జపం
తపో ధ్యానం చ హోమాది యద్యత్కుర్వంతి పాపినః॥
జడే బాలేధ గుర్విణ్యా ముపవాసోత్తరాశితే
తథా విద్యార్థిని శ్రాంతే నాంతే జాగరకాముకే
ఏతేషు తే స్థలం దత్త మేతా న్మోహయ మద్వరాత్ 19½

తద్రామవచనా త్తేషు వాసం నిద్రాఽకరో త్సుఖం
సలక్ష్మణః పుష్పకేన సాకేత మగమద్ధరిః 20½



ఓయబలా? నీవెవ్వతెవు. ఏల యేడ్చుచున్నావు. నీ దుఃఖకారణ మేమి ? అని యడిగెను. ౧౩

అనియడుగగా నాయబల శ్రీరామునితో నిట్లు చెప్పెను. ౧౩॥

ఓదేవా ! నేనునిద్రయనుదానను. బ్రహ్మచేఁబూర్వము సృజింప బడితిని. అతడునన్ను కుంభకర్ణునియందు నివసింప వలయుననిచెప్పెను నేనట్లే చిరకాలమాతనియందు వివసించుచుంటిని అతఁడుమరణించెను. నాకు నివాసస్థానము లేక పోయినది. ఓదేవా ? నెనెచ్చోటనుండ వలయునో యానతిండు. అని యడిగెను. ౧౪-౧౫

ఆ నిద్రాదేవి వచనమునువిని పూర్వము దూతలు పలికిన వాక్యములను స్మరించి మిక్కిలి క్రుద్ధుండై యిట్లుపలికెను. ౧౬

ఓనిద్రాదేవీ ? నామాటలాలింపుము. నీకు దగిన నివాస స్థలము జెప్పుచున్నాను. వినుము. భూలోకమున పాపాత్ములై యెవ్వరుహరికీర్తనమును వినుచున్నారో పురాణములను వినుచున్నారో వేదపాఠములను వినుచున్నారో వారలయందు. పూజాజపహోమస్వాధ్యాయములనుఁజేయుచున్నారో వారలయందును మూర్ఖునియందును బాలునియందునుగుర్విణియందును. ఉపవాసముకొనఁ మరునాడు పారణముసేసిన వారలయందును. విద్యార్థియందును, బడలిక చెందినవానియందును. నాల్గవయామమున జాగరణచేసిన వారలయందును. కాముకుని యందును అవహిల్లియుండుము. వీరియందు నీకునివాస మీయబడినది. వీరినివావరముచే మోహింపజేయుము ౧౯॥

అని శ్రీరాముడు వంచింప నాదేవుని యాజ్ఞానుసారముగా నిద్రాదేవి పైవారియందు నివసించుచుండెను. శ్రీరాముఁడును లక్ష్మణసమేతుండై సాకేతనగరమనకుం బోయెను. ౨౦॥

15తదా జానకీవాక్యా త్కాళింద్యా స్సైకతే శుభే
నిశాయాం హేమపర్యంకే సుఖం సుప్వాప రాఘవః 21½

స్త్రీరూపేణాథ కాళిందీ రామాంఘ్రిం సంస్పృశ చ్ఛనైః 22

అథరామ స్స తాం ప్రాహ కిమాగమనకారణం 22½

సా ప్రాహ తం విలజ్జంతీ సర్వాం త్వం వేత్సి రాఘవ 23

తత్తో రామోఽబవీ ద్వాక్యం సైకపత్నీవ్రతం మమ
ద్వాపరే కృష్ణరూపేణ త్వాం కరిష్యా మ్యహం స్త్రీయం
వినా హేనైవ గచ్ఛాద్య తదా భోక్ష్యసి మత్సుఖం 24½

ఇతి శ్రుత్వా రామవాక్యం నత్వా తూష్ణీం యయా నదీ 25

26స్మితపూర్వం ప్రాహ సీతా నాథ రాఘవ సువ్రత
యువయో ర్భాషణం సర్వం విశ్రుతం ఛద్మనా మయా
త్వత్సమో నాస్తి లోకేషు పురుషేషు దయానిధే 26½

ఇతి సీతావచ శ్శ్రుత్వా రాఘవో ప్యాహ జానకీం 27

---

1) ఆనందరా. రాజ్యకాం. 6వ స॥

2) యాజ్ఞవల్క్యరా॥



ఒకానొకప్పుడు సీతావచనాను సారముగా శ్రీరాముడు యమునా నదీ కచ్ఛప స్థలంబున హేమమయపర్యంకంబున సుఖముగా నిదురించి యుండెను. 20½

యమునానదియు నొక స్త్రీరూపమును ధరించి శ్రీరాముని పాదమును స్పృశించెను. 21

అంత శ్రీరాముడు "నీవేల వచ్చితివి" అని యడిగెను. 21½

ఆమెయు సిగ్గుతో "రాఘవా! నీకన్నియు దెలిసియుండియు నేల నన్నిట్లడుగుచున్నావు" అని చెప్పెను. 23

అంత శ్రీరాముడిట్లు వలికెను. "ఓ యదిలా! నాకేకపత్నీవ్రతము గలదు. ద్వాపరయుగమున శ్రీకృష్ణుడనుగా నవతరించ బోవుచున్నాను. అప్పుడు నిన్ను యథాశాస్త్రీయముగా నుద్వాహవిధానముగా వరింప మాదగరును. అప్పుడునీవు నాసుఖము నను భవించగలవు. 24–24½

అనిచెప్పినరాముని వచనరచనలాలించి యాయమునయు నూరక పోయెను. 25

సీతయు చిరునగవులో శ్రీరామునిఁ గూర్చి యిట్లు చెప్పెను. "ఓ రామా! మంచివినయము గలవాఁడా! మీ యిరువురి సంభాషణము వంచన వ్యాజమున వినియున్నాను. ఓ దయాసముద్రుడా! లోకమున నీవంటి పురుషుడులేడు. 26½

అని సీతచెప్పగా నా వచనములనువిని శ్రీరాముఁడు సీతతో నిట్లు వలికెను. 27

వియోగ మావయోశ్చాపి భవిష్యతి పునఃప్రియే
పతిచేష్టాంచధర్మజ్ఞా చ యా స్త్రీ పశ్యతి సా సతీ
వియుక్తా పతినా దుఃఖ మవాప్నోతి న సంశయః 28½

తచ్ఛ్రుత్వా దీనయా వాచా సీతా రాఘవ మబ్రవీత్ 29

అజ్ఞానం క్షమ్యతాం నాథ మావిసర్జయ మాం పునః 29½

కామాహ రామచంద్రోపి దశసాహస్ర వత్సరాన్
న త్వాం త్యక్ష్యామి వై దేహి తతో గచ్ఛసి భూతలం 30½

ఇతి రామవచ శ్శ్రుత్వా జానకీ ముదమాప సా
తతో రామోపి సైన్యేవ సీతయా స్వపురీం యయౌ 31½

1అధావ్య త్సంప్రవక్ష్యామి రాఘవస్య చ వైభవం 32

శ్రీరామోద్వాహసమయే వాయకో భక్తిసంయుతః
రామసత్కృణయో శ్చైవ దృష్ట్వా వాసాంసి తోషితః
తేన కృష్ణస్య సారూప్యం ద్వాపరే స జగామహ
తదిదం తే ప్రవక్ష్యామి విస్తరేణ యథాతథం 34

---

1) శివరామాయణే।



ఓ ప్రియురాలా ! మన యిరువురకు గొంత కాలమునకు విప యోగముసంభవింపగలదు. యేస్త్రీపతివ్రతయైనను తనభర్తచేష్టలనుధర్మ ముతో జూచుచున్నదో యాయబల నిస్సందేహముగా భర్తృవియోగము పొందగలదు. చాలదుఃఖములనుఁ బడయగలదు. ౨౮-౨౮½

అని శ్రీరాముడు చెప్పగా నామాటలనువిని సీతాదేవి దీనయై శ్రీ రామచంద్రుని గూర్చి యిట్లుచెప్పెను. ౨౯

ఓనాథ ! నాయీ యజ్ఞానమును క్షమింపుము. మఱల నన్నువిడు వకుము. అని చెప్పెను. ౨౯½

శ్రీరామచంద్రుడును సీతతో నిట్లుచెప్పెను. ఓసీతా ! పదివేల సంవత్సరములవరకు నిన్నువదలి పెట్టుటలేదు. అటుపిమ్మట భూగర్భ మునకుఁ జేరగలవు. ౩౦½

అని చెప్పుచున్న శ్రీరామచంద్రుని వాక్యములను విని సీత చాల సంతసించెను. శ్రీరాముడును స్వసైన్యముతోడను సీతతోడఁ గూడిన వాడై స్వపురమునకుఁ జేరెను. ౩౧½

మఱియు శ్రీరామచంద్రుని మఱియొక వైభవమునుఁ జెప్పు దున్నాను. ౩౨

శ్రీరామచంద్రుని వివాహమున నొకనాయకుఁడు శ్రీరామలక్ష్మణు లకు వస్త్రములిచ్చి చూచిసంతోషించిన వాడై కృష్ణావతారమున శ్రీ కృష్ణుని సారూప్యమును బొందెను. అవృత్తాంతమునంతయు విపు లముగా జెప్పెదను. ౩౪½

1మిథిలానగరే పూర్వం వాయకో హరిభక్తికృత్
శ్రీరామోద్వాహసమయే సీరధ్వజనృపాజ్ఞయా
రామలక్ష్మణవేషార్థం వాసాంసి రచయన్కిల
లఘుసూత్రైః పరిచయ న్కుశలో వస్త్రకర్మసు 36

కోటికందర్పలావణ్యౌ సుందరౌ రామలక్ష్మణౌ
తౌ వీక్ష్య వాయకో రాజ న్మోహితో భూ న్మహామనాః 37

అహం స్వహస్తై ర్వస్త్రాణి తయో రంగేషు సర్వతః
పరిధానం కారయామి చేత్థం చక్రే మనోరథం 38

మనసాపి వరం రామో దదౌ తస్మా దశేషవిత్
ద్వాపరాంతే భారతే చ భవిష్యతి మనోరథం 39

శ్రీరామస్య వరాత్సోయం మధురాయాం బభూవ హ
తయో ర్వేషం కారయిత్వా తత్సారూప్యం జగామ హ 40

1శివః॥ కుబ్జైవాభూ చ్ఛూర్పణఖేత్యుక్తం పూర్వం మయైవహి
తథైవ కాలనేమిశ్చ కంపోఽభూ దిత్యుదీరితం 41

రజకో రజకశ్చాభూ త్తద్వక్ష్యామి విశేషతః
కుబ్జాభూ త్పూతనా యక్ష నరకో దుందుభిః కిల 42

పాండవాః పంచసంఖ్యాకాః పంచాయుధభవా స్మృతాః
సంకర్షణో లక్ష్మణో భూ ద్రామోకృష్ణస్స్వయంహరిః 43

---

1) గర్గసంహితాయాం మధురాఖండే ౧౦ అధ్యాయే బహునాత్యునారదసంవాదే॥



పూర్వము మిథిలానగరమున నొకతంతునాయుడు మిక్కిలి విష్ణుభక్తుడుండెను. శ్రీరాముని వివాహసమయమున సీరధ్వజమహారాజాజ్ఞచే శ్రీరామలక్ష్మణులు ధరించుటకై వస్త్రములను సన్నని నూలుపోగులచే దయారుచేయుచు వస్త్రములను నేయుటలో నేర్పరిగాయుండెను ౩౬

అతడు కోటిమన్మథలావణ్యముగల శ్రీరామలక్ష్మణుల జూచి మోహితుండాయెను. ౩౭

అతడు తాను తయారుచేసిన వస్త్రములను స్వయముగా నారామలక్ష్మణులకు గట్టబెట్టవలయునని కోరెను. ౩౮

సమస్తము వెరింగిన శ్రీరాముడు తన మనంబున ద్వాపరయుగాంతమున భారతమున నితని మనోరథము నెరవేరగలదు. ౩౯

శ్రీరాము వరము ననుసరించి యాతడు మధురానగరమున జన్మించెను. అచ్చట శ్రీకృష్ణబలరాములకునలంకారముచేసి తత్సారూప్యమును బొందెను. ౪౦

పార్వతితోఁ బరమేశ్వరుడుఁ జెప్పుచున్నాడు

కుబ్జయె శూర్పణఖయని పూర్వమే చెప్పియుంటిని అట్లె కాలనేమియె, కంసుడుగా జన్మించెననియు జెప్పియుంటిని. ౪౧

చాకలివాడు చాకలివాడుగా జన్మించెను. ఆవృత్తాంతమును విశేషించి చెప్పఁబోవుచున్నాను కుబ్జపూతనయను యక్షస్త్రీగా నాయెను. దుందుభి నరకానురుఁడాయెను. ౪౨

బదాయుధములు పంచ పాండవులుగానైరి. లక్ష్మణుడు బలరాముడుగా నాయెను సాక్షాచ్ఛ్రీమహావిష్ణువు కృష్ణుడాయెను. ౪౩

తద్దైవ వానరా స్సర్వే గోపబాలా ఇతి ధ్రువం
గోపాలగోపికా స్సర్వే మునిసంఘా ఇతీరితం
తద్దైవ శ్మశ్రుయ స్సర్వే సవత్సా గావ ఇత్యపి.॥ 4½

ఇతి శ్రీరామాయసారోద్ధారే ఉత్తరకాండే
చతుర్దశ స్సర్గః

## పంచదశ స్సర్గః

1 అథ్థైకదా రామచంద్రో మృగయార్థం వనం యయౌ
ఏకాకీ హయ మారూఢో వివేశ గిరిగహ్వారం 1

అథ రామః కేసరిణం జఘాన శితపత్రిణా
తతస్స దివ్యరూపేణ వత్సా ప్రాహ రఘూత్తమం 2

పురా విద్యాధరశ్చాహం మయా నీతా పతివ్రితా
మునిపత్నీ హఠాత్తైవ తయా శప్తస్త్వహం విభో 3

తదా మయా ప్రార్థితా సా పున ర్మా మాహ రాఘవ
చిరా ద్రామశరస్పర్శాచ్ఛాపా న్ముక్తిర్భవేత్తవ 4

---

1 ఆనందరా॥ రాజ్యకాండేపూర్వార్ధే ౧౧ స



అప్పుడావానరులందరు గోపాలదారకులైరి. గొల్లవారు, గోపికలందరు మునులని చెప్పియుంటిమి అప్పటి వేదమంత్రాలయు దూడలతో గూడిన గోవులుగా జన్మించినవి. ౪౪॥

శ్రీ రామాయణ సారోద్ధారమున ఉత్తరకాండమున పదునాల్గవ సర్గము సమాప్తము.

## పదునైదవ సర్గము

తరువాత నొకానొకప్పుడు శ్రీరామచంద్రుఁడేకాకియై యుత్తమాశ్వము నెక్కి గిరిగహ్వరమునుఁ జొచ్చెను. ౧

అంతట శ్రీరామచంద్రుడు వాడియైన బాణముచే నొక సింహమునుఁ గూలనేసెను. ఆ పంచాస్యంబును దివ్యరూపంబున శ్రీరాముని మ్రొందిలిచి యిట్లు పలికెను. ౨

ఓ దేవా! పూర్వము నేనొక విద్యాధరుండను. అట్టి నేను పతివ్రతయగు మునిభార్య నొకర్తుకను బలాత్కరించగా నాయమ నన్ను శపించెను. ౩

అప్పుడు నేనామెను ప్రార్థింప నాయమ ప్రసన్నురాలై 'శ్రీరామచంద్రుని శరంబును స్పృశించి శాపవిముక్తుండవు కాగలవు" అని యనుగ్రహించెను. ౪

అతో ద్య త్వచ్ఛరస్పర్శా చ్ఛాపాన్ముక్తా శ్చిరాదభూత్
ఇత్యుక్త్వా రామ మామంత్ర్య స్వర్గం స ప్రయయౌ ముదా 5½

కించి ద్దూరం తతో గత్వాఽగ్రే ప్రకాశం దదర్శ సః 5½

తత్ర ద్రోణ్యాం పర్వతస్య తపస్యంతం స్త్రియః ప్రభుః
దదర్శ రామ శ్చత్వారః కించిదంతర సంస్థితాః 6½

తా ఊచుః కామబాణేన పీడితా రాఘవం ముదా
భవ భర్తా త్వనేనాద్య గాంధర్వ విధినా వనే 7½

తత స్తాసాం వచ శ్శ్రుత్వా రాఘవో వాక్య మబ్రవీత్
ద్వాపరే కృష్ణరూపేణ యూయం క్రీడా భవిష్యథ
మిత్రవిందా వగ్నచిత్తీ మద్రాన్యా లక్ష్మణాహ్వయా
ఏవం నామాని యుష్మాకం భవిష్యంతి తదా మయా 9½

భవిష్యంతి వివాహాశ్చ సర్వేషాం నాత్ర సంశయః 10

తద్రామ వచనం శ్రుత్వా కించిత్తుష్టమనా స్త్రియః
రామం ప్రోచుః పునర్వాక్యం త్వమత్రాగంతు మర్హసి 11

దుందుభిర్నామ దుష్టాత్మా మయపుత్రో మహాబలః
తిష్ఠ త్యత్రైవ భో రామ తం హత్వా స్త్రీశతంబరం 12



కాన విప్పుడీ దాణసంస్పర్శనముచే జీరకాలమునకు శాపవిమోచనము గల్గెను. అని చెప్పి శ్రీరాము నామంత్రణముచేసి స్వర్గమునకు బోయెను. ౪

అంత శ్రీరాముడు కొంతదవ్వేగి యచ్చట నొక వెలుగును జూచెను. ౫

అచ్చట పర్వతద్రోణియందు తపంబొనరించుచున్న నల్వురు స్త్రీలంగాంచెను. ౬

వారలు శ్రీరామచంద్రుం జూచి మన్మధబాణాహతలై శ్రీరాముని "నీవు మాకు భర్తవగుమని" కోరిరి. గాంధర్వ వివాహవిధిచే మమ్ము వరింపుమనియుఁ గోరిరి." ౭

వారి వలుకు లాలించి శ్రీరాముడిట్లు చెప్పెను. " ద్వాపరయుగమున శ్రీకృష్ణుఁడనుగా నవతరించఁగలను. అప్పుడు మీరునల్వురు వాకు ప్రియురాండ్రు కాఁగలరు. 1. మిత్రవింద 2. నగ్నచిత్తి 3. మద్ర 4. లక్ష్మణ అను పేరుల మీకుఁ గలుగ గలవు. ౯

అప్పుడు మీనల్వురగ్నిసాక్షికముగాఁ బరిణయమాడఁ గలను. ఇందులకు సందియము లేదు. ౧౦

ఆశ్రీరాముని వాక్యములనువిని యాస్త్రీలను శ్రీరామునిఁ గూర్చి యిట్లువలికిరి. ఓదేవా నీవిటురమ్ము. ౧౧

మిక్కిలిబలము గలవాఁడును దుష్టచిత్తుఁడగు మయుని పుత్రుడు దుందుభియనువాడు కలఁడు అతఁడనేకమంది స్త్రీలను ఆపహరించు కొనిపోవుటనే యున్నాఁడు. వానిని సంహరించి స్త్రీ సముదాయమును గాపాడుము. ౧౨

పాలయస్వేతి తచ్ఛ్రుత్వా దుందుభి ర్వాలినా హతః
స మయా నిహతో హాలీ చేత్యువాచ రఘూద్వహః 18

తద్రామ వచనం శ్రుత్వా దుందుభి ర్నిహత స్త్వితి
ఊచు స్సర్వా స్తదా రామ మానందోత్ఫుల్లలోచనాః 14

వయం బ్రాహ్మణపుత్ర్యశ్చ చత్వార స్త్వధ షోడశ
సహస్రాణి నృపాణాంవై వైశ్యానాం కన్యకాః పురం
సమానీతా బలాదేవ తేన దుందుభినా ప్రభో 15½

లక్షస్త్రీ భి ర్వివాహోంశ్చ సర్వా నేకదినే త్వహం
కరోమీతి ప్రతిజ్ఞాయ స్త్రీ రత్నాని జహార సః 16½

యాని యాని జహారస్త్రీ రత్నాని రఘునందన
అస్యాం ద్రోణ్యాంస్థాపితాని దత్వా ద్వారిశిలాంవరాం 17½

పున శ్చిరం గతో దైత్యో వయ మత్రైవ సంస్థితాః 18

వర్తంతేస్మే నృపాణాంచ వైశ్యానాం బాలికాః ప్రభో
వాయుపర్ణాశ నా స్సర్వా స్త్వయి చార్పిత మానసాః 19

తాభి శ్చనై స్తతో రామో యయౌ తురగసంస్థితః
యోజనో పరి తా స్సర్వాః దదర్శ రఘునందనః 20



అనియడుగ నాహాక్యమునువిని శ్రీరాముఁడు "ఆదుందుభి వాలిచే
మడిసెను. నేనావలినిఁ జంపిపైచితిని. ౧౩

ఆరామునివాక్యమునువిని "దుందుభిచచ్చెనని" శ్రీలందరానంద
వికసిత నేత్రలై శ్రీరామునితో నిట్లు వల్కిరి. ౧౪

ఓ ప్రభూ! మేమునల్వురము బ్రాహ్మణస్త్రీలము. క్షత్రియ వైశ్య
కన్యలు పదునారువేలమంది యాదుందుభిచే నపహరింపఁబడి యున్న
వారలు. ౧౫-౧౫½

ఆ దుర్మార్గుడు "ఒక దినముననే లక్షమంది స్త్రీలను బరిణయ
మాడవలయును." అని ప్రతిన యొనర్చి అంతఃపురస్త్రీలగు కన్నియల
నందర నతఁడపహరించి తెచ్చియున్నాడు." ౧౬½

అతడేయే యుత్తమస్త్రీల నపహరించుకొని తెచ్చెనో వారలనంద
రిని పర్వతద్రోణియందుంచి ద్వారముననొక పెనుశిల నడ్డముగా వైచి
పోవుచుండెను. ౧౭½

అతడు పోయి చాలకాలము గడచినది. మేముంధరము మాత్రము
ఇచటనే యున్నారము. ౧౮

ఓ ప్రభూ! నృపకన్యలు. వైశ్యకన్యలు గాలి ఆకులు తిని నీ
యందే తమ మనంబులు నర్పించి యిదిగో యివటికి సమీపమునసే
యున్నవారలు. ౧౯

అంత శ్రీరామచంద్రుడుఆకన్నియలతోడ గుర్రమునెక్కి బయలు
దేరి పోయి యోజనము గడచి యపట జూచెను. ౨౦

నిమీలితదృశ శ్చక్రుస్తా స్తపసా దగ్ధపూర్వనాః 20½

1అథ రామ శ్చనై స్సర్వాస్సస్పృష్ట్వా విజకరేణ తాః
కృత్వా కారుణ్య రూపాణు పూరితాః ప్రాహ సాదరం 21½

వరం వరయతాం శీఘ్రమిత్యువాచ రఘూత్తమః 22

తం వరా వ్వరయామాసు స్త్వం నో భర్తా భవ ప్రభో 23½

తతో రామముఖా చ్ఛ్రుత్వా చైకపత్నీవ్రతస్థితం
పరస్పరం తాః సమ్మంత్ర్య ప్రోచు స్సర్వాః మృగీదృశః 23½

మయావృత స్త్వయా చాయం త్వయాచవృత ఇత్యసౌ
ఏవం తాసు సర్వాసు వదంతీషు రఘూత్తమః 24½
శ్రుత్వా తద్వచనం రామ స్స్మేయ చిత్తే విచారయత్
బలాత్కారేణ మాం భోక్తుం మన్త్రియంతి పరస్పరం 25½

బ్రహ్మరుద్రమఘువాదయ స్సురా
యే చ సిద్ధమునయః పురాతనాః
తేపి యోగబలినో విమోహితాః
లీలయా తదబలాభి రద్భుతం 26½

యావదేవ న సమీపమాగతా స్తావదేవ వ్రజామ్యదృశ్యతాం

---

1) ఆనందరా రాజ్యకాండే ఎనిమిదవ



వారు కన్నులు మూసుకొని తపంబు సేయుచు దపంబుచేతఁ బ్రవ్యములై యుండిరి. 20½

శ్రీరాముఁడును వారినందరిని దన కరంబుచే మెల్లగా స్పృశించి మంచి యౌవనమును సౌందర్యమును కలిగించి యాదరంబుతో నిట్లు 21½
వెప్పెను.

మీరలు శీఘ్రముగా మీయిష్టములైన వరంబులమఁగోరుఁడు. అని 22
యడిగెను.

వెంటనే వారందరు " ఓప్రభూ! నీవు మాకు భర్తవు కావలయును " అని వరమును వేడిరి. 23½

శ్రీరామునివలన దానేకపత్నీవ్రతుఁడనుసమాచారమునువిని వారిలోనొకరు ఆలోచింపుకొని యిట్లుపలుకు చెప్పిరి. 23½

నాచే ముందుగావరింపబడిన శ్రీరాముఁడు మరల నీచేవరింపబడెను. నీచే వరింపబడిన రాముఁడు నాచే వరింపబడెను, " అనియిట్లు వారందరు చెప్పుకొనుచుండగా శ్రీరామచంద్రుఁడువిని తనమనంబున ఈస్త్రీలు బలాత్కారముగా నన్ననుభవించుటకు గోరుచున్నట్లున్నది" అని తలచెను. 24½

బ్రహ్మ, రుద్రుడు, ఇంద్రుడు, మున్నగు దేవతలును పురాతనులైన సిద్ధులు, మునులు, మిక్కిలి యోగాభ్యాసబలముగల వారలయ్యు స్త్రీలచే నవలీలగా మోహింప చేయబడిరి. చాలయాశ్చర్యము. 25½

ఈస్త్రీలు నాయొద్దకు వచ్చునంత లోపలనే యదృశ్యుడనయ్యెదనుగాక అప్పుడు నాయీ యేకపత్నీవ్రతము శుద్ధముగా నిలువఁగలదు, 26½

తర్హ్యా మేవ్రతమిదంసునిర్మలంనావ్యధాకథమహం కరోమ్యహం

తతస్తాభి ర్వేష్టమాన మాత్మానం వీక్ష్య రాఘవః
అంతర్ధాన మగా త్తత్ర తాసాం మధ్యే తృణాత్ప్రభుః 28½

కిం కుర్వంతస్త్వి మా స్సర్వా హ్యంతర్ధానం గతే మయి
ఏవం తాసాం కౌతుకం హి గుప్తరూపో దదర్శ సః 29½

అదృష్ట్వా రాఘవం స్సర్వాః కురర్య్యా ఇవ కాతరాః 30

స్త్రీలు చూచుట

త్యక్తేంద్రజాలికాం మాయాం కాంత దర్శయ సత్వరం
స్వాత్మానం సర్మణాయుక్తం ప్రాగ్రాసే మక్షికోపమం 31

హాకష్టం దుర్మితః కస్మా ద్ధాతా కిం రచితం త్విదం
జ్ఞాతం మహత్తరం తాపం కర్తుం న స్త్వాం సమాగతః 32

నజీవామో ధ జీవామః పున స్త్వద్దర్శనాశయా 32½

అస్మాం స్తత్ర నయ త్వం హి యత్ర నాథగతో వ్యసి

ఇత్థం విలప్య తా స్సర్వాః ప్రతీక్ష్య చ బహూక్షణం
రామం ద్రష్టుం వనే సర్వా బభ్రుస్తా ఇత స్తతః 34



అట్లుకానిచో వ్రతభ్రంశము గలుగఁ గలదు. అప్పుడు నేనేమి చేయఁ గలను. 33½

పిమ్మట స్త్రీలందరు శ్రీరాముని చుట్టుకొనుచుండగా చూచి శ్రీరాముడు వారల మధ్యమునందే యొకక్షణములో అంతర్ధానమాయెను. 34

నేనంతర్హితుడనుకాగా నీ యువిద లేమిచేయుచుందురో చూచెదనుగాక యని శ్రీరాముఁడు గుప్తరూపమున వారి చేష్టలనుఁ జూచుచుండెను.

అచ్చోట శ్రీరామచంద్రునింజూడక యాయుత్తమాంగనలు భీతహృదయలై ఆడలేళ్ళవలె భయమును జెందియుండిరి. 30

" స్త్రీలు చెప్పుచున్నారు "

ఓకాంతా! యీ ఐంద్రజాలిక మాయను విడువుము, వర్మయుక్తమగు మక్షికోపమగు స్వాత్మను నాశ్లేషించెదము. 31

అయ్యో కష్టము బ్రహ్మయేల నీశ్రీరాముని మాకుఁజూపవలయును తెలిసినది. ఓరామా! మాకు మిక్కిలి సంతాపమునుఁ గలిగించుటకై నీవుగన్పట్టితివి. 32

ఒకమేము బ్రతుకజాలము. ఒకవేళ బ్రదికినను శ్రీరామునిఁజూచుదనే బ్రతుకు చున్నారము. 32½

ఓనాథ! నీవెచటికేగు చున్నావో యచటికి మమ్మును గొనిపొమ్ము. 33

అవియిట్లు చాలాకాలము దుఃఖించి ప్రతీక్షించి శ్రీరామునిఁజూడ గోరి యా స్త్రీలరణ్యమునకుఁ బోయిరి. 34

వృక్షా న్వనేచరా న్రామో దృష్టోస్మాకం పతిర్న వా
ఏవం సర్వాస్తుపప్రచ్ఛా రామవిశ్లేషవిహ్వలాః 35

కేకే పిప్పలవృక్షాణా మధిపస్త్వం బ్రవీమి నః
రామో దృష్టోథవా నైవ వయం త్వాం శరణం గతాః
భో కదంబ వదస్వ త్వం తవ పృచ్ఛామహేవయం 36½

భోభో తులసి నో నాథస్త్వయా రామో నిరీక్షితః 37

పిక త్వ ముత్తరందేహి సదా శబ్దా వ్యరోషి హి 37½

భో వారణ మదోన్మత్త నృపవారణ రాఘవః
సప్తద్వీపపతి శ్శ్రీమా న్రామోరణ్యే నిరీక్షితః 38½

వదపుణ్యే సరిచ్ఛ్రేష్ఠే కిం తూష్ణీం సంస్థితాధునా 39

ఏవం తా రామవిశ్లేషసంభ్రాన్తా శ్చుశుచు ర్వనే
తత స్తా గండకీతీరం గత్వా గీతం ప్రచక్రిరే 40

నారీగీతాః

త్వద్వియోగతస్తప్తమానసాస్సర్వతో వనే శోకమాగతాః
ఏకదా ప్రభో దర్శనం దేహి నో వరాన్మాస్తుతే రతిః 41



వనమునకుఁబోయి శ్రీరామ వియోగజ్వరితలై యా యువిద లందరు " మాకునాథుఁడగు శ్రీరామచంద్రుని మీరుచూచితిరా ? యవి వృక్షములను వనేచరుల నడిగిరి. 34

ఓయశ్వత్థమా ! నీవు వృక్షరాజమవు మేమనిన్ను శరణుజొచ్చి తిమి. శ్రీరామునిఁ జూచితివా ? లేదా చెప్పుము అనియడిగిరి. 34½

ఓతులసీ! మానాథునిఁ జూచితివా? చెప్పుము. ఓకదంబవృక్షమా నీవుచెప్పుము. మానాథునిఁ జూచితివా ? 36

ఓపికమా! ఊరకశబ్దము చేయుచున్నావు మానాథునిఁజూచితివా? నీవైనా చెప్పుము. 36½

ఓవారణమా ! నీవు మదించి తిరుగుచున్నావు. యీ యరణ్యమున నెప్పటనైనా సప్తద్వీపపతియగు శ్రీమంతుఁడునుసృవకుంజరుడగు శ్రీరామునిఁ జూచితివా ? చెప్పుము. 37½

ఓమలయ మారుతమా? విజము చెప్పుము. సీతాముని జూచితివా ? పవిత్రమగు నోనదీ శ్రేష్ఠమా ? ఏలనూరకయే యున్నావు. 38

అని యీవిధముగా నాయబలలు శ్రీరాముని వియోగముచే సంభ్రాన్తలై యరణ్యమునదుఃఖించిరి, అటుపిమ్మట గండకీ పదీ తీరమునకుఁబోయి యీవిధముగా గీతములను గావించిరి. 40

నారీగీతలు

ఓప్రభూ! నీ వియోగముచే మేమందరము వంతప్త హృదయలై యీ యరణ్యమున దుఃఖించుచున్నారము. ఓదేవా ? ఒకమారు నీ దర్శనమునిమ్ము నీకుమాయందు రతి లేకపోయినను మాకు వరములనిమ్ము 41

కిం ప్రభోత్వయా జానకీ యదా తేన రక్షసా రణ్యముత్సృతః
స్వస్థలం హృతా గౌతమీతటా
త్తత్కృతే త్వయా నైవ శోచితం 42
బోధో రాఘవ మాకుప్యత్వం
క్రోధమాభజ దాసీష్వద్య పర్యంతం నహి
పశ్యంతీత్తం వాంఛామో నహి త్వత్తః కామం 43

దేహి త్వం నిజదర్శన లాభం
జనన్మన్యగ్రేర్వయ వరదానం
పాహి త్వం శరణం హ్యుపయాతాః
సర్వాస్తారయ నః ప్రణమామ॥ 44

త్వత్పాదపద్మవరసేవన మర్థయామో
జన్మాంతరే కురు దయాం కరుణా సముద్ర
నో చేత్తవాద్య విరహా న్నిజజీవితాని
త్యక్ష్యామ వీవ నియతం సహసా హ్యనింద్యాః॥ 45

మహాదేవః- నారీగీతం రాఘవశ్చాపి శ్రుత్వా
ప్రత్యక్షోభూత్ కామినీనా మధాగ్రే
దృష్ట్వారామం తా స్త్రియ శ్చాతితుష్టాః
ప్రోత్ఫుల్లాస్యా స్తంప్రణేము శ్శిరోభిః॥ 46
అథ రామో దత్తా తాభ్యోవరాంస్తాస్తోషయ న్ప్రభుః 46½
యూయం వృణుధ్వం భో నార్యో ద్వాపరే కృష్ణరూపధృత్
కరోమి పాణిగ్రహణం యుష్మాకం ద్వారకాపురి
యూయం నానాసృపాణాంచ భవధ్వం బాలికా స్తదా॥ 48



ఓప్రభూ ! జనకరాజనందినియగు సీత సీతోడ నరణ్య మధ్య మునుండ నా పాపాత్ముడగు రావణాసురుడు గోదావరీ నదీతీరము నుండి యామె నపహరించుకొని పోయెను. యామెపై నీవు విచారించి యుండలేదా ! ౪౨

ఓరామచంద్రా ! కోపింపకుము నీదాసురాంద్రమగు మాయందు క్రోధభావమునుంచకుము. ఈ విషయముగా బర్యంతమునుఁ జూచుటలేదు, నీవలనఁ గానుకమును గోరుటలేదు. ౪౩

ఓదేవా! నీదర్శనలాభమునిమ్ము. రాబోవుజన్మమునందైనవరకు నిమ్ము. మమ్ముగాపాడుము. నిన్ను శరణుఁ జొచ్చితిమి మమ్ములఁ దరింప చేయుము. నమస్కరించుచున్నాము. ౪౪

ఓ దయాసముద్రుఁడా ! నీపాదపద్మ నంసేవనమునుఁ గోరు చున్నారము. జన్మాంతరమునదయనుంచుము లేనియెడల నీవియోగమున మాజీవితమును విడుఁవగలము. ఈప్రాణములువిక్కిలినింద్యములు. ౪౫

పరమేశ్వరుడు చెప్పుచున్నాడు.-

శ్రీరాముడా నారీగీతమువిని యాకామినుల కప్పెదురఁ బ్రత్యక్ష మాయెను. ఆస్త్రీలను రామునిఁజూచి సంతోషించి వికసించిన ముఖము గంవారలై శిరంబుల నమస్కరించిరి. ౪౬

శ్రీరాముఁడు ఆయంగనా మణులకు వరంబులనిచ్చి సంతోషపర చెను. ౪౬½

ఓనారీమణులారా ! వినుడు ద్వారకాపురంబున ద్వాపరయుగం బున శ్రీకృష్ణుడనై యవతరించగలను. అప్పుడు మిమ్ముల నందఱ వివాహ మాడగలను. మీరు నారాజకన్యలుగా జన్మించఁగలరు. ౪౭

భౌమామర స్తదాయుం వై దుందుభి స్తు భవిష్యతి॥ 48½

తదా సర్వా న్మోచయామి హత్వా తం జగతీసుతం 49

తతో మయా సుఖేనైవ క్రీడధ్వం వా యథారుచి
తద్రామవచనం శ్రుత్వా సుఖమాపు ర్వరాంగనాః॥ 50

1తతస్తు పుష్పకం స్మృత్వా రామ స్తాభిర్యుతః ప్రభుః
సాకేతం ప్రాప్య తద్వృత్తం స్వబంధుభ్యో న్యవేదయత్ 51

2తతో విప్రాన్నృపా న్వైశ్యా న్సమాహూయ రఘూత్తమః
యా యస్య దుహితా నారీ యా యస్యాః పుత్రపుత్రికా
తస్మై తస్మై దదా తాం తా మేవం సర్వా విసర్జయత్॥ 52½

తే విప్రాద్యాః పున ర్జాతా మేనిరే బాలికాలికాః
తత స్స్వాంస్వాం పురీం నీత్వా నృపాః వైశ్యాః ప్రభోర్గిరా
నృపపుత్రై ర్వైశ్యపుత్రై స్తా సాం చక్రు స్సమంగళం
జన్మాంతరేణ తాస్సర్వాః కృష్ణః పత్నీః కరిష్యతి 54

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
పంచదశ స్సర్గః

---

1) శివరా 2) ఆనందరా ఇతి సః



తదుందుభియే నరకాసురుడుగా జన్మించగలడు అనరకాసురుడు
మున్నవలె మిమ్ములనందరి నపహరించగలడు 47½

అప్పుడా భూమినందనుడగు నరకాసురునిఁ జంపి మిమ్ములను
విడిపింపగలను. 48

అటుపిమ్మట నన్నువివాహమాది నాతోడసుఖముగా మీయిష్టము
వచ్చినటుల క్రీడించగలరు, అని చెప్పుచున్న శ్రీరాముని వచనము
లాలించి యాస్త్రీలందరు సంతోషించిరి. 50

అటుపిమ్మట శ్రీరాముడు పుష్పకవిమానమును స్మరించి
యక్కన్నియలతోడఁబుష్పక విమానము నెక్కియయోధ్యానగరమునకు
బోయి యీ వృత్తాంతమును బందుగులకు నివేదించెను. 51

అటుపిమ్మట బ్రాహ్మణులను క్షత్రియులను వైశ్యులనుఁబిలిపించి
ఎవ్వరెవ్వని కుమార్తెయో ఎవ్వరెవ్వని పుత్రునిపుత్రికయోవిచారించి
వారివారికి వారివారి నిచ్చివేసెను. 52½

ఆ విప్రాదులు తమతమ బాలబాలికలు మరలజన్మించిరని తలంచి
అంతనక్షత్రియులు వైశ్యులు శ్రీరాముయాజ్ఞను సారముగాఁదమపుత్ర
కును తమదమ నగరంబులకుఁ దీసుకొనిపోయి నృప కుమారులకును,
వైశ్యకుమారులకిచ్చి వివాహములను చేసిరి. మఱియొక జన్మంబున నా
స్త్రీలను శ్రీకృష్ణుడు తన భార్యలుగా జేసుకొనగలఁడు. 54

శ్రీ రామాయణ సారోద్ధారమునందుత్తర కాండమున
పదునైదవ సర్గము సమాప్తము

## షోడశ స్సర్గః

1అన్యద్రమ్యం వర్ణ్యతే హి మయా తచ్ఛృణు సాదరం
స్వకీయే రామచంద్రస్య లీలాకౌతుక ముత్తమం 1

ఏకదా రాఘవ స్త్సస్థౌ సభాయా మాసనోపరి 1½

ఏతస్మిన్నంతరే రాజా జనకస్స్వజనైశ్చరైః
ద్రాక్షాఫలాదిభిః పూర్ణా స్తథా పుష్పై స్సుపూరితాః
కరండికా ప్రేషితాశ్చ సాకేతంతు సహస్రశః॥ 3
యుక్తా స్సఖీభి స్సీతా సా క్రీడాశాలాస్థితా ముదా॥ 3½

సీతయా పోషితనవోద్యానపుష్పఫలాని వై
ఇతి ప్రతిలిఖితం దృష్ట్వా సీతా సంతుష్టచేతసా
2దృష్ట్వా కరండికా స్సర్వా స్త్స్వేకా ముద్ఘాటయ త్తదా॥ 5

తస్యాం హి కుసుమాన్యేవ దృష్ట్వా రమ్యాణి జానకీ
కరేణాదాయ పద్మం హి రాఘవా యార్పణం వినా
తత్సుగంధం చ జగ్రాహ నారం వారం ముదాన్వితా
కరండికాం పూర్వ వచ్చ సమాచ్ఛాద్య విదేహజా
స్థాపయామాస గేహే సా సర్వాస్తాశ్చ కరండికాః॥ 7½

తద్వృత్తం రామచంద్రోపి సర్వం జ్ఞాత్వా సభాస్థితః
చిత్తే విచారయామాస వారం వారం ముదాన్వితః॥ 8½

---

1) పులస్త్యరామాయణే 2) ఆ. రా. రా కా ౨౨ స॥

## పదునారవసర్గము

మరియు శ్రీరామచంద్రుని లీలాకౌతుకమును వర్ణించుచున్నాను వినుము. ౧

ఒకానొకప్పుడు శ్రీరామచంద్రుడు సభామంటపమున సింహాసనమునఁ గూర్చుండియుండెను. ౧౫

ఇంతలో జనకమహారాజు స్వజనులైన చారులద్వారా ద్రాక్షఫలంబులు మున్నగు ఫలంబులచేతను, పుష్పంబులచేతను. పూర్ణంబులైన బుట్టలను వేలకొలదులుగా నయోధ్యానగరంబునకుఁ బంపెను. ౩

సీతయు సఖీపరివృతయై క్రీడాశాలయందు సంతోషముగా నుండెను. ౩౫

" సీత బాల్యమునందుఁ బెంచిన ఉద్యానవనమునఁబూచినపూలు, పండ్లు" అవి యాబుట్టలపై వ్రాయబడియుండుటనుఁజూచి సీత మిక్కిలి సంతోషించి యాబుట్టలలో నొకబుట్టను దెరచెనుఁ ౫

అందు పుష్పములు మాత్రమే యుండెను, అది జూచి శ్రీరామున కర్పింపకయే సీత తానొక పద్మమును దీసుకొని పరిమళము నాఘ్రాణించి యాబుట్టను ముందువలెనేయాచ్ఛాదించియాబుట్టలనన్నిటిని తనయింటిలో బెట్టించెను. ౭౫

శ్రీరామచంద్రుడు సభయందున్ననాడై యావృత్తాంతమునంతయు నెరింగి సంతోషముతోఁ గూడినవాడై పలుమారు చిత్తంబున విచారించుచుండెను, ౮౫

సీతయేదం కృతం కర్మ యోగ్యం భువి స్మృతం న హి
యన్మయా పతినాఽభుక్తం పద్మ మాస్వాదితం తయా ।
అగ్నేష్వేవం స్త్రియ స్సర్వాః కరిష్యం త్యత్ర నై భువి ॥
సీతాదర్శితమార్గేణ తస్మా చ్ఛిక్షాం కరోమ్యహం । 10½

1 ఏవం మనసి నిశ్చిత్య నారదం స్మృతవా న్హరిః ॥
జ్ఞాత్వా స నారద స్సీతాగేహం ప్రాప మహామునిః । 11½

తదా గృహే జనకజా హరివాసరముపోషణం ।
2 కృత్వా పరే దినే స్నాత్వా గత్వా బృందావనాంతికం ।
తులసీం పూజయిత్వా తు సా చకార ప్రదక్షిణాన్ ॥ 13

ఏతస్మిన్నంతరే సీతా నిరాహారా శ్రమాన్వితా ॥
త్యక్త్వా ప్రదక్షిణా మార్గం కించిదేవ చచాల సా ॥ 14

చలితాయాశ్చ సీతాయాః దళ మేకం తు వాససా ।
తృటితా చ తులస్యాస్తు పపాత భువి వై తదా ॥ 15

తద్దళం జానకీ దృష్ట్వా ద్వాదశ్యాం తృటితం శుభం ।
జ్ఞాత్వాఽధర్మః కృతశ్చేతి భయభీతా భవత్తదా ॥ 16

ఏతస్మిన్నంతరే తత్ర నారదస్తు సమాయయౌ ॥
వీణావాద్యస్వనేనైవ కుర్వ న్కీర్తన ముత్తమం ॥ 17

శ్రీరామోపిసమాయాతః ద్వాదశీపార్వణాయవై 17½

1) దేవి రా॥ 2) ఆనంద రా॥ రాజ్యకాండే 23 స॥



నేనాఘ్రాణింపకముండే సీత వద్దము నాఘ్రాణించెను. సీతయే యిట్టి లోకగర్హితకృత్యము నాచరింప మున్ముందు భూలోకమున స్త్రీ లందరిచ్చె చేయగలరు. సీత చూపిన మార్గముననే వారును ప్రవర్తింప గలరు. కాన సీతను శిక్షించెదను. ౧౦౫

అని యిట్లు మనంబున నిశ్చయించి శ్రీరామచంద్రుడు నారదుని స్మరించెను. ఆ నారదసంయమీంద్రుడును శ్రీరాముని యభిప్రాయము తెలిసి సీతయొక్క భవనమునకుఁ బోయెను. ౧౧౫

అప్పుడు సీతాదేవి హరివాసరమున నుపవాసముచేసి ఆ మరు నాడు స్నానముచేసి బృందావనమునకుఁబోయి తులసీపూజనమొనర్చి ప్రదక్షిణములనుఁ జేసెను. ౧౩

అంతలో సీతయు నుపవాసముచేఁ బడలికగలదై ప్రదక్షిణము సేయు మార్గమునువీడి కొంచెముగా చెలించెను. ౧౪

అట్లు చలింపగా నాసీతయొక్క వస్త్రమునకు తులసిదళము చిక్కుకొని తృటితమాయెను, తృటితమై నేలబడెను. ౧౫

తులసిదళము ద్వాదశియందు తృటితమైన దానిని జూచి సీత అధర్మము సంభవించెనని భయభీతయాయెను. ౧౬

ఇంతలో నారదమునీంద్రుడు వీణావాద్యధ్వనిచేతనే హరినామ సంకీర్తనము చేయుచు నచ్చటికి వచ్చిచేరెను. ౧౭

శ్రీరాముడును ద్వాదశీపారణము సేయుటకై సీతాభవనమునకు వచ్చిచేరెను. ౧౭½

1తంముని రాఘవో దృష్ట్వా ప్రత్యుద్గమ్యాథ భక్తితః
నత్వాసనే సన్నివేశ్య పూజయామాస సాదరం 18½

సహ్రశ స్రమాయాతా భోజనార్థం మహర్షయః 19

స్నాత్వా రామోపి హుత్వా చ సంపూజ్యచ మహేశ్వరం
2 పరివేషణార్థం శ్రీరామ స్త్వరయామాస జానకీం ॥ 20

తాం దృష్ట్వా నారదస్సీతాం ప్రాహశ్రీరాఘవంతదా ॥ 20½

రామ రాజీవపత్రాక్ష నాహం సీతా సమర్పితైః ॥
దివ్యాన్నై రశనం చాద్య కరిష్యామి రఘూత్తమ ॥ 21½

తన్మనో ర్వచనం శ్రుత్వా సీతాసీ చ్చకితా తదా ॥
అజ్ఞాత ఇవ రామోపి మునిం పప్రచ్ఛ కారణం ॥ 22½

నారద ఉవాచ

సీతయాద్య కృతం పాపం కిం త్వం వేత్సి నవై ప్రభో ॥
ద్వాదశ్యాం తులసీపత్రమనయా ద్య నికృంతితం
యద్యస్య సత్యం తర్హి పశ్య గత్వా బృందావనే ప్రభో ॥ 24

సంక్రమేషు చతుర్దశ్యాంద్వాదశ్యాం పాతపర్వసు ॥
తులసీం సంహరే త్సంధ్యో ర్బలగ్వజ్ఞ రాపరాహ్ణకే॥

---

1) యాజ్ఞవల్క్య రా ॥
2) ఆనంద రా॥ రాజ్య కాం॥ ఆది స ॥



23)

రఘుకుల తిలకుడగు శ్రీరాముఁడా నారదమువివి జూచి యెదు
ర్కొని భక్తితో నమస్కరించి యుచితాసనమున గూర్చుండబెట్టి పూజిం
చెను. ౧౯౫

మహర్షులు వేలకొలదిగా భోజనమునకు వచ్చియుండిరి. ౧౯

శ్రీరామచంద్రుడు స్నానముచేసి హోమము చేసుకొని శివుని
పూజించి వడ్డించుటకై సీతను త్వరపెట్టసాగెను. ౨౦

ఆ సీతనుఁ జూచి నారదుడు శ్రీరామచంద్రునితో నపుడిట్లు
చెప్పెను. ౨౦౫

ఓ రామచంద్రా! తామరరేకులఁబోలిన కన్నులు గలవాడా!
రఘువంశోద్భవులలో నుత్తముడా! సీతాదేవి వడ్డించిన దివ్యాన్నము
లను నేను భుజింపజాలను. ౨౧౫

ఆ నారద మునీశ్వరుని వాక్యములను విని సీత భయపడెను.
శ్రీరాముడు నేమి తెలియనివానివలె నందులకు కారణమడిగెను. ౨౨౫

" నారదమహర్షి చెప్పుచున్నాడు "

ఓ ప్రభూ! నేడు సీతయొనర్చిన పాపమును నీ వెరుంగవు. ఈ
సీత ద్వాదశినాడు తులసీపత్రమునుఁ గోసెను. నేను చెప్పినది యసత్య
మని మీకుఁ దోచినయెడల బృందావనమునకుఁబోయి చూడుము. ౨౪

సంక్రమణములయందును, చతుర్దశియందును, ద్వాదశియందును,
వ్యతీపాతమునందును, పర్వముల యందును, సంధ్యాసమయముల
యందును, శుక్రవారము, మంగళవారములయందును, అపరాహ్ణసమ

నష్టే సూర్యేందుగ్రహణే ప్రసూతి మరణే తథా ।
తులసీం యే నికృన్తంతి తే ఛిందంతి హరే శ్ఛిరః ॥ 26

ద్వాదశ్యాం తులసీపత్రం థాత్రీపత్రం తు కార్తికే ।
యో లునాతి నరో గచ్ఛే న్నిరయా నతిగర్హితాన్ ॥ 27

అకాలే తులసీపత్రం ఛేదయంత్యస్త్రియః పుమాన్ ।
పత్రమేకం బ్రహ్మహత్యా సమ మాహు ర్మనీషిణః ॥ 28

పురుషాణామయం దోష స్తత్ర స్త్రీణాం కథాత్ర కా ।
ఏవం తు వచనం సర్వై ర్మునిభి ర్హి ప్రకీర్త్యతే ॥ 29

ఏతన్నిమిత్తం శ్రీరామ న భోక్ష్యామి వ్రతే స్థితః ॥ 29½

తన్మునే ర్వచనం శృత్వా రాఘవః ప్రాహ తం పునః
మునే త్వమేవ సీతాం మే పూతాం కర్తు మిహార్హసి ॥ 30½

1 ఏతస్మిన్నంతరే శృత్వా కౌసల్యాద్యా స్సమాగతాః ।
తచ్ఛృత్వా విస్మితా స్సర్వే లక్ష్మణాద్యా స్సమా నృపాః
రాజదారా శ్చ దాస్యశ్చ తత్రాగత్య ప్రచుక్రుశుః ॥ 32

---

1) యాజ్ఞవల్క్య రా!



యమునందును, సూర్యుడు కన్పింపకయుండునపుడును, చంద్రగ్రహణమునందును, ప్రసూతి, మరణసమయములయందును, ఎవ్వరుతులసీపత్రమునుఁ గోయుచున్నారో వారలు విష్ణుశిరంబును ద్రుంచిన పాపమునుఁ బడయఁగలరు. ౨౬

ద్వాదశియందు తులసీపత్రమును, కార్తీకమాసమున నుశిరిక ఆకును ఎవడుకోయుచున్నాడో వాఁడు మిక్కిలి నిందనీయములగు నరకములకుఁ బోవుచున్నాడు ౨౭

స్త్రీలుగాని, పురుషులుగాని అకాలమునఁ దులసీ పత్రమును ఛేదించిరేని యొక్కొక్క పత్రము. ఒక బ్రహ్మహత్యా పాతకమును గలిగించును. ౨౮

పురుషులకే దోషమైయుండ స్త్రీలవిషయమునఁ జెప్పవలసినదియు లేదు. అని సర్వ మునులు చెప్పుచుందురు. ౨౯

అందుచే నోరామచంద్రా ? నీత యొడ్డించిన యన్నమును నేను భుజింపఁ జాలను. ౨౯½

ఆమునిపుంగవుని వచనములను విని "ఓమునీశ్వరుఁడా! సీతనుఁ బవిత్రురాలినిగా నీవేయొనర్చుము." అని శ్రీరాముడు వారదునిఁ బ్రార్థించెను. ౩౦½

ఇంతలో నీవృత్తాంతము నంతయువిని కౌసల్యాదులు వచ్చిచేరిరి. ఆవృత్తాంతము విని లక్ష్మణాదులు మిక్కిలి యచ్చెరువంటిరి. రాజదారలందరచ్చటికి వచ్చి యాక్రోశన మొనర్చిరి. ౩౧-౩౨

1 తద్రామవచనం శ్రుత్వా నారదో వాక్య మబ్రవీత్ । 32½

బ్రహ్మహత్యాదిపాపానాం విమృత్యర్థం మునీశ్వరైః
ప్రాయశ్చిత్తాని చోక్తాని సంతి నానావిధాని చ ।
ద్వాదశ్యాం తులసీపత్రచ్ఛేదనా దఘశాంతయే ॥
ప్రాయశ్చిత్తం మయా నైవ దృష్టం రాఘవసత్తమ । 34½

ఉపాయ స్త్వేష ఏవాత్ర వర్తతే రఘునందన।
పాతివ్రత్యబలా త్సీతా పత్రం తత్తులసీంపునః। 35½
యోజయిష్యతి మే గ్రే భ్య స్తర్హి పూతా భవిష్యతి।
ఋణా దేవ న సందేహ స్సత్యమేవ వచో మమ । 36½

తన్మునే ర్వచనం శ్రుత్వా రామ స్సీతాం వ్యలోకయత్ । 37

తదా సీతాబ్రవీద్వాక్యం శృణు బ్రహ్మసుతోత్తమ।
అద్యాహం యోజయిష్యామి పున స్తత్తులసీదళం।
పాతివ్రత్య బలేనైవ ఇత్యుక్తా జానకీ ముదా। 38½

ఇతి శ్రీరామాయసారోద్ధారే ఉత్తరకాండే
షోడశ స్సర్గః

1) ఆనందరా రా. కాండే 33 స.



ఆరామచంద్రుని వచనమునువిని నారద మహర్షి యిట్లు వలి
కెను. 33½

బ్రహ్మహత్యాది పాతకములన్నియు. వసించుటకై మని పుంగ
వులు నానా విధములైన ప్రాయశ్చిత్తములను వక్కాడించి యున్న
వారట, కాని ద్వాదశియందు తులసీపత్రమునుఁ గోసినందులకు ప్రాయ
శ్చిత్తమెచ్చటనుఁ జెప్పబడి యుండలేదు. నేనెచ్చటఁజూచి యుండలేదు.
34½ - 37½

ఇందుల కుపాయమొక్కటియే గలదు, సీతతన పాతివ్రత్య ప్రభా
వముచేఁ దులసీ పత్రమును మరల నావృక్షమునకుఁ గుచ్చు కొనునట్లు
జేసినయెడల నామె పవిత్రురాలుకాగలదు. ఒక్కక్షణమునందే పవిత్ర
రాగును. ఇందులకు సందియము లేదు. 37½ - 38½

ఆనారద ముసీశ్వరుని వచనములను విని శ్రీరాముఁడు సీతా
ముఖమును సందర్శించెను. 39

ఓ బ్రహ్మమానస పుత్రుడా! నామాటవినుము. ఈరోజు నాపతి
వ్రత్య ప్రభావముచేఁ దులసీ పత్రమును వృక్షముతోఁ జేర్చగలను,అని
సీత మిక్కిలి సంతోషముతోఁ జెప్పెను. 39½

శ్రీ రామాయణ సారోద్ధారమున ఉత్తరకాండమున
పదునారవ సర్గము సమాప్తము.

## సప్తదశస్సర్గః

తతో బృందావనం సీతా యయౌ నూపురనిస్వనా
నారదో రామచంద్రాద్యా యయు ర్బృందావనం ప్రతి 1

తదా తా ఊర్మిళాద్యాశ్చ చంపికాద్యా స్త్రియో యయుః
లక్ష్మణాద్యా కాంధవాశ్చ కౌసల్యాద్యా స్తథేతరాః 2

తదా దేవా స్సగంధర్వా యక్షనాగా స్సకిన్నరాః
గుహ్యకా ఋషయ స్సర్వే తద్దిష్టం కౌతుకం యయుః 3

తేషాం మధ్యగతా సీతా బృందావనసమీపగా
వత్వా తాం తులసీం భక్త్యా ప్రాహ వాక్యం సభీయుతా 4

భోభో తులసి మద్వాక్యం శృణుష్వాద్య సుశోభనే
పాతివ్రత్యం బలం పూర్ణం మయి యద్యస్తి పావనం
తర్హ్యస్య తవపత్రస్య త్వయి సంధి ర్భవిష్యతి 5½

ఏవముక్తా జానకీ సా యావత్పశ్యతి వై పురః
తావ త్పత్రం తులస్యాం తత్సంధిం నైవ గతం తదా 6½

తదా విష్ణ్వా సీతాపి బభూవ చకితాపి చ
1హాహాకారో మహానాసీ ద్దేవర్షి మనుజేష్వపి 7½

---

1) యాజ్ఞవల్క్యకాః

## పదునేడవ సర్గము

పిమ్మట సీతాదేవి అందెల ఘల్లుఘల్లుమని మ్రోగుచుండ బృందావనమునకుఁ బోయెను. నారదుఁడు శ్రీరామ చంద్రాదులును బృందావనమునకుం బోయిరి. ౧

అప్పుడూర్మిళమున్నగువారలును చంపికమొదలగు స్త్రీలు బృందావనమునకు బోయిరి. లక్ష్మణుడు మొదలగు బంధువులును. కౌసల్యమున్నగువారలును. ఇతరులునుఁ బోయిరి. ౨

అప్పుడు దేవతలు, గంధర్వులు. యక్షులు. నాగులు. కిన్నరులు గుహ్యకులు ఋషులు, అందరాయాశ్చర్యమునుఁ జూచుటకుఁ బోయిరి. ౩

సీతయు సఖీనమేతయై వారిమధ్యమునందు బృందావన సమీపమునకుఁ బోయి భక్తితో నాతులసీ దేవినిఁబూజించి యిట్లువలికెను. ౪

ఓతులసీ ! పరమ పవిత్రురాలా ! నామాటవినుము. పాతివ్రత్యబలము పూర్ణముగా నాయందుండెనేని యీ పత్రము మరల నీయందు సంధించుఁగాక. ౫½

అటానకియువిట్లుచెప్పి యెదుటఁ జూచుచుండెను. కాని యివ్వుడా పత్రము తులసి చెట్టుతో సంధించుకొనలేదు. ౬½

అప్పుడుసీతయుచాలభయపడెను, విషణ్ణురాలాయెను. అయ్యో ! అయ్యో ! అని హాహాకారములు దేవతలయందును. ఋషులయందును, మనుజులయందును సంభవించఁ దొడగెను. ౭½

తత స్సీతాం విషణ్ణాం తాం దృష్ట్వా నారదసంయమీ
జానకీం ప్రాహ భోమాత స్మృత్వా బ్రూహి పతివ్రతే।
పతివ్రతాభి ర్నారీభి ర్వినా స్వపతినా ముదా।
పుష్పాదీనాం సుగంధోపి నాఘ్రాతవ్యాః కదాచన। 9½

తచ్ఛ్రుత్వా పద్మవృత్తాంతం స్మృత్వా సీతాబ్రవీత్పునః। 10

1 వినా పద్మసుగంధస్య చాఘ్రాణా ద్యది రక్షితం।
పాతివ్రత్యం మయాస్త్యత్ర తత్ప్రీత తులసీదళం।
తులస్యాం సంధి మాప్నోతు నో చేన్నాప్నోతు వేత్విదం 11½

ఏవం ఏదన్త్యాం జానక్యాం సత్యాం పత్రం క్షణేన తత్ ।
ప్రాప సంధిం పూర్వవచ్చ పశ్యత్సు సకలేష్వపి । 12½

తదా వినేదు ర్వాద్యాని దేవానాం రాఘవస్య చ।
దేవనార్యో వివానాగ్రే సంస్థితాః పుష్పవృష్టిభిః।
వవర్షు ర్జానకీం రామం విప్రా ఊచు ర్జయస్వనాన్ । 14

2 నారదో జానకీం సత్యాముక్త్వా ప్రోవాచ సాదరం।
శృణ్వత్ర కారణం సీతే సర్వం తం ప్రవదామ్యహం। 15
త్వన్నాధచేష్టితం సర్వ మితి భావయ మానిని । 15½

1) ఆనందరా. రాజ్యకాండే ౨౨ స॥
2) యాజ్ఞవల్క్య రామాయణె॥



అంత నారద సంయమీంద్రుఁడు. సీత. విషణ్ణురాలైయుండుటం జూచి సీతతో విట్లు చెప్పెను. ఓతల్లీ! పతివ్రతా! పతివ్రతలగు స్త్రీలు తన భర్తను విడచి కానోకవ్వుడై నను పుష్పాదుల నాఘ్రాణింపరాదు. అట్టి యపరాధము నెద్దియైనఁజేసి యుంటివా? చెప్పుము. అని యడిగెను. ౧౪–౯౪

ఆమాటలను విని సీత పద్మవృత్తాంతమును స్మరించుకొని మఱి విట్లుచెప్పెను. ౧౦

పద్మ సుగంధము. నాఘ్రాణించుట తప్ప పాతివ్రత్యమును నేను కాపాడుకొనియుండిన యెడల సీతులసీదళము మరలతులసి చెట్టుతో సంధింపుకొనుఁగాక లేనియెడల సంధింపుకొనకుండును. అనిచెప్పెను. ౧౧–౧౧౪

జానకియిట్లు చెప్పుచుండ నాతులసీ పత్రము క్షణకాలములో నందను చూచుచుండ తులసితో సంధించు కొనెను. ౧౨౪

అప్పుడు దేవదుందుభులు మ్రోగినవి. దేవకాంతలు విమానాగ్రంబున నుండి సీతారాములపై పుష్పవర్షములనుఁ గురిపించిరి. బ్రాహ్మణులు జయజయధ్వనులు కావించిరి. ౧౩–౧౪

నారదుఁడు సీతకుఁ బ్రణమిల్లి స్తోత్రములచే స్తుతియించి. యో సీతా! ఇందులకుఁ గారణముల నన్నిటినిఁ జెప్పుచున్నాను వినుము. ౧౫

ఇది యంతయు నీ భర్తయగు శ్రీరాముని చెయిదములని తెలిసికొనుము. ౧౫౪

త్వయావఘ్రాణితః పూర్వం ముదా కామరసస్య చ
1)తద్బుధ్వా రామచంద్రేణ మాయేయం రచితా భువి 16½

తదిచ్ఛయా తులస్యాశ్చ తత్పతం పతితం భువి
త్వద్వస్త్రప్రతంతువా దేవి శిక్షాం కర్తుం తవాత్ర హి
రామస్యాంతర్గతం జ్ఞాత్వాదోషారోపః కృత స్త్వయి
మాయా సీతే ఋమస్వాద్య మాక్రోధం భజ మాంప్రతి 18½

నారీణా ముపదేశార్థం తేన త్వామద్య శిక్షితం
నోచే త్వద్దర్శితపథా స్త్రియ స్సర్వాః పతివ్రతాః
వనమేవాచరిష్యంతి నానాభోగా న్మదాన్వితాః 20

తదా సీతాం సమాలింగ్య రామకో ముదితాశనాం
అహ తుష్టమనా శ్శ్రీమా న్లజ్జయావనతాం సతీం 21

హే సీతే కంజనయనే సర్వలో కైఃపూజితే
నేదం మయా శిక్షితం తే సర్వస్త్రీణాం సుశిక్షితం 22

ధర్మసంస్థాపనార్థాయ సాధూనాం పాలనాయ చ
దుష్టానాం చ వినాశాయ మయేదం రూప మాశ్రితం 23

పాతివ్రత్యం సదా స్త్రీభిః పాలనీయం తథేతి చ
మయా తే శిక్షితం సీతే మావిషాదం భజ ప్రియే 24

1) ఆనంద రా। రాజ్యకాం। 22 స।



పూర్వమొకప్పుడు నీవు సీతవర్ణ కివ్వకయే కామరస పుష్పము నాఘ్రాణించితివి. అప్పుడాతండము నెటింగి సీతవర్ణ యీ మాయను బన్నెను. 16½

నిన్ను శిక్షించుటకే శ్రీరాముని యాజ్ఞను సారముగా నా తులసీ వస్త్రము నీవస్త్రతంతు సంస్పర్శన మాత్రమున తృటిత మాయెను. శ్రీరామచంద్రు నభిప్రాయమును గుర్తెరింగి నేను నీయందు దోషము నారోపించితిని. కావున నోసీతా! నా యపరాధమును క్షమింపుము. నా యందుకోపము మానుకుము. 18½

లోకమునందలి స్త్రీలకుపదేశము చేయుటకు శ్రీరాముడు నేడు నిన్ను శిక్షించెను. అట్లుకావియెడల లోకమున స్త్రీలందరు మిక్కిలి సంతోషముతో విచ్చే నానాభోగము లనుభవించఁగలరు. 20

అప్పుడు శ్రీరామచంద్రుడు ముదితాననయగుసీతనుసమాలింగన మొనర్చి మిక్కిలిఁ బరితుష్ట చేతస్కుండై సిగ్గుచే తలవంచుకొనియున్న సీతనుఁగూర్చి యిట్లు చెప్పెను. 21

ఓసీతా! కామరపూవులను బోలిన కన్నులుగలదానా! సమస్తమైన లోకములచేఁ బూజింపఁబడినదానా! ఇయ్యది నిన్ను శిక్షించుటగాదు సమస్త స్త్రీలను శిక్షించుటసుమా. 22

లోకమున ధర్మమును విలుపుటకును, సాధువులనుఁ గాపాడుట కొరకును, దుర్మార్గులను శిక్షించుటకును, నేనీరూప మవలంబించితిని. 23

లోకమున స్త్రీలందరు పాతివ్రత్య ధర్మమును పాలింతురు గాక, యనినేను నిన్ను శిక్షించితిని. కావున నోప్రియురాలా! సీతా! విషాదమును బొందకుము. 24

ఇత్యాశ్వస్య మునిం సీతాం కృత్వాత్యన్త ప్రహర్షితాం
విసృజ్య సీతాం శ్రీరామ స్సురాదీ న్సమవూజయత్ 25

1తత స్సర్వా న్మారదాదీ న్త్వరయామాస రాఘవః
సీతాపి కామధేనోశ్చ వరాన్నాని విగృహ్య సా
హేమపాత్రే యయా వేగా త్పాత్రేషు పరివేషణం
చకార ముదితా సీతా స్వేదబిన్దుంకితాననా 27

తత స్సర్వే నారదాద్యా శ్చక్రు ర్భోజన ముత్తమం
తతో భుక్త్వాథ తాంబూలం రామం తుష్టావ నారదః 28

" శ్రీనారదమునికృతపాపఘ్న పద్య పంచకం "

శ్రీరామం మునివిశ్రామం జనసద్ధామం హృదయారామం
సీతారంజనసత్యసనాతనరాజా రామం ఘనశ్యామం
నారీసంస్తుతశాలిందీనతనిద్రాప్రార్థితభూపాలం
రామం త్వాం శిరసా సతతం ప్రణమామి ఛేదితసత్తాలం 29

శ్రీకాంతం జగతీకాంతం స్తుతసద్భక్తం బహుసద్భక్తం
హృదయేస్థితపూరకపద్మాక్షం వృషవర్యం భూజాతస్థం
పృథ్వీశేశం విశ్వామిత్రసువిద్యాదర్శితసచ్ఛీలం
రామం త్వాం శిరసా సతతం ప్రణమామి ఛేదితసత్తాలం 30



అని సీతనోదార్చి వలుమారు మిక్కిలిసంతోషవరచి, వంపివైచి శ్రీరాముఁడు దేవతల నందరిని పూజించెను. 24

పిమ్మట శ్రీరాముఁ నారదాదులముఁద్వరవెట్టసాగెను. సీతయుఁ గామధేనువు వలనగల్గిన వరాన్నములను హేమపాత్రల యందుంచు కొని మిక్కిలి సంతోషముతో వేగముగా ముఖమున చెమ్మటలు పోయు నటుల వడ్డింప సాగెను. 25 - 26

అంతనారదాదులంద రుత్తమమైన భోజనము చేసిరి, భోజనము చేసి తాంబూల చర్వణ మొనర్చి వారదుఁడు శ్రీరామునిట్లు స్తోత్రము చెసెను. 27

" శ్రీ నారదపాపఘ్న పద్య పంచకము "

మునిజనులంకు సదాశ్రయుండును. జనుల హృదయములయం దుండువాడును. హృదయమున కానందము నొడగూర్చువాడును, సీతను రంజింపఁజేయు సత్యసనాతనుండును, రాజును, మేఘములవలె నల్లగానుండు వాడును, స్త్రీలచే గొనియాడఁబడిన వాడును, యమునా నదిచే నమస్కరింపఁబడిన వాడును, విద్రాదేవిచే స్తోత్రముఁజేయఁ బడినవాఁడును, సప్తతాళములను ఛేదించినవాఁడునైన శ్రీరామచంద్రుని భక్తితో శరంబున విచ్చలు నమస్కరించుచున్నాఁడను. 28

శ్రీదేవికిఁ గాంతుఁడును, భూదేవికి భర్తయు, సద్భక్తులచే స్తోత్రముఁ జేయబడినవాఁడును, అనేక భక్తులు గలవాఁడును, భక్తబృంద ముల మనోరథంబుల నీడేర్చువాఁడును, పద్మపత్రవిశేషణుండును, ఉత్తమ క్షత్రియుండును, భూపుత్రియగు సీతకుభర్తయు, రాజులంకెల్లరకు ప్రభుండును, విశ్వామిత్రుని విద్యలను బడసి తన సత్స్వభావమును నాథ

శ్రీనాథం జగతాం నాథం జగతీనాథం నృపనాథం
భూదేవాసురనిర్జరపన్నగగంధర్వాదికసన్నాథం
కోదండోద్ధృతతూణీరాన్వితవిగ్రహధిక్కృతభూపాలం
రామం త్వాం శిరసా సతతం ప్రణమామి చేదితసత్తాలం 31

చిద్రూపం చిదచిద్రూపం సతసద్దిక్సంతత సద్భూపం।
సప్తద్వీపజవర్షజగామిని సన్నీరాజిత పృథ్వీశం।
నానాపార్థివనానోపాయన సమ్యక్తోషిత సద్భూపం।
రామం త్వాం శిరసా సతతం ప్రణమామి చేదితసత్తాలం। 32

సంసేవ్యం మునిభి ర్గేయం కవిభిస్తవ్యం మునిహృదిధార్యం।
నానాపండితి తర్కపురాణజవాక్యాదిషు కృతసక్కవ్యం।
సాకేతస్థిత కౌసల్యాసతి గంధాద్యర్చిత సత్కాలం।
రామం త్వాం శిరసా సతతం ప్రణమామి చేదితసత్తాలం। 33

ఏవం స్తుత్వా రమానాథం రాఘవం భక్తవత్సలం।
ప్రణమ్యాజ్ఞాంప్రభోః ప్రాప్యప్రయయౌ నారదోముదా। 34



వికి జూపినవాడును, సప్తతాళములను ఛేదించిన శ్రీరాముని నిచ్చలు శిరంబున నమస్కరించు చున్నాడను. 30

శ్రీదేవికి నాథుండును, జగంబులకు నాథుండును, భూమికి నాథుడును, బ్రాహ్మణులకును, అసురులకును, దేవతలకును, పన్నగులకును, గంధర్వులకును, నాథుండును, కోదండ చాపమును ధరించి యంబుల పొదులను ధరించి యుద్ధమున శత్రువులకు భయమును కలిగించు శరీరము గలవాడును, సప్తతాళములను ఛేదించిన శ్రీరామచంద్రుని నిచ్చలు శిరంబునఁ బ్రణమిల్లు చున్నాఁడను. 31

చిద్రూపుడును, చిదచిత్స్వరూపుండును, దిక్కులంచే నమస్కరింపఁ బడినవాడును, సమస్తరాజులచేత నమస్కరింపఁ బడినవాడును సప్తద్వీపములయందలి వర్షములందుండు స్త్రీలచే నీరాజనములు సేయ బడినవాడును, పృథ్వీనాథుండును, సప్తతాళములను ఛేదించిన శ్రీరామచంద్రవగు నిన్ను నమస్కరించు చున్నాను. 32

మునిచే సేవింపఁబడిన వాడును, గానము సేయఁదగినవాడును, కవులచే స్తుతింపఁదగిన వాడును, మనులచే హృదయమున ధరింపఁదగినవాడును, నానాపండితులచేఁ దర్కపురాణ వాక్యాదులయందును, గావ్యములయందును వర్ణింపఁబడినవాడును, సాకేతనగరమున గౌసల్యచే నొసట గంధముచే నలంకరింపబడినవాడును, సప్తతాళములను ఛేదించిన శ్రీరామచంద్రవగు నిన్ను శిరంబునఁ బ్రణమిల్లు చున్నాఁడను. 33

అని యిట్లు లక్ష్మీకాంతుడును, భక్తులయందు వాత్సల్యముగల వాడువగు శ్రీరామచంద్రుని స్తోత్రముచేసి నారదమహర్షి యాదేవునాజ్ఞ వడసి సంతోషముతో వెళ్ళెను. 34

అమరా మునయ స్సర్వే జగ్మురైవ స్వస్థలానివై । 34½

ఏవం శ్రీరామ చంద్రేణ వరరూప ధరేణ చ ।
కౌతుకాని విచిత్రాణి కృతాని జగతీతలే । 35½

1 సుమంతంతు మృతం దృష్ట్వా శ్రీరామోభ క్తవత్సలః । 36
యమం నిర్జిత్య తం సూతం జీవయామాస రాఘవః ॥ 36½

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
సప్తదశస్సర్గః

## అష్టాదశస్సర్గః

1అథాన్యాం సంప్రవక్ష్యామి కథాం భక్తిప్రదాయినీం
అసీత్పురా ద్విజః కశ్చి త్కేరలే రామతత్పరః
నాథూ త్తస్య వివాహోత్ర నిర్ధనస్య జనస్య చ 2

నాసీత్తస్మై గేహమపి న మాతా న పితాపి చ 2½

తస్యైకో నియమశ్చాసీ ద్దరిద్రస్య చ తం శృణు
నిత్యంప్రాత స్సముత్థాయ కృతమాలా నదీజలే
స్నాత్వా తత్పులినే రమ్యా స్సికతావేదికా నవ
తత్ర కృత్వా జనకజా సహితా రఘునందనం 4½

1) శివరామాయ.ణే 2) ఆనంద రా మనోకాండే ౬స।



దేవతలు, మునులు అందరు కమలమస్థలంబులకుఁబోయిరి. ౩౪॥

ఈ విధముగా శ్రీరామచంద్రుడు మనుష్య రూపమును ధరించి విచిత్రములైన కౌతుకములను జగతీతలంబునఁ జేయుచుండెను. ౩౫॥

భక్తవత్సలుడైన శ్రీరామ చంద్రుడు సుమంతుడు మృతుఁడ గుటఁజూచి యమునిజయించి యాసూతుని సుమంత్రునిబ్రదికించెను. ౩౬॥

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమునఁ
బదునేడవ సర్గము సమాప్తము

## పదునెనిమిదవ సర్గము

మరియు నొక భక్తిప్రదమగు కథనుఁ జెప్పుచున్నాను. పూర్వమొక బ్రాహ్మణుఁడు కేరళదేశమున శ్రీరామభక్తుండెను. అతడు నిర్ధనుడు కావున వివాహము కాలేదు. ౧-౨॥

అతనికిల్లుకూడాలేకుండెను. తల్లితండ్రియులేకుండిరి, ఆదరిద్రునకు నియమమొండెను, ఆనియమమును జెప్పుచున్నాను వినుము. ౩॥

అతఁడు నిత్యము ప్రాతఃకాలమున నిద్దుర మేల్కాంచి నదీజలంబులోనంబడి యానదీ పులినంబునవరుసగాదాతు నిర్మితవిగ్రహంబును శ్రీరామచంద్రుని సీతాదేవిని, వారిపరివారంబును ప్రతిష్ఠయొనర్చి, ౪॥

పరివారం ప్రతిష్ఠాప్య ధాతునిర్మిత విగ్రహాన్
తత స్సరాఘవం ప్రాహ రామ రాజీవలోచన
కర్తు మావశ్యకం కర్మ గంతు మర్హసి సత్వరం 6

ఇత్యుక్త్వా తం స్వయం పృష్ఠే నివేశ్య రఘునందనం
కియద్దూరం రహోవృక్షమండే గత్వా ద్విజోత్తమః
రామం తృణ భువి స్థాప్య తదగ్రే పాత్ర ముత్తమం
సజలం మృత్తికాం చాపి సంస్థాప్య హి జలేన హి
కించిద్దూరం స్వయం గత్వా స్థితివాంశ్చ కియత్క్షణం 8½

రామాంతికం పున ర్గత్వా పాదప్రక్షాళనాదికం
అకరో న్మృత్తికాశౌచం స తస్య స్వకరేణ హి 9½

దత్వాస్యపాత్రతోయేన రామాయాచమనం తతః
దంతకాష్ఠేన తద్దంతాన్శోధ్య సద్భక్తిపూర్వకం । 10½

గండూషార్థం జలం దత్వా కవోష్ణం శీతలం పునః
సమర్ప్యాచమనార్థం స వస్త్రేణాస్యం ప్రమార్జయత్ । 11

సమ్మార్జ్య హస్తా పాదాచ రామస్యచ స్వవాససా
తంనిగృహ్య పునః పృష్ఠే నమ్రీభూత శ్శనైశ్శనైః
సికతావేదికాయాంచ పూర్వస్థానే న్యవేశయత్ । 13

తతః పృథక్కమోష్ణేన తైలాభ్యంగా న్విధాయ చ
కరేణాస్నాపయ త్సర్వా న్మృత్తా చోద్వర్త నాన్యపి 14½



పిమ్మట వాడు శ్రీరామచంద్రునిఁగూర్చి యిట్లుచెప్పుచుండును ఓరామా ! రాజీవాక్ష ! ఆవశ్యకములగు కర్మలమఁ జేయుము. ఈ

అనిచెప్పి యా శ్రీరాముని స్వయముగా దనపృష్ఠమునకెక్కించు కొనికొంతదవ్వేగి యేకాంతముగా వృక్షషండంబుచాటున గడ్డివట్టిన వేల మీద నుండి యా శ్రీరాముని యెదుట నుత్తమమగు జలపాత్ర మృత్తి కయునుంచి తాను కొంతదూరము చాటుగాఁబోయి కొంతసేపు యూరక యుండును. ౮౫

మరల శ్రీరాముని యొద్దకు బోయి పాదప్రక్షళనమును శ్రీరాము నకు మృత్తికాశౌచమును దన చేతితో చేయుచుండును. ౯౫

మరియొక పాత్రయందలి నీటిని శ్రీరామున కాచమనీయము నిచ్చి దంతకాష్ఠముచే నాదేవుని దంతములను భక్తితో శుద్ధములుగాఁ జేసి. ౧౦॥

పుక్కిలించి యుమియుటకుగా కొంచెము వేడియైన జలఁబుల నిచ్చి మరల చల్లని నీటినిచ్చి యాచమనము చేయించి శుభ్రమైన వస్త్ర ముతో ముఖమును తుడుచుచుండును. ౧౧

శ్రీరాముని హస్తపాదములను తన వస్త్రాంచలములచే దుడిచి సమ్రీభూతుడై యాశ్రీరాముని తన భుజముమీద గూర్చుండఁ బెట్టుకొని యా యిసుకతిన్నెయలయందు పూర్వమువలె గూర్చుండఁబెట్టును. ౧౩

అటుపిమ్మట వేరువేరుగా కొంచెమువేడినీటితోవారికిఁదైలాభ్యంగ మును జేయించి తన చేతితో వారలకు నలుగులు బెట్టి స్నానము చేయించి. ౧౪

తతో భూర్జాది పత్రాణివస్త్రార్థం స పృథగ్దదా ।  14½

తతః పత్రైః ఫలైః పుష్పైలబ్ధ్వాస్నానర్చయత్క్రమాత్ ।  15

తతో రామం పునః పృష్ఠే సమారోప్య ససైనికం
భక్త్యావేశాదట్టమధ్యే గత్వా స బ్రాహ్మణోత్తమః
యాచ్ఞయా తండులా న్తైలం ఘృతంశాకం ఫలానిచ
నాగవల్లీదళాదీని క్రముకం కుంకుమాదికం  17
లబ్ధ్వా తా న్గ్రామమయం గత్వా దివ్యం శూన్యగృహం యయౌ

తద్గ్రామనివాసిన స్సర్వే యే యే హట్టే స్థితా జనాః
స్వకీయనానాకార్యేషు తత్పరాస్తే ద్విజోత్తమం
శ్రీరామవిష్ణం తం దృష్ట్వా దత్తస్తద్యాచితం మనాక్  19

1స్నాత్వా మాధ్యాహ్నికంకృత్వా పున స్సంపూజ్య రాఘవం
తత స్సు స్థాలపీహీణాం కృత్వోదవ మనుత్తమం
దత్వోదనస్య నైవేద్యం వైశ్వదేవం విధాయచ
కించిద్బిహ్ణూ మతిథయే మశ్నన్న్గామండజాదికాన్
దత్వా పృథక్పృథగ్విప్ర శ్చక్రే రామాజ్ఞయాఽ శనం 21½

తతో రామం స్వపృష్ఠేచ సమారోప్య ససైనికం
పూజోపకరణంసర్వం పేటికాయాం విధాయ సః
కృత్వాతాం పేటికాం కక్ష్యే జగన్నాథం శనైర్ద్విజః
సోద్యానవాటికా సౌధాన్గత్వా రామం వచోబ్రవీత్  23½



పిమ్మట భూర్జాది పత్రములను వారలకు వేరువేరుగా పత్రము ౧౪౫
లైయిచ్చెను.

అటుపిమ్మట యథాసంభవముగా లభించిన పత్రములచేతను పుష్పముల చేతను వారిని బూజించెను. ౧౫

పిమ్మట ఆబ్రాహ్మణుడు ససైనికుడగు శ్రీరామ చంద్రుని రథమునుమీద నెక్కించుకొని మిక్కిలి భక్తితో బజారు వీధులలోకి పోయియాచించి విన్యము. మానె, కూరలు. వండ్లు తమలపాకులు. వక్కలు కుంకుమము. మొదలగు వస్తువులను సంపాదించుకొని శూన్యగృహమునకు బోవును. ౧౭

ఆగ్రామమున నివసించు వారందరు అంగడివీధిలోని వారు తమ తమ పనులయందు దత్పరులైయుండి శ్రీరామచంద్ర భక్తుడగు బ్రాహ్మణుని జూచి అతడు యాచించిన ప్రతివస్తువు నిచ్చుచుండిరి. 19

ఆబ్రాహ్మణుడింటికిపోయి. స్నానముచేసిమాధ్యాహ్నికక్రియలను నెరవేర్చి మరల శ్రీరామచంద్రుని పూజించి లావువడ్లయొక్క బియ్యముచే మత్తమైన యన్నమును వండి యాయన్నమును శ్రీరామునకు నివేదించి కొంతవిష్ణు నతిథులకు సమర్పించి మత్స్యములను. గోవులను. మండిగలను అతిథులకిచ్చి శ్రీరామునియనుమతి బడసితానును భుజించుచుండెను. ౨౧౪

పిమ్మట నాబ్రాహ్మణుడు పరివార సమేతుండైన శ్రీరామచంద్రుని పూజాద్రవ్యములను పెట్టెలోనుంచి ఆపెట్టెను తన చంకకుఁదగిలించుకొని యుద్యానవనములోనున్న మేడలోదింపి యిట్లు చెప్పుచుండును. ౨౩౫

రామ రాజీవపత్రాక్ష వనారామాదికౌతుకం
జానకీసహితః పశ్య నానాండజ మృగాదికాన్ 24½

తతో యయౌ గ్రామమట్టం దర్శయ న్కౌతుకం విభుం
సంమర్దే తాడయామాస మూర్ధార్థం యా న్న యష్టినా
తేపి తత్కౌతుకావిష్టా జనాః కోపం న మేనిరే 26

ఏవం నానాకౌతుకాని దర్శయిత్వా తు రాఘవం
తత శ్శూన్యే తృణగృహే రామం తానవరుహ్య చ
తామనిర్మితపర్యంకే కారయామాస నిద్రితాన్ 27½

విప్ర శూన్యగృహే భక్త్యా రామాగ్రే దీపముత్తమం
ప్రజ్వాల్యారార్తికం కృత్వా గంధాద్యైః పరిపూజ్యచ
వీజయామాస రామాదీ న్పల్ల వేన ముదాన్వితః 29

తత స్తుత్వా ముహు ర్దృష్ట్వా కృత్వాచాపి ప్రదక్షిణాన్
చకార కీర్తనం భక్త్యా నామభి ర్నానుభి ర్ద్విజః॥ 30

తతస్స్వయం ద్వారమధ్యే చకార శయనం ద్విజః॥ 30½

పునః ప్రభాతేచోత్థా యాచమ్య గీతాభిః ప్రభుం
తాలవాద్యై ప్రబోధ్యాద్య తాన్పృష్ట్వా స్థాప్య పూర్వవత్
నదీతీరం యయౌ విప్రః పూజయామాస పూర్వవత్। 31



ఓ రామచంద్రా రాజీవనేత్రా నానావిధోద్యానవనవిహార కౌతుకము ననుభవింపుము. సీతతో గూడి నానావిధపక్షిసంతతులను, మృగములనుఁ జూడుము. ౨౪½

అటు పిమ్మట నచ్చటనుండి ఒయలుదేరి యాయూరిలోని బజారు చూపించుచుండును జనసమ్మర్దముగల చోట నాతడు కర్రతో వారలను గొట్టుచుండును, వారును మిక్కిలి సంతోషముతో నాకౌతుకమును జూచుచు నాబ్రాహ్మణునిపై కోపపడరైరి ౨౬

ఈ విధముగా నాబ్రాహ్మణుడు నానావిధకౌతుకములను, శ్రీరామచంద్రునకు జూపించుచు తన దృణకుటీరమునకు దీసుకొనిపోయి కోమ్యమంచమునపై నిద్రింపజేయును. ౨౭½

ఆ బ్రాహ్మణుడు శూన్యగృహంబున మిక్కిలి భక్తితో నుత్తమమైన దీపంబును వెలిగించి యారార్తికమును వెలిగించి గంధాదులచే వారి నర్చించి చిగురుటాకులచే నారామాదులకు వీచుచుండును. ౨౯

అటు పిమ్మట పలుమారు స్తోత్రముచేసి జపించి, ప్రదక్షిణములొనర్చి శ్రీరామ నామములచేతను, మంత్రములచేతను సంకీర్తన మొనర్చుచుండును. ౩౦

పిమ్మట దానును ద్వారమధ్యంబున నిద్రించుచుండును. ౩౦½

మరల ప్రభాత సమయమున మేల్కాంచియాచమనీయము చేసి గీతాదులచేతను తాలవాద్యములచేతను శ్రీరామచంద్రుని మేల్కొల్పి ముందువలె వారలను పీఠమీద నుంచుకొని నదీ తీరమునకుఁ బోయి పూజించు చుండెను, ౩౧

ఏవం నిత్యం పూజనం చ చకారాదృతమానసః॥ 32½

ఏకదా శ్రావణే మాసే తద్గ్రామే సేనయా నృపః
కశ్చి ద్యయౌ తదా విప్ర స్వస్థలే నిశి నిద్రితః 33½

ఏతస్మిన్నంతరే వృష్టిపీడితా నృపసైనికాః
గ్రామే గేహాని వివిశు ర్హ్యన్యగేహం యయు ర్దశ॥ 34½

అశ్వారూఢా సమ్రాసా స్తే ద్వారమధ్యే ద్విజోత్తమం
దృష్ట్వా వినిద్రితం ప్రోచు ర్ద్విజో త్తిష్ఠ జవేన హి
మార్గం దేహి వయం వృష్ట్యా పీడితాస్మ శ్చిరం బహిః
హ్యవ్యగే హేత్ర స్థాస్యామః సుఖం సాశ్వా స్ససేవకాః॥ 36½

తత్తేషాం వచనం శ్రుత్వా సంభ్రమేణ ద్విజో ఽ బ్రవీత్
రామచంద్ర స్సీతయాత్ర నిద్రితో స్తి స్వబంధుభిః
న వర్తతేత్ర యుష్మాకం స్థలం సత్యం వచో మమ
గచ్ఛధ్వం నగరే నానాస్థలా న్యన్యాని సంతిహి॥ 38½

తత్తస్య వచనం శ్రుత్వా రాజదూతా పునర్ద్విజం
ప్రోచుస్తే హాస్తి శ్రీరామ స్సోపి నిర్యాతువై బహిః
సీతయా బంధుభిర్యుక్త స్థలం నో దేహి భో ద్విజ॥ 40

పునరాహా ద్విజస్తాన్వ కథం రామం వినిద్రితం
ప్రబుద్ధంవై కరోమ్యద్య నిశాయాం రాజసైనికాః॥ 41



ఇవ్విధంబున ప్రతిదినము మిక్కిలియాదృత మనస్కుడై శ్రీ రామచంద్రుని పూజించుచుండును. 34

ఇట్లుండగా నొకానొక సమయమున శ్రావణమాసము నందు ఒకానొకరాజు సేనతోడ గూడిన వాడై యా గ్రామమునకు వచ్చిచేరెను. అప్పుడాబ్రాహ్మణుడు నిద్రించియుండెను. 34

ఇంతలో వర్షమువచ్చెను. ఆవర్షముచే బీడింపఁబడిన వారలై రాజసైనికులు ఆగ్రామమునందలి యిండ్లలోదూరిరి. వదిమంది మాత్రమా బ్రాహ్మణుని తీర్థతృణకుటీరమునకుఁ బోయిరి. 37

గుమ్మములనెక్కియున్న వేలకొలదులుగ మన్న యా సైనికులు ద్వారసంధ్యంబున వరుండియున్న వానినిజూచి యోబ్రాహ్మణుడా లెమ్ము. వెలుపలపాననచ్చుచున్నది, దారియిమ్ము లోపలికిఁ బోయి సుఖముగా నుందుము. అనిచెప్పిరి. 38

ఈ యింటిలో శ్రీరామచంద్రుడు సీతాదేవితోడను తన బంధు వర్గంబులతోడను విడుదించుచున్నాడు. మీకిచట స్థలములేదు నిజము చెప్పుచున్నాను, పొందు నగరమున మీకు వలయు స్థలములు చాలగ నున్నవి అని చెప్పెను. 39

ఆ బ్రాహ్మణుని వచనములను విని రాజదూత లిట్లు వలికిరి. ఓ బ్రాహ్మణుడా! నీవును నీ శ్రీరామచంద్రుడును సీతతోడను, బంధువు తోడను, గూడి వెలుపలికి రావలయును. అట్లు పోయి మాకు స్థలము విమ్ము. 40

ఆ బ్రాహ్మణుడు రాజసైనికు వచనము లాలించి యిట్లు చెప్పెను. ఓ రాజదూతలారా! శ్రీరామచంద్రుడు విడుదించుచుండగా నా దేవుని నేనెట్లు మేల్కొల్పగలను. 41

తత స్తన్నిగ్రహం దృష్ట్వా తేతివృష్ట్యా ప్రపీడితాః
తం విప్రం తాడయాంచక్రు స్తదా ప్రాహ ద్విజోత్తమః
రామం బహిః శరోమ్యద్వ తిష్ఠధ్వం రాజసేవకాః
ఇత్యుక్త్వా చమ్య శ్రీరామం భూసురో వాక్య మబ్రవీత్ 43

రామోత్తిష్ఠ బహి ర్దుష్టా స్సితా స్సంత్యశ్వసంస్థితాః
తేషాం వస్తుం స్థలం దేహి వయం యామో బహి ర్నిశి। 44

ఇత్యుక్త్వా నిజపృష్ఠే తా నారోప్యచ స పూర్వవత్
కక్షే పేటీంతోయకుంభం ధృత్వా వామకరేణ సః
తతః కృత్వా మహాకోశం వస్త్రాదీనాం ద్విజోత్తమః
యష్టిం ధృత్వా సవ్య హస్తే శనైః ర్ద్వారాద్బహి ర్యయౌ॥46

తే ద్విజం తాదృశం దృష్ట్వా భ్రాంతం తం మేనిరే ఖలాః 46½

తతో దృష్ట్వాతివృష్టిం స గేహాగ్రాథో బహిర్ద్విజః
నమ్రీ భూతస్తదాత స్థాగేహే సంవివిశుః ఖలాః 47½

తతో విశ్రమితో విప్ర శ్చింతయామాస చేతసి 48

ప్రతీకోపాసనం సాక్షా ద్రామస్యోపాసనా ద్వరం
ఇతి శ్రుతం గురుముఖా త్తస్మాద్వ్రత మిదం కృతం 49



అంత నాబ్రాహ్మణుని నిగ్రహమునుఁ జూచి యారాజసైనికులు వర్షముచేఁ బీడింపఁబడినవారలై యా బ్రాహ్మణునిఁ జావగొట్టిరి. అప్పుడా బ్రాహ్మణు డిట్లు చెప్పెను. " ఓరాజసైనికులారా! శ్రీరాముని వెలుపలికి తీసికొని పోయెదను. కొంచమూరక యుండుడు." అని చెప్పి యాచమనీయముఁజేసి శ్రీరాముని గూర్చి యిట్లు పలికెను. ౪౩

ఓ రామచంద్రా! లెమ్ము. యీ యింటివెలుపల దుర్మార్గులైన యశ్వసైనికులు అశ్వారూఢులై యున్నారు. వారు నివసించుటకై స్థలము నిమ్ము మనము బయటికిఁ బోయెదము. ౪౪

అని చెప్పి తన వీపుమీద పూర్వమువలె శ్రీరాము నెక్కించుకొని చంకన పెట్టెనుంచుకొని యెడమచేతియందు జలకుంభమునుఁ బట్టుకొని వస్త్రాదులను మూటగట్టుకొని సవ్యహస్తంబున వేణుయష్టిం ధరించి మెల్ల మెల్లగా ద్వారమునకు వెలుపలబోయెను. ౪౬

అట్టి యాబ్రాహ్మణుని జూచి రాజసైనికులు పిచ్చివానినిగా దలచిరి. ౪౬॥

పిమ్మట నాబ్రాహ్మణుడు మిక్కుటముగా వర్షము కురియుటం జూచి యీ యింటివెలుపల నమ్రీభూతుడై నిలుచుకొని యుండెను. ఆ దుర్మార్గులింటిలో బ్రవేశించిరి. ౪౭॥

అంత నాబ్రాహ్మణుండు కొంచము శ్రమజెందినవాడై మనంబున నిట్లు తలపోయఁజొచ్చెను. ౪౮

రామ ప్రతీకోపాసనము సాక్షాద్రామోపాసనము కన్న ముఖ్యమని నేను గురుముఖమున వింటిని కావున నేను ప్రతీకోపాసనము గావించితిని. ౪౯

పురాణే వాయుపుత్రస్య మయా సారం శ్రుతం ఖలు
తత్సర్వం తు మృషాత్వద్య కిమస్త్యత్ర ప్రయోజనం
ఇతి నిశ్చిత్య విప్ర స్న క్రోధేన మహతా వృతః
శీఘ్రం ఘటం భువి స్థాప్య వామహస్తేన మారుతేః
పుచ్ఛం గృహ్యాగ్రహీత్తా మాకాశే వేగవత్తరః 50½

తదా సా మారుతే స్థాతుమయా మూర్తి శ్శుభావహా
గత్వా కాశే గర్జనాం వై చకారాతిభయంకరం 51½

తచ్ఛ్రుత్వా సైనికా స్సర్వే బహి రాగత్య సాయుధాః
ముముచు శ్చాస్త్రశస్త్రాణి వ్యాంబరం ప్రభుశాసనాత్ 52½

తద్రాక్షసాధ స్తద్వచ్చ క్వసైన్యా స్సేనయ ద్రుపా
యే స్థితాః పురుషాః గ్రామే సర్వే యుధ్యంత్వితి ప్రభుః 53½

తే శతఘ్న్యశ్శూలచక్రగదాకుంతాది సాధనాన్
గండశైలా న్దండకాష్ఠా న్గృహ్యాకాశే ప్రచిక్షిపుః 54½

తా న్దృష్ట్వా క్రోధతామ్రాక్షో వాయుపుత్రో బభర్జ సః 55

తాం గర్జనాం మహోగ్రా గ్రామస్థాశ్చ బహిస్థితాః
శ్రుత్వాతిభయసంత్రస్తా మృతా స్సర్వే క్షణేన హి



పురాణములయందు వాయునందనుడగు హనుమంతుని బలము మిక్కుటముగా వర్ణింపబడియున్నది. అది యంతయు వనత్యము. విజ ముగా బలమున్న యెడల నాబలమున కిప్పుడేమి ప్రయోజనము అని మనస్సునందు నిశ్చయించుకొని యావిప్రుని వీక్షించి క్రుద్ధుండై శీఘ్ర ముగా వాజలకుంభమును నేలపైనుంచి యెడమచేతితో వాంజనేయుని వాలంబు బట్టుకొని యాకసమున మిక్కిలి వేగముగా వివరిపైచెను. ౫౦½

అప్పుడా హనుమంతుని రూపమయంబగు భయంకరమైన మూర్తి యాకాశమున మిక్కిలి భయంకరముగా గర్జనము చేసెను. ౫౧½

ఆగర్జనమును విని సైనికులందరు వెలుపలికివచ్చి సాయుధులై తమ ప్రభువునాజ్ఞచొప్పున ఆకాశమునూర్చి యస్త్రములను శస్త్రములను విడచిరి. ౫౨½

ఆరాక్షసాధిపతియు నట్లె మిక్కిలి కోపించి తన సైన్యములను బంపెను. యీ గ్రామమునందున్న పురుషులందరు యుద్ధము చేయవల యునని యాజ్ఞాపించెను. ౫౩½

వారలును పిరంగులు శూలములు చక్రములు గదలు కుంతములు మున్నగు సాధనములను గండశైలములను. దండ కాష్ఠములను బట్టు కొని యాకాశమున కెగరవైచిరి. ౫౪½

వాటినిజూచి వాయునందనుడు కోపముచే కన్నులెర్రజేసి బిగ్గ రగా గర్జించెను. ౫౫

ఆవాయునందనుని గర్జనములనువిని గ్రామమునందున్నట్టియు, వెలుపల నున్నట్టియు. సైనికులు. భయసంత్రస్తులై యందరు నొక్క-

అశ్వా నాగా వృషాద్యాశ్చమృతాస్సర్వేతదాక్షణాత్ 56½

1)యద్యద్ద్వారిమే బహిర్వాపి చరం పురుషసంజ్ఞితం
పుత్రగర్భాశ్చ నారీణాం సర్వే ప్రాపుః క్షయం తదా 57½

కృపయా రామచంద్రస్య మారుతేః కృపయాపిచ
తదా స పురుషస్త్వేకో న మృతో బ్రాహ్మణోత్తమః 58½

తతః ప్రభాతే తా నార్య స్సర్వా స్వపురుషా స్సుతాన్
దృష్ట్వాతివిస్మయం ప్రాపు స్తదా విప్రం సుజీవితం 59½

తత స్స సకలం వృత్తం నారీ స్సంశ్రావయ ద్విజః
తత స్తాః ప్రార్థయిత్వా తం చక్రు స్స్వస్య పురాధిపం 60½

సోపి రామాజ్ఞయా రాజ్యం చకారై తత్పురస్య చ
తదారభ్యహి స్త్రీరాజ్యం కథ్యతే మానవోత్తమైః 61½

ద్విజోపి రాఘవం శేషశాయినం నాభిపద్మజం
వహంతం స్వప్రభుం మత్వా తస్య సర్వం నివేద్యచ
తదాజ్ఞాపూర్వకం రాజ్యం చకార యువతీజనైః 63

---

1) అగస్త్య రా॥



క్షణమున మరణించిరి. గుర్రంబులు యేనుంగులు యెద్దులు మొదలగు వనియు, నొక్కక్షణంబున మరణించినవి. 56½

ఆగ్రామమునందుగావి వెలుపలగావి పురుషసంజ్ఞగల ప్రతివాడును స్త్రీయొక్క పుత్రగర్భంబులును, ఒక్కక్షణంబున నశించినవి. 57½

శ్రీరామచంద్రుని యనుగ్రహముచేతను. వాయునందనుని యనుగ్రహముచేతను. బ్రాహ్మణోత్తమునగునాపురుషుడొక్కడు తప్పతక్కిన పురుషులందరు మరణించిరి. 58½

పిమ్మట ప్రాతఃకాలమున స్త్రీలందరు తమతమ పురుషులు మరణించి యుండుటంగాంచి యాబ్రాహ్మణుడు మాత్రము బ్రతికియుండుట జూచి మిక్కిలి యాశ్చర్య పడిరి. 59½

అంతట నాబ్రాహ్మణుడున్న సమాచారమునంతయుఁ జెప్పి యా స్త్రీలకు వినిపించెను. అటుపిమ్మట యాస్త్రీలందరు మిక్కిలి ప్రార్థించి యా బ్రాహ్మణుని తమనగరమునకు ప్రభువుగా చేసిరి. 60½

ఆ బ్రాహ్మణుండును శ్రీరాముని యాజ్ఞానుసారముగా నారాజ్యమును పాలించుచుండెను. అదిమొదలు స్త్రీరాజ్యమని యారాజ్యము చెప్పబడుచుండెను. 61½

ఆ బ్రాహ్మణుడును, శేషశాయియు నాభియందు పద్మముగల శ్రీరాముని మోయుచున్నవాడై, తనకు శ్రీరాముడు ప్రభుడని తలంచుచు రాజ్యకార్యము నంతయు శ్రీరామునికి నివేదించుచు, శ్రీరామునాజ్ఞగా స్త్రీలతో గూడినవాడై రాజ్యమునేలెను. 63

ఏకరాజ్ఞీతు తజ్జాయాస్థానే స్థిత్వా చ పుత్రికాం
ప్రానూత తస్య భర్తారం కృత్వా ప్రతినిధిం ద్విజః
తత స్సు పూర్వపుణ్యేన రామసాయుజ్య మాప్తవాన్
అద్యాపి తద్వదేవాత్ర నారీరాజ్యం ప్రదృశ్యతే॥ 65

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
అష్టాదశస్సర్గః

## ఏకోనవింశస్సర్గః

1 ఏతదా రాఘవం ద్రష్టుం దుర్వాసా మునిరభ్యగాత్
శిష్యైరష్టభిరవ్యైశ్చ వేష్టితో చిన్తయ త్పధి
విష్ణు ర్మనుజరూపేణ రామో జాతోత్ర వేద్మ్యహం
తథాపి లోకా న్రామస్య దర్శయిష్యామి పౌరుషం 2

ఏవం నిశ్చిత్య సాకేతం ముని శ్శిష్యైః ర్వివేశహ 2½

రామోపి శ్రుత్వా సంప్రాప్తం మునిం ప్రత్యుజ్జగామ సః
ఆబభా ష్మధురం వాక్యం దుర్వాసా భగవా న్మునిః 3½

---

1) ఆనందరా॥ రాజ్యకాం॥ 1 స॥



ఒక రాణి యాతనికి భార్యయైయుండి యతని వలన నొక కూతురను కనెను. ఈ బ్రాహ్మణుడు తన కూతురి భర్తకు రాజ్యము నిచ్చి పూర్వపుణ్యవశంబున శ్రీరాముని సాయుజ్యమునుఁ బడసెను, అప్పుడు నట్లే యీరాజ్యము స్త్రీరాజ్యమని చెప్పబడుచున్నది. ఓ॥

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
బదునెనిమిదవ సర్గము సమాప్తము.

## పందొమ్మిదవ సర్గము

ఒకప్పుడు దుర్వాసమహర్షి శ్రీరామచంద్రుని జూచుటకై యరు వదివేలమంది శిష్యులతోఁ గూడినవాఁడయి మార్గమధ్యంబున "శ్రీ రామచంద్రుడుగా సాక్షాత్కృత మహావిష్ణువు భూలోకమున నవతరించి యున్నాడని వాకును తెలియును. కావియీదేవుని పౌరుషమును లోకంబు లకుఁ జూపింపనంచునని" తలంచుకొనుచు నయోధ్యకువచ్చెను. ౧-౩

అని మనంబున నిశ్చయించి మామని పుంగవుఁడు శిష్యులతోఁ నయోధ్యాపురములో ప్రవేశించెను. ౩॥

శ్రీరామచంద్రుఁడు దుర్వాసముని వచ్చియున్నాడనివిని యెదురుగా వేగెను, దుర్వాసుఁడును శ్రీరామునితో నిట్లు పలికెను. ౩॥

దుర్వాసుఁడు

* అద్య వర్ష సహస్రాణా ముపవాస సమాపినం
అతో భోజన మిచ్ఛామి మణిధేన్వనలై ర్వినా
తదా మాం పూజనార్థం హి శంభోః పుష్పాణి మానవైః
1 అదృష్టా న్యావయస్వాద్య గార్హస్థ్యం యది రక్షసి
స్నాత్వా సత్వరయా శీఘ్రం మాగచ్ఛామి త్వరాం కురు
నోచే న్నాహం సమర్థోస్మీత్యుక్త్వా మాం త్వం విసర్జయ 6½

తన్మునే ర్వచనం శ్రుత్వా వివాస్య రఘునందనః
సర్వ మంగీకృతం చేతి వినయేనాబ్రవీన్మునిం 7½

తతో గతే మునౌ రామః పత్రం సౌమిత్రిణా తదా
విలిఖ్య బధ్వా బాణే తు ముమోచ శరముత్తమం 8½

---

* వ్యా॥ అద్య వర్ష సహస్రాణా మిత్యాదిశ్లోకార్ధపర్యాలోచ
నయా సహస్రవర్ష పర్యంతం సమాధినిష్పాయాం స్థితస్యమునేః
నిత్యై మిత్తికాదిశ్రుతిస్మృత్యుక్త కర్మానుష్ఠానాదిలోపఆపద్య
తేతులు। తద్దోషనివృత్తిః కథమితి చేన్ముక్తం హి వారాహ
పురాణే భూదేవిం ప్రతి శ్రీమహావిష్ణునా। తథా హి-యస్మి
న్కాలే విశా గ్నీ యస్య యత్కర్మ చోదితం। తత్కాలే
తత్కర్మ తత్త్యక్త్వా మామువాస్తే నరో యది। న దోష స్తత్ర
దేవేశి భవత్యేవం న సంశయః। ఇతి।

1) అగస్త్యరా।



"దుర్వాసుఁడు చెప్పుచున్నాడు"

* నేడు వేయిసంవత్సరముల యుపవాస వ్రతసమాప్తి దివసము. కావున కామధేనువు చింతామణి నివ్వనీటి సహాయములేకుండా తయారు చేయబడిన భోజనము కావలయును. మరియు నీగృహస్థ ధర్మములను పరికింపఁ దలచుకొనిన యెడల మానవులెప్పుడు చూచియుండని పుష్పములను నాకపూజనకై సంపాదింప వలయును. నరయూనదిలో స్నానముఁజేసికీఘ్రముగా వచ్చుచున్నాను, కావున నీవస్తువులనుదెప్పించి యుంచుము. లేనియెడల "నాకుశక్తి లేదని చెప్పినన్ను పంపివేయుము. 4½–6½

ఆ మునిపుంగవుని వచనములను విని రఘునందనుడు మిక్కిలి వినయముతో నంతయు నంగీకరించితినని చెప్పెను. 7½

పిమ్మట నామునిపుంగవుడు స్నానముచేయుటకు బోయిన పిదప శ్రీరాముడు లక్ష్మణునిచే నొక జాబు వ్రాయించి బాణాగ్రంబునఁ గట్టి యాబాణమును విడిచెను. 8½

---

* వ్యా॥ అద్యవర్ష సహస్రాణాం॥ ఇత్యాది శ్లోకార్ధమునుఁ బర్యా లోచన చేయగా వేయిసంవత్సరములవరకు సమాధినిష్ఠయందున్నమునికి నిత్యనైమిత్తికాది స్మార్త్రశ్రౌతకర్మల నమష్ఠింపక బోవుటవలనఁగలుగు దోషము పరిహరించునుగదా। ఆదోషమెట్లు పరిహరింపబడును ? అని యాక్షేపమునకు సమాధానము చెప్పుచున్నాము. వారాహ పురాణమున భూదేవిఁగూర్చి శ్రీమహావిష్ణువునిట్లు చెప్పుచున్నాడు. ఏకాలమున నెవ్వ రికేమే కర్మలవళ్ళ కర్తవ్యములుగాబోధింపఁబడి యున్నవోయట్టివాటిని వదలి నన్నుపాసన జేసిన యెడల వారికి నాకర్మల నాచరింపక బోవుట వలనఁ గలుగు దోషము కలుగనేరదు " సందియములేదు. అని చెప్పబడియున్నది.

స శరో వాయువేగేన శీఘ్రం గత్వా మరావతీం
సుధర్మాయాం సురై ర్యుక్త స్యేంద్రస్యాగ్రే పపాతహ 9½

తతో జ్ఞాత్వా రాఘవస్య శరోయమితి దేవరాట్
సుర్ద్రుమా కల్పవృక్షపారిజాతౌ విగృహ్య సః
విమానేన సురైర్యుక్త శ్చ్రీరామనగరీం యయౌ 11

సమర్ప్య తౌ శ్రీరామం స ఉపావిశ దాసనే 11½

ఏతస్మిన్నంతరే స్నాత్వా చాగతో ముసత్తమః 12

పారిజాతప్రసూనాని నేహీతా న్యత్ర మానవైః
దదా శంభోః పూజనార్థం రామో దుర్వాససే తదా 13

తాని దృష్ట్వా మునిస్తుష్టిం లైశ్చకారేశ్వరార్చనం 13½

చిత్రాన్నైః పూరయామాస తృణాత్కల్పతరుస్తదా
తైరన్నైర్హేమపాత్రేషు జానకీ పరివేషణం
తృణాచ్చకార సంతుష్టా హ్యూర్మిలా చంపికాదిభిః 15

తతః కృత్వా భోజనం హి కరశుద్ధిం విధాయ సః
రామ మామంత్ర్య దుర్వాసాయయౌశిష్యైస్స్వమాశ్రమం 16



ఆ బాణము వాయువేగంబున, సమరావతికిం బోయి దేవసభలో దేవతలతోఁ గూడుకొనియున్న దేవేంద్రుని యెదుటఁ బడెను. ౯౫

అంత నాబాణము శ్రీరామచంద్రుని బాణమని తెలిసికొని యింద్రుఁడు దేవతావృక్షములైన కల్పవృక్షమును, పారిజాతవృక్షంబును దీసికొని విమానంబున దేవతలతోఁగూడి శ్రీరామ నగరంబునకుఁ బోయెను ౧౦ - ౧౧

శ్రీరామ చంద్రునకు సమర్పించి యుచితాసనంబునఁ గూర్చుండెను. ౧౧½

ఇంతలో మునిసత్తముఁడు స్నానముచేసి వచ్చెను. ౧౨

అప్పుడు శ్రీరామచంద్రుఁడు పారిజాత కుసుమములు మానవులచేఁ జూడబడి యుండలేదనిచెప్పి శివపూజకై దుర్వాసునికి సమర్పించెను. ౧౩

ఆపారిజాత కుసుమంబులం జూచి దుర్వాసుడు శివపూజ చేసుకొనియెను, ౧౩½

అప్పుడు కల్పవృక్ష మొక్కక్షణంబున చిత్రాన్నములను బూర్ణముగా నిండించెను, జానకియు పశ్చిరములయందు వడ్డించెను, ఊర్మిళయు మిక్కిలి సంతుష్టయై చంపికాదులచేఁ బరివేషణ మొనరించెను, ౧౪ - ౧౫

అంతనామని పుంగవుఁడు భోజనముచేసి కరశుద్ధి యొనరించి శ్రీరామచంద్రునితోఁ బోయివచ్చెదనని చెప్పి శిష్యులతోడ బయలు దేరిపోయెను, ౧౬

అథ తాన్నిర్జరా న్ప్రాహ రామః కమలలోచనః
కల్పవృక్షం పారిజాతం గృహీత్వా గమ్యతాం దివం 17

తద్రామవచనం శ్రుత్వా వాక్పతిః ప్రాహ సాదరం
అయోధ్యాయాం తిష్ఠతస్తే కల్పవృక్షసురద్రుమౌ 18

ఇత్యుక్త్వా రాఘవం నత్వా యయురింద్రాదికాస్సురాః 18½

తదారభ్య సురతరూ పుష్పకస్థౌ విరేజతుః
సాకేతే సీతయా సార్ధం భ్రాతృభ్యాం సుఖమాప సః॥ 19½

1 రఘురామేణ వై దేహ్యై సంధితం తులసీదళం
బహూని రాఘవేణాపి స్వరూపాణి కృతాని హి
సూర్యగ్రహే కురుక్షేత్రే రామేణాప్యవగాహితం
గౌ ర్మణీ పుష్పకం వృషం కటకే మునినార్పితే
ఐరావతకులోద్భూత శ్చతుర్దంతగజోపి చ
*ఏతాని ఖలు రామస్య నవరత్నాని సంతి హి 22½

అద్యాపి పాల్యతే యస్య్మ దత్తం దానం ద్విజోత్తమాఃక
రామనాథపురస్యైవ రాజ్యం రామస్య వై ర్నృపైః॥ 23½

* వ్యా॥ నవరత్నాని వజ్ర వైడూర్య పద్మరాగ గారుత్మత (గరుడపచ్చ) ఇంద్రనీల పుష్పరాగ ప్రవాళ (పొగడం) గోమేధిక - మౌక్తికాఖ్యాని నవరత్నా నీతి -
(1) అగస్త్యరా॥



పిమ్మట కమలనేత్రుడైన శ్రీరామచంద్రుడు, దేవతలతో గల్పవృక్షమునుఁ దీసుకొని స్వర్గమునకుఁ బొండు అని చెప్పెను. ౧౭

ఆరాముని వచనములనువిని బృహస్పతి మిక్కిలియాదరముతో నీకల్పవృక్షము లయోధ్యానగరమునందేయుండుగాక అనిచెప్పెను. ౧౮

అనిచెప్పి శ్రీరాముని యనుజ్ఞ బడసి దేవేంద్రాదులు స్వర్గమునకుఁ బోయిరి. ౧౮½

అదిమొదలు సురవృక్షములు పుష్పక స్థములై విరాజిల్లుచున్నవి. శ్రీరాముడయోధ్యానగరంబున సీతతోడ సుఖముగానుండెను ౧౯½

* శ్రీరాముచేతను సీతచేతను సంధింపచేయబడినతులసీదళమును శ్రీరామునిచేఁ చేయఁబడిన నానావతారములను సూర్యగ్రహణమున గురుక్షేత్రమున స్నానమొనర్పబడియు గోవు మణి పుష్పకము వృషభమునిచే నివ్వబడిన కటకమును ఐరావతకులమునఁ బుట్టిన నాల్గు దంతములుగల ఏనుంగును, ఇవియన్నియు శ్రీరామునినవరత్నములు. ౨౨½

నేటికిని శ్రీరామునిచే దానము చేయబడిన రామనాథపురరాజ్యము రాజుంచే పాలింప బడుచున్నది. ౨౩½

* నవరత్నములనగా 1. వజ్రము 2. వైడూర్య 3. పద్మరాగ 4. గారుత్మత (గరుడపచ్చ) 5. ఇంద్రనీలం 6. పుష్పరాగం 7. ప్రవాళ (పొగడం) 8. గోమేదిక 9. మౌక్తికములు.

తీర్థయాత్రాప్రసంగేన రామ స్సర్వత్ర పశ్యతః
లోకానా ముపదేశార్థం పరమాత్మా రఘూద్వహః
కోటిశ స్స్థాపయామాస శివలింగాని సర్వశః 25

1 రామేశ్వరం మహాలింగం వరుణాయా స్తటే శుభే
కాశ్యాం వాయువ్యదిగ్భాగే సీమాయాం స్థాప్య నూత్తమం
రామతీర్థం స్వీయనామ్నా భాగీరథ్యాం చకార సః 26½

ఫల్గునద్యా స్తటే పూర్వే విమానం యత్ర సంస్థితం
తత్ర రామగయా నామ్నా భూమి ర్విప్రై రుదీర్యతే 27½

రామేశ్వరే రామతీర్థం వర్తతే తత్ర పావనం 28

2 సాకేతే రామలింగాఖ్యం స్థాపయామాస రాఘవః
కృష్ణోథయతటే లింగే స్థాపయామాస శాస్త్రవిత్ 29

ప్రభాసక్షేత్రమాహాత్మ్యం వక్తుం శ్రోతు సుదుర్లభం
తత్ర కుండసమీపే తు లింగం రామేణ ధీమతా
స్థాపితం తన్మహాలింగం కామేశ్వరమితి స్మృతం
తస్య పూజనమాత్రేణ ముచ్యతే బ్రహ్మహత్యయా 31

కదాచిత్పుష్పకారూఢో రామో భ్రాతృగణై స్సహ
మాతృభి స్సీతయా సార్థం బలేన మహతా వృతః
వేదారణ్యం యయౌ రామో సముద్దిశ్య మహామనాః 32½

(1) ఆనందరా. యాత్రాకాండే ౬ సః (2) శివరామాయణే



తీర్థయాత్రా ప్రసంగ వశమున లోకమునఁ బర్యటన మొనర్చి లోకము లుపదేశంచుటకై పరమాత్మ స్వరూపుడగు శ్రీరాముడు కోట్లకొలఁదిగా శివలింగంబులఁ బ్రతిష్ఠించెను. 25-26

వరుణా నదీతీరమున రామేశ్వర మహాలింగమును వారణాసి యందు వాయవ్యదిగ్భాగము సీమాంతమునందు స్థాపించి భాగీరథియందు తన పేరిట రామతీర్థమును నిర్మించెను. 26½

ఫల్గునీనదియొక్క పూర్వతటంబున విమానమున్నచోట రామగయ యని బ్రాహ్మణులు చెప్పుచున్నారు. 27½

రామేశ్వరమున రామతీర్థము పవిత్రమైనది గలదు. 28

అయోధ్యానగరమున శ్రీరాముడు రామలింగ ప్రతిష్ఠ చేసెను. కృష్ణానదియొక్క రెండుగట్టులందు రెండు శివలింగములనుఁ బ్రతిష్ఠించెను 29

ప్రభాసక్షేత్ర మాహాత్మ్యము చెప్పుటకును వినుటకును సాధ్యము కాదు. బుద్ధిమంతుడగు శ్రీరాముఁడు అచ్చట కుండ సమీపమున రామేశ్వరమను లింగము స్థాపించఁబడియున్నది ఆశివలింగమునుఁ బూజించి వంతమాత్రమున మానవుండు బ్రహ్మహత్యాపాతకమునుండి విముక్తుఁడు కాఁగలఁడు. 30-31

ఒకానొకప్పుడు శ్రీరామచంద్రుడు పుష్పకవిమానము నెక్కి భ్రాతృగణంబులతోడను తల్లులతోడను సైన్యములతోడను సీతాదేవితోడను గూడినవాఁడై వేదారణ్యమునకు పోయెను. 32½

తతో రామో ముదా యుక్తః పుష్పకాదవరుహ్య చ
నియమేన సమాగత్య బ్రహ్మతీర్థేఽవగాహ్య చ
వేదతీర్థే తత స్స్నాత్వా స్నాత్వా తు మణికర్ణికే
లిఙ్గం స్వయంభువం దృష్ట్వా భ్రాతృమాతృసమన్వితః
పశ్చిమే స్నాత్వా తత్రైవ సంతర్ప్య పితృదేవతాః
బ్రాహ్మణేభ్యో ధనం దత్వా మహాదానా న్యశేషతః
రామచంద్రపురం నామ బహుగ్రామ మకల్పయత్ 36

స్వనామ్నా స్థాపయామాస లిఙ్గం సర్వార్థసిద్ధిదం
సకృద్దర్శనమాత్రేణ ముచ్యతే సర్వపాతకైః 37
1 శ్రీరామలిఙ్గ మాసాద్య జీవన్ముక్తో భవేన్నరః 37½

లక్ష్మణ స్స్థాపయామాస లిఙ్గం సర్వార్థసిద్ధిదం
భరతస్తు తథా తత్ర శత్రుఘ్నోపి చకారవై 38½

హనుమానపి తత్రైవం శాంభవం లోకముత్తమం
స్వనామ్నా స్థాప్య సంపూజ్య విముక్తో పాతకాద్ధతః 39½

సహ్యజాయా స్తటే రమ్యే గ్రామా బహుగుణాన్వితాః
కృత్వా దానాని చాత్యన్తం దత్వా విప్రేషు రాఘవః
పంచాశతం మహాలింగం కావేరీపుణ్య రోధసి
తత్ర తత్ర పతిష్ఠాప్య పుణ్యదేశేషు రాఘవః
పంపానద్యా స్తటే చాపి సుబ్రహ్మణ్యనదీ తటే

(1) ఉమాసంహితాయాం।



పిమ్మట శ్రీరామ చంద్రుడు సంతోషముతో గూడిన వారయి పుష్పక విమానమునుండిదిగి నియమముతోవచ్చి బ్రహ్మతీర్థమునందును వేదతీర్థమునందు మణికర్ణికయందును క్రుంకులిడి మాతృభ్రాతృ సమన్వితుండయి యచ్చట స్వయం భూలింగమునుజూచి యా మరు వాడు యచ్చటనే స్నానముచేసి పితృదేవతలకుఁ దర్పణములిడిబ్రాహ్మణులకు ధనమునిచ్చి విధివిధానముగా మహాదానంబులాచరించి రామచంద్ర పురము అను బహుగ్రామముల నేర్పాటు చేసెను. 36

సర్వార్థములనిచ్చు నట్టి లింగమునుఁ దనపేరిట నొకదానినిఁబ్రతిష్ఠించెను. ఆదేవునొకమారు సందర్శించిన సర్వపాతకములు నశించుచున్నవి. 37

మానవుఁడు శ్రీరామలింగమునుదర్శించినయెడల జీవన్ముక్తుండు కాగలడు. 37½

సర్వార్థసిద్ధిదమైన లింగమును లక్ష్మణుడును భరతుడును శత్రుఘ్నుడును స్థాపించిరి. 38½

హనుమంతుఁడు సైతము తనపేరిట నొకలింగమును స్థాపించి పూజించి మహాపాతకమునుండి విముక్తుండాయెను. 39½

సహ్యపర్వతమునసనుండి ప్రవహించునట్టి నదియొక్క రమ్యమైన తీరమునందు అనేక సద్గుణములతోఁ గూడిన గ్రామమొకదానిని నిర్మించి శ్రీరామచంద్రుడనేక దానంబులాచరించి వంపానదీ తీరమునందును, సుబ్రహ్మణ్య నదీతీరమునందును, పాలేటిగట్టుయందును కృష్ణానదీ

తథాక్షీరనదీతీరే వేణ్యాస్తీరే తథైవచ
గత్వాయోధ్యాం మహాబాహుశ్చిరంరాజ్యమపాలయత్ 43

గోదావరీం రఘుపతి స్సింహస్థే దేవమంత్రిణి
గత్వా సంతర్ప్య దేవాదీ న్తత్ర శ్రాద్ధ మకల్పయత్ 44

స్వయం దశరథ స్తత్ర భుక్తవా న్శ్రాద్ధభోజనం 44½

షష్టి ర్వర్షసహస్రాణి భాగీరథ్యవగాహనం
సకృ ద్గోదావరీస్నానం సింహస్థే చ బృహస్పతౌ 45½

అనేకకోటిలింగానాం శైవానాం విధిపూర్వకం
ప్రతిష్ఠా న్కృతనాన్రామో లోకసంతానసిద్ధయే 46½

ప్రాతః కాలే సముత్థాయ సరయ్యాం కృతమజ్జనః
1* భస్మావకుంఠితో రామో లసత్ఫాలోర్ధ్వపుండ్రకః
దర్పణాదీ న్సముద్వీక్ష్య సాంధ్యం కర్మ సమాప్యచ
శ్రీరఙ్గశాయినం దేవం సమభ్యర్చ్య యథావిధి
న్యాయేన కారయామాస రాజ్యస్య పరిపాలనం 49

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
ఏకోనవింశస్సర్గః

---

* వ్యా॥ భస్మావకుంఠితఇత్యనేన కేవలనశివభక్తా ఏవ సూర్యవంశీయా ఇతి న। భవిష్యే తు- శైవాష్షట్ఛృత సంఖ్యాంతా నాభాగో వైష్ణవో నృప। ఇత్యాదినాశివవిష్ణుభక్తస్మరణాత్॥

(1) ఉమాసంహితాయాం ౧౧ అ॥



తీరమునందును. అనేకాగ్రహారములను స్థాపించి యందు శివలింగంబులను ప్రతిష్ఠించి మరల నయోధ్యానగరమునకుఁ బోయి చిరకాలము శ్రీరామచంద్రుడు రాజ్యపాలనముఁ జేసెను. ౪౩

దేవగురువగు బృహస్పతి సింహరాశి యందుండగా గోదావరీ నదికిఁ బోయి దేవాదులనుఁ దృప్తిపరచి శ్రాద్ధమునుఁ జేసెను. ౪౪

దశరథుఁడా శ్రాద్ధమునకు స్వయముగా వచ్చిశ్రాద్ధభోజనముచేసి పోయెను. ౪౪॥

అరువదివేల సంవత్సరములు గంగానదిలోస్నానముజేసిన నెంతఫలమో బృహస్పతి సింహరాసియందుండగా గోదావరిలో స్నానము చేసిన నంతఫలము. ౪౫॥

అనేకకోటి సంఖ్యాకములయిన శివలింగములను యథాశాస్త్రముగా లోక సంతరణార్థమై శ్రీరాముడు ప్రతిష్ఠించెను. ౪౬॥

*ప్రాతఃకాలమున లేచి సరయూనదిలో స్నానముచేసి భస్మావకుంఠితుఁడై ఫాలమున నూర్ధ్వ పుండ్రము శోభిల్లుచుండ అద్దముఁ జూచుకొని సంధ్యావందనాది కృత్యముల నాచరించి శ్రీరంగశాయి యగు రంగనాథుని సేవించి న్యాయముగా రాజ్యమునేలు చుండెను.

౪౩-౪౮-౪౯

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమునఁ
పందొమ్మిదవ సర్గము సమాప్తము

---

* వ్యా 'భస్మావకుంఠిత" అనుటచే శివభక్తులు సూర్యవంశమున లేరనుట సమంజసము కానేరదు. భవిష్యత్పురాణములో" శృత సంఖ్యుని వరకు నార్గురు శివభక్తులు, నాభాగుడు విష్ణుభక్తుడు త్యాదికముచే శివవిష్ణుభక్తులు సూర్యవంశపు రాజులని సిద్ధించుచున్నది.

## వింశస్సర్గః

1 తత శ్శ్రీరామభద్రోపి దిగ్గో జేతుం ప్రచక్రమే
యామ్యే పురూరవాద్యైశ్చ హాస్తినే సోమవంశ జైః
2 యుద్ధం బభూవ తుములం త్రిదినం రోమహర్షణం
తదాసీ ద్రక్తపూర్ణా సా జాహ్నవీ పాపనాశినీ
చతుర్థే దివసే రామ స్తాన్జిత్వా వ్యాం దిశం యయౌ
3 తథా భారతరాజానం జిత్వా భారత మాప్తవాన్ 3

తత్తత్ప్రత్యర్థిపా న్జిత్వా జంబూద్వీపం స రాఘవః
లంకాం విహాయ తచ్ఛేషా న్యుపద్వీపా న్యవాప సః 4

ఏతదా రాఘవ శ్శ్రీమాన్ దేవర్షీణో మహాధిపాన్
ధర్మా నోబోధయితుం స్వాంత రిచ్ఛన్వాస్య సభాంగతః। 5

యమేన భిక్షురూపేణ భైరవః కుక్కురాకృతిః
దండేన తాడితః పంగుః భమన్ రామసభాం యయౌ। 6

వదన్తం మానుషగిరా దూతా రామాయ చాబ్రువన్
4 ఆకారితోపి రామేణ తుష్ట శ్శ్వ ప్యబ్రవీ ద్వచః 7

హవిర్గృహే యజ్ఞవాట హోమశాలాసు వై తథా
బృందావనే సభాయాం చ మఠే పార్థివ సద్గృహే

---

1) భారద్వాజరామాయణే। 2) ఆనందరా। రా. కాండే 2 స
3) అగస్త్యరామాయణె। 4) ఆనందరా। రాజ్యకాండే 2 స।

## ఇరువదియవసర్గము

అటుపిమ్మట శ్రీరామచంద్రుడు దిగ్విజయముసేయుటకుమొదలు పెట్టెను. దక్షిణ దిక్కునందు పురూరవాఖ్యులతోడను హస్తినమున సోమక వంశపురాజులతోడను. మూడురోజులు రోమహర్షణ మగు తుములయుద్ధము జరిగెను, పాపమును నశింపచేయు గంగానదియు రక్తపూర్ణమాయెను, అప్పై భారతరాజును జయించి భారతమును స్వాధీన వరచుకొనెను. ౧—౩

ఆయావర్షాధిపతులను జయించి జంబూద్వీపమును, ఆయాద్వీప ములను లంకనువదలి తక్కిన ద్వీపములన్నిటిని జయించెను. ౪

ఒకప్పుడు శ్రీమంతుడగు శ్రీరామచంద్రుడు దేవఋషులైన మహాధిపతులకు ధర్మమునను బోధింపగోరి తనసభా భవనమున సుఖాసీనుండైయుండెను. ౫

యముడు భిక్షురూపమున శునకరూపమునన్నున్న భైరవుని కర్రతో గొట్టెను, అంత నా శునకము మొరుగుచు తుంటిదియై శ్రీరాముని మొద్దకుంబోయెను. ౬

పోయి మనుష్యవచనములతో మాట్లాడుచున్న శునకమునుగూర్చి శ్రీరామదూతలు రామునికి నివేదించిరి. అంత శ్రీరాముడిచే బిలిపింప బడినదియై యాశునకము. సంతోషించి యిట్ల వలికెను, ౭

విష్వాలయమునందును యజ్ఞవాటికయందును హోమశాల యందును. బృందావనమునందును. సభయందును మఠమునందును రాజభవనమునందును గోశాలయందును పుణ్య స్థలమునందును. తీర్థమునందును దేవాలయమునందును. పంటయింటియందును. రతి

గోష్ఠే పుణ్యస్థలే పుణ్యతీర్థే దేవాలయేపి చ
పాకస్థానే రతిస్థానే స్నాన సంధ్యాస్థలాదిషు
గంతుం నార్హా వయం పాపయోనిస్థా వాచ్యతాం ప్రభుః 9½

తచ్ఛ్రుత్వా విస్మయావిష్టా దూతా రామ మథాబ్రువన్ 10

తథా శ్రుత్వా రాఘవోపి సారమేయాంతికం యయౌ
అబ్రవీత్సారమేయం తం కిం తే దుఃఖస్య కారణం 11

తద్రామవచనం శ్రుత్వా భిన్నపాదో బ్రవీత్తదా
వినాపరాధం రాజేంద్ర యతినాహం ప్రతాడితః 12

తచ్ఛ్రుత్వా సీయ తం భిక్షుం రామః పప్రచ్ఛ దండినం
రామస్య వచనం శ్రుత్వా యతిః ప్రాహ రఘూత్తమం 13

భిక్షార్థం భ్రమతో మార్గే భిక్షూన్నం స్పృష్టవా పతః
తాడితో దండకాష్ఠేన తేనభిన్నం పదం మునేః 14

తద్యతే ర్వచనం శ్రుత్వా పున స్తం ప్రాహ రాఘవః 14½

జ్ఞానహీనో పశుశ్చాయం భృత్యం స్వీయం నిరస్యచ
పప్రచ్ఛ త్వాం తస్య దోషం నైవాహం వేద్మ్యహం యతే 15½



స్నానమునందును, స్నాననంధ్యాస్థానములయందును, పాపయోనియందు బుట్టిన మేము ప్రవేశింపుట కర్హులముగాము. అని శ్రీరామునితో చెప్పుడు అని చెప్పెను.

ఆ మాటలను విని దూతలు శ్రీరామునితో నా సమాచారము సన్నిటిని జెప్పిరి.

ఆమాటలను విని శ్రీరాముడును తక్కువొప్పుదోయి నీ దుఃఖకారణమేమిటి అని యనకము నడిగెను.

శ్రీరాముని వచనమునువిని భిన్నపాదంబైన కుక్కము లిట్లు చెప్పెను. ఓ రాజేంద్రా! ఏయపరాధము లేక సన్యాసినన్ను గర్జతో గొట్టెను.

ఆ సమాచారమును విని శ్రీరాముడు, సన్యాసిని బిలిపించి యాతనినడిగెను. రాముని వచనమువిని ఏని మాచండీయు రఘురాము నితో నిట్లు చెప్పెను.

బిక్షార్థమై తిరుగు చుండగా నాదినిమ్ము నీజుక్కిము స్పృశించెను. అక్కారణంబున దుష్టుండనై దండకాష్ఠముచే నీకుక్కిగొట్టితివి. అందుచే కాలిరిగెను.

ఆ సన్యాసివచనము లాలించి శ్రీరాముడు మరి నా కితడు విట్లుపలికెను.

ఈయది విజ్ఞానములేని పశువు. తనరక్షకుమును చూచి నిన్నుప్పొ యించెను. ఆకారణము కప్పిదమేదని నాకభిప్రాయము.

మమ సర్వత్ర తిష్ఠంతి సేవకా స్తైర్వినా కరోః
త్వమేవాత్రాపరాధీస్యా త్తద్దండం సోఢు మర్హసి। 16½

ఇత్యుక్త్వా సారమేయం త మబ్రవీదధ రాఘవః
యం త్వ మిచ్ఛసి వై కర్తు మస్మై దండం సుఖం వద 17½

తద్రామవచనం శ్రుత్వా సారమేయో బ్రవీత్ప్రభుం। 18

దేవాలయాధిపత్యే చ స్థాపనీయో యతిః ప్రభో। 18½

కృషిసంజాత ధాన్యౌఘప్రస్థసమ్మాన కారిణః
దేవాలయమఠారామ దానగ్రామాధికారిణః
అనాథస్త్రీబాలవిత్త హారిణః కౄర నిస్వనాః
గోవిప్రశివవిత్తస్య హారిణోఽన్యాయ కారిణః
నృపగేహే ప్రవిష్టానాం యాచకానాం నివారిణః
పరద్రవ్యాపహర్తారః ప్రాయశ్చిత్తాధికారిణః
విప్రభోజనద్రవ్యస్య హోమద్రవ్యస్య హారిణః
గణద్రవ్యాపహర్తార శ్చేతే సర్వేఽన్య జన్మని
గచ్ఛంతి వై శునో యోనిం సత్యమేత ద్వచో మమ। 23

మమ మాఢాధిపత్యేన లబ్ధా యోని శ్శున స్స్వయం
అతో మయాద్య యతయే శిక్షితుం పద మర్పితం। 24



నాసైనికులచ్చటచ్చట నెందరోగలరు, వారికిచెప్పక నీవేస్వయ ముగా నీశునకమును శిక్షించితివి, కావున నీవే శిక్షార్హుండవు. ౧౬॥

అనియానవ్యాసినిఁగూర్చి చెప్పి శ్రీరాముడు, మరల సారమేయ ముతో "నీవీదండికేయపరాధమును విధింప వలయునవి కోరుచున్నావో యాయపరాధమునుఁ జెప్పు " మని యడిగెను. ౧౭॥

ఆరామ చంద్రుని వచనము లాలించి సారమేయము, ప్రభువుతో నిట్లు చెప్పెను. ౧౮

ఓప్రభూ ! ఈసన్యాసిని దేవాలయమునఁ బారు పత్యమునందు నియోగింపుఁడు. ౧౮॥

సేద్యముసేయగా ఫలించిన ధాన్యపురాసులనుఁ ప్రస్థములతోఁ గొల్చువారలును, మఠములకును, దేవాలయములకును, ఉద్యానవనము లకును, దానములుగా నీయబడిన గ్రామముల కధికారులును, దిక్కులేని స్త్రీలయొక్కయు, బాలురయొక్కయుధనముల నపహరించిన వారును, క్రూరధ్వనులుగల వారును, గోవులయొక్కయు బ్రాహ్మణులయొక్కయు శివునియొక్కయు, ధనమపహరించినవారును, అన్యాయముఁ జేయు వారును, రాజుగారియింటిలోఁబ్రవేశించు యాచకులను నివారించువారును పరద్రవ్యము నపహరించు వారును, ప్రాయశ్చిత్తాధి కారులును, బ్రాహ్మ ణుల భోజనద్రవ్యముల నపహరించువారును, హోమద్రవ్యము నపహ రించువారును, వీరందరు మరుజన్మంబున శునక యోనియందుఁ బుట్టు దురు. ౨౩

నేను పూర్వము మఠాధిపతిగా నుంటిని, అందుచేత నీశునకజన్మ మునఁ బుట్టితిని, ఈసన్యాసిని శిక్షించుటకై యిట్లుచెప్పితిని, ౨౪

తత్తత్ప్రదేశాన్ వ్యాప్తమహార్ణవరకా మోక్షకామినః 24½

తచ్ఛ్రుత్వా రామచంద్రోపి సంపూజ్యాధ్వర్యతిం ముదా
కృత్వా శివాలయప్యాపిపత్యే స్థాపయతి ప్రభుః 25½

ఏతస్మిన్నంతరే భిక్షు శ్చ్యుత్వాపి స్వరూపతః
స్థిత్వా రామంనమస్కృత్యయయుతుస్తౌస్వమందిరం॥ 26½

ఇత్థం తత్తత్తూత్మ్కధర్మాన్ లోకా న్వ్యబోధయద్ధరిః॥ 27

1 ఏకదా సర్వభూపానాం ధర్మాణాం బోధనాయ సః
రాజ్ఞి ధర్మ్మిణి ధర్మ్మిష్ఠాః ప్రజా ఇతి వివేదనే
జ్ఞాత్వా చ శూద్రం శంబూకం గంధర్వం భద్రనామకం
తేనాధర్మం తపస్తీవ్రం కారయిత్వా చ రాఘవః
లీలయా బ్రాహ్మణశిశుం తద్దైవ శిశుపంచకం
నంద్గ్రిగామే యునాపంచ బ్రాహ్మణం స పరాత్పరః
సంహృత్య జీవయామాస స్వధర్మ్మే విష్ఠితః ప్రభుః॥ 29½

శాపగ్రస్తం తు గంధర్వం శంబూకం మోక్షకామినం
తత్ప్రార్థనానుసారేణ హత్వా మోక్ష మదాద్ధరిః 30½

2 ఏతదేవ ప్రవక్ష్యామి విస్తరేణ శృణుష్వ వై॥ 31

అద్దైకదా తు సాకేతవాసినో భూసురస్య చ
పంచత్వం పంచవర్షీయః పుత్రః ప్రాప్త శ్శిశుః ప్రియః॥ 32

1) వోలస్త్వరామాయణే॥

2) దేవీరామాయణే॥ ఏనంచరామాయణేవభూవ్యభాగేం॥ శ్లో



అపారపత్తెమున్నందు న్యాయముగా నుండు వారలు మోక్షమున్ బరయగలరు. 27½

ఆమాటలనువిని శ్రీరామచంద్రుడును సన్యాసిని మిక్కిలివంతో షమత్కారంబుజేసి శివాలయమునకుదీసికొని పోయి యభ్రమతాది పర్యమునసుంచెను. 28½

ఆవెంటనే అతిథివేషమును తమస్వస్వరూపమూ ధరించి శ్రీరామచంద్రునకు నమస్కరించి వారివారి విలయమ్ముల కేగిరి. 29½

ఈ విధముగా శ్రీరాముడు సూక్ష్మధర్మములను లోకములకు బోధించెను. 30

ఒకానొకప్పుడు పరాత్పరుడయిన శ్రీరాముడు " రాజు ధర్మాత్ముడుగా నున్నయెడల ప్రజలు ధర్మాత్ములుగా నుందురు గలరు. " అని లోకులకు బోధింప గోరినవాడయి భద్రుడను గంధర్వుని శూద్రశంబూకునిగా జేసి శూద్రుల కధర్మమగు తపస్సును, వానిచే జేయించెను. లీలమెయి బ్రాహ్మణ శిశువులను అల్పశిశు పంచకమును నంద్గ్రిగ్రామమున నొక యువకుని సంహరించి బ్రతికించెను. 31½

శాపగ్రస్తుడై మోక్షమునుగోరుచున్న శంబూకుడను గంధర్వుని వాని ప్రార్థనము ననుసరించి చంపి మోక్షము నిచ్చెను. 32½

ఈ కథను విపులముగా జెప్పుచున్నాము. వినుము. 33

పిమ్మట నొకానొకప్పుడు సాకేతనగరమున నివసించుచున్న బ్రాహ్మణుని ప్రియపుత్రుడు పంచవర్షదేశీయుడు మరణించెను. 34½

తదా విప్ర స్సపత్నీక స్తం ప్రేత మరుణోదయే
రాజద్వారం సమానీయ రురోదోచ్చై స్స్వరై ర్మహాన్ ॥ 33

త్వద్రాజ్యే ఽధర్మతో రామ మృతో మే బాలకః ప్రియః
నృపే పాపిని నశ్యంతి వరా ఆల్పాయుష శ్శ్రుతం ॥ 34

ఉపాయం చింతయస్వాద్య జీవనే స్వజనాన్నృప
నోచే దావాం చితం సాక మారోహావ మృతేన వై ॥ 35

ఏతస్మిన్నంతరేఽయోధ్యా పుర్యాం బాలకపంచకం
మృతం సమానయ న్రామ ద్వారదేశం రుదజ్జనాః ॥ 36

తేషు పంచశవేష్వేవ చైకం మధుపురి స్థితం
క్షత్రియస్య చ తద్జ్యేష్ఠం సమానీతం సుహృజ్జనైః ॥ 37

ప్రయాగస్థం ద్వితీయం చ శవం వైశ్యస్య తన్మృతం ॥ 37½

హస్తినాపురసంస్థం తత్తృతీయం శవ మీరితం
తైలకారస్య తద్జ్యేష్ఠం సమానీతం హి తజ్జనైః ॥ 38½

శవం చతుర్థం తద్జ్యేష్ఠం హరిద్వారస్థితం మృతం
లోహకారస్యాపాయాశ్చ సమానీతం హి తజ్జనైః ॥ 39½



అప్పుడా బ్రాహ్మణుడు భార్యాసమేతుడై మృతినొందిన బాలకునిఁగైకొని సూర్యోదయ సమయమునకు. ద్వారమువకుఁ దీసుకొని వచ్చి మిక్కిలి బిగ్గరగా రోదనము చేయసాగెను. ౩౩

ఓరాజా! నీరాజ్యమునందధర్మము ప్రవర్తియున్నది. అందుచే నా యీ ప్రియనందనుఁడు మరణించెను. "రాజు పాపాత్ముఁడైనఁ బ్రజలు స్వల్పాయుష్కములగు వారలై నశించుచున్నారని వినియున్నాను. ౩౪

ఓ రాజా! నీవారలను బ్రతికించుటకెద్దియైన యుపాయమున్నచో నాలోచింపుము. అటుగానిచో నీ బాలకునితోడ మేమిరువురము చితిం బ్రవేశింపగలము. ౩౫

ఇంతలో నయోధ్యానగరంబునఁ గొందరు జనులు ఐదుగురు బాలురు మరణించి యుండగా వారినిఁదీసికొని శ్రీరాముని ద్వారదేశము వకుఁ దీసుకొని వచ్చి యేడ్చు చుండిరి. ౩౬

ఆ యైదుశవములలో నొకఁడు మధు పురమున నున్న క్షత్రియ మృతుని కుమారుఁడు. సుహృజ్జను లందరాశవమునుఁ గొనితెచ్చిరి. ౩౭

రెండవశవము ప్రయాగయందున్నవైశ్యుని కుమారునిది. ౩౭½

మూడవశవము హస్తినాపురమునందుండు వానిది. అయ్యది తైలకారుని శవము, వారి బంధువులు తీసుకొని వచ్చిరి. ౩౮½

నాల్గవశవము హరిద్వారమునందున్న లోహకారుని కోడలి శవము వారిబంధువులు కొని తెచ్చిరి. ౩౯½

తత్పంచమం శవం జ్ఞేయం మాహిష్మతిపురస్థితం
చర్మకారకులోద్భూతం సమానీతం హి తజ్జనైః। 40½

తాన్దృష్ట్వా చకితో రామ స్స దదర్శ సమన్తతః
తావద్దదర్శ పురతః పౌరై స్సంవేష్టితాం స్త్రియం
శవమన్యం వరం శృఙ్గిబేరతశ్చ సమాగతం॥ 42

రామం దృష్ట్వా చాగతం సా రుదతీ బ్రాహ్మణీ పురః
దీర్ఘస్వరేణ ప్రోవాచ హస్తాభ్యాం హృది తాడ్య సా। 43

రామ రామ మహాబాహో తే రాజ్యే గతభర్తృకా
అహం జాతాస్మి త్వత్ దోషా న్మాం దృష్ట్వా త్వం న లజ్జసే॥44

మద్భర్తారం జీవయైనం త్వం నోచే చ్ఛాపం దదామి తే। 44½

ఏవం పంచశవాన్యాస న్తథా ద్వే బ్రాహ్మణస్య చ
సప్తాఽయోధ్యాపురీమధ్యే శవాన్యేవా స్థితాని హి। 45½

సమానీతాని తైలస్య ద్రోణ్యాం తాని శవాని వై
సుమంత్రః స్థాపయామాస శ్రీరామస్యాజ్ఞయాదరాత్ 46½

తత స్సభాసంస్థితస్స న్వసిష్ఠం ప్రాహ రాఘవః
రాజ్యం శాసతి ధర్మేణ తత్రాఽకాలమృతిః కథం। 47½

ఇతి యావద్గురుం రామః ప్రోవాచ స తదాంబరాత్
నారదః ప్రయయౌ వీణాం రణయ న్తత్సభాం జనాత్। 48½



అయిదవ శవము మాహిష్మతీ పురమునందు నివసించుచున్న చర్మకారుని శరీరము, వారి బంధువులు కొనితెచ్చిరి. ౪౦॥

శ్రీరాముడు వారినిఁజూచి చకితుండై యిటునటుఁ జూచెను. ఇంతలో బౌరులందరు, చుట్టుకొనియుండ శృంగిబేర పురమునుండి వచ్చి యున్నస్త్రీ నొకదానినిఁ జూచెను. ౪౨

బ్రాహ్మణస్త్రీయగునామె యచటికివచ్చియున్న శ్రీరామునిఁజూచి మిక్కిలి దీర్ఘస్వరంబునఁ జేతులతో బొమ్మునగ్రుద్దుకొనుచునిట్లనియె. ౪౩

ఓరామా! దీర్ఘబాహూ! నీరాజ్యమునందు నేనొక్కర్తుకనే విధవ నైతిని, అట్లగుటకు నీదోషమే కారణము. నన్నుఁజూడనీకు సిగ్గొదవుట లేదా. ౪౪

నాభర్తను బ్రతికింపుము. లేనియెడల శపించగలను. ౪౪॥

ఇవ్విధంబున నైదుశవంబులును. రెండు బ్రాహ్మణ శవంబులును మొత్తమేడు శవములా యయోధ్యానగరమున నుండినవి. ౪౫॥

యీ శ్రీరాముని యాజ్ఞాను సారముగా నాశవములనుఁ దైలద్రోణి యందు సుమంత్రుఁ డుంచెను. ౪౬॥

పిమ్మట రాజసభయందు గూర్చున్నవాఁడై శ్రీరాముఁడు వసిష్ఠ మహర్షితో నేను ధర్మముగా రాజ్యమును పాలించుచుండ నీ బాలురెట్లు మృతినొందిరి, అని యడిగెను. ౪౭॥

అని శ్రీరాముఁడు తనగురువగు వసిష్ఠ మహర్షి నడుగుచుండగా నాకాశమునుండి నారదమహర్షి వీణనువాయించు కొనుచు దిగివచ్చి రాజ సభను వేగముగా బ్రవేశించెను. ౪౮॥

ప్రత్యుద్గమ్యాథి తం రామః నత్వా పప్రచ్ఛ తం మునిం 49

తద్రామవచనం శ్రుత్వా రాఘవం ప్రాహ నారదః । 49½

రామ త్వద్విషయేఽధర్మం న కోప్యాచరతే జనః
భూమ్యాం సర్వత్ర ద్రష్టవ్యం త్వయా గత్వాఽద్య మద్గిరా
యద్యప్యహం విజానామి భూమ్యాం వృత్తం చ జానతః
తథాఽపి జనశిక్షార్థం త్వామేవ ప్రేషయామ్యహం । 51½

తం దృష్ట్వాఽధర్మనిరతం జనం శిక్షయ సాదరం
అధర్మచ్ఛేదనే నైతే జీవయిష్యంతి బాలకాః । 52½

తథేత్యుక్త్వా మునిం నత్వా వసిష్ఠాజ్ఞాపురస్సరం
సీతాలక్ష్మ్మణసంయుక్తః పుష్పకం చారురోహ సః 53½

తేన సాకం చ రాజానః ప్రయయుస్తే సహస్రశః 54

రామోపి పుష్పకేనైవ పశ్చిమాం చోత్తరాం దిశం
పూర్వామపి శనైః పశ్యన్దక్షిణాభిముఖో యయౌ । 55

తత్రాసౌ దండకం పశ్యన్భ్రమ చ సమంతతః
యయౌ వింధ్యాచలం ధీమాన్ గోదావరిపరిప్లుతం । 56



అంత శ్రీరాముడా నారదముని కెదురేగి నమస్కరించి యాముని నిట్లులడిగెను. 47

ఆరాముని వచనములను విని శ్రీరామునితో నారదుడిట్లు వలికెను. 47½

ఓరామచంద్రా! నీవిషయమున నెవ్వఁడు వధర్మము నాచరించుటలేదు. నావచమునువిని భూలోమున నంతట తిరిగిచూడుము. భూలోకమునవట్టివృత్తాంతము నంతయునాకుఁ దెలియును. అట్లయినను జనశిక్షణమునకై నిన్నే వంపుచున్నాను. 51½

అట్టి యధర్మ విరతుఁడగు జనమును వెదకి చూచి మిక్కిలి యాదరముతో శిక్షింపుము. అధర్మము నాశనముచేసిన యెడల నీ బాలకులు బ్రదుకఁ గలరు. 52½

అట్లేయని నారదమునిని నమస్కరించి వసిష్ఠుని యాజ్ఞను సారముగా సీతతోడను, లక్ష్మణునితోడను, గూడి పుష్పకవిమానము నెక్కెను. 53½

ఆ రామునితోడ రాజులు వేలకొలదులుగా బయలుదేరిరి. 54

శ్రీరాముఁడు పుష్పకవిమానముతోఁ బూర్వదిక్కునకును, ఉత్తరదిక్కును పశ్చిమదిక్కునుఁదోయి మెల్లగా దక్షిణ దిక్కునకభిముఖుఁడై పోయెను. 55

అప్పుడు శ్రీరాముడు దండకావనమునుఁ జూచుచు సంతఁదిరిగెను, గోదావరీ వదీజలంబులచేఁ దడుపఁబడుచున్న వింధ్యపర్వతమును జూచెను, 56

తత్ర వృక్షే లంబమానం ధూమం పాతు మధోముఖం
శూద్రం నిరీక్ష్య స్వర్గేచ్ఛుం రాఘవః ప్రాహ సాదరం ॥ 57

కస్యాం యోన్యాం తపోవృద్ధ వర్తసే దృఢవిక్రమ 58

భద్రః- శూద్రయోన్యాంప్రసూతోస్మిశంబుకోనామనామతః
దేవత్వం ప్రార్థయే దేవ సశరీరో మహాయశాః
దేహి మాం పర్వతం దేహం మమోపరి సదావస ॥ 59

శ్రీ రా మ ఉ వా చ

పురా కృతయుగే సౌమ్య బ్రాహ్మణా వై తపస్వినః
అబ్రాహ్మణ స్తదా లోకే న తపస్వీ కథంచన ॥ 60

తత స్త్రేతాయుగం నామ మానవానాం వపుష్మతాం
క్షత్రియా యత్ర జాయంతే పూర్వేణ తపసాన్వితాః ॥
వీర్యేణ తపసా చైవ తేధికాః తపసాన్వితాః
అధర్మః పాదమేకం తు పాతయ త్పృథివీతలే
త్రేతాయుగే తు వర్తంతే బ్రాహ్మణాః క్షత్రియాశ్చ యే 61½

తతః పాద మధర్మస్య ద్వితీయమవతారయత్
తతో ద్వాపరసంజ్ఞస్య యుగస్య సమజాయత
తస్మిన్ ద్వాపరసంజ్ఞే తపో వైశ్యా స్సమావిశత్ 64

న శూద్రో లభతే ధర్మం యుగతస్తు మహామతే



అందొకవృక్షమున వ్రేలాడుచు అధోముఖుండై ధూమమును పానము జేయుచు. తపంబొనరించుచున్న స్వర్గమును గోరుచున్న శూద్రతపస్వింజూచి యిట్లనియె. 57

ఓతపోవృద్ధా నీవే కులమున జన్మించితివి? 58

భద్రుడు చెప్పుచున్నాడు- ఓరామచంద్రా శూద్రకులమున జన్మించితిని. నాపేరు శంబూకుడు. సశరీరముగ స్వర్గముగోరి తపం బొనరించుచుంటిని. ఓదేవా! నాకుపర్వతస్వరూపమిచ్చినాపై సదావసింపు పని ప్రార్థించుచున్నాను. 59

శ్రీరాముడు చెప్పుచున్నాడు

పూర్వము కృతయుగమున బ్రాహ్మణులుమాత్రమే తపమొ రింపనర్హులు. ఇతరులుగారు 60

ఇది త్రేతాయుగము, ఇందు ధర్మదేవతకుగల నాలుగు పాద ములలో నొక పాదముకుంటువడును. ఇందుక్షత్రియులు పరాక్రమ మున, తపస్సునఅధికులైయుందురు. గాన ఈ త్రేతాయుగమున బ్రాహ్మ ణులకును క్షత్రియులకు మాత్రమే తపోధికారముగలదు 61½

తరువాత ధర్మదేవతయొక్క రెండుపాదములు తుంటువడగా ద్వాపరయుగము వచ్చినది. ఆద్వాపరయుగమున వైశ్యులయందును తపస్సుప్రవేశించినది. 64

ఇది త్రేతాయుగముగాన ఈ యుగమున శూద్రునకు తపోధి కారములేదు, 64½

ధర్మస్య పాదత్రితయే హీనే తు కలిరాగతః
భవిష్యచ్ఛూద్రయోన్యాం వైతపశ్చర్యా కలౌ యుగే 65½

బ్రాహ్మణైః క్షత్రియైశ్చైవ తపః కార్యం న చేతరైః
త్రేతాయాం ద్విజశుశ్రూషా శూద్రైః కార్యాతిభక్తిః 66½

తుష్టోఽహం త్వాంతు సద్భక్త్యా వరం వరయ వాంఛితం 67

ఇతి రామవచశ్శృత్వా నత్వా శూద్రోఽబ్రవీ ద్వచః 67½

యత్రానందాశ్చ మోదాశ్చ యత్ర పుణ్యా హి సంపదః
వైరాజా నామ తే లోకా స్తేజసా స్సంతు తే ధృవాః 69

1 రామ త్వత్తో మృతిం ప్రాప్య తర్తవ్యమితి స్వేచ్ఛయా
జ్ఞాత్వాపి చేదృశీం నిష్టాం వహామి త్వరయాద్య మాం
హత్యా బాణేన కాకుస్థ శైలరూపం దదస్వ భో
అహం త్వచలరూపేణ త్వాం ధ్యాత్వాత్ర వసామ్యహం। 71

2 అస్మిన్శైలే సదా తిష్ఠ సీతాలక్ష్మణసంయుతః
అంశతస్తే పూర్వమేవ దర్శనం మమ యే నరాః
కరిష్యంతి తతః పశ్చా ద్యే నరాస్తవ దర్శనం
కుర్వంతి సతతం భక్త్యా మోక్షమేవ వ్రజంతు తే। 73

---

1) యాజ్ఞవల్క్యరామాయణే
2) అనందరా. రా. కాం. ౧౧స।



ధర్మముయొక్క మూడుపాదములు కుంటువడగా కలియుగము రాగలదు అప్పుడు శూద్రులయందును తపశ్చర్యకాననగును. ౬౫॥

బ్రాహ్మణులును క్షత్రియులు తపంబొనరింప వచ్చును. త్రేతాయుగమున శూద్రుంచే ద్విజులకు శుశ్రూష చేయవగును. ౬౬॥

నేను ప్రసన్నుడనైతిని. నీయిష్టమువచ్చిన వరమునువరింపుము. ౬౭

అనిశ్రీరాముని వచనములాలించి రామునకు నమస్కరించి శూద్రుఁడిట్లు చెప్పెను. ౬౭॥

ఎచ్చట ఆనందములు ప్రమోదములు గలవో ఎచ్చట పుణ్యసంపదలుగలవో తేజసములు వైరాజములగు నాలోకములు ధృవములు. ౬౯

ఓరామా! నీవంత మరణమునుఁ జెందవలయు ననుతలంపున నిట్టిదియని తెలిసియు తపంబొనరించుచున్నాను, ఓ కకుత్స వంశసంభవుడా! నీబాణముననన్నుఁ గూలనేసి నాకుశైలరూపము నిమ్మా నేను పర్వతరూపమున నిన్నుధ్యానముచేయుచుండెదను. ౭౧

ఓరామా! నీవీపర్వతమునందు అంశరూపమున సీతాలక్ష్మణసమేతుండవై యుండుము, నిన్ను సందర్శించుటకు ముప్పే యేమానవులు నన్ను దర్శించి పిమ్మట నిన్ను దర్శించుచున్నారో యట్టి వారలు మోక్షమునుఁ బడయ గలరు. ౭౩

3 రామ స్తథేతి తం హత్వా శైలరూపం దదౌ హరిః
స్వార్చాం తత్రైవ నిదధే సీతాలక్ష్మణసంయుతాం 75

భద్రస్య సర్వదా రామ స్స్వస్వరూపేణ భాసతే
అర్చారూపేణేతరేషాం దృశ్యతే హి సదా హరిః 76

వామహస్తేన చక్రం చ దక్షిణేన దరం ధృతః
తథైవ సీతాం చిన్ముద్రాం నారయన్ స్సంస్థిత స్సదా 77

లక్ష్మణస్తు తయోః పార్శ్వే స్థితవా న్భక్తిభావనః 7½

సంతర్ప్య భద్రం శ్రీరామః పరివృత్య ముదాన్వితః
సీతాం నానాకౌతుకాని దర్శయ న్స్వపురీం యయౌ 78½

ద్విధా విభజ్య తచ్ఛైలం హృద్దేశే రాఘవః స్వయం
రామలింగేశ్వరం స్థాప్య శిరోపరి స్వయం హరిః ! 80

అద్యాపి దృశ్యతే భద్రః శైలరూపేణ శాయితః
బాహుం ప్రసార్య చైకం స్వం హృది విన్యస్య చాపరం ! 81

మేరో పుత్రస్తు భద్రాఖ్యో కామరూపేణ సంస్థితః
స ఏవ కించిద్దోషేణ శంబూకత్వ మవాప్తవాన్
తత్స్మృత్వా రామచంద్రోపి శైలరూపం హి దత్తవాన్ 82

3) శివరామాయణే 4) ఆనందరా. రాజ్యకాండే ౧౧ స



అంత శ్రీరాముడు వల్లెయని యా భద్రునిజంపి పర్వతరూపము నిచ్చెను. శైలరూపమున దపంబొనరించుచున్న భద్రునిజూచి శ్రీరాముఁడు సీతాలక్ష్మణ సమేతముగా స్వార్చారూపమునిచ్చెను. ౭౫

భద్రునకు మాత్రము శ్రీరాముఁడు స్వస్వరూపమున భాసించుచుండును. శ్రీరాముడితరుల కర్చారూపమున భాసించు చుండెను. ౭౬

వామహస్తంబున చక్రంబును దక్షిణహస్తంబునదరంబును ధరించి యట్లె సీతను చిన్ముద్రను ధరించి శ్రీరాముడుండెను. ౭౭

లక్ష్మణుడును వారి ప్రక్కభక్తిభావనుడై నిలిచియుండెను. ౭౭॥

శ్రీరాముఁడు భద్రునిఁ దృప్తుగావించి సంతోషముతో గూడిన వాడై మరల సీతాదేవికి నానావిధకౌతుకములజూపుచుఁ నయోధ్యానగరమున కేగెను ౭౮॥

ఆశైలమును రెండుభాగములుగజేసి హృదయభాగమున స్వయముగా శ్రీరామలింగేశ్వరుని స్థాపించి శిరోపరి భాగమున తానే స్వయముగా నివసించెను. ౮౦

ఇప్పటికిని భద్రుడు శైలరూపమున ఒకబాహువును చాచుకొనియు రెండవదానిని తనహృదయమందు ఉంచుకొని నిద్రించుచున్న వానివలె చూడబడు చున్నాడు. ౮౧

మేరుకుమారుడగు భద్రుడు కామరూపమున నుండెను. ఆతడే కొంచెముకప్పిదమువలన శంబూకుడాయెను. అదిస్మరించి శ్రీరాముడు వానికి నిజస్వరూపము నొసంగెను. ౮౨

శ్రీ రా మ ఉ వా చ

వసామి శిఖరే భద్ర తవ యానద్ధరిష్యతి
భూమి రూఢాని కల్పాంతే మత్సాయుజ్య మవాప్స్యసి 83

సంపూజ్య రామనవమ్యాం తులసీదళాద్యైః
సంపూజ్య భద్రగిరివాసిన మాదిదేవం
కృత్వోపవాస మధ జాగరణం చ కృత్వా
సాయుజ్యమేవ రామపదం ప్రయాతి ॥ 84

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
వింశస్సర్గః

## ఏకవింశస్సర్గః

అథ గచ్ఛతి తన్మార్గే గృధ్రోలూకౌ నిరీక్ష్యతౌ
1 ధర్మాధర్మౌ తదా రామసంకల్పా త్పక్షిరూపిణౌ
వివదంతౌ సమాయాతౌ రామం దృష్ట్వాతదంతికే। 1½

శ్రీరాఘవం సమాలోక్య తదా గృధ్రోఽబవీ దిదం 2

మయా పూర్వం కృతం రామ నగోపరి గృహం వనే
అహోరాత్రం వసం గత్వా చాగతోస్మి రఘూద్వహ ॥ 3

---

1) అనంద రా।



శ్రీరాముడు చెప్పుచున్నాడు

ఓ భద్రుడా। నీశిఖరమున నేను శతభూతములను భూమి ధరించునంత వరకు వసింతును. కల్పాంతమున నీవు నా సాయుజ్యమును పొందగలవు, 83

గాన శ్రీరామనవమియందు, భద్రగిరివాసియగు నా దేవదేవుని తులసీదళములచే బూజించి ఉపవసించి రాత్రి జాగరణ మొనర్చురో వారు నా పరమపదమును బొందుదురు. 84

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
వింశవసర్గము సమాప్తము.

## ఇరువదియొకటవసర్గము

శ్రీరామచంద్రుడు మార్గమధ్యంబునఁబోవుచుండగా శ్రీరాముని సంకల్పము ననుసరించి ధర్మాధర్మములు గృధ్రోలూక రూపములం ధరించి పరస్పరము వివదించు కొనుచు శ్రీరామునిఁ జూచి యాతని యొద్దకు వచ్చి చేరినవి. 1-1½

వచ్చి శ్రీరామునిఁ జూచియప్పుడు గృధ్ర మిట్లు చెప్పెను. 2

ఓరామా। నేను ఒక చెట్టుమీదఁ బూర్వమునందే గూటినొక దానిని నిర్మించుకొని యుంటిని, ఆహారాన్వేషణమునకై వనమునకుం బోయితిరిగి వచ్చితిని, 3

నా నేన దీయతే మహ్యం మమ గేహం మహాప్రభో 3½

తదోలూకోఽబ్రవీద్వాక్యం రాఘవందీర్ఘనిస్వనః 4

మయా పూర్వం కృతం రామ నగోపరి గృహం వనే
తత్కాలే తు మయా త్త్యక్తం తత్ర గృధ్రః కియద్దినం
స్థిత స్తేనాపి తత్త్యక్తం తత్రాహం సంస్థితః పునః
మా ధర్మం కురు రాజేంద్ర త్వద్వంశేఽభూ న్నపాతకీ ॥ 6

తావువాచ రఘుశ్రేష్ఠః యువాభ్యాం హి యదా గృహం
కృతం తస్యాత్ర క స్సాక్షీ తదా తౌ నేతి చోచతుః ॥ 7

తదా గృధ్రం విభుః ప్రాహ కృతం గేహం త్వయా కదా
సగృధ్రః ప్రాహభూ శ్చేయంయదాజాతాతదాకృతం ॥ 8

తద్గృధ్రవచనం శ్శ్రుత్వోలూకం రామో వలోకయత్
సతు ప్రాహ యదా నేయం మహానీరే వని స్తదా
చూతవృక్షే కృతం విద్ధి పురా గేహం మయా విభో ॥ 9½

తత్తస్య వచనం శ్రుత్వా తదా తం ప్రాహ రాఘవః 10

కథం వినాశ్రయే నాసీ న్మహానీరే నగ స్తదా
నాన్యోఽక్షయవట స్సోపి చూతవృక్ష స్త్వయాస్మృతః ॥ 11



నాగృహము ఈ ఉలూకమాత్ర మించుకొని మరల నాకిచ్చుట
లేదు. ౩॥

అంత నాదీర్ఘధ్వనిగల ఉలూకము ఇట్లు చెప్పదొడగెను. ౪

ఓరామా ! ఈవృక్షముపై నేనే పూర్వము గూటిని నిర్మించు
కొనియుంటిని ఆసమయమునమాత్రము వదలివేసితిని. అప్పు డీగృధ్ర
ము, కొలది రోజులుగానుండెను, మరల నదియు నాగూటిని వదలి
వేసెను, మరల నేనచ్చట యుంటిని ఓరాజశ్రేష్ఠుడా ! అధర్మము నాచ
రింపకుము. నీవంశమున నధర్మమాచరించు వాడొక్కరుఁడును లేడు.
౫ — ౬

వారితో శ్రీరాముడిట్లు చెప్పెను. మీరెప్పుడీ గృహమును నిర్మిం
చితిరో యప్పుడెవ్వడైనను చూచినవాడు కలడా ! అని యడుగగా సాక్షి
యెవ్వడు లేడని చెప్పిరి. ౭

శ్రీరాముడు నీవెప్పుడు గృహమును నిర్మించితివని గృధ్రము
నడుగగా నాగృధ్రమీ భూమి యెప్పుడు పుట్టెనో యప్పుడే నిర్మించుకొని
యుంటినిఅని చెప్పెను. ౮

ఆ గృధ్రవచనములు విని శ్రీరాముఁడు ఉలూకమునుఁ జూచెను
అంత నా యులూక మోరాజా ! మహాజలప్రవాహమున భూమి సృజించ
ఐడక మున్నే చూతవృక్షమునందు గూటిని నిర్మించుకొని యుంటిని. ౯॥

ఆ యులూకవచనంబులు విని శ్రీరాముఁడు దానితో నిట్లనియె
౧౦

అప్పుడా శ్రయము లేక మహానీరంబున నీవృక్ష మెట్లుండెను.
అదియు నక్షయవటమని చెప్పక చూతవృక్షమని చెప్పితివి ౧౧

1 ఇత్యుక్త్వా రాఘవో దూతై రులూకం శిక్షితుం యతః 11½

తౌతు త్యక్త్వా పక్షిరూపే ధర్మాధర్మౌ శీసుఘ్రతః
నత్వా తౌ దివ్యరూపౌ చ భూత్వా రామా ద్దివం గతౌ 12½

తత స్తత్పుష్పకేనైవ రామో నారాయణః పరః
స్మృత్వా ప్యనుజగామాశు కుంభయోనే స్తపోవనం 13½

2 సోభివాద్య మహాత్మానం జ్వలంతమివ తేజసా
ఆతిధ్యం పరమం ప్రాప్య నిషసాద నరాధిపః 14½

త ముదాచ మహాతేజా కుంభయోని ర్మహాతపాః
స్వాగతం తే నరశ్రేష్ఠ దిష్ట్యా ప్రాపోసి రాఘవ 15½

త్వం హి నారాయణ శ్శ్రీమా న్త్వయి సర్వం ప్రతిష్ఠితం
ఇదం చాభరణం సౌమ్య నిర్మితం విశ్వకర్మణా
ప్రతిగృహ్ణీష్వ కాకుత్స్థ మత్ప్రియం కురు రాఘవ 17

అథోవాచ మహాత్మాన మిక్ష్వాకూణాం మహారథాః
రామో మతిమతాం శ్రేష్ఠః క్షత్రధర్మ మనుస్మరన్
క్షత్రియేణ కథం విప్ర ప్రతిగ్రాహ్యం భవేత్తతః
ఏవముక్తస్తు రామేణ ప్రత్యువాచ మహా నృషిః 19

1) పౌలస్యరామాయణే 2) వాల్మీకిరామాయణే 76 స॥



అని చెప్పి శ్రీరాముడు ఆ ఉలూకమును శిక్షించుటకు దూతలను నియమించెను. ౧౧॥

ధర్మాధర్మములు పక్షిరూపమును విడచి దివ్యరూపములను ధరించి శ్రీరాముని నమస్కరించి స్వర్గమునకుఁ బోయెను. ౧౨॥

అంత నారాయణరూపుఁడగు శ్రీరాముడు, అగస్త్యుని తపోవనమును స్మరించి పోయెను. ౧౩॥

ఆరాముడు బ్రహ్మతేజంబుచే ప్రజ్వరిల్లుచున్న మహాత్ముఁడగు అగస్త్యుని నమస్కరించి యామువివలన నాతిధ్యమునుఁ బడసి కూర్చుండెను. ౧౪॥

మహాతపస్వియగు కుంభసంభవుఁడు శ్రీరామునిఁ గూర్చియిట్లు చెప్పెను ఓనరశ్రేష్ఠుడా! నీకు మంచి రాకయేనా? దైవవశంబున విచ్చటికి వచ్చితివి. నాయొద్దనే యిచ్చట యీ రాత్రియంతయు నుండుము. ౧౫॥

నీవు సాక్షాన్నారాయణుండవు. నీయందే యంతయుఁ బ్రతిష్ఠితమై యున్నది. ఓసౌమ్యుడా ఈ ఆభరణము విశ్వకర్మచే నిర్మింపబడినది. ఓకాకుత్సుడా! ఓరాఘవా! నాయిష్టమును నెరవేర్చుము. ఇద్ధా వివిగ్రహిపుము. అని చెప్పెను. ౧౬

ఇక్ష్వాకులలో మహారథుఁడగు శ్రీరాముఁడు. మహాత్ముఁ డయిన యగస్త్యునితోనిట్లు చెప్పెను, శ్రీరాముఁడు బుద్ధిమంతులలో శ్రేష్ఠుడు. క్షత్రధర్మమును స్మరించుచు ఓమహాత్మా! క్షత్రియుడనైన నేనెట్లు ప్రతిగ్రహించెదను, అనిచెప్పగా మహర్షి యిట్లు ప్రత్యుత్తరమొసగెను. ౧౭

1 ఆస న్కృతయుగే రామ బ్రహ్మభూతో పురాయుగే
అపార్థికాః ప్రజా స్సర్వే తేషాం ప్రార్థనయా విధిః
బ్రాహ్మణానాం తేజసా చ దేవానాం తేజసా చ వై
స్పష్టవా న్పార్థివం రామ తథా త్వం బ్రాహ్మతేజసా 21

క్షత్రతేజార్ధ మాదాయ స్వీయతేజ వినేళనే
వైశ్యా న్సంజనయామాస పురా రామ పితామహః 22

తేషాం తేజార్ధభాగే తు స్వీయతేజం నివేశ్య హి
శూద్రా న్విసృష్టవా న్బ్రహ్మ తస్మా త్తే సర్వదక్షకాః
బ్రాహ్మక్షత్రియవిట్శూద్రతేజ మాదాయ పద్మజః
స్వీయ తేజార్ధ మాకృష్య స్త్రియః కల్పితవా న్యతః
తత స్సర్వాన్ ప్రసూయంతే స్త్రీయో మూలమిదం నృప
స్వీయస్వం బ్రాహ్మణో భుంక్తే బ్రహ్మైవ బ్రాహ్మణ శ్శుచిః
పరస్వ మితరే లోకా భుజ్యంతే పద్మజాజ్ఞయా 25½

ప్రతిగృహ్ణీష్వ భద్రం తే తపోభాగ ఇవ ప్రభో 26

ప్రతిగృహ్య తతో రామ స్తదాభరణ ముత్తమం 27
ఉష్య తద్రజనీం తత్ర ప్రభాతే రఘునందనః
తతః పుష్పక మారుహ్య యయౌ రామో నిజాం పురీం
వివేశనగరీంనృత్యవాద్యగీతపురస్సరం 28

శిశుం విప్రం క్షత్రియం చ వైశ్యం చాపి చతుర్థకం



పూర్వముకృతయుగమున ప్రజలందరు క్షత్రియులులేనివారైరి. ఆప్రజలయొక్క ప్రార్థనానుసారముగా బ్రహ్మ బ్రాహ్మణతేజము చేతను, దేవ తేజంబుచేతను క్షత్రియుని సృజించెను. ౨౧

అట్టిక్షత్రియ తేజము సగములోతన తేజము సగముకలిపి పూర్వమందు ఓ శ్రీరామచంద్రా వైశ్య జాతిని సృజించెను ౨౨

అటులనే వైశ్యజాతియందు సగము గ్రహించి తన తేజము సగము కలిపి శూద్రజాతిని పైమూడు జాతులకును రక్షకునిగా సృజించెను. మరలనట్టి శూద్రజాతి తేజమందు సగపాలు గ్రహించితన తేజమర్ధము కలిపి స్త్రీజాతిని సృజించెను కావుననే సర్వజాతులవారిని ఆయా స్త్రీలే ఉత్పత్తి జేసి కాపాడవలయును. ఇంతకు విశేషమేమన బ్రాహ్మణ జాతి ఒక్కటిమాత్రమే స్వీయధర్మమును భుజించును తదితరు లందరు పరధర్మమును భుజింప వలయుననియే బ్రహ్మదేవుని ఆజ్ఞ ౨౩

ఇట్లె నీవును బ్రహ్మతే జస్సుచే సృజింపబడితిని. ఓప్రభూ! తపో భాగమును గ్రహించి నటుల దీనిని గ్రహింపుము. మేలయ్యెడు గాత. ౨౬

పిమ్మట శ్రీరాముఁడు ఆభరణమును గ్రహించి యారాత్రి యంతయు నచటనే యుండి ప్రభాతమునఁ బుష్పకము నెక్కి నృత్యగీత వాద్యపురస్సరముగా నయోధ్యానగరమునకుఁ బోయెను. ౨౮

బ్రాహ్మణ శిశువును క్షత్రియశిశువును. వైశ్య శిశువును నాల్గవ వాడయిన తైలకారుని ఐదవలోహకారుని కోడలను చర్మకారుని

తైలకారం పంచమం తు లోహకారస్నుషాం తథా
పుత్రికాం చర్మకారస్య సప్తైతాన్హి సుజీవితాన్
దృష్ట్వా యాత స్సమాయాతా నాత్మానంద్రష్టు మాదరాత్
తుతోష నితరాం పత్న్యాతైస్సర్వై స్సంస్థితో ముహుః 30

తత స్సంపూజ్య తా న్సర్వా న్విససర్జ రఘూద్వహః 30½

ఏవం నానాచరిత్రాణి చకార రఘునందనః 31

1 ఏకదా వాయసా స్సర్వే భుశుండం ప్రాప్య ప్రార్థితాః
కాకానాం చైకనేత్రాణాం పక్షీణా మంత్యరూపిణాం
యథా శ్రేష్ఠత్వ మాయాతి తథా కురు మహామునే 32½

ఇతి తద్వాక్య మాకర్ణ్య భుశుండో రామసన్నిధౌ
చచార తం తదా జ్ఞాత్వా రామః ప్రోవాచ సాదరం 33½

2 ముహు ర్ముహుశ్చ పశ్యంత మాత్మానం శబ్దపూర్వకం
నేత్రం వినా వరానన్యా న్కాక యాచస్వ మాం ప్రతి 34

తద్రామవచనం శృత్వా కాకః ప్రాహావనీపతిం 34½

కృపావలోకనం రామ మయ్యస్తు తవ సర్వదా 35

తత్కాకవచనం శృత్వా రామ స్తం వాక్య మబ్రవీత్ 35½

ద్వీపాంతరేషు యద్వృత్తం భవిష్యం భూతమేవ చ

1) శివరామాయణే। 2) ఆనందరా. రాజ్యకాండే ౪ సః



పుత్రికను ఈఏడుగురను బ్రతికించి తన్నుఁజూచుటకు వచ్చియుండగాఁ జూచిమిక్కిలి సంతోషించి భార్యతోడనుండెను. ౩౦

అటుపిమ్మటవారి నందరివి సంతోషపరచి శ్రీరాముఁడు పంపివైచెను. ౩౦॥

ఈవిధముగా శ్రీరాముఁడు నానాచరితములు చేయుచుండెను. ౩౧

ఒకప్పుడు వాయసములన్నియు భుశుండువియొద్దకుఁబోయి ఇట్లు ప్రార్థించెను. ఏక నేత్రముగల కాకములు పక్షులలోనెట్లు శ్రేష్ఠములు కాగలవో యవ్విధంబునఁ జేయుడు. ౩౨॥

అనియాతని వాక్యములనువిని భుశుండుడు శ్రీరామునియొద్దతిరుగుచుండెను. ఆసమాచారము తెలిసికొని సాదరముగా నిట్లుపలికెను. ౩౩॥

తన్ను శబ్దపూర్వకముగాఁ జూచుచున్నవారితో నో కాకమా ! నేత్రముతప్ప తదితరములగు వరములు వరింపుము ౩౪

ఆరాముని వచనములనువిని కాకమురాజుతో నిట్లుపలికెను. ౩౪॥

ఓరామా నీకృపాదృష్టి నాయందుంచుము అనెను. ౩౫

ఆకాకవచనములు విని రాముడిట్లు పలికెను. ౩౫॥

ద్వీపాంతర సమాచారము, భూతభవిష్యద్వర్తమానములు నీ కంటికి గోచరములు కాగలవు. జనులు ప్రయాణంచేసి నీశకునముఁజూడ

వర్తమానం చ సకలం త్వన్నేత్రవిషయేస్తు తత్
జనాః పశ్యంతు తే గత్వా శకునాని నిరన్తరం
దశాహప్రేతపిండాంస్తు యది స్పర్శో భవే న్నతే
నాస్తి తద్ధి గతి స్తేషాం ప్రేతానాం మమ వాక్యతః
త్వత్పదం పుస్తకే దృష్ట్వా జనా జానంతు విస్మృతం 39

కాకోపి తుష్ట శ్శ్రీరామం నత్వ్యడ్డీయ గత స్తదా 39½

1 కదాచి ద్రాఘవో దృష్ట్వా చోద్ధసంతః ప్రజాః పురే
స్వీయరాజ్యేతు సర్వత్ర తథా మాస్త్వి త్యఘోషయత్ 40½

తేన సర్వాః ప్రజాః కర్తు ముత్సవాదీ న్సమత్యజన్ 41

బ్రహ్మాశ్వత్థం ప్రవిశ్యాథ స్వయం స్మిత్వా ప్రజా స్తదా
హాసయిత్వా తు రామేణ శిక్షితస్తు స్వయం విధిః 42

సాక్షాత్కృత్యాఽబ్రవీ ద్రామం తేచరిత్రంముదావహం 42½

తస్మా త్తచ్ఛ్రవణే చాన్యశుభకార్యేషు మానవాః
ఈషత్స్మితార్థం శాధి త్వమితి సంప్రార్థ్య తత్తథా 43½

కరోమీతి చ రామేణ వరం లబ్ధ్వా జగామ సః 44

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
ఏకవింశస్సర్గః

1) ఆనందరా॥ ౧౩ సర్గసారః



గలరు, పదియవ దినమునఁ బ్రేతపిండమును నీవుస్పృశింపవిచో నాప్రేత లకు ముక్తి లేదు. నీపాదము పుస్తకముల యందున్న యెడల విస్మృత ముగా దలంతురు. ౩౯

కాకము పరితుష్టిజెంది శ్రీరామునినమస్కరించి యాకసమున నెగిరి పోయెను. ౩౯॥

ఒకప్పుడు శ్రీరాముడుతనరాజ్యమునఁ బ్రజలందరుద్ధసనము చేయు చుండగాఁ జూచితనరాజ్యమున నట్లుండఁ జనదు అని ఘోషింపజేసెను. ౪౦॥

ఆకారణముచే ప్రజలంద రుత్సవాదులనుఁ జేయుట మానివేసిరి. ౪౧

బ్రహ్మయు నశ్వత్థవృక్షమునఁ బవేశించి తాను నవ్విప్రజలను నవ్వింపజేసెను, అందుచే శిక్షింపబడెను. ౪౨

బ్రహ్మప్రత్యక్షమై శ్రీరామునితో నిట్లు చెప్పెను. ఓరామా ? నీ చరితము చాల సంతోషమునుఁ గల్పించుచున్నది. ౪౨॥

కావున నీచరితమును వినినప్పుడెవ్వడయిన నవ్వినయెడల ఇతర శుభకార్యముల యందు నవ్విన యెడల వారిని శిక్షింపకుముఅని ప్రార్థిం చెను. ౪౩॥

అట్లెచేయుదునని వరముఁబడసి యతడు వెళ్ళిపోయెను. ౪౪

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమునఁ
నిరువది యొకటవ సర్గము సమాప్తము

## ద్వావింశస్సర్గః

1 ఏకదా రామచంద్రేతు వివిక్తం దేశమాశ్రితే
సమభ్యగా న్మునిస్తూర్ణం నారదో మునిపుంగవః 1

తత శ్శ్రీరామచంద్రేణ పూజితో మునిరబ్రవీత్ 1½

సానందా స్తవ సర్వా స్తాః ప్రజా స్త్వద్దర్శనా త్ప్రభో
త్వద్వియోగేన చ పున ర్భావినా దుఃఖమాశితాః
కృపయా పరయా దేవ శీఘ్రం పాలయ దుఃఖితాః 3

ఏవముక్తో ప్రబ్రీహ్యామో నారదం మునిపుంగవం
మాయాకల్పిత దేహస్య దర్శనా త్కిం భవిష్యతి
అజస్య మే నిర్గుణస్య కథం మృత్యు ర్భవిష్యతి
తథాపి తాసాం తోషాయ మత్తో నాశమేవ మే వరం
ఇతి లోక ప్రబోధాయ యత్కించి త్త్వం సమాచర 5½

ఇత్యేవ ముక్తో రామేణ నారదః ప్రస్థిత స్తదా
సరయూతీర కాన్తార ప్రాన్తభూమిం జగామ సః 6½

దీర్ఘసత్రం నామ యాగం సమాసాద్య మునీశ్వరః
శుశ్రావ శ్రీరామనామ్నాః కస్య వైశిష్ట్యవాదనం 7½

---

1) ఆనందరా. రాజ్యకాం. 4 సః నానారామాయణసారశ్చ

## ఇరువదిరెండవ సర్గము

ఒకానొకప్పుడు శ్రీరామచంద్రుఁడు ఏకాంత ప్రదేశమునందుండగా ముని పుంగవుడగు నారదుడచ్చోటి కతుదెంచెను. 1

అంతనా రామునిచేఁబూజింపబడినవాఁడై నారదుఁడిట్లు పలికెను. 1½

ఓదేవా! నీప్రజలందరు నినుఁజూచి మిక్కిలి యానందముతో నున్నవారలు కాని రాఁబోపు నట్టి నీ వియోగముచేఁ గరముదుఃఖించు చున్న వారలు. కాన నోదేవా! మిక్కిలి దయతో వారినెల్లకాలము గాపాడుము. వారి దుఃఖమును బాపుము. 2–3

అని యీ విధముగాఁ ప్రార్థింపఁబడినవాఁడై శ్రీరామచంద్రుఁడు కరమువహర్షించి యిట్లుపలికెను. ఓనారదా! మాయాకల్పిత దేహాందనగు నాకు మృత్యువెట్లుకలుగును? అట్లయినను ఆప్రజలను సంతోషపరచుటకై నాకంటె నానామ మొక్కఁడని బోధింపనలయును. అందులకుఁ దగిన యుపాయమొండాలోచించి చేయుము. 4½

అని యీవిధముగా నారదుడు శ్రీరామునిచేఁ జెప్పబడినవాఁడై సరయూనదీ తీరమునకుఁ బోయెను. 6½

అచట దీర్ఘసత్రమను యాగము చేయఁబడుచుండెను. అందు వచ్చుచు శ్రీరామనామము శ్రీరాముడు పీఠిలోనెవరధికులని వివాదము సేయుచుండిరి. 7½

శ్రీరామనామ్నో మాహాత్మ్యం తత్ప్రభావా న్మునీశ్వరాః
నైవావజగ్ముస్తే విప్రా మునయో దివ్యచక్షుషః 8½

యూయ మేవం వివాదం హి కుర్వంతో త్రావతిష్ఠత
ఇత్యుక్త్వా తత్కథం కార్య మేవం చింతాకులో భవత్ 9½

అత్రాంతరే సమాయాతో యయాతి ర్నామ వీర్యవాన్
విశాలనగరాధీశ న్యూర్యవంశోద్భవో మహాన్
శ్రీరామభక్త స్సుమతేః పౌత్రో గుణగణాన్వితః॥ 11

నమో వశిష్ఠముఖ్యేభ్యో మహర్షిభ్యో నమో నమః
ఇత్యబ్రవీ ద్యయాతిస్తు తదేవాదాయ నారదః
బీజం కలహవృక్షస్య సమారోపం చకార సః 12½

సంబోధితో నారదేన విశ్వామిత్రో బ్రవీ న్మునిః
మయి తిష్ఠతి రే మూర్ఖ కథమేనం త్వ మబ్రవీః॥ 13½

త్వాం ప్రాపయామి శమనస్య గృహాతిథిత్వం
నాఽహం సహే తవ పరాభవనం దురాత్మన్
మత్తో వరిష్ఠ ఇతి తే ధిషణా వసిష్ఠే
పశ్యేతి రామనికటం స జగామ మౌనీ॥ 14½

స గత్వా పూజితస్తేన విశ్వామిత్రోఽబ్రవీ ద్వచః। 15



జ్ఞాననేత్రముగల వారయ్యు నాము నీశ్వరులు శ్రీరాముని ప్రభావముచే నా విషయ మెఱుంగజాలరైరి. ౮॥

మీరీవిధముగా వివాదముసేయు చుండుడని చెప్పి యూముని పుంగవుఁడు ఆకార్యమునెట్లు సేయవలయునని యాలోచించు చుండెను. ౯॥

ఇంతలో సద్గుణసంపన్నుండును, సుమతీ పౌత్రుండును, విశాలాసగరమునుఁ బాలించువాఁడును సూర్యవంశమున బుట్టినవాడగు యయాతియను రాజచంద్రుఁడచటి కేతెంచెను. ౧౦॥-౧౧

శ్రీరామభక్తుండగు నాయయాతి" వసిష్ఠప్రభృతి మహర్షులకు నమస్కారము అని చెప్పెను. కలహప్రియుఁడగు నారదుఁడామాటయే కలహవృక్షమునకు మూలముగాఁగైకొని కలహవృక్షమును నాటెను. ౧౨-౧౩॥

అంతనారదునిచే ప్రేరేపింపఁ బడినవాఁడై విశ్వామిత్రుడు ఇట్లు పలికెను. "ఓరీ మూర్ఖుడా! నేనిచటనుండనాపెరెత్తక వసిష్ఠనామగ్రహణముసేయు చుంటివా! చూడుము నిన్నేమి చేసెదనో. ౧౪॥

నిన్నుయమధర్మరాజు నొద్దకుఁ బంపివేయుదును. ఓరీ దుర్మార్గుడా! నీపరాభవమును సహింపఁజాలను. వసిష్ఠుడు నాకంటెమిన్నయైనవాఁడనియా నీయభిప్రాయము చూడుము, అంతయు దెల్పెదను. అని చెప్పి యా మునీశ్వరుడు శ్రీరాముని యొద్దకు బోయెను. ౧౫॥

అట్లా విశ్వామిత్రుఁడు శ్రీరామునియొద్దకుఁ బోయి యతనిచేఁ బూజింపబడినవాఁడయి యిట్లుపలికెను. ౧౬

రామ రామ మహాబాహో మమావజ్ఞానకారణం
హనిష్యామీతి చే ద్బ్రూషేఽవజ్ఞాదాహ శ్శమిష్యతి 16

కౌశికేనైవ ముక్త స్తు రామచంద్రో బ్రవీత్తతః
ప్రతిజ్ఞాయ తతో రామ స్తన్నామాపృచ్ఛ దద్వయః 17

సుమతేః పుత్రపుత్రోయం యయాతి ర్నామ దుష్టధీః
మా మవజ్ఞాతవా న్మూర్ఖ ఇత్యేవం ముని రబ్రవీత్ 18

తచ్ఛ్రుత్వా రామచంద్రోపి చిన్తాకులితమానసః
మద్భక్తోయం యయాతి ర్హి కథ మేనం నిహన్మ్యహం
తథా ప్యసత్యతాదోషవారణాయ నిహన్మి తం
ఇత్యుక్త్వా రామచంద్రోపి విససర్జ మునిం తదా 20

తదసుచ సుతదారస్వామివిద్రోహచిన్తా
కులిత వ్యధితచిత్తే రామభక్తే యయాతౌ
రఘువర పదపద్మ ధ్యాననిష్ఠా గరిష్ఠే
సకలభువన వంద్యో నారద స్తం జగామ 21

ఆగత్యమునివర్యోఽథ చి ర మాయుష్య మాప్నుహి
ఇత్యాశిషం దదౌ తస్మై తేన సంపూజితో మునిః॥ 22

తస్మా త్తద్వృత్త మఖిలం విజ్ఞాయ మునిపుంగవః
పాలయన్నివ స్వం వాక్య మేవం తం ముని రబ్రవీత్। 23



దీర్ఘబాహుడవగు నోరామా ! మున్ముందు నాపరాభవ కారకుఁ డగు దురాత్ముని సంహరించెదనని ప్రతినఁ జేసితివేని నా పరాభవాగ్ని చల్లారును. ౧౬

అని యీవిధముగా విశ్వామిత్రునిచేఁ జెప్పఁబడినవాఁ డయి శ్రీ రామచంద్రుఁడు అట్లెయని ప్రజ్ఞచేసి యతని నామధేయమెద్ది యనియడి గెను. ౧౭

అంత విశ్వామిత్రుఁడు " సుమతి పౌత్రుఁడగు యయాతియను నామధేయము గలవాడు. ఆమూర్ఖుడే నన్నవమానించెను. అనిచెప్పెను. ౧౮

ఆ విశ్వామిత్రుని వచనములను విని శ్రీరామచంద్రుడు చింతా కులిత మానసుండయి " అతడు నాభక్తుడు నేనతని నెట్లు చంపగలను. కాని నామాటలలో నసత్యతాదోషము వాటిల్లకుండుటకై యట్లెయొనర్చె దనని చెప్పి యాముని శ్వరునిఁ బంపివేసెను. ౨౦

అంత నాయయాతి కీసమాచారము తెలిసి భార్యాపుత్రాదులతోఁ గూడిన వాడయి స్వామిద్రోహము నేనెట్లు చేయుదు. అని యాతఁడు విచారసముద్రమున మునిగియుండి శ్రీరామచంద్ర పదపంకే రుహము లను ధ్యానించుచుండగా నింతలో నారదుడచ్చోటికిఁ బోయిచేరెను. ౨౧

నారదుండు వచటికిబోయియాతనిచేఁబూజింపఁ బడినవాడై " చిరా యువుఁ బడయుము " అని యాశీర్వదించెను. ౨౨

అంత నారదుఁడు ఆవృత్తాంతమునంతయు నా యయాతి వలన నెరింగి తనయాశీర్వచనము వ్యర్థము గాకుండుటకై యతనితో నొక యుపాయము నీవిధముగాఁ జెప్పెను. ౨౩

మావిషాదం గమో వత్స యయాతే! హిమవన్నగే
హైమే కదళికారణ్యే పారిజాతవనాన్తరే
సౌధే మణిమయే ధీమా నంజనానందవర్ధనః॥ 24½

భక్తై ర్జాంబవదాదిభిః పరివృతో ధీరోహనూమా న్హరి
స్తత్రాస్త్వేవ ముపాశ్రయస్వ స తదా తుభ్యం ప్రహృష్టోఽభయం
దాస్యత్యేవ తతో బ్రవీషి యదిచే దేనం చ వృత్తాన్తకం
సూనం సప్రణతార్తిహాసభగవాం స్త్వా మద్య రక్షిష్యతి॥ 25½

ఏవముక్తో మహాభాగో మునినా నారదేన సః
గత్వా హనుమతోఽభ్యర్ణం తుష్టావేత్థం మహాయశాః॥ 26½

సువర్చలాధిష్ఠితవామభాగం
వీరాసనస్థం కపిబృందసేవ్యం
స్వపాదమూలం శరణం గతానాం
అభీష్టదం శ్రీహనుమన్తమీడే॥ 27

తతో హనూమాం స్తుష్టాత్మాఽభయం ప్రాదా న్మహాత్మనే

విజ్ఞాయ రామచంద్రస్య ప్రతిజ్ఞాం తస్య భీషణాం
పశ్చాత్తాపేన సంతప్తః తతోఽమాత్యా నువాచ సః॥ 29

ప్రథమం రామచంద్రేణ సంధిః కార్య స్తతః పరం
నాంగీకరోతి సంధిం స చేత్సగరః కార్య ఏవ హి॥ 30



ఓయీవత్స! దుఃఖింపకుము యయాతీ! హిమవత్పర్వతమున బంగారపు టరటితోటలోఁ బారిజాత తరుషండ మధ్యమున మణిమయమగు సౌధమధ్యమున నాంజనేయుడు ౨౪॥

భక్తులగు జాంబవంతుఁడు మున్నగువారిచేఁ బరివృతుండై హనుమంతుఁడందుగలడు. నీవచటికిఁ బోయియాతని నాశ్రయింపుము. అతడు కరము హర్షించి నీకభయమీయగలడు. అటుపిమ్మట నీ వృత్తాంతము నంతయు నతనికిఁ జెప్పుము. అంత తనభక్తులదుఃఖములఁ బోగొట్టునట్టి యాహనుమంతుఁడు తప్పక నిన్నుఁ గాపాడగలడు. ౨౫॥

అని యీవిధముగా నాయయాతి నారదునిచేఁ జెప్పఁబడినవాఁడయి హనుమంతుని యొద్దకుఁ బోయి యీ విధముగా నాతని స్తోత్రముఁ జేసెను ౨౬॥

సువర్చలాదేవి వామ భాగమున విధిష్ఠించియుండ వీరాసనమున నున్నవాఁడును వానరబృందములచే సేవింపఁబడినవాడును తన పాదమూలమును శరణుజొచ్చిన వారి యభీష్టముల నిచ్చునట్టి హనుమంతుని స్తుతించుచున్నాను. ౨౭॥

అంతహనుమంతుఁడు పరితుష్టుండై యతని కభయము నిచ్చెను. ౨౮

అంత నాయయాతివలన శ్రీరామచంద్రుని ప్రతిజ్ఞయు అయ్యది మిక్కిలి దారుణముగా నుండుటయు. మున్నగు వృత్తాంతము నంతయు, విని పశ్చాత్తాపతప్తుండయి తన మంత్రులనురావించి వారితో నావృత్తాంతము నంతయు జెప్పెను. ౨౯

మొట్టమొదట శ్రీరాముని సంధిచేసుకొన వలయుననియు అంత నారాముడంగీకరింపనిచో యుద్ధముచేయవలయు ననియు. నిశ్చయించిరి.

ఇతి నిశ్చిత్య హనుమా న్దూతం కృత్వా స చాంగదం
ప్రాహిణో ద్రామచంద్రస్య స గత్వా చాబ్రవీ దిదం॥ 31

దేవదేవ నమస్తుభ్యం యయాతి ర్భక్త ఏవ తే
భక్తాపరాధః క్షంతవ్యః రామచంద్ర భవాదృశాం
అజాన న్మాపతే తస్మై చాభయం దత్తవా న్హరిః
పాలనీయా ప్రతిజ్ఞా తే మద్భక్తో న ప్రణశ్యతి
ఇత్యేవం ప్రతిజానీహి హనుమ త్ప్రార్థనాం ప్రభో
దయయా స్వీకురు వ్వత్వ మేవం తం చాంగదోఽబ్రవీత్ 34

తతోఽబ్రువ న్మహామాత్యా శతృఘ్నప్రముఖా శ్చ తం
హనూమా న్రామచంద్రస్య భక్తో భవతి నాన్యథా 35

ఆత్మనో వాక్య మఖిలం త్యక్తవ్యమితి తం వద
అన్యథా యుద్ధమస్మాభిః కర్తవ్యమితి చోచ్యతాం 36

ఇత్యుక్త్వా చాంగదం తేచ ప్రాహిణ్వ న్మంత్రిసత్తమాః 36½

కథమపి కథనీయం సర్వమాఖ్యాత్య దూతః
హరివరచరణాబ్జోపాసనాలబ్ధ తుష్టిః
తదను తదనుయాతై ర్వాయుపుత్రశ్చ యోధై
స్సమరసమయకాంక్షీ చేక్షుమత్యాం జగామ
పూర్వమేవ చ తత్రత్యరామచంద్రేణ సోఽమిళత్ 38



ఇదియేయుక్తముగా నున్నదవినిశ్చయించి హనుమంతుడు అంగదుని దూతగా శ్రీరాముని యొద్దకుఁ బంప నాతఁ డచ్చోటికేగి యిట్లు చెప్పెను. ౩౧

ఓదేవదేవా ! నీకునమస్కారము. యయాతియు నీకు భక్తుడే కదా! ఓరామచంద్రా ! మీబోటి వారు భక్తుని యపరాధము. క్షమింవ వలయునుగదా ? హనుమంతుడు తమప్రతిజ్ఞ నెరుంగకయే యయాతికి అభయ మిచ్చెను. " నాభక్తుఁడు నశించడు " అను నీ ప్రతిజ్ఞనుఁ బాలింపుము. హనుమంతుని ప్రార్థన నంగీకరింపుము. అనియంగదుడు శ్రీరామునితోఁ జెప్పెను. ౩౪

అంత శతృఘ్నుఁడు మున్నగు మహామాత్యులు అంగదునితో నిట్లు చెప్పిరి. హనుమంతుఁడు శ్రీరామభక్తుడే యందుకు సందియము లేదు. ౩౫

తనప్రతిజ్ఞ నంతయు విడిచివేయుమని చెప్పుము. అటుకాదేని మాతోయుద్ధము దప్పదనియుఁ జెప్పుము. ౩౬

అని యీ విధముగాజెప్పి యామహామాత్యులు అంగదుని బంపి వేసిరి. ౩౬౫

దూతాంగదుడు చెప్పవలసిన దంతయుఁజెప్పివేసి హనుమంతుని పాదకమలములను సేవించుటచే నానందముఁబొందినవాడయియుండెను. యుద్ధసమయముమఁ గోరినవాడయి యిక్షుమతీ తీరముననంతకుమున్నే విడిసియున్న శ్రీరామచంద్రునితో హనుమంతుఁడు సైన్యముతోఁడ వచ్చి కలుసుకొనెను. ౩౮

తతో హనూమా న్శ్రీరామం దృష్ట్వా చేత్థ మువాచహ
దేవదేవ నమస్తేఽస్తు మమాగః క్షమ్యతాం విభో
ఇత్యుక్త్వా రామచంద్రస్య పాదయో రపతద్ధరిః 39½

అశ్వాస్య రాఘవో భక్తం హనూమన్త మువాచ హ
జానాసి త్వం మహాబాహో రామో ద్విర్నాభిభాషతే
పాలయస్వ ప్రతిజ్ఞాం మే నివర్తస్వ మహాహవాత్ 41

తతో హనూమా న్ప్రోవాచ నాహం వక్ష్యేఽనృతం విభో
త్వమేవ భగవాం స్తస్మా ద్రక్షాత్మానం చ మాం ప్రభో 42

ఏవ మాభాష్య తదను యుద్ధమేవ సునిశ్చితం 42½

తతః పుష్పక మారుహ్యాఽగచ్ఛన్ దేవాశ్చ రాక్షసాః
విభీషణప్రభృతయః శ్రీరామస్య సహాయినః 43½

సుగ్రీవప్రేరితా స్సప్తద్వీపవాస్తవ్యవానరాః
ఋక్షా గోపుచ్ఛ ప్రముఖా హనుమ త్పక్షమాశ్రితాః 44½

తతః ప్రవృత్తం సుక్రూరం యుద్ధం పక్షద్వయే మహత్ 45

రక్షో దేవగణాశ్చైవ మానవాః క్షత్రియా స్తదా
రామపక్ష ముపాశ్రిత్య వానరా న్వివ్యధుః శరైః 46



అంత హనుమంతుఁడు శ్రీరామునిఁజూచి యోదేవదేవా ! నీకు నమస్కారము. ఓప్రభూ ? నాయీయపరాధమును క్షమింపుడు '' అని చెప్పి శ్రీరామచంద్రుని యొక్క పాదములయందు బడెను. ౩౯॥

శ్రీరాముడు తనభక్తుడయిన హనుమంతునూరడించి యిట్లు పలికెను. " ఓమహాబాహూ ! శ్రీరాముఁడు రెండుమాటలు మాట్లాడనేరడు అని నీకు తెలియునుగదా ! నాయీ ప్రతిజ్ఞను పాలింపుము. ఈయుద్ధము నుండి విరమించుకొనుము. ౪౧

పిమ్మట హనుమంతుడు శ్రీరామునితో నిట్లు పలికెను. ఓప్రభూ నేనసత్యము పలుకను. నీవన్ననో భగవంతుడవు కావుననిన్ను నన్నును గాపాడుకొనుము. ౪౨

ఈ విధముగా మాట్లాడి చివరకు యుద్ధమునేనిశ్చయించిరి. ౪౨॥

పిమ్మట దేవతలు రాక్షసులు శ్రీరామచంద్రునకు సహాయము చేయఁగోరినవారై పుష్పక విమానము నధిరోహించి యచ్చోటికి వచ్చి చేరిరి. ౪౩॥

సుగ్రీవ ప్రేరితులగు వానరులు ఎలుగుబంట్లు గోపుచ్ఛులు సప్త ద్వీపములయందుండు వారెల్లరు హనుమంతుని పక్షము నాశ్రయించి వచ్చిరి. ౪౪॥

అంతనా రెండుపక్షముల వారికి ఘోరమైన యుద్ధము ప్రారంభమాయెను. ౪౫

దేవరాక్షస గణములు శ్రీరామపక్షమాశ్రయించి. వానరులపైశర వర్షము గురిపించిరి. ౪౬

తద్దైన ఋక్షో భల్లూకా గోపుచ్ఛాసంఖ్యవానరాః
హనూమత్ప్రముఖా మాత్రిత్య శైలాన్వ్యాహ్వాంశ్చ చిక్షిపుః
ఏవం ప్రవవృతే యుద్ధే సుఘోరేఽతి భయంకరే 47

తతో హనూమాన్వాలేన పేటికాం కృతవాన్న్యాయం
యయాతిం తత్ర నిక్షిప్య పృష్ఠే కృత్వా చ తాం హరిః
రామచంద్రం నమస్కృత్య రామాజ్ఞాం ప్రాప్య మారుతిః
చకార చాదరం యుద్ధే హనూమాన్మారుతాత్మజః 49

తుములం యుద్ధ మభవ ద్దనూమద్రామయోశ్చిరం
తతో రామః ప్రయుయుజే బ్రహ్మాస్త్రం భగవాన్హరిః 50

రామచంద్రప్రయుక్తేన బ్రహ్మాస్త్రేణ స మారుతిః
మూర్ఛితోభూ త్తదా రామ శ్చిన్తాకులిత మానసః
కించిత్కాలం సమాలోచ్య ఖడ్గ మాదాయ రాఘవః
పేటికాంతస్థితం హంతుం యయాతిం చకమే హరిః 51

రక్ష రక్షేతి క్రోశంతం యయాతిం పీత్వా మారుతిః
ప్రబుద్ధో రామచంద్రేణ యుద్ధం కర్తుం సముద్యయౌ 52
పున ర్బభూవ తుములం యుద్ధం మారుతిరామయోః
మూర్ఛితోఽభూ ద్రామభద్ర స్తదా నిర్జరమానవైః
వానరా ఋక్షగోపుచ్ఛా నిహతా శ్చ పలాయితాః 53½

సమాలింగ్య చ శ్రీరామం మూర్ఛితం లక్ష్మణాదయః
రుదన్తు ర్వానరా వీరా హనుమత్సహితా భృశం 54½



అటులనే ఋక్ష గోపుచ్ఛ భల్లూక వానరులు హనుమత్ప్రముఖ మవలంబించి పృథివర్వతములచే నడగగొట్టుచుండిరి. ఈవిధమునవిరువాగు యోధు కతిభయంకరమగు యుద్ధము చెలరేగుచుండెను. 47

పిమ్మట హనుమంతుడు వాలముచే నొక పేటికను దయారు చేసి యయాతి నందుంచి యాపేటికను పీఠమున నుంచుకొని శ్రీరామచంద్రునకు నమస్కరించి యతని యాజ్ఞను బడసి యుద్ధముసేయ సమకట్టెను. 48

శ్రీరామచంద్రునకును హనుమంతునకు తుములమగు యుద్ధము జరిగెను. అంత శ్రీరామచంద్రుడు బ్రహ్మాస్త్రమునుప్రయోగించెను. 50

శ్రీరామచంద్రప్రయుక్తమగు నాబ్రహ్మాస్త్రముచే నాంజనేయుడు మూర్ఛిల్లెను. అప్పుడు శ్రీరాముడు హనుమంతునిఁ జూచి మిక్కిలి విచారపడెను. చింతాకులితమానసుండై శ్రీరాముడు కొంతతడవాలోచించి ఖడ్గమును దీసుకొని పేటికాంతస్థితుడగు యయాతినిఁ జంపగోరెను. 51

హనుమంతుడు మూర్ఛదేరినవాఁడై కాపాడుము కాపాడుము. అని యరచుచున్న యయాతినిఁజూచి మండిపడినవాడై మరలరాముని తో యుద్ధము సేయఁజొచ్చెను. 52

మరల శ్రీరామ హనుంతులకుఁ దుముల యుద్ధము జరిగెను, అప్పుడు శ్రీరాముఁడు మూర్ఛనొందెను, అంత మానవులు దేవతలు వానరులపైఁగదసి వారలనందరను దరిమివేసిరి. 53½

మూర్ఛనొందిన శ్రీరామునిఁజూచి లక్ష్మణాదులు హనుమంతుడు వానరులు నందరు నేడ్చిరి. 54½

తతో లక్ష్మణముఖ్యాశ్చ రుష్టా దృష్ట్వా చ మారుతిం
హంతుకామా బభూవు స్తే హనుమా న్వృక్షపర్వతైః 55½

తాన్ సర్వా న్మూర్ఛయిత్వా చకృత్వా దేవాన్పలాయితాన్
ప్రయాగమరణార్థాయ గంతుకామోఽ భవద్ధరిః 56

అత్రాంతరే రామచంద్రః ప్రబుద్ధోఽభూ త్తదా తయోః
యుద్ధం బభూవ తుములం భీమం మారుతిరామయోః 57

తత శ్శ్రీరామచంద్రోపి సర్వశక్తిసమన్వితం
రామబాణం విసృజన్హి వాక్య మేత దువాచ హ 58

అహం సర్వగుణోపేత స్సర్వశక్తిసమన్వితః
సర్వోత్కృష్టో యది హరిం శరో జయతు మారుతిం 59

ఇత్యువాచ మహాతేజా రామో రాజీవలోచనః
సంయోజ్య ధనుషా బాణం వ్యసృజ ద్వీర్యవత్తమః 60

తతో హనూమాన్ రుష్టాత్మా సీతాదత్తస్రజః పురా
ముక్తాఫలం సమాకృష్య వాక్య మేతదువాచ హ 61

అహం శ్రీరామచంద్రస్య నామపారాయణే పరః
ముక్తాఫల మిదం రామబాణేన సహ యుధ్యతు 62

ఇత్యుక్త్వా వ్యసృజ త్సోపి హనూమా న్మారుతాత్మజః
తయోర్యుద్ధం సముద్వీక్ష్య ఘోరం భువనభీతిదం



అంత లక్ష్మణ ప్రభృతులు మిక్కిలి కోపముఁ జెందినవారై యయాతినిఁ జంప నుద్యమించిరి. అప్పుడు హనుమంతుఁడు విజృంభించెను. ౫౫౫

వారలనందర మూర్ఛితులను గావించి దేవతలనుఁ దరిమివేసి యాంజనేయుఁడు ప్రయాగ మరణమునకైఁ బోవ సమకట్టెను. ౫౬

ఇంతలో శ్రీరామచంద్రుఁడు మూర్ఛఁదేరెను, వారిరువురకు మరల సంకులమగు సంగరము జరిగెను. ౫౭

శ్రీరాముఁడు కరమురుష్టుండయి సర్వశక్తి సమన్వితుండుగాన రామబాణము విడుచుచు నిట్లుపలికెను. ౫౮

నేను సర్వసద్గుణ సంపన్నుఁడనేని సర్వశక్తి సమాయుక్తుండనేని సర్వోత్కృష్టుండనేని నా యీ బాణము హనుమంతుని జయించుఁ గాక. ౫౯

అని యీ విధముగా ధనుస్సు నందు బాణమును సంధించుచున్న వాడయి పలికెను. ౬౦

అంత హనుమంతుడును కరముక్రుద్ధుండయి సీత మున్ను తన కిచ్చిన ముత్యాలహారమునుండి ముత్తియము నొకదానిని నాకర్షించియద్దానిని బ్రయోగించుచు నిట్లు పలికెను. ౬౧

నేనే శ్రీరామనామ జప పరాయణుండనేని నా యీ ముత్యము శ్రీరామ బాణముతో యుద్ధముచేయుగాత. ౬౨

అని ఈవిధముగాఁ బలికి వాయునందనుఁడగు హనుమంతుడా ముత్యమును విడిచెను, అరెంటికిని లోకభయంకరమగు యుద్ధము జరి

భీతా బభూవు ర్లోకాస్తే చతుర్దశ చకంపిరే 63½

ఆవిర్బభూవు ర్బ్రహ్మాదిదేవాశ్చ ఋషిపుంగవాన్
విశ్వామిత్రవసిష్ఠాదీ న్పురస్కృత్య త్వరాన్వితాః
స్తుత్వా స్తుతిభి రర్థ్యాభీ రామచంద్రం మహామతిం
శ్రీరామా ద్రామనామైవ పరమం భవతీతి తే 66

అతో హనూమద్విజయం సిద్ధం త్వన్నామకీర్తనాత్
ఇత్యుక్తో యుద్ధవిరమే యయాతి ర్భక్తసత్తమః
విశ్వామిత్రం వసిష్ఠారం కృతో దీర్ఘాయురస్త్వితి
ఉక్తవా న్న విజ్ఞాయ తత స్సర్వే వినిర్ణయం
కృత శ్శ్రీరామనామస్య విజయం రామరాజయం
నిశ్చిత్య తే సమాభాష్య యుద్ధాత్ తౌ సంన్యవారయన్ 69

విశ్వామిత్రవసిష్ఠాద్యా ఏవం శ్రీరామ మూచిరే
రామనామ్నా మహాశ్చర్యం నారదేన కృతం శ్వితం
శాశ్వతం రామనామైవ శాదాచిచ్చా ర్చ్చ రాఘవాత్
పరమం భవతీత్యేవం విఖ్యాతం భువి రాఘవ 71

ఏవముక్త స్తతో రామో బాణం స్వం సముపాహరత్
తతో మారుతి మాహూయ సుదృఢం పరిషస్వజే 72

మద్భక్తోఽయం యయాతిస్తు నైవ హన్యా మహం హరే
ఇత్యుక్త్వాశిష మస్మాశ్యస్య వ్యసృజ ద్రఘువందనః 73



గెను. ఆయుద్ధమునఁ జూచి పదునాయగు లోకములు కరముభయంపని నవి. 64½

బ్రహ్మాదిదేవతలు విశ్వామిత్ర వసిష్ఠాది ముని పుంగవులనుఁదుర స్కరించుకొని యచ్చోటి కరుదెంచిరి. మహామేధావియగు శ్రీరామునర్ యుక్తముంగను స్తోత్రములచే స్తుతించిరి. స్తుతించి శ్రీరామునికంటే శ్రీ రామనామమే మిన్నయైనది. అని విస్పష్టముగాఁజెప్పి వారి విరువుర ను యుద్ధమును మాన్పింప జేసిరి. 66

నీనామకీర్తనమువలన హనుమంతునికి విజయము సంభవించినది అనిపలికి యుద్ధముచాలించగా భక్తశ్రేష్ఠుడగు యయాతి విశ్వామిత్రు వికి నమస్కరింప దీర్ఘాయుర్దాయము కలుగుగాకయని ఆతని నాశీర్వదిం చెను. ఇదితెలిసికొని అందఱు శ్రీరామనామమునకు విజయమును శ్రీరా మునికి పరాజయము కలిగెనని నిర్ణయించిరి. 69

విశ్వామిత్ర వసిష్ఠాది మహర్షులు శ్రీరామునితో నిట్లుపలికిరి, ఓ రామా! శ్రీరామ నామమున కింతటిమహాత్మ్యము కలదని లోకమునకు వెల్లడించుటకేనారదుఁడిట్లొనర్చెను. ఒకప్పుడవతరించు శ్రీరామచంద్రుని కంటె శాశ్వతముగ నుండు శ్రీరామనామమే యుత్తమము అని లోక మున వెల్లడియయ్యెను. 71

పిమ్మట శ్రీరాముఁడు తనబాణము నుపసంహరించుకొనెను. హనుమంతునిఁ బిలిచి దృఢముగా నాలింగనము చేసుకొనెను. 72

యయాతియు నా భక్తుడు.నాభక్తుని నెట్లుచంపగలను, అనిచెప్పి యాశీర్వ దించి పంపివేసెను. 73

బ్రహ్మాకమండులు జలా జ్జీవయామాస మూర్ఛితాన్
ఇంద్రోప్యమృతవృష్టిం తు వవర్ష చ ముదాన్వితః 74

రామనామ్నశ్చ మాహాత్మ్యం శంసంత స్తే మహాధియః
జగ్ముర్యథాయథం సర్వేమునయో బ్రహ్మవాదినః॥ 75

ఏకదా శీతశైలాగ్రే గంధమాదనపర్వతే
హైమే కదళికారణ్యే హనూమంతం మహామతిం
ప్రహ్లాదాద్యా విష్ణుభక్తా నారదాద్యా స్సురర్షయః
వ్యాసాదిమునివర్యాశ్చ గత్వా నత్వేద మబ్రువన్ 77

రామభక్త మహాభాగ రామతత్వవిశారద
దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని చ
రామో రాజ్య మపాసిత్వా బ్రహ్మలోకం గమిష్యతి
కథం సహామహే రామవియోగం వాయ నందన 79

తచ్ఛృత్వా హనుమా న్ప్రాహ రామ స్సర్వాంతరస్థితః
త్రికాలగోచర స్తస్మా ద్భక్తా న్త్యక్ష్యతి వై కథం 80

కల్పావసానపర్యన్త మహం జీవామి రాఘవః
సీతాలక్ష్మణసంయుక్తో హృది మే సువ్యవస్థితః 81

నాహం వసామి వైకుంఠే న యోగిహృదయే రవౌ
మద్భక్తహృదయం గేహం కదాచిదపి న త్యజే
ఇత్యుక్తవా న్పురా రామో పశ్యంతు హృదయే మమ 82½



బ్రహ్మయుఁదనకమండులువులోని జలమునుజల్లి మూర్ఛనొందిన వారినెల్లఁబ్రతికించెను. ఇంద్రుడమృతవర్షముఁ గురిపించెను.

శ్రీరామనామ మాహాత్మ్యమునుఁ గొనియాడుచు బుద్ధిమంతులగు మహర్షులు తమతమ మార్గంబులంబోయిరి.

ఒకప్పుడు హిమవత్పర్వతమున గంధమాదన పర్వతమున ఒఁగారరటి తోపునందుఁదపంబొనరించుకొను చున్న హనుమంతుని [illegible] ప్రహ్లాదాది విష్ణుభక్తులు నారదాది మహర్షులుపోయి యాదేవునినమస్కరించి యిట్లు పలికిరి.

ఓరామభక్తుడా పూజ్యుడా ? రామతత్వము నెరింగినవాఁడా ! శ్రీరామచంద్రుఁడు పదకొండు వేలసంవత్సరములు రాజ్యమునేలి తుదకు బ్రహ్మలోకమునకుఁ బోవఁగలఁడు. శ్రీరాముని వియోగమేమెట్లు సహించగలము.

ఆమాటలు విని హనుమంతుఁడిట్లు పలికెను. అందరి హృదయముల యందుండు వాడును, త్రికాలములయందుండు నాతఁడు భక్తులనెట్లువిడిచి పోఁగలడు.

కల్పము ముగియువరకు నేను జీవించి యుండుదును. శ్రీరాముఁడు సీతాలక్ష్మణ సమేతుడయి నాహృదయమున నెలకొనియున్నాడు.

నేను వైకుంఠమున వసింపను యోగిహృదయమునందు సూర్యునందును వసింపను. భక్తులహృదయము అను గృహమును నేను వదలను అని శ్రీరాముఁడు నాతోఁ జెప్పెను చూడుఁడు.

ఇత్యుక్త్వా హ్యాజయా ఛిత్వా దర్శయామాస రాఘవం
సీతాలక్ష్మణసంయుక్తం సింహాసనగతం విభుం 84½

ఏతస్మిన్నంతరే రామో సీతాలక్ష్మణసంయుతః
ఆగత్య మారుతిమ్యాని స్వాత్మానం వీక్ష్య కౌతుకాత్
సీతాయై దర్శయిత్వా చ సంభావ్య మునిపుంగవాన్
అంతర్దధే మహామేధా రామో రాజీవలోచనః 85½

* తత స్సర్వే హనూమంతం స్తుత్వా నత్వా చ భక్తితః
జగ్ము ర్యథాయథాస్థానం రామం కృత్వా హృదంబుజే
తస్మా త్తద్భక్తహృదయం రామో నైవ జహాతి వై
అతో భక్తా కీర్తవాంతే కుర్యు ర్మారుతికీర్తనం॥ 87

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
ద్వా వి ం శ స్స ర్గ ః

---

* వ్యా॥ సుదర్శన సంహితాయా మేవం దృశ్యతే। అగస్త్య మేకదా ప్రాహ హనుమా న్మారుతాత్మజః। కుంభోద్భవ పరం శ్రేయః వక్ష్యామి శ్రుణు సాదరం॥ జ్ఞేయం ప్రాప్యస్య రామస్య రూపం ప్రాప్తు స్తథైవ చ। ప్రాప్త్యుపాయం ఫలం చైవ - తథాప్రాప్తి విరోధి చ - అర్థపంచక మేతత్తు సంక్షేపేణ వదామి తే। రామస్య నామరూపేచ లీలాధామ పరాత్పరం। ఏతచ్చతుష్టయం నిత్యం సచ్చిదానంద విగ్రహం।



అనిచెప్పి హృదయమునఁజీల్చి సీతాలక్ష్మణ సమేతుడగు శ్రీరామునిఁ జూపెను. అతడు సింహాసనమున నెక్కి యుండెను. రా॥

ఇంతలో శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడయి వచ్చి యాహనుమదుపునఁజూచి సీతకుజూపి మునిపుంగవుల నెల్లరగౌరవించి మిక్కిలి బుద్ధిశాలియగు రాముడంతర్ధానము నొందెను. రా॥

* అంత నామునిపుంగవులు ప్రహ్లాదాదులు హనుమంతునికి నమస్కరించి తమతమ నెలవులకుఁబోయిరి. అందుచేరాముఁడు భక్తహృదయములఁ దాయక యుండును. అందుననే సంకీర్తనాంతమున భక్తులు మారుతిని కీర్తింతురు. రా॥

శ్రీ రామాయణ సారోద్ధారమునందుత్తర కాండమున
ఇరువదిరెండవ సర్గము సమాప్తము

---

* వ్యా॥ సామవేదీయ సుదర్శనసంహితయం దీవిధమున కలదు ఒకప్పుడు అగస్త్యునిచే ప్రార్థింపబడి శ్రీ మదాంజనేయు డీవిధమున నామునికి రామతత్వ ముపదేశించెను, అర్థపంచకమను శ్రేయోమార్గమును వినుము. 1) (ప్రాప్యము) పొందతగిన శ్రీరాముని స్వస్వరూపము 2) పొందవలసిన ఉపాసకుని వియమాదులు 3) ప్రాప్త్యుపాయము 4) ప్రాప్తించెడి ఫలము 5) అట్టి ప్రాప్తికి విరోధము అనునవి 5, అందు మొదటిదగు శ్రీరామస్వస్వరూపమును వినుము, అదియును నాలుగు విధములు. 1) శ్రీరామనామ 2) రూప 3) లీలా 4) ధామములని, వాటి యందు సచ్చిదానందస్వస్వరూపుడు శ్రీరామచంద్రుడు భాసించును, అసలు శ్రీరామనామముచే చెప్పబడు శ్రీరామచంద్రుడు చిన్మయానందసారాత్మవంత మాధుర్యవిగ్ర

## ఇరువదిమూడవ సర్గము

మరియునొక యథార్థంబగు కథమఁ జెప్పుచున్నాను వినుము.

కుంభకర్ణుని పుత్రుడగు నికుంభుఁడనువానిభార్య రామరావణ యుద్ధసమయమున గర్భవతిగానుండి తనతండ్రి యింటికిబోయియుండెను. రావణాదులు మరణించిన పిమ్మట వామెకు పౌండ్రకుడనువాడు పుట్టెను.

౧ - ౨

---

హుడు, సాక్షి తురమాత్మ సనాతనుడు, త్రిమూర్తులకాదిపురుషాధారుడు సర్వవ్యాపకుడు ధర్మసంస్థాపనాకారణ సర్వావతారకారణుడు వరాత్పరుడు. ఆదినారాయణుడగు శ్రీరామచంద్రుని హృదయమే మత్స్యావతారము. ఆధారశక్తియేకూర్మము,దంష్ట్రాపీఠమేవారాహము. కోపమేనారసింహము, వడుమునగల మొలత్రాడే వామనుడు. పిక్కదిలమే పరశురాముడు. బాహుద్వయమే. రామకృష్ణులు, కరుణయే బుద్ధుడు. చిత్తమే కల్క్యవతారము, ఇవియును తదితరములుమ శ్రీరాముని అవతారాగ అనేకలీలావతారములు, శ్రీరామచంద్రుడే సర్వాధారుడగు పరిపూర్ణ సాక్షిదృగవంతుడు. కేశవాది చతుర్వింశతి నామములచే నాశ్రీరామచంద్రుడే కీర్తింపబడు చున్నాడు కావుననే వాటియం దాశ్రీరామనామమక్కరలేక పోయెను. శివసంహిత ౬ పటలం ౮ అ॥ ఇట్లు కలదు.

శ్రీరాముని ప్రాప్యబ్రహ్మస్వరూపమును తెలుసుకొని పొందతగిన తన స్వరూపమును తెలుసుకొని సవరించుకొని ప్రాప్త్యుపాయమురామోపాసనము చేసి, ప్రాప్తి విరోధి సంసారమే యని తెలుసుకొని శ్రీరామభక్తిచే తరింపవలయును. దీనికే అతిరహస్యమగు అర్థపంచకమని పేరు.

## త్రయోవింశస్సర్గః

అధాన్యాం సంప్రవక్ష్యామి కథాం సీతాయశస్కరీం
కుంభకర్ణస్య పుత్రస్య నికుంభస్య చ గుర్విణీ
ప్రమాత్యర్థం చ సంగ్రామే పితు శ్చైవం గతా ప్రియా
రావణాదివధే జాతే తిస్యాం జాతస్తు పౌండ్రకః ౧

---

చిన్మయానందసారాత్మ్యవంతమాధుర్యవిగ్రహః। పరిపూర్ణతమ బ్రహ్మ - స్వయం రామ స్సనాతనః। బ్రహ్మాదిన్ను మహేశానాం కారణం సర్వవ్యాపకః। మూలం తు వ్యవతారాణాం ధర్మసంస్థాపకః పరః। ఏవం భూతస్తు జ్ఞాతవ్యో రామో రాజీవలోచనః। మత్స్యశ్చ రామహృదయం రామో నారాయణ స్స్వయం। కూర్మ శ్చాధారశక్తిశ్చ వారాహో భుజయోర్బలం। నారసింహోమహాక్రోధో వామనకటిమేఖలా। భార్గవో జంఘయో ర్జాతో రామకృష్ణశ్చ తద్భుజౌ। బౌద్ధశ్చ కరుణా సాక్షాత్కల్కి శ్చిత్తస్య హర్తకః। ఏతా చాంశకలాః స్నాత్వా రామస్తు భగవా న్స్వయం। కేశవాది చతుర్వింశే ప్యత్ రామో న కీర్తితః - ఇతి సామవేదీయ సుదర్శన సంహితా. శివసంహిత ౬ పటలం ౮ అధ్యా-ప్రాప్యశ్చ రూపం జీవస్య సత్ప్రవర్తన ముచ్యతే ప్రాప్త్యుపాయం రామభక్తి రితి నాన్యం మునీశ్వర। ఫలం మోక్షమితి జ్ఞేయం రామ పాయుజ్యమేవహి। తద్విరోధీతిసంసారం జ్ఞేయం జీవస్య వై మునే। ఏతస్మిన్ సమాఖ్యాత మర్థపంచకరూపతః।

1 మాయాపుర్యాం శతశిరా స్తథా ద్విశతహస్తకః
శాకద్వీపేఽవసచ్ఛూరో దనుజో రావణాభిదః 3

సహాయా త్పౌండ్రక స్తస్య విజిత్య చ విభీషణం
శతాననేన వై సార్థం లంకారాజ్యం చకార సః 4

తతో విభీషణో రామం గత్వా సర్వం న్యవేదయత్
2 సాకేతరామ మాసాద్య శరణాగతిపూర్వకం 5

నిత్యాత్మగుణసంయుక్తః నిత్యాత్మతనుమండితః
నిత్యాత్మకేళినిలయ శ్శ్రీరామ శ్శరణం మమ 6

గుణలీలాస్వరూపేషు మతి ర్యస్య న విద్యతే
అతో వాఙ్మనసాఽవేద్య శ్శ్రీరామ శ్శరణం మమ 7

కర్తా సర్వస్య జగతో భర్తా సర్వస్య సర్వగః
సంహర్తా కార్యజాతస్య శ్రీరామ శ్శరణం మమ 8

వాసుదేవాదిమూర్తీనాం చతుర్ణాం కారణం పరం
చతుర్వింశతిమూర్తీనా మాశ్రయ శ్శరణం మమ 9

నిత్యముక్తజనైః పుష్టో నివిష్టః పరమే పదే
పరం పరమభక్తానాం శ్రీరామ శ్శరణం మమ 10

---

1) ఆనందరా. రాజ్యకాండే ౮ స॥
2) బృహద్బ్రహ్మసంహిత ౨ పాదే ౨ అధ్యాయే॥



మాయాపురంబున నూరుతలలు రెండువందలచేతులు గలిగి రావణుడను పేరుగల రాక్షసుఁడు శాకద్వీపంబున వివసించుచుండెను. ౩

పౌండ్రకు డాశతకంఠ రావణుని సహాయమున విభీషణుని జయించి యాశతాననునితోఁడ లంకారాజ్యమునేలు చుండెను. ౪

అంత విభీషణుఁడు శ్రీరామునియొద్దకుఁబోయి శరణాగతి పూర్వకముగా రామున కంతయు నివేదించెను. ౫

నిత్యములయిన నాత్మగుణములతోఁ గూడినవాఁడు, నిత్యమైన యాత్మతనువుతోఁగూడిన వాడును, నిత్యాత్మకేళి నిలయుండునగు శ్రీరాముడే నాకు శరణము. ౬

ఎవ్వాని బుద్ధి గుణలీలా స్వరూపములయందుఁ బ్రవర్తింపఁబడదో యక్కతంబున వాఙ్మనస్సులకు గోచరుఁడు గాని శ్రీరాముడే నాకు రక్షకుడు. ౭

యీ సమస్తమైన జగత్తునకుఁగర్తయు భర్తయు నన్నిటిఁ [illegible] నుండువాఁడును, కార్యరూపమునను న్న ప్రపంచమునంతయుసంహరించు నట్టివాఁడైన శ్రీరాముడే నాకు రక్షకుఁడు. ౮

వాసుదేవాది మూర్తి చతుష్టయంబునకుఁ బరమకారణరూపుఁడును, చతుర్వింశతి మూర్తులకు ఆశ్రయ భూతుఁడగు శ్రీరామ చంద్రుడే నాకురక్షకుఁడు. ౯

నిత్యముక్తులగు జనులకు ఆధారభూతుఁడై వారిచేఁ బరిపోషింపబడినవాఁడును, పరమ పదంబునవివిష్టుఁడై యున్నవాఁడును, పరమభక్తులకుఁ బరంబు నైన శ్రీరాముఁడే నాకు రక్షకుఁడు. ౧౦

మహదాదిస్వరూపేణ సంస్థితః ప్రాకృతే పదే
బ్రహ్మాదిదేవరూపైశ్చ శ్రీరామ శ్శరణం మమ 11

మన్వాదినృపరూపేణ శ్రుతిమార్గం బిభర్తి యః
యః ప్రాప్యతే స్వరూపేణ శ్రీరామ శ్శరణం మమ 12

ఋషిరూపేణ యో దేవో నవృత్తి మపాలయత్
యోంతరాత్మా చ సర్వేషాం శ్రీరామ శ్శరణం మమ 13

యోఽసౌ సర్వతను స్సర్వ స్సర్వనామా సనాతనః
అలిప్త స్సర్వభూతేషు శ్రీరామ శ్శరణం మమ 14

య శ్చాత్మానం పృథక్కృత్య భక్తప్రేమవశం గతః
అయోధ్యా మాస్థితో దేవ శ్శ్రీరామ శ్శరణం మమ 15

సర్వావతారరూపాణాం దర్శనస్పర్శనాదిభిః
దీనా నుద్ధరతే యోఽసౌ శ్రీరామ శ్శరణం మమ 16

కౌసల్యాను క్రిసంజాతో జానకీకంఠభూషణః
ముక్తాఫలసమో యోఽసౌ శ్రీరామ శ్శరణం మమ 17

విశ్వామిత్రమఖత్రాతా తాటకాగతిదాయకః
అహల్యాశాపశమన శ్శ్రీరామ శ్శరణం మమ 18



మహదాది స్వరూపంబున ప్రాకృతస్థానమున నున్న వాఁడును, బ్రహ్మాది దేవరూపములుఁగల శ్రీరాముఁడు నాకు రక్షకుడు. ౧౧

ఎవ్వఁడు మనువులున్నగు రాజు-యొక్క రూపముచే వేదమార్గమును ధరించుచున్నాఁడో. ఎవ్వడు స్వస్వరూపముచేఁ బొందబడుచున్నాడో అట్టి శ్రీరాముఁడే నాకుశరణము. ౧౨

ఏదేవుఁడు ఋషిరూపమున వనవాసమునుఁ బాలించెనో ఏదేవుడెల్లవారల యంతరాత్మయై వెలయు చున్నాడో అట్టి శ్రీరాముడే నాకు దిక్కు. ౧౩

ఏయీ శ్రీరాముడు సర్వశరీరములలో నుండునో సర్వమును దానయగు చున్నాడో, సర్వనామములు గలిగియున్నాడో. సనాతనుడో. సర్వభావములయందు నిర్లిప్తుడై యున్నాడో అట్టి శ్రీరాముడే నాకు దిక్కు. ౧౪

ఎవ్వడు భక్తులయందలి ప్రేమకులోనై ఆత్మభావమున్ వీడి పరచుకొని యర్చయందున్నాడో అట్టి శ్రీరాముడే నాకు దిక్కు. ౧౫

సమస్తములైన యవతారరూపములయొక్క దర్శనము. స్పర్శనము మున్నగువానిచే దీనుల నుద్ధరించుచున్నాడో యట్టి శ్రీరాముడే నాకు దిక్కు. ౧౬

కౌసల్యాదేవియను ముక్యపుచిప్పయందు జనించినవాడును. సీతాదేవికి కంఠాభరణమైన ముక్యముతో సమానుడగు శ్రీరాముఁడు నాకు శరణ్యము. ౧౭

విశ్వామిత్రుని యజ్ఞమునుఁ గాపాడినవాఁడును, తాటకను చంపి యామెకు సుగతినిచ్చినవాడును, అహల్యకు శాపవిమోచనముఁ జేసినవాఁడు అగు శ్రీరాముడే నాకుదిక్కు. ౧౮

పినాకభంజన శ్రీమా న్జానకీప్రేమపాలకః
జామదగ్న్యప్రతాపఘ్న శ్శ్రీరామ శ్శరణం మమ 19

రాజ్యాభిషేకసంహృష్టః కైకేయీవచనా త్పునః
పిత్రా దత్తవనక్రీడ శ్శ్రీరామ శ్శరణం మమ 20

జటాచీరధరో ధన్వీ జానకీలక్ష్మణాన్వితః
చిత్రకూటకృతావాస శ్శ్రీరామ శ్శరణం మమ 21

మహాపంచవటీలీలా సంజాతపరమోత్సవః
దండకారణ్యసంచారీ శ్శ్రీరామ శ్శరణం మమ 22

ఖరదూషణసంహేదీ దుష్టరాక్షస భంజనః
శూర్పణఖాశోభ శ్శ్రీరామ శ్శరణం మమ 23

మాయామయమృగచ్ఛేత్తా హృతసీతానుతాపకృత్
జానకీవిరహక్రోశః శ్రీరామ శరణంమమ 24

జటాయుత్రాణకర్తా చ కబంధగతిదాయకః
హనుమత్కృతసాహిత్యశ్శ్రీరామ శ్శరణం మమ 25



శివధనస్సును విరచినవాడును, శ్రీదేవియగు సీతయొక్క ప్రేమను పాలించినవాడును మార్గమధ్యంబున పరశురాముని గర్వమును అడంచినవాడును, అగు శ్రీరాముడే నాకురక్షకుడు. 19

మొదట పట్టాభిషేకము జరుగునని సంతోషించిన వాడును, మరల కైకేయి వచనము ననుసరించి తండ్రి యాజ్ఞానుసారముగా వనమున క్రీడించినట్టి శ్రీరాముడు నాకు శరణము. 20

జటలను, నారచీరలును, ధరించి కోదండమును ధరించి, సీతా లక్ష్మణ సమేతుడై చిత్రకూటమున వసించిన శ్రీరాముడే నాకు శరణము. 21

పంచవటియందు వసించుటచే మిక్కిలి యానందము నొందినవాడును, దండకారణ్యమునవసించిన శ్రీరాముడే నాకు శరణ్యుడు. 22

ఖరదూషణ సంహారమొనర్చినవాడును, దుష్టరాక్షసులనుసంహరించినవాడును, శూర్పణఖయొక్క శోభను బోనడంచిన శ్రీరాముడు నాకు శరణము. 23

మాయామృగమును జంపిన వాడును, సీతయొక్క పశ్చాత్తాపమును బోనడంచినవాడును, సీతావియోగముచే దుఃఖించినవాడు నగు శ్రీరాముడు నాకు శరణ్యుడు. 24

జటాయువును గాపాడినవాడును, కబంధునకు గతిని కల్పించినవాడును, హనుమంతునిచేనెల్లప్పుడు నాశ్రయింపబడిన వాడును, అగు శ్రీరాముడునాకు శరణ్యుడు. 25

సుగ్రీవరాజ్యద శ్రీశో వాలినిగ్రహకారకః
అజ్ఞతాశ్వాసనకరః శ్రీరామ శ్శరణం మమ 26

రోషసంబద్ధపాదోథి ర్లఙ్కాప్రాసాదరోధకః
రావణాదిప్రభేత్తా చ శ్రీరామ శ్శరణం మమ 27

జానకీజీవనత్రాతా విభీషణసమృద్ధిదః
పుష్పకారోహణాసక్త శ్శ్రీరామ శ్శరణం మమ 28

రాజసింహాసనారూఢః కౌసల్యానందవర్ధనః
నామనిర్ధూతనిరయః శ్రీరామ శ్శరణం మమ 29

యజ్ఞకర్తా యజ్ఞభోక్తా యజ్ఞధర్తాఽమరేశ్వరః
* అయోధ్యాముక్తిద శ్శాస్తా శ్రీరామ శ్శరణం మమ 30

---

* వ్యా॥ ఏతేన శ్రీరామశ్శరణం మమేతి విభీషణేన ప్రార్థితమపి శ్రీరామానుగృహీతత్వేన మహాపుణ్య ఫలం వక్తుమే తదాహి—

తతః ప్రసన్న శ్శ్రీరామో విభీషణ మథాబ్రవీత్
ప్రసన్న స్సర్వధర్మజ్ఞో మామేకం శరణం గతః
పఠన్నిదం మమ స్తోత్రం ముచ్యతే భవబంధనాత్
మంత్రశ్చాష్టాక్షరో జ్ఞేయ శ్శ్రీరామ శ్శరణం మమ
సిద్ధోపాయోఽతురవిదాం భావనాపరికల్పితః
అత్మోద్ధారం స్వతంత్రం చ సర్వశక్తిం విచింత్య చ



వాలిని నిగ్రహించి సుగ్రీవునకు రాజ్యమువిచ్చిన వాడును సీతాపతియు అంగదునోదార్చిన శ్రీరాముడు నాకు శరణ్యుడు 26

రోషముచే సముద్రమునందు సేతువును బంధించినవాడును లంకాప్రాసాదములను ముట్టడించిన వాడును రావణుని జంపిన వాడునునగు శ్రీరాముడు నాకు శరణ్యుడు. 27

సీతయొక్క జీవనమును గాపాడినవాడును విభీషణునికి సమృద్ధి విచ్చినవాడును. పుష్పకము నెక్కుటయందు ఆసక్తిగలవాడును. అగు శ్రీరాముడు నాకు శరణ్యుడు. 28

రాజసింహాసనము నెక్కిన వాడును. కౌసల్యాదేవి కానందము గలిగించువాడును. నామకీర్తనముచే నెల్లనరకములను బోగొట్టువాడు నగు శ్రీరాముడే నాకు శరణము. 29

* " యజ్ఞములనుజేయువాడును, యజ్ఞములయందలి హవిస్సులను భుజించు వాడును, యజ్ఞములనుధరించువాడును దేవతలకు ఈశ్వరుడును అయోధ్యకుముక్తి విగలుగ జేసిన శ్రీరాముడు నాకుశరణము,

---

* వ్యా॥ ఇట్లుచెప్పుటచే " శ్రీరామశ్శరణంమమ ॥ అని విభీషణుచే ప్రార్థింపబడినను. శ్రీరాముచే ననుగ్రహింప బడుటచే మహాపుణ్య ఫలముగలదు. అట్లెచెప్పబడియున్నది. పిమ్మట శ్రీరామచంద్రుడు ప్రసన్నుడయి విభీషణునితోనిట్లు చెప్పెను. ప్రసన్నుడనైతిని. నా యీ స్తోత్రమును జదువుచున్న యెడల సంసార బంధములనుండి విముక్తుడగుచున్నాడు, " శ్రీరామ శ్శరణంమమ " అనునది యష్టాక్షరీ మంత్రము. అక్షరతత్వము నెరింగిన వారికి సిద్ధికుపాయము. భావనా కల్పితమగు నీ శ్రీరామ శ్శరణం మమ " అను మంత్రమును

1 తచ్ఛృత్వా ప్రకృతీ స్సర్వా వీక్ష్య రామోఽబ్రవీ దిదం
వరం మమైవ మరణం మద్భక్తో హన్యతే కథం 31

రాజ్య మాయు ర్మయా దత్తం తథైవ స భవిష్యతి
భృత్యాపరాధా త్సర్వత్ర స్వామినో దండయిష్యతే 32

ఇత్యుక్త్వా రాఘవ స్సర్వా నామంత్ర్య సపరిచ్ఛదః
2 శతాననవిఘాతార్థం ససైన్యః ప్రస్థితో హరిః 33

తతైఽహం కథయిష్యామి శతాననకథాం శుభాం
ఇత్యుక్త్వా పార్వతీం ప్రీత్యా ప్రోవాచ భగవా న్హరః 34

శ్రీమహాదేవః

శతాస్యో నామ దనుజ స్సర్వలోకభయఙ్కరః
[illegible]ద్వీపాంతరే రమ్యే దధిసాగరవేష్టితే
[illegible]మాయాపురమితి ఖ్యాతే సర్వలోక భయఙ్కరః 35½

---

చింతయే చ్చేతసా నిత్యం శ్రీరామ శ్శరణం మమ
రామేతి ద్వ్యక్షరం మంత్రం మరణే యది సంస్మరేత్
నరో న లిప్యతే పాపైః పద్మపత్ర మివాంభసా॥ ఇతి ॥

1) పద్మపురాణే పాతాలఖండే
2) శివరామాయణే ఉత్తరకాండే ౧౧ అధ్యాయః
వాసిష్ఠరామాయణం



శ్రీరామచంద్రుఁడు విభీషణకృత స్తోత్రమును విని ప్రజలనంద రంజూచి యిట్లుచెప్పెను. ఇప్పుడునేను మరణించుటయే మంచిది. ఏల నన నాభక్తుఁడగు విభీషణునకిట్టి కష్టము సంభవించెను. ౩౧

రాజ్యమును చిరజీవిక నిచ్చియుంటిని అతఁడట్లైయుండగలఁడు. లోకమున భృత్యులు సేయు నపరాధమునకుఁ బ్రభువునకే శిక్ష విధింప వలయును. ౩౨

రఘువంశోద్భవుఁడగు సాక్షిన్నారాయణుడు ప్రజలతోపోయి వచ్చెదననిచెప్పి శతకంఠరావణాసుర సంహారార్థమై సైన్యములతోడఁ బయనమాయెను. ౩౩

ఆశతకంఠ రావణాసురకథను నీకుఁజెప్పబోవుచున్నాను. అని చెప్పి పరమేశ్వరుఁడు పార్వతితో నిట్లు పలికెను. ౩౪

పరమేశ్వరుఁడు జెప్పుచున్నాడు.

శతాననుఁడగు రాక్షసుఁడు సర్వలోక భయంకరుడై దధిసమ[illegible] వేష్టితమగు శాకద్వీపమున మాయాపురమని ప్రసిద్ధింజెందిన పట్టణమున నివసించు చుండెను. ౩౫

---

స్వతంత్రమనియు సర్వశక్తిమత్తనియు నాలోచించి మనంబునఁ జింత నము సేయవలయును " రామ " అను రెండక్షరముల మంత్రమును మరణసమయమున స్మరించిన యెడల నామనుష్యుఁడు తామరపాకు నీటిని స్పృశింప నటుల సమస్తపాపముల నంటకుండును అనియున్నది.

కశ్యపస్య దనుర్భార్యా తత్తనూజ శ్శతాననః
ప్రసన్నచేత సస్తస్మా ద్బ్రహ్మణో వివిధా న్వరాన్
జగ్రాహ సోఽపి దైత్యేంద్రం కాలకేయాదిరాక్షసైః
సేవిత స్త్రిజగద్రాజ్యపరిపాలన సత్వరః
ద్విసహస్రగజానాం వై పటుత్వం వపుషోఽభవత్ 38

తేన రామేణ యయుతు స్సూర్యాత్మజ విభీషణౌ
శతాస్స్యవాహినీ ఘోరా రామసైన్యేన సర్వదా
సమాసాద్య మహద్యుద్ధం చక్రే న్యోన్యజిగీషయా 39½

తస్మి న్కాలే యుద్ధవార్తాం శృత్వా శతముఖాసురః
ఆత్మద్విశతహస్తేషు ధృత్వా చాపాయుధా న్యపి
నిర్యయౌ స్వపురా త్తస్మా ద్గర్జ దావర్తకోపమః 41

[illegible] యుతనూజాత స్సింహనాదం తదాఽకరోత్
[illegible] స్స పీడయామాస శతాస్యం ముష్టిఘట్టనైః
ఘట్టిత స్తేన సహసా శతాస్యో మూర్ఛితోఽభవత్ 42½

క్షణాత్పున స్సముత్థాయ దృష్ట్వా వాయుతనూభవం
తదానేన బృహచ్ఛూలం విససర్జ స రాక్షసః 43½

పునః ఖడ్గవరేణాసౌ ప్రహృతో మస్తకే తదా
మూర్ఛితోఽభూత్తదా వీరః హనుమా న్పర్వతోపమః
పున స్సంజ్ఞాం క్షణా ల్లబ్ధ్వా హృది సస్మార రాఘవం 45



కశ్యపునకు దనువను భార్యయందు శతాననుఁడు పుట్టెను. ఆతఁడు చతురాననునిఁగూర్చి తీవ్రంబగు తపంబొనర్చి ప్రసన్నచిత్తుండగు నా బ్రహ్మవలన వివిధవరములను బడసెను. వరములనుఁ బడసి కాలకేయాదిరాక్షసులతోఁ గూఁడినవాఁడై త్రిలోకరాజ్యమునుఁగోరి రెండు వేలయేనుగుల బలము గలవాడాయెను. ౩౮

ఆశ్రీరామచంద్రునితోడ సూర్యనందనుఁడగు సుగ్రీవుఁడు, విభీషణుఁడు బయలుదేరిపోయిరి. శ్రీరాముని సైన్యముతో శతాస్యుని సైన్యములుగలసికొని పరస్పరము విజయము నాకాంక్షించి మహాయుద్ధము జేసిరి. ౩౯

అంత నాశతముఖాసుగుడు యుద్ధవార్తను విని తనరెండువందల చేతులతో నాయుధములుఁబట్టుకొని గర్జించునున్న నావర్తకమగు మేఘముమాడ్కి గర్జించుచు దన పట్టణమునుండి బయలుదేరి వచ్చెను. ౪౧

వాయుతనూజన్ముడగు హనుమంతుఁడు ఆసమయనసింహనాదము చెసెను. పిమ్మట నాహనుమంతుఁడు శతకంఠుని వక్షస్థలమున నొకపిడికిటి పోటునుఁ గొట్టి మూర్ఛితునిగా జేసెను. ౪౨

శతకంఠుడు నొక్కక్షణమున లేచి వాయునందనునిఁ జూచి యా రాక్షసుఁడు హనుమంతుని ముఖంబున నొక్క పెద్ద శూలంబుచేఁ బొడిచెను. ౪౩

అప్పుడా వీరుడగు హనుమంతుడు మూర్ఛనొంది పర్వతమునుఁ బోలి క్రిందపడి ఖడ్గముచేఁ గొట్టబడినవాడై యొక్కక్షణంబున మూర్ఛదేరి శ్రీరాముని తనహృదయమున సంస్మరించెను. ౪౪

ఆపదుద్ధరణం నామ మంత్ర మేత జ్జగౌ తదా 45½

ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం 46½

ఇతి మంత్రం సముచ్చార్య ధ్యాత్వా మనసి రాఘవం
తత ఉల్లుప్లుత్య సహసా బలేన మహతా వృతః
నిపపాత శతాస్యస్య పంక్తా పర్వతవ త్తదా 48

తత్పపాతేన ఘోరేణ విహ్వలీకృతమానసః
శతాస్యో నిపపాతోర్వ్యాం వజ్రభిన్న ఇవాచలః 49

తత ఉత్థాయ బలవా న్శతాస్యో ఽతిరుషాన్వితః
గదా ముద్యమ్య సహసా హనుమంత మతాడయత్ 50

తాడిత స్సోపి గదయా హనూమా న్మూర్ఛితోఽభవత్ 50½

త ముద్వీక్ష్య తథా భూతం హనుమ న్తం కృపానిధిః
రఘూత్తమోధ జగ్రాహ ధనుర్లోకభయఙ్కరం 51½

లక్ష్మణాదయ ఉత్తస్థు స్సన్నద్ధాశ్చాభవ న్తదా 52

యుయుధు శ్శతవక్త్రేణ లక్ష్మణాద్యాః పలాయితాః 52½



ఆపదుద్ధరణ మంత్రమును స్మరించెను. 45½

ఆపదలనుఁబోఁగొట్టువాఁడును, సమస్తమైన సంపదలను ఇచ్చువాఁడును, లోకమున నభిరాముఁడగు శ్రీరాముని బలుమారులు నమస్కరించుచున్నాను, 46½

అను నీ మంత్రము నుచ్చరించి శ్రీరామచంద్రుని మనస్సునందు ధ్యానించి యటుపిమ్మట పైకెగసి మిక్కిలి బలముతోఁగూడినవాఁడయి శతాస్యునిపై పర్వతమువలెఁ బడెను. 48

ఆభయంకరమైన వ్రపాతముచే విహ్వలీకృత మానసుండయి శతాస్యుండు వజ్రాయుధముచే నరికి వేయఁబడిన పర్వతమువలె నేలం గూలెను. 49

అంతనాశతాస్యుండు మూర్ఖుడేరి మిక్కిలికోపముతో గూడిన వాఁడయి గదనెత్తుకొని హనుమంతునిఁ గొట్టెను, 50

ఆహనుమంతుఁడును గదచేఁ గొట్టఁబడినవాఁడయి మూర్ఛనుం దాయెను. 50½

దనూనిధియగు శ్రీరామచంద్రుడా విధముగా మూర్ఛ వొంది యున్న హనుమంతునిఁ జూచి ముల్లోకములను భయపెట్టఁ గలిగిన ధనుస్సు నెత్తుకొనెను. 51½

లక్ష్మణుఁడు మున్నగువారలు ఒక్కక్షణమున సన్నద్ధాయుధులై యుండిరి, 52

లక్ష్మణాదులు శతాస్యునితో యుద్ధముచేసి భయముచేఁ బలాయనము నొనర్చిరి, 52½

తతో రామ శ్శతాస్యస్య ఛేదనాయ ధృఢవ్రతః
చిచ్ఛేదకాండై స్తత్తుండ మనలం చండవిక్రమః 53

శతాననోపి సంక్రుద్ధ కాలాన్తక యమోపమః
అస్త్రైరస్త్రసమూహై శ్చ రామం మర్దయ దాహవే 54½

దృష్ట్వా తత్సుతరం ఘోరం రాఘవాసురవీరయోః
దేవాశ్చ ఋషయ స్సర్వే విస్మయం పరమం గతాః 55½

రామం దృష్ట్వా తదా సీతా శ్రాంతం విస్మయమానసం
వీరపత్నీ తదా ప్రాహ పతిం రాజీవలోచనం 56½

కరోమ్యహ మేవ యుద్ధం హి శతాస్యేన చ భో విభో 57

జానకీవచనం శ్రుత్వా రామో దశరథాత్మజః
స్మృత్వా పునర్భవం వీరం రక్తబీజం శతాననం
జ్ఞాత్వా తాం శక్తిరూపాం చ సీతాం లోకైక వందితాం
దదౌ ధనువరం దివ్యం సశరం కార్ముకం తథా 59

సా గృహీత్వా విభో శ్చాపతూణీరాక్షయసాయకౌ
రామస్య పురత స్థిత్వా జయలక్ష్మీ రివాబభౌ 60

యుద్ధం చక్రే మహాఘోరం శతాస్యేనైవ చాస్మరం



పిమ్మటభయంకర పరాక్రమసంపన్నుండగు శ్రీరామచంద్రుడు శతాస్యునిఁ జంపదృఢముగా సంకల్పించినవాఁడై అనల సమానమగు నతని ముఖమును బాణములతోఁ గొట్టెను. 53

ప్రళయకాలకాలునిఁబోలు శతాననుఁడు కరముక్రుద్ధుండై యా యుద్ధమున నస్త్రశస్త్రసమూహములచే శ్రీరామునిఁ గొట్టెను. 54½

మిక్కిలి వీరులైన శ్రీరామ శతాస్యుల యుద్ధమునుఁజూచి దేవతలును ఋషులును మిక్కిలి యచ్చెరువందిరి. 55½

ఆసమయమున వీరపత్నియగు సీత యుద్ధమున నలసి యాశ్చర్యముతోనున్న రాజీవ నేత్రుఁడగు శ్రీరామునిఁ జూచి యిట్లుపలికెను. 56½

ఓ దేవా! ఈశతాస్యునితోడ నేను యుద్ధము సేయుదానను అని చెప్పెను 57

దశరథనందనుడగు శ్రీరామచంద్రుడు జానకి వచనములు విని శతాననుండు యుద్ధమునందొక రక్తకణము నాధారముగాఁజేసుకొని మరల మరల బ్రదుకుచుండును. అనునట్టి సమాచారమును, సీతముల్లోకములచే నమస్కరింపఁదగినశక్తి రూపిణియనువార్త నెఱింగి యొకదివ్యమగు ధనువరమును బాణములతోఁగూడినధనుస్సునిచ్చెను. 59

ఆసీతయు శ్రీరాముడిచ్చినధనువును ధనస్సును అక్షయములగు బాణములుగల తూణీరములను దీసికొని శ్రీరాముని యెదుట విజయలక్ష్మియోయన నొప్పుచుండెను. 60

సీతయు మిక్కిలి భయంకరముగా శతాస్యునితో మిక్కిలి యచ్చెరువగునటుల యుద్ధము చేసెను. సీతాదేవియొక్కయు శతాస్యుని

సీతాశతాస్యవిశిఖైః సీరంధ్ర మభవన్నభః
మహోత్పాతాశ్చ వివిధా శ్చేలుఃపాతా స్తథా భవన్ 61½

తస్మి న్యుద్ధేతు వైదేహీ రోషయుక్తా తదాఽభవత్
విశ్వరూపా భద్రకాళీర క్తపానైకతత్పరా
జిహ్వాం ప్రసార్య భూమాతు పీత్వా తద్రుధిరంబహు 63

దేవదానవగంధర్వ సిద్ధానాం భయదాయినీం
పతిం ధ్యాత్వాఽ మలమతీ రామం రాజీవలోచనం
బ్రహ్మాస్త్ర మభిసంధాయ సీతా ధనుషి సత్వరం 64½

అహం సతీతి విఖ్యాతా పతిసేవాపరాయణా
రామోపి సత్యసంధో హి యదిస్యా ద్భువనత్రయే
శతాననోపి దైత్యేంద్రో హ్యనేనైవ స హన్యతాం
ఇతి ప్రతిజ్ఞాపూర్వం సా విసృజ్యామోఘసాయకం 66½

శతాననస్తు దివ్యాస్త్రై ర్వారయామాస సాయకం
హిత్వా సర్వాణి శస్త్రాణి ప్రావిశ త్తస్య వక్షసి 67½

బాణేన నిహత శ్చాసీ చ్ఛతాననమహాసురః 68

1 పౌండ్రకం చాపి సంహృత్య లంకారాజ్యమకంటకం
విభీషణాయ దత్వా చ బ్రహ్మణా ప్రార్థితో బభౌ 69

---

1) శివరా ।



యొక్కయు బాణవర్షములచే నాకాశమంతయు సీరంధ్రముగా నాయెను. నానావిధములగు మహోత్పాతములు పుట్టినవి. ఆకాశమునుండి కొండ 62½
వులురాలినవి.

ఆయుద్ధమున సీతాదేవి రోషముతో గూడినదాయెను. సమస్త రూపములు గలదియు, భద్రకాళియగు సీత భూమియందు నాలుకనుబరచి శతాస్యుని రక్తమునంతయుఁ ద్రావి. 63

దేవతలకును. దానవులకును. గంధర్వులకును సిద్ధులకును. భయము గలిగించుచున్నదై తామర పూవులం బోలిన కన్నులుగలపతియగు శ్రీరామచంద్రుని ధ్యానించి శీఘ్రముగా ధనస్సు నందు బ్రహ్మాస్త్రము నభిసంధించి 64½

నేనువాపతికి సేవచేయుచు పతివ్రతనైయుంటినేని శ్రీరాముడు సత్యసంధుడని ముల్లోకములయందు ప్రఖ్యాతిగాంచె నేని రాక్షసరాజగు శతాననుఁడీ బ్రహ్మాస్త్రముచే మరణించుగాక, అని ప్రతిన యొనర్చి యమోఘ సాయకమును విడిచెను. 66½

అంత శతాసనుడు దివ్యాస్త్రములచే నాబాణమునువారించెను, కాని యా సర్వశస్త్రములను వదలి యాతని వక్షస్థలమునఁ దూరెను, 67½

ఆబాణముచే శతాననుఁడను గొప్పరాక్షసుఁడు మరణించెను, 68

ఈవిధముగా శ్రీరామచంద్రుఁడు పౌండ్రకునిసంహరించి కంటక రహితమగు లంకారాజ్యమును విభీషణునికిచ్చి బ్రహ్మచేఁ బ్రార్థింపబడిన వాడయి ప్రకాశించెను. 69

వవర్షుః పుష్పవర్షాణి దేవా దివ్యాఙ్గనావృతాః
జగామ విస్మయం రామ స్తయా సహ సుహృద్వృతః 70

1శతాస్యవిజయోదీర్ణం దేవా బ్రహ్మపురోగమాః
నమస్కృత్య నమస్కృత్య పురాణపురుషం విభుం
స్వస్వలోకా న్గతా స్సర్వే త మామంత్ర్య రఘూత్తమం 71½

ఏవం కృత్వా వధం రామో సానుజ స్సహ సీతయా
వాద్యఘోషసమాయుక్తం సాకేతనగరీం యయౌ 72½

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
త్రయోవింశస్సర్గః

## చతుర్వింశస్సర్గః

2 కస్యచి త్వథ కాలస్య పున రేవం విధం హ్యభూత్
అధైకదా సభాన్తస్థం రాఘవం స విభీషణః
యయౌ విషణ్ణ స్సచివై శ్చతుర్భిః ససుతస్త్రియః 1½

వత్వా రామం సాశ్రునేత్ర శ్చోచ్ఛ్వస న్కంపితాధరః
ఏవం తుష్టావ మతిమా న్భక్త్యా గద్గదయా గిరా 2½

1) వాసిష్ఠరా ॥ ఉ॥ కాం ॥ ౧౨అధ్యాయః 2) పులస్తరా



దేవతలు దివ్యాంగనలతోఁ గూడినవారలై పుష్పవర్షములను గురిపించిరి. సుహృత్సమేతుఁడగు శ్రీరాముఁడు సీతతోడను పరమానందము నందెను. ౭౦

శతాస్యుని విజయముచే నొప్పారుచున్న శ్రీరాముని బ్రహ్మాది దేవతలు నమస్కరించి పురాణ పురుషుడును సర్వవ్యాపకుడునగు శ్రీరామునితో బోయి వచ్చెదమని చెప్పి యనుమతిబడసి యందరు తమ తమ లోకములకుఁబోయిరి. ౭౧॥

ఈ విధముగా శ్రీరామచంద్రుడు సోదరసమేతుడయి సీతాదేవి చేత శతాస్యువధను గావింపఁజేసి వాద్య ఘోషములచె నొప్పారుచున్న సాకేత నగరమునకుఁబోయెను. ౭౨॥

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమునఁ
నిరువది మూడవ సర్గము సమాప్తము

## ఇరువదినాల్గవ సర్గము

శ్రీరాముడు రాజ్యమునేలుచుండ మఱల విట్లె జరిగెను. ఒకానొకప్పుడు రాజసభయందు సింహాసనమునందు సుఖాసీనుఁడయి యున్న శ్రీరామచంద్రుని యొద్దకు విభీషణుఁడు తన నల్వురు మంత్రులతోఁడను. భార్యాపుత్ర సమేతుఁడయి వచ్చెను. ౧—౧॥

శ్రీరామచంద్రునిఁ జూచి నమస్కరించి కన్నులలో నీరుగారుచుండ నిట్టూర్పులు విడచుచు. నధరోష్ఠమువఱకుచుండ మిక్కిలి భక్తితో గద్గదస్వరంబున నిట్లు స్తోత్రము చేసెను. ౨॥

శ్యామం వారిజపత్రనేత్ర మమలం ప్రజ్ఞానమూర్తిం హరిం
విద్యుద్దీప్తి పిశంగరమ్యవసనం భాస్వత్కిరీటోజ్వలం
కర్ణాలంబిత హేమకుండల లసద్భ్రావల్లి మత్యద్భుతం
శ్రీమన్తం భగవన్త మిందుసహితం శ్రీజానకీశం భజే 3½

తం దృష్ట్వా రామచంద్రోపి కారణం పృష్టవా న్సతు
ఉవాచ సకలం వృత్తం లంకాయాః ప్రస్ఖల ద్గిరా 4½

మూలర్క్షజో బహి స్త్యక్తః కుంభకర్ణసుతః పురా
బ్రహ్మదత్తవరా త్సోఽపి బలగర్వ సమన్వితః
మూలకాసుర నామ్నాఽసౌ ప్రసిద్ధ శ్చైకదా బలీ
పాతాళస్థై రాక్షసైశ్చ లజ్కాయాం సముపాగతః 6½

2 మయా తేన తు షాణ్మాసం కృతం యుద్ధం మహత్తమం
మాం జిత్వా స పురీం యాత స్తదాహం స్సచివై స్త్రియా
సపుత్రో గుప్తమార్గేణ భూమిస్థేన పలాయితః
శనై ర్వివరమార్గేణ లంకాయాం యోజనోపరి
రాత్రౌ బహి ర్వినిర్గత్య వివరా త్త్వాం సమాగతః 9

సజ్జరే తేన మాముక్త మాదౌ త్వాం తు విభీషణం
హత్వాలంకాపురీం ప్రాప్య తతో గచ్ఛామి రాఘవం 10

2) ఆనందరా । రాజ్యకాండే 6 స ॥



నల్లనివాఁడును, తామరరేకులవంటి నేత్రములుగలవాఁడును, నిర్మలమూర్తియు ప్రజ్ఞానస్వరూపుండును. హరియు మెరుపిదీవియల బోలు పచ్చనివస్త్రములుగలవాఁడును, కిరీటముచే నొప్పారుచున్నవాఁడును కర్ణములయందు బంగారుకుండలములచే నొప్పుచున్నవాఁడును, మిక్కిలి యాశ్చర్యమును గలిగించువాడును జానకీపతియగు శ్రీరాముని నమస్కరించు చున్నాను. ౩॥

అని యీ విధముగా స్తోత్రముఁజేయుచున్న విభీషణునిజూచి శ్రీరాముడు కారణమేమని యడిగెను. అంత విభీషణుఁడు లంక యొక్క వృత్తాంతము నంతయు జెప్పెను. ౪॥

కుంభకర్ణుని కుమారుడు, మూలనక్షత్రమందు జన్మించుటచేఁ బూర్వమాతని నూరువెడల గొట్టియుండిరి. అతడు బ్రహ్మనుఁ గూర్చి తపంబొనరించి వరములబడసి బలగర్వ సమన్వితుండయి మూలకాసురుండను పేరనొప్పుచుండెను, ఒకానొకప్పుడా రాక్షసుడు పాతాళనివాసులగు రాక్షసులతోగూడి లంకానగరమునకు వచ్చెను, ౫॥ - ౬॥

వచ్చియతడు నాతోనారునెలలు మహాభయంకరముగా యుద్ధము చేసెను, ఆయుద్ధమున నన్నోడించి యతడు స్వనగరంబునకు బోయెను నేనును నామంత్రులతోడను భార్యతోడనుగూడి భూమియందున్న గుప్తమార్గమున బరువులిడుచు లంకానగరమునకు యోజనముననున్న వివరమునుండి బయలు వెడలి రాత్రిసమయమున మెల్లగా నీ యొద్దకు వచ్చి చేరితిని, ౭ - ౮ - ౯

ఆయుద్ధసమయమున నాతడు నాతోనిట్లు చెప్పెను. ఓవిభీషణుడా ముందుగానిన్నుజంపి యటుపిమ్మటలంకానగరమును స్వాధీనపరచుకొని యానల శ్రీరాముని మీదికి యుద్ధమునకుఁ బోగలను. అని చెప్పెను,౧౦

నత్పితా నిహతో యేన నిహతం సకలం కులం
తం రామం సమరే హత్వాఽనృణ్యం గచ్ఛామి మత్పితుః 11

ఇత్యుక్త్వా బుసభి స్సాకం లంకారాజ్యే స్థితః ప్రభో
ఆగమిష్యతి సోఽప్యత్రాపి త్వాం యోద్ధుం రఘునందన 12

ఇదానీం యద్ధితం చాగ్రే తత్కురుష్వ రఘూత్తమ 12½

మమ రాజ్యేన కిం రామ సేవే త్వాం దాసవ చ్చిరం 13

తత్తస్య సకలం వృత్తం శ్రుత్వా రామోఽతివిస్మితః
లక్ష్మణం ప్రాహ వేగేన పార్థివా స్సగతీతలే
స్వస్వరాజ్యస్థితా స్సర్వా న్దూతై రాకారయాధునా 14½

తచ్ఛ్రుత్వా రామవచనా ద్దూతా నాకారయ త్తదా
తావత్తే పార్థివా స్సర్వే నానావాహన సంస్థితాః
వేష్టితా స్వస్వ సైన్యైశ్చ నత్వా రామం పురస్థితాః 16½

అష్టాదశపద్మమితైః కపిభిః కపిరాడ్యయౌ

విమానే సకలాం సేనాం స్థాపయామాస రాఘవః
తత స్సీతాం వినా రామ స్స్వయం స్థిత్వాతు పుష్పకే
లక్ష్మణాదీ న్పురస్కృత్య యయౌ భూతాం విహాయసా 18



సమరాంగణమున నాతండ్రిని వానంశమున పంపిన శ్రీరాముడే పంపి నాతండ్రియగు కుంభకర్ణుని ముఖమును దీర్ఘ కొనియెదను. 11

అనిచెప్పి బంధువులతోడ లంకారాజ్యమున నున్నాడు. ఓప్రభూ! ఓరామచంద్రా! అతడిప్పుడే నీతో యుద్ధము చేయుటకు రాగలడు. 12

ఓరఘూత్తమా ఇప్పుడేమి చేయవలయునో యద్దానిఁజేయుము. 12½

ఓశ్రీరామా! నాకీరాజ్యములో నేమి ప్రయోజనము. దాసునివలెనే సేవజేయ చుండెదను. 13

ఆ మూలకాసురుని వృత్తాంతమువింతయు విని శ్రీరాముడతి విస్మితుడయి లక్ష్మణునిలో నిట్లు చెప్పెను. ఓ లక్ష్మణా! జగతీతలమున నున్నరాజుల నెల్లర నివ్వుడే పిలిపింపుము. దూతలనుఁ బంపుము అని చెప్పెను. 14½-14½

లక్ష్మణుడట్లేయని శ్రీరాముని వచనము సారముగా దూతలను బంపి నానారాజన్యులఁబిలిపించెను. వారును తమతమవాహనములనెక్కి తమతమ సైన్యములతోడ శ్రీరామునియొద్దకువచ్చి నమస్కరించి శ్రీరాముని యెదుట నిలుచుకొని యుండిరి. 15½-16

సుగ్రీవుడు పదునెనిమిది పద్మములగల వానరులతోఁగూడిన వాడై శ్రీరాముని యొద్దకు వచ్చెను. 17½

అంత రాఘవుడా సైన్యముల నన్నింటిని ముష్కకమునకెక్కించుకొని సీతనువదలి తానును పుష్పకము నెక్కి లక్ష్మణాదుల నెక్కించుకొని యాకాశమార్గమున లంకానగరమునకుఁ బోయెను. 17½-18

తతో రామం సమాయాంతం స శ్రుత్వా మూలకాసురః
యయౌ లంకాబహి ర్యోద్ధుం రాఘవేణ బలీయసా
దశకోటిమితాం సేనాం బిభ్ర న్న వరదర్పితః 19

తత స్తే రాక్షసాః పద్భిః నిహన్యుః ప్లవగర్షభాన్
వానరా రాక్షసాం శ్చాపి తే నిహన్యు ర్బలమన్నభైః 20

ఏవం బభూ వ తద్యుద్ధం తుములం దినసప్తకం 21

తతస్తా న్మంత్రిణ స్సర్వాం స్తథా సేనాపతీ నపి
రామవీరాః క్షణేనై వ చక్రుః సంయమినీగతాన్ 22

తా న్సర్వా న్నిహతా న్దృష్ట్వా క్రోధా త్తా న్మూలకాసురః
రామసేనాపతీ న్మారాంశ్చకార భువి మూర్ఛితాన్ 23

తతో భిచారకం హోమం రథశస్త్రార్థ ముత్తమం
కర్తుం వివేశ స గుహాం బభ్వా ద్వారా ణ్యనేకశః 24

తతో విభీషణ ప్రాహ జ్ఞాత్వా తం రాఘవం భయాత్
హోమం కరోత్యయం దుష్టః ప్రేషయస్వ కపీ న్ప్రభో
హోమే సమాప్తేఽజేయ స్స భవిష్యతి మహాసురః 25½

ఏతస్మిన్నంతరే బ్రహ్మా యయౌ రామం సురైర్యుతః
తత్రాహ రాఘవం బ్రహ్మా వరస్తస్మై మయార్పితః



అంతశ్రీరాముడువచ్చెనను వార్తవిని మూలకాసురుడు లంకా నగరమునకు వెలుపలనే బలవంతుడగు శ్రీరాముతో యుద్ధముచేయు టకు పదికోట్లసైన్యములనుదీసుకొని వరగర్వముగలవాడయి వచ్చెను. ౧౯-౧౯

అంతనారాక్షసు లందరు వానరులను పాదములచేతనే దాపఁ గొట్టిరి. వారులు రాక్షసులను రాళ్ళచేవృక్షములచేతఁజావగొట్టిరి. ౨౦

ఈవిధముగా నేడుదినములు యుద్ధము జరిగెను. ౨౧

అంత శ్రీరాముని వీరులు మూలకాసురుని మంత్రులను సేనా పతులను సంయమినీ గతులుగా నొనర్చిరి. ౨౨

మూలకాసురుడు తమ వారందరు మరణించియుండుటం జూచి మిక్కిలి క్రోధముతో శ్రీరాముని సేనాపతులందరు మూర్ఛిల్లునటులఁ జేసెను. ౨౩

పిమ్మట నుత్తమమగు నభిచార హోమమునుఁ జేయఁ గోరి గుహాద్వారముల నన్నిటిని మూసుకొని గుహలోఁబ్రవేశించెను. ౨౪

పిమ్మట విభీషణుఁడు మూలకాసుడు అభిచారహోమమును జేయు చున్నాడను వార్తను విని మిక్కిలి భయపడి శ్రీరాముని యొద్దకు వచ్చి యోరామచంద్రా యీదుష్టాత్ముడాభిచారకహోమమును జేయుచున్నవాడు వానరులను బంపి విఘ్నముచేయింపుము, హోమముపరిసమాప్తమగుచో నామహాసురుఁడజయ్యుడు కాగలడు ౨౫-౨౫½

ఇంతలో బ్రహ్మదేవుడు దేవతలంతో గూడినవాడయి శ్రీరాముని యొద్దకు వచ్చి యిట్లు పలికెను. "ఓరామా! అతనికి స్త్రీచే మర ణము కలుగునటుల వరమునిచ్చియున్నాను. కావున సీతాదేవిని బిలిపించి

స్త్రీహస్తా న్మరణంచాస్య విద్ధి త్వం రఘునందన
అత స్సీతాం సమానీయ తయైనం జహి రాక్షసం
ఇత్యుక్త్వా రామ మామంత్ర్య యయౌ వేధా నిజం పదం 28

తతస్తు హోమవిఘ్నార్థం వానరా న్ప్రేష్య రాఘవః
సీతా మానీయ వేగా త్స పుష్పకేన రఘూత్తమః
స్మిత్వా సీతా మువాచేదం మూలకం జహి జానకి 29½

తథేతి రామవాక్యా త్సా తూణీరాక్షయ సాయకౌ
సధనుః ఖడ్గవర్మౌ చ ధృత్వా రామం హృది స్మరన్
తామసం రూప మాశ్రిత్య వత్వా రామం పునః పునః
ఆరురోహ రథం శీఘ్రం ఘోరా ఝర్ఝర నిస్వనా 31½

మూలకో హోమవిఘ్నేన సేనయా మహతా వృతః
యయౌ స్థితో రథే యోద్ధుం క్రోధా త్ప్రచలితేంద్రియః 32½

కరాళదంష్ట్రవదనాం విద్యుత్పిఙ్గశిరోరుహాం
రోమశాం ప్రచలజ్జిహ్వాం పిదీర్ణాస్యాం మహచ్ఛరాం
తాం దృష్ట్వా కౌంభకర్ణి స్స భీతః ప్రాహ స్ఖలద్గిరా
కా త్వం సమాగతా స్యత్ర న మే స్త్రీష్వస్తి పౌరుషం 34½

చండ్యువాచ

మూలకాసుర తాం సీతాం చండాం మాం విద్ధి చండికాం



యాయమచే నీమహాసురునిఁ జంపింపుము " అనిచెప్పి శ్రీరామునితో పోయివచ్చెదనని చెప్పియనుమతిఁబడసి బ్రహ్మదేవుడు విజంబగు పదంబునకుఁ బోయెను. ౨౮

పిమ్మట శ్రీరామచంద్రుడు హోమమును విఘ్నము సేయుటకై దూతలను బంపి పుష్పపక విమానముచే సీతనుబిలిపించి నవ్వుచు ఓసీతా మూలకాసురుని జంపుమని చెప్పెను. ౨౯॥

సీతయు శ్రీరాముని యాజ్ఞానుసారముగా తుణీరములను అక్షయ సాయకంబులను దనస్సును ఖడ్గమును గ్రహించి కవచమును ధరించి శ్రీరాముని తన హృదయమునందు స్మరించుచు తామసరూపంబు నాశ్రయించి శ్రీరామునకు పలుమారు నమస్కారంబులు సేయుచు. భయంకరముగా ఝర్ఝరధ్వని సేయుచు రథంబునధిరోహించెను. ౩౧॥

మూలకాసురుండును హోమ విఘ్నమునకు గడునలగి క్రోధముచే నింద్రియములు చలించుచుండ మిక్కిలి సేనలతోగూడిన వాఁడై సీతతో యుద్ధముసేయుటకు సన్నద్ధుండాయెను. ౩౨॥

భయంకరములగు కోరలచే గూడిన ముఖముగలదియు మెరుపు తీగెలవలె పచ్చని వెంట్రుకలు గలదియు శరీరమునందంతట రోమములు గలదియు నాలుకనాడించు చున్నదియు నోరు తెరచుకొనియున్నదియు గొప్ప గొప్ప శరంబులను ధరించియున్నదియు నగు నామెను జూచి కుంభకర్ణుని పుత్రుడు మూలకాసురుడు మిక్కిలి భయంబుఁజెంది మాటలు తడబడు చుండ "నీవెవ్వతెవు? ఎచ్చటనుండి వచ్చితివి." నేను స్త్రీలతో యుద్ధము సేయుటలేదు. అని చెప్పెను. ౩౪॥

"చండిక చెప్పుచున్నది"

ఓరీ మూలకాసురుడా నేను సీతను. నన్నుచండికాదేవినిఁగానెరుం

1 యన్నిమిత్తా త్కులం నష్టం తవ లంకా ప్రధర్షితా
ఇత్యుక్త్వా చాప మాదాయ పఞ్చబాణై ర్జఘాన తం 36

తత స్సోపి ధను ర్ధృత్వా కాళీం బాణా న్ముమోచ హ 36½

తద్యుద్ధం పార్థివాద్యా స్తే జీవితా యే హనూమతా
దదృశు ర్వానరా స్సర్వే పుష్పకాట్టాలసంస్థితాః 37½

మూలకాసురసంత్యక్తా న్బాణా న్కాళీసమాగతాన్
ఛిత్వా స్వబాణజాలై స్తా న్పునర్బాణా న్ముమోచ సా 38½

చతుర్భి స్తురగా న్హత్వా మకుటం కవచం ధనుః
సా బిభేద త్రిభి ర్బాణై స్తదా పద్భ్యాం మహాసురః
గత్వాన్యంరథమారుహ్య ఛాయాం యోద్ధుంపునర్యయౌ 40

తత స్తత్తుములం యుద్ధం బభూవ దినసప్తకం 40

తదా కాళీ మహారౌద్రా చండికాస్త్రేణ తం రిపుం
హన్తుకామా మహాస్త్రం త న్ముమోచాసురమృత్యవే 41½

తథా చచాల నగరీ మర్యాదా మబ్దయ స్తదా
లంఘమాయాస రజసావ్యాప్తా శ్చాసం స్తదా దిశః 42½

1) ఆనందరా। రాజ్యకాండే ౬ స॥



గుము. నీలంకయు నీవంశము నానిమిత్తమ య్యే సమూలముగా వశించి నది. అని చెప్పి ధనస్సునుబట్టుకొని యందైదు బాణములను సంధించి యాతనిఁగొట్టెను. ౩౫-౩౬

అంత నామూలకాసురుడు ధనస్సును గ్రహించి బాణములనుఁ బ్రయోగించెను. ౩౬॥

ఆ యుద్ధమున హనుమంతునిచే బ్రతికింపఁబడిన వారందరు పుష్పకముయందును. అట్టాలకములయందు నెక్కియుండిచూచుచుండిరి. ౩౭॥

మూలకాసురునిచే విడువబడి తనయొద్దకు వచ్చుచున్న బాణజాలము నాకాళి తనబాణములచే ఛేదించి మరల నాతనిపై శరవర్షములను గురిపించుచుండెను. ౩౮॥

ఆకాళికాదేవియు వింటనాలుగమ్ములను సంధించి యా యమ్ములచే గుర్రములనుజంపి మూడింట మకుటమును ధనుస్సును కవచమును భేదించెను. అంతనామూలకాసురుడు కాలినడకచేబోయి మరియొకరథమధిరోహించి ఛాయనుయుద్ధము సేయుటకుఁ బోయెను. ౪౦

ఈవిధముగా నాయిరువురకు నేడు రోజులు యుద్ధము జరిగెను. ౪౦॥

పిమ్మటఁ గాళికయు మహారౌద్రాకారముఁదాల్చి యస్త్రములచే నాదుష్టుని మడియింపఁగోరి యారాక్షసుని మరణమునకై యామహాస్త్రంబునుఁ బ్రయోగించెను. ౪౧॥

అప్పుడు నగరమంతయుఁ జలించెను. సముద్రము లన్నియు నెల్లలను దాటినవి, దిక్కులన్నియు రజోవ్యాప్తంబులై నవి. ౪౨॥

చండికాస్త్రం తు తచ్ఛీర్షం పాతయామా స భూతలే
హాహాకారో మహా నాసీ ల్లంకాయాం రక్షసాం తదా
వినేదుః దేవవాద్యాని దేవా శ్చాకాశసంస్థితాః
వవర్షుః కుసుమైః కాళీం రాఘవం చ మహర్షయః 44½

తతో విర్వర్త్య తద్రూపం కాళీ సీతాఽభవత్పునః 45

తత స్సురగణై స్సర్వై ర్వేధా శ్శ్రీరాఘవంయయా
నత్వా రామం చ సీతాం చ ముదా తుష్టావ జానకీం 45

బ్రహ్మోవాచ బ్రహ్మగీ ॥

జనకాజాత్మజే రాఘవప్రియే కనకభాసురే భక్తపాలకే
దశరథాత్మజప్రాణవల్లభే తవ పదాంబుజాళి శ్శిరోస్తు మే 47

మూలకాసురప్రాణభూతుకే రామరక్షితే రామసేవితే
రామమోహినీ స్యందనస్థితేత్వత్పదాంబుజాళిశ్శిరోస్తుమే 48

రామమంచకాధిష్ఠితే రమే రామపీజితే రామలాలితే
రామసంస్తుతే రామరంజితేత్వత్పదాంబుజాళిశ్శిరోఽస్తుమే49



చండికచే ప్రయోగింపబడిన నయ్యస్త్రము మూలకాసురుని శిరం బును ద్రుంచెను. లంకానగరమున రాక్షసులుమిక్కుటముగా హాహాకార ములు సేయందొడంగిరి. దేవవాద్యములు మ్రోగినవి. దేవతలాకాశమున నుండి కాళికపైనను. శ్రీరాముని మీదను బుష్పవర్షములనుఁ గురిపించిరి. ४४ - ४४½

పిమ్మట గాళికయు నాకాళీరూప మువసంహరించుకొని సీత యయ్యెను. ४५

పిమ్మట బ్రహ్మయు దేవగణంబులచేఁ బరివేష్టితుండై శ్రీరా ముని యొద్దకుబోయెను. బోయి శ్రీరాముని సీతనుఁజూచి నమస్కరించి సంతోషముతో స్తవమొనర్చెను. ४६

" బ్రహ్మ చెప్పుచున్నాడు " బ్రహ్మగీతలు

జనక మహారాజపుత్రీ, శ్రీరాముని ప్రియురాలా, బంగారమువలె ప్రకాశించు నట్టిదానా, భక్తులను బాలించునట్టిదానా దశరథుని కుమా రుండగు శ్రీరామచంద్రుని ప్రాణ ప్రియురాలా ! నీ పాదపద్మంబు లలో నాశిరోభృంగముండుగాక ! ४७

మూలకాసురుని ప్రాణములుఁ దీసినదానా, శ్రీరామునిచే రక్షింప బడినదానా ! శ్రీరాముని సేవకురాలా, శ్రీరాముని మోహింపఁ జేయు దానా, స్యందన స్థురాలా, నీపాదపద్మములలో నాశిరంబను భృంగము విహరించు గాత. ४८

శ్రీరామునిమంచకము నధిష్ఠించినట్టిదానా, ఓలక్ష్మీ, శ్రీరామునిచే వీవంబడిలాలింపఁ బడినదానా ! రామరంజితురాలా, శ్రీరామునిచేఁ గొని యాడబడినదానా, నీపాదపద్మములలో నా శిరోభృగంబు విహరించుగాక. ४९

లోకపావని శ్రీరజేఽవరే భూమిధన్యకే లోకపాలికే
పద్మలోచనస్యాత్మజే వచేత్వత్పదాంబుజాళి శ్శిరోఽస్తుమే॥50

కంజలోచనే నాగగామిని స్వీయసత్సఖే రమ్యరూపిణి
రుక్మభూషితేముక్తికాంక్షితేత్వత్పదాంబుజాళిశ్శిరోఽస్తుమే॥51

జలరుహావనే చిత్రవాసిని త్వవసి సర్వదా స్వీయసేవకాన్
మునిరివూన్నదాదుఃఖదాయికేత్వత్పదాంబుజాళిశ్శిరోస్తుమే॥52

త్వన్ముఖే తృణా ద్రష్టుసాంపతిః ప్రాపసంతృయంరామ స్త్రియే
త్వద్దృగీక్షణా ల్లజ్జితా మృగీ త్వత్పదాంబుజాళి శ్శిరోస్తుమే॥53

ఇతి స్తుత్వాఽమరైర్బ్రహ్మా స్వలోకంప్రయయౌముదా॥54

తతో విభీషణః ప్రాహ లంకాయాం న త్వయా పురా
సమాగత మిదానీం త్వం కృతార్థం కురు మాం ప్రభో॥54½

తథేతి ప్రతినంద్యాథ తద్వాక్యం రఘునందనః



భూలోకమునను కాపాడుదానా ; భూదేవిపుత్రికా ; లోకమునను పవిత్రుఁగాజేయుదానా ; పద్మలోచనుని యాత్మజాతాలా, నీ పాదపద్మములలో నాశిరోభృంగముండుగాక. 50

కామరపువ్వులవంటి కన్నులు గలదానా, స్వకీయమగునత్యుత్తమము గలదానా ; రమ్యమగు రూపము గలదానా, బంగారముచే నలంకరింపఁబడినదానా, ముక్తినిఁ గోరునట్టిదానా, నీపాదకమలములలో నాశిరంబను భృంగముండుగాక. 51

కామరపూవుంబోలిన మోము గలదానా, చిత్రములైన వసనములు ధరించుదానా, నీవు నీభక్తుల నిచ్చలుగాపాడు చుండువు, మునులను బాధించు వారలకు గష్టములను గర్పించుదానా, నీపాదకమలములలో నాశిరంబను భృంగముండుగాక. 52

ఓ శ్రీరామని సతీమతల్లికా, నీముఖకమలముఁ జూచిరఘునాయకుఁడు నామమునొందెను. నీకంటిచూపులం జూచి యాడలేది పిగ్గునొందెను. నీపాదకమలములలో నాశిరంబను భృంగము విహరించుగాక. 53

అని యీవిధముగా బ్రహ్మదేవుడు స్తుతియించినదియగు సత్యలోకమునకుఁ బోయెను. 54

పిమ్మట విభీషణుడు శ్రీరామచంద్రుని విజ్ఞప్తి ప్రార్థించెను. ఓ దేవా మున్నులంకానగరమునకు వచ్చియుండలేదు. ఇప్పుడైనను మీరు లంకకువచ్చి మమ్ములం గృతార్థులం జేయుడు. అనిప్రార్థించెను. 54

అట్లేయని రఘునందనుడుగాయున్న సాక్షాన్నారాయణుఁడు పుష్పకవిమానము నధిరోహించి లంకానగరమునకుఁ బోయి యచ్చట

విమానేన యయౌ లంకాం మధ్యే మిత్రగృహం హరిః 55½

తతో విభీషణం రాజ్యే లంకాయా మధ్యషేచయత్
తదా మహోత్సవ శ్చాసీ ల్లంకాయాం పరమాద్భుతః 56½

తతో విభీషణో రామం సీతాం తాం లక్ష్మణాదికాన్
వస్త్రై రాభరణై స్సర్వైః పూజయామాస సాదరం 57½

అర్పయామాస సర్వస్వం స్వీయం రామాయ రాక్షసః 58

తదా కపిలవారాహమూర్తిం రావణపూజితాం
మనసా కపిలేనైవ పురా మూర్తి ర్వినిర్మితా 59
చిరకాలం తమారాధ్య లబ్ధా మఘవతా తు యా
తం జిత్వా రావణేనైవ సమానీతా నిజాం పురీం 60
యాం సదా పూజయామాస లంకాయాం రావణ శ్చిరం
విభీషణేన సా దత్తా రాఘవాయ దృషన్మయీ 61
తాం మూర్తిం స్థాపయిత్వా స విమానే రఘునందనః
విభీషణస్య రక్షార్థం తస్యై వానుమతేన చ 62
రామః కరే ధనుర్ధృత్వా లంకాయాం పరిత స్తదా
ప్రదక్షిణోపమం వేగా ద్భ్రామయామాస సాదరం 63

1 పఠన్ శ్రీరామరాక్షాఖ్యం మంత్రం తత్వవత శ్శృణు 63½

1) శివరా! ఆ. రా, జ. కా. ౫ సర్గేపిచ



లంకామధ్యమున నున్న తన మిత్రుడగు విభీషణుని భవనమునకుఁ బోయెను. ౫౫ - ౫౫॥

పిమ్మట శ్రీరామ చంద్రుడు విభీషణుని లంకా రాజ్యమునం బట్టాభిషిక్తుంజేసెను. ఆసమయమున లంకారాజ్యమునందు మహోత్సవము పరమాద్భుతముగా జరిగెను. ౫౬॥

అటుతరువాత విభీషణుడు శ్రీరామచంద్రుని, సీతాదేవిని లక్ష్మణాదులను. విక్కిలియాదరముతోఁ బూజించెను, పూజించి వస్త్రములను, ఆభరణముల నొసంగెను. ౫౭॥

మరియు నా విభీషణుడు శ్రీరామచంద్రునకుఁ దన సర్వస్వము నంతయు నొసంగెను. ౫౮

పూర్వము కపిల మహర్షిచే మనస్సునందు నిర్మింపఁ బడినదియు ఇంద్రుడా మునిపుంగవుని చిరకాల మారాధించి పొందినదియు. ఆయింద్రుని జయించి రావణునిచే తన నగరమగు లంకకు దీసుకొనిరాబడినదియు. ఆలంకానగరమున రావణునిచేఁ జిరకాలము బూజింపబడినదియు నగు కపిలవారాహమూర్తిని విభీషణుడు శ్రీరామచంద్రున కొసఁగెను. అంత నాశ్రీరాముడును శిలా రూపముననున్న వారాహమూర్తిని విమానమునుంచి విభీషణుని రక్షణమునకై యతని యనుమతిచొప్పున తనచేతియందుఁ బట్టుకొని లంకా నగరమున నంతట వేగముగా బ్రదక్షిణముగా ద్రిప్పెను. ౬౩

అటుపిమ్మట శ్రీరామరక్షయను మంత్రమునుఁ జెప్పెను. ఆ మంత్రమును ఓదేవీ! నీకు జెప్పుచున్నాను వినుము. ౬౩॥

అథ శ్రీరామరక్షా

* శిరో మే 1రాఘవః పాతు ఫాలం 2దశరథాత్మజః 64

* వ్యా॥ "శిర ఇతి॥ అత్రత్య శ్రీరామరక్షాయా మహా మహిమతాస్తి। శివ, విష్ణు, బ్రహ్మా, వసిష్ఠ, నారద, వాల్మీకి, విశ్వామిత్రాదిద్వారాధూలోకమనుప్రాప్తా విజయతేతమా। అద్యాపి మంత్రమాత్రంవిహాయ వృద్ధస్త్రీభిఃశ్రీరామరక్షేతి జలం పరితః భ్రామ్యతే। ఇదం సర్వమపి సర్వైర్న రవగతమేవ। తస్మా న్మంత్రస్యాస్య ఋషి దేవతా ఛందోధ్యానాదయోనిర్దిశ్యంతే।యథాపద్మపురాణోత్తరఖండే74అధ్యాయే మహాదేవ వచనం। అస్య శ్రీరామరక్షాస్తోత్రమహామంత్రస్య విశ్వామిత్ర ఋషిః। శ్రీరామచంద్రోదేవతా।అనుష్టుప్ఛందః। రాం బీజం నమఇతి శక్తిః రామాయేతికీలకం । మమ రామరక్షా సిధ్యర్థే శ్రీరామాచంద్రప్రీత్యర్థే జపే వినియోగః।

రామిత్యాది కరహృదయాది న్యాసః।ధ్యానం —

ధ్యాయే దాజానుబాహుం శతశరధనుషం బద్ధపద్మాసనస్థం
పీతం వాసోవసానం నవకమల దలస్పర్ధినేత్రం ప్రసన్నం
వామాంకారూఢసీతాముఖకమలమిలల్లోచనం నీరదాభం
నానాలంకారదీప్తం దధత మురుజటామండలం రామచంద్రం।
అతసీపుష్పసంకాశం పీతవాసస మచ్యుతం థ్యాత్వాత్వైపుండ

1శివరా। అనందరామాయణె జన్మకాండే 7 సర్గేవిచ



" శ్రీరామరక్ష "

* నా శరంబును శ్రీరాముడుకాపాడుగాక నాసటివి దశరథ నంద
ఱు కాపాడు గాక.

* వ్యా॥ "శిరోమే" అను ఇత్యాదిశ్లోక వ్యాఖ్యానము. ఇందున్న శ్రీరామరక్షకు మిక్కిలి మహా మహిమంగలదు. శివుడు విష్ణువు బ్రహ్మ వసిష్ఠుడు నారదుడు వాల్మీకి విశ్వామిత్రుడు మొదలగు వారిద్వారా యీ మంత్రము భూలోకమునకు వచ్చి సర్వోత్కృష్టమై వెలయు చున్నది. నేడును మంత్రమును వదలి ముదుసలి యాడవారు శ్రీరామరక్ష యని చెప్పుచుట్టుసీరు పోయుచుందురు. ఈవిషయ మంతయు నందరికి విదితమే. కావున నీమంత్రమునకు ఋషిదేవతా ఛందోధ్యానాదులు వ్రాయుచున్నారము. పద్మపురాణమునం దుత్తరఖండమున 74 వ యధ్యాయమున మహాదేవ వచనమున విన్నున్నది. శ్రీరామరక్షాస్తోత్రమను మహా మంత్రమునకు విశ్వామిత్రుడు ఋషి. శ్రీరాముడు దేవత. అనుష్టుప్ ఛందస్సు. రాంబీజ. నమః అనునదిశక్తి. రామాయ అనునది కీలకము; నాకు శ్రీరామునిరక్షణము కలుగుటకై శ్రీరామని ప్రీతిఁగోరి జపింపుట యందు వినియోగము. రాం మొదలగువానిచేతనే అంగన్యాస కరన్యాస హృదయాది న్యాసములు ధ్యానము- మోకాళ్ళవఱకు వ్రేలాడు చున్నదీర్ఘములగు బాహువులు గలవాడును, నూరుశరములుగల ధనస్సు గలవాడు పద్మాసనమును బంధించుకొని యున్నవాడును, వచ్చని వస్త్రము ధరించిన వాడును నవకమల దళములను ద్వేషించుచున్న నేత్రములు గలవాడును, ప్రసన్నుండును తన యెడమ తొడయందుకూర్చొని యున్న సీతాదేవియొక్క ముఖ కమలమునందు మేళనముచేయుచున్న నేత్రములుగలవాడును. మేఘశ్యామలుండును. నానావిధ లంకారములచే

రీకాక్షం శ్రీరామం విష్ణు మవ్యయం ఇతి ధ్యాత్వా జపేన్మం త్రం రామరక్షాం విభూదిదాం ఇతి । అథ శిర ఇత్యాదిశ్లోకస్థ ౨౦ నామ్నాం వ్యాఖ్యా క్రియతే।

1 రాఘవః=రంధతి నాశంగచ్ఛతీతి రఘుః। వ్యష్టిసమష్టి రూపో న్నమయః కోశః। తత్ర విదితో రాఘవః బ్రహ్మాం డాభిమానీత్యర్థః। సః రాఘవః మమ బ్రహ్మాండరూపం శిరః పాత్విత్యర్థః

2 దశరథాత్మజః= స ఏవ దశరథస్య దశభిరింద్రియా శ్వైర్యుక్తస్య మనోమయకోశరూపస్య (ఆత్మైవాత్మకార్య ప్రాణమయః కోశస్తజ్జః) తేనఆన్నమయాన్తరః ప్రాణమయః తతో ప్యంతరో మనోమయ ఇతి పూర్వయోః ప్రవిలాపనం సిద్ధం। సచ వాసనాతంతుసంతానాత్మా మనోమయః బ్ర హ్మాండ సృష్టిక్రమేణార్వాచీనం ఫాలదేశం పాతు బ్రహ్మలిపి స్థానం పాతు.

3 కౌసల్యేయః=కుశలైవ కౌసల్యా స్వార్థే ష్యఞ్। సర్వావద్యోతనసమర్థాబుద్ధిః। తస్యాంభవః కౌసల్యేయః విజ్ఞాన మయః। తతో ఽప్యాంతరః సమదర్శనసాధనే దృశౌ పాతు। ఏతేన మనోమయ స్యాప్యపవాద ఉక్తః।



వెల్గొందుచున్నవాడును. గొప్పదియైన జటాకలాపమును ధరించియున్న శ్రీరాముని ధ్యానించు చున్నాను.

"నల్లయనిశపూవులతో సమానమైన దేహకాంతిగలవాఁడును పచ్చనివస్త్రములను ధరించినవాఁడును అట్టిపుండరీకాక్షుఁడు అవ్యయు డును, విష్ణువునగు, శ్రీరాముని ధ్యానించి, శ్రీరామరక్ష యనుమంత్ర మును జపించవలయును"

ఇక శిరఃఇత్యాదిశ్లోకమందలి నిరువది నామములకు వ్యాఖ్యచేయు చున్నారము.

1] రాఘవుడు = రంధతినాశంగచ్ఛతీతి, రఘుః అనగా వ్యష్టి సమష్టి రూపమగు అన్నమయకోశము అని యర్థము. అందువిదితుండు రాఘవుఁడు, బ్రహ్మాండాభిమానియనియర్థము. ఆ రాఘవుడు నాయొక్క బ్రహ్మాండ రూపమగుశిరస్సును గాపాడుగాక యని యర్థము.

2) దశరథాత్మజుడు = అట్టివాడె పదియింద్రియములతోగూడిన మనోమయకోశరూపముయొక్క ఆత్మయే. ఆత్మకార్యమగు ప్రాణమయ కోశము, అందుబుట్టినవాఁడు. అందుచే నన్నమయాంతరము ప్రాణమ యము. దానికంటె నంతరమగునది మనోమయము అని పూర్వపు రెంటి కిని ప్రవిలాపనము సిద్ధించి యున్నది. అట్టి వాసనాతంతు సంతానాత్ముడు మనోమయుఁడు. బ్రహ్మాండము మొదలగు సృష్టిక్రమమున సర్వాచీ నమగు ఫాలమునుఁగాపాడుగాక। బ్రహ్మవ్రాయునట్టి ప్రదేశమునుఁ గాపాడుగాత.

3) కౌసల్యేయుడు = కుశలయే కౌసల్య. స్వార్థమునష్యఞ్ ప్రత్యయము. సర్వార్థములను స్ఫురింపజేయుబుద్ధి యర్థము, అందు బుట్టిన వాడుకౌసల్యేయుడు. విజ్ఞానమయకోశము. అంతకంటె నాంత

[illegible]
क्षेत्रमाने पातु रमण्वत्राता मुखं 6सौमित्रिवत्सलः 61

---

4 विश्वामित्रप्रियः = विश्वस्य मित्रं विश्वभृद्भिः प्रेमगोचरतया प्रेयान्। आनन्दमयोऽन्तरं आत्मैव विश्वामित्रः। तस्यापि प्रियः सुषुप्तौ सति पोष्यः सन् संपन्नो भवतीति श्रुतेः। प्राप्तस्य स्वात्मनोऽनिर्वचनीयं मुख विवृत्तिरूपं तत्त्वमिदं ब्रह्मानन्दः पुरुष ब्रह्मोपनिषत्पर्यन्तेषु वचनेषु श्रुतौ प्रसिद्धमेवास्ति। अतोऽयं प्रथमेन पादेनैवाभे ब्रह्मणि मुख्य आत्मोपाधित्रयातीतेऽपि आत्मनि शब्दं रूढिं गायत्रीप्रथमपादोक्तं जिज्ञासते। अयमर्थः कृतोऽस्मिन् वेदान्तप्रसिद्धे क्षेत्रमात्रे आत्मशब्दः प्रवर्तत इति।

5 मुखत्राता=अव्यभिचारेण प्रत्यक्षफलप्रदः। फलमतस्तदुपपत्तेः इति न्यायात्। स मे प्रत्यक्षफलभूतं दिव्यगन्धरसाद्युपलब्धिकरणं क्षेत्रमाने रक्षणादिकं पातु।

6 सौमित्रिवत्सलः= सुष्ठु मित्रं जीवपक्षे स्नेहा ईश्वरः। तस्यापत्यं सौमित्रिः। हिरण्यगर्भः तत्र वत्सलः। सेवतेऽन्तर्यामित्वेन प्राप्तोऽयं मुनिभिरिति अनुग्रहार्थे त्यक्तं। सौमित्रेः सुखस्यैकार्थत्वात्तद्वत्सलो मे मुखं पातु। यो वेदान्तेष्वात्मा सूत्रोक्तोऽप्यनेकैर्लक्षणैः कृतः सेवमानत्वेन [illegible]



कात्यायनः क्षेत्रमानः विश्वामित्रप्रियः क्षेत्रमानः यज्ञसंबन्धिनः प्राणमुनः सौमित्रि वत्सलः मुखमुनः गोपायतु गोप्तृ.

---

रमः. अतः यो यो दर्शनसाधनमुनगः क्षेत्रमुनःगोपायतुगाक, अंतुचे मनोमयमुनगः सदवादमु चेप्पबडेनु.

4) विश्वामित्रप्रियुनंदु = प्रपंचमुनकु मित्रुडु, विश्वपोषकमगु प्रेमकु गोचरुंडै प्रियुडैननवाडु. आनंदमयुडगु आत्मये विश्वामित्रुडगु. वानिकि प्रियुडवि यर्थमु, "ओमित्येतदक्षरमिदं सर्वं तस्योपव्याख्यानं भूतं भवद्भविष्यदिति सर्वमोंकार एव यच्चान्यत्त्रिकालातीतं तदप्योंकार एव" श्रुति वलन प्रपञ्चरूपमु यत्यंत दुःखनिवृत्तिरूपमु आनंदपूर्ण ब्रह्म पर्यायरूपमु श्रीरामुडु नात्मव क्षेत्रियमुनु. ज्ञानसाधनमुलगु वानिनि शसिंचुटगाक, कानी विश्वमुगा मोदटिपादमुचे श्रीरामुनियंदु ब्रह्मांतरमु दारोपिंचि शतपटि मूडुपादमुलचे 'सनुपविंचि श्रीरामुनि ध्यानमुनगायत्रीप्रथमपादमुचेः चेप्पबडिनवि, ई ध्यानांतर्यामीब्रह्मांत प्रविष्टमु,

5) मुखत्रात = तप्पक यज्ञफलमुनिच्चुवाडु "फलमत उपपत्तेः" अनु न्यायमुवलन फलप्रदुडनि यर्थमु. दिव्यमुगंधरसादिज्ञानमुनकु साधनमगु घ्राणेंद्रियमुनु गापाडुगाक.

6) सौमित्रिवत्सलुडु = सु. बागुगा मित्रुडु. जीवपक्षिकि मित्रुडु ईश्वरुडु. अतनि यपत्यमु सौमित्रि. हिरण्यगर्भुडु अतनि यंदु वात्सल्यमुगलवाडु. अंदुचे वतनि कारुण्यमुनु पोंदिनवारि ननुग्रहिंचु वादनियर्थमु. सौमित्रिमुख्यकार्यमुवा

జిహ్వాం 7విద్యానిధిః పాతు కంఠం 8భరతవందితః
స్కంధౌ 9దివ్యాయుధః పాతు భుజౌ 10భగ్నేశకార్ముకః 66

---

ద్వారభూతాం మమ జిహ్వాం పాతు। 61

7,8 విద్యానిధిః। విద్యాసంప్రదాయప్రవర్తకః పాతు। విద్యాపి యజ్ఞాద్యపూర్వప్రాప్యా। "వివిదిషన్తి యజ్ఞేన" ఇత్యాది శ్రుతేః। అతో భరతైః కర్మభిః విదితః। శరణీకృతః। భరన్తి కర్మఫలం సంచిన్వన్తి తే భరతాః। యజమానాః "భరత ముద్ధర" ఇతి మన్త్రలింగాత్। యజ్ఞశ్చ కంఠస్థైరేవ మంత్రైః స్తోత్రశస్త్రాదిభి నిర్వర్త్యత ఇతి యజ్ఞప్రియో మే మంత్రోచ్చారణస్థానం కంఠం పాతు। తదేవం యజ్ఞాదిజన్యేన పుణ్యేన ప్రాప్తోపాసనామార్గః భర్గాఖ్యం మాత్ర మీశం వాక్కమముక్తిద్వారం ప్రాప్నోతీతి శ్లోకద్వయతాత్పర్యం।

9 మానుషభావేఽపి ఈశ్వరదివ్యాయుధానాం శార్ఙ్గాదీనాం ధారిత్వా ద్దివ్యాయుధ ఆయుధస్థాన నిధానస్థానభూతౌ స్కంధౌ। మే స్కంధౌ పాతు।

10 తథా భుజబలేనైవ భగ్నేశకార్ముకః భుజౌ మే పాతు। అత్ర ఈశ్వరకార్ముకరూపం మేరురూపం రథః "క్షోణీ యంతా శతధృతిర గేంద్రో ధనుః ఇతి త్రిపురవధే తస్య తత్కార్ముకత్వ



విద్యానిధి నాజిహ్వానుఁ గాపాడుగాక। భరతవందితుఁడు నా కంఠమునుఁ గాపాడు గాక? దివ్యాయుధుఁడు స్కంధములనుఁ గాపాడు గాక? ఈశ్వరకార్ముకమును భగ్నముచేసినవాఁడు భుజములనుఁగాపాడు గాక.

---

డగుటచే నతనియందు వాత్సల్యముగలవాడు. నాముఖమును రక్షించుగాక అంతర్యామియు సూత్రాత్మకుండునగు వారిరువురు విద్యచే గమ్యులు కాని శుష్క తర్కముచే గమ్యులు కారని తాత్పర్యము. విద్యావ్యాప్తికి సాధనమగు నాజిహ్వానుఁ గాపాడుగాక.

7,8) విద్యానిధి - విద్యాసంప్రదాయ ప్రవర్తకుఁడు కాపాడుగాక. విద్యయు యజ్ఞము మొదలగు నపూర్వములచే ప్రాప్యము " వివిదిషంతి యజ్ఞేన దానేన " అని శ్రుతియందు గలదు. కావున భరతైః = కర్మశ్రద్ధగలవారలచేఁ దెలియ బడినవాడు. శరణముగాఁ జేయబడినవాఁడు భరంతి = కర్మఫలమును సంపాదించు వారలు కావునభరతులు, యజమానులని యర్థము. "భరతముద్ధర" అని మంత్రలింగముగలదు. యజ్ఞము కంఠస్థములగు మంత్రములచేతను స్తోత్రములచేతను శస్త్రాదులచేతను నిర్వర్తింప బడుచున్నది. కావునయజ్ఞప్రియుడు నాకుమంత్రోచ్చారణస్థానమగు కంఠమునుఁగా పాడుగాక। కాననీవిధముగా యజ్ఞాదులచేఁ గలుగు పుణ్యముచే నుపాసనామార్గమునుఁబొందినవాఁడై భర్గుడను పేరుగల సూత్రరూపుఁడగు నీశ్వరునిగాని మోక్షద్వారమునుఁబొందు చున్నాఁడని రెండు పదముల యొక్క తాత్పర్యము.

9) మానుషభావముగల వాడఁయ్యు నీశ్వరుని దివ్యాయుధములగు శార్ఙ్గమున్నగు వానిని ధరించిన వాఁడగుటచే నాయుధములను ధరించుటకు స్థానములగు స్కంధములనుఁ గాపాడుగాక ?

10) అట్లే భుజబలముచే నీశ్వరుని కార్ముకమును భగ్నముచేసిన నాతడు నాభుజములను గాపాడుగాక: ఈశ్వరుని ధనుస్సే మేరువర్వతం,

కరా 11సీతాపతిః పాతు హృదయం 12జామదగ్న్యజిత్ 66½
మధ్యం పాతు 13భరధ్వంసీ నాభిం 14జాంబవదాశ్రయః 67

---

ప్రసిద్ధేః। ఏతేన మానుషభావేపి మహేశ్వరా దప్యాధిక్యం దర్శితం।

11 తథా వీర్యశుల్కాయాః సీతాయాః కరగ్రహేసీతాపతిః కరా మే పాతు। అనేన నామద్వయేన విశ్వామిత్రదత్తాయా బలాభ్యాయాః విద్యాయాః ఫలం శరీరబలాధిక్యం దర్శితం।

12 అతిబలాయాస్తు ఫలం మనస్సంకల్ప మాత్రేణ అకారగార్థసాధనం। తచ్చ జామదగ్న్యజి దితి బ్రాహ్మం వైష్ణవం చ తేజో దధానస్య జామదగ్న్యస్య తపోరాశిజయేన స్పష్టీకృతం। అత ఏవ హార్దబలవాన్ హృదయం మే పాతు శారీరబలప్రదానేనేతి భావః।

ఏవం తృతీయం పారమేశ్వరం రూపం బ్రహ్మవిష్ణు శివేభ్యో ప్యధికం మానుషభావేపీతి తృతీయశ్లోకేన గాయత్రీస్థ దేవస్యేతి పదస్యార్థో దర్శితః। ఇతి

13 తస్యైవ చతుర్థా ధ్భజస మాహా। మధ్యమితి। ఖరాదీనాం ద్వేషపూర్వకం రామం ధ్యాయతాం అధ్యాయ్య పేక్షయా శ్రేష్ఠత్వా ద్భక్త్యాద్యభావాచ్చమధ్యమత్వం తేషు



సీతాపతి కరమునుఁ గాపాడుగాక। జామదగ్న్యుని జయించినవాని హృదయమునుఁ గాపాడుగాక। ఖరధ్వంసకుడు మధ్యమమఁగాపాడుగాక। జాంబవదాశ్రయుండునాభిగాపాడుగాక. ౬౭

---

రధము భూమి, సారధి బ్రహ్మ. అగేంద్రుధనస్సు అని త్రిపుర సంహారమున నది కార్ముకమాయెవని ప్రసిద్ధిగలదు. ఇందుచే మానుష భావమునందు మహేశ్వరుని కంటె నాధిక్యము చెప్పబడియున్నది.

11) అట్లె వీర్యశుల్కయగు సీతను పాణిగ్రహణ మొనర్చు నపుడు, సీతాపతియయ్యెను. అతఁడు నాకరమునుగాపాడుగాక। ఇందు చేత రెండుపేర్లు చెప్పుట వలన విశ్వామిత్రునిచే నివ్వబడిన బలయను విద్యకు ఫలరూపమగు శరీరబలాధిక్యముచూపఁ బడినది.

11) అతిబలయను విద్యకు ఫలము మనస్సంకల్ప మాత్రము చే నకారికార్థసాధనము, అయ్యధీయుజామదగ్న్యజిత్తనుటచే, బ్రాహ్మతేజ మును, వైష్ణవతేజమును ధరించుచున్న జామదగ్న్యుని తపోరాశివిజయిం చుటచే స్పష్టముగాఁ జేయఁబడినది. కనుకనే హృదయ బలముగలవాడు నాహృదయమునుఁ గాపాడుగాక, అట్టిబలము విచ్చికాపాడు గాకయని భావము.

ఈనికముగా మూడవదియగు పారమేశ్వరరూపము బ్రహ్మ విష్ణు మహేశ్వరుల కంటె నధికము. మానుషత్వమునందును గలదని మూడవశ్లోకమున గాయత్రీయందు గల " దేవస్య " అను పదమున కర్థముగాఁ జూపఁబడినది.

13) అదియే వాలిగు విధములుగా విభజింపఁ బడుచున్నదని మధ్యమనుటచే జెప్పున్నాడు. ఖరాదులు ద్వేషపూర్వకముగా ధ్యానిం చుటచేత వారున్నానము చేసుచున్నందున మధ్యములగుటచే భక్త్యా

15 సుగ్రీవేశః కటిం పాతు సక్థినీ 16 హనుమత్ప్రభుః ।
జానునీ 17 షేషకృత్ పాతు జంఘే 18 దశముఖాంతకః ॥ 63

---

విగ్రహాముఖో రామానుగ్రహః। సోఽపి మధ్యమః। అత స్తత్కర్తా ఖరధ్వంసీ మధ్యం= నాభినా సమసూత్రం పృష్ఠ ప్రదేశం పాతు ॥

14) జాంబవతః ఆపత్కాలేస్వార్థమేవ కామపూర్వకం వ్యాయుధ్యే ద్వేషాశాభావాత్। తతో ప్యంతరత్వ మతో జాంబవాశ్రయో మే నాభిం మధ్యాదాభ్యన్తరం పాతు ॥

15) సుగ్రీవస్య తు (దేహి మే దదాతు తే) ఇతి న్యాయేన పూర్వం స్వార్థసంపత్తిః। పశ్చా దారాధనమితి వణిగ్భావనంభజతో జాంబవదపేక్షయాకించి దూనత్వ మత సుగ్రీవేశబాహ్యాం మే కటిం పాతు। 16

16) హనుమతస్తు కేవలం విష్ణోమేశ్వరార్థ మేవ భజతో ంతరంగత్వా చ్ఛివస్య శ్రియత్వే నాభ్యుపగమారోపయితుం యోగ్యత్వా ద్ధనుమచ్ఛ్రియో మే సక్థినీ అభ్యుదేశం పాతు ॥ 16

17) ఏవం వ్యక్తస్య దేవస్య చతుర్విధం ధ్యానం చతుర్విధభక్తకృతం చతురక్షరోక్తేన దర్శితం। అథ వ్యక్తపరిత్యాగే నావ్యక్తాలంబనాయోగతేః సగుణస్య సముద్దసేయమాపాయాః

---



సుగ్రీవేశుడు కటిప్రదేశమును గాపాడుగాక। హనుమత్ప్రభువు సక్థులను గాపాడుగాక। సేతుబంధన మొవర్చినవాడు జానువులను గాపాడుగాక। దశముఖాంతకుడు జంఘలను గాపాడుగాక ॥

---

దులు లేకపోవుటచే మధ్యమత్వము గలదు. వారిలో శ్రీరాముడియను విగ్రహము విగ్రహముఖముగా నుండును. అదియు మధ్యమమే. కావున నా ఖరాదులను జంపినవాడు మధ్యమును = బొడ్డుతోసమ సూత్రమగు పృష్ఠప్రదేశమును గాపాడుగాక।

14) ఆపత్కాలమున స్వార్థమునే యభిలషించుచున్న జాంబవంతునకు ద్వేషములేదు. కావున వంతకంటె వాంతరమగు చున్నది. కావున జాంబవదాశ్రయుడు మధ్యమునకంటె నభ్యంతరమగు నాభిని గాపాడుగాక।

15) సుగ్రీవునకై తే – " నాకిమ్ము. నేవిచ్చెదము " అనున్యాయముగా స్వార్థపరత్వము గలదు. అటుపిమ్మట నారాధించుటయుగలదు కావున వణిగ్భావమున్నవాడగు వానికి జాంబవంతునికంటె న్యూనత్వము గలదు. కావున సుగ్రీవేశుడు బాహ్యమగు నాకటిభాగమును గాపాడుగాక

16) హనుమంతుడు కేవలము విష్ణుమయుతో నీశ్వరుని భజించుచున్నాడు కావున నంతరంగుడు. కావున శివునవలె దొడయందుఁ గూర్చుండ బెట్టుకొనుటకుఁదగినవాడగుటచే హనుమత్ప్రియుఁడు నానస్థలము. అంకదేశమునుఁ గాపాడుగాక।

17) ఈవిధముగా వ్యక్తరూపుఁడగు దేవునిభక్తులు వాఁడగు విధములుగా ధ్యానించు చుందురు. అవి నాల్గవశ్లోకమునఁజెప్పఁబడెను. ఇంక వ్యక్తరూపమును విడిచి అవ్యక్తమున నిలుచుటకు సాధ్యము కాకపోవుటచే

పాదౌ 19విభీషణశ్శ్రీదః పాతు 20రామోఽఖిలంవపుః 68½

ప్రదాతా సేతుకృత్। జానునీ - శిశోః ప్రథమగతిసాధనే పాతు। అనేన స్థూలదేహాతిక్రమ ఉక్తః। అస్యా మవస్థాయాం ధ్యాయీ విదేహ ఇత్యుచ్యతే।

18) తథా దశేంద్రియాణి ముఖాని భోగద్వారాణి। తస్య దశముఖో లింగాత్మా తస్యాంతకో నాశకః ప్రవిలాపయితా దశముఖాన్తక। ఈషద్దృష్టాఙ్గస్య శిశోః మందోర్ధ్వగతిసాధనే జంఘే మే పాతు। ఏతేన లిఙ్గదేహాతిక్రమ ఉక్తః అస్యా మవస్థాయాం ధ్యాయీ ప్రకృతిలయః ఇత్యుచ్యతే।

19) విగతంభీషణం భయఙ్కరమజ్ఞానం యస్యస విభీషణః నిరస్తావిద్యః తస్మై శ్రీః ఏషాస్య పరమా సంవిత్। ఇతి శ్రుతిప్రసిద్ధ ఆనందః. తస్యాః ప్రదాతా విభీషణశ్శ్రీదః నిఘృష్టతలతయా శ్రీఘ్రగతిహేతూ పాదౌ మే పాతు। ఏతే నానర్థనివృత్తి పూర్వకానందావాప్తి రుక్తా। అస్యా మవస్థాయాం ధ్యాయీ ముక్త ఇత్యుచ్యతే।

20) రామః సర్వేశ్వరతయా బ్రహ్మాండమంటపే రమణశీలః। మమ జీవన్ముక్తభావం కామయమానస్య అఖిలం వపుస్త్రివిధమపి శరీరం పాతు। సమస్తయోగప్రతిపక్షనిరాసేన బ్రహ్మసాక్షాత్కారక్షమం కరో త్విత్యర్థః।



విభీషణునకు శ్రీలవిచ్చినవాడు నాపాదములను గాపాడుగాక ? శ్రీరాముడు నాసమస్త శరీరమునుఁ గాపాడుగాక. ౬౮॥

నకు సేతురూపమగు గతిని గల్గించువాడు. 'సేతుకృత్తు" జానువులను శిశువుజోగాడుటకు సాధనములగు వాటిని గాపాడుగాక. ఇందుచే స్థూలదేహాతిక్రమము చెప్పబడియె. ఈయవస్థయందు ధ్యానము సేయువాడు విదేహుఁడు. అని చెప్పఁబడు చున్నాడు.

18) అట్లె దశేంద్రియములు భోగద్వారములు. అట్టి దశముఖములుగల లింగాత్మకంతకుఁడు నాశము చేయువాడుఁ దశముఖాంతకుడు. కొంచముగా నంగదర్శనముగల శిశువునకు గతిసాధనములగు జంఘలను గాపాడుగాక? ఇందుచే లింగదేహాతిక్రమము చెప్పబడియె. ఈయవస్థయందు ధ్యాయి ప్రకృతిలయుడని చెప్పబడుచున్నాడు.

విగతమగు భీషణము. భయంకరమగు అజ్ఞానము ఎవ్వనికో యతఁడు విభీషణుఁడు. అవిద్యనుఁ బోగొట్టుకొనినవాఁడని యుర్థము. "తస్మైశ్రీః ఏషా రమాసంవిత్" అని శ్రుతియందు ప్రసిద్ధిజెందిన ఆనందము. అట్టి యానందము నిచ్చువాఁడు. విభీషణ శ్రీదుఁడు, విఘృష్టతలములగుచే శ్రీఘ్రగమనసాధనములగు పాదములను గాపాడుగాక? ఇందుచే ననర్థనివృత్తి పూర్వకమగు నానందావాప్తి చెప్పఁబడియె. ఈయవస్థయందు ధ్యాయిముక్తుడని చెప్పబడుచున్నాడు.

20) రాముడు సర్వేశ్వరుడగుటచే బ్రహ్మాండమంటపమున రమించువాఁడు. జీవన్ముక్తి భావమునుఁగోరు నాయొక్క త్రివిధశరీరము నంతయుఁ గాపాడుగాక? సమస్తయోగమును నిరసించి బ్రహ్మసాక్షాత్కారమునకు వలంతినిగాఁజేయుగాక?

ఇతి శ్రీరామరక్షాఖ్యం మంత్రం మత్సన్నిధౌ స్థితం ॥
తుభ్యం దత్తం రాక్షసేంద్ర నిత్యం పారాయణం కురు ।
మదంశజానాం సర్వేషాం లంకా దృశ్యా భవేదితః ॥ 70

---

తదేవం బ్రహ్మణి రాఘవపదే నాథ్యారోపితస్య దశరథాత్మజాది పదత్రయే ణాపాదిత స్యాధిష్ఠానం ప్రాప్తుం ధ్యానాలంబభూతం భగవతస్సమష్టిరూపం వ్యష్టిరూపం చ ద్వాభ్యాం శ్లోకాభ్యాం ప్రదర్శ్య వ్యష్ట్యుపాసనాం చతుర్థేన సమష్ట్యుపాసనాం పఞ్చమార్ధేన ప్రదర్శ్య శేషేణానర్థ నివృత్త్యా నందావాప్తి జీవన్ముక్తి సహితే నిరూపితే ఇతి అత్రైవ కృత్స్న శాస్త్రార్థోస్తీతి చ ప్రదర్శిత మితి శమ్ ॥

అథాత్ర ఫలశ్రుతిః ॥

పద్మపురాణే ఉత్తర ఖండే 26 అధ్యాయే । మహాదేవః-
ఏతాం రామబలోపేతాం రక్షాం యోవై పుమాన్పఠేత్ ।
స చిరాయు స్సుఖ విద్వాన్లభతే దివ్యసంపదం ॥
రక్షాం కరోతి భూతేభ్యః య స్తం రక్షతి వైష్ణవీ ।
రామేతి రామభద్రేతి రామచంద్రేతి యః పఠేత్ ॥
విముక్తో హి నరః పాపా న్ముక్తిం ప్రాప్నోతి శాశ్వతీం ।
శివో నారాయణో బ్రహ్మ వసిష్ఠో నారద స్తదా ॥
వాల్మీకి ర్గాధిపుత్రశ్చ రాఘవశ్చ విభీషణః ।
తతో భాగవతా స్సర్వే రామరక్షాం విదుః క్రమాత్ ॥
సుప్తావధ గృహేవాపి మార్గే గచ్ఛన్త ఏవవా ॥
యే పఠన్తి నరశ్రేష్ఠా స్తే విందం త్యభయం నరాః ॥ ఇతి ॥



ఈవిధముగా నాయొద్దనున్న శ్రీరామరక్షా మంత్రము, నోరాక్షస రాజా! నీకొసంగితిని, ప్రతిదినము పారాయణము చేయుము. నాయంశమునఁ బుట్టిన వారెల్లరకు లంకదృశ్యమగును. ౬౯-౭౦

---

కావున నీవిధముగా బ్రహ్మయందారోపింపఁబడిన దశరథాత్మజాది పదత్రయముచే నాపాదింపబడిన వాని కధిష్ఠానమునుఁబొందుటకు ధ్యానాలంబనభూతమగు భగవంతునిసమిష్టిరూపమును వ్యష్టిరూపమును రెండుశ్లోకములచే బ్రదర్శించి వ్యష్ట్యుపాసనను నాల్గవ దాని చేతను సమిష్ట్యుపాసనను. పంచమార్ధముచేతను ప్రదర్శించిశేషముచేనర్థ నివృత్తిద్వారా ఆనందా వాప్తియు జీవన్ముక్తియు నిరూపింపబడినవి. కావుననిచ్చోటనే సకలశాస్త్రార్థము కలదు.

"ఫలశ్రుతి" పద్మపురాణమున నుత్తరకాండమున 74వ యధ్యాయమున మహాదేవుడు "ఎవ్వడీరామబలోపేతమగు శ్రీరామరక్షామంత్రమును జదువునో యతడు చిరకాలము జీవించి దివ్య సంపదల నందఁగలడు. ఎవ్వడు శ్రీరామరక్షనుఁ జేయుచున్నాడో వానిని వైష్ణవి కాపాడుచున్నది. శ్రీరామయని రామభద్రయని, రామచంద్రయని, యెవ్వాడు చదువుచున్నాడో యతడు పాపములనుండినిముక్తుడై శాశ్వతమగుముక్తి నిబడయగలడు, శివుడు, నారాయణుడు, బ్రహ్మ, వసిష్ఠుడు, నారదుడు, వాల్మీకి, విశ్వామిత్రుడు, రాఘవుడు, విభీషణుడు, అటుపిమ్మట భాగవతులందరు, క్రమముగా శ్రీరామ రక్షనెరిగిరి. నిదురించునపుడు గాని, యింటియందుగాని, మార్గమధ్యమునఁ బ్రయాణముచేయు నపుడుగాని యెవ్వారలీరామరక్షను పఠింతురో వార లభయము నందగలరు. అవియున్నది.

అదృశ్యా చేతకేపాపి హి యావదాచంద్రతారకం ।
రాజ్యం కురు మహాప్రాజ్ఞ ధర్మజ్ఞ స్త్వం మతో మమ ॥ 71

1 తతో విభీషణం ప్రాహ వరేణ రఘునందనః ।
మదీయమస్తం త్వాం కశ్చి న్న రిపు ర్ధర్షయిష్యతి ॥ 72

ఇత్యుక్త్వా తం దదౌ రామో విభీషణకరే ప్రభుః ।
తతో రామో విమానేన పశ్య న్దేశా న్మనోరమాన్ ।
పూజితో దాశరథ్యై శ్చ నృపై స్స్వనగరంయయౌ ॥ 73½

ప్రాసాదశిఖరారూఢాః పౌరనార్య స్సహస్రశః॥
సీతారామం నిరీక్ష్యాథ వవర్షుః పుష్పవృష్టిభిః॥ 74½

గేహే కపిలవారాహమూర్తిం రామో న్యదేశయత్ ॥ 75

సీతాపి సువ్రతా న్పుణ్యా న్యమాంశ్చ నియమాదికాన్ ।
సఙ్కల్పయిత్వా తాన్సర్వా న్చకార చ యథావిధి ॥ 76

ఉద్యాపనా న్యనేకాని సర్వేషాం సా కరోన్ముదా ॥ 76½

ఇతి శ్రీ రామాయణసారోద్ధారే ఉత్తరకాండే
చతుర్వింశశ్సర్గః

---

1) అనం దరా ॥ రాజ్యకాండే ॥ ఓ స ॥



ఓబుద్ధిమంతుఁడా! యితరులకు దృశ్యముకానేరదు. నీవాచంద్రతారకముగా రా జ్య ము నేలుము. నీవు ధర్మముఁ దెలిసిన వాడవని నామతము. ౭౧

అంతరఘునందనుఁడు మరియొక వరమును విభీషణునికిచ్చెను. నా బాణము నీచేతియందుండగా నిన్ను నీశత్రువెవ్వడు దర్శింపఁజాలడు ౭౨

అనియిట్లు చెప్పి శ్రీరాముడు విభీషణునిచేతియందు తన బాణమునుంచి విమానమునెక్కి మనోహరములగు దేశములను జూచుచు దాశరథ్యులచేఁ బూజింపబడి యయోధ్యా నగరమునకుఁ బోయెను. ౭౩½

ప్రాసాదశిఖరమునెక్కి పౌరస్త్రీలు సీతారాములపై పుష్పవర్షము గురిపించిరి. ౭౪½

తనయింట శ్రీరాముడు కపిలవారాహమూర్తి నుంచెను. ౭౫

సీతయు పుణ్యఫల ప్రదములగు వ్రతములను యమనియమములను సంకల్పించి యదావిధిగా నన్నిటిని పూర్తిచేసెను. ౭౬

మరియు నామెయన్నిటికి నుద్యాపనములు జేసెను. ౭౬½

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
నిరువది నాల్గవ సర్గము సమాప్తము.

## పఞ్చవింశస్సర్గః

1 అధాన్యాం సంప్రవక్ష్యామి కథాంసీతాయశస్కరీం ।
ఆంజనేయప్రభావేన మహతా చ సమన్వితాం ॥ 1

2 సహస్రకంఠో దైత్యేంద్రః కస్యపస్య సుతో బలీ ।
దిత్యామేవ సముత్పన్న స్త్రిషు లోకేషు విశ్రుతః ॥ 2

బ్రహ్మాణం తపసో గ్రేణ తోషయామాస యో భువి ॥
తద్దత్తవరజాతేన గర్వితో రావణో హ్యభూత్ ॥ 3

* సతు దైత్యశ్చిత్రవతీం పుష్కరద్వీపవర్తినీం ।
సశుద్ధోదధితోయాం చ సప్తప్రాకార శోభితాం ॥

---

* వ్యా ॥ సత్వితి॥ పుష్కరద్వీపవివరణం యాజ్ఞవల్క్యరామాయణే । జంబూప్లక్షకుశక్రౌంచ శాకశాల్మలి పుష్కరాః ॥ మహాద్వీపాః పునశ్చాత్ర జంబూదీపేపిసప్త వై॥ అంతర్ద్వీపాశ్చ తత్రస్థ పుష్కరే భూ ద్బృహ ద్బలః । ఇతి ॥ అత స్సప్త మహాద్వీపాన్తర్గత జంబూద్వీపస్థ పుష్కరద్వీపస్త్వి

1) శివరా ॥ 2 పద్మపు= శ్రీరామ విజయే అధ్యా అద్భుత రామాయణే చ- పరాశరసం 2 పుటలే శివరామాయణేచ-

## ఇరువది యెదవ సర్గము

మరియు సీతాదేవికి యశ గలిగించునదియు. ఆంజనేయుని ప్రభావముతో గూడినదియు నగు మరియొక కథను జెప్పుచున్నాను వినుము. ౧

కశ్యపునకు దితియందు బుట్టినవాడును. వేయికంఠములు గలవాఁడును. ముల్లోకములయందు బ్రసిద్ధిచెందినవాడునగు రాక్షసరాజు వుండెను. ౨

ఆసహస్రకంఠ రావణుడు తీవ్రంబగు తపంబొనరించి యా తపంబుచే బ్రహ్మను బ్రసన్నుంగావించి యాదేవుని వరదానముచే మిక్కిలి గర్వితుండై యుండెను. ౩

* ఆరాక్షసుఁడు పుష్కరద్వీపముననున్నదియు, సప్త ప్రాకార శోభితమును. శుద్ధోదకములచే జుట్టబడియున్న చిత్రవతియను పట్టణమున వివసించుచున్నాడు. ౪

---

* సతు ఇత్యాతి శ్లోకవ్యాఖ్యానము॥ పుష్కరద్వీప వివరణము యాజ్ఞవల్క్య రామాయణము నందుగలదు. " జంబూ, ప్లక్ష, కుశ, క్రౌంచ, శాక శాల్మలి పుష్కరద్వీపములను నేడు మహా ద్వీపములు. మరియు నిందు జంబూద్వీపముననంతర్ద్వీపములేడుగలవు. అందుపుష్కరమును ద్వీపమున బృహద్బలుడను పేరుకల సహస్రకంఠ రావణుడు వివసించు చుండెను. " అనియున్నది. కావున సప్త మహాద్వీపాంతర్గత

శృంగాకాట్టాళిసంయుక్తాం చైత్రప్రాసాదసజ్కులాం ।
ద్వాత్రింశద్ద్వారసంయుక్తాం నానారత్నోపశోభితాం ।
హస్త్యశ్వధనపూర్ణాం రథోగణనివేశితాం ।
దుర్గమాం దేవతానీకై ర్దుర్గత్రయవిశోభితాం ।
తస్యామాస్తేస చైత్యేంద్రో నామ్నా చైవ బృహద్బలః 6½

తపసా తో మయిత్వాతు రుద్రం భూతమహేశ్వరం ।
ప్రాప్తవాం స్త వరాన్భూరి సహస్రాణి శిరాంసి వై । 7½

---

దానీం పసిఫిక్ మహాసముద్రస్యో చ్యమాన ప్రాశస్త్యముద్రే యవద్వీపసప్తకనామక 1) జావా, 2) సుమత్రా, 3) బోర్నియో, 4) సెలబిస్, 5) సిరాం, 6) న్యూగినీ, 7) యెలూశస్ నామక ద్వీపమశ్యస్థసప్త సముద్రాంశేభ్య అనన్తరం శుద్ధోదధిసమీపే దక్షిణఅమెరికా నామ్నా అద్య వ్యవహ్రియత ఇతి జ్ఞాయతే। శుద్ధోదకసముద్రో నామ దక్షిణ అమెరికాఖ్య పుష్కర ద్వీపాన్తర్గత అమెజాన్నామక నదీ సముద్రసఙ్గమప్రదేశే మధురోదకయుతస్సముద్ర ఇతిజ్ఞాయతే। తద్దేశేఽద్యాపి ఏకపదవిస్తీర్ణ విక్టోరియాపుష్పవన్ ఇతిలోక ప్రసిద్ధ పద్మాన్యనేకానిసన్తి అపూర్వపుష్కరపుష్పయుతత్వా త్పుష్కరద్వీపత్వం ।



మరియునావత్తనము సుందరములగు అట్టములతోడను, చైత్య ప్రాసాదములతోడను, సంకులమైయుప్పదిరెండు ద్వారములతోనొప్పుచు నానారత్నములచే ప్రకాశించుచున్నగుచు, గుర్రములు, రథములు మున్నగు వానిచేగూడి వీరభటులచే కాపాడ బడుచుండెను. మరియు నావత్తన మున మూడుదుర్గములు గలవు. అందుచే దేవతలకు ప్రవేశింపనలవికాక యుండును. అపట్టణమున బృహద్బలుఁడను సహస్రకంయుడు నివసించు చుండెను. 6½

అతడు భూతనాథుడగురుద్రుని గూర్చి తపంబొనరించి యనేక వరములను బడసి వేయిశిరంబులనుగూడబడసెను. 7½

---

మగు జంబూద్వీపమున నున్న పుష్కర ద్వీప మిపుడు పసిఫిక్ మహాసముద్రమని చెప్పబడుచున్న యీ సముద్రమున యవద్వీప సప్తకమను. 1] జావా, 2) సుమిత్రా 3) బోర్నియో, 4) సెలిబిసు, 5) సిరాం. 6) న్యూగినీ 7) యెలూకసు, అను పేర్లుగల ద్వీపముల మధ్యనందున్న సప్తసముద్రాంశముల కావల శుద్ధోదధిసమీపమున "దక్షిణఅమెరికా" అని యిప్పుడు వ్యవహరింప బడుచున్నది. అని తెలియుచున్నది. శుద్ధోదక సముద్రమనగా దక్షిణ అమెరికాయను పేరుగల పుష్కర ద్వీపములోఁ జేరిన అమెజాను అను నదీసముద్ర సంగమ ప్రదేశమున తియ్యని నీటితో గూడిన సముద్రము కలదని తెలియుచున్నది. ఆ దేశమునందిప్పుడు నొకయడుగు వెడల్పుగల విక్టోరియాపుష్పవర్గ (Victoria Flowers) మనిలోకప్రసిద్ధిచెందిన పద్మములు కలవు, అపూర్వములగు పుష్కరపుష్పముల (కామరల) తో గూడిన దగుటచే నాద్వీపము పుష్కర దీపమని పిలువబడుచున్నది.

రావయామాస త్రైలోక్యం రావణోఽభూద్బృహద్బలః ।
స్వాభావికబలేనాసౌ పుష్కరద్వీపమాశ్రితః । 8½

శతకంఠంమృతంజ్ఞాత్వా దైత్యదానవరాక్షసాః ।
మృతావశిష్టా స్తే సర్వే పుష్కరద్వీపమాశ్రితాః । 9½

సహస్రకంధరం నత్వా ప్రోచు శ్శతశిరోమృతిం । 10

సహస్రకంధరా నర్థో వచ్యో భవ్య స్త్వయా కృతః ।
యస్మా ద్రామాశ్వమేధే త్వం ధనం ప్రేషితవానసి ।
తత్కారణా ద్రాఘవోఽపి సప్తద్వీపేశ్వరోఽ భవత్ । 11½

ఇత్థం దైత్యప్రేరితః పుష్కరేశో
యోధ్యాం యాతే త్యబ్రవీ త్స్వస్వమాత్యాన్
సప్తద్వీపాధ్యాఙ్కమద్య త్యజే ర్వా
నో వేత్యేవం రామ మూచు ర్గతా స్తే 12½

రామ స్తద్వచనం శృత్వా సభామధ్యే మహాయశాః ।
విస్మయావిష్టచిత్తస్స న్దదర్శ సచివా న్హరిః । 13½

సవిస్మయో దాశరథి స్తదానీం
సహస్రకంఠస్య పురీం విజేతుం ।
ఇయేష భూపాలమహాసురాన్వితః
స్సమంత్రివర్గ స్స బల స్సహానుజః । 14½



ఆ రక్షోనాథుఁడు ముల్లోకముల నేడ్పించుటచే రావణుఁడని పేరు బడసెను. అతడు స్వాభావికమగు బలముచేతనే పుష్కరద్వీపము నాశ్రయించెను. ౮॥

శతకంఠుడు మరణించిన పిమ్మట మృతావశిష్టులు కొందరు దైత్య దానవ రాక్షసులు ఆవృత్తాంతమునువిని పుష్కర ద్వీపమునకుఁ బోయిరి. ౯॥

పోయి సహస్ర కంఠునకు నమస్కరించి శతకంఠునిమరణ వార్తను. జెప్పి వినిపించిరి. ౧౦

ఓ సహస్రకంఠరావణుడా! నీవిప్పుడు చాలా యనర్థముచేసితివి. శ్రీరాముని యశ్వమేధయాగమునకు ధనమునుఁ బంపితివి. అక్కడంబున శ్రీరామచంద్రుడు సప్తద్వీపేశ్వరుండాయెను. ౧౧॥

అని యివ్విధంబున నారాక్షసులచేఁ బురికొల్పఁబడినవాఁడై సహస్రకంధరుఁడు తనదూతల నయోధ్యానగరమునకుఁబొండవి యాజ్ఞాపించెను. అట్లా దూతలయోధ్యానగరమునకుఁబోయి శ్రీరామునితో సప్తద్వీపాంకమువదలెదవా? లేదా? యని యడిగిరి. ౧౨॥

శ్రీరాముడును సభామధ్యంబున నా విధముగా జెప్పుచున్న దూతలవచనము లాలించి విస్మయాయత్తచిత్తుండై తనమంత్రులనుఁ జూచెను. ౧౩॥

అంతనారామచంద్రుడు మిక్కిలి యచ్చెరువంది సామంతరాజులతోఁడను మంత్రులతోడను. సైన్యములతోడను సోదరులతోడను గూడినవాఁడై శతకంధరుని పట్టణమును ముట్టడించుటకు బయలుదేరి పోవలయునని కోరెను. ౧౪॥

ఆనయామాస తా న్సర్వా న్వానరాన్వా సరాక్షసాన్ ॥
స తు సామంతభూపాలా నగస్త్యాదిబుషీ న్తతః ।
సమాగతా న్మునీన్వా క్యా ।పాహాగస్త్యం రఘూద్వహః॥ 16

సహస్రకంధదైత్యేంద్ర వృత్తం సర్వజ్ఞ ఈశ్వర 16½

స్మిత్వానత్వా రామచంద్ర మగస్త్య ఇద మబ్రవీత్ । 17

ఇదానీం పుష్కరద్వీపే సహస్రవదనోమహాన్ ।
కశ్యపస్య సుతో ధీమా నాస్తే మాయావిశారదః ॥
స ఏతోగ్రం తపః కుర్వ న్బహూ న్వర్షగణాన్పురా ।
బ్రహ్మాదిభిః దేవగణై స్సన్యుగ్దత్త వరో మహాన్ ॥ 19

జిత్వా త్రిలోకే దైత్యేంద్ర శ్చాష్టదిక్పాలకా న్పురా ।
ముక్తికామ స్తపః కుర్వ న్లక్ష్మీశం విష్ణు మవ్యయం ।
సంప్రార్థ్య వత్సరాణాం సహస్రం చాకరోత్తపః 20½

అథ తార్క్ష్యసమారూఢో లక్ష్మీశో విష్ణు రవ్యయః ।
అవిరాసీ త్సుర స్తస్య శంఖచక్రగదాధరః । 21½

తద్దైత్యహృదయం జ్ఞాత్వా విష్ణుః ప్రాహ దయాన్వితః ॥ 22

భో దైత్య మానుషో భూత్వా దాస్యేహం తవ కాంక్షితం ।
కులే పంక్తిరథస్యాగ్రే మమ జన్మ భవిష్యతి ।



సాక్షాన్నారాయణమూర్తియగు శ్రీరామచంద్రుడు వానరులను రాక్షసులను విలిపించెను. మరియు తనసామంతరాజులను విలిపించెను. అగస్త్యుడు మొదలగు మహర్షులను వచ్చిరి. వారవి నమస్కరించి శ్రీరామునగస్త్యునితో నిట్లువలికెను. 13½-16½

ఓసర్వజ్ఞుడా సహస్రకంధరుని వృత్తమునుఁజెప్పుడు 16½

అని యడుగగనే యగస్త్యమహర్షి చిఱునవ్వునవ్వి శ్రీరామునితో నిట్లువలికెను. 17

ఇప్పుడు పుష్కరద్వీపమున గశ్యపుని కుమారుఁడు భయంకర స్వరూపుఁడగు సహస్రకంధరుఁడు మాయావిశారదుడు గలఁడు అతఁడు బహువత్సరములు తీవ్రమగు తపంబొనరించి బ్రహ్మాదిదేవగణంబుల వలన వరముల బడసియున్నవాఁడు. 18-19

అతఁడు ముల్లోకములను జయించి యష్టదిక్పాలకులను జయించి ముక్తినిబడయగోరినవాడయి యవ్యయుండగు విష్ణుమూర్తినిఁగూర్చి యనేకసంవత్సరములు తపంబుసేయ దొడంగెను. 20-20½

అంత గరుడారూఢుండయి లక్ష్మీనాథుండును అవ్యయుండునగు విష్ణువు. శంఖచక్రగదా ధారియై యతనికెదుర ప్రత్యక్షమాయెను. 21½

అతని హృదయమునందలి యభిప్రాయము నెరింగి దయాసమేతుండగు నారాయణుండిట్లనియె, 22

"ఓరాక్షసుఁడా మనుష్యుఁడనై నీ యిష్టార్థముల నెరవేర్చెదను. ధరణీపుత్రుఁడైనను నవతరించఁగలను, నాకంటె భిన్నులాఁ

మదభిన్నా చ యా మాయా సీతాసుగ్రహరూపతః
త్వత్పురం తు సమాగత్య ఘాతయిష్యామి సీతయా । 24

శేషత్వం తే ప్రదాస్యామి శయనం మే భవిష్యసి । 24½

త్వం పూర్వం మహిషోభూత్వా మాం విస్మృత్య హతో సి భో
ఇతీరిత స్త్వయా రామ దైత్యేంద్రః పూర్వమేవహి । 25½

సీతాసాధ్వీ సహాయస్త్వం రక్షోవానరమానవైః ।
గచ్ఛధ్వం భ్రాతృభి స్సార్ధం పుష్కరద్వీప ముత్తమం । 26½

కౌబేరం పుష్పకం శీఘ్రం భవాన్స్మరతు రాఘవ ।
ఇత్యుక్త్వా రామ మామంత్ర్యగతాస్సర్వే మునీశ్వరాః। 27½

సుగ్రీవప్రముఖా న్వీరా న్శౌర్యౌదార్యగుణాన్వితాన్ ।
ఆరోప్య పుష్పకవిమాన మభిప్రయాంతం
రామం ససైన్య మరిపత్తనజేతుకామం ।
దేశాన్తరా న్కతిచి దాక్రమతి క్షణేన
గారుత్మమానసమరుజ్జవనాతివేగం । 29

జంబూద్వీపాన్త పర్యన్తం గత్వా పుష్పకవాహనం ।
తత్రాసా త్కుంఠితం సద్యః జ్ఞాత్వా రామహృది స్థితం । 30



కానిదియునగు సీతతోఁడ నీపట్టణమునకు వచ్చి యాయమచే విన్ను జంపింపగలను. ౨౩-౨౪

పిమ్మట నీకు శేషత్వము నిచ్చెదను. నీవు నాకు శయనము కాగలవు. ౨౪॥

పూర్వము నీవు మహిషాసురుడవై నన్ను మఱచి పోయి చంపబడితివి" అని యోరామా! పూర్వమారాక్షసునితోఁ జెప్పియుంటివి గదా" ౨౬

కావున నోరామచంద్రా నీవు సీతా సహాయుడవై రాక్షసుల తోడను, మానవులతోడను, వానరులతోడను, సోదరులతోడనుఁ గూడి యుత్తమమగు పుష్కరద్వీపమునకుఁబొమ్ము. ౨౬॥

కుబేరుని పుష్పకవిమానమును స్మరించుము." అని చెప్పి శ్రీరాముని యనుమతిఁబడసి మునీశ్వరులందరు. తమతమనెలవులకుఁ బోయిరి. ౨౭॥

శౌర్యౌదార్యా దిగుణములతో విరాజిల్లుచున్న సుగ్రీవుఁడుమున్నగు వారి నెక్కించుకొని శత్రుపట్టణములను జయింపఁగోరినవాఁడును సైన్యసమేతుఁడగు శ్రీరామునెక్కించుకొని యాపుష్పకవిమానము వాయువేగమనో వేగ గరుడవేగంబులతోఁ గొన్నిపట్టణములనుదాటెను. ౨౮-౨౯

అట్లాపుష్పక విమానము, జంబూద్వీపోపాంతమునరకుఁబోయి శ్రీరాముని హృదయమునందలి యభిప్రాయము నెరింగి వెంటనే నిలచి పోయెను. ౩౦

తదా తత్ర సమాగత్య నారదః ప్రాహరాఘవం। 30½

దిక్పాలవైభవం సర్వం జితం దైత్యేన రాఘవ।
అతః కాంచేరకం యానం తత్పురం నైవ గచ్ఛతి।
ప్రార్థయ స్వాంజనేయం త్వం సాధయిష్యతి సోఽధునా।
నారదే నైవముక్తస్తం సస్మార రఘునందనః 31½

1 తమువాచ మహాతేజా హనూమా న్మారుతాత్మజః
ప్రసార్య లాంగూలమహం శిష్టామి వరుణాలయే
సప్తసాగరపర్యంతం వర్ధయిత్వా తు సేతుఽత్ 34

లాంగూల మధిరుహ్య త్వం జహి తం పురుషోత్తమ
ఇత్యుక్త్వా దీర్ఘలాంగూలం ప్రసార్య పవనాత్మజః
మార్గం సప్తసముద్రాంతం కృత్వా వై పర్యవస్థితః 35½

తదాంజనేయస్తు విజృంభయిత్వా
ప్రతీక మూగాత్మక విశ్వరూపం
బ్రహ్మాదిదేవాశ్చ తదద్భుతోమ
కూపస్య మధ్యే ఋషయశ్చ దృష్టాః 36½

సహస్రశీర్షాశ్చ సహస్రబాహు
రాక్రమ్య సర్వా విదిశో దిశశ్చ
తతైక మంఘ్రిం వరపుష్కరేఽన్యం
విధీప్య యానం తరసా నినాయ 37½

1) పరాశరసంహితాయాం ౧౭ పటలే।



అప్పుడచ్చోటికి నారదుఁడు వచ్చి శ్రీరామునితోనిట్లుచెప్పెను. ౩౦౪

"ఓరామా! దిక్పాలుర వైభవమునంతయు నీరాక్షసుడపహరించెను. ఇక్కడుండిన పుష్పకవిమానమారాక్షసుని పట్టణమువఁ ద్రవేఁపదు. ఆంజనేయునిఁ ప్రార్థింపుము. అతడు సాధించగలఁడు" అని నారదుఁడు వచింప రఘునందనుఁడాంజనేయుని స్మరించెను. ౩౧-౩౨౪

వెంటనే యచటికి వచ్చి యాంజనేయుఁడు శ్రీరామునితో నిట్లుపలికెను. "ఓదేవా! నాలోకను ప్రసరింపఁజేసి సముద్రము పైభాగమున నించియుండెదను. నావాలమును సేతువువలె నేడుసముద్రముల వరకు బెంచి యుంచెదను. ౩౩-౩౪

ఓ పురుషోత్తమఁడా! నీవు లాంగూలము నధిరోహించి యాదుష్టరాక్షసుని జంపివేయుము. అని చెప్పి పవననందనుఁడు తన దీర్ఘలాంగూలమునుఁ ప్రసరింపఁజేసి సప్తసముద్రపర్యంతము మార్గము సేర్పఁబచియుండెను. ౩౫-౩౬౪

అప్పుడాంజనేయుడు విజృంభించి విశ్వరూపమును బొందెను. బ్రహ్మాది దేవతలందరును ఋషులును హనుమంతుని శరీరమునందలి రోమకూపమధ్యములయందు గన్పట్టిరి. ౩౭౪

వేయితలలుగల వాఁడైసమస్త దిక్కులను విదిక్కులనాక్రమించి యొకపాదమునచ్చటనుమరియొకపాదమును దుష్కరద్వీపమువందుంచి పుష్పకవిమానమును శీఘ్రముగా నచ్చటికి దీసుకొని పోయెను. ౩౮౪

లాంగూలలోమజాతేషు నక్షత్రాణితథా గ్రహాః
దృశ్యంతే దర్భపుంజేషు యథైవ హిమబిందవః 38½

ఋషయో దేవగంధర్వా స్సమాగత్యాత్ర వాయుజం
వరం వృణు త్వం భో వాయుపుత్రేత్యుక్తే తు సోబ్రవీత్ 39½

మమావతారా బహవో మద్రూపాణి బహూని చ
యథా మాం భజతే భక్త స్తథై వావిర్భవా మ్యహం 40½

ఐహికే సమనుప్రాప్తే మాగ స్మరే ద్రామ సేవకం
యో రామం సంస్మరే న్నిత్యం భక్త్యా మమ పరాయణః
తస్యావా మిష్టసంసిద్ధ్యై దీక్షితోస్మి మునీశ్వరాః 42

వాంఛితార్థం ప్రదాస్యామి భక్తానాం రాఘవస్య తు ।
సర్వదా జాగరూకోస్మి రామకార్యధురంధరః ॥ 43

ఐహికేషు చ కార్యేషు మహాపత్సు చ సర్వదా ।
నైవ యుజ్యో రామమంత్రః కేవలం మోక్షసాధకః । 44

ఇత్యుక్తా స్తేన మునయ స్తథే వేతి గతా స్తదా । 44½



. లాంగూలము యందలి రోమములయందు నక్షత్రములు, గ్రహములు, దర్భపుంజములయందు మంచునీటి బిందువులవలె గన్పట్టుచుండినవి. 38½

ఋషులు, దేవతలు, గంధర్వులు, హనుమంతుని యొద్దకువచ్చి యోవాయునందనా! వరమునుఁ గోరుము. అవియడుగగా నాంజనేయుడిట్లు చెప్పెను. 39½

నా యవతారము లనేకములుగలవు. నారూపములనేకములుగలవు నాభక్తుడు వస్నేరూపమున భజించు చున్నాడో యా రూపమునసే వానికి ప్రత్యక్షమయ్యెదను. 40½

ఐహిక సుఖములనుఁ గోరినవాడు, శ్రీరామసేవకుఁడవగువన్ను స్మరింపవలయును. నాయందు భక్తికలవాడై యెవ్వడు శ్రీరామచంద్రుని నిత్యము స్మరించుచుండునో యాతని యిష్టార్థమును నెరవేర్చుటకై, యోఋషీశ్వరులారా! దీక్షం బూనియున్నాడను. 42

శ్రీరామ కార్యధురంధరుడనగు నేనే శ్రీరామభక్తుని వాంఛితార్థమును నెరవేర్చ గలను. ఈకార్యమునం దెల్లపుడు జాగరూకుఁడనై యున్నఁ వాడను. 43

ఐహికార్యములయందును మహావదలయందును శ్రీరామ మంత్రము నుపయోగింపరాదు. అయ్యది కేవలమోక్షమును సాధించునది. 44

అని యాంజనేయుడనగా మునులందరు నట్లేయని యథాయథ ముగాఁబోయిరి. 44½

తతో దాశరథి శ్శ్రీమాంశ్చతురంగబలై స్సహ ।
గత్వా వానరసైన్యేన యుద్ధాయ సముపస్థితః ।
తత్పూర్వసమలాఙ్కారై చతురంగబలై స్సహ ।
ప్రాతృభి స్సాకమారుహ్య చకార కదనం మహత్ । 46½

శృంగాణ్యాసుహ్య కపయః ప్రాకారా నవతీర్య చ ।
సింహనాదం తత శ్చక్రు స్సుగ్రీవప్రముఖా స్తదా । 47½

రాక్షసీ సా చమూ ర్ఘోరా వానరాన్ నృక్షమానుషాన్ ।
చఖాద కాంశ్చి దపరాన్బిభయామాస దర్పితాన్ । 58½

సాచ శాఖామృగీ సేనా రాఘవస్య చ మానుషీ ।
రావణస్యానుగా స్వీరా నాజఘ్నూ ద్రిసాయకైః । 49½

తతో రామో మహాబాహు ర్భరతో లక్ష్మణ స్తథా ।
శత్రుఘ్నో హనుమా స్వీర స్సుగ్రీవో జాంబవాం స్తథా ।
అన్యేచ నలనీలాద్యా విభీషణపురోగమాః ।
యుయుధుం స్తే మహావీరా మహాఘోరే రణాజిరే । 51½

కేచి ద్రథగతా స్వీరా స్త్యక్తవాజిస్థితానపి
నిర్జఘ్ను స్సహసాప్లత్య యాతుధానా స్సువర్చసమాః 52½

రథేన రథినం చాపి రాక్షసం రాక్షసేన చ
హయేన చ హయం కేచి త్పిపిషు ర్ధరణీతలే 53½



అంత శ్రీమంతుడగు శ్రీరామచంద్రుడు చతురంగబలసమేతుండై వానరసైన్యములలోడఁగూడి యుద్ధసన్నద్ధుఁడయి వచ్చి సోదరులతోడఁ వాతోకనెక్కి- శీఘ్రమగుయుద్ధము చేసెను. ౪౬

వానరులలో గొందరు పర్వతశిఖరములనెక్కియుఁ గొందరు ప్రాకారముల నెక్కి- యుద్ధముచేసిరి. సుగ్రీవుఁడు మున్నగు వానర వీరులు సింహనాదము లొనర్చిరి. ౪౭½

అంతరాక్షససైన్యము. వెలుగుబంట్లను. మానవులనుఁదినివేసెను. గర్వించియున్న మరికొందరిని బోధింప జేసెను. ౪౮½

శ్రీరామచంద్రుని వానర సైన్యమును. మానుష సైన్యమును పర్వతములతోడను బాణములతోడను రావణుని సైన్యములను గొట్టిరి. ౪౯½

అటుపిమ్మట మహాబాహువగు శ్రీరామచంద్రుఁడును భరతుఁడును, లక్ష్మణుడును. శత్రుఘ్నుడును. వీరుడగు హనుమంతుడును. జాంబవంతుఁడు. నలనీలాదులు. విభీషణ ప్రభృతులు. మహాభయంకరంబగు యుద్ధరంగమున యుద్ధము చేసిరి. ౫౧½

కొందరు వానరులు రథములయందెక్కియున్న రాక్షస వీరులను కొందరు గుఱ్ఱములనెక్కియున్న రాక్షసులను వారిపైదుమికి వట్టి కొని చంపి వేసిరి. ౫౨½

రథమునే రథికుని. ఒకరాక్షసునినే మరియొక రాక్షసుని గుఱ్ఱమునే గుఱ్ఱమునుఁ జావకొట్టి నేఁగూలఁవేసిరి. ౫౩½

వానరా న్వానరైరేవ జఘ్నుర్ఘోరా హి రాక్షసాః 54

ఇతి శ్రీ రామాయణసారోద్ధారే ఉత్తరకాండే
పఞ్చవింశస్సర్గః

## షడ్వింశస్సర్గః

తతో రథం మారుతతుల్యవేగ
మారుహ్య శక్తిం నిశితాం ప్రగృహ్య
స రావణో రామబలప్రహృష్టం
వివేశ మీనో హి యథార వౌఘం ॥ 1

సహస్రకంఠ స్తా న్దృష్ట్వా హసై స్తా న్సమతాడయత్ ।
ద్విసహస్రకరస్పర్శా త్తస్య తే నిధనం గతాః ॥ 2

కేచిత్సముద్రేనిర్మగ్నాః కేచిదాకాశసంస్థితాః ।
పలాయమానా స్తే కేచి ద్భగ్నా స్త్వేవం చకాశిరే ॥ 3

సహస్రకంఠానుచరా నిర్యయు స్తత్పురా త్తతః । 3½



రాక్షసులును వానరునిచే మరియొక వానరునిఁజావగొట్టిరి. ౫౪

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమునఁ
నిరువది ఐదవ సర్గము సమాప్తము

## ఇరువదియారవ సర్గము

పిమ్మట సహస్ర కంఠరావణుఁడు విజయముతో సంతసించి యున్న శ్రీరామ చంద్రుని నైన్యంబునుఁజూచియోర్వలేనివాడై వాయు సమాన వేగముకలవాడయి వాయుసమాన వేగముగల రథము నధిరోహించి విశితమగు శక్తినిఁ బట్టుకొని " జలపూరముచే నిండియుండిన మడువును మీనంబు జొచ్చు కరణిఁ బ్రవేశించెను. ౧

సహస్రవదనుఁడు రామసేనను జూచి తనచేతులతో వారివిజావ గొట్టెను. కొందరాతని రెండు వేల హస్తసంస్పర్శమువలన మరణము నొందిరి. ౨

ఆ వానరులలోఁ కొందరు సముద్రమున బడిమునిగిఁ పోయిరి. మరికొందరాకాశమున నిలిచిరి. కొందరు పరువులిడుచు తొట్రువడి శోభిల్లుచుండిరి. ౩

అటు పిమ్మట సహస్రాస్యుని యనుచరులు నగరమును వదలి యుద్ధమునకై పరువెత్తుకొని వచ్చిరి. ౩½

రాక్షసా న్హేళయిత్వాతు రామదాసో విభీషణః ॥
ధను రాదాయ వేగేన సజ్యం కృత్వా మహాబలః ।
సహ్రసకంఠ మేనాసీ న్నాతయామాస వీర్యవాన్ ॥ 6

సహ్రసకంఠం శస్త్రైస్తై ర్ప్రాహర త్స విభీషణః ।
సహ్రసకంఠ స్తా న్ఛిత్వా శక్తి తో మరమర్దనైః ॥
విభీషణం సమాలింగ్య హస్తై ర్బభ్వా స వీర్యవాన్ ।
భూమా తం పాతయిత్వాథ పాదాభ్యాం సమఘట్టయత్ ॥ 7

తస్య పాదప్రహారైశ్చ మూర్ఛితో ఽభూ ద్విభీషణః । 7½

అథ రామో మహాతేజా విస్మయాకులమానసః ॥
స సజ్యం ధనురాదాయ సంతస్థౌ యుద్ధకర్మణి । 8½

సహ్రసకంఠ శ్శ్రీరామం జగా దేదం సహేలనం । 9

నావేహి త్వం రణే శూరం సహ్రస్రగ్రీవ మంతకం ।
ప్రాకృతా నిహతా స్సర్వే రాక్షసా రావణాదయః ॥
నేయం లంకాపురీ రామ నాహం చ దశకంధరః ।
మన్యసే మాం తథా రామ ప్రఖ్యాతబలపౌరుషం ॥ 11

తచ్ఛ్రుత్వా ప్రాహరా మో ఽపి ప్రమత్తంతం మహాసురం। 11½



రాముని దాసుడగు విభీషణుడు రాక్షసులను జెర్చుకొని వేగముగా ధనుస్సును దీసుకొని అందర్లెక్కడును గూర్చి సహస్రకంఠుని వేన పతుంగు బదవేసెను. 4½

సహస్ర కంఠుని శస్త్రాస్త్రములచే గొట్టెను. సహస్ర కంఠుడు శక్తి తోమర ముద్గరములచేత విభీషణ ప్రయుక్త శస్త్రాస్త్రములు భేదించి. విభీషణుని గౌగలించుకొని తనరెండుచేతులతో నాతని బట్టుకొని నేలయందు బడవైచిపాదములతో నాతని గొట్టెను. 6

విభీషణుండును శతకంఠుని పాదప్రహారములచే మూర్ఛితుండాయెను. 7½

పిమ్మట శ్రీరామచంద్రుడు విస్మయావిష్ట చిత్తుండై తవధనస్సును. సజ్యముగా జేసి యుద్ధముచేయుటకు సన్నద్ధుడుగా నుండెను. 8½

అంత సహస్రకంధరుడు శ్రీరామునిచూచి పరిహాసముగా నిట్లు పలికెను. 9

ఓరామా శూరాగ్రేసరుడగు సహస్రకంధరుండు నీపాలిటి యమునని నీవెరుంగవు కాబోలు. రావణుడు మున్నగు తుచ్ఛ రాక్షసులను అంపగల్గితివి ఓరామా ? ఇయ్యది లంకావత్తనముకాదు. ఈ నేను రావణాసురుడను కానుమా ప్రఖ్యాతబల పౌరుషములు గలవానినిగా నన్నెరుంగుము. 10–11

అమాటలను విని శ్రీరాముడు ప్రమత్తుడయి యున్న నా మహాసురునితో నిట్లు చెప్పెను. 11½

త్వం వృథా కత్థసే దైత్య దర్శయస్వ పరాక్రమం ॥ 13

ఇత్యుక్త స్సచ దైత్యేంద్రో వవర్ష శరసంతతిం ।
రామోఽపి విశిఖై స్తీక్ష్ణై రాచ్ఛిన ద్విశిఖావళిం ॥ 13

తథా రాఘవదైత్యేంద్రౌ భ్రామయంతౌ పరస్పరం ।
కంఠీరవ నిభౌ ద్వౌ తావన్యోన్యజయకాంక్షిణౌ ॥
యుధ్యమానౌ రణే శూరౌ పర్వతేంద్రావివ స్థితౌ ।
అశోభేతాం రణే ద్వౌతు ప్రఖ్యాతబలశాలినౌ ॥ 15

తస్మిన్యుద్ధే మహాఘోరే లక్ష్మణాద్యాః పలాయితాః । 15½

సహస్రకంధరః కృద్ధ స్సాయకై ర్వివిధై శ్శరైః ॥
వివ్యాధ రాఘవం సర్వ మర్మేష్వపి చ నిర్ఘృణః ॥ 16½

రామోఽపి బద్ధ్వా భృకుటిం క్రోధసంరక్తలోచనః
క్రోధం చకార సుభృశం నిర్దహన్నివ రాక్షసం ॥ 17½

తస్య కృద్ధస్య వదనం దృష్ట్వా రామస్య ధీమతః
సర్వభూతానివిత్రేనుః ప్రాకంపత మహీ తదా ॥ 18½

లఙ్కాయాం రావణవధే యం ప్రాయుంక్త శరం విభుః
వేదప్రోక్తేన విధినా కుండలీకృత్య కార్ముకం
స రావణాయ తం వేగా చ్చిక్షేప శర ముత్తమం ॥ 20



ఓరాక్షసుడా! వ్యర్థముగానేల ఆత్మశ్లాఘనమొనర్చుకొనుచున్నావు. పరాక్రమమున్నఁ జూపుము. ౧౨

అని శ్రీరామునిచేఁ జెప్పబడినవాడయి యారాక్షసుఁడు శ్రీరాముని మీద శరవర్షమును గురిపించెను. అంత శ్రీరాముడు. శర సంతతిచే నాతని శరీరము ఖండించెను. ౧౩

ఈవిధముగా నారాముడును శతకంధరుడును భ్రమణము సేయుచు యుద్ధముచేయు చుండిరి. పరస్పర జయమును గోరువారలిరువురు. సింహములవలెనుండిరి. వారలు యుద్ధముచేయుచుండ పర్వతరాజముల వలె నొప్పారుచుండిరి. ౧౪-౧౫

ఆయుద్ధమున లక్ష్మణుడు మున్నుగాగల వానరులు పలాయన పరాయణులైరి. ౧౫॥

సహస్రకంధరుఁడు మిక్కిలికోపము చెందినవాడయి ఇసుమంత యేనియు దయలేక శ్రీరాముని సర్వమర్మములయందును బలువిధముల శరంబులచే గొట్టెను. ౧౬॥

అంత శ్రీరాముడును బొమలుముడిచి కోపముచే గన్నులెర్రచేసి యా రాక్షసుని దహించువానిఁబోలె మిక్కిలి కోపములోనుండెను. ౧౭॥

ఆవిధముగా మహాక్రోధతామ్రాయత లోచనుండగు శ్రీరామ చంద్రుని ముఖమును గనుంగొని సమస్తభూతములు భయపడినవి. భూమియుఁ జలించెను. ౧౮॥

లంకానగరమున దశవదన నిధనాకాంక్షియై శ్రీరామచంద్రుడే బాణమునుఁ బ్రయోగించెనో యాబాణమునే కుండలీకృత కోదండమున సంధించి శతకంధరుని వధమునకై ప్రయోగించెను. ౨౦

తం వజ్రమివ దుర్ధర్షం వజ్రపాణివిసర్జితం
కృతాంతకమివావార్యం రావణో వీక్ష్య తత్పురః
హుంకృత్య కిల జగ్రాహ బాణం వామేన పాణినా । 21½

తత స్తం జానునాఽకృష్య బభంజ రాక్షసాధిపః
సహస్రకంధరః కృద్ధః ప్రగృహ్యాన్యం సుసాయకం
వివ్యాధ రాఘవం వక్ష స్సర్వప్రాణేన రాక్షసః 23

వక్షో నిర్భిద్య స శరో రామస్య సుమహాత్మనః
భిత్వా మహీంచ సహసా పాతాళతల మావిశత్ । 24

తతో రామో మహాబాహు రపత త్పుష్పకోపరి ।
మూర్ఛితం రాఘవం దృష్ట్వా సీతా చింతాకులాభవత్ । 25

ఏతస్మిన్నంతరే గర్గ స్సమాగత్య మహామునిః ।
ద్వాదశార్ణమనుం తస్యై దదౌ సీతా జజాప సా । 26

తస్మా త్ప్రసన్నో హనుమా న్సోభవ ద్విశ్వరూపధృక్ । 26½

తత స్సీతా భగవతీ కాళరాత్రిస్వరూపిణీ ।
చతుర్భుజా దీర్ఘతుండా శిరోలఙ్కరణోజ్వలా ।
సాట్టహాసం ననాదోచ్చైర్ముండమాలాకరాళినీ । 28



వజ్రహస్తుడగు నింద్రునిచే ప్రయోగింపబడిన వజ్రాయుధమువలె దిరస్కరింపరానిదియు యమువివలె ననివార్యమగు నారామ బాణము నారాక్షసుఁడు హుంకారముచేసి తన యెడమ చేతఁ బట్టుకొనెను. ౨౧॥

అటుపిమ్మట నారాక్షసుఁడు ఆబాణమునుఁ దన జానువుచే విరచి వేసెను. మిక్కిలి కోపము జెందినవాడయి మరియొక బాణమునుఁ దీసుకొని తన బలముకొలఁది శ్రీరాముని వక్షస్థలమున బాణముమ నాటెను. ౨౩

అంత నా బాణము శ్రీరామునివక్షస్థలమును ఛేదించి యటనుండి బయలువెడలి భూమిని భేదించుకొని పాతాళ లోకమునకుఁ బోయెను. ౨౪

పిమ్మట శ్రీరాముడు పుష్పకవిమానమునబడి మూర్ఛ నొందెను. అట్లుమూర్ఛ నొందియున్న శ్రీరామునిఁజూచి సీతాదేవి చింతా వ్యాకులు రాలాయెను. ౨౫

ఇంతలోగర్గుడను మహర్షి యచ్చోటికివచ్చి ద్వాదశాక్షర మహామంత్రమును సీతాదేవి కుపదేశించెను. ఆమెయునామంత్రమును బాగుగా జపించెను. ౨౬

అందుచేహనుమానుఁడు ప్రసన్నుఁడయివిశ్వరూపమును ధరించి యామె కట్టెదుటఁ బ్రత్యక్షమాయెను. ౨౬॥

పిమ్మట సీతాదేవి కాళరాత్రిస్వరూపముగలదియై నాల్గుచేతులును, దీర్ఘవదనమును. శిరోఽలంకారమునుగలదియై పుర్రెలమాలికలను ధరించుటచే చాల భయంకరాకారము గలదియై మిక్కిలి బిగ్గరగా నట్టహాసమొనర్చెను. ౨౮

తతో హనూమాన్ స్వస్కంధే చారోప్య జనకాత్మజాం ।
భయ మాహరయామాస రాక్షసానాం దురాత్మనాం ॥ 29

స్వరూపం ప్రజహౌ దేవీ మహావికటరూపిణీ ॥
లలజ్జిహ్వా జటాజూటై ర్మండితా చండరోమికా ॥
ప్రళయాంభోదకాలాభఘంటాపాశ విధారిణీ ।
భయఙ్కరీ బభూవాథ యుయుధే శరవర్షి ॥ 31

తద్యుద్ధ మభవ ద్ఘోరం సీతాయారక్షసాం మహత్ ॥
శిరాంసి రావణస్యాశు నిమేషాంతరమాత్రతః ॥
ఖడ్గేన తస్య చిచ్ఛేద సహస్రాణిహ లీలయా ।
సహస్రకంఠ శీర్షేషు ఏకమేవావశేషితం ॥ 33

అన్యేషాం యోధవీరాణాం శిరాంసి సశరేణహి ।
భిన్నాని పాతయామాస భూమౌ తేషాం దురాత్మనాం ॥ 34

ఖడ్గేన చాచ్ఛిన త్కాంశ్చి త్కృరా న్పాదాంశ్చ చిచ్ఛిదే
ఖండం ఖండం చకారాన్యా న్తిలశః కాంశ్చిదేవహి ॥ 35

ప్రళయం కుర్వతీ స్సీతా రాక్షసానాం భయఙ్కరీ ।
నిజఘా నాట్టహాసేన దృష్ట్యా చాన్యానపాతయత్ ॥ 36

తద్దైత్యసేనా మఖిలాం నాశం కృత్వా విదేహజా ।
రావణస్య శరాంత్సర్వా న్చూర్ణయామాస జానకీ ॥ 37



అటుతర్వాత హనుమంతుడు జనక రాజనందినియగు సీతను తన స్కంధదేశమున నెక్కించుకొని దుర్మార్గులగు రాక్షసులకు భయమును కలిగించెను. ౨౯

సీతాదేవియు స్వస్వరూపమును వదలి నాలుకను గదలించుచు శిరంబున జటాజూటములచే విరాజిల్లుచు, భయంకర రోమములు గలదియై, ప్రళయకాలమునందలి మేఘములపంటి కాంతిగలదియై ఘంటాపాశములను ధరించి వికటరూపము గలదియై బాణములను వర్షించుచు యుద్ధము చేసెను. ౩౧

సీతాదేవికిని రాక్షసులకుజరిగిన ఆయుద్ధముచాలా భయంకరముగ నుండెను. ఒక్కనిమిషమాత్రముననే సీత రావణుని వేయి శిరంబులును మిక్కిలి సులభముగా నరికి వేసెను. ఆసహస్ర కంఠుని వేయి శిరంబులలో నొకటి మాత్రమే మిగిలియుండెను. ౩౩

మిగిలిన దుర్మార్గులగు యోధవీరుల శిరంబులను సీతాదేవి తన బాణముచేత గ్రిందఁబడవేసెను. ౩౪

కొందరిని ఖడ్గముచే ముక్కలు ముక్కలుగా ఖండించెను. కొందరిని నువ్వుగింజంత తునకలు చేసెను. కొందరి పాదములనునరికి వేసెను. ౩౫

సీతాదేవి ప్రళయముచేయుచు రాక్షసులకు భయమునుగలిగించుచు కొందరినిజూచి అట్ట హాసముచేసి కొట్టిక్రిందపడవైచెను. ౩౬

ఆవిధముగా నావిదేహ రాజతనయయగు సీత రాక్షస సైనికుల నందరిని చంపివేసెను, సహస్రాస్యుని బాణములను చూర్ణముగాజేసెను ౩౭

తతస్సీతా మహాఘోరం శర మగ్నిశిఖోపమం ।
సంధాయ ధనుషి శ్రేష్ఠ మిద మాహా మహాస్వనా । 38

ఏకపత్నివ్రతో రామః యద్యహం పతిదేవతా ।
పతత్వనేన బాణేన రాక్షసేంద్రశిరో మహత్ ।
ఇత్యుక్త్వా జానకీ బాణా త్సాతయామాస తచ్ఛిరః ॥
పపాత పుష్పవృష్టిశ్చ నేదు ర్దుందుభయో దివి । 40

తేపా మాంత్రేణ శిరసాం మాలాభిః కృతభూషణా ।
రావణస్య శిరాస్యుగ్రా ణ్యాదాయ రణమూర్ధని ।
కందుక్రీడనం కర్తుం మన శ్చక్రే మనస్వినీ । 41½

ఏతస్మిన్నంతరే తస్యా రోమకూపేభ్య ఉద్గతాః ।
మాతరో వికృతాకారా సాట్టహాసా స్సనూనయయుః । 42½

సా కందుకలీలార్థం సీతాయా తా స్సహాస్రశః ।
రణాజ్ఞణే మహాఘోరే గృహ్ణతీ శివాన్వితే । 43½

ననర్త జానకీ దేవీ ఘోరా కాళీ మహాబలా ।
తదా చకంపే ధరణీ వా రివానిలచాలితా । 44½

యదా న సేహే జానక్యా భారం సోఢుం వసుంధరా ।
గన్తుమైచ్ఛత పాతాళం సీతాపాదాగ్రపీడితా । 45½



అంత నా సీతాదేవి యగ్నిజ్వాలను బోలిన మహాభయంకరమగు బాణము నొకదానిని ధనస్సునందు సంధించి మహాస్వనంబున నిట్లు వలికెను. 38½

శ్రీరాముడేకపత్నీ వ్రతస్థుడగునేని, నేను పతివరాయణురాలైతినేని రాక్షసేంద్రుని మహాశిరంబీ బాణముచే క్రిందబడుగాక. అని చెప్పి సీతాదేవి బాణముచే నాతని శిరము క్రిందబడవైచెను. ఆకసమునందుండి పుష్పవర్షము కురిసెను. దేవదుందుభులు మ్రోగినవి. 40

ఆరాక్షసుని ప్రేవులచేతను, శిరస్సుల మాలికలచేత నలంకరించుకొని యుద్ధభూమియందు భయంకరము లగు రాక్షసుని శిరస్సులను దీసుకొని మనస్వినియగుసీత కందుకక్రీడనము సేయుటకు మనంబున నిశ్చయించుకొనెను. 41½

ఇంతలో నాయమ రోమకూపములనుండి భయంకరాకారములుగల మాతృకలు అట్టహాసము చేయుచు బయలు వెడలి వచ్చిరి. 42½

సీతతో బంతియాడుటకై వారు వేలకొలదిగా మహాభయంకరంబులును. గ్రద్దలు, వక్షులు. నక్కలతోగూడిన నాయుద్ధభూమి యందు వచ్చిరి. 43½

సీతాదేవి మహాభయంకరాకారము గలదియు. మహాబలశాలినియగు కాళియునగు సీత నాట్యముచేయదొడగెను. సముద్రమువగాలికి గదలు పడవవలె నా సమయమున భూమియంతయు జలించెను. 44½

భూదేవియు సీతాదేవి భారమును సహింపజాలక పోయెను. సీతాదేవి పాదాగ్రముచే వీడింప బడినదై పాతాళలోకమునకు బోవ సమకట్టెను. 45½

ప్రళయం మేనిరే లోకాః కిమేతదితి విహ్వలాః । 46

ధరాపాతాళగమనం వితర్క్య సురసత్తమైః ॥
సంప్రార్థితో మహాదేవ స్స్వయ మాయా ద్రణాజిరం । 47

జానక్యాఃపాదవిన్యాసే శవరూపధరో హరః ।
ఆత్మానం స్తంభయామాస ధరణీధృతిహేతవే । 48

సర్వభారం సహేద్దేవ సీతాపాదతలే స్థితః ।
శవరూపీ విరూపాక్ష స్సుస్థితాభూ ద్ధరా తదా । 49

ధరణితనయయా యద్భీనృత్యం ధరణ్యాం ।
కృతమిహ మనసా తచ్చింతయంతో ద్విజేంద్రాః ।
జయతి జయతి సీతేత్యాహు రింద్రాదిదేవా ।
స్సపది భువనభంగం మన్యమానా విషేదుః । 50

ఇతి శ్రీరామాయణసారోద్ధారే ఉత్తరకాండే
షడ్వింశస్సర్గః

## సప్తవింశస్సర్గః

సంరంభవేగం సీతాయా వీక్ష్య బ్రహ్మపురోగమాః ।
సలోకపాలా స్త్రిదశా ఋషిభిః పితృభిః సహ ।
ప్రసాదయితు ముద్యుక్తా స్సీతాం తే తుష్టువు స్సురాః । 1½



లోకంబులన్నియు విదియేమని విహ్వలాంతరంగులై ప్రళయకాల
మువచ్చినదని తలంచిరి. 46

భూదేవిపాతాళమునకుఁబోవనున్నదని యూహించి దేవతలందరు
శివుయొద్దకుంబోయి ప్రార్థించిరి. అట్లుప్రార్థింపఁబడి మహాదేవుడును
యుద్ధభూమికి వచ్చి చేరెను. 47

అంత నాహరుండు భూమివిల్చుటకై సీతాదేవిపాద విన్యాసమున
శవరూపమును ధరించి యాత్మస్తంభనముఁ జేసుకొని యుండెను. 48

శవరూపమున నాత్రిలోచనుండు సీతాపాదతలంబున వించి సర్వ
భారమును సహించియుండెను. అప్పుడు భూమి విల్చియుండెను. 49

భూమియందు సీతాదేవిచేసిన భయంకర నృత్యమునుఁ జింతించి
బ్రాహ్మణులందరు సీతవిజయము నొందుచున్నది. సర్వోత్కృష్టురాలగు
చున్నదని, ఇంద్రాదిదేవతలును, భువనభంగము మాహించుచు వలికిరి.
50

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
నిరువది ఆరవ సర్గము సమాప్తము.

## ఇరువదియేడవ సర్గము

బ్రహ్మ మొదలగు సమస్తలోకపాలురును దేవతలును ఋషులు
పితృదేవతలును సీతాదేవియుక్క సంరంభవేగమునుఁ జూచి యామెనుఁ
బ్రసన్నురాలినిగా జేయుటకు సీతను స్తుతియించిరి. 1½

ఉత్తస్థౌ చ మహాబాహూరామః కమలలోచనః । 2

రేరే రావణ దుష్ట స్త్వమద్య మద్బాణభేదితః ।
ద్రక్ష్యస్యాశు యమస్యాస్యం భృకుటీభీషణాకృతిః ।
బృవన్నేవం ధను ర్గృహ్య హ్యపశ్య త్త్రిదశా న్పురః ।
నాపశ్య జ్జానకీం తత్ర ప్రాణే భ్యోపి గరీయసీం ।
నృత్యంతీం చాపరాం కాళీ మపశ్య చ్చ రణాఙ్గణే । 4½

దృష్ట్వా తథావిధాం రామో విస్మయం పరమం గతః
భీత్యా కృతాంజలిపుటైః ప్రోవాచ పరమేశ్వరీం । 5½

కా త్వం దేవి విశాలాక్షి శశాంకావయవాంకితే ।
న జానేత్వాం విశాలాక్షి యథార్థం బ్రూహి పృచ్ఛతే । 6½

వ్యాజహార రఘువ్యాఘ్రం యోగినా మభయప్రదా । 7

అహం వై సర్వభావానా మాత్మా సర్వాంతరాశినా ।
శాశ్వతీ సర్వవిజ్ఞానా సర్వమూర్తిప్రవర్తికా । 8

1 అహమేవాస పూర్వం తు నాన్యత్కించి న్నరాధిప ।
తదాత్మరూపం చిత్సంవి త్పరబ్రహ్మైకనామకం ।

1) దేవిభాగవతే 7 స్కంధే 32 అధ్యాయే ।



కమలములు బోలిన నేత్రములు గలవాఁడును దీర్ఘ బాహువును నగు శ్రీరాముఁడు లేచెను. ౨

ఓరీదుష్టరావణుడా ? నేడు నీవు నాబాణములచే నాశముఁ చెంద గలవు. బొమముడివైచి భయంకరముగానున్న యముని ముఖమునుఁ జూడగలవు. అని చెప్పుచు ధనస్సు పట్టుకొని తనముందున్న దేవతలను జూచెను. తన ప్రాణప్రియురాలగు సీతనుమాత్రము గన్గొనలేదు. యుద్ధ రంగమున నాట్యముచేయుచున్న నపరకాళినిఁ జూచెను. ౪॥

ఆవిధముగా నాట్యముచేయుచున్న కాళినిఁ జూచి శ్రీరాముఁడు మిక్కిలి యచ్చెరువంది భయముచే చేతులు జోడించుకొని పరమేశ్వరిని గూర్చియిట్లుపలికెను. ౫॥

విశాలములయిన కన్నులుగల నోదేవీ ? చంద్రకళయే చిహ్నముగా గలదానా ! నీవెవ్వతెవు! నీవ్వతెవో నాకుఁ దెలియదు. ఈయడుగుచున్న నాకుఁ జెప్పుము. ౬॥

యోగులకు సయితము భయము విచ్చునట్టి యాదేవి రఘుశ్రేష్ఠుడయిన శ్రీరామ నిఁగూర్చి యిట్లుపలికెను. ౭

సర్వభావంబులకు నాత్మస్వరూపిణియు. అన్నిటియందు నుండు నట్టిదానను. శాశ్వతయైశ్వర్య విజ్ఞానముఁగల దానను. సర్వశరీరములను ప్రవర్తింపఁ జేయుచుందును. ౮

ఓరాజా ? పూర్వము నేనొక్కర్తుకనే యుంటిని. ఇతర పదార్థమేదియు లేక యుండెను. అప్పుడు చిత్స్వరూపమును పరబ్రహ్మయనఁ బరగునట్టియు, నూహింపదగనిదియు అనిర్దేశ్యంబును, అనామయంబు

అప్రతర్క్య మనిర్దేశ్య మనౌపమ్య మనామయం ।
తస్య కాచి త్వతస్సిద్ధా శక్తి ర్మాయేతి విశ్రుతా । 10

నసతీ నాసతీ నాపి నోభయాత్మా విరోధతః ।
ఏతద్వ్యలక్షణా కాచి ద్వస్తుభూతాస్తి సర్వదా । 11

పావక స్యోష్ణతే వేయ ముష్ణాంశోరివ దీధితిః ।
చంద్రస్య చంద్రికే వేయం మమేయం సహజా ధృవా । 12

1 మన్మాయాశక్తిసంక్లుప్తం జగత్సర్వం చరాచరం ।
సాపి మత్తః పృథఙ్మాయా నాస్త్యేవ పరమార్థతః । 13

వ్యవహారదృశా సేయం విద్యా మాయేతి విశ్రుతా ।
తత్వదృష్ట్యా తు నాస్త్యేవ తత్వమేవాస్తి కేవలం । 14

వదన్తి చాత్మా కర్తేతి విమూఢా న సుబుద్ధయః ।
అజ్ఞానభేదత స్తద్వ న్మాయాయా భేదత స్తథా । 15

జీవేశ్వరవిభాగశ్చ కల్పితో మాయయైవతు ।
ఘటాకాశో మఠాకాశవిభాగః కల్పితో యథా । 16

---

1) తత్రైవ దేవీభాగవతే 33 అధ్యాయే ।



వగు స్వరూపంబుండెను. ఆస్వరూపమునకు సహజ సిద్ధంబగు మాయ యను శక్తి కలదు. ౧౦

అయ్యదిసతియుగాదు. అసతియుగాదు. ఉభయంబును గాక యుండెను. తద్విలక్షణమగు వస్తువుగా నుండెను. ౧౧

అగ్నికి వేడిమివలెను. సూర్యునికి కిరణమువలెను. చంద్రునకు వెన్నెలవలెను. నాశక్తి సహజమై యావర బ్రహ్మ రూపంబు నాశ్ర యించు కొని యుండును. ౧౨

నామాయాశక్తి సంకలితమై స్థావర జంగమాత్మక మగుప్రపంచ మంతయు నుండును. ఆమాయాశక్తియు నాకంటె భిన్నగా కానేరదు. ఇయ్యది యదార్థము. ౧౩

వ్యవహారదృష్టికి విద్యయనియు. మాయయనియు ప్రసిద్ధికలదు. తత్వదృష్టితో విమర్శింపగా నయ్యదిలేదు. కేవలతత్వ మొక్కటియే. యదార్థముగా గలదు. ౧౪

విమూఢ హృదయలు ఆత్మయే కర్తయని యందురు. మంచిబుద్ధి గాలరట్లు చెప్పరు. అజ్ఞాన కల్పిత భేదంబుచేతను. మాయా భేదంబుచే నట్లు వచించు చున్నారు. ౧౫

ఆకాశము ఒక్కటియైననువిభువగుటచే నాయాయుపాధిభేదముచే ఘటాకాశమనియు మఠాకాశమనియు చెప్పబడినట్లు జీవేశ్వరుల కభేద మున్నను మాయాకల్పితోపాధి భేదముచే జీవేశ్వర భేదమునుఁ జెప్పు చున్నారు. ౧౬

ఈశ్వరోహంచ సూత్రాత్మా విరాడాత్మా హమస్మిచ
బ్రహ్మాహం విష్ణురూపే చ బ్రాహ్మీ గౌరీ చ వైష్ణవీ ॥ 16

స్త్రీపుంవపుంసకాకారో వ్యాహమేవ న సంశయః । 17½

యచ్చ కించి త్క్వచి ద్వస్తు దృశ్యతే శ్రూయతేపి వా ।
అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్యాహం సర్వదా స్థితా । 18½

సృష్ట్యర్థ మాత్మనో రూపం మయైవ స్వేచ్ఛయా పురా
కృతం ద్విధా రఘుశ్రేష్ఠ స్త్రీపుమానితి భేదతః । 19½

రూపశక్త్యాత్మకం తత్వం ప్రధానం తత్ర చ స్మృతం ।
దివ్యం దదామి తే చక్షుః పశ్య మే పరమేశ్వరం । 20½

తధేతి రామో దివ్యేన నేత్రేణ శతచండికాం ।
దృష్ట్వాచ తాదృశం రూపం దివ్యం మాహేశ్వరం పరం॥
నామ్నా మష్టుత్తరేణ తుష్టావ పరమేశ్వరీం । 22

సీతా మా పరమా శక్తి రనంతా విష్ణులామలా ॥
ఇత్యారభ్య మహాభాగ స్సర్వరూపీ రఘూత్తమః ।
సదాశివా వియన్మూర్తి ర్దేవమూర్తి రమూర్తికా ।
ఇత్యంతేన తు తాం సీతాం స్తుత్వా సౌ రఘునందనః ॥ 24

భూయః ప్రణమ్య ప్రోవాచ సీతాం వేదంకృతాంజలిః । 24½



సూత్రాత్మకుండగు హిరణ్యగర్భుడును నేనే. విరాట్స్వరూపంబునునేనే. బ్రహ్మవిష్ణు మహేశ్వరులు నేనే. పార్వతీలక్ష్మి. సరస్వతులు నేనే.౧౬

స్త్రీ. పుం. నపుంసక స్వరూపంబు గలిగియున్నాను. సందియము లేదు. ౧౭½

ఏ కొంచమువస్తువు వినఁబడుచు. కనబడుచున్నదో ఆవస్తువు లోపల వెలుపల నంతట వ్యాపించియున్నాను. ౧౮½

పూర్వము ప్రపంచమును సృష్టించుటకై స్త్రీ పురుషులను రెండు భేదములను గల్పించి యుంటిని. ఆరెండు భేదములు నాస్వరూపంబులే. ౧౯½

రూపశక్త్యాత్మకమగు తత్వము ప్రధానము. ఓ శ్రీరామచంద్రా ! నీకు దివ్యదృష్టిని నొసంగుచున్నాను. నాపరమేశ్వరీస్వరూపమునుగనుం గొనుము. ౨౦½

శ్రీరామచంద్రుడట్లనియె. దివ్యదృష్టినిఁబొంది శతచండికనుఁ జూచెను. అట్టి దివ్యమహేశ్వరీ రూపమును జూచి యెనిమిది సహస్ర నామములచేత స్తోత్రముచేసెను. ౨౧-౨౩

రఘూత్తముడును, దీర్ఘబాహుండును, సర్వరూపియునగు శ్రీరాముడు " సీతామా పరమాశక్తి రనన్తా విష్ణులా మలా " అనునది మొదలు సదాశివా వియన్మూర్తిర్దేవమూర్తి రమూర్తికా" అనువంతవరకు సీతాదేవిని స్తోత్రముచేసి. ౨౩-౨౪

పదిమారు నమస్కరించి దోసిలియొగ్గి సీతాదేవినిఁ గూర్చియిట్లు చెప్పెను. ౨౪½

త్వం హి సా పరమా శక్తిరవంతా పరమేష్ఠినీ ।
త్వయా సృష్టం జగత్సర్వం ప్రధానాద్యం త్వయి స్థితం । 25½

త్వయ్యేవ లీయతే దేవి త్వమేవచ పరాగతిః
త్వం శ్చ సర్వదేవానాం బ్రహ్మా బ్రహ్మవిదామపి ।
సాంఖ్యానాం కపిలో దేవో రుద్రాణామపి శంకరః । 27½

ఆదిత్యానా ముపేంద్రస్త్వం వసూనాం చైవ పావకః ।
వేదానాం సామవేదస్త్వం గాయత్రీ ఛందసామపి । 28

మాయా త్వం సర్వశక్తీనాం కాలః కలయతా మపి ।
ఓంకార స్సర్వమంత్రాణాం వర్ణానాంచ ద్విజోత్తమః । 29

పుంసాం త్వమేవ పురుష స్సర్వభూతహృది స్థితః ।
త్వం లక్ష్మీ శ్చాక్షుషాణాం విష్ణు ర్మాయావినా మసి। 30
సావిత్రీహ్యసి జప్యానాం యజుషాం శతరుద్రియం । 30½

యదేవ పశ్యన్తి జగత్ప్రమాణం
వేదాన్తవిజ్ఞాన వినిశ్చితార్థాః ।
ఆనందమాత్రం పరమాభిధానం
తదేవ రూపం ప్రణతో స్మి నిత్యం । 31½

---

1) అద్భుతరా । 28 స ।



నీవాయనంతయు, పరమేష్ఠినియగు పరాశక్తివి. జగత్తంతయు నీచేతనే సృజియింపఁ బడియున్నది. ప్రధానాదిక మంతయు నీయుండే గందు. 25½

ఓదేవీ ! నీయందేవిలయము నందుచున్నది. నీవే వాతు శరణ్యమవు. దేవతలలో నీవే యింద్రుఁడవు బ్రహ్మవేత్తలలో నీవేబ్రహ్మవు. సాంఖ్యులలో కపిలదేవుండవు. రుద్రులలో శంకరుండవు. 27½

ఆదిత్యులలో నుపేంద్రుఁడవు. వసువులలోపావకుండవు. వేదము లలో సామవేదమవు, చందస్సులలో గాయత్రీ చందస్సునీవే. 28

సమస్త రహస్యములలో నోంకార స్వరూపుండవు. కలయి తంలో కాలుఁడవునీవే. సర్వశక్తులలో మాయాశక్తివి నీవే. వర్ణములలో ద్విజోత్తముడవు నీవే. 29

పురుషులలో నెల్లవారల హృదయములయందుండు, పురుషుఁ డవునీవే. సుందరరూపముఁ గలవారలలో లక్ష్మివి నీవే. మాయావులలో విష్ణువునీవే. 30

జపింపదగిన మంత్రములలో సావిత్రివినీవే. యజుస్సులలో శత రుద్రియము నీవే. 30½

వేదాంత విజ్ఞానముచే నిశ్చితార్థముగల పెద్దలు జగత్కారణ ముగా నెవ్వానినిఁ జెప్పుచుందురో, యట్టి పరమానంద రూపమును వప స్కరించు చున్నాడను. 31½

సహస్రమూర్ధాన మనంతశక్తిం
సహస్రబాహుం పురుషం పురాణం।
శయాన మంతస్సలిలే తవైవ
నారాయణాఖ్యం ప్రణతో స్మి రూపం॥ 32½

అవ్యాహతైశ్వర్య మయుగ్మనేత్రం
బ్రహ్మాత్మకానందరసప్రమేకం।
యుగాన్త శేషం దివి నృత్యమానం
నతో స్మి రూపం తవ రుద్ర సంజ్ఞం॥ 33½

అథ సా తస్య వచనం నిశమ్య జగతీపతేః।
సస్మితం ప్రాహ భర్తారం శృణు స్వైకం వచోమమ॥ 34½

గృహీతం యన్మయా రూపం రావణస్య వధాయ హి।
తేన రూపేణ రాజేన్ద్ర వసామి మానసోత్తరే॥ 35½

గృహాణ చ వరం రామ మత్తో యదభికాంక్షితం। 36

తచ్ఛ్రుత్వా రాఘవో వీరః ప్రతిశృత్య గిరా స్థితిం।
జానకీపూర్వరూపం హి దర్శయస్వే త్యయాచత॥ 37

వీతస్మి న్నంతరే చాభూ దాకాశే దుందుభిస్వనః।
పపాత పుష్పవృష్టిశ్చ సీతారామస్తవం స్మృతం॥ 38

సంప్రార్థితా చ సా దేవీ తేన రామేణ మైథిలీ।
సంహృత్య దర్శయామాస స్వరూపం పరమం పునః॥ 39



పేయి తలయను, అనంతమంగు బాహువుయను. అనంతశక్తులు గలిగి క్షీరసముద్రమధ్యమున శయనించుచున్న నారాయణుడను పేరు గల పురాణపురుషుని నిన్ను నమస్కరించు చున్నాడను. 32½

అపరిమితైశ్వర్యముగలవాడును మూడునేత్రములుగలవాడును. బ్రహ్మాత్మకానందరసము నెరింగిన వాడును ప్రళయకాలమున ప్రపంచ మంతయు వశించినను తానుమాత్రము మిగిలియున్న వాడును. ఆకస మున తాండవముచేయు వాడును, రుద్రసంజ్ఞకలదానివి నమస్కరించు చున్నాడను. 33½

పిమ్మట నామె తనభర్తయగు శ్రీరామునిగూర్చి చిరునవ్వుతో నీమాట నొకదానివి వినుమని యిట్లు చెప్పెను. 34½

ఓదేవా! ఓరాజేంద్రుడా! సహస్రకంఠరావణుని సంహరించుట కయి యీ రూపమును ధరించితిని. ఈరూపముతో మానసోత్తరమున నివసించుచున్నదానను. 35½

ఓరామా! నీయభీప్సితమగు వరము నాసంగెదను. వరింపుము. 36

ఆమాటలాలించి శ్రీరామచంద్రుడువల్లెయని యంగీకరించి సీతా దేవియొక్క పూర్వరూపము జూపింపుమని యాచించెను. 37

ఇంతలో నాకసమున దేవదుందుభులు మ్రోగినవి, పుష్పవర్షము కురిసెను, సీతారామస్తవము వినబడెను. 38

శ్రీరామునిచే నాదేవిప్రార్థింపబడినదియై యారూపమునుసంహ రించుకొని సీతా స్వరూపమును జూపెను, 39

ఈషత్స్మితం సుబింబోష్ఠం సూపురాంబరసంయుతం ।
ప్రసన్నవదనం దివ్య మనంత మహిమాస్పదం ॥
స్తుత్వా నత్వా యయు ర్దేవాస్స్వదేవం మునిభిస్సహ । 40½

రామేణ ప్రార్థిత స్సోపి మారుతి శ్శాంతి మాప్తవాన్ ॥ 41

సీతాం చండీం హనూమన్తం శ్రీరామో వాక్య మబ్రవీత్
యువయో ర్విశ్వరూపంచ మమ దర్శయితుం క్షమం ॥
ఇతి ప్రశంస మానౌ తౌ మోదం పరమ మాపతుః ॥ 42

హనుమా న్జీవయామాస హతాన్ శ్రీరామసైనికాన్ ।
భ్రాతరో భరతాద్యాశ్చ యోధముఖ్యాశ్చ మేళిరే ।
వానరా న్రాక్షసా న్సర్వా నానాయ్య సతు రాఘవః ॥ 43½

సర్వం తత్కథయామాస సీతావైభవ మాదితః । 44

రామస్తు పుష్పకారూఢ స్సీతా మానీయ బాహునా ।
అయోధ్యాగమనే వీర శ్చకార మతి ముత్తమాం । 45

తత స్సహస్రకంఠస్య దారా స్సర్వే సుదుఃఖితాః ।
విభీషణ స్తత్ర గత్వా రామాజ్ఞాం శిరసా ధృతః



చిరునవ్వుతోఁ గూడినదియు. మంచి దొండపండువంటి పెదవి గలదియు. అందియలు వస్త్రములతోఁ గూడినదియు నిర్మలమైన ముఖ మండలము గలదియు దివ్యామనంతమహిమాస్పదమైనదియు నగు శ్రీ జానకీ స్వరూపమును దేవతలు స్తుతించి నమస్కరించి మునులతో గూడిన వారలై తమతమ నెలవులకు బోయిరి. ౪౦॥

అంత శ్రీరామునిచే బ్రార్థింపబడినవాడై హనుమంతుడును తన నిజస్వరూపమును దాల్చెను. ౪౧

శ్రీరామచంద్రు డాచండిస్వరూపియగు సీతను హనుమంతుని గూర్చి ఇట్లుచెప్పెను. మీదివ్యస్వరూపములు సర్వులకును దర్శనీయము లుగానున్నవి అనిప్రశంసింప వారుభయులును శ్రీరామునకు నమస్కరించిరి. ౪౨

ఆ యుద్ధమునందు మరణించిన శ్రీరామ పక్షము వారందరినీ హనుమంతుడు జీవింప జేసెను. భరతుడు మున్నగు సోదరులతో యోధముఖ్యులు కలుసుకొని శ్రీరామునకు నమస్కరించిరి. ౪౩॥

అంత శ్రీరామచంద్రుడు వానరులను రాక్షసులను రావించి శ్రీ సీతాదేవి వైభమును హనుమంతుని పరాక్రమమును తన వారందరకును చక్కగా చెప్పెను, ౪౪

పిమ్మట శ్రీరామ చంద్రుడు పుష్పకవిమానమును సర్వులతో నారోహించి తనవామాంకమున సీతను కూర్చుండ బెట్టుకొని అయోధ్యా నగరము బోవ ప్రయత్నించెను. ౪౫

అదితెలిసి సహస్రకంఠుని భార్యలందరును దుఃఖించు చుండ శ్రీరామచంద్రుడు వారికడకు విభీషణునిపంప శ్రీరామాజ్ఞను శిరంబున

తా న్సాంత్వయ న్మహాబాహు స్తత్పుత్రం సుమహాబలం ।
పుష్కరాక్షం సమాదాయ రాఘవస్య పదద్వయే ।
పాతయిత్వా వచః ప్రాహ రామం రాజీవలోచనం ॥ 48

సహస్రగ్రీవపుత్రో యం పరిపాలయ రాఘవ । 48½

విభీషణవచ శ్శ్రుత్వా పుష్కరాక్షం రఘూద్వహః॥
ఉవాచ వత్స మా భైషీః పితృసంస్కరణాదికం ।
కృత్వా పుర్యాం చిత్రవత్యా మభిషిక్త స్సుఖం వస ॥ 50

ఏవం నిర్జిత్య సహస్రకంధరం
సుగ్రీవదైత్యామర సంఘయుక్తః
బ్రహ్మాదిభి ర్దేవగణైశ్చ సంయుతో
బభౌ తదా రామ ఉదారవిక్రమః 51

రామస్తు పుష్పకారూఢ స్సేనయా సీతయా యుతః
అయోధ్యా మగమద్వీరో ముదా కామకుత్స్థనందనః 52

పౌరజానపదా న్సర్వా నానాయ్య స్వపురం హరిః ।
సర్వం తత్కథయామాస రామః కమలలోచనః ॥ 53

తచ్ఛ్రుత్వా విస్మితా స్సర్వే సాధుసాధ్వితి వాదినః ।
సీ తాం తత్త్వేన విజ్ఞాయ రామం చ మధుసూదనం ॥
తా మేవ చింతయుంతస్తే స్వంస్వం స్థానం యయు ర్ముదా । 54½



వహించి వారలనందరి నూరార్చుచు నతనిపుత్రుఁడగు మహాబలశాలియగు పుష్కరాక్షుని దీసుకొని శ్రీరామచంద్రుని పాదద్వయ సన్నిధానమునకు దెచ్చిపడవైచి రాజీవలోచనుండగు శ్రీరామునిగూర్చి యిట్లు పలికెను. ౪౮

ఓరాఘవా! ఇతడు సహస్ర కంఠుని కుమారుడు. ఇతనిని గాపాడుము. ౪౮॥

శ్రీరాముడును విభీషణుని వచనములాలించి పుష్కరాక్షునితో నిట్లు చెప్పెను. వత్సా! భయపడకుము. పితృసంస్కారాదుల నొనర్చి చిత్రవతీ పురంబున నభిషిక్తుండవై సుఖముండుము. ౫౦

ఈ విధముగా నవరిని తబల సంపన్నుఁడగు శ్రీరామచంద్రుడు సహస్రకంధరుని జంపిసుగ్రీవుఁడు రాక్షసులుమున్నగు వారితోఁ గూడి బ్రహ్మాది దేవగణంబులతోఁ గూడిన వాఁడై విరాజిల్లుచుండెను॥ ౫౧

కకుత్స్థవంశమునందుఁ బుట్టిన శ్రీరామచంద్రుడు పుష్పక విమానమునెక్కి సేనలతోడను సీతతోడనుఁ గూడినవాడై యయోధ్యా నగరమునకు బోయెను ॥ ౫౨

కమలములబోలు కన్నులుగల శ్రీరామచంద్రుఁడు పౌరజానపదులనెల్లర రావించి యీవృత్తాంతమునంతయుఁ జెప్పి వినిపించెను ౫౩

అందరావృత్తాంతము నంతయు విని మంచిది మంచిదియని పొగడిరి. సీతను యథార్థముగా నెరింగి శ్రీరాముని మధుసూదనునిగా నెరింగి యామెనే ధ్యానించుచుఁ తమతమ స్థానములకుఁ బోయిరి. ౫౪॥

తదాది సప్తద్వీపాన్త మాధిపత్యం దదౌ విధిః ।
సప్తద్వీపేశ్వరో రామ స్సతు పృథ్వీశవందితః । 55½

ఏకాశక్తి శ్శివో ప్యేక శ్శక్తిమా నుచ్యతే శివః ।
అభేదం చానుపశ్యన్తి యోగిన స్తత్వదర్శినః । 56½

శక్తయో జానకీ దేవీ శక్తిమాన్సహి రాఘవః ।
విశేషః కథ్యతే చాయం పురాణే తత్వవాదిభిః । 57½

స గచ్ఛ న్హనుమా నాహ రామం రాజీవలోచనం ।
శతకంఠస్య హననే పౌండ్రమూలకమారణే ।
సహస్రకంధరే స్వీయం తేజః కిం న ప్రకాశితం । 59

అథాహ మారుతింరామో భక్తానాం హితకామ్యయా । 59½

మదీయతేజ స్సీతాయాం త్వద్దేహేచ ప్రతిష్ఠితం ।
అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చైవ ఫలప్రదః ।
సర్వ దేవతను ర్భూత్వా సర్వాత్మా సర్వసంస్తుతః ।
అహమేవ హి సంవార్తా స్రష్టాహం పరిపాలకః । 61½

బహునాత్ర కిముక్తేన మమ శక్త్యాత్మకం జగత్ ।
మద్భక్త పూజనాదేవ మమ పూజా భవిష్యతి । 62½



విధియు నదిమొదలు శ్రీరామచంద్రునకు సప్తద్వీపాధి పత్యము నిచ్చెను. శ్రీరాముడు సప్తద్వీపాధినతి యాయెను. సప్తద్వీపసామంత భూపాలురచే రాముఁడు నమస్కరింప బడుచుండెను. ౫౫॥

శక్తి యొకర్తుకయే. శివుఁడు శక్తిగలవాడు, యథార్థవేత్తలగు యోగులు శివ శక్తుల కభేదమును గనుగొను చున్నారు. ౫౬॥

సీతాదేవి, శక్తి. సమష్టిరూపము, రాఘవుఁడు శక్తిమంతుఁడు. తత్వవేత్తలు పురాణములలోని విశేషమును జెప్పుచున్నారు. ౫౭॥

ఆహనుమంతుఁడు పోవునపుడు రాజీవనేత్రుఁడగు శ్రీరామునిట్ల డిగెను. ఓదేవా? శతకంఠునిఁ జంపునపుడుగాని, పౌండ్రక మూలకాసుర సంహారములయందుగాని, సహస్రకంఠునిఁ జంపు నపుడుగాని స్వీయ మగు తేజస్సు నేల ప్రకాశింపరైతిరి. ౫౯

అటు పిమ్మట శ్రీరాముఁడు భక్తుల ననుగ్రహింప గోరి హమం తునిఁ గూర్చి యిట్లుపలికెను. ౫౯॥

ఓ హనుమంతుడా? నాతేజస్సునే సీతయందును నీయందు మంచి తిని, సమస్త యజ్ఞములయందివ్వఁబడుహవిస్సులను భుజించువాడను నేనే. యజ్ఞఫలముల నిచ్చుచుందును సర్వదేవతాశరీరుండనై సర్వాత్మకుడనై యెల్లవారలచే స్తుతియింపబడు చుందును. ఈప్రపంచము నంతయు సృష్టించువాడను. సంహరించువాడను నేనే. ౬౧॥

వేయేల? ఈప్రపంచమంతయు నాశక్త్యాత్మకముగనే యున్నది. నాభక్తునిఁబూజించినచో నన్నుఁబూజించి నట్లె యగును. ౬౨॥

ఏవం శ్రీరామవాక్యం తచ్ఛ్రుత్వా హర్షమవాప సః॥ 63

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
సప్తవింశస్సర్గః

## అథ అష్టావింశస్సర్గః

1 ఏకదా బంధుభిర్గేహే మాత్రాచ సహ సీతాయా
మునిభిర్గురుణా రామస్సంస్థితః ప్రాహ స్వాంకథాం। 1

2 యథా మయావతారేఽస్మి న్సుఖం భుక్తం హి సీతయా,
న తథాన్యేషు సర్వేషు హ్యవతారేషు వై కదా। 2

ఏవం భవే న్మమే సౌఖ్యం ద్వాపరే కృష్ణజన్మని.
నానేవ సదృశః కశ్చి దవతారో మహీతలే। 3

పూర్వంభూతో నమాగేపి న భవిష్యతి వై కదా 3½

సప్తద్వీపతి ర్యత్ర యత్ర సీతా శుభా ప్రియా
సాహ్యాదయం వేదరూపో వసిష్ఠో వ్యాస్తి మే గురుః 4½

---

1) శివరా।
2) ఆనందరా। రాజ్యకాండే ౨౦ స।



అని ఈవిధముగా చెప్పుచున్న శ్రీరామచంద్రుని వాక్యములను విని యాహనుమంతుడు మిక్కిలి యానందించెను. 63

శ్రీరామాయణ సారోద్ధారమునం దుత్తరకాండమున
ఇరువది యేడవ సర్గము సమాప్తము.

## ఇరువదియెనిమిదవ సర్గము

ఒకానొకప్పుడు శ్రీరాముడు తనయింటిలో బంధువులతోడను. తల్లులతోడను. సీతాదేవితోడను, మునులతోడను, గురువులతోడను, గూడిన వాడై తన కథ విన్నుచెప్పెను. 1

నేనియవతారమున సీతతోగూడ సుఖము ననుభవించినవిధముగా నే యవతారములలోను ఎప్పుడును అనుభవించియుండలేదు. 2

ద్వాపరయుగమున నేనుకృష్ణుడనుగా నవతరించినపుడు మఱి వీధముగ సుఖమనుభవించలేను. భూలోకమున నాయవతారములలో నీయవతారము వంటియవతారము మరియొండులేదు. 3

ఇట్టియవతారము పూర్వము కలిగియుండలేదు. ఇకమీదటఁ గబుగబోదు. 3½

ఏయవతారమున సప్తద్వీపాధిపతి నైనతినో. ఎచ్చట మంగళ కరుడగు సీత ప్రియురాలాయెనో. ఎచ్చట సాక్షాద్వేదస్వరూపుడగు

సూర్యవంశే యత్ర జన్మ పితా దశరథో మహాన్ ।
కౌసల్యా యత్ర జననీ యత్రాహం స్వవశా సదా.
సుమేధా సదృశీ యత్ర శ్యేనాస్నేహవివర్ధనీ ।
విదేహా శ్వశురో యత్ర విద్యాదాతా చ గాధిజః 6½

లక్ష్మణో యత్ర మే మంత్రీ సరయూ యత్ర మే నదీ ।
ఇనం వైకుంఠసదృశం గృహం యత్రాతిభాసురం
ఏకాదశసహస్రాణి వర్షాణ్యాయు శ్చిరం మమ ।
అత ఏవావతారోయం పూర్ణరూపా న్మయా ధృతః
భూతభావ్యవతారా యే తేంశా దేవ, మయా ధృతాః । 9

యత్కృతం తు వనేశోకం సీతాయా విరహో మయా ।
తత్తజ్జనోపదేశార్థం భూభారహరణాయ వై ।
జనోపదేశః కీదృక్స కృత స్తం ప్రవదామ్యహం । 10½

పితు ర్వాచో మానసీయం యద్యప్యత్రిశ్రమప్రదం ।
పుత్రై రిత్యుపదేశార్థం మయా వాక్యం పితుః కృతం । 11½

సపత్నీ మాతృవాక్యంతు పాలనీయం స్వమాతృవత్ ।
మాతాపితృ సుహృన్మిత్ర స్నేహాసక్తిం వికారయేత్.
ఉపదేష్టుం జనా నిత్థ మహ్నా పూర్వం వనం గతః । 13



వసిష్ఠుడుగురువుగా నుండెనో; ఏయవతారమునసూర్యవంశమునందుజన్మ లభించెనో. తండ్రి దశరథుడాయెనో; ఎవ్వట కౌసల్యతల్లిగా నుండెనో యేయవతారమున నేవెల్లపుడు స్వవశుండనో ఎవ్వట సుమేధ అత్తగారాయెనో యెవ్వట జనకుడుశ్వశురుండాయెనో గాధినందనుడగు విశ్వామిత్రుడు విద్యలనిచ్చువాడాయెనో; 4½

ఏయవతారమున లక్ష్మణుడు నాకాలోచన చెప్పువాడాయెనో సరయూనదీతీరవాసమెవ్వట లభించెనో ఏ యవతారమున వైకుంఠముతో సమానమగు గృహముకల్గెనో ఏయవతారమునఁబదునొకండు వేలసంవత్సరములు జీవితము లభించెనో నా యీ శ్రీరామావతారము పరిపూర్ణము. ఈ యవతారమునఁ బూర్ణరూపము ధరించితిని. కడచిన యవతారములలోను రాబోవు అవతారములలో నంశముగ నవతరించితిని. 8

దండకారణ్యమున సీతావియోగముచే నాచే జేయఁబడినది యంతయు నాయా జనులకుపదేశించుటకును భూభారము నడంచుటకు నైయున్నది. నాజేసిన జనోపదేశ మెట్టిదనిన ; చెప్పుచున్నాను వినుడు. 10½ 10¼

తండ్రిగారి యాజ్ఞను నిర్వర్తించుట పుత్రులకు శ్రమనొసంగునైనను పుత్రులు తండ్రి యాజ్ఞను నెరవేర్చవలయును. అని లోకమున కుపదేశించుటకై యట్లొనర్చితిని. 11½

సతి తల్లిగారి యాజ్ఞను సైతము తన తల్లిగారి యాజ్ఞనువలె భరతుఁడు పాలింపవలయును. తల్లి తండ్రి స్నేహితులు మున్నగువారి యంతర్యాసకి పంచరాదు. అని లోకమున కుపదేశించుటకే మున్నుండు నే నరణ్యమునకుఁ బోయితిని. 13 13½

కామాదీనాం రిపూణాం చ దుష్టానాం హి వధో భువి
జనైః కార్య స్సదా చేతి హ్యుపదేష్టుం సదా వనే ।
బహవో నిహతా స్తత్ర రాక్షసా మునిహింసకాః 14½

స్త్రీసఙ్గ స్సర్వదా త్యాజ్య స్త్వేకాకీ చ తపశ్చరేత్ ।
నాసక్తం నిజచిత్తం హి స్త్రీషు కార్యం నరై స్సదా
ఇత్థం మయోపదిశతా సీతాయాశ్చ తదా వనే ।
వియోగో దర్శితో లోకా న్మత్తో భిన్నా న జానకీ । 16½

ఆర్తస్య రక్షణం కార్యం కార్యో దుష్టస్య నిగ్రహః ।
మయోపదిశతా చేత్థం స్వీకృతౌ కపిరాక్షసౌ । 17½

కీర్తిః కార్యా జనేష్వత్ర మయోపదిశతా త్వితి
పాషాణా స్తారితా నీరే । మాకాశగతి ర్న మే. 18½

శుద్ధం యద్యపి స్వే చిత్తే విరుద్ధం చ జనేషు యత్ ।
త్యక్తవ్యం తత్ప్రియాం చాపి మయోపదిశతా త్వితి 19½

లోకాపవాదభీత్యాహ మగ్నౌ త్యక్తాం ప్రియాం పురా ।
పున స్స్వీకృత్య బ్రహ్మాదిదేవతా ప్రార్థనేన చ
ఏకపత్నీవ్రతాదీని రాజ్యకర్మాణ్యనేకశః ।
అశ్వమేధాదియజ్ఞాంశ్చ సదాచారో జప స్తపః



భూలోకమున నెల్లవారలు కామాది దుష్టరిపువులను వధించ వలయును. అని లోకమునకు బోధించుటకు దండకారణ్యమున మును లను హింసించు దుష్టరాక్షసులను సంహరించితిని. ౧౪ - ౧౪॥

ఎల్లప్పుడు స్త్రీసంగమును వదలివేయవలయును. ఒంటరిగా తపంబు సేయవలయును. పురుషులు తన చిత్తమును స్త్రీలయం దాసక్తము చేయరాదు. అని లోకమున బోధించుటకై దండకారణ్య మున సీతావియోగమునఁ బ్రదర్శించితిని. కాని సీత నాకంటె వలిమ్ను రాలు, అమె వియోగము నాకెట్లు కలుగును ? ౧౫॥ - ౧౬॥

ఆర్తుని రక్షింపవలయును, దుష్టుని శిక్షింపవలయును. అని లోకహితోపదేశమునకై సుగ్రీవుని. విభీషణునిఁబరిగ్రహించితిని. ౧౭॥

సముద్ర తరణసమయమున లోకమునఁ తన కీర్తి విస్తరింపఁ జేయవలయునని లోకమున బోధించుటకై సముద్రమునఁ బాషాణ ములు తేలునట్లు సేతువు గట్టితిని. నేనాకాశమునఁ బోవఁజాలనా ? అయినను లోకోపదేశమున కట్లొనర్చితిని. ౧౮॥

తన మనస్సు శుద్ధమైనను జనవిరుద్ధమగు దాని నాచరింపరాదు. అని బోధించుటకై నా ప్రియురాలైన సీతను సైతము విడిచిపెట్టితిని. ౧౯॥

లోకాపవాదమునకు భయపడి నాప్రియురాలగు సీతనగ్నిలోపలి బ్రహ్మ మొదలగు దేవతలు ప్రార్థించుటచే మఱి స్వీకరించి యేక పత్నీవ్రతమును, అనేకములయిన రాజకార్యములను, అశ్వమేధాది యజ్ఞములను, సదాచారము జపము తపము, స్నానము, సంధ్యావంద నము మొదలగు క్రియాకలాపములన్నియు జనశిక్షణముకై యాచ

స్నానసంధ్యాదికం యద్య న్మయాత్ర క్రియతే సదా ।
తత్సర్వం జనశిక్షార్థం ముక్తసఙ్గస్య కిం మమ
కర్మాతీతస్య భోవిప్రా స్సదా నందస్వరూపిణః । 23

అవతారపరత్వేన సుఖం దుఃఖం మయాకృతం
ఉపాసకానాం తో షార్థ మవతారో మయాధృతః । 24

అయం సర్వవిష్టోత్ర హ్యుపాసకజనప్రియః
అవతారస్త్వహం వేద్మి సేవనా న్మఙ్గళప్రదః । 25

చరిత్రా ణ్యతిరమ్యాణి పాతకమ్నాని వై మయా
కృతాని హ్యవతారేఽస్మిన్ చ్ఛ్రవణాన్ముక్తిదాని హి । 26

సదా జనా భజంత్వత్ర హ్యవతార మముం మమ ।
ఏవ ముక్త్వా రామచంద్ర స్సంపూజ్య చ మునీశ్వరాన్ ।
విసృజ్య సకలా న్బంధూ న్రంజయామాస జానకీం । 27½

1 ఏవం రామో ముదాయుక్త స్సీతాం సురసుతోపమాం ।
రమయామాస వై దేహీ మహాన్యహని రాఘవః । 28½

తథానయో ర్విహరతో స్సీతారాఘవయో శ్చిరం ।
దశవర్ష సహస్రాణి గతాని సుమహాత్మనోః । 29½

1) వాల్మీకిరా । ర ౨ స ।



రించు చుంటినే కాని సర్వసంగపరిత్యాగినై కర్మలనతిక్రమించి నిత్యానందస్వరూపుఁడనగు నాకీ కర్మకలాపములచే నేమిప్రయోజనము ? ౨౩

నేనవతార పురుషుఁడనయ్యు సుఖదుఃఖములు లోకశిక్షణమునకై యనుభవించు చుంటిని. ఉపాసకులకానంద మొదవింపజేయుటకే యిట్టి యవతారములను బొందు చుందును. ౨౪

ఈయవతారము అన్నిటికంటె గొప్పది. ఉపాసకులకు చాల ప్రియమైనది. ఈ యవతారమును సేవించుట చాల మంగళప్రదమయినదని నేనెరుగుదును. ౨౫

నేనీయవతారమున మిక్కిలి రమ్యములైనట్టివియు, శ్రోతలకు శ్రవణమాత్రముచే నెల్ల పాతకములను హరింపఁజేయునట్టియతిరమ్యములగు చరిత్రములనుఁ జేసియుంటిని ౨౬

అనవరత మీయవతారమున నున్ననన్ను జనులు భజింతురుగాకయని చెప్పి శ్రీరామచంద్రుఁడు మునీశ్వరులనుఁ బూజించి సమస్త బంధువులను పూజించి పంపివేసి సీతాదేవితో సుఖముగా నుండెను ౨౭

శ్రీరామచంద్రుఁడీవిధముగాఁ జెప్పి మిక్కిలి సంతోషముతోఁ గూడినవాఁడై దేవతాస్త్రీలను బోలియున్న సీతాదేవిని ప్రతిదినము మిక్కిలి యానందింపఁజేయుచుండెను. ౨౮

ఆ విధముగా చాలాకాలము వరకు విహరించుచున్న సీతారామచంద్రులకుఁ బదివేల సంవత్సరములు గడచి పోయినవి. ౨౯

1 తత స్తుష్టం రమానాథం జానకీ లజ్జితా2బ్రవీత్ । 30

రామ రాజీవపత్రాక్ష కించి త్ప్రుచ్ఛామి తద్వద
దశవర్ష సహస్రాణి తవ సేవా మయా కృతా । 31

ఏతావత్కాలపర్యంతం మమ గర్భో న వై కథం
ధార్యతే కారణం తస్య విస్తరా ద్వద మే ప్రభో । 32

తత స్స్మితావచ శ్శ్రుత్వా సస్మితం ప్రాహ రాఘవః 32½

ఊర్ధ్వరేతా శివశ్చాహం రామకృష్ణస్వరూపయోః ।
మదిచ్ఛయా త్వయా గర్భో ధార్యతే న చ జానకి ।
యదా సంతానసఙ్కల్పో జాయతే మమ భూమిజే ।
తదైవ జాయతే పుత్రః వరం వరయ సువ్రతే । 34½

తదా తం జానకీ ప్రాహ బహవః పుత్రపుత్రికాః ।
మమ శీఘ్రం హి జాయంతా మితి త్వాంప్రార్థయే విభో 35½

తచ్ఛ్రుత్వా రాఘవో వాక్య మువాచ ప్రియపూర్వకం ।
కిమర్థం చ బహూ న్పుత్రా న్పుత్రికా వాంఛసి ప్రియే
2 సద్వంశే బహవః పుత్రా దుష్టాస్తే క్రిమయో యథా ।

---

1) శివరా । 2) ఆనందరా । రాజ్యకాండే 28 సర్గః



అంత నొకనాడు సంతోషముతోనున్న శ్రీరాముని యొద్దకుఁ బోయి సీత లజ్జితయై యిట్లు పలికెను. 30

రాజీవనేత్రుడా ! శ్రీరామచంద్రా ! నేనొక విషయము నడుగుచున్నాను. ఆ విషయమునుఁ గూర్చి చెప్పుము. నేను పదివేల సంవత్సరములుగా తమ సేవ యొనర్చుచున్న ధానమునుఁ 31½

ఓ ప్రభూ ! యింతకాలము వరకు నాకేల గర్భము కలుగలేదు. అందులకుఁ గారణమెద్దియో విపులముగా నాకుఁ జెప్పవలయుమఁ 32

అట్లు పిమ్మట శ్రీరాముడు సీతావచనము లాలించి చిరునవ్వు వివ్వి యిట్లు పలికెను. 32½

శ్రీరామావతారమునందును. కృష్ణావతారమునందూర్ధ్వరేతుండగు శివుఁడగా నుందును. నా యిష్టము ననుసరించియే యా రెండవతారముల యందును గర్భము కలుగును. అట్లు కానిచో గర్భము కలుగదు. ఓ సీతా ! నాకెప్పుడు సంతానసంకల్పము గలుగునో యప్పుడే పుత్రుడు పుట్టగలఁడు. నీకేవరము కావలయునో వరింపుము. 33½ – 34½

అంత వాసీత శ్రీరామునితో విట్లుచెప్పెను. ఓదేవా ! అనేకమంది కొడుకులు కుమార్తెలు నాకు శీఘ్రముగా గలుగునట్లు వరము విచ్చేయుమని మిమ్ములమఁ బ్రార్థించుచున్నాను. 34½

ఆ మాటలను విని శ్రీరాముడు ప్రియపూర్వకముగా సీతతో విట్లు చెప్పెను. ఓ ప్రేయసీ ! అనేకమంది కొడుకులను, కూతుండ్రను నీకు నేమి కోరికగలదు ? సద్వంశమున ననేకమంది దుష్టపుత్రులు క్రిములు

అత ఏవ మమేచ్ఛా న బహుపుత్రేషు మైథిలి
ద్వావేవాస్తాం తత శ్చాలం యథా నేత్రభుజౌ తథా ।
యథా తౌ శశిసూర్యౌ చ యథాహం లక్ష్మణ స్తథా। 38½

తతః ప్రాహ పున స్సీతా నాస్తి కిం దుహితా మమ ।
ఏకాపి కారణం త్వత్ర కిమత్రాస్తి వదస్వ మాం । 39½

తత స్సీతావచ శ్శృత్వా జానకీం ప్రాహ రాఘవః ।
త్వత్కన్యా చ మయా శస్మై దేయాత్ర జగతీతలే.
మత్సమానో నృపః కోస్తి సప్తద్వీపేషు తం వద । 41

1 కన్యాపితృత్వం దుఃఖం హి సర్వేషాం మానకాంక్షిణాం।
కన్యాహి ద్వే కులే నిత్యం సంశయే స్థాపయిష్యతి । 42

వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే
2 ఆత్మానం విస్మృతాస్యద్య త్రైలోక్యజననీ మితి । 43

యదత్ర లోకే స్త్రీరూపం దృశ్యతే తత్తవాంశజం
పౌరుషం దృశ్యతే యచ్చ తచ్చ సర్వం మమాంశజం । 44

లోకే స్త్రీపురుషా యే చ తే పుత్రాః పుత్రికా స్తవ 44

1) వాల్మీకిరా । ౧౨ స।
2) ఆ. రా. రా. కా 19స



వలె నుండనేల ? కావుననే ఓ సీతా ! నా కనేక పుత్రులయందు కోరిక లేదు. ఇద్దరుండినఁ జాలును. నేత్రములవలె భుజములవలె. సూర్య చంద్రులవలె. నేనును లక్ష్మణుడుండినటుల నిరువురు పుత్రులుండినఁ జాలును. ౩౮॥

అంత సీతాదేవి మరల శ్రీరాము నిట్లడిగెను. ఓ దేవా! అయితే నాకొక్క కూతురైనను లేదా ? అందులకుఁ గారణమేమియో చెప్ప వలయును. ౩౯॥

అంత శ్రీరాముఁడు సీతావచనములను విని యిట్లు చెప్పెను. నా వలన నీకుఁ బుట్టిన నాకన్నియ నెవ్వని కీయవలయును ? సప్తద్వీప ముల యందు నావంటి క్షత్రియుఁ డొక్కడైనను గలడా ? అట్లున్న వాఁడెవ్వఁడో చెప్పవలయును. ౪౧

మానము నభిలషించు నెల్లవారలకు గన్యాపితృత్వము మిక్కిలి దుఃఖప్రదము. కన్నియ పుట్టినింటియొక్కయు, అత్తగారింటియొక్కయు వంశములను రెంటిని సంశయమునఁ బడవేయగలదు. ౪౨

లోకమున సంబంధబాంధవ్యములుగాని, విరోధములుగాని, సమానులగువారికే పొసగియుండును. నీవు త్రైలోక్యజననివను విష యమును మరచి పోయితివా ? ౪౩

ఈ లోకమున స్త్రీరూపమెద్ది కలదో యదియంతయు నీయంశము వలననే కలిగినది. పురుషరూపమెద్దికలదో యదియంతయు నాయంశ వలన కలిగినది. ౪౪

లోకమునందుపురుషులందరు నీపుత్రులు. స్త్రీలందరు నీపుత్రి కలు. ౪౫॥

యదిచ్ఛాస్తి బహూనాం తే తనయానాం నిదేహజే ।
తర్హి తే ద్వాపరే కృష్ణరూపేణ ద్వారకాపురి.
దశపుత్రా న్ప్రదాస్యామి తదా తేషాం సుఖం భజ । 46

1 ఏవం సంపూజిత స్సర్వై స్సీతయా రఘునందనః
రమయామాస ధర్మాత్మా నిత్యం పరమభూషితః । 47

అథ గర్భం సమాపన్నా సీతా సర్వాఙ్గశోభనా
దృష్ట్వా తు రాఘవః పత్నీ మేకాంతే ఽన్తఃపురే వసన్ ।
అబ్రవీచ్ఛ వరారోహాం సీతాం సురమతో పమాం
అపత్యలాభో వైదేహి త్వయి మే సముపస్థితః ।
కి మిచ్ఛసి వరారోహే కిం కామః క్రియతాం తవ 49½

స్మితం కృత్వా తు వైదేహీ రామం వాక్య మథ ఽబ్రవీత్
తపోవనాని పుణ్యాని ద్రష్టు మిచ్ఛామి రాఘవ
2 ఫలమూలాశినాం దేవ పాదమూలేషు వర్తితుం । 51

తథేతి చ ప్రతిజ్ఞాతం రామేణాక్లిష్ట కర్మణా । 51½

ఇతి శ్రీ రామాయణసారోద్ధారే. ఉత్తర కాండే
అష్టావింశస్సర్గః

---

1) వాల్మీకిరా । ౪౨ స । 2) అధ్యాత్మ రా । ౪ స ।



నీకు బహుపుత్రాభిలాష కలిగియున్న యెడలద్వారకా పట్టణము నందు నేను కృష్ణుడనై యవతరింపగలను. నీవురుక్మిణివై యవతరింపఁ గలవు. ఆయవతారమున నీకుపదిమందికొడుకులు జన్మించగలరు అప్పుడా బహుపుత్ర సుఖము ననుభవించగలవు. ౪౬

ఈ విధముగా నందరిచే బూజింపబడినవాడై రఘునందనుండు ధర్మాత్ముడును. పరమభూషితుండునగు శ్రీరాముడు సీతతో రమించుచుండెను. ౪౭

అంత సర్వాంగశోభనయగుసీత గర్భముధరించెను. ఒకానొకప్పుడంతఃపురమున నివసించుచున్నవాడు శ్రీరాముఁడు సురసుతోపమయగు సీతనుఁగూర్చి యిట్లుపలికెను. ఓవైదేహీ! నాకపత్యలాభము నీయందు లభించినది. ఓవరారోహా! నీమనోరథము నెద్దానిని నెరవేర్చవలయునో చెప్పుము. ౪౯

వైదేహియు చిరునవ్వునవ్వి శ్రీరామునితో నిట్లుచెప్పెను. ఓ దేవా! పుణ్యప్రదములగు తపోవనములనుఁ జూడఁ గోరిక కలుగుచున్నది. ఫలములను. మూలముల నాహారముగాఁగొను నా మహర్షుల పాదమూలమున వసింప వలయునని కోరిక కలుగుచున్నది. అని చెప్పెను. ౫౦

అట్లేయని సద్వ్యవహారముగల శ్రీరాముఁడు ప్రతినయొనర్చెను. ౫౧

శ్రీరామాయణ సారోద్ధారమున ఉత్తరకాండమున
నిరువది యెనిమిదవ సర్గము సమాప్తము

## అథ ఏకోనత్రింశస్సర్గః

ఏకదా క్రీడనిపినే సర్వభోగసమన్వితే.
ఏకాంతే దివ్యభవనే సుఖాసీనం రఘూత్తమం । 1
సీతా కమలపత్రాక్షీ సర్వాభరణభూషితా
రామ మాహ కరాభ్యాం సా లాలయంతీ కరాంబుజే । 2

దేవదేవా స్సమాసాద్య మామేకాంతే బ్రువన్వచః
త్వయా సమేత శ్చిచ్ఛక్త్యా రామ స్తిష్ఠతి భూతలే ।
అగ్రతో యాహి వైకుంఠం త్వం తథా చేద్రఘూత్తమః
ఆగమిష్యతి వైకుంఠం సనాథా న్నః కరిష్యతి । 4

ఇతి విజ్ఞాపితాఽహం తై ర్మయా విజ్ఞాపితో భవాన్ ।
యద్యుక్తం తత్కురుష్వాద్య నాహ మాజ్ఞాపయే ప్రభో 5

సీతాయా స్తద్వచ శ్శృత్వా రామో ధ్యాత్వా బ్రవీత్క్షణం
దేవి జానామి సకలం తత్రోపాయం వదామి తే 6

1 ఆవయో స్సంతతి ర్యా చ భవిష్యతి హి మానుషీ
అస్మత్తేజశ్చ వీర్యం చ యది న స్యాత్తయో స్తదా
లోకనిందా భవేన్నూనం తేన స్యాదబ్క ఆవయోః 7½

1) దేవీరామాయణే ।



## ఇరువదితొమ్మిదవసర్గము

ఒకప్పుడు సర్వభోగములతోఁగూడియున్న క్రీడావనమున నేకాంతభవనమునందు సుఖముగాఁ గూర్చొనియున్న శ్రీరామచంద్రునిఁ గూర్చి, కమలపత్రములఁబోలు కన్నులు గలదియు, సర్వాభరణభూషితు రాలు నగు సీత శ్రీరాముని కరాంబుజమును తన కరములచే లాలించు చూ నిట్లు పలికెను. ౧-౨

దేవ దేవులేకాంతమున నాతో నిట్లుచెప్పిరి. ఓదేవీ! చిచ్ఛక్తి వగునీతోఁగూడ శ్రీరామచంద్రుఁడుభూలోకమునందేవసించుచున్నాఁడు. నీవు ముందుగానే వైకుంఠమునకు, దరలుము. అటులయినచో శ్రీరాముఁడును వైకుంఠమునకు రాఁగలఁడు. మమ్ములను సనాథులనుగాఁ జేయఁగలఁడు. ౩-౪

అని యాదేవతలచే విన్నవింపఁబడితిని. ఆవిన్నపమును మీకు విన్నవించితిని. ఇచ్చటనేది యుచితమో యద్దానివిఁజేయుఁడు. నేను మీకాజ్ఞ యిచ్చుటలేదు. ౫

అంత శ్రీరాముఁడు సీతయొక్క వచనములను విని యొకక్షణ కాలముధ్యానించి యిట్లు చెప్పెను. ఓదేవీ! యంతయునాకుఁదెలియును. అచ్చట నుపాయమును నీకుఁ జెప్పెదను. ౬

మానుషలోకమున మన సంతతి కలుగఁగలదు. వారికి మన తేజోవీర్యములు లేక పోయినయెడల లోకనిందకలుగును. మనకుఁ గళంకము కలుగును. ౩-౭

అస్మత్పితా మహాశూర ఇతి గర్వితమానసౌ
అభూతాం తేన విద్యాదిసంపన్నైవ భవేత్తయోః 8½

అతస్తౌ మౌనిసదనే వర్ధేయాతాం యది స్వయం
శాంతిదాంత్యాదయో నూనం భవిష్యంతి వరాననే 9½

తయోశ్చాపి సుఖే దుఃఖే శ్రద్ధాభక్త్యోశ్చ సేవనే
పరిజ్ఞానం యది స్యాచ్చేత్తన్మే ప్రీతికరం భవేత్ 10½

తౌ దృష్ట్వా చ జనాస్సర్వే పితృభ్యాం చ వ వర్ధితౌ
మౌనిసంవర్ధనాదేవ హ్యభూతాం శాంతమానసౌ
ఇత్యేవం తే వదిష్యంతి రాజ్యం చ గతవైభవం
లబ్ధ్వా తౌ తుష్టి మాపన్నౌ భవేతాం తేన జానకి 12½

వినా యోధ్యారాజధానీ మన్యరాజ్యాభిషేచనం
కరిష్యామి తయోర్భద్రే సుతయోరావయోః పృథక్ 13½

1కల్పయిత్వా మిమం దేవి లోకవాదం త్వదాశ్రయం
త్యజామి త్వాం వనే లోకవాదాద్భీత ఇవాపరః 14½

2శుకశాపాద్వియోగస్తే భవితవ్యః కిల ప్రియే
భృగుశాపోపి మే సీతే హ్యనేనైవ వినశ్యతి 15½

బృందాశాపం చానుభూత మరణ్యే పూర్వమేవ హి

1) అధ్యాత్మరా॥ ర స॥ 2) శివరా॥



మనతండ్రిమహాశూరుఁడు. అవి గర్వించినవారై యుందురు. అందుచే వారికి విద్యాదిసంపదలు కలుగన్నేరవు ౮॥

కావున వారు మున్యాశ్రమములలోఁ బెరిగినయెడ వారికి శాంతి దాంత్యాదిగుణములు లభించగలవు. ౯॥

వారికి సుఖదుఃఖముల యందును, శ్రద్ధాభక్తులయందును పెద్దలను సేవించుటయందును పరిజ్ఞానములభించిన యెడల నదియె నాకు ప్రీతికరమగును, ౧౦॥

జనులందరు వారినిఁజూచి తలిదండ్రులచే బోషింపఁబడినవారు కారు. మునులచే బోషింపఁబడిరి అందుచేతనే వారికిమనశ్శాంతిచేకూరినది అని చెప్పుకొనఁ గలరు. గతవైభవముగల రాజ్యమునుఁబొందివారును సంతసించఁ గలరు. ౧౨॥

వారికయోధ్యా రాజధాని తప్ప వితరరాజధానిలో బట్టాభిషేకమును మనకుమారులకుఁ జేయగలను. ౧౩॥

లోకాపవాదమను నొకవ్యాజమును గల్పించి లోకాపవాద మునకు భయపడినవావివలెనిన్నరణ్యములలో విడచివేయుదును ౧౪॥

ఓ ప్రియురాలా! శుకశాపమువలన నీకు వియోగము కలుగవలయును గదా! ఓ సీతా! అందుచే నాకుభృగుశాపమున్ను నశించఁగలదు ౧౫॥

పూర్వమరణ్యమునందు బృందయి చ్చినశాపమునమభవించితిని, భాస్యమునకు మాత్రము మనకు వియోగము కలిగినట్లుండును,

బాహ్యే వియోగ మేవాత్ర హ్యావయో స్తత్వతో న హి 16½

1 భవిష్యతః కుమారౌ ద్వౌ వాల్మీకే రాశ్రమాంతికే
ఇదానీం దృశ్యతే గర్భః పున రాగత్య మేఽతికం
లోకానాం ప్రత్యయార్థం త్వం కృత్వా శపథ మాదరాత్
భూ మే ర్వివరమాత్రేణ వైకుంఠం యాస్యసి ద్రుతం 18½

పశ్చా దహం గమిష్యామి ఏవమేవ సునిశ్చయః
ఇత్యుక్త్వా తాం విసృజ్యాథ రామో జ్ఞానైకలక్షణః
మంత్రిభి ర్మంత్రతత్వజ్ఞై ర్బలముఖ్యైశ్చ సంవృతః
2 కదాచి ల్లోకజిజ్ఞాసు ర్గూఢో రాత్ర్యా మలక్షితః
చర న్వచో శృణో ద్రామో భార్యాముద్దిశ్య కస్యచిత్ 21

3 తతో జానపదః కశ్చి త్పామరో రజకః ఖలః
స్వవధూగర్హణద్వారా రావణస్య గృహోషితాం
* గర్హయామాస వైదేహీం దుర్వృత్తో లోకనిందకః 22½

---

ద్యా! గర్హయామాసేతి ! గర్గసంహితాయాం మథురాఖండే ౧౦ అధ్యాయే శ్రీకృష్ణవిహతరజకపూర్వజన్మవృత్తాన్తవిషయే బహులాశ్వః ।శ్లో। కోయం తు రజకః పూర్వమవధీ ద్యం హరిః కథం। అహోయస్య మహాజ్యోతిః కృష్ణే లీనం బభూవహ । నారదఉవాచ । త్రేతాయుగే త్వయో

1) అధ్యాత్మరా । ౪ స । 2) దేవీరామాయణే
3) పాద్మే శ్రీరామవైభవే ౨౪ అ ।



యథార్థముగా మనకు వియోగము లేదు. ౧౬॥

వాల్మీక్యాశ్రమో పాంతమున నీకిరువురు పుత్రులు జనించగలరు. ఇప్పుడు నీవు గర్భవతిగా నున్నావుకదా? మరలనీవు వాయొద్దకు వచ్చి లోకమునకు బ్రత్యయము కలుగుటకయి ప్రతిజ్ఞచేసి భూవివరమార్గమున వైకుంఠమునకు శీఘ్రముగా బోవగలవు. ౧౮॥

అటుపిమ్మట నేనును వైకుంఠమునకు రాఁగలను. ఇదియే నిశ్చయము. అనిచెప్పి యాసీతనుఁబంపివైచి జ్ఞానైకలక్షణుఁడగు శ్రీరాముడు మంత్రతత్వజ్ఞులగు మంత్రులతోడను, బలముఖ్యులతోడంగూడి యొకప్పుడు లోకమునెరుంగగోరినవాడై గూఢముగా రాత్రులందు నెవ్వరికి గన్పట్టక తిరుగుచుండి తన భార్యనుగూర్చి యెవ్వడో చెప్పుకొనుచున్న వచనము నొకదానిని వినెను. ౨౧

* పిమ్మట పామరుడును. దుర్వ్యాపారముగల వాఁడును లోకములచే గర్హింపఁదగిన వాఁడునగు నొక చాకలివాడు తనభార్యనుదూషించుచు రావణుని గృహంబున నుండిన వైదేహినిసయితము దూషించెను. ౨౨॥

---

* "గర్హయామాస॥ అనుశ్లోకవ్యాఖ్యానము" గర్గసంహితయందు మథురాఖండమున ౧౦ యవ యధ్యాయమున శ్రీకృష్ణునిచేఁ జంపఁబడిన రజకుని పూర్వవృత్తాంతమునుఁ జెప్పునవసరమున బహులాశ్వుఁడిట్లు చెప్పుచున్నాడు. సాక్షాన్నారాయణుఁడేరజకునిఁజంపెనో యతఁడు పూర్వజన్మమున నెవ్వఁడు? అతని మహాజ్యోతిస్సు కృష్ణునియందు లీనమగుట యాశ్చర్యము. నారదుఁడు చెప్పుచున్నాఁడు. పూర్వము త్రేతాయుగమున శ్రీరాముఁడు రాజ్యముసేయునప్పుడయోధ్యానగరమున

పరేద్యుః ప్రాత రుత్థాయ సభాయాం రఘునందనః
1. కథాప్రసక్తా త్ప్రపచ్ఛ రామో విజయనామకం 23½

పౌరాజానపదా మాం వదంతీహ శుభాశుభం
సీతాం వా మాతరం వా మే భ్రాతృన్వా కైకయీ మథ
వక్తవ్యం హి త్వం బ్రూహి శాపితోఽసి మమోపరి। 25

ఇత్యుక్తః ప్రాహ విజయో దేవ సర్వే వదంతి తే
కృతం సుదుష్కరం సర్వం రామేణ విజితాత్మనా। 26

---

ధ్యాయాం రామరాజ్యే విదేహజః। చారాణాం శ్రుత్వాం కశ్చి ద్రజకో వ్యావద త్ప్రియాం। నాహం బిభర్మి త్వాం దుష్టా మశేతీం పరవేశ్మని। స్త్రీలోలో బిభృయాత్సీతాం రామో నాహం భజే పునః। ఇతి లోకా ద్బహుముఖా ద్వాక్యం శ్రుత్వాఽథ రాఘవః। సీతాం తత్యాజ సహసా వనే లోకాపవాదతః। తస్మై దండం దాతు మిచ్ఛాం వ చకే రాఘవోత్తమః। మధురాయాం ద్వాపరాంతే రజక స్య బభూవహ। కువాక్యదోషశాంత్యర్థం తం జఘాన హరి స్స్వయం। తదపి ప్రదదా మోక్షం తస్మై శ్రీకరుణా నిధిః। ఇతి। సతు రజకః తత్పూర్వం శుకో భూత్వా సీతాం శప్తవానితి పూర్వగాథాతాత్పర్యం।

1. అథ్యాత్మకా। ర స।



ఆ మరునాడు రఘువందనుఁడు ప్రాతఃకాలమునలేచి సభలవ నమున గథాప్రసంగమున విజయుఁడను వాని వడిగెను. 23½

పౌరజానపదులు నన్నుఁగూర్చి యేయేన శుభాశుభమునను దురుకు చున్నారు. సీతను గూర్చి కావి. నాతల్లియగు కౌసల్యనుగూర్చికావి నా సోదరులను గూర్చికావి కేయిని గూర్చికావి యేమేమి చెప్పుకొను చున్నారు. నీవుభయపడ వందు నామీదఒట్టు పెట్టుచున్నాను, చెప్పుమని యడిగెను, 25½

అని శ్రీరామునిచే జెప్పబడినవాఁడయి విజయుఁడిట్లు వలికెను. ఓదేవా! లోకులిట్లనుకొను చున్నారు. జితాత్ముండగు శ్రీరాముఁడు దుష్కర కార్యములనుఁ జేయుచున్నాడు. 26

---

విదేహదేశమునఁబుట్టిన రజకుఁడొక్కఁడుఁడు గూడవాడులందరు వినుచుండగాఁ దనప్రియురాలితో విట్లుచెప్పెను. "వరగృహమున నివ సించిన దుష్టురాలగునిన్ను నేనుఁగాపాడను. స్త్రీలోలుఁడగు శ్రీరాముఁడు సీతనుభరించెనేకాని నేనట్టి వాఁడనుకాను అని బహుముఖములగులోకము వలన దనకు సంభవించిన యపవాదమున వని శ్రీరాముఁడు వెంటనే లోకావాదమునకయి సీతనరణ్యమున వదలిపెట్టెను. అంతియేకాని యతనిని శిక్షింపలేదు. అతడే ద్వాపర యుగాంతమున మధురానగర మున రజకుడయి జన్మించెను. అతడుదుష్టవాక్యములు వలికినందులకై శ్రీకృష్ణుడతనిని స్వయముగా జంపివైచెను. అతఁడు దుష్టవాక్యములను ఫలికినను దయావిధియగు శ్రీహరి యతనికి మోక్షమునిచ్చెను. అని యున్నది. అచాకలివాడే పూర్వము శుకుడయి సీతను శపించెను. అని పూర్వగాథా తాత్పర్యము.

కింతు హత్వా దశగ్రీవం సీతా మాహృత్య రాఘవః
అమర్షం పృష్ఠతః కృత్వా స్వం దేశం ప్రత్యపాదయత్ । 27

యాదృ గ్భవతి వై రాజా తాదృశ్యో నియతం ప్రజాః
* ఏవం బహువిధా వాచో వదంతి పురవాసినః॥ 28

నగరేషు చ సర్వేషు రాజ న్జనపదేషు చ 28½

తతో విసృజ్య సచివా న్విజయం సమ్వాద స్తథా
ఆహూయ లక్ష్మణం రామో వచనం చేద మబ్రవీత్ 29½

సీతాం ప్రాత స్సమానీయ వాల్మీకే రాశ్రమాంతికే
త్యక్త్వా శీఘ్రం రథేన త్వం పున రాయాహి లక్ష్మణ । 30½

---

* వ్యా। ఏవ మిత్యత్ర పాద్మే ఉ॥ ఖండే 272 అధ్యాయే ప్యేవమేవోక్తం తథాహి శ్లో। తతః పౌరజనా స్సర్వే రావణస్య గృహోషిత్రాం గర్హయంతి స్మ వై దేహీం తథా జానపదా నరాః॥ లోకాపవాదభీత్యా చ రామ శ్చతృనిబర్హణః దర్శయ న్మానుషం ధర్మ మంతర్వత్నీం నృపాత్మజాం॥ వివిర్జ మహా తేజా గర్భిణీం మునిసంసది । ఇతి॥ బృహన్నారదీయేపి । శ్లో । బ్రహ్మేశానమహేంద్రాది సంస్తుతామపి జానకీం । రామో రజకవిధ్వస్తాం తత్యాజ మహతీమపి॥ అనల్పమపి చ క్షీరం దూషితం మధుబిందునా। త్యజంతి శ్రోత్రియా స్సర్వే పిబంతి మధుపాయినః । ఇతి ।



కాని శ్రీరాముఁడు రావణునిచే నవహరింప బడిన సీతను రావణునిజంపి తీసుకొనివచ్చి కోపమును వదలి తనయింటిలో నుంచుకొని యున్నాడు. ౨౭

* రాజెట్టివాడుగానున్న ప్రజలు నట్టివారుగానే యుందురు. అని పురవాసు లిట్టివాక్యములను జెప్పుకొను చున్నారు. ౨౮

ఓరాజా! యీ వృత్తాంతము నగరములలోను జనపదములలోను వ్యాపించియున్నది. ౨౮౧

పిమ్మట శ్రీరామచంద్రుడు మంత్రులను, స్నేహితులను, విజయుని బంపిపైచి లక్ష్మణుని బిలిపించి యిట్లు చెప్పెను. ౨౯

ఓ లక్ష్మణా రేపటి దినము ప్రాతఃకాలమున సీతను రథమునందెక్కించుకొనిపోయి వాల్మీకి మహర్షి యాశ్రమోపాంతమున వదలిపెట్టి శీఘ్రముగారమ్ము. ౩౦

---

* ఏవమను శ్లోకవ్యాఖ్యానము॥ అంత బౌరులును. జానపదులును నందరును రావణుని యింటియందున్న సీతను దూషించు చున్నారు. లోకాపవాదమునకు భయపడి శత్రుసంహారకుండగు శ్రీరాముడు తన మానుషధర్మమునుజూపుచు జనకరాజపుత్రియగు సీతను అరణ్యములకు బంపివేసెను. అమెయునప్పుడు గర్భవతిగా నుండెను. అని యున్నది. బృహన్నారదీయము నందును " శ్రీరాముఁడు చాకలివానిచే దూషింపఁ బడిన బ్రహ్మవిష్ణుమహేశ్వరాదులచే స్త్రోత్రము చేయబడిన మహాపతివ్రతయగు సీతను నరణ్యములలో వదలి పెట్టెను. శ్రోత్రియులగు వారలు మధుబిందువుచే దూషితమయిన క్షీరమును వదలిపెట్టుచున్నారు. మద్యపానము సేయువారలు పానము చేయుదురు. అని యున్నది.

* వక్ష్యసే యది నా కించి త్తదా మాం హతవా నసి
ఇత్యుక్తో లక్ష్మణో భీత్యా ప్రాత రుత్థాయ జానకీం
సుమంత్రేణ రథే కృత్వా జగామ సహసా వనం ॥ 32

1 వాల్మీకే రాశ్రమస్యాంతే త్యక్త్వా సీతాం వినిద్రితాం
పత్రే విలిఖ్య రామాజ్ఞాం క్షిప్త్వా సీతాంతికే తదా
ప్రదక్షిణత్రయం కృత్వా సౌమిత్రి ర్విమనా స్తదా
ఆరుహ్య నికటస్థానం వీక్షమాణ స్స్థిత స్తదా ॥ 34

2 లక్ష్మణ శ్శోకసంతప్తో మనసా ప్యేవ మమన్యత ॥ 34½

హా హా ధి క్పరగృహహనసనం యదేత
ద్వై దేహ్యాః ప్రశమిత మద్భుతై రూపాయైః
ఏతత్పున రపి దైవదుర్విపాకా
దాలర్కం విషమివ భూరి సంప్రవృత్తం ॥ 35½

---

* వ్యా॥ వక్ష్యస. ఇతి॥ యోగవాసిష్ఠరామాయణే ప్రథమ సర్గే॥ శ్లో॥ భృగుణైవం కుమారేణ శాపితో దేవశర్మణా బృందయా శాపితో విష్ణు రిత్యాదివచనార్థపర్యాలోచనయా శ్రీరామస్య భార్యావియోగః పునః పున స్సంప్రాప్తవ్య ఇతి ద్యోత్యతే॥ తథాహి ఆదౌ- విరాధేన రావణేన మిథ్యాపవాదేన భూతలప్రవేశేన చేతి జ్ఞేయం॥

2. హనుమద్రా॥ రస 1. శివ రా



* ఇందుకు జవాబిచ్చితివా నన్ను జంపినవాడ వగుదువు. అని శ్రీరామునిచే జెప్పబడినవాఁడయి లక్ష్మణుఁడు మిక్కిలి భయముతోఁ బ్రాతఃకాలమునందే మేల్కాంచి సుమంత్రాధిష్ఠిత మగు రథము నధిరోహించి సీతను రథమునందుఁ గూర్చుండబెట్టుకొని యరణ్య పరిసరములకుఁ బోయెను. ౩౨

పోయి వాల్మీకిమహర్షి యాశ్రమోపాంతమున సీతనిదురించుచుండగా లక్ష్మణుఁ డొక పత్రమునందు శ్రీరాముని యాజ్ఞను వ్రాసి యా పత్రమునామె సమీపముననుంచి మూఁడుప్రదక్షిణములొనర్చి విమనస్కుడయి సమీపముననున్న వృక్షము నధిరోహించి చూచుచుండెను. ౩౪

లక్ష్మణుఁడు దుఃఖముచే బరితపించుచు నిట్లు తలపోయదొడగెను. ౩౪॥

అయ్యయో ? వైదేహి పరగృహమున నివసించెనను నీయపవాదము నద్భుతోపాయములచే శమింపచేసితిమి, అయినను మరల నీయపవాదము దైవదుర్విపాకముచే పిచ్చికుక్క విషమువలె నంతట వ్యాపించినది. ౩౫॥

---

* వక్ష్యసే ఇత్యాది శ్లోక వ్యా॥ యోగవాసిష్ఠ రామాయణమునందు ప్రథమసర్గయందిట్లు గలదు. " భృగుకుమారునిచే దేవశర్మచే నిట్లు శపింపఁబడిన వాడయి విష్ణువుబృందచేతను శపింపబడెను. అని యున్నది. ఈవచనములనుబర్యాలోచనము చేయగా శ్రీరామునికి భార్యావియోగము మాటిమాటికి సంభవించునని తెలియుచున్నది. మొదట విరాధునిచేతను అటుపిమ్మటరావణునిచేతను. మిథ్యాపవాదముచేతను. భూతలప్రవేశముచేతను. శ్రీరామునకు సీతావియోగము సంభవించెను। అని తెలియవలయును.

ప్రతిబుధ్య తత స్సీతా పత్రం దృష్ట్వా సమీపగం
అదృష్ట్వా చాపి సౌమిత్రిం సనుమంత్రం రథం తథా
పపాఠ పత్రం సాశ్చర్యం లిఖితం లక్ష్మణేన వై 37

రామవాక్య మిదం సీతే ధైర్య మాలంబ్య పఠ్యతాం
2 సతాం కేనాపి కార్యేణ లోకస్యారాధనం వ్రతం
తత్పూరితం చ తాతేన మాంచ ప్రాణాంశ్చ ముంచతా
స్నేహం దయాం చ సౌఖ్యం చ యది వా జానకీమపి
ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మే వ్యథా। 39½

* తుల్యాన్వయే త్యనుగుణేతి గుణోన్నతేతి
దుఃఖేసుఖే చ సుచిరం సహవాసినీతి
జానామి కేవల మహం జనవాదభీత్యా

---

* వ్యా। తుల్యేత్యత్ర। ఆనందరా। రాజ్యకాండే 2 సర్గే జనా
నపాపాన్ జ్ఞాత్వాపి లఙ్కాయాం దివ్యదానతః లోకాపవాద
భీత్యా సా పురా త్యక్తాఽత్ర జానకీ। అంగీకార్యం జనై
ర్బుధ్యా మయోపదిశతా త్వితి। ఇతి శ్రీరామేణై వోక్తం

1) హనుమద్రామాయణే



అంతసీతాదేవి మేల్కాంచిన సమీపమునయున్న నాపత్రమును జూచి లక్ష్మణుడు. సుమంత్రుడు, రథమచ్చట లేకుండుటను జూచి మిక్కిలి యాశ్చర్యముతో నాపత్రమున లక్ష్మణునిచే వ్రాయబడిన శ్రీరాముని యాజ్ఞనిట్లు చదివెను. ౩౩

అందిట్లు వ్రాయబడినది. "ఓమంగళమూర్తి యగుసీతా! ఇయ్యది శ్రీరామచంద్రుని వాక్యములు కాని నాయవికావు ధైర్యముఁ దెచ్చుకొని యంతయుఁ జదువుము, సత్పురుషులేపనిఁ జేసియైనను లోకమునారాధింపవలయును, అయ్యది వారి వ్రతము. నన్నును. తనప్రాణములనుకొండు వదలివెట్టిన నా తండ్రియగు దశరథుఁడా వ్రతమునుబాలించెను. స్నేహముగాని దయనుగాని. సౌఖ్యమునుగాని. చివరకు సీతనైనను లోకారాధనమునకయి విడచిపెట్టిన యెడల నాకెట్టి వ్యథయునుండజాలదు. అనగా లోకారాధనమే ప్రధానలక్ష్యము - కాని తదితరములు నాదృష్టికి లక్ష్యములు కావని తాత్పర్యము. ౩౯౫

* ఓసీతా నీవును నావలెనే యుత్తమ వంశమునందు జన్మించిన దానవనియు తగిన భార్యవనియు. మహాగుణ సంపన్నురాలవనియు చిరకాలము నాతోడఁ గూడి సుఖదుఃఖముల ననుభవించితివనియు నాకు దెలియును. కాని లోకులు రావణుని యింటనున్న సీతనుఁ దెచ్చు

---

* తుల్యాన్వయేత్యాది శ్లోకవ్యాఖ్యానము, ఆనందరామాయణమున రాజ్యకాండమున 2 సర్గయందిట్లు చెప్పబడియున్నది. జనులు పాపములేనివారలని తెలిసికొనియు లంకానగరమున దేవతలిచ్చిన సీతను లోకాపవాదభయముచే మఱల వదలివేయుచున్నాను. లోకారాధన తత్పరుఁడనగు నా కావిషయమవశ్యాంగీకర్తవ్యము. అని శ్రీరామునిచేతనే చెప్పబడియున్నది.

సీతే త్యజామి భవతీం నతు భావదోషాత్ ॥ 40½

తదేత జ్జాహ్నవీతీరే బ్రహ్మర్షీణాం తపోవనం
రాజ్ఞో దశరథస్యేష్టః పితు ర్మే మునిపుఙ్గవః
సఖా పరమకో విప్రో వాల్మీకి స్సుమహాయశాః 43

ప్రసీద న చ మే రోషం కర్తు మర్హసి సువ్రతే
సౌమిత్రే ర్లిఖితం దృష్ట్వా దారుణం జనకాత్మజా
సీతాఽపి దుఃఖసంతప్తా విలలాపాతిముగ్ధవత్
పరం విషాద మాగమ్య వైదేహీ విలలాప హ ॥ 44

1 శిష్యై శ్శృత్వా స వాల్మీకి స్సీతాం జ్ఞాత్వా స దివ్యదృక్
అర్ఘ్యాదిభిః పూజయిత్వా సమాశ్వస్యచ జానకీం
జ్ఞాత్వా భవిష్య త్సకల మర్పయ న్మునియోషితః
తాస్తాం సంపూజయంతిస్మ సీతాం భక్త్యా దినేదినే 46

2 దృష్ట్వా తు మైథిలీం సీతా మాశ్రమం సంప్రవేశితాం
సంతాప మగమద్ఘోరం లక్ష్మణో దీనచేతనః ॥ 47

3 దుఃఖితం లక్ష్మణం దృష్ట్వా సుమంత్రో మంత్రిసత్తమః
అబ్రవీ న్మాశుచ స్త్వంహి వసిష్ఠస్యాశ్రమే పురా
పృష్టవాం స్త్వత్పితా పూర్వం దూర్వాసం వాక్యకోవిదం
4 భగవ న్కిం ప్రమాణే న మమ వంశో భవిష్యతి ॥ 49

1) అధ్యాత్మరా॥ ౪ స॥ 2) వాల్మీకిరా॥ ౪౯ స॥
3) శివరా॥ 4) వాల్మీకిరా॥ ౫౧ స॥



కొంటినని నన్నుఁదూలనాడు చున్నారు. కావున విన్నుపదలిపెట్టుచుంటిని కాని నీయందు నాకెట్టిభావభేదములేదు." ౪౦౪

ఇదిగో! గంగానదీ తీరమున పరమర్షులయాశ్రమమున్నది. మాతండ్రియగు దశరథునకు మిత్రుండును మహాతపస్వియునగు వాల్మీకి మహర్షియందున్నవాఁడు ౪౨

మంచివ్రతముగలదానా? నన్నను గ్రహింపుము. నాయెడఁ గోపముసేయఁదగదు." అని లక్ష్మణునిచే వ్రాయబడిన లిఖితమునుఁ జూచి జనకరాజ పుత్రికయగు సీత ముద్దరాలివలె మిక్కిలి దుఃఖించెను. సీతయు మిక్కిలిదుఃఖించియెక్కువగా నేడ్వసాగెను ౪౪

అంత దివ్యదృష్టిగల వాల్మీకి మహర్షియు శిష్యులవలన నా వృత్తాంతమునంతయువిని యర్ఘ్యపాద్యాదులచే సీతనుఁబూజించి యూరడించి తన దివ్యదృష్టిచే భవితవ్యతనంతయు బాగుగానెరింగి సీతను బిల్చుకొనిపోయి మునిభార్యల కర్పించెను. వారును మిక్కిలిభక్తితో సీతనుఁబూజించిరి. ౪౬

మిథిలరాజనందినియగు సీత వాల్మీక్యాశ్రమమునఁ బ్రవేశించుటఁ జూచి లక్ష్మణుఁడు మిక్కిలి దుఃఖించెను. ౪౭

మంత్రిసత్తముడగు సుమంత్రుడు దుఃఖించియున్న లక్ష్మణునిఁ జూచి యిట్లు చెప్పెను. " ఓలక్ష్మణా? దుఃఖింపకుము. పూర్వమొకప్పుడు మీతండ్రియగు దశరథ మహారాజు వసిష్ఠమహర్షి యాశ్రమమున వాక్యకోవిదుడగు దుర్వాస మహర్షినిచూచి యిట్లడిగెను " భగవంతుడా నావంశమెట్లుండగలదు " అని యడిగెను. ౪౮-౪౯

దుర్వాస ఉవాచ

విష్ణునా నిహతం దృష్ట్వా పత్నీం భృగుకులోద్వహః
యస్మా దవధ్యాం మే భార్యా మవధీః క్రోధమూర్ఛితః
తస్మా త్త్వం మానుషే లోకే జనిష్యసి జనార్దన
తత్ర పత్నీ వియోగం త్వం ప్రాప్స్యసే బహువార్షికం 51

ఇతి శప్తో మహాతేజా భృగుణా పూర్వజన్మని
ఇహాగతో హి పుత్రత్వం తవ పార్థివ సత్తమ
అయోధ్యాయాః పతీ రామో దీర్ఘకాలం భవిష్యతి
తత్ర పత్నీవియోగం చ దీర్ఘకాలం గమిష్యతి ॥ 53

దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని చ
రామో రాజ్య ముపాసిత్వా బ్రహ్మలోకం ప్రయాస్యతి 54

సప్తద్వీపేశ్వరో రామో భవిష్యతి న సంశయః 54½

ద్వౌ పుత్రౌ చ భవిష్యంతి స్నుషా శ్చత్వార ఏవహి
చత్వారః పౌత్రకాశ్చైవ పౌత్రీద్వాదశకం తథా
ప్రపౌత్రాష్టకయుక్తశ్చ తవ పుత్రో భవిష్యతి ॥ 56

బృందాశాపేన శ్రీరామో దండకావన మేష్యతి
పశ్చా ద్రాజా భవిష్యంతి జగదానందపూర్వకం ॥ 57

స్వపుత్రే స్వీయరాజ్యే తు అభిషేచ్యతి రాఘవః
ఇత్థం దశరథం ప్రాహ దుర్వాసో భగవాన్పురా
తం మునిం పూజయిత్వా గాత్స్వపురం రఘుసత్తమః 58½



దుర్వాసుఁడు బదులు చెప్పుచున్నాడు.

పూర్వము విష్ణుమూర్తి భృగుమహర్షి భార్యను జంపగా నా భృగువు మిక్కిలి కృష్ణుండై వరార్హురాలుకాని యట్టి నాభార్యనేలఁ జంపితివో యక్కతంబున నీవు మనుష్యలోకమున జన్మించ గలవు. అందుభార్యావియోగమునుఁ జిరకాలమనుభవించఁగలవు" ౫౦-౫౧

అని యీ విధముగా నా భృగుమహర్షిచే శపింపఁబడిన వాఁడయి విష్ణుమూర్తి భూలోకమున నోరాజా నీకు పుత్రుడయి జన్మించగలఁడు అందు భార్యావియోగమును జిరకాల మనుభవించఁ గలడు. ౫౩

పదివేల సంవత్సరములు పదినూర్ల సంవత్సరములు. అనగా బదు నొకండువేల సంవత్సరములవరకు భూలోకమున రాజ్యమునేలి తుదకు బ్రహ్మలోకమును జేరగలడు. ౫౪

ఈ శ్రీరాముడు సప్తద్వీపాధిపతియుఁ గాగలడు. ౫౪॥

ఇద్దరు పుత్రులు పుట్టగలరు. నలుగురు కోడండ్రు. ఇరువది నల్గురు మనుమలు అట్లె పండ్రెండుగురు మనుమరాండ్రు లెక్కలేని మంది మునిమనమలు నీ పుత్రునకు జన్మించగలరు. ౫౬

ఈశ్రీరాముఁడు బృందాశాప మనుభవించుటకయి కొలదిరోజులు దండకారణ్యమునకు బోవఁగలఁడు. అటుతిమ్మట రాజ్యమునంతయునేల గలడు. ౫౭

అటుపిమ్మట శ్రీరాముడు సీతాపుత్రులకు బట్టాభిషేకము చేయఁ గలఁడు. " అని యీవిధముగా దుర్వాసుడు దశరథునితో చెప్పెను. అవృత్తాంతమును విని దశరథుడు. తన పట్టణమునకు బోయెను. ౫౮॥

తస్మా ల్లక్ష్మణ భైక్ష్యేణ మాశుచ స్త్వం మహామతే
నుమంత్రో క్తం తు సౌమిత్రిః శ్రుత్వా రామం పరాత్పరం
మత్వా తన్నది మత్తీర్య రామపార్శ్వ ముపాగతః 60

తదాది రామచంద్రోపి భావ్యసీతాం విహాయ సః
మునివ్రతేన సర్వాత్మా జ్ఞానమార్గేణ సంస్థితః॥ 61

ఇతి శ్రీరామాయణ సారోద్ధారే ఉత్తరకాండే
ఏకోనత్రింశస్సర్గః
సమాప్తః
హరిఓంతత్సత్

ఉత్తరకాండే ద్వితీయభాగస్సమాప్తః
సాంగసపరివారచిన్మయశ్రీరామచంద్రార్పణమస్తు



ఓలక్ష్మణా! కానున్నదికాకమానదు. కావున జింతింపకుము. అని సుమంతుడు చెప్పుచుండగా వివి లక్ష్మణుడు సాక్షాల్లక్ష్మీపతియే శ్రీరాము డని గుర్తెరింగి మరల పదవనెక్కి నావిషయం బ్రేరేపించెను. పిమ్మట లక్ష్మణుడు సుమంత్ర సమేతుండై శ్రీరాముని యొద్దకు బోయెను. ఓం

పరాత్పరుండును, విజ్ఞాననేత్రుండును, ఆదిదేవుండును, సమస్తమైన మునులచే బూజింపబడిన పాదపద్మములు గలవాడగు శ్రీరాముడు సీతారహితుండయి మునివ్రతమూని యుండెను. ఓం

శ్రీరామాయణ సారోద్ధారమున ఉత్తరకాండమున
నిరువది తొమ్మిదవ సర్గము సమాప్తము

సాంగసపరివార చిన్మయ శ్రీరామచంద్రార్పణమస్తు

— ○ —

శ్రీరామాయణ సారోద్ధారమున ఆంధ్రతాత్పర్య సహిత
ద్వితీయ భాగమునగల ఉపోద్ఘాత

# తప్పొప్పుల పట్టికా

| పేజీ | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 1 | 3 | ప్రకథిత | ప్రకటిత |
| 2 | 16 | మేవి | మేవ |
| 4 | 19 | సతుసామాన్యఏవేతి | (అక్కరలేదు) |
| 6 | 7 | సర్యాణి | సర్వాణి |
| 10 | 6 | వేదవేదే | వేదవేద్యే |
| 12 | 3 | పూర్షు | పూరుసు |
| ,, | 4 | ఇత్యుక్త్వా | ఇత్యుక్త్యా |
| 13 | 6 | భణముగ | గౌణముగ |
| 14 | 9 | ఇతస్తి | ఇత్యస్తి |
| ,, | 12 | రామరామ | రామనామ |
| 15 | 7 | - ॥ - | 3॥ |
| 17 | 7 | రూపమును | రూపమగు |
| 23 | 17 | శ్రీరామయనునే | శ్రీ రామయను |
| | 25 | కొదిగా | కొద్దిగా |
| 33 | 2 | భిన్నొ | భిన్నా |
| 38 | 7 | వాజ్మి | వాజ్ఞ |

7 వ సర్గాది గ్రంథమున

| | | | |
|---|---|---|---|
| ,, | 19 | భాసకరుడు | భాసకర్ణుడు |
| 15 | 11 | విచ్చి | విచ్చెను |
| ,, | ,, | తవిచూడగోరి బ్రహయచ్చటికి | డాకుబేరుడు తంత్రి కడకు |
| 19 | 2 | విటువంటి | తమవంటి |
| ,, | 5 | నాకేకపి | నాకైకపి |

| | | | |
|---|---|---|---|
| " | 12 | పొందిపొలస్త్యుని | పొందియాపొలస్త్యుని |
| 23 | 7 | బ్రహ్మదేవుడా | ఓబ్రహ్మదేవుడా ! |
| 25 | 23 | కలవాడని | .కలవాడగునని |
| 49 | 8 | నన్నీవవనమున | నన్నీవిధమున |
| 109 | 11 | మహేంద్రుడు | మహేంద్రుడును |
| | | సూర్యుడా | సూర్యుడు నా |
| 113 | 14 | మహౌషధుల | మహాప్రములతో |
| 124 | 6 | కసాస్మాసు | కస్యాస్మాసు |
| 126 | 12 | సూనోవృధ | సూనోఃవృధ |
| 127 | 13 | విని | వివిరి |
| 140 | 5 | శత్యా | శృత్వా |
| 168 | 4 | భోభోరాఘవమారుష్ట | భోభోరాఘవ మారు |
| | | త్వంక్రోధం మాభజ | ష్టస్త్వం కోధంమా |
| | | దాసీష్వద్యవర్యంతం | భజస్వభోః! స్వదాసీ |
| | | నహివశ్యంతీతంవాం | ష్వద్యవర్యంతంవాం |
| | | ఛామోనహి త్వత్తః | ఛామోనహి చేతరం॥ |
| | | కామం॥ | |
| 170 | 2 | భౌమాసుర | జరాసంధ |
| " | 11 | బాలిబాలికాః | బాలబాలికాః |
| 179 | 20 | వంచిరి | వందిరి |
| 147 | 17 | మత్స్యములను గోవు | మత్స్యములకును |
| | | లను | గోవులకును |
| 240 | 9 | సంతర్ప్యఅను 78॥ | 242 పేజీ సర్గచివర |
| | | శ్లోకము | చేర్చుడు |
| 241 | 10 | శ్రీరాముడు అను- | 243 పేజీ సర్గచివర |
| | | 3వంక్తులును | చేర్చుము |
| 293 | 14 | నందొకరక్త కణము | 293 పేజీలోని 14 |
| | | వాధారముగా చేసు | వంక్తిలోనందెన్ని |



| | | | |
|---|---|---|---|
| | | కొని మరల మరల | రక్తబిందువులుభూమి |
| | | బ్రతుకుచుండును | పైబడిన నన్ని తన |
| | | | పంటిరూపములు |
| | | | ధృవించెడి |
| | | | పూర్వపు రక్తబీ |
| | | | జాంశజుడు వక్ష |
| 195 | 17 | వక్షస్థలమున దూరెను | వక్షస్థలముననాబ్రహ్మ |
| | | | ప్రము దూరెను |
| 305 | 8 | తుణీరము | తూణీరము |
| 308 | 9 | బ్రహ్మగీ | బ్రహ్మగీతా |
| " | 11 | జాళిశ్చిరోస్తు | జాళిశ్శిరోస్తు |
| 333 | 2 | యశ కలిగించు | యశము ప్రకటించు |
| | | నది | నది |
| 344 | 5 | వరం వృణుత్వం | వరం ప్రదేహీ |
| 345 | 6 | వరములను | వరములను దయ |
| | | కోరము | చేయుము |
| 351 | 8 | నాతనికొట్టెను | నాతని నరిపెను |
| 370 | 12 | గహ్రీతం | గృహీతం |
| 372 | 2 | ---తం | ఈషత్స్మితం |
| 382 | 17 | నైతమువిడిచి | సైతము అగ్నిలోవిడచి |
| 384 | 11 | సదాజనా | సదాజనా |
| 400 | 13 | గృహోషిత్రాం | గృహోఽషితాం |